# అర్థ శాస్త్రం

## ప్రభుత్వ విత్తం

**ఖండాలు : I - V**

BRAOU

డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

హైదరాబాద్

**2004**

# రచయితల బృందం

115051
27-4-05

సంపాదకుడు
ఆచార్య ఎన్. కిషన్‌రావు

సహ సంపాదకులు
ఆచార్య పి. రామయ్య
డా. బి. సుందర్‌రావు
శ్రీ. కె. సతీష్‌రెడ్డి.

115051
27-4-05

రచయితలు
ఆచార్య ఎన్. సుధాకర్‌రావు
ఆచార్య ఎం. నర్సింహులు
ఆచార్య జి. చంద్రశేఖర్‌రావు
ఆచార్య ఎన్. విజయ
డా. ఎం.డి. ఎక్బాల్ అలి
డా. ఎస్. సుధాకర్
డా. ఎం. ఉపేందర్
డా. ఆర్. సుదర్శన్‌రావు
డా. కె. వెంకటనారాయణ
డా. ఎం. వెంకటేశ్వర్లు
డా. రహుల్ శాస్త్రి

Dr. B.R.A.O.U. LIBRARY
Acc. No. 115051
Date 27-4-2005
Call No 330
ART
330
ART

ముఖచిత్రం
శ్రీ చంద్ర

గ్రాఫిక్స్
శ్రీ. ఎం. రమేష్

BRAOU

డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
హైదరాబాద్.

ప్రథమ ముద్రణ : 1996, 2000, 2001 ,2004

© 1996 డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం.

అన్ని హక్కులు విశ్వవిద్యాలయానివి. ఈ పుస్తకంలోని ఏ భాగాన్నైనా ఉపయోగించదల్చుకుంటే, విశ్వవిద్యాలయ అనుమతిని పొందాలి. ఈ పాఠాలు సార్వత్రిక విశ్వవిద్యాలయ పాఠ్యప్రణాళికలో ఒక భాగం. పాఠ్య ప్రణాళిక మొత్తం వివరాలు ఈ పుస్తకం చివరలో ఉన్నాయి.

ఇతర వివరాలకు : డైరెక్టర్ (అకడమిక్), డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, రోడ్ నెం. 46, జూబిలీ హిల్స్, హైదరాబాద్ - 500033. ఆం.ప్ర.

Lr No. 417/ Dr. BRAOU / DMP / PTG / F.No. 06 / J.O. 115 / 2003-04 Dt : 08-01-04 / No. of Copies 400

Printed At : M/s Mahalakshmi Art Printers Punjagutta, Hyderabad. Ph : 23742600

# పుస్తక పరిచయం

రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు రాజ్యం యొక్క విధులు దేశాన్ని విదేశాల భారినుండి రక్షించుకోవడమనే ప్రధాన కర్తవ్యముండేది. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత కాలంలో రాజ్యం యొక్క ఎంతో విస్తృతమైనవి. సమాజంలోని పౌరుల అవసరాలు రోజు రోజుకు పెరిగిపోతువచ్చాయి. ప్రజలందరికి న్యాయాన్ని చేకూర్చి, స్వయం అభివృద్ధి కార్యకలాపాలలో పాల్గొనే ఎంతటి విస్తృతంగా నేటి రాజ్యాల పరిధి పెరిగింది. అనేక విధాల కార్యకలాపాలను నిర్వహించేందుకు రాజ్యానికి డబ్బు అవసరం ఎంతైనా ఉన్నది. అందుకై నిధులను, వనరులను ఎలా సమకూర్చుకోవాలనే ప్రయత్నంలో రాజ్యం ప్రత్యామ్నాయ విధాన సాధనాలపై అన్వేషించాలి. వివిధ కార్యకలాపాలకు అవసరమైన డబ్బును ఎలా కేటాయించాలి, ప్రవేటు రంగాన్ని ఎలా క్రమబద్ధం చేయాలి, అనేవి సంక్షేమం. అభివృద్ధి స్థిరత్వం మనే మూడు అంశాలను దృష్ట్యా అలోచించాల్సి ఉంటుంది. ప్రభుత్వరాబడి, వనరుల సమీకరణ, ప్రభుత్వ వ్యయ నిర్మాణం సంబంధించిన సాధనాల ఎంపిక అనే ప్రమాణాత్మ నిర్ణయాలను సూచిస్తుంది.

ఈ కోర్సు ప్రాథమికోద్దేశమేమంటే ప్రభుత్వ విత్తంలో ఆర్థికాంశాలను అంటే వివిధ ఆర్థిక వ్యవస్థలలో ప్రభుత్వం పాత్ర, ప్రభుత్వ ఆదాయం, ప్రభుత్వ వ్యయం, ప్రభుత్వ ఋణం వనరుల సేకరణ, కేంద్రరాష్ట్రప్రభుత్వాల మధ్య ఆర్థిక సంబంధాలు, కోశవిధానం, వంటి అంశాలను ఈ కోర్సునందు చర్చించడమైనది.

ఈ పుస్తకం డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వారి ఎం. ఏ (అర్థశాస్త్రం) రెండవ సంవత్సర పాఠ్య ప్రణాళిక పొందు పరచిన ప్రభుత్వ విత్తంలోని పాఠ్యాంశాలను వివరిస్తుంది. అధ్యయన సౌలభ్యం కోసం పాఠ్య ప్రణాళికను ఖండాలుగా, ఈ ఖండాలను వివిధ భాగాలుగా విభజించాం. ప్రతి భాగం దాని విషయ సూచికతో ఆరంభమై లక్ష్యాలు లో కొనసాగి, సారాంశంతో ముగుస్తుంది. సంప్రదింపు రచనలు, నమూనా పరీక్ష ప్రశ్నలను విద్యార్థుల సౌకర్యార్థం భాగం చివరిలో చేర్చాం.

B R A O U

ప్రభుత్వ విత్త రాష్ట్రానికి సంబంధించిన ఈ అధ్యాయంలో మొత్తం ఎనిమిది ఖండాలు ఉన్నవి. మొదటి ఖండం వివిధ ఆర్థిక వ్యవస్థల ప్రభుత్వం పాత్రను, ప్రభుత్వ కుటుంబ బహుముఖ సిద్ధాంతాన్ని చర్చించును. రెండవ ఖండంలో ప్రభుత్వ ఆధాయంలో భాగమైన ప్రభుత్వ ఆదాయం పన్ను విధించే ప్రయోజన, సామర్థ్య సిద్ధాంతాలను వివరించును. మూడవ ఖండంలో ప్రభుత్వ వ్యయం పెరుగుదలకు కారణాలు ప్రభుత్వ వ్యయ వర్గీకరణను తెలుపును. నాలుగవ ఖండంలో ప్రభుత్వ ఋణం - ఋణ ప్రభావాలు, విమోచన పద్ధతులను తెలుపును. ఐదవ ఖండంలో ప్రజోపయోగ ప్రభుత్వరంగ సంస్థలలో పెట్టుబడుల ప్రాతిపదికను వివరింపుము. ఆరవ ఖండంలో బడ్జెట్లు, వనరుల సేకరణ, ఏడవ ఖండంలోను ప్రభుత్వ పన్నుల వ్యయ విధానాలను వివరించును. ఎనిమిదవ ఖండంలో వనరుల సంక్రమణ, కేంద్రరాష్ట్ర ఆర్థిక సంబంధాలను చర్చించును.

ఈ పుస్తకం రెండు భాగాలుగా విభజించాం. మొదటి పుస్తకంలో మొత్తం ఎనిమిది ఖండాలలో ఐదు ఖండాలను పొందుపర్చాం. ఇందులో మొత్తం 14 భాగాలున్నవి. మిగిలిన మూడు ఖండాలను రెండవ పుస్తకములో ప్రచురిస్తున్నాం.

ఈ ప్రభుత్వవిత్తం యొక్క విశిష్ట గుణాత్మకతను, దాని ప్రాముఖ్యాన్ని తెలిపేమౌలిక సమస్యలను విద్యార్థులకు సరైన విధంగా అవగాహన చేసుకోవడంలో ఈ పాఠ్యాంశాలు దోహదపడగలవని ఈ విశ్వవిద్యాలయం ఆశిస్తోంది.

# విషయక్రమం


పుట నెం.

**ఖండం - I : ప్రభుత్వ విత్త పరిచయం**

భాగం - 1 : ఆర్థికవ్యవస్థ-రాజ్యం-వివిధ ఆర్థికవ్యవస్థలో ప్రభుత్వంపాత్ర, ప్రభుత్వ విత్తశాస్త్ర పరిచయం - దాని పరిధి .. 3

భాగం - 2 : ప్రభుత్వ కుటుంబ బహుముఖ సిద్ధాంతం ... 25

**ఖండం - II : ప్రభుత్వ ఆదాయం - పన్నుల విధానం**

భాగం - 3 : ప్రభుత్వ ఆదాయం ... 49

భాగం - 4 : పన్ను విధించడానికి ప్రయోజన, సామర్థ్య సిద్ధాంతాలు ... 67

భాగం - 5 : పన్నుభారం లేదా ప్రభావం-సంప్రదాయ, ఆధునిక సిద్ధాంతాలు ... 90

**ఖండం - III : ప్రభుత్వ వ్యయం**

భాగం - 6 : ప్రభుత్వవ్యయ పెరుగుదలకు కారణాలు ... 113

భాగం - 7 : ప్రభుత్వ వ్యయాల వర్గీకరణ- ప్రభుత్వవ్యయ ప్రభావం ... 138

**ఖండం - IV : ప్రభుత్వ ఋణం**

భాగం - 8 : ప్రభుత్వ ఋణం, వర్గీకరణ, ప్రభావం ... 153

భాగం - 9 : ప్రభుత్వ ఋణ భారం - ఋణ విమోచన పద్ధతులు - ఋణవిముక్తి ... 164

భాగం - 10 : భారత ప్రభుత్వ ఋణ ధోరణులు, ఋణభారం ... 181

**ఖండం - V : పెట్టుబడి ప్రాతిపదికలు**

భాగం - 11 : ప్రజోపయోగ ప్రభుత్వరంగ సంస్థల ధరల విధానం ... 209

భాగం - 12 : ప్రభుత్వరంగ సంస్థల ధరల విధానం-భారతదేశంలో యంత్రాంగం. 218

భాగం - 13 : పథకాల మూల్యాంకన, వ్యయ ప్రయోజన విశ్లేషణ, సమస్యలు... 235

భాగం - 14 : పెట్టుబడి పథకాల మూల్యాంకన పద్ధతులు ... 251


B R A O U

# ఖండం - I : ప్రభుత్వవిత్త పరిచయం

ఈ ఖండంలో వివిధ ఆర్థికవ్యవస్థల ప్రభుత్వాలకున్న పాత్రను, ప్రభుత్వం అమలు పర్చే వివిధ కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేకూరే ప్రయోజనాన్ని గరిష్ఠ ప్రయోజన శ్రేయో సిద్ధాంతం ద్వారా తీసుకొందాం. నేటి ప్రపంచంలో వివిధ ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వరంగాలు ఎలా ఆర్థికవనరులను సమకూర్చుకోవడం బడ్జెట్ తయారు చేయడం, దాన్ని ఖచ్చితంగా అమలు పర్చేందుకు మార్గదర్శకంగా ప్రవర్తించే ప్రభుత్వ కుటుంబ బహుముఖ సిద్ధాంతంను తెలుసుకొంటాము.

**ఈ ఖండంలో రెండు భాగాలున్నవి.**

భాగం - 1 : ఆర్థిక వ్యవస్థ - రాజ్యం, వివిధ ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వపాత్ర, ప్రభుత్వవిత శాస్త్ర పరిచయం - దాని పరిధి

భాగం - 2 : ప్రభుత్వ కుటుంబ బహుముఖ సిద్ధాంతం

BRAOU

BRAOU

# భాగం-1 : రాజ్యం - వివిధ ఆర్థిక వ్యవస్థలలో ప్రభుత్వం పాత్ర, ప్రభుత్వవిత్త శాస్త్ర పరిచయం - దాని పరిధి

విషయక్రమం


1.0 లక్ష్యాలు

1.1 పరిచయం

1.2 ఆర్థిక వ్యవస్థ, రాజ్యం (రాష్ట్రం)

1.3 వివిధ ఆర్థిక వ్యవస్థలలో ప్రభుత్వం పాత్ర

1.3.1 పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ

1.3.2 సామ్యవాద ఆర్థిక వ్యవస్థ - ప్రభుత్వంపాత్ర

1.3.3 మిశ్రమ ఆర్థిక వ్యవస్థ - ప్రభుత్వంపాత్ర

1.4 ప్రభుత్వ కార్యరంగం విస్తృతి

1.5 ప్రభుత్వ జోక్యానికి అవరోధాలు

1.6 ప్రభుత్వ విత్తశాస్త్ర నిర్వచనం - పరిధి

1.7 ప్రభుత్వ విత్తం, ప్రైవేటు విత్తం - తులనాత్మక పరిశీలన

1.7.1 ప్రభుత్వ ప్రవేటు విత్తాల మధ్య సారూప్యాలు

1.7.2 ప్రభుత్వ ఏర్పాటు విత్తాల మధ్య భేదాలు

1.8 ప్రభుత్వ విత్తం, ఆర్థిక వ్యవస్థ

1.9 గరిష్ఠ సామాజిక శ్రేయో సూత్రం

1.10 గరిష్ఠ సామాజిక శ్రేయో సూత్రం దాని పరిమితులు

1.11 గరిష్ఠ సామాజిక శ్రేయోసూత్రం దాని ఆచరణ

1.12 సారాంశం

1.13 నమూనా పరీక్షా ప్రశ్నలు

1.14 పదకోశం

1.15 సంప్రదింపు గ్రంథాలు


BRAOU

## 1.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివితే మీరు;

- ఆర్థిక వ్యవస్థ; ప్రభుత్వానికి మధ్య ఉన్న సంబంధం, వివిధ ఆర్థిక వ్యవస్థలలో ప్రభుత్వము నిర్వహించే పాత్ర వివిధంగా వుంటుందనేది తెలుసుకొంటారు.
- ప్రభుత్వ విత్త శాస్త్రం, నిర్వచనం, దాని విస్తృతిని గమనిస్తారు.
- ప్రభుత్వ, ప్రవేటు విత్తాల మధ్య సరూప్య భేదాలను అవగాహన చేసుకొంటారు.
- గరిష్ఠ సామాజిక ప్రయోజన సూత్రం ఆధారంగా ప్రభుత్వ ఆర్థిక కార్యకలాపాలను అభిలషణీయంగా ఏవిధంగా నిర్ణయించాలనేది తెలుసుకొంటారు.

## 1.1 పరిచయం

ఒకప్పుడు మార్కెట్ ఆర్థిక వ్యవస్థను అత్యంత సమర్థవంతమైన వ్యవస్థగా భావించడం జరిగింది. ప్రైవేటు రంగం, మార్కెట్ యంత్రాంగం ద్వారా, సమాజ అవసరాలన్నింటినీ అభిలషణీయస్థాయిలో తీరుస్తుందని భావించేవారు. కాలక్రమంగా మార్కెట్ ఆర్థిక వ్యవస్థలోని లోపాలను గుర్తించి వాటిని అందరూ అంగీకరించారు. ఈ లోపాలను సరిదిద్దడానికి, ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ జోక్యం అత్యవసరమని కూడా అనేకమంది ఆర్థిక వేత్తలు అంగీకరించారు. కాబట్టి, ఆధునిక ఆర్థిక వ్యవస్థలన్నీ ఈ మిశ్రమ ఆర్థిక వ్యవస్థలు అని చెప్పవచ్చు. ప్రస్తుతం, అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతూవున్న దేశాలలోని ప్రభుత్వాలన్నీ సమాజ ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాయి. అయితే, ఈ మిశ్రమ ఆర్థికవ్యవస్థలో ప్రభుత్వం చేపట్టే అనేక అభ్యుదయ కార్యకలాపాలకు విత్తం సమకూర్చడం అవసరం. పన్నుల ద్వారా, ఫీజుల ద్వారా, ప్రభుత్వసంస్థల నుంచి లభించే లాభాల ద్వారా, మార్కెట్ ఋణం ద్వారా, కరెన్సీ ముద్రణ ద్వారా ఇంకా అనేక ఇతర పద్ధతుల ద్వారా, ప్రభుత్వం తనకు కావలసిన విత్తం సమకూర్చుకొంటుంది.

B R A O U

ప్రభుత్వ ఆదాయ, వ్యయ ప్రక్రియలు ఆర్థిక వ్యవస్థపై ప్రభావాన్ని చూపుతాయి. కాబట్టి, ప్రభుత్వ విత్తం గురించి అధ్యయనం చేయవలసిన అవసరం ఉంది. ఈ అధ్యయనంలో ఒక ముఖ్యమైన ప్రశ్న ఉదయిస్తుంది. ఈ అధ్యయనంలో ఒక ముఖ్యమైన అభిలషణీయ పరిమాణాన్ని నిర్ణయించడానికి సంబంధించినది. ఈ ప్రశ్నకు సమాధానం ఎ.సి. పిగూ, డాల్టన్, "గరిష్ఠ సామాజిక ప్రయోజన సూత్రం" ప్రతిపాదించటం ద్వారా అందించటానికి ప్రయత్నించారు.

## 1.2 ఆర్థిక వ్యవస్థ - రాజ్యం

ఆర్థిక వ్యవస్థ ప్రధాన సహజ లక్షణం, అవ్యవస్థ కోరికలకు సంబంధించి, దాని ఉత్పాదక వనరుల కొరతలో ఇమిడి ఉంటుంది. మానవుల కోరికలు అపరిమితం. వీటిని తీర్చడానికి అవసరమైన వస్తుసేవలను అందించడం కోసం అపరిమితమైన ఉత్పాదక వనరులు అవసరముంటాయి. ఆర్థిక వ్యవస్థ, తన శాశ్వత వనరుల కొరత సమస్యను పరిష్కరించడంలో ఎడతెగకుండా పోరాడుతుంది. ఈ లక్ష్యసాధనను దృష్టిలో ఉంచుకొని, ఈ వ్యవస్థ వివిధ కార్యకలాపాలను చేపడుతుంది. తత్ఫలితంగా, అందుబాటులో ఉన్న వనరుల సప్లయ్‌ని పెంపొందించవచ్చు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న వనరుల

సప్లయ్‌ని ఎక్కువ సార్థకతతో ఉపయోగించుకోవచ్చు. ఇంకా, ఆర్థిక సుస్థిరత, ఉద్యోగిత, ఆర్థిక వృద్ధి, అభిలషణీయ ఆదాయ పంపిణీ మొదలయిన లక్ష్యాలను సాధ్యమైనంత ఎక్కువగా సాధించుకోవచ్చు.

అయితే, మార్కెట్ ఆర్థికవ్యవస్థ ప్రజలకు కావలసిన వస్తుసేవలను అభిలషణీయ స్థాయిలో అందించజాలదని గుర్తించడం జరిగింది. ఈ వ్యవస్థలో ఆదాయ, సంపద వ్యత్యాసాలు అధికంగా ఉంటాయి. ఇంకా ఈ ఆర్థిక వ్యవస్థ ఎల్లప్పుడూ సార్థక డిమాండ్ కొరత, నిరుద్యోగ సమస్యలను ఎదుర్కొంటుందని కేన్స్ వాదించాడు. కాబట్టి, ఆర్థికాభివృద్ధితోపాటు, పై సమస్యలను పరిష్కరించడం కోసం ప్రభుత్వం (రాజ్యం) చాలా చురుకైన పాత్ర వహించాలని చాలా మంది అర్థశాస్త్రవేత్తలు సూచించారు. కొంతమంది ఆలోచనా పరులు, ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ రంగం ప్రధాన పాత్రను సమర్థిస్తారు. ఎందుకంటే, ఏ మాత్రం నియంత్రణలేని మార్కెట్ వ్యవస్థ సమాజపు ఆర్థిక లక్ష్యాలను సాధించడంలో విఫలమవుతుంది. కాబట్టి, వారి ఉద్దేశంలో వనరుల కేటాయింపు, ఆదాయం పంపిణీ, ఆర్థిక సుస్థిరతలను సాధించే పాత్రలతోపాటు, ప్రభుత్వం ఇంకా ఎన్నో లాభదాయకమైన పాత్రలను పోషిస్తుంది. మార్కెట్ ఆర్థికవ్యవస్థలో, వనరుల కేటాయింపు, ఉత్పత్తి, డిమాండ్, వినియోగ సరళులు, సమాజ అవసరాలకు అనుగుణంగా ఉండవు అని కూడా అర్థశాస్త్రవేత్తలు వాదిస్తారు. కాబట్టి, ప్రభుత్వం, ఆర్థికవ్యవస్థలో చాలా చురుకైన పాత్ర వహించవలసి ఉంటుందని చెప్పవలె. ఆర్థికవ్యవస్థలో పెరుగుతున్న ప్రభుత్వం పాత్రకు మస్‌గ్రేవ్ అండ్ మస్‌గ్రేవ్ రెండు కారణాలను చూపుతారు. మొదటిది, తసరి ఆదాయం పెరిగినా కొద్దీ, ప్రభుత్వం, ప్రైవేట్ రంగాలు సరఫరా చేసే వస్తుసేవలను ప్రజలు ఎక్కువగా కోరతారు. రెండోది, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల కార్యకలాపాల మధ్య విస్తృత శ్రేణిలో పూరకత్వం (Complementarity) ఉంటుంది. ప్రత్యేకంగా, యోగ్యమైన వస్తువులు (Merit goods), అవస్థాపన సౌకర్యాల (Infrastructure facilities) రంగాలలో పూరకత్వం ఉంటుంది.

## 1.3 వివిధ ఆర్థికవ్యవస్థలలో ప్రభుత్వంపాత్ర

మార్కెట్ ఆర్థిక వ్యవస్థలో, ప్రభుత్వం చాలా చురుకైన పాత్ర వహించాలని తెలుసుకొన్నాం. కాబట్టి ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలు రెండూ కలిసి ఆర్థిక, సామాజిక శ్రేయస్సును అధికం చేయు డానికి కృషి చేయాలి. ఆర్థిక కార్యకలాపాల మొత్తంలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలకు వేరు వేరు పాత్రలను నిర్దేశించవచ్చు. స్పష్టంగా, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలమధ్య ఆర్థిక కార్యకలాపాల విభజన అనాలోచితంగా జరగకూడదు. ఈ విభజన సంగతమైన ఆర్థిక, రాజకీయ, సామాజిక లక్ష్యాల ఆధారంగా జరగాలి. ఈ సందర్భంగా భిన్నసమాజాలు, వాటి కనుగుణమైన ఆర్థిక, రాజకీయ, సామాజిక ఇంకా ఇతర సంస్థలతో పాటు, భిన్నమైనది ఆర్థిక వ్యవస్థలను రూపొందించుకొన్నాయి. ఈ ఆర్థిక వ్యవస్థలను మూడు వర్గాలుగా విభజించవచ్చు. అవి : (1) పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ (2) సామ్యవాద ఆర్థిక వ్యవస్థ (3) మిశ్రమ ఆర్థిక వ్యవస్థ (mixed economy).

### 1.3.1 పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ - ప్రభుత్వం పాత్ర

ఈ ఆర్థిక వ్యవస్థలో వస్తుసేవలను అందుబాటులోకి తెచ్చే ముఖ్యమైనకార్యాన్ని ప్రైవేటు రంగానికి నిర్దేశించడం జరిగింది. ఈ రంగంలో వ్యక్తులు, సంస్థలు ఆర్థిక హేతుబద్ధతల (Economic rationality) చే వీటికి అవలంబనగా ఉంటుంది. ఇంకా వ్యక్తులు సంస్థలు నిర్దిష్టమైన విధంగా నడచుకోటానికి మార్కెట్ ఇచ్చే సూచనలు మార్గదర్శకంగా పనిచేస్తాయి. ఉత్పత్తి కారకాల యజమానులకు భిన్నఉ

BRAOU

ద్యోగాలలో సంపాదించిన ఆదాయాలు మార్గనిర్దేశకాలవుతాయి. పెట్టుబడిదారుల భిన్న పెట్టుబడుల నుంచి వచ్చే లాభాలు మార్గనిర్దేశకాలవుతాయి. మిగులను పెంచుకోవడానికి వినియోగదారులు ప్రయత్నిస్తారు. ఈ వ్యవస్థలో, ప్రభుత్వం పరిమితమైన పాత్రను చేపడుతుంది. ఈ వ్యవస్థలో ప్రభుత్వం దేశరక్షణ, న్యాయవ్యవస్థ, సమాజాన్ని అంతర్గత విపత్తుల నుంచి రక్షించడం లాంటి పరిమితమైన కార్యాలు చేపడుతుంది. ప్రభుత్వం ఆర్థిక కార్యకలాపాలలో ఎక్కువగా జోక్యం చేసుకోదు. మార్కెట్ యంత్రాంగం సరిగా పనిచేసేటట్లు చూడడానికే ప్రభుత్వవిధికి పరిమితమౌతుంది.

## 1.3.2 సామ్యవాద ఆర్థిక వ్యవస్థ - ప్రభుత్వం పాత్ర

ప్రభుత్వ రంగం అత్యంత ప్రముఖపాత్ర వహిస్తుంది ఇక్కడ, ఆర్థిక కార్యకలాపాలకు, వాటికి సంబంధించిన ప్రభుత్వ నిర్ణయాలకు వ్యాపార లాభాల ఆధారంగా మార్గ నిర్దేశనం జరగదు. కాని మొత్తం సామాజిక ఆర్థిక లక్ష్యాలే నిర్దేశిస్తాయి. మార్కెట్ వ్యవస్థకు నామమాత్రపు పాత్రే ఉంటుంది. ఈ వ్యవస్థలో ప్రభుత్వం అన్ని రంగాలలో ఆధిపత్యం చెలాయిస్తుంది.

## 1.3.3 మిశ్రమ ఆర్థికవ్యవస్థ - ప్రభుత్వం పాత్ర

పై రెండు రకాల ఆర్థికవ్యవస్థల మధ్య మనం మిశ్రమ ఆర్థిక వ్యవస్థను అనుసరిస్తున్నాం. ఈ ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వం, ప్రైవేట్ రంగాలు కలిసి వ్యవహారాలను చేపడతాయి. ఆధునిక పెట్టుబడిదారీ ఆర్థికవ్యవస్థ ఒక మిశ్రమ ఆర్థికవ్యవస్థ అని చెప్పవచ్చు. మిశ్రమ ఆర్థిక వ్యవస్థ అనే భావన ఆర్థికకార్యకలాపాల నిర్ణయప్రక్రియలను, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల మధ్య పంచడాన్ని సూచిస్తుంది. మార్కెట్ శక్తుల ద్వారా వనరుల కేటాయింపునకు, మార్కెటేతర శక్తుల ద్వారా వనరుల కేటాయింపునకు, మార్కెటేతర శక్తులచే వనరుల కేటాయింపు అనుబంధంగా పనిచేస్తుంది. ఇంకా వాస్తవంగా అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాలలోని ఆర్థిక వ్యవస్థలలో ప్రభుత్వ ఆర్థిక కార్యకలాపాలు అంతటా వ్యాపించడానికి ఉన్ముఖతను చూపుతున్నాయి. జాతీయాదాయంలో ప్రభుత్వ వ్యయం నిష్పత్తి సార్వత్రిక పెరుగుదలను అనేక మార్కెట్ ఆర్థిక వ్యవస్థలు ధృవపరిచాయి. ఇది తిరిగి ప్రభుత్వఆదాయంలోని పెరుగుదలను సూచిస్తుంది.

మనదేశంలో కూడా ప్రభుత్వ కార్యకలాపాల ప్రాముఖ్యం సాపేక్షికంగా పెరుగుతోంది. ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ రంగం (పబ్లిక్ రంగం) కార్యకలాపాలను కొన్ని సూచికల ఆధారంగా అంచనా వేయవచ్చు. ఉదాహరణకు, మనదేశాన్ని తీసుకొందాం. మన దేశ ఆర్థిక వ్యవస్థ ప్రభుత్వకార్యకలాపాల ప్రాముఖ్యాన్ని ప్రభుత్వ విత్త సంబంధమైన లావాదేవీలను పరిశీలించటం ద్వారా అంచనా వేయవచ్చు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నికరచెల్లింపుల మొత్తం, 1960-61 లో, మన జాతీయాదాయంలో 22 శాతం కాగా, ఇప్పుడూ దాదాపు 40 శాతం. మన దేశ ఆర్థిక వ్యవస్థలోని ఆర్థికకార్యకలాపాలకు సంబంధించిన చెల్లింపులు, వసూళ్ళలో ద్రవ్యం అధికంగా ఉపయోగించబడుతుంది. ఇటువంటి కార్యకలాపాలకు, ఇంకా, ఉత్పత్తి, పెట్టుబడి, వినిమయం, పంపిణీ లాంటి ప్రక్రియలకు చేయూత నివ్వడానికి పరపతి ఏర్పాట్లు అవసరమవుతాయి. బ్యాంకుల పరపతి, డిబెంచర్లు, స్టాకులు, వాటాలు మొదలైన రూపాలలో ప్రైవేట్ రంగం పెద్ద మొత్తంలో ఋణాన్ని సేకరిస్తుంది. కానీ, ప్రభుత్వ అధికారులు జారీచేసిన కరెన్సీయే ప్రైవేట్ పరపతికి ఆధారం. భారత రిజర్వు బ్యాంకు జారీచేసిన నోట్లు, నాణేలపై ఆధారపడి ఉంటుంది. ఆర్థికవ్యవస్థలోని ఏ పక్షమైనా (వినియోగదారు, ఉత్పత్తిదారు మొదలగు) మరో పక్షంతో చెల్లింపుల ఒప్పందం కుదుర్చుకొంటే, కొంత ద్రవ్యాన్ని భారత

రిజర్వు బ్యాంకు జారీచేసిన కరెన్సీ నోట్ల రూపంలో చెల్లించడానికి అంగీకరిస్తుంది. అయినప్పటికీ, ప్రభుత్వరంగం ప్రాముఖ్యం ఇంతటితో సమాప్తం కాదు. ప్రభుత్వ అధికారులు, ప్రజలకు కరెన్సీని వివిధ పరిమాణాలలో సరఫరా చేసే విధానాన్ని అవలంభించవచ్చు. ఇంకా, ఇది తిరిగి ప్రైవేటు పరపతి సృష్టిని ప్రభావితం చేస్తుంది. ప్రైవేటు వ్యక్తుల విత్తసంబంధమైన అప్పుల పత్రాలు చట్టసమ్మతమైన ద్రవ్యం కానేరదని గ్రహించాలి. ప్రభుత్వంకానీ లేదా దాని తరపున అధికారులు జారీచేసిన కరెన్సీయే చట్టసమ్మతమైన ద్రవ్యం. ఇది ప్రభుత్వానికి, పన్నులను ఆశ్రయించకుండా, ప్రజల సంపదను స్వాధీనం చేసుకొనే అధికారాన్నిస్తుంది. ఎప్పుడైతే అధికారులు, లోటు ద్రవ్య విధానం ద్వారా, అదనపు కరెన్సీని జారీ చేస్తారో, ఆ అదనపు కరెన్సీ ప్రస్తుతం చలామణిలో ఉన్న కరెన్సీతో మార్కెట్‌లో వస్తుసేవల కోసం పోటీ పడుతుంది. ఈ విధంగా ప్రభుత్వ అధికారులు మార్కెట్‌లో వస్తుసేవలలో కొంతభాగాన్ని పొందుతారు. ఫలితంగా, మార్కెట్‌లో వస్తుసేవల సరఫరా తగ్గి, మార్కెట్‌లో కొత్తగా సృష్టించిన ద్రవ్యం మిగిలిపోతుంది.

ఈ రోజుల్లో, ప్రభుత్వం మార్కెటు నుంచి ఎక్కువ మొత్తంలో రుణాలు తీసుకోవడం పరిపాటి అయింది. ఈ ఋణం, ప్రైవేట్ రంగం నుంచి ప్రభుత్వ రంగానికి వనరుల బదలాయింపుకు కారణమవుతుంది. ఇంకా ఒకవేళ ప్రభుత్వం, కేంద్రబ్యాంకు నుంచి ఋణం తీసుకొన్నట్లయితే; తీసుకొన్న ఈ ఋణం మొత్తం, మొత్తం ద్రవ్య సరఫరాకు అదనంగా చేరుతుంది. తరవాత, ప్రభుత్వ అధికారులు ఎప్పుడైతే వడ్డీని కానీ, అసలును కాని తిరిగి చెల్లిస్తారో వనరులు తిరిగి ప్రభుత్వ రంగం నుంచి ప్రైవేట్ రంగానికి మళ్ళించబడుతాయి. ప్రభుత్వం తన అప్పు తీర్చడంకోసం కావలసిన వనరులను పన్నుల ద్వారా కానీ లేదా అదనపు ఋణం ద్వారా కానీ సేకరించవచ్చు. ప్రభుత్వం చేతిలో, ప్రభుత్వ ఋణం అనే శక్తిమంతమైన సాధనముంటుంది. మన దేశకేంద్ర బ్యాంకు దాని ద్రవ్య విధానం ఎక్కువ భాగాన్ని మార్కెట్‌లో ఋణాలు తీసుకోవడం, చెల్లించడం లాంటి విస్తృత మార్కెట్ ప్రక్రియల ద్వారా నిర్వహిస్తుంది. ఇంకా, ప్రభుత్వఋణంలోని వృద్ధి కొంతవరకు ఆర్థికాభివృద్ధికి తోడ్పడవచ్చు. ప్రభుత్వఋణం యొక్క మితిమీరిన తనాన్ని, మన దేశ ప్రభుత్వ ఋణం యొక్క మితిమీరిన తనాన్ని, మన దేశప్రభుత్వ ఋణం అంకెలను పరిశీలించడం ద్వారా అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం, మన ప్రభుత్వపు నికరరుణాల మొత్తం "స్థూల దేశీయోత్పత్తి" (Gross Domestic Product) లో 75 శాతం ను మించిపోయింది. అదేవిధంగా, ప్రభుత్వ రంగంలో ఉద్యోగిత కూడా త్వరితంగా పెరిగిపోయింది. మనదేశంలో ప్రణాళికా కాలం ప్రారంభంనుంచి ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల పెరుగుదలను అనుబంధంగా ప్రోత్సహించడం జరిగింది. కాని, వివిధ ప్రణాళికలల్లో ప్రభుత్వ రంగంపై ఎక్కువ మొగ్గు చూపడం జరిగింది. ఇటీవలి ప్రణాళికలలో (ఐదవ ప్రణాళిక నుంచి) మొత్తం అభివృద్ధి పెట్టుబడిలో ప్రైవేట్ రంగం వాటా 50 శాతం కన్నా ఎక్కువగా ఉంది.

ప్రభుత్వం ఆదాయ వ్యయాలు, దాని చేతిలో శక్తివంతమైన సాధనాలుగా ఉపయోగపడతాయి. ప్రభుత్వం వివిధ పన్నుల విధానాల ద్వారా, ఆర్థిక వ్యవస్థ పనితీరును ఒక విశిష్టమైన శైలిలో మలచడానికి ప్రయత్నించవచ్చు. ప్రభుత్వ కార్యకలాపాల క్షేత్రం, ఆర్థికవ్యవస్థలో పాల్గొనే రూపంలోనే కాకుండా, ఆర్థిక వ్యవస్థను క్రమబద్ధంచేసే రూపంలో కూడా విస్తృతం కావచ్చు.

ప్రభుత్వం కార్యకలాపాలకు సరియైన, సార్థకమైన ప్రభుత్వ రంగం ఉండటంతోనే సరిపోదు. ప్రభుత్వం ప్రైవేట్‌రంగం పనితీరును గురిచేయడానికి ప్రయత్నించాలి. ఎందుకంటే, దీనివల్ల సమాజ లక్ష్యాలను సాధించడం సులభమవుతుంది. ఈ లక్ష్యసాధనకు, ప్రభుత్వం బడ్జెట్‌కు సంబంధించిన వివిధ రకాలు చర్యలను చేపడుతుంది. మన దేశంలో, ప్రభుత్వం ఇలాంటి క్రమబద్ధీకరణ చర్యలె

న్నింటినో చేపట్టింది. ఆర్థికవ్యవస్థ, కేంద్ర ప్రణాళికలతో కూడింది. కాకపోయినప్పుడు, ఇంకా ధరల యంత్రాంగంపై అధికంగా ఆధారపడినప్పుడు, దాని పని తీరును క్రమబద్ధీకరించడం చాలా అవసరం. స్వేచ్ఛా మార్కెట్ యంత్రాంగాన్ని దానికే వదిలిపెడితే అది ఆర్థిక, సామాజిక, న్యాయాన్ని ఉల్లంఘించే విధంగా, ఆదాయ, సంపద వ్యత్యాసాలను సృష్టించే అవకాశం ఉంది. ఉత్పత్తి, వ్యాపారం, గుత్తాధిపత్యంలో కూడిన వ్యాపార సంస్థల చేతుల్లో కేంద్రీకృతం కావచ్చు. స్వేచ్ఛా మార్కెట్ ఆర్థిక వ్యవస్థ, తీవ్రమైన వ్యాపార చక్రాల (Business Cycles) కు లోను కావచ్చు. ఉద్యోగిత, ఉత్పత్తి, ధరల సుస్థిరతలకు భద్రత చేకూర్చడం ద్వారా స్వేచ్ఛామార్కెట్ ఆర్థిక వ్యవస్థను రక్షించవచ్చు. పారిశ్రామికీకరణ, పట్టణాలు వృద్ధిచెందటంతో సామాజిక భద్రత సమస్యలు తలెత్తాయి. వైద్యం, పరిశుభ్రత నివాసయోగ్యమైన ఇళ్లు కట్టించటం, కాలుష్యం, సామాజిక నేరాలకు సంబంధించిన సమస్యలు పెరిగిపోతున్నాయి. కాబట్టి, ఈ సమస్యలను పరిష్కరించడానికి, ప్రభుత్వ జోక్యం ప్రాముఖ్యం పెరిగింది. ఇంకా, సామాజిక స్థిర పెట్టుబడులు (Social Overheads), మూలధన రూపకల్పన, శ్రామికుల యాజమాన్యం మధ్య సత్సంబంధాలు నెలకొల్పటం, పారిశ్రామిక భద్రత, విదేశీ చెల్లింపుల సమతుల్యాన్ని కాపాడటం, ఇంకా ఎన్నెన్నో విధులను ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థలో నిర్వహించవలసి ఉంటుంది. ఇంకా, విదేశీ ఆర్థిక, సామాజిక సంబంధాల ప్రభావాలకు లోనై ఆర్థిక వ్యవస్థ ఎన్నో సమస్యలను ఎదుర్కొంటుంది. ఈ ప్రకారంగా, ఆర్థిక కార్యకలాపాల రూపంలోనే కాకుండా, ఆర్థిక వ్యవస్థను క్రమబద్ధీకరించే విధంగా కూడా ప్రభుత్వం పాత్ర విస్తృతమవుతుంది. దీనికోసం, ప్రభుత్వం జాగ్రత్తగా, ప్రణాళికా బద్ధంగా, ద్రవ్య, విత్త విధానాలను రూపొందించవలసిన అవసరం ఉంది. అంతేకాకుండా, ప్రభుత్వం, సామాజిక, యోగ్యమైన వస్తుసేవలను ప్రజలకు అందించవలసిన అవసరం ఉంది.

ఈ విధంగా, ప్రభుత్వరంగం లేకుండా ఏ ఆర్థిక వ్యవస్థ కూడా మనుగడ సాగించలేదని గుర్తించాలి. అయితే, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల మిశ్రమం మాత్రం మారుతూ ఉంటుంది.

BRAOU

## 1.4 ప్రభుత్వ కార్యరంగం విస్తృతి

ఇప్పుడు, ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థలో వస్తుసేవలను ప్రజలకు సరఫరా చేసే బాధ్యతను ఎంతవరకు వహించాలనే ప్రశ్న ఉదయిస్తుంది. ఈ సమస్యను రెండు కోణాలనుంచి పరిశీలించవచ్చు. మొదటిది సైద్ధాంతిక కోణం, రెండవది చారిత్రక కోణం.

### 1.4.1 సైద్ధాంతిక కోణం (Theoretical Angle)

ఈ సిద్ధాంతిక కోణంలో శుద్ధ, మిశ్రమ, సామాజిక వస్తువులే కాకుండా, యోగ్యమైన వస్తువులు, మార్కెట్ వైఫల్యం, అవస్థాపక సౌకర్యాలను ఇక్కడ పరిశీలిస్తాం. (ఎ) శుద్ధ సామాజిక వస్తువులు (Pure Social Goods): ఈ వస్తువులను ప్రభుత్వం మాత్రమే అభిలషణీయ స్థాయిలో ప్రజలను సరఫరా చేయగలుగుతుంది. ఈ వస్తువులు అవిభాజ్యమైనవి. వీటి ప్రయోజనాన్ని అందరూ సమానంగా అనుభవిస్తారు. ఈ వస్తువులకు, ప్రైవేట్ వస్తువులకు వర్తింపజేసినట్టుగా "బహిష్కరణ సూత్రం" (Exclusion Principle) ను వర్తింపజేయలేం. ఉదాహరణకు, దేశరక్షణ వ్యయం వల్ల చేకూరే ప్రయోజనాన్ని, దేశంలోని ఏ ఒక్క వర్గం వారికి పరిమితం చేయలేం. దీని ప్రయోజనాన్ని, దేశంలోని ప్రజలంతా సమానంగరా అనుభవిస్తారు. కాబట్టి, శుద్ధ సామాజిక వస్తువులను ప్రభుత్వ రంగం

మాత్రమే సమకూర్చవలసి ఉంటుంది. ఒకవేళ, ఈ బాధ్యతను ప్రైవేట్ రంగానికి అప్పగిస్తే, క్రింది కారణాలవల్ల ఈ రంగం సమర్థవంతంగా తన బాధ్యతను నిర్వహించలేదు.

i) సామాజిక వస్తువు సరఫరాను మార్కెట్ యంత్రాంగానికి దాని ధరను నిర్ణయించవలసి ఉంటుంది. ఈ యంత్రాంగం "బహిష్కరణ సూత్రాన్ని అమలు చేయడానికి ప్రయత్నిస్తుంది. ఫలితంగా ఈ వస్తువు సరఫరా కాదు. లేదా సరఫరా దారులు సమాజం లోని ఒక వర్గం వారు. ఈ వస్తువును ఉపయోగించకుండా చేస్తారు.

ii) సామాజిక వస్తువులకు "బాహ్యప్రభావాలు" (External effects) ఉంటాయి. ఫలితంగా, ఆర్థిక వ్యవస్థలోని వస్తుసేవల ఉత్పత్తి ప్రైవేట్, సామాజిక ఉపాంత వ్యయాల మధ్య తారతమ్యం ఉంటుంది. అందువల్ల, ఈ వస్తువుల సరఫరా అభిలషణీయ స్థాయిలో జరగదు. ఈ సామాజిక వస్తువుల బాహ్య ప్రయోజనాలు లేదా నష్టాలు సమాజంలో చిందిపోవడం జరుగుతుంది. సామాజిక వస్తువు బాహ్యప్రభావాలను కొలవడం సాధ్యం కాక, దాని ధరను నిర్ణయించటం కష్టమవుతుంది. ఉదాహరణకు, సామాజిక వస్తువు (i, e, విద్య) బాహ్య ప్రయోజనాలను చిందిస్తుందనుకుందాం. కానీ, వస్తువుల సరఫరా దారు అలా చిందిపోయే ప్రయోజనాలకు ప్రతిఫలం కోరలేడు. అందువల్ల, ఆవస్తువు మార్కెట్ ధర, సామాజిక ఉపాంత ప్రయోజనం కన్నా తక్కువగా ఉంటుంది. కానీ, అతడు ఆ వస్తువు సరఫరాను దాని మార్కెట్ ధర ఆధారంగా నిర్ణయిస్తాడు. అందువల్ల, సమాజం దృష్ట్యా, అతడు అభిలషణీయ పరిమాణం కన్నా తక్కువగా ఉత్పత్తి చేసి సరఫరా చేస్తాడు. అదే విధంగా, సామాజిక వస్తువుకు (Social good) బాహ్యనష్టాలు ఉన్నప్పుడు (విసుగు పుట్టించే పొగ), దాని ప్రైవేట్ ఉపాంత వ్యయం, దాని సామాజిక ఉపాంత వ్యయం కన్న తక్కువగా ఉంటుంది. అందువల్ల, ఆ వస్తువు సరఫరా, సామాజికంగా అభిలషణీయ పరిమాణంకన్నా ఎక్కువగా ఉంటుంది.

BRAOU

iii) మార్కెటు యంత్రాంగం, సామాజిక వస్తువును ఉపయోగించే వారిని వారి వారి డిమాండ్‌లను తెలియజేయమని బలవంతం చేయలేదు. ఈ వస్తువును సరఫరా చేసేవారు పారిపోయేవారి (Free riders) సమస్యను ఎదుర్కొంటారు.

**(b)** ఆర్థిక వ్యవస్థలో మనం మిశ్రమ సామాజిక వస్తువు (mixed social goods) లను కూడా వినియోగిస్తాం (ఉదాహరణకు ఉన్నత విద్య). ఏ వస్తువులకైతే ఎక్కువగా సామాజిక లక్షణాలు ఉంటాయో వాటిని మిశ్రమ సామాజిక వస్తువులని పిలుస్తారు. ఈ మిశ్రమ సామాజిక వస్తువుల సరఫరాను ప్రభుత్వరంగానికి అప్పగించాలి. ప్రభుత్వకార్యరంగాన్ని, ప్రభుత్వరంగం సామర్థ్యం ఆధారంగానే కాకుండా, ప్రభుత్వ (రాజ్యము) సామాజిక, రాజకీయ దృక్పథం ఆధారంగా కూడా నిర్ణయించాలి.

**(c) యోగ్యమైన వస్తువులు (Merit Goods):** సమాజ సభ్యులందరిని తృప్తిపరచవలసిన కొన్ని కోరిక ఉన్నాయి. ఉదాహరణకు, విద్య, వైద్య సేవలకు సంబంధించినవి ఈ కోరికలను యోగ్యమైన కోరికలంటారు. ఈ కోరికలను సంతృప్తిపరిచే వస్తువులను యోగ్యమైన వస్తువులంటారు. ఆర్థిక వ్యవస్థలో, ఈ వస్తువులను సరఫరా చేయడం ద్వారా, ఆర్థిక వ్యవస్థ సామర్థ్యాన్ని అధికం చేయవచ్చు. ఈ వస్తువుల సరఫరా ద్వారా సామాజిక లక్ష్యాలను సాధించవచ్చు. కానీ, మార్కెట్ ఈ వస్తువులను

అభిలషణీయ స్థాయిలో సరఫరా చేయలేదు. కాబట్టి, ఈ వస్తువులను ప్రభుత్వం మాత్రమే సరఫరా చేయాలనటంలో భేదాభిప్రాయాలు లేవు. ప్రభుత్వం, కనీసం మార్కెట్‌కు అనుబంధంగానైనా, యోగ్యమైన వస్తువులను అందించవలసి ఉంటుంది.

**(d) మార్కెట్ వైఫల్యం (Market Failure):** ఆర్థిక వ్యవస్థ, గుత్తాధిపత్య సమస్యలతో సతమతమవుతున్నప్పుడే కాకుండా, సంపూర్ణ పోటీ స్థితిలో ఉన్నప్పుడు కూడా, మార్కెట్ యంత్రాంగం తన విధులను నిర్వర్తించడంలో విఫలమవుతుందని మనకు తెలుసు. ఆర్థికవ్యవస్థలో, భవిష్యత్తు సందేహాస్పదంగా ఉండడం, అసంపూర్ణ సమాచారం (సాంకేతిక, ఆర్థిక) ఇంకా ప్రచార సాధనాల ద్వారా కొనుగోలుదారుల డిమాండ్‌లను ప్రభావితం చేయడం ఈ మార్కెట్ వైఫల్యానికి కారణాలు. కాబట్టి, ప్రభుత్వ ప్రైవేట్ రంగాలను సరిదిద్దే పాత్రను కూడా వహించవలసి ఉంటుంది. ఏ నిబంధనలు లేని మార్కెట్ వ్యవస్థలో, వనరుల కేటాయింపు, ఆదాయ, సంపద పంపిణీ, ఇంకా ఆర్థిక సుస్థిరత అభిలషణీయ స్థాయిలో ఉండవు. కాబట్టి, ఆర్థిక వ్యవస్థను సరిదిద్దడం ప్రభుత్వపు న్యాయ సమ్మతమైన బాధ్యత అని భావించాలి.

**(e) అవస్థాపక సౌకర్యాలు (Infrastructure Facilities):** తొలి అర్థశాస్త్ర గ్రంధాలలో కూడా అస్థాపనను సమకూర్చడంలో ప్రభుత్వపాత్రను గుర్తించడం జరిగింది. ఎందుకంటే రంగం శక్తిని మించి అధిక వనరులు అవసరమవుతాయి. అవస్థాపన సౌకర్యాలకు మార్కెటేతర ప్రభావాలు (non-market effects) ఉంటాయి. ఈ వసతులు ఆర్థిక వ్యవస్థ సంభావ్య ఉత్పాదకత వృద్ధికి దోహదం చేస్తుంది. కాబట్టి, ఇటువంటి వసతులను ఏర్పాటుచేయడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని అర్థశాస్త్రవేత్తలు గుర్తించారు.

BRAOU

## 1.4.2 చారిత్రక కోణం

ఆధునిక పెట్టుబడిదారీ వ్యవస్థ ఆవిర్భవించక ముందు, ప్రభుత్వం (లేదారాజ్యం) సమాజ ఆర్థిక కార్యకలాపాలలో అధికంగా జోక్యం చేసుకొంటూ ఉండేది. కానీ పెట్టుబడిదారీ ఆర్థికవ్యవస్థ వృద్ధి చెందిన కొద్దీ, ప్రభుత్వ నియంత్రణ లోపాలు, ప్రధానంగా ఉత్పాదక అసమర్థత రూపంలో, స్పష్టంగా కనబడ్డాయి. దీనికి అనుగుణంగా, ప్రభుత్వ జోక్యం తక్కువగా ఉండవలెననే సిద్ధాంతాన్ని ప్రతిపాదించి వృద్ధి చేయడం జరిగింది. మరొక విధంగా చెప్పాలంటే, వస్తువుల సరఫరా సాధ్యమైనంత వరకు మార్కెట్‌చే నిర్దేశించే ప్రైవేట్ రంగానికి వదలి పెట్టాలని చెప్పడం జరిగింది.

ఈ సిద్ధాంతాన్ని ఆడమ్‌స్మిత్ ప్రతిపాదించాడు. ఈ స్వేచ్ఛా వ్యాపార తత్వానికి (Laissez Faire Philosophy) సైద్ధాంతిక ఆధారాలను ఇతడు సమకూర్చాడు. ఇంకా, ఎలాంటి అడ్డంకులు లేని మార్కెట్ యంత్రాంగం కోసం, సమర్థవంతంగా వాదించాడు. ఆర్థికకార్యకలాపాలతో సంబంధం ఉన్న వ్యక్తులకు, సంస్థలకు సమర్థవంతమైన సూచనలు ఇవ్వగలిగే శక్తి మార్కెట్‌కు ఉందని ఆడమ్‌స్మిత్ నమ్మాడు. ఇతని ప్రకారం, ప్రతి ఆర్థిక కార్యకలాపాన్ని అగోచర హస్తం (invisible hand) నడిపిస్తుందని అతడు భావించాడు. అయినప్పటికీ, కొన్ని వస్తుసేవల సరఫరా మార్కెట్ శక్తులకు వదలిపెట్టలేమని ఆడమ్‌స్మిత్ కూడా గుర్తించాడు. వాణిజ్య లాభాల దృష్ట్యా కాని లేదా ఇతర కారణాల వల్లగానీ, మార్కెట్ ఈ వస్తువులను సరఫరా చేయలేదు. కానీ, ఇవి ఆర్థికవ్యవస్థ సామర్థ్యాన్ని

పెంచటానికి అవసరమవుతాయి. ఈ వస్తువులలో, విద్య, వైద్య సేవలు (Social overheads), రక్షణ, శాంతి భద్రతలను కాపాడడం లాంటివి ఇమిడి ఉంటాయి. సహజంగా, ప్రభుత్వం తనకు తాను పోషించుకోవలసి ఉంటుంది.

కాలక్రమేణ, ప్రభుత్వం, సామాజిక, యోగ్యమైన కోరికలను సంతృప్తి పరచడం కోసం వస్తువులను ఎక్కువ ప్రమాణంలో అందించినట్లు మనం ఇదివరకే తెలుసుకొన్నాం. ప్రభుత్వం, సమాజంలోని ఏ ఒక్క వర్గం క్షేమం కోసం కాకుండా, ఆ సమాజంలోని అందరి సభ్యుల సంక్షేమం కోసం పాటుపడాలని నమ్మడం జరిగింది. తత్ఫలితంగా, ప్రభుత్వం అత్యధిక సామాజిక సంక్షేమం ప్రభావం వల్ల, ప్రభుత్వం, తన కార్యకలాపాలను విభిన్న దిశలకు విస్తరించింది. సంక్షేమరాజ్యం (Welfare State) అనే భావన పాతుకు పోయింది. ఇంకా ఇంచుమించు, ప్రతిప్రభుత్వం ఈ విషయంలో గట్టి విశ్వాసం ప్రకటించింది. ఈ రోజుల్లో, ప్రభుత్వం చేపట్టే అనేక కార్యక్రమాల్లో, సంక్షేమ కార్యకలాపాలు చెప్పుకోదగ్గ భాగంగా రూపొందాయి. ఆర్థికఅస్థిరత, నిరుద్యోగిత, పేదరికం, ద్రవ్యోల్బణం, విదేశీ చెల్లింపుల అసమతౌల్యం, ప్రాంతీయ అసమానతలు, ఆర్థికంగా వెనకబడడం లాంటి ఎన్నో సమస్యలతో నేటి ప్రభుత్వాలు సతమతమవుతున్నాయి. సామాజిక, ఆర్థిక సేవలను ఎక్కువ పరిమాణంలో సమకూర్చే బాధ్యతను నేటి ప్రభుత్వాలు చేపట్టాయి. దీనివల్ల, కొన్ని బాధ్యతను నేటి ప్రభుత్వాలు చేపట్టాయి. దీనివల్ల కొన్ని దేశాలలో, ఉన్న పరిశ్రమలను క్రమబద్ధం చేయటం లేదా, జాతీయం చేయటం జరిగింది. సహజంగా, ప్రభుత్వం చేపట్టే కార్యకలాపాల విస్తృతి, దాని రాజకీయ, సామాజిక దృక్పథం, వనరుల అందుబాటు పరిపాలనా సామర్థ్యం ఇంకా ప్రభుత్వం ఆధీనంలో ఉన్న ఇతర వసతులపై ఆధారపడి ఉంటుంది.

## 1.5 ప్రభుత్వ జోక్యానికి అవరోధాలు

ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ జోక్యం యుక్తమైనప్పటికీ, అటువంటి జోక్యానికి కొన్ని అవరోధాలున్నాయి. వాటిని ఈ క్రింద పరిశీలిద్దాం.

a) వెనుకబడిన దేశాలలోని ప్రభుత్వాలకు సామాజిక, యోగ్యమైన వస్తు సేవలను అందించడం కోసం తగినన్ని వనరులు ఉండకపోవచ్చు. ఈ ఆర్థిక వ్యవస్థలో, రహదారులు, విద్య, వైద్య సేవలు, సమాచార సేవలను ఎక్కువ పరిమాణంలో తప్పకుండా అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంటుంది.

(b) ఈ వస్తుసేవలను సరఫరా చేయడం కోసం ప్రభుత్వానికి, సమర్థవంతమైన పరిపాలనా యంత్రాంగం ఉండకపోవచ్చు. ముఖ్యంగా వెనుకబడిన దేశాలలో ప్రభుత్వ పరిపాలనా యంత్రాంగం సామర్థ్యం తగినంతగా ఉండదు. ఈ ప్రభుత్వ యంత్రాంగానికి తగినంత సంఖ్యాత్మక సమాచారం కూడా ఉండదు.

(c) ఈ రోజుల్లో, ప్రభుత్వరంగ సంస్థల నిర్వహణ సామర్థ్యం గర్హింపదగిన విధంగా ఉంది. ఈ సంస్థలలో చొరవ, ప్రేరణ తగినంతగా ఉండవు.

BRAOU

(d) ప్రభుత్వ కార్యకలాపాల విస్తృతి, దాని విధానాల రాజకీయ, సామాజిక అంగీకార యోగ్యతపై ఆధారపడి ఉంటుంది, కొన్ని సందర్భాలలో రాజకీయ వాతావరణ, కొన్ని ప్రభుత్వ కార్యకలాపాలకు వ్యతిరేకంగా ఉండవచ్చు.

(e) చివరగా, ప్రైవేట్, ప్రభుత్వ రంగాల మధ్య అనివార్యంగా పరస్పరాధారంగా, ఇంకా ఒకదానిపై మరొకటి పనిచేయడం జరుగుతుంది. కాబట్టి, ప్రభుత్వ కార్యకలాపాల విస్తృతిని, వస్తువుల సామాజికత్వాన్ని బట్టి మాత్రమే నిర్ణయించలేమని మనం గుర్తించాలి. దీని ఆధారంగా, ప్రభుత్వం తన కార్యకలాపాల విస్తృతిని నిర్ణయించడమే కాకుండా, ప్రైవేట్ రంగం కార్యకలాపాలను ఎంతవరకు నియబద్ధంచేయాలో కూడా ఎంపిక చేసుకోవలసి ఉంటుంది.

## 1.6 ప్రభుత్వ విత్తశాస్త్ర నిర్వచనం - దాని పరిధి

ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వపాత్ర ప్రాముఖ్యాన్ని మనం ఇంతవరకు పరిశీలించాం. ప్రభుత్వం, ఆర్థిక వ్యవస్థలో, తనకుతాను పోషించుకోవడమే కాకుండా, ఎన్నో కార్యకలాపాలను పోషించుకోవడమే కాకుండా ఎన్నో, కార్యక్రమాలను చేపడుతుంది. ఈ కార్యక్రమాల నిర్వహణకోసం అవసరమైన విత్తాన్ని ప్రభుత్వం వివిధ రూపాలలో సమకూర్చుకోవలసి ఉంటుంది. ఇది, ప్రభుత్వ విత్త ఇతివృత్త (Subject matter) పరిశీలనకు దారితీస్తుంది. సుస్పష్టంగా, ప్రభుత్వ విత్తశాస్త్రం ప్రభుత్వ కార్యకలాపాలకు విత్తం సమకూర్చడానికి సంబంధించింది. ప్రభుత్వవిత్తమనేది, ప్రభుత్వ ఖజానా విత్త సంబంధమైన ప్రక్రియలను చర్చించే అంశం అని చెప్పవచ్చు. కానీ, ఇది చాలా పరిమితమైన నిర్వచనం. ప్రారంభంలో, ప్రభుత్వ విత్తాన్ని పరిమితమైన రీతిలో నిర్వచించడం జరిగింది.

పెట్టుబడిదారీ వ్యవస్థ తొలి రోజుల్లో; ప్రభుత్వ రంగం కన్నా ప్రైవేట్ రంగం ఎల్లప్పుడూ ఎక్కువ సమర్థవంతంగా పనిచేస్తుందని విస్తృతమైన నమ్మకముండేది. దీని కనుగుణంగా, అర్థశాస్త్రం ఆరోజుల్లో స్వేచ్ఛావ్యాపారాన్ని (Free trade) సమర్థించడం జరిగింది. కాబట్టి, ప్రభుత్వం మార్కెట్ శక్తుల పనితీరుతో ఏ మాత్రం జోక్యం చేసుకోకూడదని వాదించడంజరిగింది. ప్రభుత్వ కార్యకలాపాలు, కేవలం, కనీస అవసరాలను తీర్చడానికి, సమాజంలో శాంతి భద్రతలు నెలకొల్పడం, సమాజానికి అవసరమయ్యే న్యాయవ్యవస్థను నెలకొల్పడం, దేశాన్ని విదేశీ దురాక్రమణ నుంచి కాపాడడం వరకే పరిమితం కావాలి. వీటితోపాటు, ప్రైవేట్ రంగం చేపట్టలేని, సామాజిక స్థిర పెట్టుబడులను సృష్టించి వాటి నిర్వహణ బాధ్యతను కూడా చేపట్టాలి.

స్వేచ్ఛా వ్యాపార సిద్ధాంతం ప్రకారం, ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థకు బాహ్యాంకమని (Extraneous) భావించడం జరిగింది. ఈ స్వేచ్ఛా వ్యాపార ఆర్థికవ్యవస్థను దాదాపు ప్రైవేట్ రంగం ఆర్థిక వ్యవస్థగా నమ్మడం జరిగింది. అందువల్ల ప్రభుత్వ రంగం, ప్రైవేట్ రంగానికి అనుబంధంగా ఉండి దానికి సహాయం చేయాలి. కానీ, ప్రభుత్వరంగం, ప్రైవేట్ రంగం స్థానాన్ని ఎప్పుడూ ఆక్రమించకూడదు. కాబట్టి, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల మధ్య ఆర్థిక కార్యకలాపాల కేటాయింపును నిర్ణయించడం అనే ప్రశ్న తలెత్తలేదు. వాస్తవానికి, ప్రభుత్వ కోశాగారాన్ని ఏ విధంగా పనిచేయాలి అనే విశ్లేషణకు సంబంధించిన ప్రశ్న మాత్రమే ఉదయించింది. ప్రభుత్వ విత్తశాస్త్రానికి, ప్రభుత్వ ఖజానా ప్రక్రియతో సంబంధం ఉంటుందని భావించడం జరిగింది. కాబట్టి, ప్రభుత్వ విత్తశాస్త్రాన్ని కోశాగారానికి సంబంధించిన శాస్త్రంగా భావించేవారు. ప్రభుత్వ విత్త సమస్యలను, ప్రభుత్వ కోశానికి

సంబంధించిన సమస్యలుగా భావించడం జరిగింది. కార్ల్. సి. షెప్, ఈ సందర్భంగా, "ప్రభుత్వ విత్తం అనే పదం" వ్యవహారికంగా, ప్రభుత్వం తన వ్యయం కోసం సృష్టించిన నిధులను గురించి చేసే అధ్యయనమని" తెలిపాడు.

ఈ రోజుల్లో, ప్రభుత్వం, ప్రైవేట్ రంగాల మధ్య పరస్పర ఆధారాల, ఇంకా పరస్పర ప్రభావాలను తగురీతిన గుర్తించడం జరిగింది, సైద్ధాంతిక చర్చలలో, వాడుకలో కూడా, ప్రభుత్వానికి చెప్పుకోదగినంత పాత్ర అప్పగించడం జరిగింది. కాలం గడిచిన కొద్దీ, సంక్షేమ రాజ్యం అనే భావనకు ప్రాబల్యం లభించింది. దీనికి అనుగుణంగా ప్రభుత్వ విత్తశాస్త్రం పరిధి విస్తృతమైంది. వ్యాపార చక్రాలను అదుపులో ఉంచడం, నిరుద్యోగాన్ని తగ్గించడం, ఆదాయ, సంపద పంపిణీలో న్యాయాన్ని చేకూర్చడం, మూలధన సంచయనానికి తోడ్పడం, ప్రాంతీయ అసమానతలను తగ్గించడం ఇంకా పేదరికాన్ని తగ్గించడం లాంటి లక్ష్యాలు సాధించటం కోసం తగిన కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టాలని ఆశించడం జరిగింది. పై లక్ష్యాల సాధన కోసం అనేక ప్రభుత్వాలు లాంఛన ప్రాయమైన ప్రణాళికలను చేపట్టాడు. ఈ కొత్త దృక్పథానికి అనుగుణంగా, ప్రభుత్వ విత్తశాస్త్రం విశాలమైన నిర్వచనాలు మనకు తారసపడుతాయి. ఉదాహరణకు, ఆర్. ఎ. మస్‌గ్రేవ్ "ప్రభుత్వ ఆదాయ-వ్యయాల ప్రక్రియల చుట్టూ కేంద్రీకృతమయ్యే సంశ్లిష్టమైన సమస్యల అధ్యయనం చేసే దానిని సంప్రదాయంగా, ప్రభుత్వ విత్తశాస్త్రమని పిలుస్తాడు. ప్రభుత్వ కుటుంబం (Public Household), ప్రక్రియలకు ఆదాయ - వ్యయాలకు సంబంధించిన ద్రవ్య ప్రవాహాలుంటాయి. ప్రభుత్వ విత్తశాస్త్ర ప్రధాన సమస్యలు విత్తానికి మాత్రమే పరిమితం కావు. ప్రభుత్వ బడ్జెట్ ప్రక్రియలలో ఉత్పన్నమయ్యే ఆర్థిక విధానం అంశాలను పరిశీలించడం ప్రభుత్వవిత్తశాస్త్రం విధి అని చెప్పాలి. బుచానన్ ప్రకారం," ప్రభుత్వ విత్తాన్ని ఒక విభాగంగా భావించి, దానిని ప్రభుత్వ విత్తశాస్త్ర అధ్యయనాంశంగా నిర్వచించవచ్చు. ప్రత్యేకంగా, ప్రభుత్వ ఆర్థికకార్యకలాపాన్ని ఒక విభాగంగా భావించి ప్రభుత్వ విత్తశాస్త్రం దానిని అధ్యయనం చేస్తుంది.

ఈ విధంగా ప్రభుత్వ విత్తశాస్త్రం, ప్రభుత్వ ధనాగారం పనితీరునేకాకుండా, ఈ ధనాగారం అవలంబించే వివిధ విధానాల పర్యవసానాలను కూడా అధ్యయనం చేస్తుంది. ఆర్. ఎ. మస్‌గ్రేవ్, ప్రభుత్వాన్ని ఒక కుటుంబంగా పరిగణించాలంటాడు. అటువంటి ప్రభుత్వ కుటుంబానికి కొన్ని లక్ష్యాలు ఉంటాయి. ఆ లక్ష్యాలను మూడు వర్గాలుగా విభజించవచ్చు: (1) అభిలషణీయ వనరుల కేటాయింపు; (2) సమాజానికి ఆమోదయోగ్యమైన రీతిలో సంపద, ఆదాయ పంపిణీలలో సర్దుబాటు; (3) ధరల ఉద్యోగిత స్థిరీకరణ ఇంకా, మూలధన రూపకల్పన, ఆర్థికాభివృద్ధి లక్ష్యాలను కూడా చేర్చవచ్చు. సంక్షిప్తంగా, ప్రభుత్వ విత్తం సవివరమైన అధ్యయనం బడ్జెట్ విధానాల సూత్రీకరణ, వాటి అమలుతో సంబంధం ఉన్న వివిధ దశలను తెలిపేదే ప్రభుత్వవిత్తశాస్త్రం. ప్రభుత్వ కుటుంబం తనంతట తాను ఏ విధంగా పనిచేస్తుంది అనే చర్చద్వారానే కాకుండా, ప్రత్యామ్నాయ కోశ విధానాల అమలు వల్ల ప్రైవేట్ రంగం ఏ రీతిలో ప్రతిస్పందిస్తుంది అనే చర్చ ద్వారా కూడా, ప్రభుత్వ విత్త సిద్ధాంతంలో తగిన సారాంశాలను రాబట్టవచ్చు. ఉదాహరణకు, కోశవిధాన చర్యలలో, పన్నులు, వ్యయం, ప్రభుత్వ ఋణం ఇమిడి ఉంటాయి. ఈ ప్రకారంగా, మస్‌గ్రేవ్ దృక్కోణం, ప్రభుత్వ కుటుంబం ప్రధాన లక్ష్యాలపై దృష్టి కేంద్రీకరించడానికి చాలా ఉపయోగపడుతుంది. అయినప్పటికీ కోశవిధాన వివిధ అంశాల పరిజ్ఞానం లేకపోతే, ఇంకా సుస్థాపరమైన అంశాలను ప్రభుత్వం విత్తశాస్త్ర విశ్లేషణ పరిగణలోకి తీసుకోకపోతే, మస్‌గ్రేవ్ దృక్కోణం మనకు అంతగా తోడ్పడక పోవచ్చు.

BRAOU

తరుచుగా, ఆధునిక ప్రభుత్వం, అనేక స్థాయుల (కేంద్ర, రాష్ట్ర, స్థానిక) లో పనిచేస్తుంది. కాబట్టి, ప్రభుత్వ విత్త శాస్త్రం, వివిధ స్థాయులలోని ప్రభుత్వ విధానాలు, విత్తసంబంధమైన సమస్యలను పరిశీలిస్తుంది. ఇంకా, వివిధ స్థాయుల్లలోని ప్రభుత్వాల మధ్య ఉన్న విత్తసంబంధాలను కూడా అధ్యయనం చేస్తుంది.

ప్రభుత్వ విత్తశాస్త్రం అధ్యయనం చేసే అంశాలను కింద తెలిపిన భాగాలలో విభజింపవచ్చు.

**(1) ప్రభుత్వ ఆదాయ సిద్ధాంతం :** ఈ భాగం, ప్రభుత్వం పొందే ఆదాయం మూల స్థానాలను పరిశీలిస్తుంది. ఇది, వివిధ ఆదాయ రూపాల తులనాత్మక లాభ నష్టాలను విశ్లేషిస్తుంది. ఇంకా, వివిధ ఆదాయ రూపాల మధ్య ఎంపికను నిర్ణయించే సూత్రాలను కూడా చర్చిస్తుంది. ప్రభుత్వాదాయ వివిధ మూలములలో, (a) పన్నులు, (b) ప్రభుత్వ రుణం, (c) అదనపు కరెన్సీ సృష్టీకరణ, పత్యేక దృష్టిని ఆకర్షిస్తాయి.

(a) పన్నుల అధ్యయనంలో, పన్నుల ఎంపికను నిర్ణయించే పలు సూత్రాలు ఆర్థిక వ్యవస్థ పనితీరుపై పన్నుల ప్రభావాలు పరిశీలించడమవుతుంది.

(b) ప్రభుత్వ అధికారులు అదనపు కరెన్సీని ముద్రించడం వల్ల లాభనష్టాలు ఉన్నాయి. కాబట్టి, ప్రత్యేక శ్రద్ధ అవసరం.

(c) అదే విధంగా, ప్రభుత్వఋుణ సమస్యలను వేరుగా అధ్యయనం చేయడం అనుకూలంగా ఉంటుంది. ఆధునిక ప్రభుత్వాలకు ప్రభుత్వ ఋుణం ఒక ముఖ్యమైన ఆదాయ మూలం. ప్రభుత్వ ఋుణం, ఆర్థిక వ్యవస్థ పని తీరును క్రమబద్ధీకరించడానికి ఒక ముఖ్యమైన సాధనంగా పనిచేస్తుంది.

BRAOU

**(2) ప్రభుత్వ వ్యయ సిద్ధాంతం:** ప్రభుత్వం, దాని వ్యయం ద్వారా, ఆర్థిక వ్యవస్థ విత్త ప్రవాహాలకు తోడ్పడుతుంది. ఇంకా, ఇది డిమాండ్, సప్లయ్, తీరులను ప్రభావితం చేస్తుంది. ఇది సంక్షేమ, వృద్ధి స్థిరీకరణ, ప్రభుత్వ ఇతర విధానాలను అమలు పరచడానికి ఒక గొప్ప సాధనంగా పనిచేస్తుంది.

**(3) విత్తసంబంధమైన పరిపాలన:** ఈ భాగంలో, ప్రభుత్వ బడ్జెట్ రూపకల్పన, దాని ఆమోదం, అమలు, తనిఖీ లాంటివి చర్చించడం జరుగుతుంది.

**(4) ఆర్థిక స్థిరీకరణ, ఆర్థికాభివృద్ధి, ఆదాయపంపిణీ న్యాయం:** ఆర్థిక విధానపు ఈ అంశాలకు, ప్రభుత్వ విత్త సిద్ధాంత చర్చలో చాలా ప్రాముఖ్యం ఉంటుంది.

**(5) సంయుక్త రాజ్య సంబంధమైన విత్తం:** ప్రభుత్వం వివిధ స్థాయులలో పరిపాలన సాగించడం వల్ల, దీని కనుగుణంగా వివిధ ప్రభుత్వ స్థాయుల మధ్య వనరుల, విధుల విభజన అవసరమవుతుంది. వివిధ స్థాయులలోని ప్రభుత్వాల మధ్య విత్త సంబంధమైన ప్రవాహాలు, అసమానతలు, వాటి క్రమబద్ధీకరణకు సంబంధించిన సమస్యలు ఉత్పన్నమవుతాయి. ఇంకా, ఇవన్నీ కలిపి, ఆధునిక ప్రభుత్వ విత్త శాస్త్ర సమగ్రమైన భాగంగా ఉంటాయి.

## 1.7 ప్రభుత్వ విత్తం, ప్రైవేట్ విత్తం - తులనాత్మక పరిశీలన

ప్రభుత్వ, ప్రైవేట్ విత్తంల మధ్య పోలికలు భేదాలు రెండింటినీ చర్చించవలసిన అవసరం ఉంది. ప్రైవేట్ విత్తం అంటే ఏ వ్యక్తుల, సంస్థల విత్త సంబంధమైన విధానాలు, సమస్యలు అని చెప్పవచ్చు. ప్రభుత్వ విత్తం గురించి ఇదివరకే తెలుసుకొన్నాం. మొదటి, ప్రభుత్వ, ప్రైవేట్ విత్తాల మధ్య పోలికలను పరిశీలించి, వాటి మధ్యఉన్న భేదాలను తెలుసుకొందాం.

### 1.7.1 ప్రభుత్వ ప్రవేట్ విత్తాల మధ్య సారూప్యాలు

ఆధునిక ఆర్థిక వ్యవస్థలు ద్రవ్యాన్ని ఉపయోగించే వ్యవస్థలుగా చెప్పవచ్చు. అంటే, ఆర్థిక వ్యవస్థ తాలూకు ప్రక్రియలలో ఎక్కువడానికి విత్త సంబంధమైన ప్రతిరూపాలుంటాయి. అయినా, కొన్ని కార్యకలాపాలు విత్తంతో సంబంధం లేనివి కావచ్చు. కానీ, ఆర్థికవ్యవస్థ కార్యకలాపాల అధిక భాగంలో విత్త సంబంధమైన హక్కుల సృష్టి, వాటి ఉపయోగం చేర్చబడి ఉంటాయి. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల రెండింటి కార్యకలాపాలు, కొనుగోలు, అమ్మకాలు, ఇతర వ్యవహారాలతో కూడి ఉంటాయి. అదే విధంగా, ఈ రంగాలు, ఉత్పత్తి, వినిమయం, పొదుపు, మూలధనసంచయనం, పెట్టుబడి మొదలయిన కార్యకలాపాలలో నిమగ్నమై ఉంటాయి. ప్రభుత్వ రంగం, తన కార్యకలాపాల నిర్వహణకు కావలసిన విత్తాన్ని సమకూర్చుకోవడానికి, రుణం తీసుకోవడం, చెల్లించడం మొదలయినవి చేస్తుంది. అదే విధంగా, ప్రైవేట్ వ్యక్తులు లేదా సంస్థలు కూడా, అప్పులు ఇవ్వడం, తీసుకోవడం, వసూళ్ళు, చెల్లింపులు మొదలయినవి చేస్తుంది. ఈ విషయాలలో, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలు ఒకదానికొకటి పోలి ఉంటాయి.

ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలు రెండూ సమాజం కోరికలను సంతృప్తి పరచడంలో నిమగ్నమై ఉంటాయి. మొత్తం ఆర్థిక కార్యకలాపాలను ఈ రెండు రంగాలు పంచుకొంటాయి. ఈ రెండు రంగాల దగ్గర వాటి పరిమితమైన వనరులుంటాయి. ఈ రంగాలు, అత్యంత ముఖ్యమైన కోరికలను మొట్టమొదట సంతృప్తి పరిచే విధంగా సాధ్యమైనంత ఉత్తమ నిర్ణయాలు తీసుకోవడానికి ప్రయత్నిస్తాయి. కానీ ఈ రెండు రంగాల మధ్య భేదాలు చాలా తీక్ష్ణంగా ఉంటాయి.

BRAOU

### 1.7.2 ప్రభుత్వ, ప్రవేటు విత్తాల మధ్య భేదాలు

ప్రైవేట్ వ్యక్తులు లేదా సంస్థలు వాటి వనరులకు లోబడి వ్యవహరించవలసి ఉంటుంది. ప్రైవేట్ వ్యక్తులు, సంస్థలు వాటి బడ్జెట్‌లో లోటును కొంత కాలం వరకే భరించగలవు. ప్రభుత్వం, అలాకాకుండా, శాశ్వత లోటు బడ్జెటు భరించగల స్థితిలో ఉంటుంది. ప్రైవేట్ వ్యక్తి (లేదా సంస్థ) తను ఇంతకు ముందు తీసుకొన్న ఋణాన్ని చెల్లించక పోతే తన పరపతిని కోల్పోతాడు. కాని, ప్రభుత్వం, అలాకాకుండా, ఇంతకుముందు తీసుకొన్న ఋణానికి, మరికొంత ఋణాన్ని కలపవచ్చు. ఈ విధంగా చేసినట్లైతే, ప్రభుత్వం తన పరపతిని కోల్పోవలసిన అవసరంలేదు. వాస్తవానికి, అనేక ప్రభుత్వాలు ఈ విధంగానే చేస్తున్నాయి. దీని ఫలితంగా, చాలా దేశాలలో జాతీయాదాయంలో ప్రభుత్వ ఋణం నిష్పత్తి పెరుగుతోంది. అయితే, ప్రభుత్వ, ప్రైవేట్ విత్తానికి మధ్య భేదం, ఋణ పరిమాణం బట్టి మాత్రమే కాకుండా, దీనితో సమానంగా ఋణం ఏ రూపంలో ఉంటుంది, ఋణగ్రస్తుడు చెల్లించే వడ్డీపై కూడా ఈ భేదం ఆధారపడి ఉంటుంది. తిరిగి చెల్లించవలసిన అవసరం

115051
330
BRT

లేని ఋణాలను ప్రైవేట్ సంస్థ సృష్టించలేదు. కాని ఇలాంటి ఋణాలను, ప్రభుత్వం సృష్టించవచ్చు. ప్రభుత్వం, అంతర్గతంగా (అంటే తన అధికారానికి లోబడి ఉండే ప్రజల నుంచి), బహిర్గతంగా (అంటే విదేశీయుల నుంచి) అప్పు తీసుకోవచ్చు. కానీ, ప్రైవేట్ సంస్థలు, ఈ భావంతో, అంతర్గత ఋణాలను సృష్టించలేవు. కేవలం, ప్రైవేట్ సంస్థలు బహిర్గత ఋణాలను సృష్టించలేవు. కేవలం, ప్రైవేట్ సంస్థలు బహిర్గత ఋణాలను మాత్రమే సృష్టించగలవు. ఇంకా, ప్రభుత్వపరపతి, మార్కెట్‌లో ఎక్కువగా ఉంటుంది. కాబట్టి, అది ప్రైవేట్ సంస్థల కన్న తక్కువ వడ్డీరేటుతో ఋణం తీసుకోవచ్చు. సాధారణంగా ప్రభుత్వానికి కేంద్ర బ్యాంకు మద్దతు ఉంటుంది. ఋణాన్ని సృష్టించే ప్రక్రియలో కేంద్రబ్యాంకు ప్రభుత్వ ఏజెంటుగా పనిచేస్తుంది. ప్రభుత్వం, బ్యాంకుల, ఇతర విత్త సంబంధమైన సంస్థలనుంచి సౌకర్యాలను స్వేచ్ఛగా ఉపయోగించుకోగలుగుతుంది. కొన్ని సందర్భాలలో, ప్రభుత్వం పరోక్ష నిర్బంధ పద్ధతులను అనుసరించి తక్కువ వడ్డీరేటుకు ఋణాన్ని పొందుతుంది. భారతదేశంలో, దీనిని ప్రభుత్వం "హామీ మార్కెట్" (Captive market) అని పిలుస్తారు.

ప్రభుత్వ, ప్రైవేట్ విత్తాల మధ్య మరొక భేదం ఏమిటంటే, ప్రభుత్వం కరెన్సీని సృష్టించవచ్చు. ఇలా సృష్టించిన కరెన్సీని ఋణ చెల్లింపులలో ఉపయోగించవచ్చు. ఋణదాతలు దీనిని తిరస్కరించడానికి వీలులేదు. ప్రభుత్వం సృష్టించే కరెన్సీ చట్టబద్ధమవుతూంది. కాగితపు కరెన్సీని ప్రవేశపెట్టి, ప్రభుత్వం మెల్లమెల్లగా కరెన్సీని సృష్టించే అధికారాన్ని పెంచుకున్నది. ఇప్పుడు, ప్రభుత్వాలు విచక్షణారహితంగా కరెన్సీని సృష్టిస్తున్నాయి. కానీ, ఈ విధంగా, ప్రైవేట్ వ్యక్తులు లేదా సంస్థలు చేయలేవు. ప్రైవేట్ సంస్థల ఋణపత్రాలు చట్టబద్ధమైన చలామణి ద్రవ్యం కాలేదు. ప్రైవేట్ వ్యక్తులు లేదా సంస్థలు ఎల్లప్పుడూ తమ ఋణాన్ని తిరిగి చెల్లించవలసిందేనని ఆశించడం జరుగుతుంది. ప్రభుత్వ, ప్రైవేట్ విత్తంలో అనుసరించే దృక్కోణాలలో కూడా భేదం ఉంది. ప్రైవేట్ విత్తం "మార్కెట్ సూత్రం" అనుసరిస్తుంది. కానీ, ప్రభుత్వ విత్తం బడ్జెట్‌సూత్రం అనుసరిస్తుంది. ఈ బడ్జెటు సూత్రం సారం ఏమిటంటే, ప్రభుత్వం అందించే వస్తుసేవలు, లాభాపేక్షతో కాకుండా, అందరికీ ప్రయోజనాన్ని చేకూర్చే సామాజిక, ఆర్థిక లక్ష్యాల ఆధారంగా సమకూర్చుతాయి. ప్రభుత్వం, తను అందించే వస్తుసేవల విషయంలో సమాన ప్రతిఫల (quid-pro-quo) సూత్రం అనుసరించదు.

తరచుగా, ప్రైవేట్ విత్తాన్ని స్వల్పకాల దృష్టితో చూడడం జరుగుతుంది. కానీ, ప్రభుత్వం దీర్ఘకాల దృష్టితో చూస్తుంది. ప్రభుత్వం, ఆర్థిక వ్యవస్థ మొత్తం క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, దీర్ఘకాలంలో కానీ లేదా స్వల్పకాలంలో కానీ, అవసరమైతే నష్టాలకు కూడా వెనుకాడకుండా నిర్ణయాలు తీసుకొంటుంది. కొన్ని సందర్భాలలో ప్రభుత్వం త్వరితగతిన వచ్చే ప్రతిఫలాలను త్యాగం చేసి, పెట్టుబడి పెడుతుంది. ఉదాహరణకు, అంతరిక్ష పరిశోధనపై పెట్టుబడి, కుటుంబ సంక్షేమం పై పెట్టుబడి ఈ కోవకు చెందినవి.

ప్రైవేట్ వ్యక్తి (లేదా సంస్థ), మొదట తన ఆదాయంను మదింపు చేసుకొని, తన వ్యయాన్ని నిర్ణయించుకొంటాడు. అలాకాకుండా, ప్రభుత్వం సాధారణంగా మొదటి తన వ్యయాన్ని నిర్ణయించి, తరవాత దానికి కావలసిన ఆదాయం సమకూర్చుకోడానికి ప్రయత్నిస్తుంది.

ఈ విధంగా ప్రభుత్వ, ప్రైవేట్ విత్తానికి మధ్య పోలికలు ఉన్నా ఈ రెండింటి మధ్య కొన్ని ముఖ్యమైన భేదాలు ఉన్నట్టు మనం పైన తెలుసుకొన్నాం. ప్రభుత్వ విత్తం గురించి అధ్యయనం చేసేటప్పుడు, ఈ భేదాలను దృష్టిలో ఉంచుకోవాలి. కానీ, ప్రభుత్వ విత్తం ప్రధాన లక్షణాలను

తెలుసుకోవడానికి, ప్రభుత్వ రంగం, ఆర్థిక వ్యవస్థలో ప్రధాన భాగం అని గుర్తుంచుకోవాలి. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల కార్యకలాపాలకు పరస్పరం సంబంధం ఉంటుంది. ఇంకా, ఈ రంగాల కార్యకలాపాలు పరస్పరం ఆధారపడి, ఒక రంగం నుంచి ఇంకొక రంగానికి వనరుల బదిలీకి కారణం అవుతాయి. కాబట్టి, ప్రభుత్వం అనుసరించే విధానాలను, ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని, ప్రభుత్వ విత్తాన్ని విశ్లేషించాలి.

ప్రభుత్వ విత్తం లక్షణాలను, దాని సూత్రాలను అర్థం చేసుకోవడానికి ఆర్థిక వ్యవస్థ ఏ విధంగా పనిచేస్తుంది అనే విషయాన్ని తెలుసుకోవాలి. ఇంకా, ఆర్థిక వ్యవస్థలో విత్త ప్రవాహం ఏ విధంగా జరుగుతుందో, దాని కనుగుణమైన ఆర్థిక కార్యకలాపాలు ఏవిధంగా నిర్వహింపబడుతున్నాయో కూడా తెలుసుకోవాలి. ప్రభుత్వ విత్త శాస్త్రం, పై విషయాలను దృష్టిలో ఉంచుకొని దాని ఇతివృత్తంను చర్చించాల్సిన అవసరముంది.

## 1.8 ప్రభుత్వ విత్తం - ఆర్థిక వ్యవస్థ

ప్రభుత్వ కార్యకలాపాలు కనీస స్థాయిలో ఉండాలని ప్రభుత్వ విత్త అధ్యయనం సంప్రదాయ వాదుల దృక్కోణం సూచించినట్లు మనం ఇదివరకే తెలుసుకొన్నాం. ఈ సూచన ప్రైవేట్ రంగం ఎల్లప్పుడూ ప్రభుత్వ రంగం కన్న ఎక్కువ సమర్థవంతంగా పనిచేస్తుందనే ప్రమేయంపై ఆధారపడి ఉంది. సాధ్యమైనంత వరకు, ఆర్థిక కార్యకలాపాలను ప్రైవేట్ రంగానికి, మాత్రే అప్పగించాలని వాదించడం జరిగింది. దీనికి అనుగుణంగా, ప్రభుత్వానికి ఎల్లప్పుడూ సమతౌల్య బడ్జెటు ఉండాలి. బడ్జెటులోని లోటు, ప్రభుత్వాన్ని మార్కెట్టుకు ఋణపడేలా చేస్తుంది. ఒకవేళ, ప్రభుత్వం తన బడ్జెటులో లోటుకు పూనుకుంటే, దాని నుంచి త్వరగా విముక్తి పొందాల్సి ఉంటుంది. బడ్జెట్ లోటువల్ల ఆర్థిక వ్యవస్థలోని వనరులు ప్రైవేట్ రంగం నుంచి ప్రభుత్వ రంగానికి బదలీ అవుతాయి. బాధ్యతా రహితమైన బడ్జెట్ లోటుకు పూనుకుంటే, అది ద్రవ్యోల్బణఒత్తిడులను సృష్టిస్తుంది. అదే విధంగా, మిగులు బడ్జెట్, ఆర్థిక వ్యవస్థలో డిమాండ్‌ను తగ్గించి నిరుద్యోగం, ఆర్థికమాంద్య పరిస్థితులకు దారితీసే ప్రమాదం ఉంది.

కాలక్రమేణ, మార్కెట్ యంత్రాంగం ఎల్లప్పుడూ మంచి ఫలితాలు ఇవ్వదని గుర్తించడం జరిగింది. మార్కెట్ యంత్రాంగం కొన్ని అవాంఛనీయ ఫలితాలకు దారితీస్తుంది. మార్కెట్ ఆర్థిక వ్యవస్థ వ్యాపార చక్రాల పరిమాణం మరింత తీక్షణమవుతుంది. ఇది, ఆర్థిక వ్యవస్థలో ఉద్యోగిత, ఆదాయాన్ని స్థిరీకరించవలసిన అవసరాన్ని సూచిస్తుంది. అందువల్ల, ఈ రోజుల్లో ప్రభుత్వ విత్త అధ్యయనంలో ఆర్థికవ్యవస్థ స్థిరీకరణ పై చర్చ ఒక అంతర్భాగంగా ఉంది. ఇంకా, మార్కెట్ యంత్రాంగం, సంపద, ఆదాయ అసమానతలను సృష్టించడమేగాకుండా నాటిని కొనసాగించి తీవ్రతరం చేస్తుంది. మార్కెట్ యంత్రాంగంలో ఆదాయ పంపిణీ, సమాజ సభ్యుల సాపేక్ష అవసరాల ఆధారంగా జరగదు. దీనికి బదులుగా, ఆదాయ పంపిణీ, ఉత్పత్తి కారకాలుండటాన్ని బట్టి జరుగుతుంది. ఇంకా, ఉత్పత్తి కారకాల ధరలపై కూడా ఆధారపడి ఉంటుంది. వీటన్నింటికీ అదనంగా, ఈ వ్యవస్థలో సామాజిక భద్రత కొరవడింది. మార్కెట్ వ్యవస్థలో సమాజ సభ్యులు నిరుద్యోగులైతే లేదా అనారోగ్యానికి గురి అయితే వారు ఎలాంటి సహాయానికి అర్హులు కారు. అంతేకాకుండా సామాజిక, యోగ్యమైన వస్తువుల సరఫరా చేయడానికి ప్రధానంగా మార్కెట్ యంత్రాంగం ఉచితమైంది కాదు.

పై విచారణలన్నీ, ప్రైవేట్ రంగానికి ఒక సార్థకమైన ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ రంగాన్ని సమర్థిస్తాయి. ఈ రోజుల్లో ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించడంలో ఎక్కువ శ్రద్ధ చూపుతున్నది. స్థిరీకరణ కోసం, దేశంలో సార్థకమైన డిమాండ్‌ను క్రమబద్ధం చేయవలసిన అవసరం ఉంది. దీని కనుగుణంగా, సమతౌల్య బడ్జెట్ కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రయత్నించాలనే పాతలోకోక్తి విశ్వాసాన్ని కోల్పోయింది. ఇది, విధియుక్తమైన విత్త (Functional Finance) విధానాన్ని అవలంబించటానికి దారి తీసింది. దీని ప్రకారం, బడ్జెట్ సమతుల్యంగా కానీ లేదా అసమతౌల్యంగా కానీ ఉండాలనే అవసరం లేదు. కానీ ఆర్థిక వ్యవస్థలో ఉద్యోగిత, ఆదాయంలో పెరుగుదల ఇంకా వాటిలో సుస్థిరత అవసరం ఉంటుంది. ఇక్కడ, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలు కలిసి సృష్టించే సమిష్టి డిమాండ్‌ను నొక్కి వక్కాణించడం జరిగింది. ప్రభుత్వ లోటుబడ్జెట్‌కు లేదా మిగులు బడ్జెట్‌కు గాని పూనుకుంటే, ఏ మాత్రం బాధపడవలసిన అవసరం లేదు. ఇంకా, ఈ దృక్కోణం, ప్రభుత్వం ఋణాన్ని ఒక ప్రధాన సార్థకమైన ఆర్థిక విధాన సాధనంగా - ముఖ్యంగా ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించడంలో గుర్తించింది. ఇంగ్లాండ్‌లోని రాడిక్లిఫ్ (Radicliff) కమిటీ ఈ దృక్కోణాన్ని నొక్కి వక్కాణించడం జరిగింది. ప్రభుత్వ ఋణాన్ని ఆర్థిక వ్యవస్థ స్థిరీకరణ సాధనంగా ఏ విధంగా ఉపయోగించుకోవాలనడం చర్చనీయాంశమైనా, దీని ప్రాధాన్యత విషయంలో సందేహం లేదు.

## 1.9 గరిష్ఠ సామాజిక ప్రయోజన సూత్రం

ఈ సూత్రాన్ని ఏ.సి. పిగూ, డాల్టన్ అనే అర్థశాస్త్రవేత్తలు ప్రతిపాదించారు. వీరు, అభిలషణీయ ప్రభుత్వ వ్యయ పరిమాణాన్ని నిర్ణయించడానికి, బడ్జెట్ విధానం రెండు సూత్రాలను ప్రతిపాదించారు. మొదటిది; ప్రతి వ్యయం ఉపాంత సంతృప్తి, వివిధ సామాజిక ఉపయోగాల మధ్య సమానమయ్యే విధంగా వనరుల కేటాయింపు జరగాలి. రెండోది ప్రభుత్వ వ్యయంలో ప్రతి చివరి రూపాయి నుంచి వచ్చే సంతృప్తి, పన్నుల రూపంలో చెల్లించే ప్రతి రూపాయి వల్ల కలిగే అసంతృప్తి ఎప్పుడు సమానమవుతాయో అప్పుడు ప్రభుత్వం తన వ్యయాన్ని ఆపివేయాలి. దీనివల్ల ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలనుంచి పొందే ఆయా ఉపాంత సంతృప్తి సమానంగా ఉంటుంది.

BRAOU

ప్రమేయాలు : ప్రభుత్వ బడ్జెట్, సమాజం మొత్తానికి సాధ్యమైనంత ఎక్కువ సంక్షేమాన్ని సాధించడం కోసం రూపొందించి, అమలుచేయాలని చెప్పడం గరిష్ఠ సామాజిక ప్రయోజన సూత్రం ముఖ్య ఉద్దేశ్యం. ఈ సూత్రం కింది ప్రమేయాలపై ఆధారపడి ఉంది.

1. పన్నులు ఆర్థిక వ్యవస్థలో వనరుల బదిలీని కల్పిస్తాయి. ప్రభుత్వ ఆదాయం కేవలం పన్నుల ద్వారా సమకూర్చబడుతుంది. అంతేకాక ప్రభుత్వ బడ్జెట్‌లో లోటు కానీ లేదా మిగులు కానీ ఉండవు.
2. ప్రభుత్వం (లేదా రాజ్యం) మార్కెట్ ఆర్థిక వ్యవస్థకు పూర్తిగా బాహ్యంగా (Extraneous) ఉంటుంది.
3. ప్రభుత్వ వ్యయం క్షీణోపాంత సామాజిక ప్రయోజన సూత్రానికి లోబడి ఉంటుంది. పన్నులు పెరుగుచున్న కొద్దీ, ఉపాంత సామాజిక అసంతృప్తి సూత్రం అమలులో ఉంటుంది. అంటే ప్రభుత్వ వ్యయాన్ని మొదట సమాజానికి అత్యంత ప్రయోజనాన్ని చేకూర్చే కార్యకలాపాలకు తరలిస్తారు. ఇంకా ఏ కార్యకలాపాలలో వనరులు తక్కువగా ఉపయోగపడతాయో, ఆ కార్యకలాపాలపై పన్నులను విధిస్తారు.

పై మూడు ప్రమేయాల ఆధారంగా, ప్రభుత్వం తన పన్నుల, వ్యయ కార్యకలాపాలను పెంచిన కొద్దీ, వ్యయం ప్రతి అదనపు రూపాయి నుంచి ఉత్పన్నమయ్యే సామాజిక ప్రయోజనం తగ్గుతుంది. అదే సమయంలో, పన్నుల ప్రతి అదనపు రూపాయినుంచి ఉత్పన్నమయ్యే అసంతృప్తి పెరుగుతుంది. ఈ విధంగా, పన్నుల పెరుగుతున్న ఉపాంత సామాజిక అసంతృప్తి వ్యయం తాలూకూ తగ్గుతున్న ఉపాంత సామాజిక ప్రయోజనానికి సమానమయ్యే దశకు చేరుకోవడం జరుగుతుంది. ఈ దశలో, ప్రభుత్వం తన కార్యకలాపాలను విస్తృత పరచడం ఆపివేయాలి. ఈ దశను మించి, ప్రభుత్వం తన కార్యకలాపాలను విస్తృత పరచడం సమాజానికి ఏమాత్రం ప్రయోజనకారి కాదు. ఎందుకంటే, క్రితం వలె ప్రభుత్వ వ్యయపు అదనపు రూపాయి నుంచి పొందే ఉపాంత సామాజిక అసంతృప్తి కన్నా ఎక్కువగా ఉండదు. అయినప్పటికీ, పన్నుల, దాని కనుగుణమైన ప్రభుత్వ వ్యయాల మొత్తం అంతర్గత - ఉపాంత భాగాల (Intra-Marginal Units) పై నికరప్రయోజనం ఉంటుంది. ఇంకా, ఉపాంత సామాజిక ప్రయోజనం, ఉపాంత సామాజిక అసంతృప్తి సమానమైన స్థానంలో, ఈ నికర ప్రయోజనంల మొత్తం గరిష్ఠంగా ఉంటుంది.




పటం. 1.1. గరిష్ఠ సామాజిక ప్రయోజన సూత్రం

పైన పేర్కొన్న గరిష్ఠ సామాజిక ప్రయోజన సూత్రాన్ని రేఖా చిత్రం (1) ద్వారా వర్ణించవచ్చు. దీని ద్వారా ప్రభుత్వపు అభిలషణీయ పన్నుల, వ్యయాల కార్యకలాపాలను నిర్ణయించవచ్చు. ఒకటో పటంలో ప్రభుత్వ, వ్యయం, పన్నులు X - అక్షం పై సూచించడమైంది. సామాజిక ప్రయోజనం, అసంతృప్తి Y - అక్షం పై తెలపడం జరిగింది. Y - అక్షం పై తెలిపిన పరిమాణాలు, X-అక్షానికి దిగువన కొలిస్తే అవి రుణాత్మకంగా ఉంటాయి. ఫలితంగా, ప్రభుత్వ వ్యయం నుంచి పొందే

రెండవో ప్రమాణం సమాజం ఆర్థిక సంక్షేమానికి సంబంధించింది. ఇటువంటి సంక్షేమంలో రెండు అంశాలు ఇమిడి ఉన్నాయి. (a) ఉత్పత్తిలో మెరుగుదల, (b) జాతీయాదాయ పంపిణీలో మెరుగుదల. ప్రభుత్వ విత్తప్రక్రియలు ఈ రెండింటినీ మెరుగు పరిస్తే, అప్పుడు సమాజ శ్రేయస్సు గరిష్ఠమయిందని భావించాలి.

శ్రీమతి ఉర్సులా హిక్స్ కూడా; ఒక నిర్దిష్ట ప్రభుత్వ విత్త ప్రక్రియ నికర సమాజశ్రేయస్సును పెంచుతుందా లేదా అని చెప్పడానికి, రెండు ప్రమాణాలను అందించారు. ఒకటి, అభిలషణీయ ఉత్పత్తి, రెండోది, అభిలషణీయ ప్రయోజనం.

ఆమె ప్రకారం ఒక వేళ, మనం ఉత్పాదక వనరుల పునః కేటాయింపు ద్వారా మార్కెట్ వస్తువుల ఉత్పత్తిని పెంచలేక పోతే, ఇంకొక మార్కెట్ వస్తువు ఉత్పత్తిని తగ్గించకుండా, ఉత్పత్తిలో అభిలషణీయత సాధించినట్టుగా భావించాలా. ఆమె తెలిపిన అభిలషణీయ ఉత్పత్తి, ఒకవేళ సంపూర్ణ ఉద్యోగిత సాధించి, ప్రస్తుత ఉత్పాదక శక్తిలో వృధా లేకపోతే, సంతృప్తి పరుచబడుతుంది.

ఆమె అభిలషణీయ ప్రయోజనం, జాతీయాదాయ నిర్మాణాన్ని, దాని ప్రాథమిక అంశాల సాపేక్ష ప్రాముఖ్యతకు సంబంధించింది. జాతీయాదాయ నిర్మాణం మార్చడం చేత, దాని మొత్తం ప్రయోజనాన్ని పెంచవచ్చు, లేదా తగ్గించవచ్చు. జాతీయాదాయ నిర్మాణాన్ని మార్చడం ద్వారా మొత్తం ప్రయోజనాన్ని పెంచలేని స్థితి ఏర్పడినప్పుడు, అభిలషణీయ ప్రయోజనాన్ని సాధించినట్టుగా చెప్పవచ్చు:

ఏదైనప్పటికీ, ప్రభుత్వ కార్యకలాపాలు అభిలషణీయ స్థాయి ఒక స్థిరమైన పరిమాణం కాదు. దీని పరిమాణ స్థాయి, మన లక్ష్యాలు, వాటి ఆచరణ యోగ్యత లక్ష్యాల సాపేక్ష లాభనష్టాలు, ప్రభుత్వ పరిపాలనా నిర్వహణ సామర్థ్యం, సమాజం తాలూకు సంస్థాపరమైన, ఆర్థికపరమైన నిర్మాణం మొదలయిన అంశాలపై ఆధారపడి ఉంటుంది.

BRAOU

## 1.12 సారాంశం

ఈ భాగం ముందు, ఆర్థిక వ్యవస్థలో మార్కెట్ యంత్రాంగం లోపాలు, ప్రభుత్వ జోక్యానికి దారి తీశాయని తెలుసుకొన్నాం. మార్కెట్ ఆర్థిక వ్యవస్థ, ప్రజలకు కావలసిన వస్తుసేవలను అభిలషణీయ స్థాయిలో అందించలేదని గుర్తించడం జరిగింది. కాబట్టి, ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థలో జోక్యం చేసుకొని, సమాజ శ్రేయస్సును అధికం చేయవలసి ఉంటుంది. అయితే, వివిధ ఆర్థికవ్యవస్థలలో ప్రభుత్వ రంగం పాత్ర వేరు వేరుగా ఉంటుంది. పెట్టుబడిదారీ ఆర్థికవ్యవస్థలో ప్రభుత్వ రంగం పాత్ర చాలా పరిమితమైన స్థాయిలో ఉంటుంది. అలాకాకుండా, సామ్యవాద ఆర్థికవ్యవస్థలో, సమాజానికి అన్ని రంగాలలో ప్రభుత్వరంగం ఆధిపత్యం ఉంటుంది. మిశ్రమ ఆర్థికవ్యవస్థలో, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలు రెండూ కలసి, ఒక దానితో ఇంకొకటి సహకరించుకొంటూ తమ తమ కార్యకలాపాలు, సమాజ శ్రేయస్సును అధికం చేయడానికి, నిర్వహించవలసి ఉంటుంది. ఆధునిక పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలన్నీ దాదాపు మిశ్రమ ఆర్థికవ్యవస్థలని చెప్పాలి. మనదేశంలో కూడా మిశ్రమ ఆర్థికవ్యవస్థ ఉంది.

మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో, ప్రభుత్వ రంగం సామాజిక వస్తువులు, యోగ్యమైన వస్తువులు, మిశ్రమ సామాజిక వస్తువులను అందించటంతో పాటు, మూలధన సంచయనం, ఆర్థికవృద్ధి, ఆర్థిక సుస్థిరత, పేదరిక నిర్మూలన లాంటి లక్ష్యాలను సాధించటం కోసం ప్రయత్నిస్తుంది. అంతేకాకుండా, ఆర్థిక,

సామాజిక లక్ష్యాలను సాధించటానికి విద్య వైద్య, ఇతర సమాజాభ్యుదయ కార్యకలాపాలను చేపడు తుంది. కానీ, సామాజిక, ఆర్థిక లక్ష్యాలను సాధించటం కోసం, ప్రభుత్వం వద్ద తగినన్ని వనరులు, పరిపాలనా సామర్థ్యం తగినంతగా లేకపోవచ్చు. పై విషయాలు, ప్రభుత్వ విత్త అధ్యయనానికి దారి తీస్తాయి. కానీ, మొదట ప్రభుత్వ విత్త శాస్త్రాన్ని నిర్వచించవలసిన అవసరం ఉంది.

ప్రభుత్వ విత్తాన్ని, మొదట, చాలా పరిమితంగా నిర్వచించడం జరిగింది. కానీ, కాలక్రమేణ, దాని విస్తృతి పెరిగింది. మస్‌గ్రేవ్ ప్రకారం, "ప్రభుత్వ ఆదాయ వ్యయాల ప్రక్రియల చుట్టూ కేంద్రీకృత మయ్యే సంక్లిష్టమైన సమస్యలను అధ్యయనం చేసేది." ప్రభుత్వ విత్త శాస్త్రం ప్రభుత్వ విత్తశాస్త్రాన్ని అధ్యయనం చేసేటప్పుడు ప్రభుత్వ, ప్రైవేట్ విత్తాల మధ్య భేదాలను దృష్టిలో ఉంచుకోవాలి.

చివరగా, గరిష్ఠ సామాజిక ప్రయోజన సూత్రాన్ని అనుసరించి, ప్రభుత్వరంగ అభిలషణీయ కార్యకలాపాల పరిమాణం ఏ విధంగా నిర్ణయించడమవుతుందో కూడా తెలుసుకొన్నాం. ఈ సూత్రం ప్రకారం, పన్నుల ద్వారా ఏర్పడే, ఉపాంత సామాజిక అసంతృప్తి, ప్రభుత్వ వ్యయం నుంచి ఉత్పన్నమయ్యే ఉపాంత సామాజిక ప్రయోజనం సమానమైన స్థానాలో, ప్రభుత్వం తన కార్య కలాపాలను విస్తరించడం ఆపివేయాల్సి ఉంటుందని తెలుసుకొన్నాం. ఈ సూత్రానికి కొన్ని పరిమితులు ఉన్నాయి. వాటిని కూడ తెలుసుకొన్నాం.

## 1.13 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I. ఈ కింది ప్రశ్నలకు వ్యాసరూపంలో సమాధానం వ్రాయండి.**

1. మార్కెట్ ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ జోక్యం అవసరాన్ని తెలిపి, వివిధ ఆర్థి వ్యవస్థలలో ప్రభుత్వ పాత్రను వివరించండి.
2. గరిష్ఠ సామాజిక ప్రయోజన సూత్రాన్ని వర్ణించి, దాని పరిమితులను తెలుపండి.

**II. ఈ కింది ప్రశ్నలకు లఘుటీకలు వ్రాయండి.**

1. విభిన్న ఆర్థిక వ్యవస్థలలో ప్రభుత్వం పాత్ర
2. ప్రభుత్వ విత్తం నిర్వచనం
3. ప్రభుత్వ విత్త అధ్యయనం అవసరం
4. ప్రభుత్వ, ప్రైవేట్ విత్తాల భేదాలు
5. గరిష్ఠ సామాజిక ప్రయోజన సూత్రం.

## 1.14 పదకోశం

Captive Market : హామీ (నిర్బంధపు) మార్కెట్

Complementarity : పూరకత్వం



BRAOU

Extraneous : బాహ్యంగా

Externalities : బాహ్య ప్రభావాలు

Exclusion Principle : బహిష్కరణ సూత్రం

Functional Finance : విధియుక్తమైన విత్తం,

Free Riders : నిశుల్కంగా పొందేవారు

Indivisible : అవిభాజ్యం

Infrastructure : అవస్థాపన సౌకర్యాలు

Laissez Faire : స్వేచ్ఛా వాదం

Mixed Economy : మిశ్రమ ఆర్థిక వ్యవస్థ

Merit Goods : యోగ్యమైన వస్తువులు

Public Household : ప్రభుత్వ కుటుంబం

Principle of Maximum Social Advantage : గరిష్ట సామాజిక ప్రయోజన సూత్రం

Superimpose : అధ్యారోపణ

Social Goods : సామాజిక వస్తువులు

Welfare State : సంక్షేమ రాజ్యం

BRAOU

## 1.15 సంప్రదింపు గ్రంథాలు


1. R. A. Musgrave, : **The theory of Public Finance Mc Grow Hill New - York; 1959**

2. H.L. Bhatia, : **Public Finance, Vikas Publishing House, New Delhi, 1994**

3. Houghton, : **Public Finance, Penguine**

4. R.A. Musgrave & P.B. Musgrave : **Public finance : Theory & Practice, Mc Grow Hill, New York, 1976.**



రచయిత. డా. ఎస్. సుధాకర్

SIMs & PR by Dr. B.S. Rao


- - - - -

# భాగం-2 : ప్రభుత్వ కుటుంబ బహుముఖ సిద్ధాంతం

విషయక్రమం


2.0 లక్ష్యాలు

2.1 పరిచయం

2.2 ప్రభుత్వ బడ్జెట్ విధానపు లక్ష్యాలు

2.2.1. వనరుల కేటాయింపుశాఖ

2.2.1.1 వనరుల కేటాయింపులో సర్దుబాటులో, దారితీసే పరిస్థితులు

2.2.1.2 ప్రజాసంబంధమైన కోరికలు

2.2.1.2.1 సామాజిక కోరికలు

2.2.1.2.2 యోగ్యమైన కోరికలు

2.2.1.3 ప్రజాసంబంధమైన కోరికల సంతృప్తి కోసం ఏర్పాట్లు

2.2.1.4 కేటాయింపు శాఖలో పన్నుల, వ్యయాలవిధి

2.2.1.5 బడ్జెట్‌లో సమతౌల్యం ఆవశ్యకత

2.2.2. పంపిణీశాఖ

2.2.2.1 అభిలషణీయ ఆదాయ పంపిణీ దశ

2.2.2.2 పంపిణీ శాఖ పన్నుల - బదిలీ చెల్లింపుల ప్రక్రియ

2.2.2.3 కేటాయింపు శాఖలోని పన్నుల వ్యవస్థలో సంబంధం

2.2.2.4 బడ్జెట్‌లో సమతౌల్యం ఆవశ్యకత

2.2.3 ఆర్థిక స్థిరత్వశాఖ

2.2.3.1 స్థిరత్వశాఖల బడ్జెడ్ ప్రణాళిక లక్షణం

2.2.3.2 ద్రవ్య, ఋణ విధానాలు

2.3 సారాంశం

2.4 నమూనా పరీక్షా ప్రశ్నలు

2.5 పదకోశం

2.6 సంప్రదింపు గ్రంథాలు


BRAOU

## 2.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివితే మీరు;

- ప్రభుత్వవిత్త శాస్త్ర అధ్యయన సమస్యల విశ్లేషణను తెలుసుకొంటారు.
- విత్త సమస్యల పరిష్కారానికి ఆర్. ఎ. మస్‌గ్రేవ్ రూపొందించిన ప్రభుత్వ కుటుంబ బహుముఖ సిద్ధాంతంను అవగాహన చేసుకొంటారు.
- ఈ సిద్ధాంతం ప్రభుత్వ రంగపు సమస్యలను పరిశీలించడంలో ఇది ఎలా నమూనాగా ఉపయోగపడునో తెలుసుకోగలరు.

## 2.1 పరిచయం

ఆధునిక పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ ఒక మిశ్రమ ఆర్థిక వ్యవస్థ అని మనం గత భాగమందు తెలుసుకొన్నాం. ఈ మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో మార్కెట్ రంగంతో పాటు, ప్రభుత్వరంగం కూడా చాలా ముఖ్యమైన, చెప్పుకోదగిన పరిమాణంలో ఉంటుంది.

ఆర్థిక వేత్తలు, వినియోగదారుల, వ్యాపార సంస్థల, శ్రామిక సంఘాల వంటి ఆర్థిక యూనిట్ల నిర్ణయాలకు సంబంధించిన సమస్యలను పరిశీలించడానికి అనేక సిద్ధాంతాలను రూపొందించారు. కానీ, ప్రభుత్వ రంగం సమస్యలను, పరిశీలించడానికి తక్కువగా ప్రయత్నాలు జరిగాయి. కాబట్టి ఆర్థిక వేత్తలు ప్రభుత్వ రంగం సిద్ధాంతాన్ని రూపొందించడంలో అనుకొన్నంత విజయం సాధించలేదు.

ప్రభుత్వ రంగం సిద్ధాంతాన్ని రూపొందించడానికి రెండు దృక్కోణాలను అవలంబించవచ్చు. మొదటి, ప్రభుత్వ రంగాన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి కొన్ని నియమాలను, సూత్రాలను రూపొందించడానికి కృషి చేయడం జరుగుతుంది. మరో విధంగా చెప్పాలంటే, ముందుగా నిర్వచించిన పరిస్థితుల ఆధారంగా, ప్రభుత్వం అభిలషణీయ బడ్జెట్ తయారుచేసి, దానిని ఏ విధంగా అమలు పరచాలో పరిశీలించడం జరుగుతుంది. దీనిని ప్రభుత్వ కుటుంబ అభిలషణీయ సిద్ధాంతం వివరిస్తుంది. ఇంకొక విధంగా చెప్పాలంటే, దీనినే ప్రభుత్వ కుటుంబ ప్రామాణిక సిద్ధాంతమని కూడా అంటారు.

రెండో దృక్కోణంలో, ప్రభుత్వం భవిష్యత్తులో ఏ విధానాలను రూపొందించి అమలు చేస్తుందో సూచించడంకోసం, ఇంకా ప్రభుత్వం ప్రస్తుత విధానాలను ఎందుకు అమలు చేస్తుందో వివరించడం కోసం అవకాశమిచ్చే ఒక సిద్ధాంతాన్ని రూపొందించడానికి ప్రయత్నం చేయడం జరుగుతుంది. బడ్జెట్ విధాన సిద్ధాంతాన్ని కోశ సామాజిక సిద్ధాంత (Sociological Theory of Fiscal Politics) మంటారు.

ఈ రెండింటిలో ఏదో ఒక్క దృక్కోణం కోసం, ప్రభుత్వ చర్యల ద్వారా ఏర్పడే ఆర్థిక పర్యవసానాలను నిర్ణయించవలసి ఉంటుంది. మొదటి దృక్కోణం (i.e. ప్రామాణిక దృక్కోణం) లో వివిధ పన్నుల, వ్యయ విధానాలకు మార్కెట్ వ్యవస్థ ఏ విధంగా స్పందిస్తుందో తెలుపబడుతుంది. తద్వారా, ఏ విధానం అయితే అభిలషణీయ ఫలితాలనిస్తుందో ఆ విధానాన్ని ఎంపిక చేసుకోవాలి. రెండో దృక్కోణంలో, ప్రభుత్వ బడ్జెట్ విధానంవల్ల, మార్కెట్ ఏ విధంగా స్పందిస్తుందో తెలుసుకొని, ఈ స్పందనల వల్ల ఉత్పన్నమయ్యే మార్పులను ముందుగా ఊహించవచ్చు.

ఆర్, ఎ. మస్ గ్రేవ్, ఈ రెండు దృక్కోణాలలో మొదటి దృక్కోణాన్ని ఎన్నుకొన్నాడు. ఈ దృక్కోణం ఆధారంగా, అతడు ప్రభుత్వ కుటుంబ బహుముఖ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. ఈ సిద్ధాంతం, నిజజీవిత పరిస్థితులను వర్ణించడానికి రూపొందించింది కాదు. నిజానికి, దీనిని, అభిలషణీయ

ఫలితాలు సాధిస్తే ఏమి జరుగుతుందో చూపించడానికి రూపొందించడం జరిగింది. అయినప్పటికీ, ఈ సిద్ధాంతానికి, సామాజిక, ఆర్థిక సంస్థలలో సంబంధం ఉంటుంది. ఈ ప్రభుత్వ కుటుంబసిద్ధాంతం నిర్మాణం, సమాజం, సామాజిక, ఆర్థిక విలువలపై ఆధారపడి ఉంది. ఇంకా ప్రభుత్వ అభిలషణీయ బడ్జెట్ ప్రణాళిక అమలు, మార్కెట్‌లో సంభవించే కార్యకారణ సంబంధాలపై ఆధారపడి ఉంటుంది. ఈ సిద్ధాంతంలో, ప్రభుత్వ బడ్జెట్ ప్రణాళిక లక్ష్యాలను అభిలషణీయ విధంగా ఎలా నిర్ణయించాలో మస్‌గ్రేవ్ మనకు తెలియజేశాడు. ఇంకా అతను లక్ష్యాలను అభిలషణీయంగా ఎలా అమలు చేయాలో కూడా తెలిపాడు. ఈ విధంగా, మస్‌గ్రేవ్, ప్రభుత్వ విత్తానికి సంబంధించిన సమస్యల విశ్లేషణకు ఉపయోగపడే సార్వత్రిక చట్టాన్ని (General Framework) ప్రభుత్వ కుటుంబ సిద్ధాంతం ద్వారా మనకు అందించాడు. ఇప్పుడు, ఈ సిద్ధాంతాన్ని వివరిద్దాం.

## 2.2 ప్రభుత్వ బడ్జెట్ విధానం లక్ష్యాలు

వాస్తవానికి, ప్రభుత్వ బడ్జెట్ లక్ష్యాలకు అన్యోన్య సంబంధం ఉన్నప్పటికీ, వేరు వేరు పరిష్కారాలు అవసరమవుతాయి. మొదట, ఈ లక్ష్యాలను విభజించవలసి ఉంటుంది. ఇంకా, సమస్యలు, లక్ష్యాలకు ఏ విధమైన పరస్పర సంబంధాలు ఉన్నాయో కూడా గమనించాలి. దీనికోసం, మస్‌గ్రేవ్ ఊహాజనిత మైన ప్రభుత్వ బడ్జెట్ విధానాన్ని ఆధారంగా తీసుకొంటాడు. దీనికి ఒక సమగ్రమైన దృక్కోణం ఉండటం కోసం ఉపయోగపడుతుందని మస్‌గ్రేవ్ భావిస్తాడు. ఈ ఊహాజనితమైన ప్రభుత్వంలో కోశ ప్రణాళికను రూపొందించడానికి సమర్థవంతమైన ప్రమాణాలను ఆచరించడం జరుగుతుంది. ఈ ఊహాజనితమైన ప్రభుత్వంలో, కోశ ప్రణాళికను రూపొందించడానికి సమర్థవంతమైన ప్రమాణాలను ఆచరించడం జరుగుతుంది. ఈ ఊహాజనితమైన ప్రభుత్వంలో, కోశవిభాగం బాధ్యతలను, బహుముఖ లక్ష్యాలనుంచి పొందడం జరుగుతుంది. ప్రస్తుతం, ఈ అధ్యయనం కోసం, కోశవిధానం విధులను మూడు శీర్షికల కింద వర్గీకరించడం జరిగింది. (1) వనరుల కేటాయింపులో అభిలషణీయమైన సర్దుబాట్లు (2) ఆదాయ, సంపద పంపిణీలలో అభిలషణీయమైన సర్దుబాట్లు (3) ఆర్థిక స్థిరత్వాన్ని సాధించటం.

BRAOU

ఈ మూడు విధులలో ప్రతిదానిని మన ఊహాత్మకమైన కోశ విధానాన్ని ప్రత్యేక శాఖ నిర్వహిస్తుందనుకొందాం. ఆయా శాఖలను కేటాయింపు, పంపిణీ, స్థిరత్వ శాఖలుగా చెప్పుకొందాం. (1) కేటాయింపు శాఖ నిర్వహణాధికారి, కేటాయింపులో ఏ సర్దుబాట్లు అవసరమో, వాటికి కావలసిన వ్యయాన్ని ఎవరు భరించాలో నిర్ణయించాల్సి ఉంటుంది. ఇంకా, ఈ శాఖ లక్ష్యాల సాధనకు ఏ ఆదాయ-వ్యయ విధానాలు అవసరమవుతాయో కూడా నిర్ణయించవలసి ఉంటుంది. (2) పంపిణీ శాఖ నిర్వహణాధికారి, అభిలషణీయ ఆదాయ, సంపద పంపిణీ స్థాయిని సాధించడం కోసం ఏ చర్యలు తీసుకోవాలో నిర్ణయించాల్సి ఉంటుంది. (3) స్థిరత్వశాఖ (Stabilisation Branch) నిర్వహణాధికారి, సంపూర్ణ ఉద్యోగిత, ధరల స్థిరత్వం సాధించటానికి ఏమి చేయాలో నిర్ణయిస్తాడు.

ప్రతిశాఖ నిర్వహణాధికారి, మిగతా రెండు శాఖల నిర్వహణాధికారులు వారి వారి విధులను సక్రమంగా నిర్వహిస్తారని ప్రమేయం చేసి, తన విధిని ప్రణాళిక బద్ధంగా నిర్వహిస్తాడు. మరో విధంగా చెప్పాలంటే, కేటాయింపుశాఖ ప్రజాసంబంధిత కోరికలను (Public wants) సంతృప్తి పరచడం కోసం, వనరులన్నిటిని పూర్తిగా ఉపయోగించమవుతుందని, అభిలషణీయ ఆదాయ పంపిణీని సాధించడం జరుగుతుందని ప్రమేయం చేసి, తన పథకాలను తయారు చేసుకొంటుంది. అదే విధంగా పంపిణీ శాఖ, ప్రజాసంబంధిత కోరికలను తీర్చడమవుతుందని, సంపూర్ణ ఉద్యోగిత వద్ద ఉత్పత్తి అవుతుందని ఆదాయం, పంపిణీకు అందుబాటులో ఉంటుందని ప్రమేయం చేసి, అభిలషణీయ ఆదాయ పంపిణీ

కోసం అవసరమయ్యే పథకాలను తయారు చేసుకొంటుంది. చివరగా, స్థిరత్వశాఖ అభిలషణీయ పంపిణీ సాధించి ప్రజాసంబంధిత కోరికలను తీర్చడం కోసం వనరుల బదిలీ జరిగిన తరవాత, అవసరమైన సమష్టి డిమాండ్‌ను కొనసాగించటానికి ఎటువంటి కోశ విధాన చర్యలు అవసరమో నిర్ణయించుకొంటుంది. ఈ విధంగా, మూడు పరస్పరం ఆధారపడిన పథకాల ఫలితంగా, ప్రభుత్వ బడ్జెట్ విధానం నిర్ణయించడమవుతుందని గుర్తుంచుకోవాలి. ప్రతిశాఖ పథకం వివిధ లక్ష్యాలతో, చర్యలతో కూడి ఉంటుంది. అప్పుడు, ఒకే సమూహంతో కూడిన పన్నుల, వ్యయ విధానాలతో, ఈ మూడు ఉప ప్రణాళికలను సమగ్ర ప్రణాళికలో సంఘటిత పరచవలసి ఉంటుంది. అయినప్పటికీ, ఈ మూడు శాఖలలోని ప్రతిశాఖకోసం సమర్థవంతమైన బడ్జెట్ ప్రణాళికను తయారు చేయవలసి ఉంటుంది. ఇప్పుడు, ఈ మూడు శాఖల గురించి వేరు వేరుగా తెలుసుకొందాం.

## 2.2.1 కేటాయింపుశాఖ (The Allocation Branch)

ఈ కేటాయింపు శాఖ విధి కేవలం ప్రజాసంబంధమైన కోరికలను తీర్చడం మాత్రమే కాదు. ఈ విధి, కేవలం ప్రజాసంబంధమైన కోరికలను ఏ విధంగా నిర్వహించాలనే సమస్యను లేవదీస్తుంది. ఈ కోరికలను సార్వత్రికంగా నిర్వహించటం సాధ్యం కాదు. ఎందుకంటే, వివిధ పరిస్థితులు వివిధ రకాల ప్రజాసంబంధిత కోరికలను ఉత్పన్నం చేస్తాయి. అందువల్ల, ఈ శాఖ విధి, మార్కెట్ ఉత్పన్నం చేసిన వనరుల కేటాయింపులో తగిన సర్దుబాట్లు సాధించడం అని అనుకోవాలి. అప్పుడు, వనరుల కేటాయింపులో ఏఏ సర్దుబాట్లు అవసరమో మనం పరిశీలించవచ్చు. అవిధంగా; ప్రతి సందర్భంలో తీర్చవలసిన ప్రజాసంబంధ కోరికల లక్షణాలపై నిర్దిష్టమైన అభిప్రాయాన్ని మనం పొందవచ్చు.

### 2.2.1.1 వనరుల కేటాయింపులో సర్దుబాట్లకు దారితీసే పరిస్థితులు

మార్కెట్ ధరల యంత్రాంగం, కొన్ని నిబంధనలకు లోబడి, అభిలషణీయ వనరుల కేటాయింపు సాధించగలుగుతుంది. మార్కెట్ వ్యవస్థలోని అనేక ఆర్థిక కార్యకలాపాలలో ఈ నిబంధనలు సహేతుకంగా తృప్తి పరుచబడుతాయి. అందువల్ల, వనరుల కేటాయింపు విధిలో ఎక్కువ భాగాన్ని మార్కెటు శక్తులకు వదిలివేయవచ్చు. అయినప్పటికీ, చాలా సందర్భాలలో మార్కెట్ శక్తులు అభిలషణీయ ఫలితాలు సాధించలేకపోవచ్చు. ఈ సందర్భంలో, సమర్థవంతమైన వనరుల కేటాయింపు సాధించేందుకు, ప్రభుత్వం ఏ విధంగా జోక్యం చేసుకోవాలనే సమస్య మనకు ఎదురవుతుంది. కొన్ని సందర్భాలలో, ప్రభుత్వ బడ్జెట్ విధానం ద్వారా కేటాయింపులో తగిన సర్దుబాట్లు చేయవచ్చు. ఇతర సందర్భాలలో వేరే పద్ధతులు ఎక్కువ అనుగుణంగా ఉంటాయి. ఇప్పుడు, కేటాయింపు విధాన సమస్యలను ఎదుర్కొనే ప్రధాన పరిస్థితులను మనం సంక్షిప్తంగా తెలుసుకొందాం.

మొదట, ఆర్థిక వ్యవస్థలో ఏకస్వామ్యం ఉంటే, వనరుల కేటాయింపు సమర్థవంతంగా ఉండదు. ఈ సందర్భంలో, సమర్థవంతమైన బడ్జెట్ విధానాన్ని రూపొందించి, ఏకస్వామ్య మార్కెట్ దోషాలను తొలగించవలసి ఉంటుంది.

తరవాత, ఆర్థిక వ్యవస్థలో వ్యక్తులు లేదా సంస్థలు చేపట్టే అనేక ఆర్థిక కార్యకలాపాలు బాహ్య ఆదాల (External Economies) ను లేదా బాహ్య నష్టాల (External Diseconomies) ను సృష్టించవచ్చు. ఉదాహరణకు, కొత్త ప్రదేశంలో రైలు మార్గం నిర్మిస్తే ఆర్థికాభివృద్ధి జరుగవచ్చు. ఈ ఆర్థికాభివృద్ధి ద్వారా వచ్చే లాభాలు, రైలు మార్గం అందించే సేవల ద్వారా వచ్చే లాభాలకన్నా ఎక్కువగా ఉండవచ్చు. ఈ రైలు మార్గం అందించే సేవల విలువలో కొంత భాగాన్ని మాత్రమే మార్కెట్ యంత్రాంగం ద్వారా పొందవచ్చు. ఈ ఆర్థికాభివృద్ధి, ప్రైవేట్ వ్యక్తుల దృష్ట్యా లాభదాయకం కాకపోవచ్చు. కానీ, సమాజం దృష్ట్యా లాభదాయకం కావచ్చు. ఈ ఆర్థికాభివృద్ధి ద్వారా వచ్చే

లాభాలను బాహ్య ఆదాలు అనవచ్చు. ఈ కారణంగా, రైల్వే యజమానులు, అభిలషణీయ వనరుల కేటాయింపు స్థాయికన్న తక్కువ వనరులను రైల్వే మార్గాల నిర్మాణం కోసం కేటాయిస్తారు. రైల్వేల రంగంలో, వనరుల కేటాయింపు అభిలషణీయంగా ఉండాలంటే, ప్రభుత్వం, తన బడ్జెట్ విధానం ద్వారా రైల్వే యజమానులకు తగిన సబ్సిడీ ఇవ్వవలసి ఉంటుంది. దీనిని, రేఖాపటం - (1) ద్వారా తెలియజేయడం జరిగింది. రేఖా పటం - (1)లో , Dp రేఖ, మార్కెట్‌లో రైల్వే సేవల ప్రైవేట్ డిమాండ్ పట్టికను సూచిస్తుంది. ఇప్పుడు Dx, రైల్వే సేవల ప్రైవేట్ వినియోగం ద్వారా ఉత్పన్నమైన ఆర్థికాభివృద్ధి రూపంలోని బాహ్య ఆదాల డిమాండ్ పట్టికను సూచిస్తుంది. ఇది, Dp రేఖకు అనుబంధరేఖగా ఉంటుంది. Dp, Dx రేఖలను నిలువుగా కలపగా, Ds రేఖ వస్తుంది.




పటం - 2.1 బాహ్య ఆదాల కొరకు సర్దుబాటు

ఈ Ds రేఖ రైల్వే మార్గం ద్వారా ఉత్పన్నమయ్యే మొత్తం సేవల డిమాండ్‌ను సూచిస్తుంది. దీని ద్వారా OQs అభిలషణీయ రైల్వే మార్గం సేవల ఉత్పత్తి స్థాయి అని తెలుస్తుంది. అదే సమయంలో, ప్రైవేట్ మార్కెటులో రైల్వే మార్గం సేవల సమతౌల్యస్థాయి OQp గా ఉంటుంది. రైల్వే సేవల ఉత్పత్తి స్థాయిని OQp నుంచి OQs కు పెంచాలంటే, ప్రభుత్వం, Ds-Dp మధ్యనున్న తేడాకు, అంటే Fc మొత్తానికి సమానంగా ఉండే సబ్సిడీను బడ్జెట్ ద్వారా అందించవలసి ఉంటుంది.

అదే విధంగా, ప్రైవేట్ ప్రక్రియలలో ఇమిడి ఉండే సామాజిక నష్టాలు ప్రైవేట్ వ్యయ గణనంలో ప్రతిబింబించకపోవచ్చు. కాబట్టి, వీటిని మార్కెట్ లెక్కించకపోవచ్చు. ఉదాహరణకు, ఒక కర్మాగారం గాలిని కలుషితం చేసి ప్రక్కనే ఉన్న ఆటవిడుపు వాహ్యాళిక హాని కల్గించవచ్చు. విసుగు వ్యాపించేపొగ సమాజానికి కీడు చేస్తుంది. అయినప్పటికీ, ఇది కర్మాగారానికి ప్రైవేట్ వ్యయం కాదు. వాహ్యాళి యజమానులు సమాజానికి జరిగే నష్టానికి పరిహారం ప్రైవేట్ సంస్థల నుంచి వసూలు చేయలేదు. ఎందుకంటే, ఈ యజమానులు అందరికీ చెందిన గాలిని అందరూ ఉపయోగించకుండా ఆపలేరు. ఈ విధంగా, ప్రైవేట్ సంస్థకు ఏది లాభమో అది సమాజానికి నష్టం కావచ్చు. గాలి కలుషితం వల్ల వాహ్యాళికి హాని కల్గించడాన్ని బాహ్య నష్టాలుగా తెలపవచ్చు. ఈ సందర్భంగా, ప్రభుత్వం తన బడ్జెట్ విధానం ద్వారా జోక్యం కల్గించుకోవాలి. కర్మాగార యజమానులపై పన్ను వేసి, తద్వారా వచ్చే ఆదాయంతో, కలుషితం ద్వారా సమాజానికి జరిగే నష్టానికి (సబ్సిడీల రూపంలో) పరిహారం చెల్లించాలి. దీనిని రేఖాపటం - (2), ద్వారా వివరించవచ్చు.




పటం - 2.2 బాహ్యనష్టాల కొరకు సర్దుబాటు

రేఖాపటం - (2) లో, Dp, X - వస్తువు మార్కెట్ డిమాండ్ పట్టికను సూచిస్తుంది. Sp కర్మాగారం సప్లయ్ పట్టికను తెలియజేస్తుంది. ఈ రేఖ కర్మాగారం భరించే వ్యయాన్ని ప్రతిబింబిస్తుంది. ఉత్పత్తి OQp ధర OPp కు సమానం. ఇప్పుడు, కర్మాగారం ఉత్పత్తి చేసే X వస్తువు గాలి కలుషితం రూపంలో బాహ్య నష్టాలను ఉత్పన్నం చేస్తుందను కొందాం. ఈ ప్రభావాన్ని,

మార్కెట్ పరిగణించజాలదు. కానీ, అభిలషణీయ వనరుల కేటాయింపులో, ఈ బాహ్య నష్టాలను అనుమతించవలసి ఉంటుంది. ఈ బాహ్య నష్టాలు Se రేఖచే చూపించడం జరిగింది. OQp వద్ద, బాహ్య నష్టాలు Op F కు సమానం. Sp, Se రేఖలను నిలువుగా కలిపితే Ss రేఖ వస్తుంది. ఈ Ss రేఖ మొత్తం వ్యయాన్ని సూచిస్తుంది. ఈ మొత్తం Ss సప్లయ్ రేఖను పొందడానికి, ప్రభుత్వం కర్మాగారంపై పన్ను విధించాలి. సప్లయ్ రేఖను Sp నుంచి Ss కు తీసుకుపోవడంవల్ల, ధర OPp నుండి OPs పెరుగుతుంది. వస్తూత్పత్తి - x, OQp నుండి OQs కు తగ్గుతుంది. OQs ఉత్పత్తి ఒక్కొక్క యూనిట్‌పైన పన్ను HK = QsD కు సమానం, ప్రైవేట్ వ్యయం QSH కు సమానం. ఈ (2) వ రేఖా పటంలోని పన్నులపాత్ర రేఖాపటం - (1) లోని సబ్సిడీ పాత్రకు సారూప్యత ఉంది. కానీ, ఈ పన్ను కలుషితమైన గాలి ఉంటుంది. కానీ, ఈ కలుషితం, పన్ను విధించక ముందుకన్నా తక్కువగా ఉంటుంది. నిజానికి, ఒక వ్యక్తి సంక్షేమం, ఇతరులందరి సంక్షేమంపై ఆధారపడుతుందనుకొంటే, ప్రైవేట్ కోరికలను తీర్చడంలో, మార్కెట్‌చే లెకించని లాభనష్టాలు ఇమిడి ఉంటాయి.

ఈ విధంగా, మార్కెట్ యంత్రాంగంలో ఇమిడి ఉండే వనరుల కేటాయింపు అసమర్థత చాలా సందర్భాలలో అగుపడుతుంది. అయినప్పటికీ, చాలా సందర్భాలలో ప్రైవేట్ కోరికలను తీర్చే బాధ్యతను మార్కెట్‌కు వదిలివేయడం ఉచితం అని చెప్పవచ్చు.

### 2.2.1.2 ప్రజాసంబంధమైన కోరికలు (Public Wants)

మనమిప్పుడూ, మార్కెట్ యంత్రాంగం పూర్తిగా విఫలం చెంది సామాజిక ప్రైవేట్ వస్తువులు పూర్తిగా విభేదించుకొనే పరిస్థితులను పరిశీలిద్దాం. ఇవి పూర్తిగా సామాజి కోరికలకు (Social Wants) సంబంధించిన విషయం. ఇవి ప్రజాసంబంధమైన కోరికలతో పరిశీలించవలసిన మొదటి రకం కోరికలు. రెండో రకం కోరికలను యోగ్యమైన కోరిక (Merit wants) అంటారు. మొదట మనం సామాజిక కోరికల గురించి తెలుసుకొందాం.

BRAOU

#### 2.2.1.2.1 సామాజిక కోరికలు (Social Wants)

అందరూ సంయుక్తంగా వినియోగించే వస్తుసేవలు తీర్చే కోరికలను సామాజిక కోరికలంటారు. ఈ వస్తుసేవల నుంచి ఉత్పన్నమయ్యే ప్రయోజనాలను పొందకుండా, వీటికి మూల్యం చెల్లించని వారిని బహిష్కరించలేం. వారు స్వచ్ఛందంగా మూల్యం చెల్లించడానికి ముందుకు రారు. కాబట్టి, మార్కెట్ ఈ కోరికలను తీర్చలేదు. ఈ కోరికలను తీర్చవలెనంటే, ప్రభుత్వ బడ్జెట్‌ల తగిన ఏర్పాట్లు చేయాలి. దీనికి సంబంధించిన బడ్జెట్ నిర్ణయం రెండు కారణాలవల్ల సంక్లిష్టమై ఉంటుంది. సామాజిక కోరికలను తీర్చే వస్తుసేవలను అందరూ సమానంగా లేదా సామూహికంగా ఉపయోగిస్తారు. కాబట్టి, ఈ కారణాలు ఉత్పన్నమవుతాయి.

ఈ కోరికలకు సంబంధించి నిజమైన అభిరుచులు (preferences) తెలియనందువల్ల ఒక ప్రధాన సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ కోరికలను తీర్చే వస్తుసేవలనుంచి వచ్చే ప్రయోజనాలను ఉపయోగించకుండా ఎవరినీ బహిష్కరించడం సాధ్య కాదని మనమింతకుముందే గుర్తించాం. ఈ వస్తుసేవల వినియోగదారులు వారి అభిరుచులను స్వచ్ఛందంగా తెలియజేయరు. అయినప్పటికీ, ఈ కోరికలను సమర్థవంతంగా సంతృప్తి పరచడం కోసం, ప్రభుత్వం సామాజిక కోరికలున్న వారి నిజమైన అభి

రుచులను తెలుసుకోవాల్సి ఉంటుంది. ప్రజలు తమ అభిరుచులను తెలియజేయడానికి ప్రేరేపించే ఒక మార్గాన్ని కనుక్కోవాల్సి ఉంటుంది. నిజమైన అభిరుచులను తెలుసుకోవడం సులభం కాదు.

ఒకవేళ, వ్యక్తుల నిజమైన అభిరుచులను తెలుసుకొన్నప్పటికీ, ఇంకొక సమస్య ఎదురవుతుంది. అందరూ సంయుక్తంగా ఉపయోగించే సమాజిక వస్తుసేవలను సరఫరా చేయడం కోసం ఏ ఒక్క అత్యంత సమర్థవంతమైన పరిష్కారం లేదు. కాబట్టి, ఈ సమస్య ఎదురవుతుంది. ఇక్కడ, మార్కెట్ ధరను నిర్ణయించడంలో ఉపయోగించే సామర్థ్య సూత్రాన్ని ఉపయోగించలేం. అందువల్ల, అభిలషణీయ పరిష్కారాన్ని పొందటంకోసం, ఒక నిర్దిష్టమైన సంక్షేమం ప్రమేయం (Welfare Function) ను రూపొందించవలసి ఉంటుంది. కాబట్టి, నిజమైన అభిరుచులను తెలుసుకోవడం, ఒక నిర్దిష్టమైన సంక్షేమ సూత్రాన్ని రూపొందించడం అనే రెండు సమస్యలను కేటాయింపు శాఖ, సామాజిక కోరికలను తీర్చడంలో ఎదుర్కొంటుంది. సామాజిక, ప్రైవేట్ కోరికల మధ్య సూచించిన తేడా నిరపేక్షం కాదు. సాపేక్షం మాత్రమే. అయినా, ఈ భేదం ప్రధానమైంది.

ఇప్పుడు, మనం సామాజిక కోరికల లక్షణాలను పరిశీలిద్దాం. ఈ కోరికలను మార్కెట్ యంత్రాంగం ద్వారా తీర్చడం సాధ్యం కాదు. ఎందుకంటే, వాటి ఉపయోగం ధర చెల్లింపునకు లోబడి ఉండదు. మార్కెట్‌లో విక్రయించే వస్తువులపై ఆస్తి హక్కు ఉండడంపై ఆధారపడి ఉంటుంది. ఒకవేళ, వినియోగదారు ఒక వినియోగ వస్తువు ద్వారా తన కోరికను తీర్చుకోదలచుకొంటే, ఆ వస్తువు యజమాని విధించిన నియమాలను పాటించాలి. అదే విధంగా, అవతలి పక్షం వారు కూడా నియమాలను పాటించాలి. అంటే, అతడు వస్తుసేవల యజమానికి, ఒప్పందం ప్రకారం, ఆ వస్తుసేవలను వినియోగించటానికి తగిన మూల్యం చెల్లించవలసి ఉంటుంది. లేకపోతే, ఆ వస్తుసేవల ఉపయోగం నుంచి అతడు బహిష్కరింపబడుతాడు. దీనినే, బహిష్కరణసూత్రం (Exclusion Principle) అంటారు. ఈ సూత్రాన్ని అనుసరించేచోట, వినియోగదారుడు తాను కోరే వినియోగ వస్తువు కోసం తీవ్ర ప్రయత్నం చేయవలసి ఉంటుంది. వినియోగదారు ఇచ్చే ద్రవ్యం మొత్తం, అతడు ఆ వస్తువునకు ఇచ్చే విలువను తెలియజేస్తుంది. ఇది ఒక నిర్దిష్టవ్యయ పరిస్థితులలో, ఏ వస్తువు ఉత్పత్తి చేయాలో కూడా తెలియజేస్తుంది.

పైన తెలిపిన యంత్రాంగం, సామాజిక విషయంలో విఫలమవుతుంది. ఎందుకంటే, చెల్లించే మూల్యంతో సంబంధం లేకుండా, వినియోగదారు, తన సామాజిక కోరికలను తీర్చుకొంటాడు. ఉదాహరణకు, వరదల నియంత్రణ పథకాన్ని (Flood - control Project) తీసుకొందాం. ఈ పథకం ప్రయోజనాలు మొత్తం ప్రాంతానికి చేకూరుతాయి. ఆరోగ్యరక్షణ సంబంధమైన పథకం మొత్తం ప్రాంతంలో ఆరోగ్య స్థాయిని పెంచుతుంది. విదేశీ దురాక్రమణ నుంచి పొందే రక్షణ కూడా ఈ కోవకు చెందుతుంది. ఇవన్నీ సమాజం మొత్తం క్షేమాన్ని పెంచడానికి దోహదపడతాయి. ఈ సేవల నుంచి ఉత్పన్నమయ్యే ప్రయోజనాలు, వాటిని అందించే నిర్దిష్ట సమాజంలో నివసించే వారందిరికీ చేకూరుతాయి. అయితే, కొంతమంది, ఇతరులకన్న ఎక్కువ ప్రయోజనం పొందవచ్చు. కానీ, వారు పొందే ప్రయోజనం, వారు చెల్లించే ప్రతిఫలంతో ఏలాంటి సంబంధం ఉండదు. కాబట్టి, స్వచ్ఛంద ప్రతిఫల చెల్లింపు కోసం వారిపై ఆధారపడరాదు. ప్రభుత్వం జోక్యం చేసుకొని, వారి వద్దనుంచి పన్నుల రూపంలో ప్రతిఫలాన్ని వసూలు చేయాలి.

కేవలం, పన్నులు వసూలు చేయడమే అయితే సామాజిక కోరికలు సృష్టించిన సమస్య స్వల్పంగా ఉంటుంది. కానీ, సమస్య అంత స్వల్పమైంది కాదు. పన్నుల వసూలుదారు ఆర్థికవేత్త సమస్యను

పరిష్కరించలేదు. ఆర్థికవేత్త ఎలాంటి పన్నులు విధించాలి, ఎలాంటి వ్యయాలు చేయాలి అనేవి నిర్ణయించవలసి ఉంటుంది. ప్రజల సామాజిక కోరికల నిజమైన అభిరుచులను నిర్ణయించడానికి ఒక మార్గాన్ని కనుక్కోవాలి. అంటే సామాజిక, ప్రైవేట్ కోరికల మొత్తం సంతృప్తిని విలువకట్టే అభిరుచుల సరళి (Preference Pattern) ని నిర్ణయించాలి. మార్కెట్ యంత్రాంగం, ప్రజల సామాజిక కోరికల అభిరుచులను నమోదు చేసుకొనే సాధనంగా విఫలం చెందుతుంది. కాబట్టి, ఈ సమస్య ఎదురవుతుంది. సామాజిక కోరికలను సంతృప్తి పరిచే సేవలకు ప్రతిఫలం చెల్లించకుండానే వాటిని అనుభవించవచ్చు. కాబట్టి, ఈ సేవల వినియోగదారు వాటి విలువను మార్కెట్ ద్వారా తెలియజేయవలసిన అవసరం లేదు. అందువల్ల, సామాజిక కోరికల నిజమైన అభిరుచుల ప్రాధాన్య క్రమం (Preference Scale) తెలియదు.

మార్కెట్ యంత్రాంగం, సామాజిక కోరికల నిజమైన అభిరుచులను తెలియజేయడంలో విఫలమవుతుంది. కాబట్టి, ఈ కోరికలను సంతృప్తి పరిచేందుకు వనరుల స్థాయి విడుదల ఏ మేరకు ఉండాలో నిర్ణయించడానికి, ప్రభుత్వంలో ఒక యంత్రం ఉండాలి. నిర్దిష్టమైన సామాజిక కోరికలను ఎంతవరకు తీర్చవలెనో, ఈ కోరికలను తీర్చుకొనే వర్గంపై వ్యయాన్ని ఎంతవరకు మోపవలెనో ప్రభుత్వం నిర్ణయించాలి. ప్రజాస్వామ్య సమాజంలో ఏ సామాజిక కోరికలనైనా సంతృప్తి పరచడం కోసం తీసుకొనే నిర్ణయాన్ని నిరంకుశంగా రుద్దలేము. సమాజంలో, సంపూర్ణ ఉద్యోగితా ఆదాయంలో, ఒక వ్యక్తి తన సరియైన భాగంచే, అతని ఇష్టానుసారం నిర్ణయించిన సార్థకమైన అభిరుచులనుంచి ఈ నిర్ణయాన్ని పొందవలసి ఉంటుంది. వీటి కోసం, మార్కెట్ యంత్రాంగానికి ప్రత్యామ్నాయంగా, రాజకీయ ప్రక్రియను ఉపయోగించాలి.

BRAOU

కేటాయింపు శాఖ విధిలోని ఈ భాగం ఏదో ఒక విధంగా నిర్వహింపబడిందని అనుకొందాం. సామాజిక, ప్రైవేట్ కోరికలకు సంబంధించిన వ్యక్తిగత అభిరుచులలోని తేడాను మనం కనుక్కోగలమని ఆశిద్దాం. ప్రైవేట్ కోరికల విషయంలో, ఈ తేడాలు ఒకే ధరవద్ద వివిధ పరిమాణాల కొనుగోలులో ప్రతిబింబిస్తాయి. అందరూ సంయుక్తంగా సామాజిక సేవలను వినియోగించటంవల్ల, సామాజిక కోరికల విషయంలో ఈ పరిష్కారం సరియైంది కాదు. వైయక్తిక అభిరుచులకు అనుగుణంగా వ్యయాలను కేటాయించాలంటే, వినియోగ దారులకు వేరు వేరు మూల్యాలను విధించాలి. సామాజిక అభిరుచి ఫలం (Social Preference Function) ఆధారంగా దీనిని పరిష్కరించవచ్చు. అయినప్పటికీ, వైయక్తిక అభిరుచుల నిర్ణయం సమస్యగా ఉంటుంది.

కేటాయింపు శాఖ విధించిన పన్నులు, సామాజిక వస్తువులకు అవసరమయ్యే వ్యయాన్ని పూరించడానికి రూపొందించబడతాయి. అయితే, ఈ పన్నుల చెల్లింపుల పంపిణీ, తిరోగామి, అనుపాత లేదా పురోగామిగా ఉండాలా అననే ప్రశ్న ఉదయిస్తుంది. అభిలషణీయ ఆదాయం పంపిణీ ఆధారంగా, సామాజిక కోరికల వైయక్తిక మదింపును, ఈ పన్నుల చెల్లింపుల పంపిణీ ప్రతిబింబించాలి. కాబట్టి, దీని సమాధానం సామాజిక కోరికల ఆదాయ వ్యాకోచత్వంపై ఆధారపడి ఉంటుంది. ఒకవేళ, ఈ వ్యాకోచత్వం విలువ ఏకత్వమైతే పన్నుల చెల్లింపులు అనుపాతం (Proportional) గా ఉండాలి. ఒకవేళ, అది ఒకటి కన్న ఎక్కువగా ఉంటే, పన్నులు పురోగామి (Progressive) గా ఉండాలి. ఒకవేళ, అది ఒకటికన్న తక్కువగా ఉంటే, తిరోగామి (Regressive) గా ఉండాలి.

### 2.2.1.2.2 యోగ్యమైన కోరికలు (Merit Wants)

ప్రజాసంబంధమైన కోరికలలోని ఒక రకమైన సామాజి కోరికలను తీర్చడం, వినియోగదారుని
సార్వభౌమత్వానికి లోబడి ఉంటుంది. ప్రధాన నియమం ఏమంటే, వైయక్తిక అభిరుచులవల్ల, వాడుక
లోఉన్న ఆదాయ పంపిణీవల్ల నిర్ణయమైన వినియోగదారుల సార్ధక డిమాండ్‌కు అనుగుణంగా,
వనరులను కేటాయించాలి. వాస్తవానికి, సామాజి కోరికలు ఈ ప్రధాన అంశానికి సంబంధించి,
ప్రైవేట్ కోరికలతో సారూప్యం ఉంటుంది.

ఇప్పుడు మనం ప్రజాసంబంధమైన కోరికల ఇంకొక రకం కోరికలను పరిశీలిద్దాం. ఈ కోరికలను
బహిష్కరణ సూత్రానికి లోబడి ఉండే వస్తుసేవలతో సంతృప్తి పరచవచ్చు. ఇంకా, ఇవి సార్ధకమైన
డిమాండ్ పరిమితికి లోబడి మార్కెట్ ద్వారా తీర్చడమవుతుంది. ప్రైవేట్ కొనుగోలుదారులు
చెల్లించి మార్కెట్ ద్వారా సమకూర్చిన వస్తుసేవల పరిమాణానికి మించి ప్రభుత్వ బడ్జెట్ ద్వారా
సంతృప్తి పరిచిన కోరికలను, ఒకవేళ, యోగ్యమైన కోరికలుగా గుర్తిస్తే, ఆ కోరికలు ప్రజాసంబంధమైన
కోరికలవుతాయి. ఈ ప్రజాసంబంధమైన కోరికల రెండో రకం కోరికలను యోగ్యమైన కోరికలంటారు.
ఉదాహరణకు, మధ్యాహ్న భోజన పథకాలు, సబ్సిడీతో కూడిన అల్పాదాయ వర్గాలకు ఇచ్చే ఇండ్లు,
ఉచిత విద్య మొదలయినవి యోగ్యమైన కోరికలుగా తెలుపవచ్చు. కొన్ని కోరికలు అవాంఛనీయాలు
కావచ్చు. వీటి వినియోగాన్ని పన్నుల (జుల్మానా) ను విధించి, నిరుత్సాహ పరచవచ్చు. ఉదాహరణకు
మత్తుపానీయాలు.

సామాజిక కోరికలు సంతృప్తిని వివరించిన విధంగా యోగ్యమైన కోరికలను వివరించలేం: ఈ
రెండు రకాల కోరికలు ప్రజాసంబంధిత కోరికలు అయినప్పటికీ, ఈ కోరికలను బడ్జెట్ ద్వారా
తీర్చినప్పటికీ, విభిన్న సూత్రాలను ఉపయోగించాలి. ప్రైవేట్ కోరికల మాదిరి, సామాజిక కోరికల
సంతృప్తి, వినియోగదారుని సార్వభౌమత్వానికి లోబడి ఉంటుంది. అలా కాకుండా, యోగ్యమైన
కోరికల సంతృప్తిలో వినియోగదారుని సార్వభౌమాధికారంలో జోక్యం ఇమిడి ఉంటుంది.

దీని దృష్ట్యా, ప్రజాస్వామ్య సమాజంలో వైయక్తిక అభిరుచుల ప్రమేయం ఆధారంగా, ప్రభుత్వ
రంగం ప్రామాణిక సిద్ధాంతంలో, యోగ్యమైన కోరికలకు ఒక స్థానం ఉందా అనే ప్రశ్న ఉదయిస్తుంది.
మితిమీరరిన వ్యక్తివాదం, యోగ్యమైన కోరికలకు స్థానాన్ని కల్పించదు. కానీ , ఇది సరియైన దృక్పథం
కాదు. మొట్టమొదట, యోగ్యమైన కోరికలతో కూడిఉన్న పరిస్థితులు ఉత్పన్నం కావచ్చు. ఐతే,
పరిశీలించి చూస్తే, సామాజిక కోరికల అంశాలు ఇమిడి ఉంటాయి. కొన్ని ప్రజాసంబంధమైన
కోరికలు, ప్రైవేట్, సామాజిక కోరికలకు మధ్యస్తంగా ఉండవచ్చు. ఈ కోరికల విషయంలో
బహిష్కరణ సూత్రాన్ని, పొందిన ప్రయోజనాల పరిమాణం మొత్తానికి కాక, కొంత భాగానికి
మాత్రమే వర్తింపజేయడం జరుగుతుంది. ఉచిత విద్య, వైద్య సేవలు ఈ కోవకు చెందుతాయి. ఈ
సేవలు ఒక నిర్దిష్ట విద్యార్థికి లేదా రోగికి వెంటనే ప్రయోజనం చేకూరుస్తాయి. ఈ ప్రయోజనంతో
పాటు, విద్యావంతులైన లేదా ఆరోగ్యవంతులైన సమాజంలో నివసించడం ద్వారా సమాజంలోని
ప్రతి ఒక్కరూ ప్రయోజనం పొందుతారు. యోగ్యమైన కోరికలలో, చెప్పుకోదగిన సామాజిక కోరికల
అంశాలు కూడా ఇమిడి ఉండవచ్చు.

వినియోగదారుని సార్వభౌమాధికారంతో జోక్యం, ప్రజాస్వామ్య సమాజంలోని నాయకత్వ పాత్ర
నుంచి ఉత్పన్నమవుతాయి. వినియోగ దారుని సార్వభౌమాధికారం ఒక సార్వత్రిక నియమం అయినా,

B RAJU

ప్రజాస్వామ్యంలో మేధావి వర్గం, దాని నిర్ణయాలను ఇతరులపై మోపడం సమంజసం అని చెప్పవచ్చు. మత్తు పదార్థాల అమ్మకాన్ని నియంత్రించడాన్ని ఎవరూ కాదనరు. విద్య లాభాలు చదువుకొన్న వారికే ఎక్కువగా తెలుసునని అందరూ ఒప్పుకొంటారు. కాబట్టి బలవంతంగా విద్యకు వనరులను కేటాయించడం న్యాయసమ్మతం. కుటుంబాల అభిరుచులలో జోక్యం చేసుకోవడం వల్ల, పిల్లల సంక్షేమాన్ని పెంచవచ్చు. కాబట్టి, ప్రజాస్వామ్యంలో, ప్రామాణిక నమూనాలో, యోగ్యమైన కోరికలను సంతృప్తి పరచడం న్యాయసమ్మతమని చెప్పవచ్చు.

వినియోగదారుని సార్వభౌమత్వ సిద్ధాంతం, సంపూర్ణ మార్కెట్ విజ్ఞానం, హేతుబద్ధ మదింపు అను ప్రమేయాలపై ఆధారపడి ఉంది. ఆధునిక ఆర్థిక వ్యవస్థలో, వినియోగదారు అనేక ప్రచార సాధనాలచే ప్రభావితమవుతాడు. ఈ ప్రచార సాధనాలు, సంపూర్ణ సమాచారం అందించటం కన్న వినియోగదారుని ఎంపికపై ఆధిపత్యం సంపాదించటానికి ప్రయత్నిస్తున్నాయి. ఈ విధంగా వినియోగదారుని అభిరుచుల నిర్మాణం వికృతరూపం దాలుస్తోంది. కాబట్టి, ఈ వికృత రూపాన్ని సరిదిద్దాలి: వినియోగదారుని సార్వభౌమత్వాన్ని ప్రభుత్వం అదుపు చేయాలి.

### 2.2.1.3 ప్రజా సంబంధమైన కోరికల సంతృప్తి కోసం ఏర్పాట్లు

ఇప్పుడు, బడ్జెట్ ద్వారా ప్రజాసంబంధమైన కోరికలను (సామాజిక లేదా యోగ్యమైన కోరికలు) సంతృప్తి పరచడానికి నిర్ణయం తీసుకొన్నారనుకోవాలి. ఈ కోరికలను తీర్చడానికి, ప్రభుత్వం తన బడ్జెట్ ఆదాయం నుంచి, ప్రజాసంబంధమైన వస్తుసేవలకు చెల్లించాల్సి ఉంటుంది. నేరుగా, ప్రతిఫలం వసూలు చేయకుండా ఈ వస్తుసేవలను వినియోగదారులకు సరఫరా చేయాలి. అదే సమయంలో, ఈ వస్తువులను సూటిగా ప్రభుత్వ పర్యవేక్షణలో కానీ లేదా నిర్వహణలో కానీ ఉత్పత్తి చేయవలసిన అవసరం లేదు. ఉదాహరణకు, దేశానికి సాయుధ రక్షణ కల్పించాలంటే, తుపాకులు లేదా యుద్ధ నౌకలు ప్రైవేట్ సంస్థల ద్వారా లేదా ప్రభుత్వ సంస్థల ద్వారా ఉత్పత్తి చేయవలసిన అవసరం లేదు. ఇక్కడ, ఎంత మొత్తంలో ఏ విధమైన తుపాకులు లేదా యుద్ధనౌకలు ఉత్పత్తి చేయాలనే సమస్య మాత్రమే ఎదురవుతుంది. కానీ, వీటిని ప్రభుత్వసంస్థల ద్వారా లేదా ప్రైవేట్ సంస్థల ద్వారా సరఫరా చేయాలనే సమస్య ఉత్పన్నం కాదు. అందువల్ల, ప్రజాసంబంధమైన కోరికల సంతృప్తి కోసం ఏర్పాట్లు చేయడానికి, ప్రభుత్వ సంస్థల్లో ఉత్పత్తి చేయవలసిన అవసరం లేదు. అదే విధంగా, ప్రభుత్వ సంస్థలలో ప్రజాసంబంధమైన వస్తువులను ఉత్పత్తి చేయవలసిన అవసరం లేదు. ప్రభుత్వ రంగం విస్తృతిని నిర్ణయించడానికి వేరువేరు సూత్రాలు అవసరం. దీనిని మనం గరిష్ఠ సామాజిక ప్రయోజన సూత్రం ద్వారా గత భాగంలో తెలుసుకొన్నాం.

BRAOU

### 2.2.1.4 కేటాయింపు శాఖలో పన్నుల, వ్యయాల విధి

కొన్ని ప్రజాసంబంధమైన కోరికలను తీర్చడానికి నిర్ణయం తీసుకోబడిందని అనుకొందాం. ఇప్పుడు, ఈ కోరికల సంతృప్తి కోసం అవసరమైన వనరులను పొందడానికి అవసరమయ్యే వ్యయాన్ని కొందరిపై మోపవలసి ఉంటుంది. ఈ పథకాన్ని ఏ విధంగా అమలు చేయాలి? ప్రభుత్వం, వనరులను లేదా ఉత్పత్తులను నేరుగా, అధికారికంగా స్వీకరించవచ్చు. ఈవిధంగా, తనకు కావలసిన వనరులను బదిలీ చేయవచ్చు. సాధారణంగా, సైనికులకు సంబంధించిన సేవలను పొందడానికి ప్రభుత్వం ఈ విధంగా చేస్తుంది. మిగతా విషయాల్లో కూడా ప్రభుత్వం ఈ పద్ధతిని అవలంబించవచ్చు. కానీ, ఇది అసంగతమయిన వ్యయ కేటాయింపు అవుతుంది. ఈ అసంగతమగు కేటాయింపును, పన్నుల

ద్వారా నివారించవచ్చు. పన్నులు విధించడం వల్ల, ప్రైవేట్ డిమాండ్ తగ్గి, వనరులు విడుదల అవుతాయి. పన్నుల నుంచి వచ్చే రాబడిని వ్యయం చేయడం వల్ల, ప్రైవేట్ రంగం నుంచి, ప్రభుత్వ రంగానికి వనరుల బదిలీ జరుగుతుంది. ఈ రెండు పద్ధతుల ద్వారా వనరుల బదిలీలో అభిలషణీయ ఫలితాన్ని పొందవచ్చు. కానీ, పన్నుల విషయంలో, వ్యయ పంపిణీకి, నిర్దిష్టమైన వనరుల బదిలీతో ఏ మాత్రం సంబంధం ఉండదు. ఈ పన్నులకు అవసరమైన రీతిలో విధించవచ్చు.

పన్నుల - కొనుగోలు యంత్రాంగం, వనరుల బదిలీ సాధనంగా, బదిలీ చేసే వనరుల యాజమాన్య పంపిణీతో సంబంధం లేకుండా, వ్యయ కేటాయింపునకు తోడ్పడుతుంది. కేటాయింపు శాఖలో, నిర్దిష్టమైన వనరుల బదిలీతో సంబంధం లేకుండా వ్యయ పంపిణీని సాధించవలసిన అవసరముంది. ఇది కేవలం పన్నుల వ్యవస్థ ద్వారానే సాధ్యమవుతుంది.

### 2.2.1.5 బడ్జెట్‌లో సమతౌల్యం ఆవశ్యకత

కేటాయింపు శాఖ ప్రధాన కర్తవ్యం వనరుల ప్రత్యామ్నాయ ఉపయోగాల పరిధిలో ఎంపిక చేసుకోవడం. ఈ సమస్య అవకాశ వ్యయానికి సంబంధించింది. ఒకవేళ, వనరులను ప్రజా సంబంధమైన కోరికల సంతృప్తి కోసం ఉపయోగించాలంటే, వనరులను ఇతర ప్రజాసంబంధమైన లేదా ప్రైవేట్ కోరికల సంతృప్తి కోసం అందుబాటులో ఉండవు. అవకాశవ్యయం తాలూకూ ఈ భావన ప్రకారం, కేటాయింపుశాఖ, బడ్జెట్ ఎల్లప్పుడూ సమతౌల్యంలో ఉంటాలి. ప్రైవేట్ వినియోగం నుంచి ఉపసంహరింపబడిన వనరుల మొత్తం, సమాజ వినియోగానికి అందించిన వనరుల మొత్తానికి సమానంగా ఉండాలి. కేటాయింపు శాఖ బడ్జెట్ సంపూర్ణ ఉద్యోగితలో ప్రణాళికా బద్ధంగా రూపొందించాలనే మొదటి నియమంతో దీనికి సంబంధం ఉంది.

ఇంతే కాకుండా, వ్యయాలు, పన్నుల రాబడి మొత్తానికి సమానంగా ఉండాలనే భావనలో, కేటాయింపు శాఖ బడ్జెట్ ఎల్లప్పుడూ సమతౌల్యంలో ఉండాలనే అవసరం లేదు. ఒకవేళ, ప్రజా సంబంధమైన కోరికల సంతృప్తి ప్రస్తుత వినియోగ లక్షణం ఉంటే ఈ బడ్జెట్ ఎల్లప్పుడూ సమతౌల్యంలో ఉంటుంది. కానీ, బడ్జెట్ ద్వారా మూలధన వ్యయం చేస్తే, బడ్జెట్ సమతౌల్యంగా ఉండదు. మూలధన వ్యయం విషయంలో, ప్రజా సంబంధమైన కోరికలను తీర్చడానికి, ప్రైవేట్ వినియోగం నుంచి వనరుల ఉపసంహరణ, వాటి బదిలీ, పన్నుల - కొనుగోలు యంత్రాంగం ద్వారా కాకుండా, రుణ - కొనుగోలు యంత్రాంగం ద్వారా నిర్వర్తిండమవుతుంది. పన్నుల రాబడి ద్వారా ప్రస్తుతం పూరించే వ్యయం, ప్రస్తు సేవలపై వ్యయం, ఇంకా ప్రభుత్వ మూలధన ఆస్తులలోని తరుగుతలకు సమానం, ఆ విధంగా జరిగినప్పుడు, మూలధనంపై పెట్టే వ్యయ లబ్దిదారులకు ఆరోపించవలసి ఉంటుంది. ఇంకా, మూలధన ఆస్తి జీవిత కాలంలో, మూలధన వ్యయం మొత్తాన్ని పన్నుల ద్వారా భర్తీ చేయవలసి ఉంటుంది. ఈ విధంగా, కేటాయింపు శాఖ బడ్జెట్ సమతౌల్య, విత్త సంబంధమైన భావనతో, పన్నుల వసూళ్ళ రాబడి, వ్యయంతో సమానంగా ఉంటాయి. ఈ విత్త సంబంధమైన సమతౌల్యం, ప్రజాసంబంధమైన కోరికల సంతృప్తి నుంచి పొందే ప్రయోజనాలు ప్రైవేట్ కోరికల సంతృప్తి నుంచి పొందే ప్రయోజనాలు ప్రైవేట్ కోరికల సంతృప్తి నుంచి వనరుల ఉపసంహరణ అవకాశ వ్యయం మధ్యగల నిజమైన సమతౌల్యాన్ని తెలియజేస్తుంది. అదే సమయంలో, కేటాయింపు శాఖ బడ్జెట్‌లోని సమతౌల సూత్రం, ఆర్థిక స్థిరత్వ శాఖ బడ్జెట్ లోని అసమతౌల్య సూత్రం మధ్య ఎల్లాంటి వైరుధ్యం లేదని గుర్తుంచుకోవాలి.

### 2.2.3 (ఆర్థిక) స్థిరత్వశాఖ (Stabilisation Branch)

స్థిరత్వశాఖ విధి, ఇతర రెండు శాఖల విధులకు చాలా భిన్నంగా ఉంటుంది. ప్రత్యామ్నాయ ప్రైవేట్ కోరికల మధ్యగాని, లేదా ప్రైవేట్ ప్రజాసంబంధమైన కోరికల మధ్యగానీ వనరుల కేటాయింపుతో, ఈ శాఖకు, సంబంధం లేదు. నిజానికి ద్రవ్యం విలువను స్థిరంగా ఉంచడం, వనరుల ఉపయోగాన్ని ఎక్కువ స్థాయిలో కొనసాగించడం ఈ శాఖ విధి. బడ్జెట్ విధానం మూడు శాఖలలో, ఇది చాలా నూతనమైన శాఖ. స్థిరత్వశాఖ గత 20 సంవత్సరాలలో, ఇది చాలా నూతనమైనశాఖ, స్థిరత్వశాఖ గత 20 సంవత్సరాలనుంచి ప్రాబల్యం పొందింది. పరిహార విత్త (Compensatory Finance) సమస్య మొదటిసారి 1930 ప్రాంతంలో ఆర్థిక మాంద్యం గుర్తించింది. తరవాత రెండో ప్రపంచ యుద్ధ అనంతర సంవత్సరాలలోని ద్రవ్యోల్బణ ఒత్తిడులవల్ల ఈ పరిహార విత్తాన్ని తిరిగి నిర్మించడం జరిగింది. సరియైన విధానాలను రూపొందించి అమలు చేయకపోతే, భవిష్యత్‌లో ఆర్థిక స్థిరత్వాన్ని పొందడానికి అవకాశం చాలా తక్కువ. ఒకవేళ స్వేచ్ఛాయుత ఆర్థిక వ్యవస్థను నియంత్రించక పోతే, ఉద్యోగితలో, ధరలలో తీవ్రమైన ఒడుదుడుకులు ఎదురవుతాయి. అందువల్ల ధరలు, నిరుద్యోగితను సహింపదగిన పరిమితులలో ఉంచడానికి, ప్రభుత్వవిధానం స్థిరత్వం విధిని చేపట్టాలి.

భవిష్యత్‌లో ఆర్థికవ్యవస్థలో ద్రవ్యోల్బణం లేదా ఆర్థిక మాంద్యం ఎప్పుడు ఏర్పడుతుందో చెప్పలేం. ఏది ఏమైనా, స్థిరత్వవిధానం అవసరమని చెప్పవచ్చు. ఇటీవలి కాలంలో, అంతర్నిర్మాణ స్థిరీకరణ సాధనాల (Built - in - Stabilisers) శక్తిని గురించి చాలా చర్చ జరిగింది. అయినప్పటికీ, ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతూ, సంక్లిష్టమైన కొద్దీ, అస్థిరత తగ్గడం కన్న పెరగడం ఎక్కువైందని చెప్పవచ్చు. ద్రవ్యోల్బణానికి, నిరుద్యోగితకు సమాజానికి తక్కువ సహనం ఉందని చెప్పవచ్చు. ప్రైవేట్ ఆర్థికవ్యవస్థ కార్యకలాపాలు ఆర్థిక మాంద్య పరిస్థితులకు దారితీసినప్పుడు వస్తువుల సప్లయ్, డిమాండ్ కన్నా ఎక్కువగా ఉండి, ధరల స్థిరత్వం దెబ్బతింటుంది. ఇలాంటి స్థితిలో స్వేచ్ఛాయుత ఆర్థిక వ్యవస్థ విజయవంతంగా నడవడానికి పరిహార చర్యలు చేపట్టడం చాలా ముఖ్యం.

BRAOU

ఆధార సూత్రాలు: పరిహార విత్తం ప్రధాన వాదనను సులభంగా తెలపవచ్చు. దీనిని కొన్ని నియమాల ద్వారా క్లుప్తంగా పరిశీలించవచ్చు.

1. అనైచ్ఛిక నిరుద్యోగిత (Involuntary Unemployment) ఉన్నప్పుడు, సంపూర్ణ ఉద్యోగిత వద్ద సాధించిన ఉత్పత్తిస్థాయికి, సమష్టి వ్యయాలు పెరిగే విధంగా సర్దుబాటు చేసి డిమాండ్ స్థాయిని పెంచాలి.

2. ద్రవ్యోల్బణం ఏర్పడినప్పుడు, ప్రస్తుత ధరలతో కొలిచిన ఉత్పత్తి విలువకు సమానమయ్యే విధంగా సమష్టి వ్యయాలను తగ్గించి, డిమాండ్ స్థాయిని తగ్గించాలి.

3. సంపూర్ణ ఉద్యోగిత, ధరల స్థిరత్వం ఉంటే, ద్రవ్యరూపంలోని వ్యయాల సమష్టి స్థాయిని కొనసాగించాలి.

మొదటి నియమం కోశ విధానం ద్వారా వ్యయాల సమష్టి స్థాయిని పెంచి, ఉద్యోగితా స్థాయిని పెంచడానికి ఉపయోగించవచ్చుననే ప్రతిపాదనపై ఆధారపడి ఉంది. డిమాండ్ స్థాయిని అనేక మార్గాల ద్వారా పెంచవచ్చు. ప్రభుత్వం వస్తుసేవలపై తన స్వంత వ్యయాలకు పూనుకోవచ్చు. లేదా ప్రైవేట్ వ్యయాల స్థాయిలో పెరుగుదలకు దారితీసే చర్యలను చేపట్టవచ్చు; లేదా ప్రభుత్వం

రెండు చర్యలను ఉమ్మడిగా చేపట్టవచ్చు. ఒకవేళ, ప్రైవేట్ రెండు చర్యలను ఉమ్మడిగా చేపట్ట వచ్చు. ఒకవేళ ప్రైవేట్ వ్యయాలను పెంచదలుచుకొంటే, బదిలీ చెల్లింపులను పెంచడం ద్వారా లేదా పన్నులను తగ్గించడం ద్వారా దీనిని సాధించవచ్చు. ఒకవేళ, ప్రైవేట్, ప్రభుత్వవ్యయాలను రెండింటినీ పెంచాలనుకొంటే పన్నులలో తగ్గుదలతో లేదా బదిలీ చెల్లింపులలో తక్కువ పెరుగుదలతో ప్రజాసంబంధమైన వస్తుసేవలపై వ్యయంలోని పెరుగుదలను జోడించాలి. ఏదైనప్పటికీ, నిరంతర కోశ సంబంధిత చర్యల ద్వారా, ప్రస్తుతం ఉత్పత్తి చేసిన వస్తుసేవలపై వ్యయాలను పెంచాలి.

ఆర్థిక మాంద్య స్థితిలో సాధారణంగా వ్యయాలలోని పెరుగుదల. ఉద్యోగిత, వాస్తవ ఉత్పత్తి పెరుగుదలకు దారితీస్తుంది. ఆర్థిక మాంద్య స్థితిలో, నిరుద్యోగిత అధికంగా ఉంటుంది. ఉత్పాదక శక్తి చాలావరకు నిరుపయోగంగా ఉంటుంది; అదనపు ఉత్పత్తి సరఫరా వ్యాకోచత్వం అధికంగా ఉంటుంది. ఈ పరిస్థితిలో డిమాండ్‌లోని పెరుగుదల సప్లయ్‌ని త్వరగా పెంచుతుంది.

పరిహార విత్తం రెండో నియమం, వ్యయాల మొత్తం ప్రస్తుత ధరలలో గణించిన వాస్తవ ఉత్పత్తిని దాటిపోయే పరిస్థితికి సంబంధించింది. దాదాపుగా, సంపూర్ణ ఉద్యోగితాస్థితి ఉందనుకొందాం. ఈ స్థితిలో, ఉత్పత్తి చేసిన వస్తువుల సప్లయ్ పూర్తిగా అవ్యాకోచంగా ఉంటుంది. ఇప్పుడు, సమష్టి డిమాండ్‌లోని పెరుగుదల ద్రవ్యోల్బణాన్ని సృష్టిస్తుంది. కాబట్టి, వ్యయాలలోని సంభావ్య పెరుగుదలను నివారించే విధంగా కోశ సంబంధిత సర్దుబాట్లు చేయాల్సి ఉంటుంది. అవసరమైన సర్దుబాట్లు, ఆర్థికమాంద్య స్థితిలో ఉపయోగించిన వాటికి పూర్తిగా భిన్నంగా ఉంటాయి. ప్రభుత్వం వస్తుసేవలపై తన వ్యయాన్ని తగ్గించవచ్చు. లేదా పన్నుల రేట్లను పెంచవచ్చు; లేదా బదిలీ చెల్లింపులతో కోత విధించవచ్చు. ఏదైనప్పటికీ, ఆర్థిక మాంద్య పరిస్థితులను నియంత్రించడం కన్న, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం ఎక్కువ కష్టం కావచ్చు. ద్రవ్యోల్బణాన్ని నివారించడం ద్వారా, మార్కెట్ నిర్మాణం; అధికార వర్గాల ప్రవర్తన, సంపూర్ణ ఉద్యోగిత, ధరల స్థిరత్వాల మధ్య వైరుధ్యాలు సృష్టించడం జరగవచ్చు.

ఇప్పుడు, పరిహార విత్తం మూడో నియమాన్ని పరిశీలిద్దాం. ధరల స్థిరత్వంతోపాటు, సంపూర్ణ ఉద్యోగితా స్థాయిని కొనసాగించడం, సమష్టి డిమాండ్‌లో స్థిరత్వాన్ని కొనసాగించడమని అర్థంకాదు. వృద్ధిచెందుతున్న ఆర్థికవ్యవస్థలలో స్థిరీకరణ విధాన లక్ష్యం ఆదాయ స్థాయిని స్థిరపరచడం కాదు. దీనికి విరుద్ధంగా, పెరుగుతున్న ఉత్పాదక శక్తితో సమానంగా, డిమాండ్‌ను పెంచడానికి తగిన ఏర్పాట్లు చేయడం స్థిరత్వ విధాన లక్ష్యం. ఆర్థిక స్థిరత్వానికి సంబంధించిన విషయాలలో కేటాయింపు, పంపిణీ శాఖలకు కూడా వృద్ధి సమస్య ఎదురవుతుంది. ఈ కారణంగా, వృద్ధికి వేరే శాఖను కేటాయించలేము. వృద్ధిని చేర్చి, ఆర్థిక వ్యవస్థలో సర్దుబాట్లు చేయవచ్చు.

### 2.2.3.1 స్థిరత్వ శాఖల బడ్జెట్ ప్రణాళిక లక్షణం

స్థిరత్వశాఖ బడ్జెట్ ప్రణాళికను ఈ విధంగా వివరించవచ్చు: మొదట, స్థిరత్వశాఖ నిర్వహణాధికారి, తనశాఖ బడ్జెట్‌ను తయారు చేయక ముందు, రానున్న సమష్టి వ్యయాల స్థాయిని అంచనా వేయాల్సి ఉంటుంది. కేటాయింపు శాఖచే వస్తుసేవలపై వ్యయాలు, నికర ఎగుమతులు, వినియోగం, పెట్టుబడులపై ప్రైవేట్ వ్యయాలు కూడా ఈ వ్యయాలలో ఇమిడి ఉంటాయి. ప్రైవేట్ వ్యయాలు ఆదాయ పంపిణీపై ఆధారపడి ఉంటాయి. కాబట్టి, కేటాయింపు, పంపిణీ శాఖల బడ్జెట్ ప్రణాళికలు ఇవ్వబడినామని అనుకోవాలి. తరవాత, ప్రస్తుత ధరల స్థాయి వద్ద

వనరుల సంపూర్ణ ఉపయోగాన్ని కొనసాగించడానికి అవసరమైన సమష్టి డిమాండ్ స్థాయిని అంచనా వేయాలి. చివరగా, స్థిరత్వ బడ్జెట్‌లేని సమయంలో ఏర్పడే వ్యస్థాయితో అంచనా డిమాండ్ స్థాయిని పోల్చాలి. ఈ రెండింటి మధ్య ఉన్న తేడాను పూరించడానికి పన్నుల - బదిలీ చెల్లింపుల ఏర్పాట్లు చేయాలి.

సమష్టి వ్యయాల స్థాయిని పెంచడానికి స్థిరత్వశాఖ బదిలీ చెల్లింపుల అవసరమైన స్థాయికోసం ఏర్పాట్లు చేస్తుంది. వనరుల కేటాయింపు నిర్ణయంలో సంబంధం ఉండదు కాబట్టి ఈ శాఖ బదిలీ చెల్లింపులతో నడుపుతుంది. స్థిరత్వశాఖ ప్రజా సంబంధిత కోరికల సంతృప్తితో జోక్యంచేసుకోదు. కాబట్టి, వస్తుసేవలపై వ్యయాలను పెంచదు. ఒకవేళ, సమష్టి వ్యయాల స్థాయిని తగ్గించాలనుకొంటే, స్థిరత్వశాఖ అవసరమైన పన్నులను విధిస్తుంది. ప్రజాసంబంధమైన కోరికల సంతృప్తిలో జోక్యాన్ని నివారించడానికి, వస్తుసేవలపై ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించకుండా ఈ శాఖ జాగ్రత్త వహిస్తుంది.

స్థిరత్వశాఖకు పంపిణీ లక్ష్యాలతో సంబంధం ఉండదు. కాబట్టి, పంపిణీ శాఖ నిర్ణయించిన అభిలషణీయ ఆదాయ పంపిణీకి అనుగుణంగా పన్నులను స్థిరత్వశాఖ విధించాల్సి ఉంటుంది. లేదా బదిలీ చెల్లింపులను చేయాల్సి ఉంటుంది. స్థిరత్వశాఖ బడ్జెట్‌లో పన్నులు (ఒకవేళ వ్యయాల స్థాయి మితిమీరి ఉంటే) ఇమిడి ఉంటాయి. అంటే దీని బడ్జెట్‌లో ఎప్పుడూ కూడా పన్నులూ, బదిలీ చెల్లింపులూ కలిసి ఉండవు. కేటాయింపు శాఖ వ్యయాలతో సహా ప్రైవేట్ వ్యయాలు సరియైన స్థాయిలో అట్లాకాని పక్షంలో, ఈ శాఖ బడ్జెట్ మిగులును కానీ లేదా లోటును కానీ ఉంటుంది. స్థిరత్వ శాఖలో పన్నుల వ్యవస్థ విధి ద్రవ్యోల్బణాన్ని నివారించడం, బదిరలీ చెల్లింపుల విధి ఆర్థిక మాంద్యాన్ని నివారించటం అని గుర్తుంచుకోవాలి. ఈ విధంగా, కేటాయింపు, పంపిణీ శాఖలలో గమనించిన దానికి విరుద్ధంగా, ఆదాయ-వ్యయాల మూడోవిధిని ఈ శాఖలో తెసుకుకొన్నాం.

### 2.2.3.2 ద్రవ్య, ఋణ విధానాలు

ఆర్థిక స్థిరత్వానికి కోశసంబంధచర్యలు మాత్రమే సరిపోవు. ఈ లక్ష్యాన్ని సాధించటానికి ద్రవ్య, ఋణ విధానాలను కూడా మనం పరిగణనలోనికి తీసుకోవాలి. బహుశ : వేతన, ధరల నియంత్రణను కూడా చేపట్టాలి. స్థిరత్వశాఖ బడ్జెట్ సంబంధమైన విధిని, ఇతర స్థిరీకరణ విధానాల నేపథ్యంలో పరిశీలించాలి. స్థిరత్వ శాఖకు అవసరమైన బడ్జెట్ సంబంధ చర్యలు, తీసుకొనే ఇతర కుదింపు లేదా విస్తరణ చర్యలపై ఆధారపడి ఉంటాయి. ద్రవ్య, ఋణ విధానాలను, ఆర్థిక స్థిరత్వానికి ఎక్కువగా ఉపయోగిస్తే, బడ్జెట్ సంబంధచర్యల అవసరం తక్కువగా ఉంటుంది. ఈ విధంగా, స్థిరీకరణ విధానం తాలూకూ ఇతర సాధనాలను ఈ శాఖ బడ్జెట్ విధాన నిర్మాణంలో విలీనం చేయాలి.

ఈ అధ్యయనం కోసం, స్థిరీకరణ ఇతర విధానాల వరసలో, ద్రవ్య, ఋణ విధానాలు ప్రధానంగా ప్రవేశిస్తాయి. ఈ విధానాలు, బడ్జెట్ స్థిరత్వ విధానానికి ప్రధాన ప్రత్యామ్నాయాలుగా ఉంటాయి. ఈ విధానాలకు, లోటు లేదా మిగులు ఉన్న బడ్జెట్ చర్యలతో నేరుగా సంబంధం ఉంటుంది. బడ్జెట్‌లో లోటు లేదా మిగులు ఉన్నా, చట్ట బద్ధమైన హక్కుల నిర్మాణంలో మార్పులు సంభవిస్తాయి. తిరిగి, ఇవి ప్రైవేట్ వ్యయాల స్థాయిని ప్రభావితం చేస్తాయి. ఈ పరిస్థితిలో ద్రవ్యాన్ని సృష్టించటం లేదా తగ్గించటం ద్వారా సార్థకమైన ఫలితాన్ని పొందవచ్చు. ఆర్థిక మాంద్య స్థితిలో ఒకవేళ పన్నుల రేట్లను పెంచి, తద్వారా వచ్చే అదనపు రాబడిని వ్యయం చేయకుంటే ప్రైవేట్ వ్యయాలు తగ్గుతాయి. అదే విధంగా, సమష్టి వ్యయాన్ని పెంచటానికి, అదనపు వ్యయాన్ని, ద్రవ్యాన్ని సృష్టించడం ద్వారా

చేస్తే సమర్థనీయంగా పనిచేయవచ్చు. ఈ పరిస్థితిలో ఋణం ద్వారా వచ్చే విత్తాన్ని ఉపయోగించడం కన్నా, ద్రవ్యాన్ని సృష్టించి సమష్టి వ్యయాన్ని సార్థకంగా పెంచవచ్చు.

ఋణ విధానాలు కూడా, ఆర్థికవ్యవస్థ స్థిరత్వానికి తోడ్పడుతాయి. లోటు లేదా మిగులు బడ్జెట్ అవసరాలను తీర్చడం కోసం ద్రవ్యం, ఋణ విత్తాల మధ్య ఎంపిక మాత్రమేకాదు, ఋణ విత్తం వివిధ రూపాల మధ్య కూడా ఎంపిక చేయవలసి ఉంటుంది.

ఇంతేకాకుండా, ఋణ నిర్వహణ సమస్యలో ఋణ పరిమాణం మొత్తంలో వివిధ రకాల ఆస్తి హక్కుల మధ్య సంభావ్యమైన మార్పుల సమస్య కూడా ఇమిడి ఉంటుంది. దీని నుంచి స్థిరత్వానికి, కోశ, ద్రవ్య విధానాల మధ్య భేదాన్ని గుర్తించడం కష్టంగా ఉంటుంది. కాబట్టి, కోశ విధానంతో వ్యవహరించేటప్పుడు, ద్రవ్య విధానంపై కూడా తగినంత దృష్టి కేంద్రీకరించాల్సి ఉంటుంది. కాబట్టి, వివిధ కోశ విధానాలతో సహా లేదా కోశ, ఋణ, ద్రవ్య విధానాల కలయికతో కూడిన ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా స్థిరత్వాన్ని సాధించవచ్చు. అయినప్పటికీ, ఏ విధాన మిశ్రమాన్ని ఎన్నుకోవాలనే ప్రశ్న మిగిలి పోతుంది. దీనికి సంబంధించిన నిర్ణయాన్ని పరిపాలనా దక్షతను దృష్టిలో ఉంచుకొని తీసుకోవాలి. ఏది ఏమైనా, అభిలషణీయ విధానాన్ని ఎన్నుకోవడం కష్టతరమైన కార్యం.

## 2.3 సారాంశం

ప్రభుత్వ విత్త సమస్యలను సమగ్రంగా విశ్లేషించడానికి, మస్‌గ్రేవ్, ప్రామాణిక దృక్కోణం ఆధారంగా, ప్రభుత్వ కుటుంబ బహుముఖ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. ఇది, ఒక సార్వత్రిక నమూనాను అందిస్తుంది. ఇది, ప్రభుత్వ బడ్జెట్ విధాన లక్ష్యాలను మూడు శీర్షికల కింద విభజిస్తుంది. అవి : (1) అభిలషణీయ వనరుల కేటాయింపు సాధించడం (2) అభిలషణీయ ఆదాయ, సంపద పంపిణీని సాధించడం; (3) సంపూర్ణ ఉద్యోగితతో కూడిన ఆర్థిక స్థిరత్వాన్ని సాధించడం. ఈ లక్ష్యాలను సాధించటానికి, కోశ విభాగంలో మూడు శాఖలుంటాయి. ఒక శాఖ విధి అభిలషణీయ వనరుల కేటాయింపును పొందడం. కాబట్టి దీనిని కేటాయింపు శాఖ అంటారు. రెండో శాఖ విధి అభిలషణీయ పంపిణీని సాధించడం. కాబట్టి, దీనిని పంపిణీ శాఖ అంటారు. మూడో శాఖ విధి ఆర్థిక స్థిరత్వాన్ని సాధించడం. కాబట్టి, దీనిని స్థిరత్వ శాఖ అంటారు. ఈ మూడు శాఖల విధులు వాటి అధికారుల నిర్వహణలో కొనసాగుతాయి. వీటి విధుల నిర్వహణలు పరస్పరం ఆధారపడి ఉంటాయి. ప్రతిశాఖ, మిగ్గతా రెండు శాఖలు తమ విధులను సక్రమంగా నిర్వహిస్తామని ప్రమేయం చేసి, తమ బడ్జెట్ విధానాన్ని రూపొందించుకొంటుంది. తరవాత ఈ మూడు శాఖల ఉప బడ్జెట్లను కలిగి ఒక సమగ్ర నికర బడ్జెట్‌ను తయారుచేయడం జరిగింది. కేటాయింపు, పంపిణీ శాఖల బడ్జెట్లు, ఎప్పుడూ సమతౌల్యంగా ఉంటాయి. కానీ స్థిరత్వశాఖ బడ్జెట్‌లో మాత్రం, మిగులు లేదా లోటు ఉండవచ్చు. స్థిరత్వాన్ని సాధించడంలో ద్రవ్య, ఋణ విధానాలకు పాత్ర ఉంటుందని గుర్తించాం. కేటాయింపు శాఖకు పన్నుల - కొనుగోలులతో కూడిన బడ్జెట్ ఉంటుంది. పంపిణీ, స్థిరత్వ శాఖలకు పన్నులు - బదిలీ చెల్లింపులతో కూడిన బడ్జెట్‌లు ఉంటాయి. ఏది ఏమైనా, సమస్యల విశ్లేషణ అనుకూలం కోసమే, ఈ లక్ష్యాలను మూడు శీర్షికల కింద విభజించి విశ్లేషించడం జరిగింది. నిజంగా ఈ మూడు శాఖలు పరస్పరం ఆధారపడి ఉంటాయి.

BRAOU

## 2.2.2 (ఆదాయ) పంపిణీ శాఖ- [(Income) Distribution Branch]

కేటాయింపు శాఖ విధిని, బడ్జెట్ విధానం సంప్రదాయ విధిగా భావించవచ్చు. వాస్తవంగా, ఒకప్పుడు ప్రజా సంబంధమైన సేవలను అందించడం ప్రభుత్వ బడ్జెట్ విధానం న్యాయ సమ్మతమైన విధిగా భావించడం జరిగింది. కాలక్రమేణ, ప్రభుత్వ ఆదాయ - వ్యయాల ప్రక్రియకు, తప్పకుండా, సామాజిక, ఆర్థిక ప్రభావాలు ఉంటాయని గుర్తించడం జరిగింది. ఇంకా, ప్రజా సంబంధమైన కోరికలను సంతృప్తి పరిచే తక్షణ ఐక్యంతో నేరుగా సంబంధం లేని ఉద్దేశాల కోసం, ఈ బడ్జెట్ విధానాన్ని ఉపయోగించవచ్చు నని కూడా గుర్తించడం జరిగింది. అటువంటి ఉద్దేశాలలో, ఆదాయ పంపిణీ దశలో సర్దుబాట్లు చేయడం ఒక ఉద్దేశం.

కేటాయింపు శాఖ బడ్జెట్ రూపొందించడంలో ఆదాయ పంపిణీ అభిలషణీయంగా ఉంటుందనే ప్రమేయం చేయడం జరిగింది. రెండు కారణాలవల్ల ఇది అవసరం. ఆదాయపంపిణీ దశ తెలియక పోతే; వ్యక్తులు వారి అభిరుచులను, ప్రజా సంబంధమైన లేదా ప్రైవేట్ కోరికల విషయంలో గానీ, సార్థక డిమాండ్ స్థాయికు రూపాంతరీకరించలేరు. ఒక వేళ, ఆదాయ పంపిణీ దశ అభిలషణీయమైంది. కానప్పుడు, ఫలితంగా ఏర్పడే సార్థక డిమాండ్ స్థాయి వనరులను సమర్థవంతంగా ఉపయోగించడానికి, మార్గదర్శిగా ఒప్పుకోరాదు. కాబట్టి, అభిలషణీయ ఆదాయ పంపిణీ దశను నిర్ణయించడం, సాధించడం, పంపిణీశాఖ కర్తవ్యం. ఈ విధంగా, చేయడంలో పంపిణీశాఖ, ప్రజాసంబంధిత కోరికల సంతృప్తి కేటాయింపు శాఖచే నిర్దిష్టంగా నిర్ణయించబడుతుందనీ, సంపూర్ణ ఉద్యోగిత, ధరల స్థిరత్వం స్థిరత్వశాఖ (Stabilisation Branch) కొనసాగనుందనే ప్రమేయం చేస్తుంది.

### 2.2.2.1 అభిలషణీయ ఆదాయ పంపిణీ దశ

BRAOU

కొన్ని సమయాలలో పంపిణీలో సర్దుబాట్లు అవసరమవుతాయి. ఈ సర్దుబాట్లను, పంపిణీశాఖ బడ్జెట్ ద్వారా అమలు చేయాలి. కానీ, పంపిణీ అభిలషణీయ దశ ఏదై ఉండాలనేది సమస్య. ఈ నిర్ణయాన్ని మార్కెట్ ప్రక్రియ ద్వారా తీసుకోలేం. ఎందుకంటే, వినిమయ వస్తువులపై ఆస్తి హక్కులు ఉండాలని, వినిమయ లక్షణం ముందుగానే ఊహిస్తుంది. కాబట్టి, ఈ నిర్ణయానికి రాజకీయ ప్రక్రియ అవసరం.

ఆదాయ పంపిణీ విషయంలో, అంతర్గత విచారణ అంశాలలో కొన్నింటిని మనం తెలుసుకోవాలి. మానవుని వైయక్తిక విలువ ప్రతిపాదనపై, ఆధారపడిన, ప్రజాస్వామ్యానికి సంబంధించిన విచారణ, సామాజిక, ఆర్థిక సమానత్వానికి అనుకూలంగా ఉండడానికి ఆధారాన్ని నెలకొల్పినట్లు అగుపడుతుంది. కానీ, ఆర్థిక విషయాలకు వర్తింపజేసే సమానత్వాన్ని వేరువేరుగా వ్యాఖ్యానించడం జరగవచ్చు. వివిధ వ్యాఖ్యానాలలో ఒక దానిని ఎంపిక చేసుకోవడం అనేది విలువలతో కూడిన అభిప్రాయానికి సంబంధించిన విషయం. కొందరికి, ఒక నిర్దిష్ట సమయంలో ఆర్థిక సంక్షేమంలో సమానత్వం ఏర్పడవచ్చు. ఇతరులకు, పూర్తిగా భిన్నమైన అవకాశాల సమానత్వం, మరికొందరికి గరిష్ఠ సంక్షేమ రూపంలో సమానత్వం లభించవచ్చు.

ఒకవేళ, సంక్షేమ సమానత్వాన్ని ఒప్పుకొంటే, ఆదాయ పంపిణీలో తప్పనిసరిగా సమానత్వం ఉండవలసిన అవసరం లేదు. ప్రజలందరు, వారి ఆదాయాన్ని అనుభవించాలనే ప్రవృత్తిలో ఒకే విధంగా ఉన్నప్పుడే ఈ సమానత్వాన్ని అనుసరించవచ్చు. కానీ వాస్తవంగా ఈ విషయంలో ప్రజల

మధ్య తేడాలుంటాయి. అందువల్ల, దీనిని అనుసరిస్తే, ఆదాయ పంపిణీలో అసమానతలు ఉండాలనే నిశ్చయానికి రావలసి వస్తుంది. ఇంతేకాకుండా, ఒక అర్థవంతమైన భావన కలిగించే విధంగా, సంక్షేమాన్ని వ్యక్తుల మధ్య పోల్చడం కూడా సందేహాస్పదం. వాస్తవంగా, ఈ విధమైన తులనం సాధ్యం కాదనీ ఆర్థికవేత్తలు అభిప్రాయ పడ్డారు. ఈ కారణాల మూలంగా, సమానత్వ భావాన్ని, ఆత్మాశ్రమ సంక్షేమ సమానత్వం కన్న, వాస్తవంగా కొలవదగిన ఆదాయ, సంపద సమానత్వంగా వ్యాఖ్యానించవలసిన అవసరముంది.

ఒకవేళ అవకాశ సమానత్వ సూత్రాన్ని అంగీకరిస్తే, వివిధ వ్యాఖ్యానాలు ఎదురవుతాయి. అవకాశ సమానత్వాన్ని, సమాన విద్యా సౌకర్యాలుగా, పోటీతో కూడిన నిర్వహణ ఆధారంగా ఉద్యోగాల కేటాయింపుగా అర్థం చేసుకోవచ్చు, ఈ అవకాశ సమానత్వమనే భావన, ఆదాయ అధిరోహణ క్రమంలో వివిధ స్థానాల మధ్య కదలికను ఇముడ్చుకొంటుంది. ఒక భావనతో కూడిన సమానత్వాన్ని సాధించే లక్ష్యంతో రూపొందించిన కోశ విధానాలు, సమానత్వం తాలుకూ ఇతర భావనలతో జోక్యం చేసుకోవచ్చు. ఈ విధంగా, వివిధ లక్ష్యాలను జాగ్రత్తగా తూచవలసి ఉంటుంది.

చివరలో, పంపిణీకి అందుబాటులో ఉన్న మొత్తం ఆదాయం (వస్తువులు, విరామంతో సహా నిర్వచించిన) పంపిణీ దశతో నిర్ణయించవచ్చుననే వాస్తవాన్ని మనం దృష్టిలో ఉంచుకోవాలి. పంపిణీ దశలో అభిలషణీయ మార్పులు, పంపిణీ చేసే ఆదాయ పరిమాణాన్ని పెంచవచ్చు లేదా తగ్గించవచ్చు. ఒకవేళ, వైరుధ్యం ఏర్పడితే, కోరుకొన్న పంపిణీ దశకు వ్యతిరేకంగా, ఎక్కువ ఆదాయానికి అనుకూలంగా నిర్ణయం తీసుకోవలసిన అవసరం లేదు. ఇది, ఇష్టానిష్టాలకు సంబంధించిన విషయం. కానీ, తక్కువ ఉత్పత్తి వల్ల కలిగే నష్టాన్ని పంపిణీలో మార్పులవల్ల కలిగే ప్రయోజనాలను తప్పకుండా తూచవలసి ఉంటుంది. అదే విధంగా పంపిణీ విధానాలు ప్రేరేపించిన సామాజిక, ఆర్థిక వాతావరణంలోని మార్పులను కూడా పరిగణించవలసి ఉంటుంది. సంపూర్ణ బడ్జెట్ రూపొందించటానికి, అభిలషణీయ పంపిణీ దశ భావన అత్యవసరం. అయినప్పటికీ సామాజిక, ఆర్థిక, నైతిక సంబంధమైన అంశాలను పరిశీలించాలి. అదనంగా, పంపిణీ సంబంధిత లక్ష్యాలను సాధించడంలో సాంకేతిక సమస్యలు కూడా ఉత్పన్నమవుతాయి. సర్దుబాటు చేసిన సాపేక్ష ఆర్థిక చలాంకాలను ఎలా మదింపు చేయాలన్నది కూడా అంత స్పష్టంగా ఉండదు. ఆదాయాన్ని అందరూ అంగీకరించిన ప్రమాణం అయినప్పటికీ, ఇదొక్కటే సంభావ్యమైందికాదు. ఒకవేళ ఆదాయాన్ని ప్రమాణంగా తీసుకొంటే, దానిని ఏ విధంగా నిర్వచించాలో కూడా స్పష్టంగా తెలియదు. క్షితిజ లంబ (Vertical) భావనతో (అంటే సాపేక్ష స్థాయులను సరిదిద్దటానికి), పన్నుల - బదిలీ చెల్లింపుల పథకం రూపొందించి, న్యాయాన్ని చేకూర్చడమే కాకుండా, క్షితిజ సమాంతర (Horizontal) భావనతో కూడా (అంటే సమాన స్థాయులలో ఉన్న ప్రజలతో సమానంగా వ్యవహరించడం) న్యాయాన్ని చేకూర్చడానికి, ఆదాయానికి సరియైన నిర్వచనాన్ని ఇవ్వడం అవసరం. ఆధునిక, ఆర్థిక వ్యవస్థల్లో, ఆదాయం విభిన్న రూపాలలో అనేక మార్గాల ద్వారా చేకూరుతుంది. కాబట్టి, సమాన స్థానాలలో ఉన్న ప్రజలతో సమానంగా వ్యవహరించడానికి, పన్నుల - బదిలీ చెల్లింపుల నిర్మాణ పథకాన్ని తయారు చేయడం చాలా క్లిష్టమైన సమస్య.

## 2.2.2.2 పంపిణీశాఖ పన్నుల - బదిలీ చెల్లింపుల ప్రక్రియ

మార్కెట్ ఆర్థిక వ్యవస్థలో ఆదాయ, సంపద పంపిణీ వారసత్వపు చట్టాలపై, స్వాభావిక ప్రతిభపై, విద్యావకాశాలపై, మార్కెట్ నిర్మాణంపై ఇంకా అనేక కారకాలపై ఆధారపడి ఉంటుంది:



BRAOU

దీని ఫలితంగా ఒక సమానత్వ స్థాయిలో పంపిణీదశ ఏర్పడుతుంది. ఈ దశ కొందరికి సరియైనది, ఇతరులకు ఎక్కువ సమానత్వం, మరికొందరికి, తక్కువ సమానత్వం కావచ్చు.

సామాజిక సిద్ధాంతాలు లేదా వ్యక్తిగత పక్షపాతాలు ఆదాయ సమానత్వం గురించి వేరువేరుగా ఉంటాయి. అయినప్పటికీ, కొంత పరిధిలో ఒక సమయంలో, ఒక స్థలంలో ఉజ్జాయింపుగా ఈ సమస్యకు సంబంధించిన కొన్ని ప్రధాన అంశాల విషయంలో అందరూ అంగీకరించిన సంప్రదాయాలు ఉండటానికి ఆస్కారముంది. మన సమాజంలో, పిల్లలు పాలకొరతను ఎదుర్కోరాదు. వయస్సు పైబడిన వారిని జాగ్రత్తగా చూసుకోవాలి. బీదరికాన్ని తగ్గించాలి. ఇలాంటి వాటిని అందరూ అంగీకరిస్తారు. దీనికి మించిన వాటిలో అభిప్రాయ భేదాలున్నాయి. కానీ, ప్రజాస్వామ్య సమాజంలో, ఆదాయ పంపిణీ దశలో జోక్యం చేసుకొనే పరిస్థితులు ఉత్పన్నమవుతాయని అనేకులు అంగీకరించారు. ఈ సందర్భంగా, పంపిణీ దశలో సరియైన సర్దుబాట్లు చేసే ఒక యంత్రాంగాన్ని రూపొందించాల్సి ఉంటుంది. ఇంకా ఆర్థిక వ్యవస్థ సమర్థవంతమైన పనితీరును అత్యంత తక్కువగా నష్టపరిచే విధంగా సర్దుబాట్లు చేయాల్సి ఉంటుంది.

పంపిణీశాఖ పన్నులు-బదిలీ చెల్లింపుల వ్యవస్థ అటువంటి యంత్రాంగాన్ని అందించటం జరుగుతుంది. కానీ, ఇది పంపిణీ దశలో సర్దుబాట్లు చేసే ఏకైక మార్గం మాత్రమే కాదు. కనీసవేతన చట్టం, పంటలకు మద్దతు ధరలు, న్యాయ సమ్మతమైన వ్యాపార చట్టాలు మొదలయినవి పంపిణీ లక్ష్యాలతో కూడిన విధానాలని చెప్పవచ్చు. ఏదైనప్పటికీ, ఆర్థిక వేత్తల దృష్ట్యా బడ్జెట్‌కు సంబంధించిన విధానాలు సరియైన విధంగా ఉండాలి. బడ్జెట్ ద్వారా, కోరుకొన్న వర్గంలోని సభ్యులందరినీ చేర్చుకోవడానికి సాధ్యమవుతుంది. కాబట్టి బడ్జెట్ చర్య ఒక సమర్థవంతమైన చర్యగా భావించవచ్చు.

ఇప్పుడు, అభిలషణీయ పంపిణీ దశను నిర్ణయించడమవుతుందనుకుందాం. ప్రస్తుతం అమలులో ఉన్న పంపిణీ దశతో, ఈ నమూనా పంపిణీ దశను పోల్చడం ద్వారా, చేయవలసిన సర్దుబాట్లను కనుక్కోవచ్చు. పన్నుల-బదిలీ చెల్లింపుల వ్యవస్థ ద్వారా, అభిలషణీయ సర్దుబాట్లను చాలా సులభంగా, ప్రత్యక్షంగా అమలు చేయవచ్చు. వాస్తవానికి, బదిలీ చెల్లింపులను వ్యతిరేక పన్నుల (Negative Taxes)ని కూడా అనవచ్చు.

ప్రైవేట్ కోరికల సంతృప్తి ద్వారా, ప్రజాసంబంధమైన కోరికల సంతృప్తి కోసం వనరులను తరలించడానికి రూపొందించిన కేటాయింపు శాఖ పన్నుల - వ్యయాల పథకానికి విరుద్ధంగా, పంపిణీశాఖ పన్నుల - బదిలీ చెల్లింపుల పథకాన్ని, ఒక వ్యక్తి ఆధీనంలో ఉన్న వనరులను మరొక వ్యక్తికి బదిలీ చేయడానికి రూపొందించవలసి ఉంటుంది. కేటాయింపు శాఖవలే, పంపిణీ శాఖ బడ్జెట్ ప్రణాళిక, స్థిరత్వ శాఖచే సంపూర్ణ ఉద్యోగితను సాధించడం జరిగిందనే ప్రమేయంపై రూపొందించబడుతుంది. తిరిగి, ఈ బడ్జెట్ కూడా వాస్తవ అంశాలకు సమతౌల్యంగా ఉండాలి. సంపూర్ణ ఉద్యోగితను దృష్టిలో ఉంచుకొని, ఈ సమస్యను పరిశీలించాం కాబట్టి, X - నుంచి ఉపసంహరించిన వాస్తవ వనరుల పరిమాణం Y - అధీనంలో ఉంచడం జరుగుతుంది.

కేటాయింపు శాఖ మాదిరి, పంపిణీ లక్ష్యాన్ని సాధించే సాధనంగా ఋణ విత్తాన్ని ఉపయోగించవచ్చు. అయినప్పటికీ, దీర్ఘ కాలంలో బదిలీ చెల్లింపుల బడ్జెట్‌ను విత్తసంబంధమైన భావనలో సమతౌల్యం చేయవలసి ఉంటుంది.

BRAOU

## 2.2.2.3 కేటాయింపు శాఖలోని పన్నుల వ్యవస్థతో సంబంధం

కేటాయింపు శాఖ విధిని చర్చించడంలో సామాజిక కోరికల సంతృప్తిని, పొందిన ప్రయోజనాల వైయక్తిక మదింపుతో సంబంధం కుదుర్చాలని ముందే తెలుసుకున్నాం. ఇది, సార్థకంగా నిర్వహించబడుతుందనే ప్రమేయంతో, కేటాయింపు శాఖ రూపొందించిన పన్నుల వ్యవస్థ, పంపిణీ శాఖ రూపొందించిన పన్నుల వ్యవస్థ మధ్య భేదాన్ని స్పష్టంగా చూడవచ్చు. కేటాయింపు శాఖకు చెల్లించే పన్నులు, సామాజిక కోరికల ఆదాయ వ్యాకోచత్వం ఆధారంగా పురుగోమిగా, అనుపాతంగా లేదా తిరోగామిగా ఉండవచ్చు. పంపిణీశాఖ పన్నుల - బదిలీ చెల్లింపుల యంత్రాంగం, తిరిగి, పంపిణీ సర్దుబాటు అభిలషణీయ పథకం ఆధారంగా పురోగామిగా లేదా తిలోగామిగా ఉండవచ్చు. పంపిణీ శాఖ నిర్ణయించిన పంపిణీ సరయైన దశను, సంపాదించిన ఆదాయం నుంచి పంపిణీ శాఖ విధించిన పన్నులను మినహాయించి, బదిలీ చెల్లింపులను కలపగా వచ్చే ఆదాయ రూపంలో నిర్వచించాలి. స్థిరత్వ శాఖ పన్నులు, బదిలీ చెల్లింపులు, పంపిణీ దృష్ట్యా తటస్థంగా ఉంటాయి. ఇంకా, కేటాయింపు శాఖ వసూలు చేసిన పన్నులను పంపిణీ శాఖ ఉపేక్షిస్తుంది.

అదే సమయంలో, కేటాయింపు, పంపిణీ శాఖలు పరస్పరం ఆధారపడి ఉంటాయి. కేటాయింపు శాఖ కార్యక్రమం, పంపిణీశాఖ సర్దుబాట్లవల్ల ఏర్పడిన సార్థక డిమాండ్ స్థాయిపై ఆధారపడి ఉంటుంది. పంపిణీశాఖ కార్యక్రమం, కేటాయింపు శాఖ విధానాలవల్ల ప్రభావితమై మార్కెట్‌లోని ఉత్పత్తి కారకాల ఆదాయ పంపిణీపై ఆధారపడి ఉంటుంది.

దురదృష్టవశాత్తు, రెండు స్థాయలలోని పన్నుల వ్యవస్థల మధ్య స్పష్టమైన భేదాన్ని గుర్తించడం పూర్తిగా వాంఛనీయంకాదు. అభిరుచులు తెలిసినప్పటికీ, సామాజిక కోరికలు సంతృప్తికి ఏకైక అభిలషణీయ పరిష్కారం లేదని మనం తెలుసుకొన్నాం. ఇంకా, వివిధ సంభావ్య పరిష్కారాల మధ్య ఎంపిక, పంపిణీ సంబంధమైన ఉద్దేశాలతో కూడి ఉంటుంది. ఇంకొక కారణమేమిటంటే యోగ్యమైన కోరికల సంతృప్తికి తరుచుగా పంపిణీ ఉద్దేశాలతో సంబంధం ఉంటుంది. ఉదాహరణకు, వస్తురూపంలో కొన్ని ప్రైవేట్ కోరికలను తీర్చడానికి సబ్సిడీను ఇవ్వవచ్చు. ఉచిత వైద్య సేవలు సమకూర్చవచ్చు. తక్కువ వ్యయంతో కట్టి ఇండ్లకు సబ్సిడీలు ఇవ్వచ్చు. దీనివల్ల అల్పాదాయ కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుంది. ఈ కార్యక్రమాలకు రెండు లక్షణాలు ఉంటాయి. వీటిని కేటాయింపు శాఖ యోగ్యమైన కోరికలను తీర్చడంలోని ప్రక్రియలుగా భావించవచ్చు. ఇంకా ఆదాయ పునః పంపిణీలో పంపిణీ శాఖ ప్రక్రియలుగా భావించవచ్చు. ప్రత్యామ్నాయంగా, సబ్సిడీలు ఒక నిర్ణీత రీతిలో ఖర్చుచేయడమవుతుందని ప్రమేయ్ చేసి, వ్యక్తులకు ఇచ్చే ద్రవ్య సబ్సిడీల ద్వారా లక్ష్యాలను సాధించవచ్చు. ఈ విధంగా వస్తురూపంలోని సబ్సిడీలను, వాటిని కొన్నింటికే ఉపయోగించాలనే నిబంధనతో, పునః పంపిణీ ఏర్పాట్లని భావించవచ్చు. దీని కనుగుణంగా కేటాయింపు శాఖలోని యోగ్యమైన కోరికల సంతృప్తి కోసం చేసిన ఏర్పాట్ల పంపిణీకి సంబంధిత ఫలితాలను పంపిణీశాఖ పరిగణించాలి. ఇంతే కాకుండా, కేటాయింపుశాఖ, యోగ్యమైన కోరికల సంతృప్తిని పరిశీలించడంలో పంపిణీశాఖ వస్తురూపంలో చేసిన సర్దుబాట్లను పరిగణించాలి. ఈ వివాదాలు, సమస్యలు ఉన్నప్పటికీ, కేటాయింపుశాఖ సమస్యల, పంపిణీ సమస్యల మధ్య భేదాన్ని గుర్తించడం అవసరమని మస్‌గ్రేవ్ భావించాడు.

## 2.4 నమూనా పరీక్షా ప్రశ్నలు

I. ఈ క్రింది వానికి, 40 పంక్తులలో జవాబులు వ్రాయుండి.

1. మస్‌గ్రేవ్ ప్రతిపాదించిన ప్రభుత్వ కుటుంబ బహుముఖ సిద్ధాంతాన్ని వివరించండి.

2. మస్‌గ్రేవ్ వివరించిన మూడు శాఖల విధులను, ప్రమేయాలను పరస్పర సంబంధాలను నిష్పాక్షికంగా పరిశీలించండి.

## 2.5 పదకోశం

| | |
|---|---|
| Public Household | : ప్రభుత్వ కుటుంబం, |
| Allocation Branch | : కేటాయింపు శాఖ |
| Distribution Branch | : పంపిణీ శాఖ |
| Stabilisation Branch | : స్థిరత్వ శాఖ |
| Stabilisation Policy | : స్థిరీకరణ విధానం |
| Normative | : ప్రామాణిక |
| Transfer Payments | : బదిలీ చెల్లింపులు |
| Public Wants | : ప్రజా సంబంధమైన కోరికలు |
| Social Wants | : సామాజిక కోరికలు |
| Merit Wants | : యోగ్యమైన కోరికలు |
| Welfare function | : సంక్షేమ ఫలం (ప్రమేయం) |
| Preferences | : అభిరుచులు |
| Preference Scales | : అభిరుచుల అధిరోహణ క్రమం |
| Monetary Policy | : ద్రవ్య విధానం |
| Fiscal Policy | : కోశ విధానం |
| Social Mobility | : సామాజిక కదలిక |
| Negative Taxes | : వ్యతిరేక పన్నులు |
| Postulation | : ప్రతిపాదన |

BRAOU

| | |
|---|---|
| Hypothetical | : ఊహాత్మకమైన |
| Opportunity Cost | : అవకాశ వ్యయం |
| Compensatory Finance | : పరిహార విత్తం |
| Built-in-Stabilisers | : అంతర్నిర్మాణ స్థిరీకరణ సాధనాలు |
| Depression | : ఆర్థిక మాంద్యం |
| Inflation | : ద్రవ్యోల్బణం |
| External Economies Diseconomies | : బాహ్య ఆదాలు / నష్టాలు |
| Aggregate | : సమష్టి |
| Proportional | : అనుపాత |
| Regressive | : తిరుగామి |
| Progressive | : పురోగామి, |

## 2.6 సంప్రదింపు గ్రంథాలు


1. R.A. Musgrave : **The Theory of Public Finance**
   **Mc Grow Hill, New York, 1959**

2. R.A. Musgrave & P.B. Murgrave : **Public Finance in Theory and Practice**
   **Mc Grow Hill, New York, 1976**


BRAOU


రచయిత: డా. ఎస్. సుధాకర్

SIMs & PR by Dr. B.S. Rao


---

# ఖండం - II : ప్రభుత్వ ఆదాయం, పన్నుల విధానం

ఈ ఖండంలో ప్రభుత్వ ఆదాయ - దాని మార్గాలు, పన్నుల లక్షణాలు వర్గీకరణను, ఆదర్శవంతమైన పన్ను విధానము. పన్ను విధింపు ప్రయోజన సిద్ధాంతాలను, ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్తల సిద్ధాంత నమూనాలను ఇక్కడ మనం తెలుసుకొందాం.

**ఈ ఖండంలో మూడు భాగాలున్నవి.**

భాగం - 3 : ప్రభుత్వ ఆదాయం

భాగం - 4 : పన్ను విధించడానికి ప్రయోజన, సామర్థ్య సిద్ధాంతాలు.

భాగం - 5 : పన్నుభారం, సాంప్రదాయ, ఆధునిక సిద్ధాంతాలు

BRAOU

BRAOU

# భాగం-3 : ప్రభుత్వ ఆదాయం, పన్నుల విధానం

విషయక్రమం


3.0 లక్ష్యాలు

3.1 పరిచయం

3.2 ప్రభుత్వ ఆదాయం - మార్గాలు (ఆధారాలు)

3.3 పన్నుల అర్థం, లక్షణాలు, వర్గీకరణ

3.3.1 పన్నుల అర్థం

3.3.2 పన్నుల వర్గీకరణ లక్షణాలు

3.3.2.1 పన్నుల ముఖ్య లక్షణాలు

3.4 ఇతర వనరులు

3.4.1 ధరలు

3.4.2 ప్రభుత్వరంగ సంస్థలనుంచే లభించే మిగులు

3.4.3 పన్నులుకాని ఇతర ఆదాలు

3.4.4 ధరలకు, పన్నులకు తేడాలు

3.4.5 ఫీసులు

3.4.6 ప్రత్యేక విధింపులు

3.4.7 జరిమానాలు

3.4.8 ఎస్టేట్స్

3.4.9 గ్రాంట్స్, కానుకలువ

3.5 పన్నుల విధింపు నియమాలు

3.5.1 సమతా నియమం

3.5.2 నిశ్చియతా నియమం

2.5.3 సౌకర్య నియమం

2.5.4 మిత వ్యయ నియమం

2.5.5 ఉత్పాదకతా నియమం

2.5.6 వ్యాకోచత నియమం


BRAOU

2.5.7 సౌలభ్య నియమం

2.5.8 వైవిధ్యా నియమం

3.6 ఆదర్శవంతమైన పన్ను విధానం

3.6.1 సమనత్వ, ఉద్పాదక నియమానికి మధ్య వైరుధ్యం

3.6.2 పన్ను చెల్లింపుదార్ల ఆసక్తిని కాపాడాలి

3.6.3 వ్యతిరేఖ ప్రభావాలను తొలిగించాలి

3.6.4 అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాలకు, వేరు వేరు పద్దతులు

3.7 సారాంశం

3.8 నమూనా పరీక్షా ప్రశ్నలు

3.9 పదకోశం

3.10 సంప్రదింపు గ్రంథాలు

## 3.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివితే మీరు;

- ప్రభుత్వం ఏమార్గాలనుండి ఆదాయాన్ని స్వీకరించునో తెలుసుకొంటారు.
- పన్ను అర్థవివరణ, లక్షణాలు, వర్గీకరణను అర్థంచేసుకొంటారు.
- పన్నులను విధించడానికి వివిధ నియమాలను ఆవశ్యకతను తెలుసుకొంటారు.
- ఆదర్శవంతమైన పన్ను విధానం ఏవిధంగా అవసరమో తెలుసుకొంటారు.

BRAOU

## 3.1 పరిచయం

విస్తృత అర్థంలో డాల్టన్ ప్రకారం - "ప్రభుత్వ ఆదాయం" అంటే ప్రభుత్వానికి లభించే అన్ని రకాల ఆదాయం. సంకుచిత అర్థంలో మామూలుగా "ఆదాయ" మని వేటిని పరిగణిస్తారో ఆ అంశాను మాత్రమే చేర్చాలి. విస్తృత భావంలో "ప్రభుత్వ రాబడులు" సంకుచిత భావంలో "ప్రభుత్వ ఆదాయం" అనే పదాలను ఉపయోగించవచ్చు. ప్రభుత్వ ఋణాలు, ప్రభుత్వ ఆస్తులను అమ్మగా వచ్చే రాబడులు, ప్రభుత్వ రాబడిలో చేరి ఉంటాయి. కానీ ప్రభుత్వ ఆదాయంలో చేరవు.

ఆధునిక కాలంలో పెరుగుతున్న ప్రభుత్వ వ్యయానికి అనుగుణంగా భారీ ఎత్తున వనరులను సమకూర్చుకోవాలి. అర్థకాభివృద్ధి ప్రక్రియలో శ్రేయోరాజ్య స్థాపనకు, ప్రభుత్వాలు తమ విధులను నిర్వహించటానికి శ్రామికులు, ఇతర ఉత్పత్తి కారకాల సేవలను సంపాదించాలి. ఇందు కోసం ఆదాయాలను సమకూర్చుకోవటంతోపాటు అంతర్గతంగా, బహిర్గతంగా ప్రభుత్వాలు ఋణాలను కూడా తీసుకొనవలసి ఉంటుంది.

పూర్వం ప్రభుత్వం తనకు అవసరమయిన వస్తు సేవలకు ప్రతిఫలం చెల్లించకుండా లేదా మార్కెట్ ధరల కంటే తక్కువ చెల్లించి బలవంతంగా తీసుకొనేది. తరవాత రోజులలో యుద్ధంలో జయించిన సైన్యాలు ఈ పద్ధతిని అనుసరించాయి. ఇప్పటి ప్రజాతంత్ర రాజ్యాలలో కావలసిన ఉత్పత్తి కారకాలను నిర్బంధంగా తీసుకోనడం అన్యాయమని భావించడం వల్ల, ఈ పద్ధతిని విపరీత పరిస్థితులలో మాత్రమే అవలంబిస్తున్నారు. ఆధునిక కాలంలో ప్రభుత్వం నిర్వహించవలసిన విధులు క్రమంగా విస్తరించినందువల్ల అందుకు సమానంగా ప్రభుత్వ రాబడులను కూడా పెంచుకోవలసి వస్తున్నది. వివిధ మార్గాలలో ప్రజల వద్ద నుంచి వసూలు చేసే ఆదాయాలను ప్రభుత్వ రాబడులు అంటారు.

## 3.2 ప్రభుత్వఆదాయం - మార్గాలు

ప్రభుత్వం ప్రజల నుంచి వసూలు చేసే ఆదాయ మార్గాల ననుసరించి ప్రభుత్వ ఆదాయమార్గాలు స్థూలంగా విభజించవచ్చు. 1. పన్నులు, 2. ఇతర వనరులు

## 3.3 పన్నుల అర్థం, లక్షణాలు, వర్గీకరణ

### 3.3.1 పన్నుల అర్థం

పన్నుల ద్వారా లభించే ఆదాయం ప్రభుత్వానికి లభించే రాబడిలో ఒక ప్రధాన భాగం. ప్రత్యక్షంగా నిర్దిష్ట ప్రతిఫలాన్ని ఆశించకుండా నిర్బంధంగా ప్రభుత్వానికి చెల్లించేది పన్ను అని నిర్వచించవచ్చు. "మాంటెస్క్యూ" ప్రకారంగా ప్రతి పౌరుడు తన ఆదాయంలో కొంత భాగాన్ని ప్రభుత్వానికి చెల్లించి మిగిలిన దానిని అనుభవించగల అవకాశం పొందుతున్నాడు. ప్రభుత్వానికి చెల్లించిన భాగమే పన్ను. ప్రభుత్వానికి ఆసరగా ఉండటానికి పౌరుడు చెల్లించే మొత్తమే పన్నులని "ఆడమ్స్" నిర్వచించాడు. "బాస్టబుల్" ఉద్దేశంతో ఒక వ్యక్తి, వ్యక్తుల సమూహం తమ సంపదలో ప్రభుత్వం అందించే సేవలకోసం నిర్బంధంగా చెల్లించే కొంత మొత్తాన్ని పన్ను అనవచ్చు. "సెలిగ్‌మన్" ఉద్దేశంలో పౌరులు తమకు సంక్రమించే ప్రత్యేక సదుపాయాలు, ప్రయోజనాలతో నిమిత్తం లేకుండ ప్రజల అందరి శ్రేయస్సు దృష్ట్యా ప్రభుత్వానికి నిర్బంధంగా చెల్లించే మొత్తం పన్ను. "ప్లెన్" ప్రకారం వ్యక్తులు, సంస్థలు ప్రభుత్వం ప్రజలందరి ప్రయోజనం కోసం చేసే వ్యయానికి గాను నిర్బంధంగా చెల్లించే మొత్తం పన్ను. సెలిగ్‌మన్, ప్లెన్ ల నిర్వచనాలు ప్రామాణికాలుగా పరిగణించడం జరుగుతోంది.

### 3.3.2 పన్నుల వర్గీకరణ, లక్షణాలు

పై నిర్వచనాలు ఆధారంగా పన్నుల లక్షణాలను కింది విధంగా తెలియజేయవచ్చు. వివిధ అర్థశాస్త్ర వేత్తలు ప్రభుత్వ ఆదాయాన్ని వేర్వేరుగా వర్గీకరించారు.

**1. సాధారణ వర్గీకరణ:-** సాధారణంగా ప్రభుత్వ ఆదాయాన్ని భారతీయ రిజర్వుబ్యాంకు క్రింది విధంగా వర్గీకరిస్తుంది.

ప్రభుత్వ ఆదాయం

పన్నుల రాబడి

పన్నులు కాని రాబడి

ప్రత్యక్ష పన్నులు

పరోక్ష పన్నులు

ప్రభుత్వ ఆస్తుల నుంచి రాబడులు

కానుకలు

రుసుములు, అపరాధ రుసుములు

గ్రాంట్లు

ప్రభుత్వంచే వస్తు సేవల అమ్మకాలు

**II. సెలిగ్‌మన్ వర్గీకరణ:** సెలిగ్‌మన్ ప్రభుత్వ ఆదాయాన్ని 3 భాగాలలో విభజించారు.

1. **గ్రాట్యుఅస్ రాబడులు:-** ఇది ప్రభుత్వానికి కానుకలు, బహుమతుల ద్వారా లభిస్తాయి. ప్రభుత్వం ఈ విధమైన రాబడుల కోసం ఎట్లాంటి ఒత్తిడి చేయలేదు.

2. **అంగీకార పరమైన రాబడులు (Constructual Revenue):** ఇది ప్రభుత్వ పారిశ్రామిక, వాణిజ్య కార్యకలాపాలను నిర్వహించడం ద్వారా సమకూరుతాయి. అంటే వస్తు సేవల అమ్మకం ద్వారా పొందే ఆదాయాలు.

3. **నిర్బంధ ఆదాయాలు (Compulsory Revenue):** ఇది ప్రజల వద్దనుంచి ప్రభుత్వం తనకున్న హక్కుల ద్వారా సంపాదించే ఆదాయం. ప్రజలు నిర్బంధంగా ప్రభుత్వ అధికారులకు చెల్లించ వలసి ఉంటుంది. పన్నులు, విధింపులు, రుసుములు, జాతీయ సంపదపై యాజమాన్యం వల్ల ఈ విధమైన ఆదాయం లభిస్తుంది.

**III బాస్టబుల్ వర్గీకరణ :** బాస్టబుల్ ప్రభుత్వ ఆదాయాన్ని విశాల దృక్పథంతో రెండు విధాలుగా వర్గీకరించాడు. 1. పబ్లిక్ కార్పోరేషన్ల ద్వారా లభించే రాబడి.

2. పబ్లిక్ అధికారం ద్వారా లభించే రాబడి. మొదటి రకం రాబడులు ధరల రూపంలోను, రెండో రకం పన్నుల రూపంలోను లభిస్తాయి.

**IV డాల్టన్ వర్గీకరణ:** పన్నుల ముఖ్యలక్షణం నిర్బంధం కాగా ధరల ముఖ్య లక్షణం స్వచ్ఛందం. దీని ఆధారంగా డాల్టన్ ప్రభుత్వ ఆదాయ వనరులను వర్గీకరించాడు.

1. పన్నులు 2. కప్పములు, నష్టపరిహారాలు 3. నిర్బంధ రుణాలు 4. అపరాధ రుసుములు 5. ప్రభుత్వ ఆస్తుల నుంచి లభించే ఆదాయం 6. ప్రభుత్వ పరిశ్రమల నుంచి లభించే ఆదాయం. 7. ఫీసులు 8. స్వచ్ఛంద ప్రభుత్వ రుణాలు 9. ఏకస్వామ్య పరిశ్రమల నుంచి లభించే ఆదాయం. 10. ప్రత్యేక విధింపులు 11. నోట్ల ముద్రణ ఆదాయం 12. స్వచ్ఛందమైన కానుకలు

**V. టేలర్ వర్గీకరణ:** ప్రభుత్వ ఆదాయాన్ని టేలర్ నాలుగు విధాలుగా వర్గీకరించాడు. 1. గ్రాంట్‌లు, కానుకలు, పరిపాలనా నిర్వహణ ఆదాయాలు, 3. వాణిజ్య ఆదాయాలు 4. పన్నులు.

BRAOU

### 3.3.2.1 పన్నుల ముఖ్య లక్షణాలు

**ఎ. నిర్బంధంగా చెల్లించ వలసిన మొత్తాలు**

ఇంతకు ముందు తెలిపిన నిర్వచనాలలో పేర్కొన్న విధంగా, పన్నులు నిర్బంధంగా చెల్లించడం జరుగుతుంది. అంటే పన్నులు చెల్లించే వారి ఇష్టాలతో ప్రమేయం లేకుండా నిర్ణయించిన ప్రమాణాలను బట్టి వారు చెల్లించాలి. పన్నుల పరిధిలోకి వచ్చిన వారందరు ఆదాయం పన్ను వంటి ప్రత్యక్ష పన్నులను నిర్ణయించిన ప్రమాణంతో చెల్లించాలి. వస్తువులను ఉత్పత్తి చేసినపుడు, వస్తువులను అమ్మినప్పుడు ఎక్సైజు సుంకం, అమ్మకపు పన్నులను నిర్ణయించినరేట్ల ప్రకారం చెల్లించాలి. వస్తువులను ఎగుమతి చేసినపుడు, దిగుమతి చేసుకొన్నప్పుడు నిర్ణయించిన ప్రకారం కస్టమ్స్ సుంకాలు చెల్లించి ఆదాయాన్ని సంపాదించుకోలేనపుడు అమ్మకాలు - కొనుగోల్ళు జరిపేటప్పుడు ఎగుమతులు - దిగుమతులు చేసేటప్పుడు మాత్రమే ఈ పన్నుల నుంచి మినహాయింపు లభిస్తుంది. టాసిగ్ ప్రకారం పన్నులు నిర్బంధంగా చెల్లించవలసిన మొత్తాలు. దీని అర్థం పన్నులను ప్రజలు అయిష్టంగా చెల్లిస్తారని కాదు. పన్ను చెల్లించే వారి ఇష్టానిష్టాలతో ప్రమేయం లేకుండా నిర్ణయించిన పరిమాణంలో ఆ పరిధిలోకి వచ్చే వారందరూ తప్పక చెల్లించవలసి ఉంటుంది. ప్రత్యక్ష ప్రతిఫలాన్ని ఆశించి ఇచ్చేవి కావు. ప్రభుత్వానికున్న సార్వభౌమాధికారం వల్ల పన్నులు విధించడం జరుగుతోంది. కాబట్టి పన్నులు నిర్బంధ చెల్లింపులుగా గుర్తించాలి.

**బి. ప్రత్యక్ష ప్రతిఫలం లేదు**

ప్రభుత్వాధికారులకు చెల్లించే పన్నులకు ప్రతిగా ఎటువంటి ప్రతిఫలం ఉండదు. అన్ని రకాల పన్నులను ప్రభుత్వం నిర్బంధంగా వసూలు చేస్తుంది. పన్నులు చెల్లించేవారికి పన్ను చెల్లించినందుకు ఎటువంటి ప్రత్యక్ష ప్రయోజనం కలగదు. ఒక వ్యక్తి గానీ, ఒక సంస్థగానీ పన్నుపరిధికి ప్రమాణంలో ఆదాయం సంపాదించినప్పుడు, నిర్ణయించిన రేటులో అతను లేదా సంస్థ పన్నుచెల్లించవలసి ఉంటుంది. చెల్లించిన పన్నుకు ఎటువంటి ప్రతిఫలాన్ని ఆశించడానికి వీలులేదు.

B R A O U

**సి. సామాన్య ప్రయోజనం**

ప్రభుత్వం వసూలు చేసిన పన్నులను ప్రజలందరి సంక్షేమానికి వినియోగించటానికి ఉద్దేశించినది. వరదల వల్ల సంభవించిన నష్టాలను ఎదుర్కొనటానికి, దేశ రక్షణ కోసం శాంతిభద్రతల పరిరక్షణకు, మొదలయిన వాటికి పన్నులనుంచి లభించిన ఆదాయాలను ఉపయోగించుకోవచ్చు. ఈ విధమైన ప్రయోజనాలు ప్రజలందరికీ పన్నులు చెల్లించిన వారికి, పన్నులు చెల్లించని వారికి కూడా వర్తిస్తాయి. సాంఘిక అవసరాలను ఈ విధమైన ప్రతిఫలాలు తీరుస్తాయి. పేద ప్రజలకోరికలను సంతృప్తి పరచటానికి అవసరమైన ప్రోత్సాహకాల కోసం కూడా ప్రభుత్వం ఖర్చు చేయవచ్చు.

**డి. ప్రత్యేక లక్ష్యాల కోసం నిశ్చితమైన పన్నులు**

సామాజిక ప్రయోజనాలు, అవసరాలు దృష్ట్యా ప్రభుత్వ వ్యయానికి కావలసిన ఆదాయం కోసం పన్నులు విధిస్తున్నప్పటికీ, కొన్ని రకాల పన్నులను నిర్ణీత లక్ష్యాల సాధన కోసం విధించడమవుతుంది. ఉదా: భారతదేశంలో కొరతగా ఉన్న, దిగుమతి చేసుకొంటున్న పెట్రోలియం ఉత్పత్తుల వినియోగాన్ని తగ్గించటానికి పన్ను విధించి దాని ధర పెంచబడుతుంది. తద్వార విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేసుకోవటమే గాక, అభిలషణీయంగా వినియోగించు కోవచ్చు. విలాసవస్తువుల పై అధికంగా

పన్నులను విధించటం ద్వారా వాటి వినియోగాన్ని తగ్గించటమే గాక, వనరులను అత్యవసరమైన వస్తువుల ఉత్పత్తికి తరలించవచ్చు.

ఈ విధంగా పన్నులను ఆదాయాన్ని పెంచుకోవటానికే కాకుండా వనరుల కేటాయింపునకు, పొదుపును ప్రోత్సహించటానికి, విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేసుకోటానికి విధించవచ్చు. కొన్ని రకాల పన్నులను ఆదాయ - సంపదల పంపిణీలోని అసమానతలను తొలగించటానికి విధించవచ్చు.

ఇ. ప్రాతినిధ్యం లేకుండా పన్ను లేదు

పూర్వకాలంలో నియంతలు ప్రజల ఆమోదం లేకుండా పన్నులు విధించేవారు. ప్రజల నుంచి బలవంతంగా, క్రూరమైన విధానాల ద్వారా పన్నులు వసూలు చేసేవారు. ప్రజాస్వామ్య విస్తరించిన తరవాత ప్రజలే ప్రభుత్వాధినేతలను ఎన్నుకొంటున్నారు. ఎన్నుకొన్న ప్రతినిధుల సభల, (అసెంబ్లీ, పార్లమెంటులు) ద్వారా పన్నుల వాటి రేట్లు, వ్యయాలు, ఆమోదం పొందిన తరవాతనే అమలు చేస్తారు. కాబట్టి ఈనాడు ప్రాతినిధ్యం లేకుండా పన్ను లేదు.

ప్రభుత్వం బలప్రయోగం ద్వారా పన్నులు వసూలు చేసినప్పటికీ, కొన్ని పద్ధతులను పాటిస్తుంది. పన్ను ఎగవేసిన వారికి చట్టపరమైన నోటీసులు జారీ చేయడం అపరాధ రుసుము విధించడం మొదలైనవి. అయినప్పటికీ పన్ను ఎగవేతదారు కోర్టులను ఆశ్రయించడానికి వీలుంది. పన్నువసూలు చేయడానికి ఆధునిక కాలంలో క్రూరపద్ధతులను అవలంబించటం లేదు, చట్టపరంగా వసూలు చేస్తారు.

ఎఫ్. త్యాగం

పన్నులు నిర్బంధ చెల్లింపులని తెలుసుకొన్నాం. పన్నులను చెల్లించటంలో కొంత త్యాగం ఇమిడి ఉంటుంది. పిగూ నిర్వచనంలో పన్ను లేనప్పుడు వ్యక్తి అనుభవించగల సంతృప్తి, పన్ను చెల్లించిన తరవాత యదార్థంగా అనుభవించగల సంతృప్తికి మధ్యగల తేడాయే త్యాగం. ఎటువంటి ప్రత్యక్ష ప్రతిఫలం ఆశించకుండా పన్ను చెల్లించటం జరుగుతుంది. ఆ మేరకు ఆదాయాన్ని కోల్పోవటమే త్యాగం.

B R A O U

జి. వ్యక్తిగత బాధ్యత

పన్నులు చెల్లింపులో వ్యక్తిగత బాధ్యత ఉంది. అన్ని పన్నులు వ్యక్తుల మీదనే విధించరు. కొన్ని పన్నులను వస్తువులపైన, భౌతిక ఆస్తులపైన, హక్కులపైన కూడా విధిస్తారు. ఉదా: అమ్మకం పన్ను, సంపద పన్ను, మొదలయినవి. పన్నులు వీటిపై విధించినా చెల్లింపు బాధ్యత ప్రధానంగా వ్యక్తిగతమైంది.

## 3.4 ఇతర వనరులు

పన్నుల ద్వారా మాత్రమేగాక ఇతర మార్గాల ద్వారా కూడా ప్రభుత్వానికి రాబడులు ఉంటాయి. అవి 1. ధరలు, 2. ప్రభుత్వ సంస్థలనుంచి లభించే మిగులు, 3. పన్నులు కాని ఇతర ఆదాలు.

### 3.4.1 ధరలు

ప్రస్తుత ప్రభుత్వాలు ప్రజలకు అవసరమైన కొన్ని వస్తువులను సరఫరా చేస్తున్నాయి. ప్రభుత్వ రంగంలోని సంస్థలలో ఆ వస్తువులను ఉత్పత్తి చేయడం లేదా ప్రయివేట్ రంగంలోని ఉత్పత్తి సంస్థల

నుంచి కొనుగోలు చేయడం జరుగుతున్నది. వాటిని తిరిగి ప్రజలకు సరఫరా చేస్తారు. ఈ విధంగా ప్రభుత్వం సరఫరా చేసే వస్తువులకు, సేవలకు ధరలు వసూలు చేస్తుంది. ఉదా: రైలు మార్గాలు, నీటి సరఫరా, విద్యుచ్ఛక్తి సరఫరా, తంతి - తపాలా సౌకర్యాలు, ఆహార ధాన్యాల సరఫరా మొదలయినవి. వీటికి నిర్ణయించిన ధరలను పన్నుల మాదిరిగానే ప్రజలు స్వచ్ఛందంగా చెల్లిస్తారు.

ఈ విధమైన మార్గం స్వచ్ఛందమైంది. ప్రజల వస్తువులు, సేవలను కొనుగోలు చేయవచ్చు, చేయకపోవచ్చు. కొనుగోలు చేసేవారు ధరను చెల్లించవలసి ఉంటుంది. కొనుగోలు చేయనివారు ధర చెల్లించ వలసిన అవసరం లేదు. ప్రభుత్వం అనేక అత్యవసర వస్తువులను ఉత్పత్తి చేస్తుంది. ఉదా: భారీ యంత్ర పరికరాలు, పెట్రోలు, వంటగ్యాస్, విద్యుత్ పరికరాలు మొ. ప్రభుత్వం సేవలను కూడా అందిస్తుంది. ఈ విధమైన వస్తువుల సేవలకు వసూలు చేసిన ధరలు పన్నులు కాని ఇతర రాబడు కిందకు వస్తాయి.

### 3.4.2 ప్రభుత్వరంగ సంస్థల నుంచి లభించే మిగులు

ప్రభుత్వ రంగంలోని సంస్థలు వస్తువులను, సేవలను విక్రయంచేసి సంపాదించిన ధరలు ప్రభుత్వానికి చేరతాయి. ఈ సంస్థలకు లభించే మిగులు ప్రభుత్వానికి రాబడి. ప్రభుత్వరంగంతో ఉత్పత్తి కాపాడే వస్తు సేవల ధరల విధానం సాధించవలసిన నిర్దిష్ట లక్ష్యాలపై ఆధారపడి ఉంటుంది. పేద ప్రజల సహాయానికి అత్యవసర వస్తువులను ఉత్పత్తి చేసినట్లయితే ధరలను తక్కువగా నిర్ణయించడం జరుగుతుంది. విలాసవస్తువులు, సౌకర్యాలు, విలాసవంతమైన సేవలు అందించటం ద్వారా ఆదాయం పెంపొందించుకోవడం లక్ష్యమయితే ధరలను అధికంగా నిర్ణయిస్తారు. ఉదా: అశోకా హోటల్, మారుతికార్లు, రంగుల టీ.వి. సెట్లు, మొదలగునవి.

### 3.4.3 పన్నులుకాని ఇతర ఆదాలు

భారతదేశంలో పన్నులు కాని ఇతర ప్రభుత్వరాబడిలో అప్పులకు వడ్డీ రాబడి, డివిడెండు, లాభాలు, ద్రవ్య సేవలు, సాంఘిక, సామాజిక, ఆర్థిక, సాధారణ సేవల ఆదాయాలు కలసి ఉంటాయి.

### 3.4.4 ధరలకు - పన్నులకు తేడాలు

1. పైన పేర్కొన్న విధంగా ధరలు స్వచ్ఛందమైనవి, నిర్బంధం లేదు. కానీ పన్నుల విషయంలో నిర్బంధం ఉంది. పన్నులను చెల్లించక పోతే చట్టబద్ధమైన చర్యల ద్వారా, బలవంతమైన పద్ధతుల ద్వారా పన్నులు వసూలు చేస్తారు.

2. పన్నుల నుంచి ప్రత్యక్ష ప్రయోజనముంది. ప్రభుత్వం అందించే వస్తు సేవలకు చెల్లించేవి ధరలు. ధరలు చెల్లించిన వారికి ప్రతిఫలంగా వస్తు సేవలు లభిస్తాయి. పన్ను చెల్లించే వారికి పన్ను చెల్లించినందుకు ప్రతిఫలంగా ప్రత్యక్ష ప్రయోజనం ఉండదు.

3. పన్నుల కోసం పెట్టుబడి అవసరం లేదు, కానీ ధరల కోసం పెట్టుబడి చేయాలి. ప్రైవేట్ వ్యవస్థాపకుని మాదిరిగా ప్రభుత్వం కూడా వస్తు సేవల ఉత్పత్తికి ప్రయత్నించాలి. ఉత్పత్తికి సంబంధించిన సూత్రాలు, నియంత్రణలు ప్రభుత్వసంస్థలకు కూడా వర్తిస్తాయి. క్రమశిక్షణ, ప్రతిఫలం, డిమాండ్ వ్యాకోచత్వ సూత్రాలు ప్రభుత్వరంగ సంస్థలకు కూడా వర్తిస్తాయి.



BRAOU

ప్రభుత్వానికి ఆ వస్తువు ఉత్పత్తిలో ఏకస్వామ్య మున్నట్లయితే, ఎక్కువ ధరను నిర్ణయించవచ్చు. ప్రైవేట్ సంస్థలతో పోటీ ఉన్నప్పుడు పరిపూర్ణపోటీ మార్కెట్‌లు మాదిరిగా ధరను నిర్ణయిస్తుంది.

కానీ పన్నుల విషయంలో ప్రభుత్వం పెద్ద ప్రయత్నం చేయవలసిన పని లేదు. ప్రజలకన్న పన్ను చెల్లించే శక్తిని ఆధారంగా చేసుకొని ఎన్నుకొన్న ప్రజాప్రతినిధుల సభలు నిర్ణయించిన విధంగా పన్ను రేట్లను నిర్ణయించి, వసూలు చేస్తాయి. పన్నులలో ఆదాయపు పన్ను నిర్బంధమైంది. అమ్మకపు పన్ను, ఎక్సైజు సుంకం కొంతమేరకు స్వచ్ఛందమైనవి. పన్నులు విధించిన వస్తువులను, కొనుగోలు చేయనప్పుడు, పన్నులు విధించిన వస్తువులను ఉత్పత్తి చేయనప్పుడు పన్నులు చెల్లించవలసిన అవసరం లేదు. అయినప్పటికీ ఒకసారి వస్తువులు కొనుగోలుచేసినా, ఉత్పత్తి చేసినా అమ్మకపు పన్ను, ఎక్సైజు సుంకాలు నిర్బంధంగా చెల్లించాలి. పన్నులు ఎగవేసిన వారు శిక్షార్హులు.

### 3.4.5 ఫీసులు

కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వ సంస్థలు తాము అందించిన సేవలకు ప్రతిఫలంగా ఫీస్‌లు వసూలు చేస్తాయి. ఉదా: పుట్టుక, మరణాలను నమోదు చేసుకొన్నందుకు చెల్లించేది. వ్యాపార - వాణిజ్య సంస్థలకు అనుమతి ఇచ్చినందుకు, ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థులు చెల్లించే మొత్తం ఫీసు.

చెల్లించేవారికి గణించడానికి వీలున్న ప్రయోజనాన్ని చేకూర్చే సేవల వ్యయం కోసం వసూలు చేసేది ఫీజు అని 'సెలిగ్‌మన్' నిర్వచించాడు. అందరికీ సామాన్య ప్రయోజనం కలిగిస్తు దానితోపాటు ప్రత్యేక ప్రయోజనాన్ని కూడా అందించే ప్రభుత్వ సేవలకు అయ్యే వ్యయానికి గాను నిర్బంధంగా వసూలు చేసేది ఫీజు అని "ప్లీన్" పేర్కొన్నాడు. ప్రత్యేక ప్రయోజనాలు పొందేవారు చెల్లించే మొత్తం ఫీజు ఒక వ్యక్తికి సంక్రమించిన ప్రత్యేక ప్రయోజనం ఆధారంగా ఫీసు నిర్ణయించడమవుతుంది. ఫీజు మొత్తం ఆ ప్రత్యేక సేవకు అయిన ఖర్చుకు సమానంగా ఉండవచ్చు, ఉండకపోవచ్చు. మరొక విధంగా చెప్పాలంటే ఫీజులు చెల్లించే వారి ఉద్దేశంలో కొన్ని ప్రత్యేక సదుపాయాలను పొందటానికి చెల్లించేది ఫీజు. ప్రభుత్వ దృష్టితో ఆలోచించనప్పుడు ప్రజా శ్రేయస్సు కోసం కొన్ని కార్యకలాపాలను క్రమబద్ధం చేయుటానికి ఫీజు వసూలు చేస్తారు. ఫీసు తాత్కాలికం కావచ్చు, కొన్ని సందర్భాలలో క్రమంగా పన్నుగా మారవచ్చు.

ఫీజు ప్రత్యేక సౌకర్యం కోసం చెల్లించే మొత్తం కాగా, పన్నులు అందరిపై విధించే సామాన్య భారం. పన్నులు విధింపునకు ఆధారం అవ్యక్తి పొందు ప్రత్యేక ప్రయోజనం. ఫీజు మొత్తం ఆ ప్రత్యేక సేవకు అయిన ఖర్చుకు మించి ఉండదు. ఫీజు చెల్లించే వారికి ప్రభుత్వం ఏదో ఒక ప్రత్యేక సేవ అందిస్తుంది, కానీ పన్నుల చెల్లింపులో ఇట్లాంటి ప్రత్యేక సేవ ఉండదు. సాధారణ సేవ ప్రయోజనం ఉంటుంది.

### 3.4.6 ప్రత్యేక విధింపులు (Levies, Cesses)

ప్రత్యేక ప్రయోజనాలకు, అభివృద్ధి పనులకోసం వీటిని విధిస్తారు. ఉదా: పరిస్థితులను అభివృద్ధి పరిచినందుకు విధింపులు, అభివృద్ధి విధింపులు.

ప్రజాశ్రేయస్సు దృష్ట్యా ప్రభుత్వం నిర్వహించిన అభివృద్ధి కార్యకలాపాల వల్లను రోడ్ల నిర్మాణం, విద్యుచ్ఛక్తి సరఫరా, మంచి నీటి సరఫరా మొదలగు ఆస్తుల విలువ పెరిగినప్పుడు, లాభం పొందిన ఆస్తి యజమానుల నుంచి వారు పొందిన లాభానికి అనుపాతంలో ఆ పనులకయ్యే ఖర్చును రాబట్టటానికి ఒకసారి మాత్రమే వసూలు చేసే మొత్తాలు ప్రత్యేక విధింపులు. (ఉదా: నీటి సరఫరాపై బెటర్ మెంటు లేవీ)

ప్రత్యేక విధింపుల చెల్లింపులో ఒక ప్రయోజనం ఉంటుంది. ఆ ప్రత్యేక ప్రయోజనాన్ని కొలవటానికి సాధ్యమవుతుంది. ప్రయోజనాలకు అనుపాతంలో ప్రత్యేక విధింపు లుంటాయి. స్థిరాస్తులపై ముఖ్యంగా భూమి, భవనాలపై విధించడానికి అవకాశముంది. సాధారణంగా పట్టణప్రాంతాలు విస్తరిస్తున్నప్పుడు ఈ విధమైన విధింపులుంటాయి. మున్సిపాలిటీలు, కార్పోరేషన్లు చేపట్టిన సాంఘిక అవస్థాపన సౌకర్యాల అభివృద్ధి వల్ల స్థిరాస్తుల విలువ పెరుగుతుంది. ఆ ప్రాంతాలలో ఈ ప్రత్యేక విధింపులు ఉంటాయి.

### 3.4.7 జరిమానాలు:

న్యాయస్థానాలు, ఆదాయపు పన్ను, ట్రిబ్యునల్స్, అమ్మకపు పన్ను ట్రిబ్యునల్స్, రక్షక భటులు మొదలైనవారు ప్రజలు తప్పు చేసినప్పుడు విధించే వాటిని జరిమానాలుగా తెలుపవచ్చు. చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన నేరస్థులపై న్యాయస్థానాలు, జరిమానాలు విధిస్తాయి. ఈ విధంగా లభించే మొత్తం ప్రభుత్వానికి ఆదాయమే, ప్రభుత్వం ఆదాయం దృష్టిలో గాక నేరాలను నిరోధించే ఉద్దేశంతో జరిమానాలు విధిస్తుంది. వీనిలో జరిమానాల లక్ష్యం ఆదాయ సంపాదన కాదు. వీటిని క్రమంగా పెంచుతూపోతే ఇవి పన్నులుగా మారతాయి. వీటి ద్వారా ప్రభుత్వాలకు సంక్రమించే ఆదాయం నామమాత్రమే.

### 3.4.8 ఎస్టీట్స్: (Esctiets):

మరణించిన వారి సంపదకు చట్టబద్ధమైన వారసులు ఎవరూ లేనప్పుడు, ఎటువంటి వీలునామా రాసినప్పుడు, ఆ సంపదను స్వాధీనం చేసుకొనే హక్కు ప్రభుత్వానికి లభిస్తుంది. దీనినే 'ఎస్చీట్స్' అంటారు. ఈ విధంగా లభించే ఆదాయాలు కూడా చాలా ఎక్కువగా ఉంటాయి.

### 3.4.9 గ్రాంట్ లు, కానుకలు

ప్రభుత్వ సహాయనిధులకు, దేశరక్షణ నిధికి స్వచ్ఛందంగా ఇచ్చే ధనాన్ని కానుకలుగా పరిగణిస్తారు. ఈ విధంగా కానుకలిచ్చువారు ఎటువంటి ప్రత్యక్ష ఫలితాన్ని ఆశించరు. ఒక మంచికార్యానికి సహాయపడు తున్నామనే భావన, తృప్తి తప్ప ప్రత్యేక ప్రయోజనముండదు.

ప్రత్యేకమైన లేదా సాధారణ ప్రయోజనం కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు, రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు గ్రాంట్ లు ఇస్తాయి. రోడ్ల నిర్మాణానికి, నిర్ణీత పథకాలకు ఇచ్చేవి. ప్రత్యేక గ్రాంట్ లు. రాష్ట్రాలకు కేంద్ర స్థానిక సంస్థలకు రాష్ట్రాలు. పరిపాలనా నిర్వహణ కోసం ఇచ్చే గ్రాంట్ లు సాధారణమయినవి. సామాన్యంగా ఏదో ఒక ప్రత్యేకమైన పనిని నిర్దేశించిన పద్ధతిలో తాము నిర్వహించే వారికి ఇచ్చేవి గ్రాంట్ లు. ఒక దేశం మరొక దేశానికి కూడా గ్రాంట్ లు, కానుకలు ఇవ్వవచ్చు.

BRAOU

పన్నులు కాని ఇతర ఆదాయాలు గాక అవసరమని తలచినపుడు ప్రభుత్వం దేశంలోని ప్రజల వద్ద నుండి స్వచ్ఛంద రుణాలను తీసుకోవచ్చు. వీటిని అంతర్గత రుణాలు అంటారు. ప్రభుత్వం తన ఆదాయం - వ్యయాలకు మధ్యగల లోటును పూర్తిచేసుకొనటానికి నూతన ద్రవ్యాన్ని (కరెన్సీ) కేంద్ర బ్యాంకు ద్వారా ముద్రింప చేయువచ్చు. దీనినే లోటు బడ్జెట్ విధానమని అంటారు. కొత్తగా ద్రవ్యాన్ని మంజూరు చేసినప్పుడు అది ప్రభుత్వానికి ఆదాయమవుతుంది. దీనికి, పన్నులకు కొంత పోలిక ఉంది. కాగితపు ద్రవ్యం సరఫరా సాపేక్షంగా పెరిగే కొద్దీ, ద్రవ్యం విలువ పడిపోయి ధరలు పెరుగుతాయి. అదే విధంగా కొన్ని పన్నులను విధించినప్పుడు కూడా ధరలు పెరుగుతాయి.

## 3.5 పన్నుల విధింపు నియమాలు (Canons of Taxation)

ప్రభుత్వాలకు అనేక విధాల పన్నులను విధించటానికే అధికారముంది. ఈ రాజ్యాంగంలో తెలిపిన విధంగా పన్నులు విధించు అధికారానికి కొన్ని పరిమితులు, నియంత్రణలున్నాయి. కాబట్టి పన్ను విధాన నిర్ణయానికి కొన్ని సూత్రాలను, పద్ధతులను పాటించటం అవసరం. పన్ను విధించే అధికారులు ఒక పన్ను విధానాన్ని రూపొందించుకొని, సూత్రాలను పరిగణించి అమలు చేస్తారు. పన్నుల విధింపు ఆర్థిక వ్యవస్థకు హానికల్పించేదిగా ఉండకూడదు. పన్నుల పద్ధతిలో ఏయే నియమాలను అవలంబించాలనే చర్చ ప్రభుత్వ విత్త శాస్త్రజ్ఞులకు మొదటినుంచి పరిపాటే. ఏది సరిఅయిన పన్నుల పద్ధతి అనేది ప్రభుత్వ వ్యయస్వరూపం, ప్రభుత్వం ఏ విధంగా ఉండాలని ప్రజలు కోరుకొంటున్నారో అనేదానిమీద ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు, 19వ శతాబ్దంలో దేశరక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలే ప్రభుత్వ ముఖ్య కలాపాలుగా భావించారు. ఈనాడు శ్రేయోరాజ్యస్థాపన ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చటానికి మాత్రమే గాక, ప్రజల ఆదాయ పంపిణీలో, వినియోగంతో, మార్పులు తేవటానికి, వనరులను సమర్థవంతంగా ఉపయోగానికి, ఆర్థిక స్థిరీకరణ మొదలయిన ఇతర లక్ష్యాల కోసం ఉపయోగపడుతున్నాయి.

ఆడమ్‌స్మిత్ 1776 లో రాసిన 'దేశాల సంపద' (Wealth of Nations) గ్రంథంలో పన్నుల విధింపులో పాటించవలసిన కొన్ని సిద్ధాంతాలను, సూత్రాలను తెలియజేశాడు. ఈ సూత్రాలనే పన్నుల విధింపు నియమాలుగా తెలుపుతారు. ఈ పన్ను సూత్రాల కనుగుణంగా ఉన్న దానిని ఉత్తమమైన పన్ను విధానమంటారు. స్మిత్ తెలియ చేసిన ప్రధానమైన పన్ను విధింపు నియమాలను మొదట తెలుసుకొందాం.

1. సమతా నియమం (Canon of Equity)
2. నిశ్చయతా నియమం (Canon of Certainty)
3. సౌకర్య నియమం (Conon of Convenience)
4. మిత వ్యాయ నియమం (Canon of Economy)

### 3.5.1 సమతా నియమం (Cannon of Equity)

సమాన పరిగణన నియమం భావన ఏమంటే, పన్ను విధానం సాంఘీక న్యాయ సూత్రంపై ఆధారపడి ఉండాలి. అంటే ప్రజలు వారి వారి సామర్థ్యాల మేరకు తమ ప్రభుత్వానికి విత్తం చెల్లించాలి. ప్రభుత్వం కల్పించిన రక్షణ కింద వారు సంపాదించుకొన్న ఆదాయాలకు అనువైన నిష్పత్తిలో విత్తాన్ని చెల్లించవలెనని ఈ నియమం సూచిస్తుంది. స్మిత్ తెలిపిన నియమాలలో ఇది

BRAOU

ముఖ్యమైనది. పన్నుల విధింపులో పాటించవలసిన న్యాయ ధర్మాలకు ప్రతికూలంగా ఈ నియమాన్ని పరిగణిస్తున్నారు. ఈ నియమం పన్నుల పద్ధతికి నైతిక పునాదిని కల్పిస్తుంది.

ఆడమ్‌స్మిత్ ఆదాయపు పన్ను గురించి తెలియ చేస్తున్నట్లుగా కనబడుతుంది. సంపాదించిన ఆదాయాల మధ్య అతను విచక్షణ చూపలేదు. వ్యక్తుల ఆదాయాలను బట్టి పన్నులను విధించవలెనని ఈ నియమం తెలుపుతుంది. ప్రతి వ్యక్తి సమానంగా పన్నులను చెల్లించాలనేది దీని ఉద్దేశ్యంకాదు. పేదవారు, ధనవంతులు, అందరూ సమానంగా పన్ను చెల్లించాలనటం అన్యాయం. అయితే స్మిత్ తెలియచేసిన ఈ నియమం అనుపాతపు పన్నుల విధానాన్ని సమర్థిస్తున్నదా? పురోగామి పన్నుల విధానాన్ని సమర్థిస్తున్నాదా? అన్న అంశంపై అభిప్రాయభేదాలున్నాయి. జీవాన్స్, మెంజర్, వాల్‌రాస్ 1870 లో క్రమక్షీణ ప్రయోజన సూత్రాన్ని ప్రతిపాదించిన తరవాత, ఆర్థికవేత్తలు పురోగామి పన్నుల విధానాన్ని సమర్థించారు. ఇందువల్ల కొందరు శాస్త్రవేత్తలు ఆడమ్‌స్మిత్ 1870 సం. పూర్వపు అర్థశాస్త్రజ్ఞుల మాదిరి అనుపాతపు పన్ను సిద్ధాంతం మంచిదని భావించడమేనని అంటున్నారు. మరికొందరు స్మిత్ తన గ్రంథంలో సంపన్నులు ప్రభుత్వవ్యయానికి ఇచ్చే సొమ్ము వారివారి సంపదలకు సమాన నిష్పత్తిలో గాక కొంత హెచ్చుగా చెల్లించినా అన్యాయం కాదని భావించాడని పేర్కొంటున్నారు. అందువల్ల పురోగామిపన్నుల విధానాన్ని సమర్థించాడని వీరి భావన. ప్రభుత్వ రక్షణలో తాము సంపాదించుకొన్న ఆదాయాల నుంచి పన్నులు చెల్లించ వలెనని, వ్యక్తులు తమ ఆదాయాలకనుగుణమైన నిష్పత్తిలో పన్నులు చెల్లించవలెనని చెప్పడం పన్నుల సామర్థ్య సిద్ధాంతాన్ని ఆడమ్‌స్మిత్ సమర్థించినట్లుగా భావించవచ్చు.

సమానత్వ పరిగణన నియమాన్ని అమలు పరచటానికి ఎక్కువ ఆదాయం వారిపై పన్ను రేటును ఎక్కువగా నిర్ణయించటం జరుగుతుంది. దీనినే పురోగామిపన్ను విధానమంటారు. ప్రస్తుతం మన దేశంలో ఈ విధమైన పన్ను విధానాన్ని ఆదాయపు పన్ను, సంపద పన్ను, మొదలగునవి వాటిపై ప్రభుతవం వర్తింపజేస్తున్నది.

BRAOU

### 3.5.2 నిశ్చయతా నియమం (Canon of Certainty)

ఒక వ్యక్తి చెల్లించవలసిన పన్ను విషయంలో ఎటువంటి అనిశ్చిత, అస్పష్టత ఉండకూడదు అన్నది ఈ నియమం భావం. పన్ను (రేట్లు) నిశ్చితంగా ఉండాలి, పనను విధించే అంశాలు ఖచ్చితంగా, స్పష్టంగా నిర్వచింపబడాలి, పన్ను వసూలు చేసే అధికారుల విచక్షణకు పన్ను విధించే అధికారం అప్పగించ కూడదు.

ఆడమ్‌స్మిత్ ఉద్దేశంలో ప్రతివ్యక్తి చెల్లించవలసిన పన్ను నిశ్చితంగా ఉండవలెనని నిరంకుశంగా, స్వచ్ఛందంగా ఉండకూడదు. పన్ను చెల్లించవలసిన సమయం, చెల్లించే విధానం, చెల్లించవలసిన పన్ను, మొత్తం పన్ను చెల్లించే వారికి, మిగిలిన ప్రతి ఒక్కరికి స్పష్టంగా తెలిసి ఉండాలి.

ఆడమ్‌స్మిత్ ప్రకారం, స్పష్టంగా నిర్వచించిన పన్ను విధానం, పన్నుచెల్లించేవారు పన్నులను వసూలు చేసే అధికారులు పీడించటం నుంచి, భయపెట్టటం నుంచి రక్షిస్తుంది. ఇంకా పన్ను వసూలు చేసే అధికారులు అవినీతికి పాల్పడటానికి అవకాశం కల్పించదు. పన్నుల విధింపు అనిశ్చితంగా ఉంటే పన్నులు వసూలు చేసే వారిలో అహంకారం, లంచగొండితనం ఏర్పడవచ్చు. పన్నుల విధింపులోని అసమానత్వం కన్న, అతిస్వల్ప అనిశ్చితత్వం ఎంతో చెడ్డది. పన్నులకు సంబంధించిన విషయాలను పన్నులు వసూలు చేసే అధికారుల ఇష్టానిష్టాలకు, నిర్ణయాలను వదలరాదు. పన్ను చెల్లించే వారికి

తాము చెల్లించవలసిన మొత్తం స్పష్టంగా తెలిసి ఉండాలి. అందువల్లనే కొందరు బహుకాలగతమైన పన్ను పన్నే కాదని (old tax is no tax) భావిస్తారు. చాలాకాలంగా విధిస్తున్న పన్ను అందరికి తెలిసి ఉంటుంది. ఎందుకు ఎంత చెల్లించవలెనో తెలిసి ఉంటుంది. కాబట్టి పన్ను చెల్లింపునకు సర్దుబాట్లు ముందుగానే చేసుకొంటారు. పన్ను చెల్లింపునకు అలవాటు పడినందువల్ల భారంగా తోచదు.

మన భారతదేశ పన్నుల విధానం అనేక మినహాయింపులు, నిబంధనలతో చికాకు కల్గించేదిగా ఉన్నాయని విమర్శించారు. ఇందువల్ల భారీ మొత్తంలో పన్ను ఎగవేతలకు, అవినీతికిగురి అయింది. ప్రతి సంవత్సరం పన్ను చట్టాలను మార్పుచేయటం, క్రొత్త చట్టాలను ప్రవేశ పెట్టటం, పన్ను రేట్లను మార్చటం, కొత్త మినహాయింపులు ఇవ్వటం జరుగుతున్నాయి. అందువల్ల మన పన్నుల విధానం స్పష్టంగా లేదు.

### 3.5.3 సౌకర్య నియమం (Canon of Convenience)

పన్ను చెల్లించే సమయం, పన్ను చెల్లించే విధానం పన్ను చెల్లింపుదారునకు కనీస ఇబ్బంది కల్గించేదిగా ఉండాలి.

ఆడమ్‌స్మిత్ ప్రకారం పన్ను చెల్లింపు అనుకూలమైన సమయంలో, అనుకూలమైన రీతిలో ఉండాలి. పన్ను చెల్లింపురీతి, పన్ను చెల్లింపు సమయం, పన్ను చెల్లింపు దారులకు ఎంతో అనుకూలంగా, సౌకర్యంగా ఉండాలి. వచ్చే కాలంలో వసూలు చేయాలి ఉద్యోగస్తులకు జీతాలు చెల్లించేటప్పుడు ఆదాయపు పన్ను వసూలు చేయటం పన్ను చెల్లింపునకు అనుకూలమయిన సమయానికి ఉదాహరణలుగా చెప్పవచ్చు.

అదే విధంగా అమ్మకపు పన్నులు డబ్బువుండి వినియోగదారు ఆ వస్తువును కొనదలచినప్పుడే వస్తువు ధరతోపాటు పన్ను మొత్తాన్ని చెల్లించే అవకాశం ఉండాలి. కాని అమ్మకపు పన్ను, ఆదాయపు పన్నులు, ఇతర పన్నుల మదింపుకు పన్ను చెల్లింపుదార్లు తమ ఖాతా పుస్తకాలతో పలుమార్లు పన్ను వసూలు చేసే అధికార్ల కార్యాలయాల చుట్టు తిరగవలసి వస్తే అది ప్రతికూలరీతికి ఉదాహరణ అవుతుంది. ఇందువల్ల శ్రమ, కాలం, ధనం వృధా అవుతాయి.

మన దేశంలో వేతనాల కోసం పనిచేసే వారి జీతాలనుంచి ఆదాయపు పన్ను మినహాయించి యజమానులు పన్ను అధికారులకు చెల్లిస్తారు. ఇది సౌకర్య నియమానికి అనుకూలంగా ఉంది. ఒకప్పుడు ఎంతో అసౌకర్యం కలిగించే భారతీయ పన్ను నిబంధనలను ఈ మధ్యకాలంలో కొంత వరకు సరళీకరించటం జరిగింది.

### 3.5.4 మితవ్యయ నియమం (Canon of Economy)

పన్నులు వసూలు చేయుటకు అయ్యే వ్యయం కనిష్ఠ స్థాయిలో ఉండాలనేది ఈ నియయమం భావము. పన్నులు వసూలు చేయుటకు అనేక వ్యయం అధికంగా ఉన్నచో ఆ మేరకు ప్రభుత్వానికి లభించే నికర ఆదాయం తగ్గుతుంది.

ఆడమ్ స్మిత్ ఉద్దేశంలో ప్రభుత్వ కోశాగారానికి లభించే మొత్తానికి అతి స్వల్ప పరిమాణంలో అదనంగా ప్రజల జేబుల నుంచి పన్నుల రూపంలో తీసుకోవాలి. అంటే పన్నుల సేకరణకు అయ్యేఖర్చు కనిష్ఠస్థాయిలో ఉండాలి. ఆ విధంగా గాక పన్ను సేకరణ చేసే అధికార యంత్రాంగంలో పనిచే సేవారి జీతభత్యాలకే సేకరించిన భాగంలో అత్యధికంగా ఖర్చు అయితే అసలు లక్ష్యమే దెబ్బతింటుంది.

BRAOU

దీనివల్ల ప్రజల జీవనానికి ఆటంకం కలుగుతుంది. తమ ఆర్థిక వనరులను సమర్థవంతంగా ప్రజలు వినియోగించటానికి ప్రోత్సాహం ఉండదు. పన్ను చెల్లించే వారిని వేధింపులకు గురిచేసే దాడులు, పరీక్షలు, నిర్వహిస్తుంటే వారికి విసుగు, శ్రమవృధా, అనవసరమైన కష్టాలు కల్పించినట్లవుతుంది. పన్ను అధికారుల బారి నుంచి విముక్తి పొందటానికి పన్ను చెల్లించేవారు కొంత ధనాన్ని ఖర్చుచేయవలసి రావచ్చు. పన్ను సేకరణ-సిబ్బంది పొందే కానుకలు, ప్రతిఫలాలు మొదలయినవి పన్నుచెల్లించే వారికి అదనపు పన్నుగా మారుతుంది.

అందువల్ల పన్ను వసూలు చేయటానికి ఎక్కువ మంది అధికార్లను, గుమస్తాలను, ఇతర సేవకులను నియమిస్తే ఖర్చు చాలా పెరుగుతుంది. కాబట్టి వీలయినంత తక్కువ సిబ్బందిని నియమించుకోవాలి.

అవినీతికి అవకాశమున్న పన్నులను తొలగించాలి. ఈ కారణం వల్ల భారతదేశంలో వ్యయాలపై పన్ను విధించటాన్ని ప్రవేశపెట్టలేదు. పన్నుల సేకరణకు అయ్యే వ్యయం కనిష్ఠ స్థాయిలో ఉండేటట్లు చూడటమే గాక, ప్రజలలో పొదుపు చేయాలనే కోరికను పెంచేదిగాను, వస్తూత్పత్తిని పెంచేదిగాను పన్నుల విధానం ఉండవలెనని ఆధునిక అర్థశాస్త్రజ్ఞుల అభిప్రాయం.

స్మిత్ నిర్దేశించిన పైన పేర్కొన్న నాలుగు నియమాలతో మొదటిది సమానత్వ నియమం. దీనికి, మిగిలిన నియమాలకు ఒక ప్రధాన భేదముంది. సమానత్వ నియమం పన్ను విధింపునకు సంబంధించినది కాగా, మిగిలినవి పరిపాలనా విధానానికి సంబంధించినవి. ఈ నియమాలకు అనుగుణంగా రూపొందించిన పన్నుల విధానమే శ్రేష్ఠమైనది. ఆడమ్‌స్మిత్ తరవాత కాలంలో ప్రభుత్వ విత్తశాస్త్రం ఎంతో విస్తరించింది. కాబట్టి పన్నుల విధింపునకు పై నియమాలు మాత్రమే సరిపోకపోవచ్చు. అందువల్ల ఇతర ఆర్థికవేత్తలు సూచించిన పన్ను విధింపు నియమాలను కూడా పరిశీలిద్దాం. అవి. 5. ఉత్పాదకతా నియమం (Canon of Productivity) 6. వ్యాకోచత్వ నియమం (Canon of Elasticity) 7. సౌలభ్య నియమం (Canon of Simplicity) 8. భిన్నతా (వైవిధ్య) నియమం (Canon of Diversity) వీటికి సంబంధించిన వివరాలను తెలుసుకొందాం.

B RAJU

### 3.5.5 ఉత్పాదకతా నియమం (Canon of Productivity)

ప్రభుత్వాల వ్యయం రోజు రోజుకు పెరుగుతోంది. అభివృద్ధి చెందుతున్న ఆర్థికవ్యవస్థలలో ప్రభుత్వం నిర్వహించవలసిన కార్యకలాపాలు గుణాత్మకంగా పెరగటమే ఇందుకు కారణం. అందువల్ల పన్నుల విధానంలో ఈ సూత్రం అత్యవసరమైంది. పన్నుల ద్వారా లభించే ఆదాయం, పన్ను ప్రాతిపదిక, పన్ను రేట్లు, రాయితీలు, మినహాయింపులు, చెల్లింపుదారు మానసిక ప్రవృత్తుల పై ఆధారపడి ఉంటుంది. తక్కువ ఆదాయాన్నిచ్చే పన్నులను ఎక్కువగా విధించడానికన్న ఎక్కువ ఆదాయమిచ్చే పన్నులను తక్కువ సంఖ్యలో విధించటం మంచిది. ఇందువల్ల ప్రజలకు పన్నులను చెల్లించటానికి, అందుకు సంబంధించిన లెక్కలను ప్రభుత్వానికి తెలియపరచటానికి సౌకర్యంగా ఉంటుంది. దేశంలోని వస్తు-సేవల ఉత్పత్తి దెబ్బతినే విధంగా, రాబడి ఉత్పాదకత (Revenue Productivity) కోసం పన్నులు విధించకూడదు. మరీ ఎక్కువ రేటుతో పన్ను విధిస్తే పొదుపుచేసేశక్తి, పెట్టుబడి చేయాలనే కోరిక తగ్గిపోవచ్చు. ఈ విధంగా చేయటం బంగారు గుడ్లు పెట్టు బాతును కోసినట్లవుతుంది.

ఈ కారణం వలననే మనదేశంలో ప్రభుత్వం చాలావరకు పరోక్షపన్నులమీద ఆధారపడుతోంది. ఉదాహరణకు: వస్తువు సేవల మీద విధించే పన్నులు. మొత్తం పన్నుల ద్వారా లభించే ఆదాయంలో

ఈ విధంగా లభించే పన్నుల వాటా 80 శాతం వరకు ఉంది. పన్నుల వల్ల లభించే ఆదాయం ప్రభుత్వాలకు ప్రస్తుత అవసరాలను తీర్చటానికే గాక పెరుగుతున్న ప్రభుత్వ విధులను తీర్చటానికే గాక పెరుగుతున్న ప్రభుత్వ విధులను తీర్చటానికి అవసరమయిన ద్రవ్యాన్ని తీర్చేవిగా ఉండాలి.

### 3.5.6 వ్యాకోచత్వ నియమం (Canon of Elasticity)

పన్నుల విధానం సరళంగా, మార్పుకు అనుకూలంగా ఉండాలి. పరిస్థితుల కనుగుణంగా మార్పులు, చేర్పులకు అవకాశముండాలి. పన్నుల విధానం దృఢంగా (Rigil) ఉండరాదు. విస్తృత మార్పులకు అనుకూలంగా ఉండాలి. పరిణామ అవకాశం ఉన్నప్పుడే వ్యాకోచత్వ అవకాశం ఉంటుంది.

దీర్ఘకాలంలో ఉత్పాదకత గుణంగల పన్నులన్నింటికీ వ్యాకోచత్వ గుణం కూడా ఉంటుంది. ప్రభుత్వ బాధ్యతల కనుగుణంగా ప్రభుత్వ ఆదాయం పెరుగవలసి ఉంటుంది. యుద్ధసమయాలలో, ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడినప్పుడు, అత్యవసర పరిస్థితులలో ప్రభుత్వానికి ఆదాయాన్ని పెంచుకొనగలిగే స్తోమత ఉండాలి. ఆదాయపుపన్ను, అమ్మకపు పన్నులలో వ్యాకోచత్వం ఎక్కువ. సర్ ఛార్జీలను విధించటం ద్వారా, ఆదాయపు పన్ను రేటు మార్చడం ద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచవచ్చు. మనదేశంలో కేంద్రప్రభుత్వం విధించే పన్నులకు వ్యాకోచత్వ శక్తి ఎక్కువగానూ, రాష్ట్ర ప్రభుత్వాలు విధించే పన్నులకు వ్యాకోచత్వ శక్తి తక్కువగా ఉంది.

### 3.5.7 సౌలభ్య నియమం (Canon of Simplicity)

పన్నుల విధానం సులభంగా సామాన్యులకు తెలిసే విధంగా పన్ను పత్రాలు లేదా పన్నులను గణించి సమర్పించే ధృవ పత్రాలు సులభంగా అర్థమయ్యే విధంగా ఉండాలి. పన్ను రేట్లను స్పష్టంగా, కచ్చితంగా పేర్కొనాలి. పన్ను విధించే అంశాలు తేలికగా గుర్తించటానికి వీలుండాలి. సామాన్య మానవునకు పన్నుల చట్టాలు తేలికగా అర్థం చేసుకోటానికి, స్పష్టంగా అవగాహన చేసుకోవటానికి వీలుండాలి. పన్ను మినహాయింపులను కచ్చితంగా, స్పష్టంగా నిర్వచించాలి. ఆ విధంగా లేనట్లయితే పన్ను చెల్లింపుదారులు అనేక ఇబ్బందులకు, కర్చులకు, వ్యవహారాలకు గురి అవుతారు. సౌలభ్య మొక్కటే పన్నుల ప్రధాన గుణంకాదు. ఇతర నియమాలకు, సౌలభ్యానికి మధ్య సమతూకం పాటించాలి. పూర్వం భారతదేశంలో ఆదాయపు పన్ను పత్రాలు అస్పష్టంగా, విసుగు పుట్టించేవిగా ఉండేవి. వాంఛూ కమిటీ సూచనల ఆధారంగా చేపట్టిన సంస్కరణలు సామాన్య మానవుడు అవగాహన చేసుకొనే విధంగా ఆదాయపు పన్ను పత్రాలు రూపొందించటానికి దోహదపడినాయి. మినహాయింపులను కూడ స్పష్టంగా నిర్వచించారు.

### 3.5.8 వైవిధ్య లేదా భిన్నతానియమం (Canon of Diversity)

కొన్ని ప్రధానమైన పన్నుల ద్వారానే ప్రభుత్వం తన ఆదాయంలో అత్యధిక భాగాన్ని సంపాదించుకోవాలని పైన పేర్కొన్నప్పటికీ, పరస్పర సమన్వయమున్న వివిధ రకాలైన పన్నులు అవసరం. ఒకే విధమైన పన్నుగాని, కొన్నిరకాల పన్నులుగాని ప్రభుత్వానికి సరిపడేటంత ఆదాయాన్ని సమకూర్చకపోవచ్చు. సామర్థ్యంకల వారందరూ పన్నులు చెల్లించటానికి, పలురకాలైన పన్నులు విధించాలి.

పైన పేర్కొన్న నియమాలు అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాలు రెండింటికీ వర్తిస్తాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలలో అల్ప ఉత్పత్తి, పేదరిక విషయాలను ఛేదించి సార్థకమైన

డిమాండ్‌ను పెంచి, తద్వారా ఉత్పత్తి, ఉద్యోగిత, ఆదాయలను పెంచవలసి ఉంది. ప్రభుత్వం తన రాబడి - వ్యయ విధానాల ద్వారా లక్ష్యాలను సాధించటానికి ప్రయత్నించాలి. పన్నుల విధానం ద్వారా పనిచేయాలనే కోరిక, పొదుపుచేసేశక్తి, పెట్టుబడి పెట్టవలెనను కోరికలను పెంపొందింప చేయాలి. ప్రభుత్వ కోశాగారానికి ధనాన్ని సేకరించటమే పన్నుల మూలధర్మమని భావించక, పొదుపు పెట్టుబడుల పరిమాణాన్ని పెంచటానికి కూడా ఉపయోగించాలి. పన్నుల విధింపు ద్వారా వ్యక్తులు తమ తమ సామర్థ్యం మేరకు ఆర్థికాభివృద్ధికి తోడ్పడేటట్లు చేయాలి. దేశంలో ఉపయోగకరమైన వనరులు వృధాగాకుండా ఆర్థికాభివృద్ధికి ఉపయోగపడేటట్లు చూడటం పన్నుల విధానం ముఖ్య లక్ష్యం.

## 3.6 ఆదర్శవంతమైన పన్ను విధానం

పైన పేర్కొన్న నియమాలకు కట్టుబడి ఉన్న పన్నుల విధానం ఆదర్శవంతమైంది. మరి కొన్ని ముఖ్య అంశాల ద్వారా ఇట్లాంటి విధానం లక్షణాలను తెలుసుకొందాం.

### 3.6.1 సమానత్వ, ఉత్పాదకత నియమానికి మధ్య ఉన్న వైరుధ్యం

సమానత్వ నియమానికి, ఉత్పాదకత నియమానికి మధ్య ఉన్న వైరుధ్యం దృష్ట్యా, ప్రణాళికా లక్ష్యాల సాధనకు, ప్రభుత్వ ప్రాధాన్యతలకు లోబడి, ఒక దేశం తన పన్నుల విధానానికి సంబంధించిన నిర్ణయాలను తీసుకోవాలి. భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో కొద్దిమంది మాత్రమే ధనవంతులు. ఆదాయాన్ని పెంచుకోవటానికి ప్రభుత్వం పురోగామి పన్నుల విధానం పైననే పూర్తిగా ఆధారపడకుండా, జనబాహుళ్యం వినియోగించే వస్తువులపై కూడ పన్నులు విధించాలి. సమానత్వ సూత్రాన్ని ఇక్కడ అధిగమించివలసి వస్తుంది, ఇది తప్పనిసరిస్థితి. ప్రభుత్వవ్యయ విధానంలో పేదవారికి ప్రత్యేక పథకాలను ప్రవేశపెట్టడం ద్వారా వారిస్థితి మెరుగు పరచటానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి.

ఆదాయసంపద లోని అసమానతలు తగ్గించటం, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకోవటం పరస్పర విరుద్ధ లక్ష్యాలు. ఇక్కడ కూడా అనేక సాంఘిక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టటం ద్వారా పేదవారి వాస్తవ ఆదాయాలను పెంచుతూ ఆదాయ-సంపదల పంపిణీలోని అసమానతలు తగ్గించే విధంగా పన్ను విధానాన్ని రూపొందించుకోవాలి.

### 3.6.2 పన్ను చెల్లింపుదార్ల ఆసక్తిని కాపాడాలి

నిశ్చయతా నియమం, సౌలభ్య నియమం, సౌకర్య నియమాలను పాటిస్తూ పన్ను చెల్లింపుదారుల ఆసక్తిని కాపాడే విధంగా పన్ను విధానమున్నప్పుడే అది ఆదర్శవంతమైనపన్ను విధానమవుతుంది. అయితే భారతదేశంలో పన్నుల విధానానికి ఈ లక్షణాలులేవు.

### 3.6.3 వ్యతిరేక ప్రభావాలను తొలగించాలి

పన్ను చెల్లించేవారి సామర్థ్యాన్ని, పన్ను చెల్లించే శక్తిని, పొదుపు, పనిచేయాలనే కోరికను పన్ను ప్రభావితం చేస్తుంది. అతి ఎక్కువ రేట్లతో ఉన్న పురోగామి పన్నులు, సంపద పన్ను వ్యతిరేక ప్రభావాన్ని చూపుతాయి. అమ్మకపుపన్ను, ఎక్సైజు సుంకం అధికంగా ఉంటే అవి ఆ వస్తువుల

B.R.A.O.U

ఉత్పత్తిని దెబ్బతీస్తాయి. కాబట్టి ఆదర్శవంతమైన పన్ను విధానం ఆ విధంగా ఏర్పడే వ్యతిరేక ప్రభావాలను తొలగించేదిగా ఉండాలి.

**3.6.4. అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాలకు వేరు వేరు పద్ధతులు**

అభివృద్ధి చెందిన దేశాలకు అనుకూలమైన పన్నుల విధానం, అభివృద్ధి చెందుతున్న దేశాలకు సరిపడక పోవచ్చు. సాంఘిక, ఆర్థిక సమస్యలు ఈ దేశాలలో వేర్వేరుగా ఉంటాయి. ఆదాయాలు, సంపదపైన విధించే ప్రత్యక్ష పన్నుల నుంచి సరిపడినంత ఆదాయం అభివృద్ధి చెందుతున్న దేశాలలో లభించదు. దీనికి ముఖ్య కారణం అల్పజాతీయ ఉత్పత్తి. కాబట్టి జనబాహుళ్యం వినియోగించే వస్తువులపై పరోక్ష పన్నులు విధించవలసి వస్తుంది. అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చి చూసినప్పుడు, అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఆదాయం - సంపదల పంపిణీలో గొప్ప తేడాలుంటాయి. కాబట్టి ఆయా దేశాలలోని పరిస్థితులకనుగుణంగా, ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని పన్నులవిధానాన్ని నిర్ణయించుకోవాలి.

## 3.7 సారాంశం

ప్రభుత్వ తన సాధారణ, అభివృద్ధి బాధ్యతలను నిర్వర్తించడానికి వివిధ మార్గాల ద్వారా ఆదాయాన్ని సేకరిస్తుంది. వీటన్నింటిలో పన్ను ఆదాయం ముఖ్యమైంది. వివిధ ఆర్థికవేత్తలు పన్నులను వేరువేరుగా నిర్వచించి, వర్గీకరించారు. సమాన ప్రతిఫలం లేకుండా ప్రజలు ప్రభుత్వానికి నిర్బంధంగా చెల్లించే సొమ్మును పన్ను అంటారు. పన్నుల రాబడి కాకుండా, ఇతర మార్గాల ద్వారా ఆదాయం ప్రభుత్వానికి సమకూరుతుంది. వీటిలో ముఖ్యమైనవి. ప్రభుత్వరంగ సంస్థల ఉత్పత్తుల అమ్మకాలు, మిగులు, ఫీజులు, కానుకలు, గ్రాంట్లు, జర్మానాలు, పన్నుల విధింపు ప్రాతిపదికలను తొలుత ఆడమ్‌స్మిత్ చర్చించాడు. ఇటీవలి కాలంలో మరికొన్ని ప్రాతిపదికలు లేదా సూత్రాలు వెలువడ్డాయి. ఈ భాగంలో ఎనిమిది నియమాలను చర్చించాం. ఈ భాగం చివరిలో ఉత్తమ పన్నుల లక్షణాలను సంక్షిప్తంగా సూచించడం జరిగింది.

## 3.8 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I. కింది వాటిని గురించి 40 పంక్తులలో జవాబులు రాయండి.**

1. పన్నులంటే ఏమి? పన్నులను ఇతర రాబడులతో ఏ విధంగా విభేదిస్తావు?
2. ఆడంస్మిత్ తెలిపిన 4 పన్నుల సూత్రాలను విమర్శనాత్మకంగా పరిశీలించి, ఆధునిక ఆర్థిక వేత్తలు సూచించిన సూత్రాలు ఆడమ్‌స్మిత్ సూత్రాలకు ఏ విధంగా భిన్నంగా ఉన్నాయో పరిశీలించండి.

**II. కింది వాటి లఘుటీకలు రాయండి.**

1. పన్నుల నిర్వచన, లక్షణాలు
2. పన్నుల వర్గీకరణ



BRAOU

## 3.9 పదకోశం

| | |
|---|---|
| Tax | : పన్ను, సుంకం |
| Sources | : మార్గాలు, ఆధారాలు |
| Revenue | : ఆదాయం, రాబడి |
| Compulsory | : నిర్బంధ చెల్లింపు |
| Payment | : సాధారణ ప్రతిఫలం |
| General Benefit | : సాధారణ ప్రతిఫలం |
| Quid proved | : సమాన ప్రతిఫలం |
| Characteristics | : లక్షణాలు |
| Fees/penalities | : రుసుములు, అపరాధ రుసుములు (జరిమానాలు) |
| Contractual | : అంగీకార పరమైన |
| Representation | : ప్రాతినిధ్యం |
| | : త్యాగం |
| Voluntary | : స్వచ్ఛందం |
| Levies / casses | : ప్రత్యేక విధింపులు |
| Gifts | : కానుకలు |
| Canons | : సూత్రాలు, నియమాలు, ప్రాతిపదికలు |
| Canon of Equity | : సమతానియమం |
| Certainty | : నిశ్చయత |
| Convenience | : సౌకర్యం |
| Simplicity | : సౌలభ్యం |
| Diversity | : వైవిధ్యం |
| Productivity | : ఉత్పాదకత |
| Ideal | : ఆదర్శవంతమైన |
| Contradiction | : వైరుధ్యం |
| 'nequalities | : అసమానతలు |

BRAOU

## 3.10 సంప్రదింపు గ్రంథాలు


1. H. Dalton : Principles of Public Finance Ch. Ix

2. A.R. Prest : Public Finance



రచయిత. ఆచార్య. ఎస్. సుధాకర రావు.

SIMS & PR by Dr.B.S. Rao


BRAOU

# భాగం-4 : పన్నువిధించడానికి ప్రయోజన, సామర్థ్య సిద్ధాంతాలు

విషయక్రమం


4.0 లక్ష్యాలు

4.1 పరిచయం

4.2 పుట్టు పూర్వోత్తరాలు

4.3 పన్ను విధింపు ప్రయోజన సిద్ధాంతం, పునరుజ్జీవనం

4.3.1 లిండాల్ నమూనా

4.3.2 బోవెన్స్ నమూనా

4.3.3 సామ్యులసెన్ నమూనా

4.3.4 ప్రయోజన సిద్ధాంతంలోని ఉత్తమ అంశాలు,

4.3.4 ప్రయోజన సిద్ధాంతంలోని లోపాలు

4.4 పన్ను చెల్లింపు సామర్థ్య దృక్కోణం

4.4.1 పరాశ్రయ కారకాలు

4.4.1.1 ఆస్తి

4.4.1.2 వినియోగ వ్యయం

4.4.1.3 ఆదాయం

4.4.2 ఆత్మాశ్రయ కారకాలు

4.4.2.1 నిరపేక్ష త్యాగం

4.4.2.2 సమానుపాత త్యాగం

4.4.2.3 సమోపాంత త్యాగం

4.4.3 విమర్శ

4.5 బడ్జెట్ నిర్ణయం - సంక్షేమ ప్రణాళిక

4.6 సారాంశం

4.7 నమూనా పరీక్షా ప్రశ్నలు

4.8 పదకోశం

4.9 సంప్రదింపు గ్రంథాలు


BRAOU

## 4.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివితే మీరు;

- పన్నువిధింపు ప్రయోజన సిద్ధాంత పూర్వపరాలను తెలుసుకొంటారు.
- పన్ను విధింపు ప్రయోజన సిద్ధాంతంలో కాలక్రమేణా రూపొందిన వివిధ ఆర్థిక శాస్త్రవేత్తల నమూనాలను పరిశీలిస్తారు.
- ప్రయోజన సిద్ధాంతంలోగల సుగుణాలను లోపాలను తెలుసుకొంటారు.
- పన్ను చెల్లించే సామర్థ్యాన్ని నిర్ణయించే వివిధ కారకాలను తెలుసుకొంటారు.

## 4.1 పరిచయం

గత భాగములో మనం ప్రభుత్వ రాబడి, ఆధారాలను, పన్నుల, పన్నులుకాని రాబడులను పన్నుల సూత్రాలను చదివినారు. బడ్జెట్ కేటాయింపుల ద్వారా సామాజిక కోరికలను తీర్చడానికి పన్ను విత్తాన్ని ఏ విధంగా సమకూర్చుకోవాలో ప్రయోజన, సామర్థ్య సిద్ధాంతాల ద్వారా తెలుసుకోవచ్చు. ఈ రెండు సిద్ధాంతాలలో ప్రభుత్వ రాబడి, వ్యయ విధానాలు వేర్వేరుగా ఉన్నాయి. ప్రయోజన సిద్ధాంతం ద్వారా పన్ను చెల్లింపుదారుని, ప్రభుత్వ పాత్రలను తెలుసుకోవచ్చు. పన్ను చెల్లింపు సామర్థ్య సిద్ధాంతంలో ప్రభుత్వం పొందే రాబడిని ఎట్లా వ్యక్తుల మధ్య కేటాయించింది వివరించడమైంది.

పన్ను విధింపు ప్రయోజన సూత్రం పన్నుల పంపిణీ, స్థిరత్వం మొదలయిన సమస్యలను పరిష్కరించదు, కానీ పన్ను కేటాయింపు గురించి వివరిస్తుంది. అంటే ప్రభుత్వ సేవలు సమాజశ్రేయస్సు దృష్ట్యా వివిధ వ్యక్తులకు ఎలా కేటాయించాలని ఆలోచిస్తుంది. ఈ రెండింటిని సమన్వయం చేసేదే బడ్జెట్ విధానం. పన్ను విధింపు విధానం వివిధ వ్యక్తుల మధ్య భారం సమానంగా ఉండాలనే అంశంపై ఆధారపడి ఉంది.

B R A O U

## 4.2 పుట్టుపూర్వోత్తరాలు

17వ శతాబ్దంలో చాలామంది ఆర్థిక, రాజకీయశాస్త్రవేత్తలు ప్రయోజన సిద్ధాంతాన్ని ఆమోదించారు. ఆ కాలంలో ప్రతిపాదించిన సాంఘిక ఒప్పందం (Social Contract) సిద్ధాంతానికి, దీనిని పూర్వక సిద్ధాంతంగా భావించారు. హాబ్స్, లాక్, రూసో, గ్రేసియన్, పూడేన్, డార్ప్ మొదలగు వారు ఈ సిద్ధాంతాన్ని సమర్థించిన వారిలో ముఖ్యులు.

ప్రజలకు రక్షణ కల్పించడమే ప్రభుత్వం ముఖ్య ధర్మమనీ, పన్నులు రక్షణకై చెల్లించే ధర్మమనే భావన ఉండేది. ప్రభుత్వం ప్రజలకు సేవలను కూడా అందిస్తుంది. కాబట్టి ప్రజలు దానికి ప్రతిఫలంగా పరోక్షంగా పన్నులు చెల్లించాలి. ఇది నీతియుక్తమైన సహజ సిద్ధాంతమని గ్రోటియస్, పుపెండార్‌లు అంగీకరించారు.

18 వ శతాబ్దంలో 'సాంఘిక ఒప్పందం' సిద్ధాంతం స్థానంలో 'బెంథమ్' సిద్ధాంతం అమలులోకి వచ్చింది. ఇది అత్యధిక సంఖ్యాకులు, అత్యధిక సంతోషం అనే సూత్రం మీద ఆధారపడి ఉంది. 'బెంథమ్' సిద్ధాతం పంపిణీ, రక్షణ అనే ప్రమేయాల పైకాక 'సంతులిత తృప్తి' పై ఆధారపడి ఉంది.

అధికార పంపిణీ, ప్రాథమికంగా సాంఘిక అంగీకారం చట్టం ముందు అందరూ సమానులే. అందువల్ల అందరికీ ఒక ఓటు హక్కు ఉంటుంది. ప్రజలందరి సమ్మతిని తెలుపుతుంది. 17వ శతాబ్దంలో గ్రేసియస్, లాక్ సిద్ధాంతంలో వ్యక్తులందరు సంఘంగా ఏర్పడినారు. ఇక్కడ సంఘం అంగీకారం వ్యక్తులందరి అంగీకారానికి సమానం. దీనికి ప్రత్యామ్నయంగా ప్రభుత్వశాఖ మెజారిటీ నిర్ణయాల మీద అంగీకారం ఆమోదించడం జరుగుతుంది. కానీ ఆధునిక సంక్షేమ రాజ్యంలో ప్రజలందరి నిర్ణయం కాబట్టి మెజారిటీ లేనివారు సమస్యకు న్యాయం చేయవలసి ఉంటుంది.

సంప్రదాయ ప్రయోజన సిద్ధాంత వాదులు రక్షణను గురించి వాదించి సమానత్వ సూత్రం ప్రకారం పన్ను విధింపును కూడా సమర్ధించారు. 'రూసో' ప్రకారం గొప్ప రక్షణ లాభం కంటే మిననదని వాదించాడు. 'సిసిరెంజి' రక్షణ పెరుగుదల, ఆదాయం పెరుగుదల కన్న ఎక్కువగా ఉండాలని చెప్పారు. జె.యస్. మిల్, ప్రకారం రక్షణ ప్రకారం ప్రతి వ్యక్తి ప్రభుత్వానికి కొంత మొత్తాన్ని పన్ను రూపంతో తన ఇచ్ఛను బట్టి, గొప్పతనం ఆదాయం, ఎస్టేట్‌లను బట్టి కొంత సంపదను పన్నుగా చెల్లించాలి. 'స్మిత్' ప్రకారం చెల్లింపు సామర్థ్యం, ప్రయోజన సిద్ధాంతాలను రెండింటిని కలిపి పన్ను విధించాలని వివరించారు. ప్రతి ప్రభుత్వం కొంత డబ్బును ప్రజావసరాల దృష్ట్యా ఖర్చుచేస్తుంది. అందువల్ల ఈ ఖర్చును వ్యక్తి లాభాలపై పన్ను వేయటం ద్వారా ఏదో ఒక రూపంలో పన్నువేసి ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చాలి. కాబట్టి ప్రతివ్యక్తి తమతమ సామర్థ్యాలను బట్టి పన్నులు చెల్లించి ప్రభుత్వం నుంచి రక్షణ పొందవచ్చునని స్మిత్ తెలిపాడు.

ప్రయోజన సిద్ధాంతం 'ఆడమ్‌స్మిత్' తో ప్రారంభమై 'యిరిక్ లిండాల్' తో అంతమైంది. స్మిత్ ప్రభుత్వవ్యయం కన్న పన్నులను అధిక ప్రాధాన్యం ఇచ్చాడు. అతని అభిప్రాయంలో వ్యక్తి ప్రయోజనాన్ని కనుక్కోవడం కష్టం. ప్రభుత్వ సదుపాయాలను అంటే ఆరోగ్యం, విద్య, రైల్వే, రవాణా, కాలువలు నిర్మాణం మొదలగు వాటిని ప్రభుత్వం ప్రజలందరికి అందిస్తుంది. కాబట్టి ప్రతివ్యక్తి వారి ప్రయోజనాల ననుసరించి ప్రభుత్వానికి పన్నులు చెల్లించాలి.

## 4.3 పన్ను విధింపు ప్రయోజన సిద్ధాంతం, పునరుజ్జీవనం

BRAOU

ప్రయోజన సిద్ధాంతం 19వ శతాబ్దంలో నూతన పరిణామాన్ని పొందింది. ఆర్థిక కార్యకలాపాలలో మార్పు రావడం వల్ల మార్కెట్ విధానంలో కూడా మార్పు వచ్చింది. పన్నుల విధానంలో ప్రభుత్వం ప్రజలను కలిగిస్తున్న సేవాసౌకర్యాలకుగాను ప్రజలు ప్రభుత్వానికి ప్రత్యక్షంగా పన్ను చెల్లింపు చేయటం జరిగింది. పునరుజ్జీవనానికి ముందు, పన్నుల ప్రయోజన సిద్ధాంతం న్యాయం సూత్రంపై ఆధారపడింది. కానీ పునరుజ్జీవనం తరవాత ఈ సిద్ధాంతం పన్ను సమతౌల్య విధానాన్ననుసరించి సమర్ధించడం జరిగింది.

ఆధునిక యుగంలో ఇటలీ దేశానికి చెందిన పాంటేలియాన్, మజోలా, డివిటి-డి-మార్క్, ఆస్ట్రియాకు చెందిన స్యాక్స్, స్వీడన్ దేశానికి చెందిన నికోలస్ ప్రయోజన సిద్ధాంతంలోని మార్పును వివరించారు.

'పాంటిలియాన్' ప్రకారం బడ్జెట్ రెండువైపుల పన్నులు, ఖర్చుల సమాన ప్రాతిపదికపై నిర్ణయించాలి. సంఘంలోని వ్యక్తిగత సభ్యుల అవకాశాలకు అనుగుణంగా సామాజిక కోర్కెలుసంతృప్తి నివ్వాలి. ప్రజలు ప్రభుత్వానికి చెల్లించిన పన్నులు తిరిగి ప్రభుత్వ సేవలద్వారా పొందాలి.

'మజోలా' ప్రకారం సామాజిక కోరికల సంతృప్తిని అందరూ సమానంగా ఉపయోగించినపుడే ప్రభుత్వ సేవల ప్రత్యేకత నిలుస్తుందని, సామాజిక కోరికలను పొందే వ్యక్తి ఎంతోకొంత పన్ను చెల్లించాలి. ఇతని ప్రకారం ధర - ఉపాంత ప్రయోజనం సంతులిత తృప్తి.

'డేవిటి-డి-మార్క్' సిద్ధాంతం రెండు ప్రమేయాలపై ఆధారపడి ఉంది. ప్రభుత్వం, ప్రజల మధ్య సమన్వయం ఉండాలని తెలిపాడు.

i) సంఘంలోని మొత్తం సభ్యులు ప్రభుత్వ సేవలను వినియోగిస్తారు. కానీ వాటి డిమాండ్ వ్యక్తులను బట్టి వ్యత్యాసంగా ఉంటుంది.

ii) వ్యక్తి ఆదాయం ప్రభుత్వ సేవల కోసం అతని డిమాండ్‌కు సూచికగా తీసుకొని, ప్రతివ్యక్తి తన ఆదాయానికి సమానంగా ప్రభుత్వ సేవలను ఉపయోగిస్తాడని వారు భావిస్తే ఆర్థిక, రాజకీయ సమానత్వానికి దారి తీస్తుంది.

'స్టాక్స్' ప్రకారం కోరికలను వ్యక్తిగతమైనవి, సామూహికమైనవిగా వర్గీకరించవచ్చు. వ్యక్తిగతమైన కోరికలకు వ్యక్తిగత పన్నుల నుంచి, సామూహిక కోరికలను సమానుపాతమైన ఆదాయ పన్నుల ద్వారా పొంది, సమానత్వం తీసుకొని రావచ్చు. అతని ప్రకారం ధనికులైన వారు ఈ విధానాన్ని అనుసరిస్తే రాజకీయ సమదృష్టిని తీసుకుని రావచ్చు.

'నట్ విక్సెల్' అభిప్రాయంలో ప్రభుత్వం నుంచి లాభాలు పొందే వ్యక్తులు మాత్రమే పన్నులు చెల్లించాలి, పొందనివారు ఏ మాత్రం చెల్లించకూడదు. ఇతని అభిప్రాయంలో బడ్జెట్‌ను నిర్ణయించినప్పుడు అసంపూర్ణ నిర్ణయం, వ్యక్తిగత పన్ను చెల్లింపు విధానాన్ని ఖచ్చితంగా నిర్ణయించాలి. అయితే సరియైన పన్ను చెల్లింపులకు, సరియైన పన్నుల ఆదాయ పంపిణీ అవసరం. కానీ సాధారణ చెల్లింపులకు, సరియైన ఆదాయ పంపిణీ సరియైందికాదు. స్థూలంగా చెప్పాలంటే, ప్రభుత్వ ప్రణాళికా వ్యయ నిర్ణయం, ప్రజలకు సంతృప్తిని కలిగించేదిగా ఉండాలి. ప్రజలు ప్రభుత్వం నుంచి పొందిన సేవలకు అనుకూలంగా పన్నులను పురోగామిగా చెల్లించాలి.

వైయుక్తిక వినిమయ విధానం

ప్రయోజన సిద్ధాంతం మూడు ముఖ్యాంశాలపై ఆధారపడి ఉంది.

i) పన్ను ధరను నిర్ణయించాలి

ii) చెల్లించే పన్ను వినియోగదారుడు ప్రభుత్వ- ప్రయివేట్ సేవలద్వారా పొందినామనే తృప్తి ఉండాలి.

iii) పన్ను సర్దుబాటు చేయుటం

పై మూడు అంశాలననుసరించి, ప్రయోజన సిద్ధాంతాన్ని లిండాల్, బోవెన్స్, సామ్యూల్‌సన్ తమ తమ నమూనాలలో వివరించారు. ప్రతి సిద్ధాంతం వ్యక్తి పన్ను చెల్లింపు వ్యక్తి పొందే సేవలకు అనుగుణంగా చెల్లించవలెనని తెలుపుతుంది.

### 4.3.1 లిండాల్ నమూనా

లిండాల్ నమూనాలోని పన్నుల విధానానికి రెండు దృక్పధాలున్నాయి.

i) సాంఘీక - రాజకీయ సమస్య అంటే ఆదాయ సమ పంపిణీ విధానం

ii) విత్త సమస్య. ఇది సాంఘీక కోరికల తృప్తిని విశ్లేషించేది. ఈ సమస్య పరిష్కారానికి మూడు విధాలైన నిర్ణయాలను తీసుకోవాలి.

a) మొత్తం ప్రభుత్వ వ్యయం - పన్నుల మొత్తాన్ని నిర్ణయించడం

b) వివిధ సాంఘీక కోరికలను తీర్చి వస్తుసేవల ఉత్పత్తికి ప్రభుత్వ వ్యయాన్ని కేటాయించడం.

BRAOU

c) పన్నులను వివిధ వ్యక్తుల మధ్య కేటాయించడం

పై మూడు ప్రశ్నలకు సమాధానం తెలుసుకోవాలంటే లిండాల్ ప్రకారం నాలుగు ప్రమేయాలు అవసరం.

ప్రమేయాలు

i) సాంఘిక వస్తువు ఒకటి మాత్రమే.

ii) A, B అనే ఇద్దరు మాత్రమే పన్ను చెల్లింపుదారులు.

iii) A, B ల మధ్య ఆదాయం సమానంగా పంపిణీ అయింది.

iv) సాంఘిక వస్తు సప్లయ్‌లకు (మార్కెట్‌లో) అయిన ఖర్చును A, B అనే ఇద్దరు వ్యక్తుల మధ్య పంపిణీ చేయడమైంది.




పటం-4.1 లిండాల్ నమూనా

పటంలో OX అక్షం పై సాంఘిక వస్తువు, ఎడమవైపు OY అక్షంపైన A పంపిణి శాతం, Y అక్షంపై (కుడివైపున) B పంపిణీ శాతం చూపడం జరిగింది.

$a^1$ రేఖ = A యొక్క డిమాండ్ రేఖ

$b^1$ రేఖ = B యొక్క డిమాండ్ రేఖ

పై రెండు రేఖలు (A, B) లు సాంఘిక వస్తూత్పత్తి కోసం పన్ను చెల్లించే విధానాన్ని తెలియజేస్తాయి.

N వద్ద 'A' అనే వ్యక్తి పన్ను చెల్లింపు ON వస్తూత్పత్తి కోసం రూ. 100, B అనే పన్ను చెల్లింపు దారు రూ. 85 చెలించడాన్ని గమనించవచ్చు. అసలు వస్తూత్పత్తికి అయిన ఖర్చు రూ. 100 మాత్రమే. కానీ A, B లు చెల్లించిన మొత్తం 100+85=185 రూ. అంటే ఉత్పత్తికయ్యే ఖర్చు కంటే ఎక్కువ పంపిణీ చేయడమైంది. కానీ ఇది అభిలషణీయమైన పంపిణీకాదు.

$N_1$ వద్ద A రూ. 70, B రూ. 65 చెల్లించడానికి ఇష్టపడుతున్నారు. అంటే A+B= రూ 70+65 = 135. ఇక్కడ కూడా ఉత్పత్తికయ్యే ఖర్చుకన్న పంపిణీ అధికంగా ఉంది.

$N_2$ వద్ద A రూ. 20, B రూ. 15 వరకు మాత్రమే పంపిణీ జరిగింది. AB పంపిణీ రూ 20+15=35 ఇక్కడ ఉత్పత్తి ఖర్చు (రూ. 100) కంటే తక్కువ (రూ. 35) పంపిణీ జరుగుతుంది. కాబట్టి ఇది కూడా సరియైన పంపిణీ కాదు.

కానీ OE ఉత్పత్తి వద్ద A రూ. 50, B రూ. 50 సమానంగా చెల్లించడానికి ఇష్టపడుతున్నారు. ఇక్కడ aa రేఖ, bb రేఖ ఒక దానికొకటి ఖండించుకొన్నాయి. దీనిని పటంలో 'C' బిందువు వద్ద చూపించాం. A, B ల మధ్య పన్ను సమానంగా పంపిణీ అయింది. అందువల్ల OE సమాన ఉత్పత్తిని తెలియ చేస్తుంది.

దీని ద్వారా తెలియజేసేదేమంటే వస్తూత్పత్తిలో B కొద్ది భాగాన్ని చెల్లించడానికి ఇష్టపడితే, A మొత్తం ఖర్చులో ఎక్కువ భాగాన్ని భరించవలసి ఉంటుంది. కాబట్టి ABలు వస్తూత్పత్తికయ్యే ఖర్చుకు సరిపోయినంత పన్ను రూపంలో చెల్లించాలి.

AB లు చెల్లించడానికి ఇష్టపడిన మొత్తం, ఉత్పత్తి ఖర్చు కన్న ఎక్కువగా ఉంటే ఉత్పత్తి పెరుగుతుంది, తక్కువగా ఉంటే ఉత్పత్తి ఖర్చు తగ్గుతుంది. సమానమైన వస్తూత్పత్తి ఖర్చు సమతౌల్యస్థితిలో ఉంటుంది. కాబట్టి, 'లిండాల్' నమూనా AB అనే ఇద్దరు వ్యక్తులు వినియోగించే సాంఘీక వస్తువు, A, B ల పన్నుల భాగాలను (వాటాలను) ఒకేసారి తెలుపుతుంది.

BRAOU

**లిండాల్ నమూనా విలువ నిర్ధారణ:** పాక్షికంగా 'లిండాల్' నమూనాను అంగీకరిస్తే, సాంఘీక వస్తువు డిమాండ్‌ను A, B వ్యక్తుల మధ్య వేరువేరుగా ఉన్నట్లు పై పటం ద్వారా తెలుసుకున్నాం. చివరికి A, B లు కలిసి సమతౌల్య ఉత్పత్తిని OE వద్ద చేశారని ప్రమేయాల ద్వార నిర్ధారించడమైంది.

**లిండాల్ నమూనాపై మస్‌గ్రేవ్ విమర్శ**

i) లిండాల్ నమూనాలో ఇద్దరు చెల్లింపుదారుల కన్న ఎక్కువ మంది చెల్లింపుదారులు ఉంటే, పన్నులు ఏ విధంగా చెలించు జరుగుతుంది అనే విషయాన్ని వివరించలేదు.

ii) లిండాల్ నమూనాలో సాంఘీక వస్తువు ఉత్పత్తి, ఉత్పత్తి విలువలో వచ్చే మార్పులను వివరించలేదు.

iii) వివిధ వ్యక్తులు తమ నిజ అభిష్టాలను తెలుపుతారని ఊహించడమే కానీ వారి అభిష్టాలకు తెలియజేయనవసరం లేదు. అలా చేయడం వల్ల పన్ను తక్కువగానీ లేదా పన్ను చెల్లించకుండా ఉండడం కానీ జరుగుతుంది.

iv) లిండాల్ సిద్ధాంతం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమైంది.

ఈ లిండాల్ సిద్ధాంతం, పాక్షిక సిద్ధాంతమంటారు. అతను సాంఘీక వస్తువుల ఉత్పత్తిని గురించి వివరించాడు. కానీ ప్రయివేట్ వస్తూత్పత్తిని లెక్కలోకి తీసుకోలేదు. లిండాల్ స్థిరమైన కాలాన్ని తీసుకున్నాడు, కానీ పెరుగుతున్న లేదా తగ్గుతున్న కాల పరిమితులను గురించి వివరించలేదు. అంతేకాక ఇద్దరు వ్యక్తుల ఆదాయ పంపిణీ విధానం ఆదర్శవంతంగా లేదు. కాబట్టి లిండాల్ సిద్ధాంతం పాక్షిక సిద్ధాంతం మాత్రమే.

## 4.3.2 బోవెన్స్ నమూనా

బోవెన్స్ నమూనా కొన్ని ముఖ్యమైన ప్రమేయాలపై ఆధారపడి ఉంది. ముఖ్యంగా 1) లిండాల్ సాంఘీక వస్తువును మాత్రమే తీసుకొన్నాడు, కానీ బోవెన్స్ సాంఘీక వస్తువుతోపాటు ప్రయివేట్ వస్తూత్పత్తి గురించి కూడా వివరించాడు. 2) లిండాల్ స్థిరమైన ధర విధానం గురించి వివరించగా, బోవెన్స్ పెరుగుతున్న ధర విధానాన్ని వివరించాడు. ఈ రెండు ప్రమేయాల ఆధారంగా కింది పటం ద్వారా బోవెన్స్ నమూనాను వివరించవచ్చు.




పటం - 4.2

OY = దేశంలోని మొత్తం డిమాండ్

OX = దేశంలోని సప్లయ్, డిమాండ్ సేవలు

Da = 'A' డిమాండ్

Db = 'B' డిమాండ్

Dt = 'A' 'B'ల మొత్తం డిమాండ్

Op = OX సమాంతర రేఖ ధరను సూచిస్తుంది.

ON బిందువు వద్ద ఆర్థిక వ్యవస్థలో వస్తూత్పత్తి జరిగితే 'A' తన వాటా కింద రూ. 60, B తన వాటా కింద రూ. 80 పంపిణీ చేస్తే, A, B లు కలిసి (60 + 80) = రూ. 140 లను పంపిణీ చేస్తారు. కానీ నిర్ణయించిన ధర రూ. 100 అయితే A, Bల పంపిణీ రూ. 140. కాబట్టి A, B ల పంపిణీ 40 అంటే ఉత్పత్తి కన్న ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తుంది.

OP వద్ద A తన వాటాగా రూ. 30 B తన వాటాగా రూ. 40 భరించినచో, A, B లు కలిసి రూ. 70 మాత్రమే తమ వాటాగా సప్లయ్ చేస్తే ఉత్పత్తి ప్రతిఫలం ఆర్థిక వ్యవస్థలో క్షీణిస్తున్నట్లు చెప్పవచ్చు.

OM వద్ద A తన వాటాగా రూ. 40, B రూ. 60 గా సమర్పిస్తే ఆర్థికవ్యవస్థకు రూ. 100 ను A, B లు పంపిణీ చేయగలిగారు. AB లు మొత్తం పంపిణీ చేసిన వాటా ధరకు సమానంగా ఉంది. కాబట్టి ఉత్పత్తి సమప్రతిఫలాన్ని సూచిస్తుంది.

బోవెన్స్ మూడు పరిస్థితుల (పెరుగుతున్న, తగ్గుతున్న, సమ ప్రతిఫలాలను) గురించి వివరించాడు. పటం 4.3 ద్వార వీటిని అర్థం చేసుకుందాం.

పటంలో తెలిపిన ప్రకారం A, B అనే వ్యక్తులు సాంఘిక వస్తువుల కోసం మొత్తం Dt డిమాండ్‌ను చేస్తున్నారు. ss రేఖ ఆర్థికవ్యవస్థలో వస్తు సప్లయ్‌ను సూచిస్తుంది.




పటం - 4.3

OX అక్షం సాంఘిక, ప్రైవేట్ వస్తువు.

OY A, B ల మొత్తం డిమాండ్, పన్ను చెల్లింపులలో వారి వాటాలు. aa రేఖ A వ్యక్తి సాంఘీకవస్తువు డిమాండ్.

bb రేఖ B ల మొత్తం డిమాండ్, పన్ను చెల్లింపులలో వారి వాటాలు. aa రేఖ A వ్యక్తి సాంఘీకవస్తువు డిమాండ్.

Dt రేఖ A,B వ్యక్తుల మొత్తం డిమాండ్

ss రేఖ A, B లకు ఆర్థిక వ్యవస్థలో ఉన్న వస్తూత్పత్తి, సప్లయ్ పెరుగుతున్న ధర విధానం, A వ్యక్తి OECF ను పంపిణీ చేయగా, B వ్యక్తి OGDE ను పంపిణీ చేశాడు.

వస్తూత్పత్తి, పెరుగుతున్న వ్యయాన్ని బట్టి మారుతున్నట్టు గుర్తించవచ్చు. మొత్తం డిమాండ్ మొత్తం సప్లయ్ 'B' అనే బిందువు వద్ద సమానం. ox మొత్తం జాతీయాదాయాన్ని సూచిస్తుంది. B బిందువు నుంచి OX అక్షానికి రేఖను నిలువుగా గుర్తించిన OE వరకు, జాతీయాదాయం సాంఘీక వస్తువు Ex వరకు ప్రయివేట్ వ్యక్తి ఆదాయాన్ని గుర్తించవచ్చు. A, Bల పన్నుల భాగాలను సాంఘీక వస్తువులనుంచి పొందిన ప్రయోజనం విలువలను ఆధారంగా తీసుకుని నిర్ణయిస్తారు. A అనే వ్యక్తి FCEOను, B అనే వ్యక్తి GDEO మొత్తాన్ని A, Bలు ప్రభుత్వానికి చెల్లించడానికి ఇష్టపడిన పన్నుగా చెప్పవచ్చు.

**ముగింపు:** బోవెన్స్ నమూనా లిండల్ నమూనా కన్న మెరుగైంది.

i) లిండాల్ సాంఘీక వస్తూత్పత్తిని మాత్రమే లెక్కించాడు. కానీ బోవెన్స్ ప్రయివేట్ వస్తూత్పత్తిని కూడా లెక్కలోకి తీసుకున్నాడు.

ii) లిండాల్ స్థిర ధరల విధానాన్ని లెక్కలోకి తీసుకోగా, బోవెన్స్ పెరుగుతున్న ధరల విధానాన్ని కూడా పటం ద్వారా వివరించాడు. గుర్తించడానికి వీలున్న సిద్ధాంతం. అందువల్ల అతని పద్ధతిని 'మస్‌గ్రేవ్' చాల మెచ్చుకొన్నాడు.

## 3.3.2 సామ్యూల్‌సన్ నమూనా

సామ్యెల్‌సన్ నమూనా ప్రభుత్వ వ్యయ సిద్ధాంతంపై పన్నులను సమానంగా పంచటంలో ఉన్న సమస్యలను తెలిపాడు. వీటిని తెలుసుకోటానికి అతను కొన్ని ప్రమేయాలను చేశాడు.

ప్రమేయాలు

1. A, B అనే ఇద్దరు పన్ను చెల్లింపు దారులు.
2. వీరు తెలిసిన వస్తువులను ఎంపిక చేస్తారు. కింది పటం ద్వారా అతను తెలిపిన నమూనాను అర్థం చేసుకుందాం.



Dr. BRAOU LIBRARY Acc. No: 115051 Class No: 330 ART




పటం - 4.4

పటం 'అ' లో OX అక్షంపై A, B ల మొత్తం ప్రయివేట్ వస్తువుల వినియోగాన్ని సూచించడం జరిగింది. OY అక్షంపై A, B ల మొత్తం సాంఘీక వస్తువుల వినియోగం తెలుపడమైంది.

EF రేఖ మార్పులను తెలియజేస్తుంది. అంటే సాంఘీక ప్రయివేట్ వస్తువుల ఉత్పత్తుల కలయికలను తెలియచేస్తుంది. ఈ కలయిక ఇద్దరి అవకాశాలు, వారిమధ్య ఆదాయం పంపిణీ పై ఆధారపడి ఉంటుంది. A వ్యక్తి ప్రయివేట్ వస్తువులు OC కు సమానం, B ఆదాయం OD కు సమానం. OC + OD = మొత్తం ఆదాయం OD కి సమానం.

పటం 'B' లో A అనే వ్యక్తి సాంఘిక వస్తువు వినియోగాన్ని Y అక్షంపై, ప్రయివేట్ వస్తు వినియోగం X అక్షంపైన కొలిచినపుడు, A ఆదాయం ప్రయివేట్ వస్తు వినియోగంలో 'OC' కు సమానం. 'A' వ్యక్తి IC రేఖపై ఉంటే సాంఘీక వస్తువు వినియోగం కోసం ఏ ప్రయత్నం చేయడానికి వీలులేదు. B సాంఘీక వస్తు వినియోగం A వినియోగానికి సమానంగా ఉంటుంది. పటం 'C' లో B వ్యక్తి ప్రయివేట్ వస్తు వినియోగం = A అనే వ్యక్తి ప్రయివేట్ వస్తు వినియోగం. DM వద్ద B వ్యక్తి సాంఘీక, ప్రయివేట్ వస్తువుల వినియోగాన్ని తెలియజేస్తుంది.

పటం 'A' లో OE మొత్తం ప్రయివేట్ వస్తూత్పత్తి, A వ్యక్తి OC ను, B వ్యక్తి OCను పొందుతారు. పటం 'B' లో A వ్యక్తి V వద్ద, పటం 'C' లో B వ్యక్తి W వద్ద ఉంటే OG సాంఘీక వస్తువును ఇద్దరు పొందుతారు. మొత్తం ప్రయివేట్ వస్తూత్పత్తిలో A కు OE నుంచి OS వరకు, OK ను B పొందుతాడు. ఇదే పద్ధతి ప్రతిస్థాయి వద్ద పాటిస్తే OM మార్గాన్ని పొందవచ్చు.

పటంలో 'C' లో DM అనే ఉదాసీన వక్రరేఖ $I_2$, W వద్ద స్పర్శిస్తుంది. ఇక్కడ OK ప్రయివేట్ వస్తువును ఉంచుకొని KD ప్రయివేట్ వస్తువును, OG సాంఘీక వస్తువును పొందడానికి ఇవ్వడం జరుగుతుంది.

ఇదే విధంగా పటం 'A' లో A అనే వ్యక్తి V వద్ద OS ప్రయివేట్ వస్తువును వినియోగానికి ఉంచుకొని OG వస్తువును పొందడానికి SC ప్రయివేట్ వస్తువును ఇస్తాడు. A వ్యక్తి పరిస్థితి సాంఘిక వస్తువు లేని సమయంలో ఎలా ఉంటుందో అలాగే ఉంది. కానీ B పరిస్థితి మెరుగుపడింది. అంటే ID నుండి $I_2$ లు వరకు మార్పు జరిగింది.

ఒకవేళ CN మార్గం ద్వారా 'A' వ్యక్తి పయనించినగానీ, B వ్యక్తి ID పైననే ఉంటాడు. ఇప్పుడు 'A' వ్యక్తి OJ సాంఘీక వస్తువును పొందడానికి QC ప్రయివేట వస్తువును ఇస్తాడు. 'B' అనే వ్యక్తి T వద్ద ఉండి, OJ సాంఘీక వస్తువును పొందడానికి RD ప్రయివేట్ వస్తువును ఇస్తాడు. 'B' వ్యక్తి పరిస్థితి అదేవిధంగా ఉంటుంది. 'A' వ్యక్తి ఉదాసీన వక్రరేఖ మారుతుంది. అతని పరిస్థితిలో అభివృద్ధి కనబడుతుంది.

'A' అనే వ్యక్తి $I_2$ ఉదాసీన వక్రరేఖ వద్ద (P బిందువు వద్ద) OQ ప్రయివేట్ వస్తువును పొంది ఎక్కువ సంతృప్తి పొందుతాడు. B అనే వ్యక్తి ఉదాసీన వక్రరేఖ $I_2$ (W బిందువు వద్ద) OG సాంఘీక వస్తువులను A నుంచి పొంది ఎక్కువ తృప్తి పొందుతాడు.



BRAOU

పటం 4.5

పై పటం 4.5 లో A వ్యక్తి సాంఘీక వస్తు వినియోగం చేస్తున్నప్పుడు Ic బిందువు వద్ద ప్రయివేట్ వస్తువులను వినియోగిస్తాడు. అదే విధంగా 'B' అనే వ్యక్తి ID బిందువు వద్ద సాంఘీక

వస్తువులను వినియోగిస్తాడు. అంటే A, B ల వ్యక్తుల శ్రేయస్సు చాలా తక్కువగా ఉంది. శ్రేయస్సు తక్కువగా ఉన్న విషయాన్ని 'Z' అనే బిందువు వద్ద తెలుసుకోవచ్చు.

ఒకవేళ ప్రభుత్వం A వ్యక్తి స్థితిలో ఎలాంటి మార్పు చేయకుండా B అనే వ్యక్తికి మాత్రమే ప్రభుత్వ సేవలు అందిస్తే 'B' అనే వ్యక్తి శ్రేయస్సు పెరుగుతుంది. అంటే $I_2w$ వద్ద గల విషయాన్ని Y బిందువు వల్ల తెలుసుకోవచ్చు. అదే విధంగా 'B' వ్యక్తిని స్థిరంగా ఉంచి, అ అనే వ్యక్తికి ప్రభుత్వం తమ సేవలను అందించినట్లయితే A వ్యక్తి, 'X' అనే బిందువు వద్ద ఉంటారు. ($I_2p$), తద్వారా A శ్రేయస్సు పెరుగుతుంది. ZYX ఉన్న స్థలాన్ని గమనించిన A Cx వద్ద), B Cy బిందువువద్దః తృప్తి పొందుతారు. Z బిందువు వద్ద ప్రభుత్వం ఎవ్వరికి తమ సేవలను అందించలేదు. Y నుంచి X బిందువుకు మారితే, A వ్యక్తి శ్రేయస్సు పెరుగుతుంది. X నుంచి Y బిందువుకు మారితే, B వ్యక్తి శ్రేయస్సు పెరుగుతుంది. ఈ విధంగా A వ్యక్తి B వ్యక్తి శ్రేయస్సు పెరుగుతుంది. ఈ విధంగా A వ్యక్తి B కోసం, B వ్యక్తి A కోసం కొంత శ్రేయస్సును వదులుకున్నారని తెలుసుకున్నాం. ఒకవేళ అందరూ వినియోగదారులు వారివారి అవకాశాలను వదులు కున్నారంటే పారిటో సంతులిత విధానానికి మించిన సిద్ధాంతం లేదు. కానీ వాస్తవానికి వినియోగదారులు అందరూ ఒకే స్థితిలో వున్నారు. కాబట్టి, ఏ ఒక్క వినియోగదారు తమ అవకాశాలను వదులుకోవడానికి ఇష్టపడరు, కాబట్టి పారిటో సిద్ధాంతం వర్తించదు.

### 4.3.4 ప్రయోజన సిద్ధాంతంలోని ఉత్తమాంశాలు

1. ఈ సిద్ధాంతం చెల్లింపు సామర్థ్యం సిద్ధాంతం కన్న మెరుగైంది. చెల్లింపు సామర్థ్య సిద్ధాంతంలో సంపాదించిన సంపదపై పన్ను చెల్లింపు ఉంటుంది. కానీ ఈ సిద్ధాంతంలో సామాజిక వస్తు ప్రయోజనం పొందటంవల్ల పన్ను చెల్లించవలసి ఉంటుంది.

2. ప్రభుత్వం అందించే కొన్ని వస్తువులకు, సేవలకు ధర చెల్లించడంలో ఈ సిద్ధాంతం సహాయ పడుతుంది. ఉదా. విద్యుచ్ఛక్తి, రవాణా సౌకర్యాలలో ప్రజలు పొందే లాభాన్ని సులభంగా లెక్కకట్టవచ్చు.

3. ప్రభుత్వం ఉత్పత్తి చేసిన వస్తువులకు ధరల నిర్ణయంలో ఈ సిద్ధాంతాన్ని ఉపయోగించవచ్చు.

4. స్థానిక ప్రభుత్వంలో కూడా ఈ సిద్ధాంతాన్ని బట్టి ఆస్తి పన్నులను వేయవచ్చు.

### 4.3.5 ప్రయోజన సిద్ధాంతంలోని లోపాలు

1. ప్రయోజనాలను వ్యక్తుల నుంచి విడదీయలేం. అంతేకాక వ్యక్తిగత ప్రయోజనాలను లెక్కించడం చాలా కష్టం. అందువల్ల వ్యక్తులు పొందిన ప్రయోజనాల అనుపాతంలో పన్నులను వసూలు చేయడం సాధ్యంకాదు.

2. పన్నుల భారం ధనికుల కంటే పేదలపై అధికంగా ఉంటుంది. ఎందుకంటే ప్రభుత్వ ఆదాయంలో ఎక్కువ భాగం పేద ప్రజల ప్రయోజనానికే ఉపయోగపడుతుంది. కాబట్టి ప్రయోజనాల అనుపాతంలో పన్నులు చెల్లించవలెననడం తిరోగామి పన్ను విధానానికి దారితీ స్తుంది.

BRAOU

3. పన్ను చెల్లించేవారికి, ప్రభుత్వానికి మధ్య సమాన ప్రతిఫలన ఉండాలనడం తీవ్ర విమర్శకు గురైంది. సాంప్రదాయ రచయితలు పన్ను చెల్లింపుదారులకు, ప్రభుత్వానికి మధ్యగల సంబంధం ప్రయివేట్ కోర్కెలను తీర్చుకోవడంలో సమానంగా భావించి పన్నులను ధరతో సమానంగా పరిగణించారు. ఆధునిక కాలంలో ప్రభుత్వం కల్పిస్తున్న కొన్ని సేవల మొత్తం సమాజ సంక్షేమానికి నిర్దేశించినవే. వ్యక్తి సంక్షేమానికి సంబంధించినవి కావు.

4. డబ్బు చెల్లించకుండానే కొన్ని సేవా సౌకర్యాలు లభించినపుడు, ఆ సేవా సౌకర్యాల వల్ల తమకు కలిగే ప్రయోజనాన్ని తెలియజేసి, దానికి అనుగుణంగా పన్నులు చెల్లించడానికి సిద్ధపడే వ్యక్తులు చాలా తక్కువగా ఉంటారు. కాబట్టి ఈ సిద్ధాంతం అమలు పర్చడం చాలా కష్టం.

5. ప్రభుత్వ సేవల వలన ప్రతివ్యక్తికి ఎంత లాభం చేకూరుతుందో నిర్ధారణ చేయడం సులభంకాదు.

6. ప్రభుత్వ రంగంలో ప్రయివేట్ రంగం వ్యాపార సూత్రాన్ని అమలు పర్చడం సాధ్యంకాదు, ఎందుకంటే ప్రయివేట్ రంగం చేపట్టిన పనులు లాభాన్ని ఆశిస్తే, ప్రభుత్వ రంగం ప్రజల శ్రేయస్సు గురించి ఆలోచిస్తుంది.

7. ప్రభుత్వ కార్యకలాపాలను, వాటి వల్ల కలిగే ప్రయోజనాలను వ్యక్తులకు ఏ విధంగా కేటాయించాలన్నది ముఖ్య సమస్య. జే. యస్. మిల్ ప్రకారం పన్ను సమాన ప్రతిఫల సూత్రంగా పాటించాలి. అంటే ఎక్కువ లాభాలు పొందినవారు ఎక్కువ పన్నులు చెల్లించాలి. పన్నులు కూడా ధరప వంటివే కాబట్టి పన్నులు పేద ప్రజలు ఎక్కువగా చెల్లించవలసి వస్తుంది. ఎందువల్లనంటే పేద ప్రజలే ప్రభుత్వం నుంచి ఎక్కువ ప్రయోజనాన్ని పొందుతారు.

ముగింపు

పన్ను విధింపుకు, ప్రభుత్వ వ్యయంతో ముడిపెట్టి ఒకే సమయంలో ఆలోచించేటట్లు చేయడం ఈ సిద్ధాంతంలోని సుగుణం. ఈ సిద్ధాంతాన్ని ఒప్పుకున్నట్లయితే, దేశంలోని ఆదాయ పంపిణీను మార్చడానికి వీలుండదు. ఆదాయ స్థిరీకరణకు సంబంధించిన సమస్యను ఈ సిద్ధాంతం పరిష్కరించలేదు. కానీ వనరుల కేటాయింపు, ప్రభుత్వ సేవల ఎన్నికల్లో ప్రజల అభిరుచులపై, ఇష్టానిష్టాలపై ఆధారపడి ఉండవలెనని చెప్పడం ఈ సిద్ధాంతం గొప్పతనం.

సాధ్యమైనంతవరకు ఈ సిద్ధాంతం ఆధారంగా వ్యక్తులు పొందే లాభాన్ని అనుసరించి పన్నులు విధించవలెనని ఇది సాధ్యం కానట్లయితే అడమ్‌స్మిత్ చెప్పినట్లు ఆర్థిక సామర్థ్యాన్ని అనుసరించి పన్నులు విధించాలి. దేశ స్థాయిలో గానీ, స్థానికంగాగానీ, వివిధ ప్రజల ప్రయోజనాల కోసం ప్రభుత్వ సేవలను సరఫరా చేసినపుడు ప్రయోజన సిద్ధాంతం ఆధారంగా ఆధునిక ప్రభుత్వాలు పన్నులు విధిస్తాయి.

## 4.4 పన్ను చెల్లింపు సామర్థ్య దృక్కోణం

పన్ను విధించటానికి సామర్థ్య సిద్ధాంతాన్ని సాపేక్షంగా అనేకులు అంగీకరిస్తారు. ఈ సిద్ధాంతం ముఖ్యోద్దేశం ప్రతివ్యక్తి తన సామర్థ్యాన్ని బట్టి దేశఅవసరాలకు సొమ్మును సమానుపాతంలో చెల్లిం

BRAOU

చవలసి ఉంటుంది. అయితే ఒక్కొక్క వ్యక్తి ఎంత సొమ్మును పన్ను రూపంలో చెల్లించాలన్నది ఒక సమస్య. అంతేకాక ప్రభుత్వం పన్ను విధింపు వల్ల కలిగే భారాన్ని వ్యక్తుల మధ్య ఏవిధంగా పంపిణీ చేయవలెననేది మరొక సమస్య. కాబట్టి పన్నుల విధింపు న్యాయంగా, నిష్పాక్షికంగా ఉన్నప్పుడే పన్నుల సేకరణ సులభంగా, శాంతియుతంగా జరుగుతుంది.

సామర్థ్య సంబంధిత పన్ను చెల్లింపు సిద్ధాంతం ప్రయోజన సిద్ధాంతంకన్న పురాతనమైంది. 'విలియం పెట్టి', 'ఆడమ్‌స్మిత్' లు పన్ను చెల్లింపు సూత్రాన్ని వివరించారు. కానీ దీనిలో ప్రయోజన సూత్రం కూడా ఇమిడి ఉంది. జే. యస్. మిల్ పన్ను చెల్లింపు సూత్రాన్ని సమర్థించింది. కానీ ప్రయోజన సిద్ధాంతంలోని కాంట్రాక్టు రక్షణ విధానాలను విమర్శించాడు. మిల్ ప్రకారం పేద ప్రజలకు రక్షణ అధికంగా ఉండాలని పేర్కొన్నాడు. అంతేకాకుండా సాంప్రదాయవాదులు పన్నుల సిద్ధాంతాలన్ని ఆర్థిక సంక్షేమాల దృష్టితో వివరించాడు. పన్ను చెల్లింపు సామర్థ్య సిద్ధాంతం వాస్తవిక ఆదాయాన్ని, పన్నుల భారాన్ని పంపిణీని, న్యాయంగా చేసే సిద్ధాంతంగా రూపొందించబడివుంది. పన్ను విధానానికి సంబంధించిన చర్యలన్నింటిలో పన్ను చెల్లింపు సామర్థ్యం అనే భావన ప్రాధాన్యం వహించింది. పన్నుల స్థాయి ప్రజల చెల్లింపు సామర్థ్యానికి చేరుకున్న తరవాత అదనపు పన్నులను విధించడానికి లేదా పన్నుల రేటును పెంచడానికి సాధ్యపడదు. ప్రభుత్వం అభివృద్ధి పథకాలను కొనసాగించడానికి పన్నుల ద్వారా అధనపు ద్రవ్య వనరులను సమీకరించదలచినపుడు ప్రజలు పన్ను చెల్లించే శక్తిని దృష్టిలో ఉంచుకోవాలి. పన్ను విధింపు ప్రజల సామర్థ్యపు పరిమితిలో ఉంటూ వారికి తగిన ప్రోత్సాహాన్ని కల్పించాలి.

సామర్థ్య ఆధారిత పన్ను చెల్లింపు సూత్రం రెండు కారకాలపై ఆధారపడి ఉంది. a) పరాశ్రయ కారకాలు b) ఆత్మాశ్రయ కారకాలు.

BRAOU

### 4.4.1 పరాశ్రయ కారకాలు

పరాశ్రయ కారకాల సూచికలలో ఆస్తి, ప్రభుత్వ వినియోగ వ్యయం, ఆదాయాలను పేర్కొనవచ్చును.

#### 4.4.1.1. ఆస్తి

సామర్థ్య సూత్రం కంటే ముందున్న పన్ను సిద్ధాంతాల ఆధారంగా వ్యక్తి ఆస్తిపై పన్ను విధించడానికి సమర్థించారు. కానీ వ్యక్తిగత ఆదాయం మీద పన్ను విధించకూడదని పేర్కొన్నారు. అయితే ఆస్తి అనేది వ్యక్తి ప్రాథమిక ఆదాయంకాదు. ఆస్తి ద్వితీయ ఆదాయం మాత్రమే ఎందుకంటే;

a) అన్ని రకాల ఆస్తులు వ్యక్తికి ఒకే విధమైన ఆదాయాన్న సమకూర్చవు.

b) ఆస్తి స్వయంగా ఆదాయాన్ని సమకూర్చలేదు.

c) స్థలాన్ని బట్టి, ఆస్తి సహజత్వాన్ని బట్టి వాటి విలువలో తేడాలు ఉంటాయి. ఉదాహరణకు గ్రామంలోని ఇంటి విలువ పట్టణంలో ఉన్న ఇంటి విలువలకు తేడాలుంటాయి.

పై కారణాలవల్ల పన్ను విధింపుకు ఆస్తి మూలమైనది కాదు. అందువల్ల ఆస్తిపన్ను చెల్లింపు ద్వితీయ శ్రేణికి చెందింది. అంటే ఒక ఆస్తి నికర ఆస్తి విలువను చెప్పలేవు. ఆస్తిపన్ను చెల్లింపు సామర్థ్యం, వ్యక్తి సేవలకన్న ఎక్కువగా చూపిస్తుంది. అంతేకాకుండా ఆస్తిమీద పన్ను వేయడం వల్ల వ్యక్తి పొదుపు, పెట్టుబడి తగ్గి మూలధన సంచయనంరేటు తగ్గుతుంది. అందువల్ల పన్ను చెల్లింపులో ఆస్తి ఒక ఆయుధ సాధనం మాత్రమే, అర్థిక స్వరూపం కాదు.

**4.4.1.2. వినియోగ వ్యయం**

వినియోగ వ్యయంపై పన్ను వ్యక్తి కుటుంబ పరిమాణం పై ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు కు కుటుంబమున్న వ్యక్తి కున్న, పెళ్ళికాని వ్యక్తికి పన్ను చెల్లింపు సామర్థ్యం ఎక్కువగా ఉంటుంది కారమమేమంటే వినియోగవ్యయం తక్కువని "పిషర్" 'జే. యస్. మిల్', పిగూ, నికోలస్ కాల్డర్ మొదలగువారు భావించారు. పేద ప్రజల వినియోగ ప్రవృత్తి ధనికుల కన్న అధికంగా ఉన్నప్పటికి ధనికుల విలాసవస్తువులను అధికంగా వినియోగిస్తారు. కాబట్టి పన్ను ధనికులపై అధికంగా విధించాలి.

**4.4.1.3. ఆదాయం**

పన్ను చెల్లింపు సామర్థ్యం వ్యక్తి ఆదాయం ద్వారా కొలవవచ్చు. ఆదాయం రెండు విధాలు : (1) ప్రత్యక్ష ఆదాయం (2) పరోక్ష ఆదాయం. ప్రత్యక్ష ఆదాయం అంటే వ్యక్తి జీతభత్యములపై పన్ను తక్కువ రేటులో విధించడం మంచిది. కానీ పరోక్ష ఆదాయాలపై ఉదా. భవనాలపై బాటకం, బహుమతులు, వారసత్వంగా లభించిన ధనం లేదా అనుకొనని రీతిగా వచ్చిన గాలివాటా లాభాలపై పన్ను పురోగామిగా లేదా ఎక్కువ రేటుతో పన్ను విధింపు మేలైంది.

B.R.A.O.U

## 4.4.2 ఆత్మాశ్రయ కారక పన్నులు

ఆత్మాశ్రయ కారక పన్నులు అంటే వ్యక్తి మనస్తత్వాన్ని బట్టి, మనోవాంఛ ననుసరించి పన్ను చెల్లించడం లేదా కొంత ఆదాయాన్ని పన్ను రూపంలో త్యాగం చేయటం. త్యాగం అంటే పన్ను చెల్లించడానికి పూర్వం అనుభవించే తృప్తిని, పన్ను చెల్లించిన తర్వాత ఉండే తృప్తికి మధ్యగల తేడా, త్యాగాన్ని రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. 1) సమానత్వ త్యాగం 2) సంక్షేమ పరమైన త్యాగం.

సమానత్వ త్యాగం అంటే ఒక వ్యక్తి త్యాగానికి, మరొక వ్యక్తి త్యాగానికి సమానంగా ఉండాలి. లేదా ఇద్దరి మధ్య త్యాగాలు సమానంగా ఉండాలి. ప్రజాసంక్షేమాన్ని దృష్టిలో త్యాగం సమోపాంత త్యాగంగా ఉండాలి. ఎడ్జవర్త్, కోహరెవంట్ల ప్రకారం త్యాగాన్ని మూడు రకాలుగా విభజించవచ్చు.

1) నిరపేక్ష త్యాగం

2) సమానుపాత త్యాగం

3) సమోపాంత త్యాగం.

పై మూడు భావనలకు తోడుగా హగ్ డాల్టన్, నాలుగో రకమైన భావనను అంటే స్థిరమైన ఆదాయ సమానత్వాన్ని జోడించారు. హగ్ డాల్టన్ ప్రకారం వివిధ పన్ను చెల్లింపు దారులు ఆదాయ అసమానతల మధ్య తేడా సమానంగా ఉండాలి. పన్ను చెల్లింపుకు ముందు, చెల్లించిన తర్వాత పరిస్థితి సమానంగా ఉండాలి.

### 4.4.2.1. నిరపేక్ష త్యాగం

పన్ను చెల్లింపు దారులు ఒకే మొత్తంలో తృప్తిని పొందాలి. త్యాగం చెయ్యాలి. అంతేకాక చెల్లింపు దారులు పన్ను చెల్లించక ముందున్న, చెల్లించిన తర్వాత తృప్తి సమానంగా ఉండాలి. ఉదాహరణకు A వ్యక్తికి రూ. 150, B వ్యక్తికి రూ. 100 ఆదాయాలు ఉన్నప్పుడు, A అనే వ్యక్తి రూ. 20 పన్ను త్యాగం చేస్తే, B కూడా రూ. 20 పన్ను త్యాగం చేయాలి. అదే విధంగా A రూ. 30 పన్నును త్యాగం చేస్తే, B కూడా రూ. 30 పన్ను త్యాగం చేయాలి.

### 4.4.2.2. సమానుపాత త్యాగం

పన్ను చెల్లింపు సామర్థ్య సూత్రంలో, పన్ను విధింపునకు ఆధారమైన ఆదాయం మారినపుడు పన్నురేటు మారకుండా ఒకే రకంగా ఉండే విధానాన్ని సమానుపాత సిద్ధాంతం అంటారు. ఉదాహరణకు A వ్యక్తి, రూ. 700, B వ్యక్తి రూ. 800 ఆదాయం ఉన్నట్లయితే, A వ్యక్తి రూ. 70 (7 శాతం), B వ్యక్తి రూ. 80 (8 శాతం) పన్ను చెల్లించాలి. ఒకవేళ A ఆదాయం రూ. 800 B ఆదాయం రూ. 1000 లకు పెరిగిన A రూ. 80 (8 శాతం) పన్నును, B రూ. 100 (10 శాతం) పన్ను చెల్లించాలి. ఇక్కడ మనం గమనించవలసినదేమంటే A, Bలలో ఆదాయ వ్యత్యాసమున్నా, పన్నును A, B లు సమానుపాతంలో త్యాగం చేశారు. అంటే భరించారు.

BRAOU

### 4.4.2.3. సమోపాంత త్యాగం

సమష్టి త్యాగం కనిష్ఠంగా ఉండాలంటే పన్ను చెల్లింపు దారులు చేసే త్యాగం సమానంగా ఉండేటట్లు పన్ను విధానాన్ని రూపొందించాలి. ఉదాహరణకు A వ్యక్తి పన్ను చెల్లింపు ద్వారా చేసే ఉపాంత త్యాగం తక్కువగా ఉండి, B వ్యక్తికి ఎక్కువగా ఉండే A చెల్లించే పన్ను కొంత పెచ్చించి, B చెల్లించే పన్ను కొంత తగ్గించాలి. తద్వార సమిష్టి త్యాగం కొంత తగ్గిపోతుందని 'పిగూ' భావించాడు.

పైమూడు సిద్ధాంతాలను ఒక పటం ద్వారా కొన్ని ప్రమేయాల ఆధారం వివరించవచ్చు.

ప్రమేయాలు

1) A, B వ్యక్తులున్నారు.

2) A, B) ల మధ్య తృప్తి సమానంగా ఉంది.

3) A, B ల అభిరుచులు, అలవాట్లు సమానంగా ఉన్నాయి.




పటం 4.6

A వ్యక్తి ఆదాయం = ZG; B వ్యక్తి ఆదాయం = ZH

A మొత్తం ప్రయోజనం =IE; B మొత్తం ప్రయోజనం = KJ

A ఉపాంత ప్రయోజనం =GF; B ఉపాంత ప్రయోజనం = WH

OZDC = జీవనాధారానికి సరిపడు ఆదాయం.

CE = మొత్తం ప్రయోజనాన్ని సూచించే ఆదాయ రేఖ.

CF = ఉపాంత ప్రయోజ రేఖ

A, B ల ఆదాయం మొత్తం మీద వేసిన ఆదాయంపన్ను, MG = రాబడి.

1) నిరపేక్ష త్యాగం A వ్యక్తి పన్నును NG మొత్తాన్ని, B వ్యక్తి TH అనే పన్ను మొత్తాన్ని త్యాగం చేశారు. ఫలితంగా HG+TH=MG రెవెన్యూ వసూలు చేయడమైంది. NG, THల మొత్తం తృప్తి A వ్యక్తి కోల్పోయిన ఆదాయం EP, B కోల్పోయిన ఆదాయం KG లకు సమానంగా ఉంది.

2) సమానుపాత త్యాగ సూత్రం సమానుపాత త్యాగ సూత్రాన్ని పటం 4.6 ను గమనిస్తే A చెల్లించవలసిన పన్ను RG, B చెల్లించిన పన్ను SH. ఈ రెండింటి మొత్తం RG+SH+=MG (పన్నుల రాబడి). అయితే పన్నును A వ్యక్తి EW/ET రూపంలో చెల్లించగా, B వ్యక్తి KY/KJ రూపంలో చెల్లించాలి. కాబట్టి A, B ల అనుపాత నిష్పత్తి = EW/ET = KY/KJ లకు సమానం.

3) సమోపాంత త్యాగ సూత్రం పటం 4.6 ప్రకారంగా A వ్యక్తి VG పన్ను చెల్లిస్తుంటే, B వ్యక్తి VH మొత్తాన్ని పన్ను రూపంలో చెల్లిస్తాడు. అంటే A, B లు కలిసి VG+VH=MG రాబడిని ప్రభుత్వం పన్నుల ద్వారా పొందగలిగింది. A, B ల మొత్తం Rs లకు సమానం,

మొత్తం సగటు త్యాగం = Ex + Ry లు.

త్యాగాన్ని మూడు విధాలుగా వివరించడం జరిగింది. పటం 4.6 ఆధారంగా 3 రకాలు త్యాగాలు కింది వాటికి సమానం.

నిరపేక్ష త్యాగం = du(Y-T)/d(Y-T)

సమానుపాత త్యాగం = U(y) - U(Y-T)

సమోపాంత త్యాగం = U(y)- U(Y-T)/U(Y)

Y = ఆదాయం; T = చెల్లించబడిన పన్ను U(Y) = ఆదాయంనుంచి వచ్చిన మొత్తం తృప్తి. ఈ విధంగా మూడు సూత్రాలలో ఏ సూత్రాన్ని ఉపయోగించవలెనంటే సమస్యకు వివిధ అర్థశాస్త్రవేత్తలు ఈ సూచనలను ఇచ్చారు.

B.R.A.O.U

జే. యస్. మిల్, స్మిత్ సమాన త్యాగాలకు సంబంధించిన సిద్ధాంతాలను వివరించలేక పోయారు. అయితే పైన వివరించలేక పోయారు. అయితే పైన వివరించిన మూడు రకాల సమతౌల్య సిద్ధాంతంలో కొంత అవగాహన లోపముంది. ఏ రకమైన త్యాగాన్ని దృష్టిలో ఉంచుకుని పన్ను విధించాలి? ఏ రకమైన పన్నును నిర్ణయించాలి? పన్ను విధింపులో ఉన్న సుగుణాలను వ్యతిరేకించే అవకాశం కూడా ఉంది.

కోహెన్ - స్టూవర్ట్‌లు మూడు త్యాగ సిద్ధాంతాలలో సమానుపాత త్యాగ సిద్ధాంతాన్ని సమర్థించారు. సిడ్జవిక్, మార్షల్, త్యాగ సిద్ధాంతాన్ని సమర్థించారు. అయితే ఎడ్జ్‌వర్త్, పీగోలు సమోపాంత త్యాగ సిద్ధాంతాన్ని సమర్థించారు. ముఖ్యంగా ఈ సిద్ధాంతం ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కనిష్ఠ త్యాగాన్ని వివరిస్తుంది.

**సమత్యాగ సిద్ధాంత భావన ఆధారంగా పన్ను సూత్రాలు**

ప్రతి పన్ను చెల్లింపుదారునికి ఉపాంత, మొత్తం ఆదాయ ప్రయోజన పట్టిక ఉంటుంది. అయితే నిరపేక్ష త్యాగ సిద్ధాంతంలో ఉపాంత ఆదాయ ప్రయోజనం తగ్గితే పన్ను తిరోగమనంగా ఉన్నప్పుడు,

పన్ను విధానం స్థిరంగా ఉండాలి. ఉపాంత ఆదాయ ప్రయోజనం తగ్గుదల, వ్యక్తి ఆదాయం పెరుగుదల కన్న ఎక్కువగా ఉన్నప్పుడు పురోగామి పన్ను విధించాలి.

**సమానుపాత త్యాగసిద్ధాంతం:** కోహెన్, స్టువర్ట్, ఎడ్జ్‌వర్త్‌ల ప్రకారం ఉపాంత ఆదాయ ప్రయోజనం తరుగుదల వల్ల, సగటు ప్రయోజనం తగ్గవచ్చు. ఇలాంటి పరిస్థితిలో సమానుపాత త్యాగ సూత్రం అవసరమని పేర్కొన్నారు. ఉపాంత ప్రయోజనం తగ్గుదల సగటు ప్రయోజనం కన్నా తక్కువగా ఉన్నప్పుడు పురోగామి పన్ను వేయాలి.

సమోపాంత త్యాగ సిద్ధాంతంలో ఉపాంత ఆదాయ ప్రయోజనంలోని తరుగుదల పురోగామి పన్ను వల్ల, ఉపాంత ఆదాయ ప్రయోజనం స్థిరంగా ఉన్నప్పుడు, పన్ను పంపిణీ వివిధ వ్యక్తుల మధ్య సమానంగా ఉండాలి.

ఏ. పి. లర్నర్ అభిప్రాయంలో ప్రజల ఉపాంత ఆదాయాల ప్రయోజనం తగ్గినపుడు, సమాన ఆదాయ పంపిణీకు ప్రయత్నం చేస్తే మొత్తం ప్రజా సంక్షేమం పెరుగుతుంది, లేకుంటే ఆదాయ వ్యత్యాసాలు తగ్గక సంక్షేమంలో తగ్గుదల కనిపిస్తుందని తెలిపాడు. ఈ విషయాన్ని పటం 4.7 ద్వారా తెలుసుకోవచ్చు.




పటం. 4.7. అనిర్దేశిత ప్రయోజన పట్టికలు

పై పటంలో 'X' అక్షంపై ఆదాయాన్ని, 'Y' అక్షంపై ఉపాంత ఆదాయ ప్రయోజనాన్ని సూచించడమైంది. ఇద్దరు వినియోగదారులకు X, Y వివిధ ప్రయోజన పట్టికలున్నాయి. ఇద్దరిలో ఒకరికి అధిక ఉపాంత ఆదాయ ప్రయోజన పట్టిక hh ఉంది. ఆదాయం ఎడమ నుంచి కుడికి కొలవడమైంది. రెండవ వినియోగదారుకు తక్కువ ఉపాంత ఆదాయ పట్టిక ll ఉంది. ఆదాయాన్ని కుడి నుంచి ఎడమకు కొలవడం జరిగింది.

ఒకవేళ మొత్తం ఆదాయం 'OC' ను ఇద్దరి మధ్య భాగిస్తే ఒకరిని OE మరొకరికి CE లభిస్తుంది. hh పట్టిక 'x' కు , ll పట్టిక Y కు ఉంటే Y నుంచి EM పన్ను వసూలు చేసి X కు బదిలీ చేస్తే మొత్తం ప్రయోజనం గరిష్ఠ స్థాయికి చేరుతుంది. ఒకవేళ ఈ ప్రదేశం నుంచి మార్పు చేస్తే మొత్తం సంక్షేమం తగ్గుతుంది.

ఒకవేళ 'X' వినియోగదారుని ఆదాయాన్ని 'T' వరకు తగ్గించి, Y కు బదిలీ చేస్తే, రెండు సమస్యలు ఏర్పడతాయి. ఆదాయం OE నుంచి OD కి తగ్గి, మొత్తం ప్రయోజనంలో d+b భాగం వరకు నష్టం ఏర్పడుతుంది. ఈ బదిలీ చేసిన T ఆదాయం. 'Y' ఆదాయంలో కలిస్తే, Y ఆదాయంలో CE నుంచి CD వరకు పెరుగుతుంది. మొత్తం ప్రయోజనంలో d భాగం వరకు వృద్ధి చెందుతుంది. ఈ రెండింటి లాభనష్టాలను కలిపితే, b అనే భాగం నికర నష్టం.

ఒకవేళ 'x', వినియోగదారుకు తక్కువ ప్రయోజన పట్టిక ll ఉంటే, అతని ఆదాయం CE నుంచి CB కు తగ్గి, అతని సంక్షేమంలో 'c' ప్రదేశం నష్టాన్ని తెలుపుతుంది. ఇదే సమయంలో Y వినియోగదారుని ఆధాయం OE నుంచి OB వరకు పెరిగి, అతని శ్రేయస్సులో c+e అనే ప్రదేశం ఏర్పడుతుంది. తద్వారా మొత్తం శ్రేయస్సులో నికర లాభం 'e' మరొకవైపు నికర లాభం, నికర నష్టం కన్న తక్కువగా ఉండడం వల్ల, ప్రారంభదశలో ఉన్న సమానత్వ పంపిణీ స్థానం భావ్యమని లర్నర్ తెలిపాడు. అందువల్ల అసమానత్వస్థితి నుంచి సమానత్వ స్థితికి చేరడం మంచిది. ఎందుకంటే లాభాలు నష్టాలకన్న అధికంగా ఉన్నాయి. ఈ అభిప్రాయాన్ని అంగీకరిస్తే సమానత్వ త్యాగ సిద్ధాంతం ఆధారంగా పురోగామి పన్ను విధించాలని లర్నర్ అభిప్రాయ పడ్డాడు.

### 4.4.3 విమర్శ

సామర్థ్య ఆధారిత పన్నుచెల్లింపు సిద్ధాంతాన్ని సమర్థించే పై మూడు అంశాలను పరిశీలిస్తే అవాస్తవమైనవి కావని తెలుస్తుంది. త్యాగం, ఆదాయం, ఉపాంత ప్రయోజనం, ఆత్మాశ్రయం కావడమే దీని ముఖ్యమైన ప్రతిబంధకం.

BRAOU

## 4.5 బడ్జెట్ నిర్ణయం - సంక్షేమ ప్రణాళిక

పన్నుల కేటాయింపు విధానం ముఖ్యంగా తక్కువ త్యాగంతో ఎక్కువ సంక్షేమాన్ని కలిగించే విధంగా ఉండాలి. 'ఎడ్జ్‌వర్త్', 'పీగో'ల ప్రకారం అన్ని త్యాగ సూత్రాలలో పంపిణీ సిద్ధాంతం మెరుగైంది. వీరి ప్రకారం ప్రయోజనం సిద్ధాంతం వల్ల ఎక్కువ మేలు చేకూరుతుంది.

పన్నుల విధానం ప్రభుత్వసేవల వ్యయాన్ని పూరించడం చాలా అవసరమని పన్నుల ద్వారా వచ్చిన రాబడిని సమోపాంత పద్ధతి ద్వారా పంపిణీ చేయాలి. ఈ రాబడితో పన్ను పంపిణీశాఖ ప్రతివ్యక్తి సంక్షేమాన్ని నష్టపరిచే విధంగా ప్రయివేట్ వ్యక్తుల కోరికల ప్రకారం ఆదాయాన్ని పంపిణీ చేసి ప్రజా సంక్షేమాన్ని చూరగొనేదిగా ఆదాయాన్ని పంపిణీ చేసి ప్రజా సంక్షేమాన్ని చూరగొనేదిగా ఉండాలి. ఎడ్జ్‌వర్త్ ప్రకారం ప్రభుత్వం ప్రజల నుంచి కనిష్ఠ త్యాగంతో కూడిన పన్నులు వేసే సూత్రాన్ని పాటించాలి. 'పిగూ' ప్రకారం ప్రభుత్వ చర్యలు ప్రజాశ్రేయస్సు దృష్ట్యా ఉండాలి. కానీ 'పీగూ'. 'ఎడ్జ్‌వర్త్'ల ప్రకారం సమానత్వ సూత్రం అత్యధిక ఉత్పత్తి స్థితిలో తీవ్ర పరిణామాలకు దారితీయవచ్చు. అందువల్ల త్యాగ సిద్ధాంతాన్ని తిరిగి నిర్వహించాలి.

'వాగ్నర్' విత్తం, సామాజిక శ్రేయస్సుల మధ్యగల తేడాలను పన్ను సూత్రంలో ఇమిచ్చాడు. విత్త విషయమైన సూత్రం ఆదాయ పంపిణీకు ప్రాధాన్యమైనదన్న ప్రమేయం మీద ఇంకా సామాజిక సంక్షేమ సూత్రం ప్రభుత్వ సంస్థల పర్యవసనాలను, మార్కెట్ శక్తులను బట్టి ఆదాయ పంపిణీ నిర్ణయించే ప్రమేయంపై ఆధారపడి ఉంది. ప్రయోజన సిద్ధాంతం ప్రకారం, సామాజిక శ్రేయస్సు సమత్యాగ సిద్ధాంతం పై ఆధారపడి ఉందని తెలుపుతూ వాగ్నర్ త్యాగ సూత్రం గూర్చి ప్రత్యేకంగా వక్కాణించలేదు. పురోగామి పన్నును మాత్రం సమర్థించాడు.

సమానత్వ సామాజిక శ్రేయస్సు సూత్రాలు ప్రభుత్వ సేవలకు తక్కువ ప్రాధాన్యమిస్తాయి. అందువల్ల బైగాన్, డాల్టన్ రెండు బడ్జెట్ విధానాలను రూపొందించారు. మొదటిది పంపిణీ, ఉపాంత ప్రయోజనం తృప్తికి సమానంగా ఉండాలి. అంటే చివరి రూపాయి (పన్ను చెల్లించినది), వ్యక్తి చివరి రూపాయి వల్ల పొందిన చివరి సంతృప్తి కూడా సమానంగా ఉండాలి. అప్పుడు ప్రభుత్వ, ప్రయివేట్ రంగాలలో ఉపాంత తృప్తి సమానంగా ఉంటుంది. 'డాల్టన్' ప్రకారం పన్నుల విధానం మొత్తం ప్రత్యక్ష భారాన్ని చాలా తక్కువగా ఉండే విధంగా రూపొందించాలి. 'పీగూ' ప్రకారం కనిష్ట సమష్టి త్యాగ సిద్ధాంతం పన్ను ఉపాంత భారాన్ని వేస్తుంది. మొత్తం త్యాగాన్ని ప్రజల నుంచి కోరదు. కింద గీచిన పటం 4.8 ద్వారా బడ్జెట్ వల్ల కలిగే లాభనష్టాలను తెలుసుకొందాం.




పటం - 4.8

బడ్జెట్ వ్యవహారాలను OX అక్షంపై, ఉపాంత ప్రయోజనం, ఇంకా నికర ప్రయోజనం OY అక్షం మీద చూపించడమైంది. ప్రభుత్వ వ్యయం వల్ల ఉపాంత ప్రయోజనం ఋణాత్మకంగా ఉంటుంది.

కాబట్టి వృద్ధి చెందుతున్న యూనిట్ల వల్ల ప్రభుత్వ వ్యయం పెరిగి ఉపాంత ప్రయోజనంపై నున్న EE రేఖ రుణాత్మకంగా ఉంటుందని తెలుసుకోవచ్చు. అయితే పెరుగుతున్న ప్రభుత్వ వ్యయానికి ద్రవ్యం కావాలి. అందువల్ల ద్రవ్యం రాబట్టడానికి గాను ప్రభుత్వం TT పన్ను వేస్తుంది. ఇది ఉపాంత ప్రయోజనానికి రుణాత్మకంగా ఉంటుంది. (TT రేఖ OX అక్షానికి కింద ఉంది. P బిందువుకు OX అక్షం మీద ముందున్న రేఖ ఎడమకు సామాజిక లాభాల త్యాగం కన్న ఎక్కువగా ఉంది. P తర్వాత OX అక్షం పైనున్న రేఖ కుడికి లాభం, త్యాగం కన్న తక్కువగా ఉంది. దీనినే 'మస్‌గ్రేవ్' సంతులిత శ్రేయస్సు బడ్జెట్ నిర్ణయం ద్వారా వివరించాడు.

## 4.6 సారాంశం

ప్రయోజన సిద్ధాంతం ద్వారా ప్రజలపై పన్ను విధించినట్లైతే ప్రభుత్వం పేద ప్రజలకు సేవలు ఎక్కువ కల్పిస్తుంది. కాబట్టి ఈ సిద్ధాంతం ప్రకారం పన్ను విధింపు సూత్రాలలో రెండో విధానమైన పన్ను చెల్లింపు సామర్థ్య సూత్రం పరాశ్రయ కారకాలను బట్టి పన్ను విధించాలని తెలుపుతుంది. అయితే పన్ను చెల్లింపు సూత్రం పన్నులను విధించడం గురించి మాత్రమే తెలిపింది. ప్రభుత్వ వ్యయం వైపు మొగ్గు చూపలేదు. పీగూ, డాల్టన్ లు పన్ను, సాంఘీక సంక్షేమ సిద్ధాంతాన్ని తెలిపి, రాబడిని ప్రభుత్వం ఎట్లా ఉపయోగించాలో వివరించాడు. ప్రయోజన సిద్ధాంతాన్ని పూర్తిగా ఉపేక్షించకూడదు. పన్ను విధింపు సామర్థ్య సూత్రాన్ని కూడా పరిగణించి పన్నుల విధానాన్ని సమన్వయ పరచడం అవసరమూ ఉత్తమమూ.

## 4.7 నమూనా పరీక్షా ప్రశ్నలు

I. ఈ క్రింది వానికి జవాబులు వ్రాయండి.

1. ప్రయోజన సిద్ధాంతం, పన్ను చెల్లింపు సామర్థ్యంల ఆధారంగా పన్నులను రాబడితే ఏర్పడే లాభ నష్టాలను వివరించండి.
2. పన్ను విధానంలో చెల్లింపు సామర్థ్య సిద్ధాంతం ప్రయోజన సిద్ధాంతం కన్న ఎంతవరకు మెరుగైంది.
3. ప్రయోజన సిద్ధాంతం పన్ను విధానాన్ని విమర్శనాత్మకంగా పరిశీలించండి.
4. పన్ను చెల్లింపు సామర్థ్య సూత్రంలోని ఆత్మాశ్రయ, పరాశ్రయ కారకాలను విశ్లేషించండి.
5. సమత్యాగ సూత్రాన్ని వివరించండి.

BRAOU

## 4.8 పదకోశం

Approach : దృక్కోణం/ సిద్ధాంతం

Benefit : ప్రయోజనం

Ability : సామర్థ్యం

| | | |
|---|---|---|
| Sacrifice | : | త్యాగం |
| Social Contact | : | సాంఘిక అంకీకా |
| Welfare Plan | : | సంక్షేమ ప్రణాళిక |
| Proportional | : | సమోపాత |
| Equal Sacrifice | : | నిరపేక్ష త్యాగం |
| Indifference curve | : | ఉదాసీన వక్రరేఖ |
| Social good | : | సాంఘిక వస్తువ |
| Model | : | నమూనా |
| Preferences | : | అభీష్టాలు |
| Ideal | : | ఆదర్శం |
| Principle | : | సూత్రం |

## 4.9 సంప్రదింపు గ్రంథాలు


1. R.A Musgrave : "Theory of Public Finance", MC Grow Hill, New Delhi, 1957.
2. B. P. Tyagi : "Public Finance" Jaiprakash Nath & Co. U.P. 1994
3. H.L. Bhatia : "Public Finance" Vikas Publishing House, Pvt. Ltd. New Delhi, 1994
4. H. Dalton : "Principles of Public Finance" Allied Publishers, Pvt. Ltd, New Delhi
5. T. Divakar Rao : "Tax Burden in Indian Economy" Criterion Publications New Delhi.



రచయిత. డా. ఎం. డి. ఎక్బాల్ అలీ

SIM & PR made by Dr. B.S. Rao


BRAOU

కలిగిన విస్తృత ప్రభావం అన్నిటికీ సంబంధించిన దానిని సార్థక పన్నుల భారమని చెప్పవచ్చు. వ్యక్తుల ఆదాయాన్ని చలరాశిగా తీసుకొని పన్నుల భారాన్ని కనుక్కోవడం జరిగింది.

6. మస్‌గ్రేవ్ ప్రకారం పన్నుల భారమంటే బడ్జెట్ విధానంలోని మార్పులవల్ల ఆదాయ పంపిణీలో కలిగిన మార్పు లన్నింటికీ వర్తిస్తుంది. ప్రభుత్వ బడ్జెట్ విధానంలోని మార్పులు పన్నులలోను, ప్రభుత్వ వ్యయంలోను మార్పులను తీసుకొనివస్తాయి. వీటి ఫలితంగా ఆదాయ పంపిణీలో మార్పులు వస్తాయి. ఈ సందర్భంలో పన్నుల భారమనే పదం పన్నులకు, వ్యయానికి సంబంధించి వాడవచ్చు.

పన్నుల భారానికి, వ్యయ భారానికి సంబంధించి రెండు రకాల భావనలను వేరుచేయవచ్చు. (1) నిశ్చిత భారం (Specific Incidence) (2) వ్యత్యాస భారం (Differential Incidence). వైయక్తిక ఆదాయపు పన్ను రేట్లు మార్చినప్పుడు, ఈ మార్పు ఫలితంగా ఆదాయ పంపిణీలో ఫలించే మార్పులను నిశ్చితపన్ను భారమని అంటారు. ఒక పన్ను స్థానంలో మరొక పన్నును ప్రతిస్థాపన చేయడం వల్ల ఫలించే ఆదాయం పంపిణీలోని మార్పులను వ్యవస్థ పన్ను భారమని అంటారు.

ఇదే విధంగా వ్యయానికి సంబంధించిన భావనలను ప్రభుత్వ వ్యయం మార్పు చెందుతుందని, పన్నులలో మార్పు ఉండదని అనుకొంటే, ద్రవ్యం రూపంలోని ప్రభుత్వ వ్యయాన్ని పెంచినప్పుడు గానీ, తగ్గించినప్పుడుగానీ, ప్రజల ప్రయోజనం కోసం ఉపయోగించే వనరుల బదిలీలో పెరుగుదలగానీ, తగ్గుదలగానీ ఫలిస్తుంది. వీటివల్ల ఏర్పడే పంపిణీ పరిణామాలను నిశ్చితవ్యయ భారం అంటారు.

ఒక సంతులిత బడ్జెట్‌కు సంబంధించిన వ్యయ విధానంలోని మార్పులను పరిశీలించినప్పుడు అటువంటి వ్యయం నుంచి ఏర్పడే పంపిణీ మార్పులను వ్యవస్థ వ్యయ భారమని అంటారు. అయితే వ్యవస్థ వ్యయ భారమనే భావన వ్యత్యాస పన్ను భారమనే భావన కంటే తక్కువ ఆసక్తికరంగా ఉంటుందని మస్‌గ్రేవ్ భావించాడు. ముఖ్యంగా పన్ను బదిలీ చేయడం అనేది అంతిమ చర్యగా చెప్పవచ్చు. ఈ ప్రక్రియను వివరించడానికి కొన్ని పదాలు వాడుకలోకి వచ్చాయి. అవి 1. పన్ను ఆరంభ ప్రభావం, 2. పన్ను అంతిమ ప్రభావం, 3. పన్ను బదలాయింపు. ముఖ్యంగా పన్నును మొదటిసారిగా చెల్లించే వ్యక్తి మీద ఆ పన్ను తొలి ప్రభావం ఉంటుంది. పన్ను తుది భారాన్ని అంతిమ ప్రభావం అంటారు. పన్ను భారాన్ని బట్టి చివరిగా భరించే వ్యక్తిమీదగానీ, వ్యక్తుల సముదాయం మీద కానీ దాని అంతిమ భారం ఉంటుంది. అంతిమ చెల్లింపుదారుపై పన్నుభారం స్థిరపడడమే అంతిమ ప్రభావమని అంటారు. ఇంకోమాటలో చెప్పాలంటే ఇది పన్ను అంతిమ చెల్లింపు స్థానం అనగా అంతిమ భారాన్ని భరిస్తున్న వ్యక్తి దాన్ని ఇతరులకు బదిలీ చేయలేదు.

BRAOU

## 5.3 అంతిమ ప్రభావం - తొలిసిద్ధాంతాలు

పన్నుల అంతిమ ప్రభావం గురించి సంప్రదాయ, ఆధునిక అర్థశాస్త్రవేత్తలు వివరించారు. సంప్రదాయ సిద్ధాంతాలలో కేంద్రీకరణ, వ్యాప్తి సిద్ధాంతాలు ముఖ్యమైనవి. ఆధునిక సిద్ధాంతాలలో పన్ను ప్రభావాన్ని డిమాండ్, సప్లయ్ సిద్ధాంతం ద్వారా వివరించడం జరిగింది.

### 5.3.1 కేంద్రీకరణ సిద్ధాంతం (Concentration Theory)

19వ శతాబ్దంలో ప్రకృతిధర్మవాదులైన ఫ్రెంచి శాస్త్రవేత్తల ప్రకారం భూమిపై లభించే భాటకం తప్ప మిగిలిన అన్ని పన్నులను బదిలీ చేయవచ్చు. వీరి ఉద్దేశంలో వ్యవసాయం ఒక్కటే ఉత్పా

దకమైందని, మిగిలిన వృత్తులు అనుత్పాదకమైనవి. అందుచేత వ్యవసాయేతర వృత్తులు మిగుల్లును ఉత్పత్తి చేయవని భావించారు. కాబట్టి వారు భూమిపై విధించే పన్ను తప్ప ఇతర వృత్తులపై ఏవిధమైన పన్నులు ఉండకూడదన్నారు. ఇతర వృత్తులపై పన్నులు విధించినప్పటికీ, అవి అంతిమంగా వ్యవసాయదారులకే బదిలీ అవుతాయి. ఎందుకంటే వ్యవసాయేతర వృత్తుల వారు మిగులను ఉత్పత్తి చేయలేరు.

ప్రకృతిధర్మవాదుల వాదన యధార్థమైంది కాదు. వ్యవసాయేతర వృత్తుల వారు మిగులను ఉత్పత్తి చేయవచ్చు. కాబట్టి ఆధునిక పన్ను నియమాలన్నీ ఒకే పన్నువిధానాని కంటే ఎక్కువ పన్నుల విధానానికి ప్రాధాన్యమిస్తున్నాయి.

---

సంప్రదాయ ఆర్థికవేత్తల ప్రకారం ఆర్థిక వ్యవస్థలోని భాటకం, లాభాలు అనే రెండు రకాల మిగుళ్ళు ఉంటాయి. 'రికార్డో' భాటక సిద్ధాంతం ప్రకారం క్షీణోపాంత ప్రతిఫల సిద్ధాంతం, పెరుగుతున్న జనాభాను బట్టి వ్యవసాయ ఉత్పత్తిలో క్షీణత ఏర్పడుతుంది. కారణం ఉపాంతవస్తూత్పత్తిపై వ్యయం పెరుగుతుంది. ఆ తరవాత వస్తూత్పత్తి ధర పెరుగుతుంది. ఫలితంగా స్వల్పకాలంలో శ్రామికుల సప్లయ్ తగ్గించబడుతుంది. ఒక వేళ వేతనం పెరిగినట్లయితే శ్రామికుల సప్లయ్ కూడా పెరుగుతుంది. ఉదాహరణకు, ఒకవేళ ఆహార ధాన్యం మీద పన్ను విధిస్తే, వ్యవసాయసాగుకు ఉపాంత వ్యయం ఎక్కువగా ఉంటుంది. స్వల్పకాలంలో వ్యవసాయేతర వస్తువు డిమాండ్ పెరగటంవల్ల ఆహారధాన్యం ధర పడిపోదు. ప్రతిఫలంగా వ్యవసాయ శ్రామికుని, రైతు జీవనధార వ్యయం పెరుగుతుంది. ఫలితంగా వేతనం పెరగటం వల్ల భాటకంపై వచ్చే ఆదాయం తగ్గదు. ఎందుకంటే వ్యవసాయ దారులు వారి వస్తువులకు పెరిగిన అమ్మకాన్ని బట్టి ధరలను బట్టి రాబోయే వ్యవసాయ ఆదాయం నుంచి భూయజమానికి పన్ను చెల్లిస్తారు.

ఒకవేళ వ్యవసాయ వస్తువులపై కాక వ్యవసాయ భూమిపై భాటకం భారం వేసినట్లయితే పన్ను బదిలాయింపు కష్టము. ఎందుకంటే భాటకం ఉపాంత వ్యయంలో భాగం కాదు. కాబట్టి వ్యవసాయ సాగులో ఎలాంటి మార్పు లుండవు. పన్నును శ్రామికుల ఆదాయంపై విధిస్తే శ్రామికుడు అధనంగా లభించిన ద్రవ్యం నుంచి ఆదాయం చెల్లిస్తారు. కాబట్టి పన్ను భారాన్ని బదిలీ చేయదలిచినచో భాటకం లాభం నుండి బదిలీ చేయవలె.

ఈ కేంద్రీకరణ సిద్ధాంతం ద్వారా పన్ను భారం బదలాయింపును వ్యవసాయ రంగం నుంచి చేయవచ్చు అనే భావన తప్పు. ఎందుకంటే పన్ను భారాన్ని వ్యవసాయేతర రంగాలకు కూడా బదిలీ చేయవచ్చు. అందువల్ల పన్నుల అంతిమ ప్రభావపు సమస్యకు కేంద్రీకరణ సిద్ధాంతం సంతృప్తి కరమైన విశదీకరణను కల్పించలేదు.

### 5.3.2 వ్యాప్తి సిద్ధాంతం (Diffusion Theory)

ఈ సిద్ధాంతం ప్రకారం పన్నుల అంతిమ ప్రభావం ఆర్థికవ్యవస్థ అంతట వ్యాప్తి చెందుతుంది. వివిధ ఆర్థికసంస్థలు ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉండటంవల్ల ఒకే స్థానంలో విధించిన పన్నును అనేకసార్లు బదిలీ చేయడం జరుగుతుంది. ఫ్రెంచ్ అర్థశాస్త్ర కేనార్డ్ ప్రకారం పన్ను భారాన్ని వస్తూత్పత్తిదారుడు నుంచి అమ్మకందారునిపై, అమ్మకందారుడు నుండి కొనుగోలుదారునపై బదిలీ చేయవచ్చు. ఉదాహరణకు, మానవునిలోని రక్తాన్ని ఒకే రక్తనాళం నుంచి తీస్తే దీని వల్ల వచ్చిన నష్టం శరీరమంతటకి ఏ విధంగా వ్యాపిస్తుందో అలాగే పన్నుల భారం ఆర్థిక వ్యవస్థ అంతటికీ వ్యాప్తిస్తుందని కేనార్ తెలిపాడు. అదేవిధంగా మాన్స్‌ఫీల్ అభిప్రాయంలో ప్రతి పన్నుభారం మొత్తం సమాజానికంతటికీ సమానంగా పంపిణి అయ్యే వరకు మళ్ళీ బదిలీ చేయడం జరుగుతుంది. కానీ ఈ సిద్ధాంతాన్ని చాలామంది అర్థశాస్త్రవేత్తలు విమర్శించారు.

వ్యాప్తి సిద్ధాంత పన్ను ప్రభావాలు అంతిమ ప్రభావం కనుగొనడంలో మూలసమస్య నుంచి దూరం తొలగిపోయిందని 'డాల్టన్' పేర్కొన్నాడు. ముఖ్యంగా పన్ను భారం ఒక వ్యక్తి నుంచి మరొక వ్యక్తికి ఆర్థిక వ్యవస్థ అంతట ఒకే సమయంలో వ్యాప్తి చెందుతున్నదనే ప్రమేయం సరియైనదికాదు. వ్యాప్తి సిద్ధాంతం పరిపూర్ణపోటీ, ఉత్పత్తికారకాల మధ్యగమనశీలత ఉంటాయని భావిస్తుంది. వాస్తవానికి మార్కెట్లో పరిపూర్ణపోటీ ఎప్పుడూ ఉండదు. కారకాలగమనశీలత కూడా అనేక కారణాలవల్ల పరిమితం చేయబడుతుంది. మస్‌గ్రేవ్ కూడా వ్యాప్తి సిద్ధాంతపు ప్రభావాలను అంగీకరించలేదు. అన్ని పన్నులు ఉత్పత్తి వ్యయంలో ప్రవేశించి వ్యాప్తి చెందుతాయనే ప్రమేయం కూడా నిజంకాదు. ఆస్తి, వడ్డీ, వేతనాలపై విధించిన పన్నులు ఉత్పత్తి వ్యయంలో భాగంకావు. కాబట్టి వ్యాప్తి సిద్ధాంతాన్ని తోసివేడం జరిగింది.

## 5.4 ఆధునిక పన్నుభార సిద్ధాంతం లేదా డిమాండ్, సప్లై సిద్ధాంతం

ఆధునిక పన్ను భార సిద్ధాంతం, నవ్య సంప్రదాయ వేత్తలు ముఖ్యంగా మార్షల్ నిర్వచించిన ఉపాంతవిలువ, ధరలపై ఆధారపడి ఉంది. పన్నుభారాన్ని బదిలీ చేయడం గురించి వివరించిన అర్థశాస్త్రవేత్తలలో ఇ. ఆర్. ఎ. సెలిగ్‌మన్, ఎఫ్. వై. ఎడ్జ్‌వర్త్, హోబ్సన్, స్టీన్, హగ్ డాల్టన్ ముఖ్యులు. ఈ సిద్ధాంతం ప్రకారం పన్ను అంతిమ ప్రభావ నిర్ణయం వస్తు మార్కెట్‌లో డిమాండ్ సప్లై శక్తుల ఆధారంగా ధర నిర్ణయింపబడడాన్ని పోలి ఉంటుంది. మార్కెట్ పరిస్థితిని ప్రభావితం చేసే అంశాలే పన్ను బదిలీ ప్రక్రియను కూడా ప్రభావితం చేస్తాయి. మార్కెట్ పరిస్థితులు, ఉత్పత్తి కారకాల గమనశీలత, సప్లై డిమాండ్‌ల వ్యాకోచత్వం మొదలైన అంశాలు పన్ను బదలాయింపును ప్రభావితం చేస్తాయి.

ముఖ్యంగా డాల్టన్ ప్రకారం వస్తు సప్లై, డిమాండ్ వ్యాకోచత్వాలను బట్టి కొనుగోలు దారుని మీద కొంత, అమ్మకం దారుని మీద కొంత పన్ను భారం పడుతుంది. డిమాండ్ సప్లైల వ్యాకోచత్వాలు, ధర ఉత్పత్తుల నిష్పత్తిలో మార్పులు కలిగించి పన్ను భారాన్ని ఎంతవరకు బదిలీ చేయడానికి వీలవుతుందనే విషయాన్ని నిర్ణయిస్తుంది.

పన్ను విధించడంవల్ల వస్తువు ధర పెరగవచ్చు. వస్తువు ధర పన్ను మొత్తానికి సరిపోయేటంతగా పెరిగితే అంతిమ ప్రభావం పూర్తిగా వినియోగదారునిపై పడుతుంది. ధర పెరగకపోయినట్లైతే అంతిమ ప్రభావం పూర్తిగా ఉత్పత్తిదారునిపై ఉంటుంది. ఇంకో విధంగా చెప్పాలంటే ధర, పన్ను మొత్తం కంటే తక్కువగా పెరిగితే అంతిమ ప్రభావం అమ్మకందారుకు, వినియోగదారుకు మధ్య పంచబడుతుంది. డిమాండ్ వ్యాకోచంగా ఉంటే ముందుకు బదిలీ అవుతుంది. సప్లై వ్యాకోచత్వం ఉంటే వెనుకకు బదిలీ అవుతుంది. అవ్యాకోచత్వ డిమాండ్ కలిగిన ఒక వస్తువుపై పన్ను విధించబడితే, పన్ను వినియోగదారునికి బదిలీచేయడం జరుగుతుంది. ఉదాహరణకు, నిత్య అవసరాల వస్తువులపై విధించిన పన్ను వినియోగదారునికి బదిలీ చేయడమవుతుంది. ఎందుకంటే అవసరాలపై డిమాండ్ తక్కువ వ్యాకోచత్వాన్ని కలిగి ఉంటుంది. కాబట్టి వినియోగదారులు వారి వినియోగాన్ని తగ్గించుకోలేరు. మరొక విధంగా చెప్పాలంటే ఉత్పత్తిదారు లేదా అమ్మకందారు ఉద్దేశంలో అమ్మకాలు అంతగా తగ్గిపోవు. కానీ విలాసాలపై పన్ను విధించినప్పుడూ ఆ వస్తువులకు వ్యాకోచత్వ డిమాండ్ ఉంటుంది. కాబట్టి అంతిమ ప్రభావం వినియోగదారులకు పూర్తిగా బదిలీకాదు. పన్నులో కొంత భాగాన్ని అమ్మకందారులు భరిస్తారు. ఎందుకంటే వ్యాకోచ డిమాండ్ ఉన్న వస్తువులపై పన్ను విధింపు వల్ల ధర పెరిగితే ఉత్పత్తిదారుని అమ్మకాలు దెబ్బతింటాయి. కొనుగోలు దారుల, అమ్మకం దారుల సాపేక్ష ప్రతిఘటన శక్తిపై పన్ను బదలాయింపు ఆధారపడుతుంది. అమ్మకం దారులు కూడా పన్ను ద్రవ్య భారాన్ని బదిలీ చేయడానికి ప్రయత్నించగా, కొనుగోలుదారులు దాని నుంచి

BRAOU

తప్పించుకోడానికి ప్రయత్నిస్తారు. కాబట్టి పన్ను అంతిమ ప్రభావం డిమాండ్ సప్లైల సాపేక్ష వ్యాకోచత్వాలపై ఆధారపడి ఉంటుంది. డిమాండ్ పూర్తి వ్యాకోచత్వంగా ఉంటే అంతిమ ప్రభావం పూర్తిగా అమ్మకం దారు మీదే ఉంటుంది. పన్ను మూలంగా ధర పెరిగితే వస్తువు డిమాండ్ దెబ్బ తింటుంది. అందువల్ల వినియోగదారునికి బదిలీ చేయడం వీలుపడదు. అంతిమ ప్రభావం పూర్తిగా వినియోగదారుని మీదనే ఉంటుంది. పన్ను మూలంగా వస్తువు ధరపెరిగినప్పటికీ, వినియోగదారులు తమ డిమాండ్‌ను తగ్గించుకోలేరు. ఇప్పుడు పన్ను భారాన్ని వినియోగదారులకే బదిలీచేయడం అమ్మకం దారుకు చాలా సులభం. అదే విధంగా సప్లైకి పూర్తిగా వ్యాకోచత్వాన్ని కలిగి ఉంటే వినియోగదారులే పూర్తి భారాన్ని వహిస్తారు. అది అవ్యాకోచత్వాన్ని పొందితే అంతిమ ప్రభావం పూర్తిగా అమ్మకం దారు మీద ఉంటుంది. ఈ పరిస్థితులు పటాల ద్వారా సూచించవచ్చును.




పటం 5.1.

పై పటంలో $DD^1$ వస్తువు యొక్క డిమాండురేఖ, పన్ను విధింపుకు ముందుగల ధర PM. పన్ను విధింపు ఫలితంగా సప్లై రేఖ SS ఎడమవైపుకు వాలుతుంది. కొత్త ధర $P^1M^1$ కూడా పన్ను ముందుగల పాతధర PM కు సమానం. అందువలన అంతిమ ప్రభావం పూర్తిగా అమ్మకందారే భరిస్తున్నాడు. ఎందుకనగా డిమాండ్ రేఖ పూర్తి అవ్యాకోచత్వాన్ని కలిగిఉంది.

BRAOU




పటం 5.2

పటం 5.2లో పూర్తి అవ్యాకోచత్వంగల డిమాండ్ రేఖ చూపడమైంది. పన్ను భారాన్ని పూర్తిగా వినియోగదారే భరిస్తాడు. $D_1D_1$ అనేది నిలువుగా ఉన్న డిమాండురేఖ. SS అనేది సప్లై రేఖ.

పన్ను విధించిన తరవాత అది ఎడమవైపు $s_1s_2$ జరుగుతుంది. పన్ను విధించకముందు వస్తువుధర PD, పన్ను విధించిన తరవాత అది $P_1$ $D_1$కు పెరుగుతుంది. డిమాండ్ పూర్తి అవ్యాకోచంగా ఉన్నందువల్ల వినియోగదారు పన్ను భాగం నుంచి తప్పించుకోలేడు. అమ్మకందారు పన్ను భారాన్ని పూర్తిగా వినియోగదారునికి బదిలీ చేస్తాడు. $P_1P$ అనేది పన్నును తెలియజేస్తుంది.




పటం 5.3

పటం 5.3లో సప్లై రేఖ పూర్తి వ్యాకోచత్వంగా ఉంది. పన్ను విధిస్తే అది SS గా పైకి జరుగుతుంది. మొత్తం పన్ను $P_1K$ కొనుగోలుదారులే భరిస్తారు. అంటే ధర మొదటి స్థాయి. PM లేదా $KM_1$ నుండి $P_1$ $M^1$కు పెరుగుతుంది.




పటం 5.4

పటం 5.4 లో సప్లై అవ్యాకోచత్వాన్ని సూచిస్తుంది. పన్నుకు ముందు ధర ON, పన్ను విధించిన తర్వాత కూడా ధర పెరగడానికి అవకాశం లేదు. సప్లై రేఖలో మార్పు లేకపోవడం వల్ల $DD_1$ డిమాండ్ రేఖతో పన్ను విధించిన తరవాత కూడా అదే ధర కొనసాగుతుంది. అందువల్ల పన్ను మొత్తాన్ని అమ్మకందారే భరిస్తాడు.

అయితే డిమాండ్ సప్లై రేఖలు పూర్తిగా వ్యాకోచమైనవి, కానీ, పూర్తిగా అవ్యాకోచమైనవిగాని ఉండవు. అందువల్ల పన్ను ద్రవ్యభారం వినియోగదారు, అమ్మకందారుల మధ్య సప్లై డిమాండ్‌ల వ్యాకోచత్వాల నిష్పత్తిలో పంచబడుతుంది.



పటం 5.5

పటం 5.5 లో DD, SS అనేవి వస్తువు సాధారణ డిమాండ్, సప్లై రేఖలు. PM సమతౌల్యధర, పన్ను విధించిన తరవాత్త సప్లై రేఖ ఎడమవైపునకు $S^1S^1$ జరుగుతుంది. కొత్త సమతౌల్యధర $P_1M_1$ అంటే ధర $P_1Q$ కు పెరుగుతుంది. SS, $S^1S^1$ ల మధ్య నిలువు దూరం సమానంగా ఉండి వస్తువుపై విధించిన పన్నును ప్రతిబింబిస్తుంది. ఇక్కడ పన్ను అంతిమ ప్రభావం $P_1R$ ఇది $S^1Q$ కు సమానం. అమ్మకందారు భరించే భాగం QR. ఈ విధంగా ద్రవ్య భాగం వినియోగదారుల అమ్మకం దారుల మధ్య పంచడమవుతుంది.

BRAOU

డిమాండ్ వ్యాకోచత్వం ed = $\frac{\text{డిమాండ్ నిష్పత్తిలోని మార్పు}}{\text{ధరల్లో వచ్చిన నిష్పత్తి మార్పు}}$

లేదా

$$ed = \frac{\frac{\Delta Q}{Q}}{\frac{\Delta P}{P}} = \frac{\Delta Q}{Q} \times \frac{P}{\Delta P}$$

Q = వస్తు పరిమాణం, $\Delta Q$ = వస్తు పరిమాణంలో మార్పు

P = ధర $\Delta P$ = ధరలోని మార్పు

పటం 5.5 లో డిమాండ్ వ్యాకోచత్వం (ed) = $\frac{\frac{MM^1}{OM}}{\frac{P^1Q}{PM}}$ $\frac{MM^1}{OM}$ $\frac{PM}{P^1Q}$

$$\text{సప్లై వ్యాకోచత్వం (es)} = \frac{\text{సప్లై నిష్పత్తి లోని మార్పు}}{\text{అమ్మకపు దారుల ధరలోని నిష్పత్తి మార్పు}}$$

$$\text{పటం 5.5 లో }\ es = \frac{\frac{MM^1}{OM}}{\frac{QR}{PM}} \quad \frac{MM^1}{OM} \times \frac{PM}{QM}$$

$$\therefore \quad \frac{es}{ed} = \frac{\frac{MM^1}{OM} \times \frac{PM}{QR}}{\frac{MM^1}{OM} \times \frac{PM}{P^1Q}}$$

$$= \left[\frac{MM^1}{OM} \times \frac{PM}{QR}\right] \times \left[\frac{OM}{MM^1} \times \frac{P^1Q}{PM}\right]$$

$$\frac{es}{ed} = \frac{P^1Q}{QR}$$

BRAOU

$$\frac{\text{సప్లైవ్యాకోచత్వం}}{\text{డిమాండ్ వ్యాకోచత్వం}} = \frac{\text{వినియోగదారులపై ద్రవ్యభారం}}{\text{అమ్మకం దారులపై ద్రవ్యభారం}}$$

$$P^1R = P^1Q + QR$$

$P^1Q = QR$, అందువలన వినియోగదారుడు, అమ్మకందారుల మధ్య పన్ను భారం సమానంగా పడినదని సూచిస్తుంది.

ఒక వేళ సప్లై వ్యాకోచత్వం, డిమాండ్ వ్యాకోచత్వం కన్న అధికంగా ఉంటే es>ed, ద్రవ్యభారం అధిక భారం అమ్మకపు దారుని కన్న వినియోగదారునిపై పడుతుంది. వస్తు ధర పెరుగుదల 50 శాతం అధికంగా పెరిగిందని తెలిసింది.




పటం 5.6

5.6 పటంలో $S^1$, $S^1$ వ్యాకోచ సప్లై రేఖ, DD అవ్యాకోచ డిమాండ్ రేఖ. PM పన్ను విధించక పూర్వపు ధర, $P^1$,$M^1$పన్ను విధించిన తరవాత ధర. $P^1R$ పన్ను పరిమాణం, $P^1R = P^1Q + QR$ కానీ $P^1Q > A^1R$. అందువల్ల పన్ను భారం అధిక భాగం వినియోగదారునిపై పడుతుంది, పెరిగిన ధర $P^1Q$ పన్నుకు సమానంగా ఉంటుంది.

ఒకవేళ వ్యాకోచ సప్లై రేఖ వ్యాకోచ డిమాండ్ కన్న తక్కువగా ఉంటే (es>ed), పన్ను భారం అధికశాతం అమ్మకందారుపై పడుతుంది, ఎందుకంటే వస్తువు యొక్క పెరిగిన ధర, పన్ను పరిమాణంకన్న 50 శాతం తక్కువగా ఉంది.




పటం 5.7

పటం 5.7 లో $S_1S_1$ అవ్యాకోచత్వ సప్లై రేఖ, DD వ్యాకోచత్వ డిమాండ్ రేఖ. PM పన్ను విధించక ముందుకల ధర. $P^1$ $M^1$ పన్ను విధించిన తర్వాత ధర, $P^1R$ పన్ను పరిమాణము. $P^1R = P^1A + QR$, కాని $P^1Q < QR$. అందువల్ల పన్ను యొక్క అధికభారం వినియోగదారు కన్న అమ్మకపు దారుపై పడుతుంది. పెరిగిన వస్తువుధర $P^1Q$ పన్నుకు సమానము.

ఈ విధంగా పన్నుల యొక్క అంతిమ భారం వినియోగదారుని, అమ్మకపుదారునిపై ఎంతవరకు పడునన్న విశయాన్ని వస్తువుల యొక్క వ్యాకోచ సప్లై, డిమాండ్‌లపై ఆధారపడి ఉంటుంది. ఆధునిక పన్ను ప్రభావపు సిద్ధాంతాన్ని క్లుప్తంగా కింది విధంగా సూచించవచ్చు.

ఉత్పత్తి వ్యయం తక్కువగా ఉండడం వల్ల, PQ భారం విధించిన వస్తూత్పత్తి వ్యయం $P^1R$గా ఉంది. పెరుగుతున్న ప్రతి ఫలాలవల్ల, ఉత్పత్తి సంస్థలు తక్కువ వ్యయంతో ఎక్కువ వస్తువులను వినియోగదారుకు అందించవచ్చు. కానీ ఉత్పత్తిదారు ఎక్కువ ధరకు వస్తూత్పత్తిని వినియోగదారుకు బదిలీ చేసాడు. ఇట్టి పరిస్థితిలో ఉత్పత్తిదారుడు వస్తు సప్లై తక్కువచేసి, తిరిగి స్థిర వ్యయానికి చేరడానికి ప్రయత్నిస్తాడు.

ఈ విధంగా ఆధునిక అర్థశాస్త్రవేత్తల ప్రకారం పన్నుభారం బదిలీ చేయడం వస్తు సప్లై, డిమాండ్‌ల మార్పులవల్లనేకాక, వస్తూత్పత్తి వ్యయంపై కూడా ఆధారపడి ఉంటుంది. ఇంకొక ముఖ్య విషయం ఏమంటే పన్నుభారాన్ని మార్కెట్ నిర్మాణంపై ఆధారపడి, బదిలీ చేయవచ్చునని అర్థశాస్త్రవేత్తలు తెలియజేశారు.

## 5.6 మార్కెట్ల ఆధారంగా పన్ను ప్రభావం

మార్కెట్లను రెండు విధాలుగా విభజించి, సంపూర్ణ పోటీ, అసంపూర్ణపోటీ ఉన్నప్పుడు పన్ను ప్రభావాన్ని తెలుసుకోవచ్చు.

### 5.6.1 సంపూర్ణ పోటీలో పన్ను ప్రభావం

మార్కెట్‌లో సంపూర్ణ పోటీ ఉన్నప్పుడు, సంస్థకు వస్తువు ధరపై ఎలాంటి అధికారం లేనందువల్ల, పన్ను విధించిన తరవాత కూడా స్వల్పకాలంలో వస్తువుధరలో మార్పురాదు. అందువల్ల సంస్థ స్వల్పకాలంలో పన్ను భారాన్ని తానే భరించవలసి ఉంటుంది. కానీ పన్ను విధింపు వల్ల దీర్ఘకాలంలో వ్యయాలు ఎక్కువగా అవుతాయి. తద్వారా సంస్థ సగటు ఉపాంతవ్యయం పెరుగుతాయి. పన్ను విధింపువల్ల ఉత్పత్తి తగ్గి సంస్థ సమతౌల్యస్థాయిలో మార్పు ఏర్పడుతుంది.

మార్కెట్‌లో సంపూర్ణపోటీ ఉన్నందువల్ల, వస్తూత్పత్తి పెరిగిన, వస్తువుధరలో సంస్థ మార్పులు చేయజాలదు. అందువల్ల సంస్థకు నష్టం ఏర్పడుతుంది. దీర్ఘకాలంలో తక్కువ సామర్థ్యం ఉన్న సంస్థలు పరిశ్రమ నుంచి తొలగిపోతాయి. అందువల్ల వస్తు సప్లై తగ్గి మార్కెట్ ధరలు (సహజ ధరలు) సంస్థకు సాధారణ లాభం వచ్చేవరకు పెరుగుతాయి. ధర పెరగడంవల్ల పన్నుల భారాన్ని ముందుకు (వినియోగదారునికి) బదిలీ చేయడానికి వీలవుతుంది. పన్ను విధించిన తరవాత గల మార్కెట్‌ధర, పన్ను విధించడానికి పూర్వం ఉన్న మార్కెట్‌ధర కంటే ఎక్కువగా ఉంటుంది: కాబట్టి మార్కెట్‌లో సంపూర్ణ పోటీ ఉన్నప్పుడు స్వల్పకాలంలో పన్నుల భారాన్ని బదిలీచేయడానికి వీలుపడదు. కానీ దీర్ఘకాలంలో వస్తూత్పత్తి ఖర్చు పెరిగి, వస్తువుధరలో మార్పులు వచ్చి, పన్ను భారాన్ని బదిలీ చేయడానికి వీలవుతుంది.

### 5.6.2 అసంపూర్ణపోటీలో పన్ను ప్రభావం

పరిపూర్ణ ఏకస్వామ్యంలో ఒకే ఒకసంస్థ ఉండి దాని ఉత్పత్తులకు ప్రత్యామ్నాయ వస్తువులు ఉండవు. ఇతర సంస్థలు పరిశ్రమలో ప్రవేశించడానికి వీలు ఉండదు. ఏకస్వామ్య మార్కెట్‌లో గరిష్ఠ లాభం పొందడానికి ఉపాంతరాబడి, ఉపాంతవ్యయం సమానంగా ఉండాలి. అంటే ఏకస్వామ్య దారుడు వస్తువు ధర నిర్ణయించేటప్పుడు నికరలాభాన్ని అధికంగా పొందేలాగ ధరను నిర్ణయిస్తాడు.

ఏకస్వామ్యదారుని వస్తూత్పత్తిపై పన్ను భారం పడినట్లయితే, ఉత్పత్తి వ్యయం కూడా పెరుగుతుంది. చివరిగా పన్ను భారాన్ని, వినియోగదారునికి బదిలి చేయడమవుతుంది. అది డిమాండ్, సప్లై వ్యాకోచత్వాలను బట్టి తెలుస్తుంది. ముఖ్యంగా ఏకస్వామ్యదారు వస్తూత్పత్తి సప్లైని తన అధీనంలో ఉంచుకొని, ఎక్కువ రాబడిని పొందటానికి ప్రయత్నిస్తాడు.

### 5.6.3 ఏకస్వామ్య దారునిపై పన్ను వేసే విధానం, పన్ను భారం

ఏకస్వామ్యదారునిపై మూడు విధాలుగా పన్నులు విధించవచ్చు.

1. పన్ను భారం వస్తూత్పత్తికి అనుపాతంగా ఉన్నప్పుడు
2. పన్ను విధానం వస్తూత్పత్తికి వేరుగా ఉన్నప్పుడు, అంటే వస్తూత్పత్తిని బట్టిగాక స్థిరంగా కొంత మొత్తాన్ని పన్నుగా విధించటం. ఉదాహరణకు లైసెన్సు ఫీజు చెల్లింపు ఉత్పత్తితో సంబంధం లేకుండా ఏకస్వామ్యదారుల లాభం నుంచి చెల్లిస్తాడు.
3. ఉత్పత్తి పెరిగిన కొద్దీ, పన్ను భారాన్ని తగ్గించడం.

#### 5.6.3.1 వస్తూత్పత్తికి పన్ను అనుపాతంగా ఉన్నప్పుడు - పన్ను ప్రభావం

ఏకస్వామ్యపోటీ ఉన్న మార్కెట్లో వస్తూత్పత్తికి అనుపాతంగా పన్నును చెల్లించవలసి ఉన్నప్పుడు వస్తూ ఉపాంత వ్యయం పెరుగుతుంది. కాబట్టి అతడు మొదట ఉత్పత్తి చేసినధరకు వస్తువును అమ్మలేడు. ఒకవేళ అమ్మిన ఏకస్వామ్యదారునికి లాభం ఉండదు. కాబట్టి ధరను పెంచుతాడు. టేలర్ (Taylor) అనే అర్థశాస్త్రవేత్త ప్రకారం పన్ను భారం రెండో శ్రేణిలో అంటే వేరొక వ్యక్తికి బదిలీ చేయబడుతుంది. ఉపాంత వ్యయం, ఉపాంత రాబడి సమానంగా ఉన్న స్థానంలో నూతనధర, వస్తు పరిమాణం నిర్ణయించబడతాయి. పన్నుభారం ఉత్పత్తిదారుని నుంచి వినియోగదారునిపై సప్లై డిమాండ్ వ్యాకోచత్వాలను బట్టి ఉంటుంది.

B R A O U




పటం . 5.11

పటం 5.11 లో AR డిమాండ్ లేదా రాబడి రేఖ. AC, MC ఉపాంత వ్యయం రేఖలు. $AC_1$ $MC_1$ పన్ను విధించిన తరవాత సగటు ఉపాంత వ్యయ రేఖలు, MR ఉపాంతరాబడి. I అనే బిందువు వద్ద (పన్ను విధించక పూర్వం) MR = MC. పన్ను విధించిన $I_1$ అనే బిందువువద్ద MR,$MC_1$ ఖండించుకున్నాయి. కాబట్టి MR = $MC_1$ వస్తువు పెరిగిన ధర $P^1Q$ పన్ను భారానికి సమానంగా ఉంది. అందువల్ల వినియోగదారునిపై పన్ను భారం $P^1Q$ లేదా BA. పన్ను పరిమాణం ST అంటే పన్ను విధించక పూర్వం, పన్ను విధించిన తరవాత ఉపాంత వ్యయాల తేడా. అంటే పన్ను పరిమాణం, ST, వస్తువుధర ఆఅ కన్న అధికంగా ఉంది. మరో విధంగా చెప్పాలంటే వినియోగదారునిపై పన్ను భారం, పన్ను పరిమాణం కన్న తక్కువగా ఉంది.

పన్ను విధించక పూర్వం, ఏకస్వామ్యదారుని లాభం APCCకు పన్ను విధించిన తరవాత $B^1P^1C^1C^1$కు సమానం. అంటే పన్నుకు పూర్వపు రాబడి కన్న ఈ లాభం తక్కువ $BPC^1C^1 < APCC$. ఎందుకంటే ఏకస్వామ్యదారుని లాభంపై పన్ను విధించబడమైంది. $BPC^1C^1$ అనే భాగాన్ని ఏకస్వామ్యదారుడు పన్ను విధించిన తరవాత పొందకలిగిన రాబడి.

### 5.6.3.2 వస్తూత్పత్తితో సంబంధం లేకుండా పన్ను విధించినప్పుడు పన్ను ప్రభావం

ఒకవేళ స్థిరమైన పన్నును లైసెన్సు ఫీజు రూపంలో ఏకస్వామ్యదారునిపై ఉత్పత్తితో సంబంధం లేకుండా విధిస్తే అది స్థిర వ్యయాలలో ఒక అంతర్భాగంగా మారుతుంది. తద్వారా ఉపాంతఉత్పత్తి వ్యయంలో మార్పురాదు. కానీ సగటు వ్యయం పెరుగుతుంది. ఉత్పత్తిపై పన్ను విధించడంవల్ల, ఏకస్వామ్యదారు సప్లైను తగ్గించి, ధరను పెంచుతాడు. అతని మొత్తం లాభం వాటా తగ్గిపోతుంది, ఎందువల్లనంటే ఉపాంత రాబడి, ఉపాంత వ్యయం సమానంగా ఉండిపోవడంవలన. అందువల్ల పన్ను భారాన్ని వినియోగదారుపై బదిలి చేయడానికి వీలుపడదు. పన్ను పూర్తి భారాన్ని అతనే భావించవలసి వస్తుంది.

BRAOU




పటం 5.12

పటం 5.12 లో Y అక్షం మీద మొత్తం రాబడి, మొత్తం వ్యయాన్ని తీసుకొనడమైంది. X పై వస్తూవు ఉత్పత్తిని సూచించడమైంది. పన్ను విధింకపూర్వం JR ఏకస్వామ్యదారుని మొత్తం రాబడి రేఖ, TC మొత్తం వ్యయం రేఖను తెలుపుతాయి. ఏకస్వామ్యదారుని మొత్తం రాబడి OM

ఉత్పత్తివద్ద RC. ఒకవేళ $FF^1$ స్థిరమైన పన్ను విధిస్తే ఈ మొత్తాన్ని ఏకస్వామ్యదారు చెల్లించవలసి వస్తుంది. ఇలాంటి సందర్భంలో OM ఉత్పత్తి వద $RC_1$ ఏకస్వామ్యదారుని నికరరాబడి. అందువల్ల ఏకస్వామ్యదారుని లాభంపై విధించినచో ధరలో, ఉత్పత్తిలో మార్పులు కనబడవు. కాబట్టి మొత్తం పన్ను ప్రభావం ఏకస్వామ్యదారుడే భరించవలసి వస్తుంది.

### 5.6.3.3 ఉత్పత్తి పెరిగేకొద్దీ పన్ను భారం తగ్గే ప్రభావం

ఏకస్వామ్య దారు ఉత్పత్తిని పెంచిన కొద్దీ, పన్ను పరిమాణం తగ్గితే, అతను వినియోగదారునికి తక్కువ ధరలతో వస్తువులను అందిస్తాడు. ఇక్కడ ఏకస్వామ్యదారు మొత్తం పన్ను భాగాన్ని భరించి, తన లాభంలోని కొంత వాటాను వినియోగదారునికి బదిలీ చేస్తాడు. కానీ వాస్తవజీవితంలో పన్ను భాగం ఏకస్వామ్యదారు భరించటం చాల అరుదు.

## 5.7 ఆదాయపన్ను అంతిమ భారం (Incidence of Income Tax)

వ్యక్తిగత ఆదాయాలపై విధించే పన్నును ఆదాయపు పన్ను అంటారు. దీన్ని బదిలీ చేయడం జరగదు. ఎందుకంటే పన్నుభారాన్ని బదిలీ చేయడానికి అవసరమయ్యే వినిమయ వ్యవహారాలతో దీనికి సంబంధం లేదు. ఇంకో విధంగా చెప్పాలంటే ఆదాయపు పన్నువల్ల వస్తువ్యయం కానీ, ధర కానీ పెరగదు. జీతంపై ఆధారపడిన వారి విషయంలో స్థూల వేతనం నుంచి అనుమతించిన మినహాయింపులు తీసివేయగా పన్ను విధించదగిన ఆదాయం వస్తుంది. ఆదాయ స్థాయిని బట్టి పన్ను రేటు మారుతుంది. డాల్టన్ ప్రకారం ఆదాయంపన్ను వ్యవస్థాపరమైన వ్యయం కాదు, ఉత్పత్తి వ్యయంలో చేరదు. కాబట్టి ఆదాయపు పన్ను భారాన్ని సాధారణంగా ఇతరులకు బదిలీ చేయడానికి వీలుకాదు.

### 5.7.1 ఆస్తిపై పన్ను అంతిమ ప్రభావం (Incidence of Wealth Tax)

BRAOU

ఆస్తిని వినియోగానికి కానీ ఉత్పత్తికానీ ఉపయోగించవచ్చు. ఆస్తి వినియోగానికి ఉపయోగించినపుడు దాని యజమానిపై విధించిన పన్ను బదిలీ చేయడం జరగదు. ఎందుకంటే ముందుకు బదిలీ చేయడానికి అవసరమయ్యే ధర ఉండదు. ఉదాహరణకు, ఇంటి మీదకానీ, నివాసయోగ్యమైన భూమిమీద కానీ విధించిన పన్ను బదిలీ చేయడం జరగదు. కానీ కొన్ని పరిస్థితులలో ఇంటి పన్ను పరోక్షంగా బదిలీ చేయడం జరుగుతుంది. అంటే ఇంటి అద్దె పెంచడం వల్ల అద్దెకుండే వారిపై ఈ భారం బదిలీ చేయడమవుతుంది. ఈ పరిస్థితులలో పన్ను అంతిమ ప్రభావం ఇంటి యజమాని, అద్దెకుండేవారి మధ్య డిమాండ్ సప్లై ల వ్యాకోచత్వం ఆధారంగా నిర్ణయించడమవుతుంది. ఆస్తిపన్ను విషయంలో మూలధనకరణంవల్ల పన్నుభారాన్ని, వెనకకు బదిలి చేసే అవకాశం ఉంది. ఆస్తి కొనుగోలు దారు భవిష్యత్తులో పన్ను చెల్లింపుల కోసం దాని విలువలను తగ్గిస్తాడు.

ఒకవేళ ఆస్తిని ఉత్పత్తికోసం ఉపయోగిస్తే పన్ను భారాన్ని ఆ ఉత్పత్తుల కొనుగోలు దారులకు బదిలీ చేయడానికి అవకాశముంటుంది. దీనినే పన్ను ముందుకు బదిలీ (forward shift) అంటారు. ఇది ఉత్పత్తి చేసిన పన్ను యొక్క డిమాండ్ సప్లై వ్యాకోచత్వాలపై ఆధారపడి ఉంటుంది.

## 5.8 ఆదాయ పంపిణీ ఆధారంగా పన్ను భారం

శ్రీమతి హిక్స్, మస్‌గ్రేవ్ మొదలైన ఆర్థికవేత్తలు పన్ను అంతిమ ప్రభావాన్ని ఆర్థిక వ్యవస్థలోని ఆదాయ పంపిణీలోని మార్పులను బట్టి వివరించారు. ప్రభుత్వ బడ్జెట్ విధానంలో మార్పులను గురించిన మూడు ముఖ్య ఫలితాలను వారు తెలియజేశారు. 1. ప్రజలనుంచి ప్రభుత్వానికి వనరుల బదిలీలో మార్పులు 2. ఉత్పత్తి ఫలితాలు, 3. ఆదాయ పంపిణీపై ఫలితాలు. ముఖ్యంగా ఆర్. ఎ. మస్‌గ్రేవ్ పన్ను అంతిమ భారాన్ని ఆదాయ పంపిణీ ద్వారా వివరించి ఇందుకు అంతిమ భారానికి సంబంధించిన మూడు భావనలు తెలిపాడు. 1. నిశ్చిత లేదా నిరపేక్ష అంతిమ భారం. (Specific or Absolute Incidence), 2. వ్యత్యాస అంతిమ భారం (Differential incidence) 3. బడ్జెట్ అంతిమ భారం (Budget Incidence)

### 5.8.1 నిశ్చిత అంతిమ ప్రభావం

ప్రభుత్వ వ్యయాన్ని స్థిరంగా ఉంచి పన్నును విధించినప్పుడు సమష్టి డిమాండ్ తగ్గి, నిరుద్యోగితకు దారితీసి, ధరలు తగ్గి ద్రవ్యోల్బణం రేటును తగ్గిస్తాయి. ఈ మార్పుల కారణంగా ఆదాయ పంపిణీలో ఏర్పడే మార్పును పూర్తిగా పన్ను మార్పుకే వర్తింప చేయరాదు. పన్నుప్రభావాలు ద్రవ్యోల్బణ, ప్రతి ద్రవ్యోల్బణాల వల్ల ఏర్పడే స్థూల ప్రభావాలతో కలిసిపోతాయి. ఈ స్థూలప్రభావాలను వేరు చేయకుండా, పంపిణీ మార్పులను గణిస్తే అది నిశ్చిత అంతిమభారమౌతుంది. ఈ రకమైన అంతిమ భారాన్ని మస్‌గ్రేవ్ బలపర్చలేదు, వ్యత్యాస అంతిమ భారమనే పరికల్పనను బలపరిచాడు.

### 5.8.2 వ్యత్యాస అంతిమ ప్రభావం

ఆదాయ వ్యయాలను స్థిరంగా ఉంచి ఒక పన్నుకు బదులుగా మరొక దానిని ప్రతిక్షేపించి, ఆదాయపంపిణీలో మార్పులను గమనించవచ్చు. ప్రభుత్వ ఆదాయంలో మార్పు లేకపోయినా, వ్యక్తిగత ఆదాయాల్లో మార్పులు వస్తాయి. కొందరి ఆదాయాలు పెరిగితే మరికొందరి ఆదాయాలు తగ్గుతాయి. అంటే వ్యత్యాస అంతిమ భారం ద్వారా ఆదాయ పంపిణీలో మార్పులు తేవచ్చు. ఈ నికర ప్రభావాన్నే బడ్జెట్ అంతిమ భారం అంటారు.

మస్‌గ్రేవ్ సంతులిత బడ్జెట్ ప్రభావాన్ని లారెంజ్ రేఖ (Lorenz Curve) ద్వారా సూచించాడు.




పటం. 5.13



BRAOU

పటం 5.13 లో OB సమానత్వాన్ని సూచిస్తుంది. ప్రారంభ పంపిణీదశలో OCB. అందువల్ల సమానత్వాన్ని OCBA/OBA ద్వారా తెలుసుకోవచ్చు. ఒకవేళ పన్ను లేదా వ్యయాలలో మార్పులు వస్తే లారెంజ్ రేఖ ODB గా మారుతుంది. అంటే పన్ను లేదా బడ్జెట్ విధానం ద్వారా సమానత్వం ODBA/OBA గా మారుతుంది.

$$\text{అంతిమ ప్రభావం } R = \frac{ODBA/OBA}{OCBA/OBA} = \frac{ODBA}{OCBA}$$

ఒకవేళ $R > 1$ ప్రభావం పురోగామిగా, $R = 1$ ప్రభావం అనుపాతంగా, $R<1$ ప్రభావం తిరోగామిగా ఉంటాయి. పైన వివరించిన వాటిలో ఒకవేళ $R = 1$ ఉంటే పంపిణీలో ఎలాంటి మార్పులు సమకూరవు.

మస్‌గ్రేవ్ అభిప్రాయంలో పన్ను భారపు పంపిణీను అధ్యయనం చేయడం వల్ల, ఒక పన్ను లేదా అన్ని పన్నులు తిరోగామా, అనుపాతమా, పురోగామా అనే విషయాలు తెలుస్తాయి. పన్ను పద్ధతి పురోగామి అయితే సంపద, ఆదాయాలల్లో వ్యత్యాసాలు తగ్గించడం వంటి లక్ష్యాలను సాధించవచ్చు. పన్నులు ప్రభుత్వ వ్యయాల వల్లనే కాక, ప్రైవేటు రంగంలో కొన్ని నిర్ణయాలవల్ల కూడా ఆదాయ పంపిణీ ప్రభావితమవుతుంది.

## 5.8 సారాంశం

ఇంతవరకు మనం వివిధ స్థితులలో పన్నుల విధింపువల్ల వినియోగదారులు, ఉత్పత్తిదారులపై పన్ను ప్రభావం ఏలా ఉంటుందని తెలుసుకొన్నాం. ముఖ్యంగా ఆధునిక అర్థశాస్త్రవేత్తల అభిప్రాయంలో మార్కెట్‌లో వస్తూత్పత్తికిగల సప్లై డిమాండు వ్యాకోచత్వం ననుసరించి పన్ను ప్రభావం ఆధారపడి ఉంటుంది. వీరి సిద్ధాంతాలు, సాంప్రదాయ వేత్తల కేంద్రీకరణ, వ్యాప్తి సిద్ధాంతాలకన్న మెరుగైనవి. ముఖ్యంగా అభివృద్ధిచెందుతున్న దేశాలలో ఆర్థికసుస్థిరత సాధించటానికి ద్రవ్య విధానంతోపాటు సరియైన పన్ను విధానాన్ని పాటిస్తే, అంతిమ ప్రభావాలవల్ల ఆర్థికవ్యవస్థ సుస్థిరతను సాధించవచ్చు.

B.R.A.O.U

## 5.9 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I. ఈ కింది ప్రశ్నలకు జవాబులు వ్రాయుండి.**

1. పన్ను అంతిమ భారం అంటే ఏమి? అంతిమ భార సిద్ధాంతాలను విమర్శనాత్మకంగా వివరించండి.

2. డిమాండ్, సప్లై పన్ను అంతిమ భార సిద్ధాంతాన్ని పరిశీలించండి.

3. పన్ను భారం యొక్క ప్రభావం ఉత్పత్తి, పంపిణీలపై ఎలా పడుతుందో వివరించండి.

4. పన్ను భారం సంపూర్ణ, అసంపూర్ణ పోటీ ఉన్న మార్కెట్‌లో ఏలా బదిలి చేయవచ్చునో వివరించండి.

5. మస్‌గ్రేవ్ ప్రతిపాదించిన సంతులిత బడ్జెట్ విధానం ఏఏకారకలపై ఆధారపడి ఉందో వివరించండి.

## 5.10 పదకోశం

| | |
|---|---|
| Impact or First Burden | : తొలి లేదా ఆరంభ లేదా తాకిడి భారం |
| Incidence or Final Burden | : తుది లేదా అంతిమ భారం |
| Direct Theory Burden | : ప్రత్యక్ష ద్రవ్య భారం |
| Specific Incidence | : నిశ్చిత భారం |
| Differential Incidence | : వ్యత్యాస భారం |
| Concentration Theory | : కేంద్రీకరణ సిద్ధాంతం |
| Diffusion Theory | : వ్యాప్తి సిద్ధాంతం |
| Elasticity | : వ్యాకచత్వం |
| Inelasticity | : అవ్యాకోచత్వం |
| Constant Cost | : స్థిర వ్యయం |
| Decreasing Cost | : క్షీణ వ్యయం |
| perfect Competition | : సంపూర్ణ పోటీ |
| Imperfect Competition | : అసంపూర్ణపోటీ |
| Monopolist | : ఏకస్వామ్యదారుడు |
| Income Tax | : ఆదాయపన్ను |
| Wealth Tax | : ఆస్తిపన్ను |
| Approach | : సిద్ధాంతం |
| Shift | : బదిలీ |
| Absolute | : నిరపేక్ష |
| Burden | : భారం / ప్రభావం |
| Disprobable Income | : వ్యయార్హ ఆదాయం |
| Substitution | : ప్రతిస్థాపన |
| Forward/Backward shift | : ముందు / వెనుక / బదిలీ |

BRAOU

| | | |
|---|---|---|
| Inpractice/Inrealty | : | ఆచరణలో / వాస్తవంగా |
| Proportion | : | అనుపాతం |
| Traditional | : | సంప్రదాయాల |
| Modern | : | ఆధునిక |
| Distribution | : | పంపిణీ |
| Hypothesis | : | పరికల్పన |
| Economic Stability | : | ఆర్థిక సుస్థిరత |

## 5.11 సంప్రదింపు గ్రంథాలు


1. R.A. Musgrave : **The Theory of Public Finance, Mc Grow Hill, New Delhi, 1957**
2. R. A. Musgrave & B. Musgrave : **Public Finance in Theory and Practice, Mc Grow Hill, New Delhi, 1057**
3. H. Dalton : **Principles of Public Finance Allied Publishers New Delhi, 1993.**
4. B. P. Tyagi : **Public Finance, Jai Prakash Nath & Co. Meerut, 1994**
5. T. Divakara Rao : **Tax Burden in Indian Economy Criterion Publications**
6. H.L. Bhatia : **Public Finance, Vikas Publishing House, New Delhi, 1994**


BRAOU


రచయిత. డా. ఎం. డి. ఎక్బాల్ అలీ

SIMs & PR by Dr B.S. Rao

BRAOU

# ఖండం - III : ప్రభుత్వ వ్యయం

ప్రభుత్వ విత్తంలోని ముఖ్యమైనభాగాలలో ఒకటి ప్రభుత్వ వ్యయం. దీనిని ఈ ఖండంలో వివరంగా చర్చించుకొందాం. ప్రభుత్వవ్యయనియమాలను ప్రభుత్వ వ్యయ పెరుగుదలకు సంబంధించిన సిద్ధాంతాలను తెలుసుకొందాం. ఇక రెండవ భాగంలో ప్రభుత్వవ్యయాల వర్గీకరణ, దాని ప్రభావాన్ని తెలుసుకొందాం.

**ఈ ఖండంలో మొత్తం రెండు భాగాలు పొందుపర్చాం.**

భాగం - 6 : ప్రభుత్వవ్యయ పెరుగుదల కారణాలు

భాగం - 7 : ప్రభుత్వ వ్యయాల వర్గీకరణ - ప్రభుత్వ వ్యయ ప్రభావం

BRAOU

BRAOU

# భాగం-6 : ప్రభుత్వవ్యయ పెరుగుదలకు కారణాలు

విషయక్రమం


6.0 లక్ష్యాలు

6.1 పరిచయం

6.2 ప్రభుత్వ వ్యయ నియమాలు

6.2.1 ప్రయోజన నియమం

6.2.2 మిత వ్యయ నియమం

6.2.3 అనుమతి నియమం

6.2.4 మిగులు నియమం

6.2.5 వ్యాకోచత్వ నియమం

6.2.6 ఉత్పాదకత నియమం

6.2.7 సమాన పంపిణీ నియమం

6.3 శాస్త్రీయ విశ్లేషణ - పెరుగుతున్న ప్రభుత్వ వ్యయం

6.3.1 వాగ్నర్ పరికల్పన

6.3.2 వాగ్నర్ సూత్రం - వివిధ ప్రమేయ సంబంధాలు

6.3.3 వాగ్నర్ సూత్రం - భారతదేశంలో దాని సాక్ష్యం

6.3.4 పికాక్ - వైజ్‌మన్‌ల పరికల్పన

6.4 సారాంశం

6.5 నమూనా పరీక్షా ప్రశ్నలు

6.6 పదకోశం

6.7 సంప్రదింపు రచనలు


BRAOU

## 6.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివితే మీరు;

- ప్రభుత్వ వ్యయంవల్ల సరైన ఫలితాలను సాధించేందుకు ప్రభుత్వం అనుసరించే వ్యయ సూత్రాలను అవగాహన చేసుకొంటారు.
- ఆర్థికాభివృద్ధికి, ప్రభుత్వ వ్యయానికి మధ్య సంబంధాన్ని తెలియపర్చే వాగ్నర్ సూత్రాన్ని తెలుసుకొంటారు.
- ప్రభుత్వ కార్యకలాపాల పెరుగుదల సూత్రాన్ని భారతదేశ ఆర్థికవ్యవస్థ ఏమేరకు చెల్లుబడి అవుతుందో అనుభావిక సాక్ష్యాల ద్వారా అర్థం చేసుకొంటారు.

- వాగ్నార్ సూత్రంపై విమర్శ, పీకాక్, వైజ్‌మన్‌ల పరికల్పన బ్రిటన్ ఆర్థికవ్యవస్థకు ఏమేరకు అన్వయిస్తుందో తెలుసుకోగలరు.

## 6.1 పరిచయం

ప్రజల ఆర్థిక, సాంఘిక పరిస్థితులను మెరుగుపర్చడానికి గానీ లేదా వారి సమష్టి అవసరాలను సంతృప్తి పరచడానికిగానీ వివిధ పద్దుల క్రింద ప్రభుత్వసంస్థలు అయిన కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాలు ఒక సంవత్సర కాలం (ఆర్థిక సంవత్సరం)లో చేసే వ్యయాలను ప్రభుత్వ వ్యయమంటారు. వివిధ కారణాల వల్ల ప్రభుత్వ కార్యకలాపాలు నిరవధికంగా పెరగడం వల్ల దాదాపు ప్రపంచంలోని అన్ని దేశాలలో ప్రభుత్వ వ్యయ పరిమాణం విపరీతంగా పెరుగుతున్నది. ప్రభుత్వం నిర్వహించే విధులు పరిమితంగా ఉండటంవల్ల 19వ శతాబ్దిలో ప్రభుత్వవ్యయ సిద్ధాంతం అవసరం లేకుండేది. నీటి పారుదల, రైల్వేలు, ప్రజల ఆరోగ్యం, విద్యవంటి సామాజిక విషయాలలో ప్రభుత్వం నిర్వహించే విధులవల్ల 20వ శతాబ్దంలో ప్రభుత్వ వ్యయం పెద్ద మొత్తంలో పెరిగింది. ఉత్పత్తి పంపిణీ, ఉద్యోగిత, ఆర్థిక స్థిరత్వం ఆర్థికాభివృద్ధిపైన ప్రభుత్వం వ్యయానికి ఎంతో ప్రభావం ఉండటంవల్ల ప్రభుత్వ వ్యయం అధ్యయనం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకొన్నది. సాధారణ ప్రభుత్వకార్యకలాపాలు పెరగడం, పారిశ్రామికాభివృద్ధి జరగడం, సాంఘిక భద్రతా పథకాలు చేపట్టడం, వ్యవసాయాభివృద్ధి, జనాభా వృద్ధి, ధరల పెరుగుదల, పెద్దస్థాయిలో రక్షణ వ్యయం, పట్టణీకరణ జరగడంవల్ల ప్రభుత్వ వ్యయం త్వరితంగా పెరుగుతోంది.

## 6.2 ప్రభుత్వ వ్యయ నియమాలు [Canons of Public Expenditure]

పన్నుల నియమాల మాదిరిగానే ప్రభుత్వ వ్యయ నియమాలున్నాయి. ప్రభుత్వ వ్యయ నిర్ణయాలను వ్యయనియమాలు ఒక అవధిలో ఉంచుతాయి. ప్రజల నుంచి పొందిన (పన్నులరూపంలో) నిధులను న్యాయబద్ధంగా వెచ్చించాల్సి ఉంటుంది. నిర్దేశించుకొన్న లక్ష్యాలను సాధించడానికి ఈ నియమాలు ఆర్థిక వ్యవస్థకు ప్రజలకు ఎంతో ఉపకరిస్తుంది. ప్రభుత్వవ్యయానికి సంభవించిన ముఖ్యమైన నియమాలను ఈ క్రింది విపులంగా చర్చించడమైనది.

1. ప్రయోజన నియమం
2. మితవ్యయ నియమం
3. అనుమతి నియమం
4. మిగులు నియమం
5. వ్యాకోచత్వ నియమం
6. ఉత్పాదకత నియమం
7. సమాన పంపిణీ నియమం

### 6.2.1 ప్రయోజన నియమం [Canon of Benefit]

వివిధ పద్దుల కింద వెచ్చించే ప్రభుత్వ వ్యయం సమాజం మొత్తానికి గరిష్ఠ ప్రయోజనం కలిగేటట్లు చూడాలి. ఉపాంత వ్యయంవల్ల కలిగే మేలు ఉపాంత సామాజిక త్యాగంతో సమానమయ్యే వరకు ప్రభుత్వం తన వ్యయాన్ని పెంచుకొంటుపోవాలి. అయితే సిద్ధాంతరీత్యా ఈ నియమం సరైనదే

BRAOU

అయినప్పటికీ దీనిని ఆచరణలో పెట్టడం కష్టం. ఉత్పత్తినధికం చేయడానికి వనరుల కేటాయింపు అభిలషణీయంగా ఉండాలని ఈ నియమం తెలియచేస్తుంది. ధనికులను మరీ ధనికులుగాచేసే ప్రభుత్వ వ్యయాన్ని తప్పించాలి. ఇటీవలి కాలంలో ధనిక రైతులకిచ్చిన రుణాలను మాఫీ చేయడం ద్వారా ఈ నియమాన్ని ఉల్లంగించడం జరిగింది.

### 6.2.2 మితవ్యయ నియమం [Canon of Economy]

ఈ నియమం ప్రకారం సాధ్యమైనంతవరకు ప్రభుత్వం తన వ్యయంలో దుబారా ఖర్చులు తక్కువగా ఉంటేటట్లు చూసుకోవాలి. దుబారా ఖర్చు అంటే తక్కువ సామాజిక ప్రయోజనమున్న పనికి ఖర్చుచేయడం ఇదే మొత్తాన్ని ఎక్కువ సామాజిక ప్రయోజనమున్న పనికి ఉపయోగిస్తే మితవ్యయ నియమాన్ని అనుసరించినట్లవుతుంది.

### 6.2.3 అనుమతి నియమం [Canon of Sanction]

ఇష్టం వచ్చినట్లు ఖర్చుచేయడానికి ప్రభుత్వ అధికారులు తమ అధికారాలు ఉపయోగించకూడదని ఈ నియమం తెలియజేస్తుంది. అంటే పై అధికారి నుంచి సరైన మంజూరు లభించినప్పుడే వ్యయానికి పూనుకోవాలి. సంభంధిత అధికారి అనుమతి, ఆమోదం లభ్యంకానంతవరకు ఎలాంటి విధంగా ద్రవ్యాన్ని ఖర్చుచేయకూడదు. ఒక నిర్దిష్ట పరిమితి వరకు మాత్రమే ఏ ప్రభుత్వానికైనా ఖర్చుచేసే స్వేచ్ఛ ఉండాలి. ఈ పరిధిదాటి వ్యయం చెయ్యాలంటే సంభంధిత అధికారి మంజూరు పొందాలి. విచక్షణా రహితంగా వ్యయం చేయడాన్ని ఈ నియమం వ్యతిరేకిస్తుంది.

### 6.2.4 మిగులు నియమం [Canon of Surplus]

ప్రభుత్వ వ్యయంలో లోటు ఉండకూడదని ఈ నియమం తెలియచేస్తుంది. అంటే ప్రభుత్వ వ్యయానికి సరిపడే రాబడిని సమకూర్చుకోవడమే కాకుండా, కొంత మిగులును ఉండేలా బడ్జెట్లను తయారుచేసుకోవాలి. అయితే ప్రభుత్వ బడ్జెట్‌లో మిగులు/లోటు ఆర్థికవ్యవస్థ పరిస్థితిపై ఆధారపడుతుంది. ప్రభుత్వ వ్యయం కంటె ప్రజలు పొందే ప్రయోజనం అధికంగా ఉన్నప్పుడు కూడా, మిగులు నియమాన్ని ఉపయోగించవచ్చు. ప్రభుత్వ వ్యయానికి, అన్వయం ద్వారా సమకూరే గరిష్ఠ ప్రయోజనానికి మధ్యగల తేడా అధికమయ్యేకొద్ది మిగులు పెరుగుతుంది. ఉదాహరణకు ఒక ప్రాజెక్ట్‌కయ్యే వ్యయం కంటె దీర్ఘకాలంలో ప్రజలు పొందే ప్రయోజనం మిగులును తెలియచేస్తుంది.

### 6.2.5 వ్యాకోచత్వ నియమం [Canon of Elasticity]

ఈ నియమాన్ని అనుసరించి దేశకాలపరిస్థితులకు, అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వవ్యయాన్ని పెంచవచ్చు లేదా తగ్గించవచ్చు. యుద్ధం లాంటి అత్యవసర సమయాలలో లేదా అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమయ్యే ద్రవ్యాన్ని సమకూర్చుకోవడంలో ప్రభుత్వవ్యయవిధానం విఫలం కారాదని ఈ నియమం తెలియజేస్తుంది. అత్యవసర పరిస్థితులలో ఒక రంగానికి కేటాయించిన వ్యయాన్ని మరొక రంగానికి బదిలీ చేసుకోవడంలో ఎలాంటి ఆటంకాలు ఉండకూడదు. ఉదాహరణకు, యుద్ధసమయాలలో గృహనిర్మాణ కార్యక్రమాలను వాయిదా వేసి దీనికి కేటాయించిన వ్యయాన్ని యుద్ధ అవసరాలకు ఉపయోగించుకోవచ్చని ఈ నియమం తెలియచేస్తున్నది. అంటే ప్రభుత్వ వ్యయ విధానంలో సరళత [Flexibility] ఉండాలని ఈ నియమం తెలుపుతుంది.

### 6.2.6 ఉత్పాదకత నియమం [Canon of Productivity]

ప్రభుత్వ వ్యయ విధానం దేశ ఉత్పాదకతను, ఉత్పత్తిని పెంచే విధంగా దోహదం చేయాలని ఈ నియమం తెలియచేస్తుంది. అంటే ప్రభుత్వ వ్యయంలో అధిక భాగాన్ని అభివృద్ధి కార్యక్రమాలకోసం కేటాయించాలి. వెనుకబడిన ఆర్థిక వ్యవస్థలలో గరిష్ఠ ఉత్పత్తి, ఆదాయం, ఉద్యోగిత లక్ష్యాలను సాధించే విధంగా అభివృద్ధి కార్యక్రమాలకోసం ఎక్కువ వ్యయాన్ని కేటాయించాలని ఈ నియమం తెలియచేస్తుంది.

### 6.2.7 సమాన పంపిణీ నియమం [Canon of Equitable Distribution]

ఏదేశాలలో ఆదాయ అసమానతలు విపరీతంగా ఉంటాయో అలాంటి దేశాలకు ఈ నియమం అవసరం. అంటే ఆదాయ పంపిణీలోని అసమానతలను తగ్గించే విధంగా ప్రభుత్వ వ్యయ విధానం ఉండాలని ఈ నియమం తెలియచేస్తుంది. సమాజంలోని వివిధ వర్గాల మధ్య సమాన ఆదాయ పంపిణీ జరిగేలా ప్రభుత్వ వ్యయ విధానం తోడ్పడాలని ఈ నిమయం నివేదిస్తుంది. వృద్ధాప్య పింఛను, గృహ, విద్య, ఆరోగ్య రూపంలో వెచ్చించే ప్రభుత్వ వ్యయం ద్వారా సమాజంలోని అతి పేదవర్గం లబ్దిపొందేలా చూడడం ఈ నియమం లక్ష్యం. ఆదాయ పంపిణీలో విపరీతమైన అసమానతలున్నమన లాంటి ఆర్థికవ్యవస్థలలో బడుగు వర్గాల వారికి విద్య, ఉపాధి, అవకాశాలు కల్పించడంలో అధిక ప్రాముఖ్యం ఇవ్వడం జరుగుతోంది. ప్రభుత్వ వ్యయ విధానం అసమానతస్థాయిని తగ్గించేలా ఉండాలి. అధికం చేసేలా ఉండకూడదని ఈ నియమం తెలియచేస్తుంది.

పైన పేర్కొన్న ప్రభుత్వ వ్యయ నియమాలన్ని ముఖ్యమైనవికావు. వాస్తవానికి ప్రయోజన నియమం మిగతా వాటితో పోల్చినప్పుడు ఎంతో మెరుగైందని చెప్పవచ్చు. మిగతా నియమాలు పాలనా నిబంధనలను తెలియచేస్తాయి. ఇవి ప్రభుత్వ నిధులను వెచ్చించడంలో విత్త అధికారులకు మార్గదర్శకంగా ఉంటాయి.

BRAOU

## 6.3 పెరుగుతున్న ప్రభుత్వవ్యయం, శాస్త్రీయ విశ్లేషణ

ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో ప్రభుత్వ వ్యయం రానురాను విపరీతంగా పెరగడం వల్ల, వాటి కున్న కారణాలను తెలియచేయడానికి రెండు ముఖ్యమైన పరికల్పనలున్నాయి. మొదటి పరికల్పనను (సిద్ధాంతాన్ని) ప్రవేశపెట్టింది జర్మన్ అర్థశాస్త్రవేత్త ఎ. వాగ్నర్. రెండో పరికల్పనను పికాక్, వైజ్‌మన్‌లు ప్రవేశపెట్టారు.

### 6.3.1 వాగ్నర్ పరికల్పన

ఆర్థిక వ్యవస్థ వృద్ధి, దాని ప్రభుత్వ రంగ సాపేక్ష వృద్ధుల మధ్య కార్యకారణ [Casual] సంబంధ ముందని వాగ్నర్ విశ్వసించాడు. వాగ్నర్ ననుసరించి పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థల స్వతస్సిద్ధ లక్షణం (Inherent Characteristic) ప్రభుత్వరంగ కలాపాలను సాపేక్షకంగా వృద్ధికి కారణమవుతుంది. వాగ్నర్ తన పరికల్పనను ప్రవేశపెట్టడానికి ముందే పారిశ్రామిక విప్లవాన్ని సాధించిన గ్రేట్ బ్రిటన్ గురించి మాత్రమే కాకుండా జర్మనీ, జపాన్ ఫ్రాన్స్, అమెరికాలాంటి దేశాల గురించి కూడా సమాలోచన చేశాడు. ఈ దేశాల పారిశ్రామిక విప్లవాలు వాగ్నార్ జీవిత కాలానికి సమకాలికంగా ఉన్నాయి. పారిశ్రామిక దేశాలలో ఉత్పత్తి, తలసరి ఆదాయం పెరగటంవల్ల మొత్తం ఆర్థిక కార్యకలాపాలకు అనుపాతంగా ఈ దేశాల ప్రభుత్వరంగాల కార్యకలాపాలు ఆవశ్యకంగా వృద్ధి చెందుతాయి. కేంద్ర రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాల కార్యకలాపాలు విస్తృతంగాను, సాంద్రంగాను పెరుగుతాయి. ప్రభుత్వ

కార్యకలాపాల పెరుగుదలకు ఆర్థిక వ్యవస్థ వృద్ధికి మధ్య ప్రమేయం సంబంధం ఉండటం వల్ల ఆర్థిక వ్యవస్థ కంటె ప్రభుత్వ రంగం త్వరితంగా వృద్ధి చెందుతుంది.

అయితే వాగ్నార్ తన అసలు కథనంలో (Original Version) నిరపేక్ష ప్రభుత్వ వ్యయాన్ని, లేదా జాతీయాదాయం ప్రభుత్వ వ్యయనిష్పత్తిని లేదా మొత్తం ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ రంగం వ్యయ అనుపాతాన్ని పేర్కొనడమనేది స్పష్టంగా లేదు. ఈ కారణంవల్ల ఇతని సూత్రం చెల్లుబాటును పరీక్షించడానికి వివిధ రచయితలు వివిధ చలంకాలను ప్రమేయసంబంధంలో ఉపయోగించాడు. సంక్షిప్తంగా చెప్పాలంటే వాగ్నార్ సూత్రం అభివృద్ధి చెందుతున్న ఆర్థికవ్యవస్థలో ప్రభుత్వ వ్యయవాటా పెరుగుతుందని తెలుపుతుంది. ఈ ప్రతిపాదన రెండు అంశాలపై ఆధారపడుతుంది.

1. ప్రభుత్వం అందించే సేవల తాలూకు ఆదాయడిమాండ్ వ్యాకోచత్వం ఒకటి కంటే ఎక్కువగా ఉండటం.

2. ఆర్థికాభివృద్ధి పథంలో ప్రభుత్వరంగం ప్రైవేట్ రంగాన్ని అతిక్రమణ చేయడం.

మొదటి అంశం ఆదాయం దృష్ట్యా ప్రభుత్వ వినియోగవ్యయ వాకోచత్వం ఒకటి కంటే ఎక్కువని తెలియచేస్తుంది. అంటే ప్రభుత్వ వ్యయం వాటా పెరగటానికి వివరణ నిచ్చే ప్రయత్నంలో వాగ్నర్ ప్రభుత్వ వ్యయాన్ని రెండు రకాలుగా పేర్కొన్నాడు.

1. అంతర్గత, బహిర్గత భద్రతకోసం వెచ్చించే ప్రభుత్వవ్యయం.
2. సాంస్కృతిక, సంక్షేమ కార్యక్రమాల కోసం వెచ్చించే ప్రభుత్వ వ్యయం. ఇందులో విద్య, ఆరోగ్యం, వినోదం

రవాణా, బ్యాంకింగ్ లాంటివి చోటుచేసుకొంటాయి. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో బహిర్గత భద్రత కోసం ప్రభుత్వ వ్యయం పెరుగుతుంది. పట్టణీకరణం వల్ల ఆర్థిక యూనిట్లు, ప్రజల మధ్య ఘర్షణ వల్ల ప్రభుత్వ వ్యయం అధికమవుతుంది.

BRAOU

ప్రభుత్వరంగం మూడు కారణాలవల్ల ఎంతో సమర్థవంతంగా వస్తు సేవలను ఉత్పత్తి చేయడం వల్ల ప్రభుత్వ రంగం, ప్రవేట్ రంగాన్ని ఆక్రమిస్తుంది. (1) ప్రభుత్వ రంగ వస్తుసేవలు ఎంతో నాణ్యమైనవి. (2) కావలసిన మూలధనాన్ని ప్రభుత్వరంగం సులభంగా కూర్చుకొంటుంది. (3) పెద్ద యూనిట్లను సమర్థవంతంగా నిర్వహిస్తుంది. సంస్థలలో ఏర్పడే సంక్షోభాలను తప్పించగలుగుతుంది.

సంక్షిప్తంగా చెప్పాలంటే, వాగ్నార్ ప్రభుత్వ కార్యకలాపాల పెరుగుదల సూత్రం ఆదాయం దృష్ట్యా ప్రభుత్వ వ్యయ డిమాండ్ వ్యాకోచత్వం ఒకటి కంటె ఎక్కువగా ఉంటుంది. వాగ్నర్ సూత్రం సంక్షేమ రాజ్యానికి సంబంధించింది.

ఆర్థిక వ్యవస్థలో స్థిరీకరణ సాధించేపాత్రను చేపట్టడంవల్ల ప్రభుత్వ వ్యయం పెరుగుతుంది. ఈ సూత్రం ఉనికి రుజువేది? ఏ ప్రమేయాలపై ఆధారపడి ఉంది. దేశాల మధ్య చారిత్రక సాక్ష్యమే ఋజువుగా పరిగణించవచ్చు. రాజ్య సజీవ సిద్ధాంతంపైన ఆధారపడిఉంది. ఈ సూత్రం తాలూకు ప్రమేయాలు, ఇంకా రుజువు విమర్శలకు గురి అయింది. వాగ్నార్ ఎంచుకొన్న చారిత్రక సాక్ష్యం సరిపోదు. రాజ్య సజీవ సిద్ధాంతం వివిధ సంఘాలకు ఒకే విధంగా వర్తించదు. పైగా రాజ్యం విధులు వివిధాలుగా ఉన్నప్పుడు ఆర్థిక వ్యవస్థలో రాజ్యం స్థిరీకరణ సాధించేదానిగా ప్రమేయం చేయడం చెల్లుబాటు కాకపోవచ్చు. ఇలాంటి సందర్భంలో వాగ్నార్ సూత్రం ప్రభుత్వరంగ ఆర్థిక కార్య కలాపాలు దీర్ఘకాలంలో రానురాను విపరీతంగా పెరగడంవల్ల ప్రభుత్వ వ్యయం, దీర్ఘకాలిక ధోరణికి

సంబంధించింది. ప్రభుత్వ వ్యయం పెరుగుదల తాలుకు సమయధోరణులలాంటి మిగతా అంశాలను పరిగణలోకి తీసుకోలేదు.

### 6.3.2 వాగ్నర్ సూత్రం - వివిధ ప్రమేయ సంబంధాలు

ప్రభుత్వ వ్యయం, ఆర్థికాభివృద్ధి స్థాయుల మధ్య ఉన్న సంబంధం [దీనినే వాగ్నార్ ప్రభుత్వ కార్యకలాపాల పెరుగుదల సూత్రం అంటారు] తాలూకు అనుభావిక [Empirical] పరిశోధనలలో అయిదు రకాల వాదనలు కనబడతాయి.

కొంత మంది పరిశోధకుల ఉత్పత్తి కంటే ఎక్కువ వేగంతో ప్రభుత్వ వ్యయం పెరగడాన్ని వాగ్నార్ వాదనగా పేర్కొన్నారు. ఈ వాదన ప్రకారం వాగ్నార్ సూత్రాన్ని ప్రమేయం సంబంధం రూపంలో కింది విధంగా రాయవచ్చు.

$$E = F\,(GNP)$$

ఇక్కడ, E = ప్రభుత్వ వ్యయం స్థాయి

GNP = స్థూల జాతీయోత్పత్తి

f = ప్రమేయసంబంధం

జాతీయోత్పత్తి దృష్ట్యా ప్రభుత్వ వ్యయ వ్యాకోచత్వం [$e_E$.GNP] ఒకటి కంటే ఎక్కువగా ఉంటుంది.

$$e_E.\ GNP = \frac{\text{ప్రభుత్వ వ్యయంలో అనుపాతపు మార్పు}}{\text{స్థూల జాతీయోత్పత్తిలో అనుపాత మార్పు}}$$

BRAOU

$$= \frac{dE}{E} \times \frac{GNP}{dGNP}$$

$$= \frac{dE}{dGNP} \cdot \frac{GNP}{E} > 1$$

ఎఫ్. ఎల్. ప్రిబర్ ప్రకారం అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ప్రభుత్వ వినియోగ వ్యయం వాటా జాతీయాదాయంలో పెరగడాన్ని వాగ్నర్ వాదనగా గమనించవచ్చు. ఈ వాదన ప్రకారం వాగ్నార్ సూత్రాన్ని ప్రమేయసంబంధం రూపంలో కింది విధంగా తెలియచేయవచ్చు.

$$C = f\,(Y)$$

ఇక్కడ C = ప్రభుత్వ వినియోగ వ్యయస్థాయి

Y = జాతీయాదాయం

జాతీయాదాయం దృష్ట్యా ప్రభుత్వ వినియోగ వ్యయ వ్యాకోచత్వం [$e_C$.Y] ఒకటికంటె ఎక్కువగా ఉంటుంది.

$$e_C.\ y = \frac{\text{ప్రభుత్వ వినియోగ వ్యయంలో వచ్చిన అనుపాతమార్పు}}{\text{జాతీయాదాయంలో వచ్చిన అనుపాతపు మార్పు}}$$

$$= \frac{dc}{c} = \frac{dy}{y} = \frac{dc}{c} \cdot \frac{y}{dy}$$

$$= \frac{dc}{dy} \cdot \frac{y}{c} > 1$$

"ఒక దేశం ఆర్థికాభివృద్ధి, వృద్ధి దిశలో ఉన్నప్పుడు ప్రభుత్వ కార్యకలాపాలలో పెరుగుదల తప్పకుండా చోటు చేసుకొంటుంది. ఈ పెరుగుదల నిష్పత్తి [ప్రభుత్వ వ్యయం రూపంలో] తలసరి ఉత్పత్తి పెరుగుదల రేటుకు అధిగమిస్తుంది" అని వాగ్నార్ వాదంగా ఇర్వింగ్ జె.గా.ఫ్మన్ తెలిపాడు. వేరే విధంగా చెప్పాలంటే జాతీయాదాయం పెరిగేకొద్దీ ప్రభుత్వ వ్యయం - జాతీయాదాయం [లేదా ఆర్థిక కార్యకలాపాన్ని సూచించు మరొక చలరాశి] నిష్పత్తి E/GNP కూడ పెరుగుతుంది. ఈ వాదన ప్రకారం వాగ్నార్ సూత్రాన్ని ప్రమేయ రూపంలో కింది విధంగా తెలియచేయవచ్చు.

$$E = F = \left(\frac{GNP}{POP}\right)$$

ఇక్కడ, E = ప్రభుత్వ వ్యయస్థాయిని,

GNP/POP = తలసరి స్థూల జాతీయోత్పత్తి.

తలసరి స్థూల జాతీయోత్పత్తి దృష్ట్యా ప్రభుత్వ వ్యయ వ్యాకోచత్వం $[e_E.\ GNP]$ ఒకటి కంటె ఎక్కువగా ఉంటుంది.

$$e_E.\ GNP = \frac{\text{ప్రభుత్వత్వ వ్యయంలో వచ్చిన అనుపాతపు మార్పు}}{\text{స్థూల జాతీయోత్పత్తిలో వచ్చిన అనుపాత మార్పు}}$$

$$= \frac{\frac{dE}{E}}{\frac{d\left(\frac{GNP}{POP}\right)}{\frac{GNP}{POP}}} = \frac{dE}{E} \cdot \frac{\left(\frac{GNP}{POP}\right)}{d\left(\frac{GNP}{POP}\right)} = \frac{dE}{d\left(\frac{GNP}{POP}\right)} \cdot \frac{\left(\frac{GNP}{POP}\right)}{E} > 1$$

మస్‌గ్రేవ్ ననుసరించి వాగ్నార్ తన ప్రభుత్వ కార్యకలాపాల పెరుగుదల సూత్రాన్ని ప్రతిపాదించినప్పటి నుంచి మిళితమై ఉన్న కారణాలు. (Underlying Causes) చెల్లుబడి (Validity) లపైన ఆర్థికవేత్తలు దృష్టిని కేంద్రీకరించారు. ప్రభుత్వ రంగం వాటా లేదా జాతీయాదాయ ప్రభుత్వ వ్యయం నిష్పత్తి తలసరి ఆదాయం పెరుగుదలను వాగ్నార్ ప్రతిపాదనగా పేర్కొనవచ్చు. అతని సూత్రం తాలుకు మస్‌గ్రేవ్‌వాదనను ఈ కింది ప్రమేయసంబంధం రూపంలో తెలియచేయవచ్చు.

$$\frac{E}{GNP} = F' \quad \frac{GNP}{POP}$$

ఇక్కడ, $\frac{E}{GNP}$ = స్థూల జాతీయోత్పత్తిలో ప్రభుత్వ వ్యయం వాటా

$\frac{GNP}{POP}$ = స్థూల తలసరి జాతీయోత్పత్తి

స్థూల తలసరి జాతీయోత్పత్తి దృష్ట్యా స్థూల జాతీయోత్పత్తిలో ప్రభుత్వ వ్యయ వ్యాకోచత్వం, ఒకటి కంటే అధికంగా ఉన్నప్పుడు వాగ్నర్ సూత్రం చెల్లుబడిని నిరూపించవచ్చు.

$$\frac{e_E}{GNP} \quad \frac{GNP}{pop}$$

స్థూల జాతీయోత్పత్తిలో వాటాగా ప్రభుత్వ వ్యయంలో వచ్చిన అనుపాతవు మార్పు
/
స్థూల తలసరి జాతీయోత్పత్తిలో వచ్చిన అనుపాత మార్పు

$$\frac{d\left(\frac{E}{GNP}\right)}{\left(\frac{E}{GNP}\right)} \quad \frac{d\left(\frac{GNP}{POP}\right)}{\left(\frac{GNP}{POP}\right)}$$

$$= \frac{d\left(\frac{E}{GNP}\right)}{\left(\frac{E}{GNP}\right)} \quad \frac{\left(\frac{GNP}{POP}\right)}{d\left(\frac{GNP}{POP}\right)}$$

$$= \frac{d\left(\frac{E}{GNP}\right)}{d\left(\frac{GNP}{POP}\right)} \quad \frac{\left(\frac{GNP}{POP}\right)}{\left(\frac{E}{GNP}\right)} > 1$$

ఇక్కడ గమనించాల్సిన విషయమేమిటంటే వ్యాకోచత్వం ఒకటి కంటె ఎక్కువగా ఉంటె వాగ్నర్ సూత్రం చెల్లుబడిని నిరూపించవచ్చు. అయితే వ్యాకోచత్వం ఖచ్చితంగా ఒకటి కంటె ఎక్కువగా ఉండాల్సిన అవసరం లేదు. అది ధనాత్మకంగా ($e > o$) ఉంటే చాలు.

BRAOU

వాగ్నార్ సూత్రం చెల్లుబడిని పరీక్షించటానికి గుప్త కింది ప్రమేయ సంబంధాన్ని అనుభావికంగా అధ్యయనం చేశాడు.

$$\frac{E}{POP} = F \quad \frac{GNP}{POP}$$

ఇక్కడ, $\frac{E}{POP}$ = తలసరి ప్రభుత్వ వ్యయం

$\frac{GNP}{POP}$ = స్థూల తలసరి జాతీయోత్పత్తి

వాగ్నార్ సూత్రం చెల్లుబడి కావాలంటే ఇతని వాదన ప్రకారం స్థూల తలసరి జాతీయోత్పత్తి దృష్ట్యా తలసరి ప్రభుత్వ వ్యయ వ్యాకోచత్వం [$e_E$/POP . (GNP/POP)] ఒకటి కంటె ఎక్కువగా ఉండాలి.

$$\frac{^{e}E}{POP} \cdot \frac{GNP}{pop} \qquad \frac{\text{తలసరి ప్రభుత్వ వ్యయంలో వచ్చిన అనుపాతపు మార్పు}}{\text{స్థూల తలసరి జాతీయోత్పత్తిలో వచ్చిన అనుపాత మార్పు}}$$

$$= \frac{d\left(\frac{E}{POP}\right)}{\frac{E}{POP}} \div \frac{d\left(\frac{GNP}{POP}\right)}{\frac{GNP}{POP}}$$

$$= \frac{d\left(\frac{E}{POP}\right)}{\frac{E}{POP}} \times \frac{\frac{GNP}{POP}}{d\left(\frac{GNP}{POP}\right)}$$

$$= \frac{\left(\frac{E}{POP}\right)}{\frac{GNP}{POP}} \times \frac{\frac{GNP}{POP}}{\frac{E}{POP}} > 1$$

ఈ విధంగా వాగ్నార్ సూత్రం చెల్లుబడిని అనుభావికంగా, [Empirically] పరిక్షించటానికి వివిధ ప్రమేయాలను

ఉపయోగించటానికి ముఖ్య కారణం వాగ్నర్ నిర్దిష్టంగా వ్యక్తం చేయక పోవడం "నా అర్థ వివరణ కొంత సందిగ్ధతకి దావిస్తుంది. అనే ప్రవచనం అతని శైలిని తెలియచేస్తుంది. అయితే వాగ్నార్ సూత్రం చెల్లుబడిని అధ్యయనం చేయడానికి వివిధ ప్రమేయ సంబంధాలను ఉపయోగిస్తున్నప్పటికీ ఆచరణలో విశేషంగా రెండు ప్రమేయాల ఆధారంగా కలవు.

1. గుప్త తెలియచేసిన $\frac{E}{POP} = F \frac{GNP}{POP}$

ప్రమేయం ద్వార తలసరి స్థూల జాతీయోత్పత్తి దృష్ట్యా తలసరి ప్రభుత్వ వ్యయ వ్యాకోచత్వం ఒకటికన్నా ఎక్కువ ఉంటే, వాగ్నర్ సూత్రం చెల్లుబడిని గమనించవచ్చు. దీనినే సాధారణ ఆదాయ వ్యాకోచత్వం [Simple Income Elasticity = SIE] అంటారు. మిచస్ ప్రకారం. మస్‌గ్రేవ్ తెలియజేసిన (E/GNP) = F (GNP/POP) ప్రమేయం వాగ్నర్ సూత్రం చెల్లుబడిని పరీక్షించడానికి సరైంది. అయితే ఈ సందర్భంగా గమనించాల్సిందేమిటంటే ఈ ప్రమేయం వల్ల ప్రభుత్వ వ్యయ [ఆదాయంలో వాటా] వ్యాకోచత్వం సున్నా కంటే ఎక్కువగా ఉంటే వాగ్నర్ సూత్రం చెల్లుబడిని గమనించవచ్చు. అంటే ధనాత్మకంగా ఉండాలి. దీనినే నిష్పత్తి ఆదాయవ్యాకోచత్వ [Ratio Income Elasticity] అంటారు: రెండింటిలో [SIE] లేదా [RIE] దేనికైనా ఉపయోగించి వాగ్నార్ సూత్రం చెల్లుబడిని పరీక్షించవచ్చు. SIT I లేదా RIE o ఉంటే వాగ్నార్ సూత్రం చెల్లుబడిని గమనించవచ్చు. వీటి రెండు పరస్పర సంబంధాలున్నా

$$SIE = \frac{d\left(\frac{E}{GNP}\right)}{d\left(\frac{GNP}{POP}\right)} \frac{\left(\frac{GNP}{POP}\right)}{\left(\frac{E}{GNP}\right)} > 1$$

$$RIE = \frac{d\left(\frac{E}{POP}\right)}{d\left(\frac{GNP}{POP}\right)} \frac{\frac{GNP}{POP}}{\frac{E}{GNP}} > 0$$

$$RIE = SIE - 1$$

$$\frac{d\left(\frac{E}{GNP}\right)}{\left(\frac{GNP}{POP}\right)} \frac{\frac{GNP}{POP}}{\frac{E}{GNP}} = \frac{d\left(\frac{E}{POP}\right)}{\left(\frac{GNP}{POP}\right)} \frac{\frac{GNP}{POP}}{\frac{E}{POP}} -1$$

ఈ విధంగా వాగ్నార్ సూత్రాన్ని ఆసిభావికంగా పరీక్షించటానికి పరస్పర సంబంధమున్న సాధారణ ఆదాయ వ్యాకోచత్వాని, నిష్పత్తి ఆదాయ [తలసరి] వ్యాకోచత్వాన్ని పరిశోధకులు విరివిరిగా ఉపయోగిస్తున్నారు.

## 6.3.3 వాగ్నర్ సూత్రం - భారతదేశంలో దాని సాక్ష్యం

BRAOU

వాగ్నర్ పెరుగుతున్న ప్రభుత్వ కార్యకలాపాల సూత్రం రాజ్యాల విధులు విస్తృతంగా, సాంద్రంగా పెరగడం వల్ల ఆధునిక కాలంలో వాస్తవమని గమనించవచ్చు. అయితే ఈ సూత్రం చెల్లుబాటు పరీక్షించానికి వివిధ అనుభావిక అధ్యయనాలు చేపట్టబడినాయి. ముందుగా ఇతర దేశాలకు సంబంధించిన ముఖ్యమైన అధ్యయనాలను పరిశీలిద్దాం. బ్రిటన్‌లో 1790 - 1870 కాలంలో ప్రభుత్వ వ్యయ వ్యాకోచత్వం ఒకటి కంటె తక్కువగా ఉన్నందువల్ల ఈ సూత్రం చెల్లుబాటును వివెర్మా నిరాకరించాడు.

1850 -1890 కాలంలో కూడ జాతీయాదాయం దృష్ట్యా, ప్రభుత్వ వ్యయవ్యాకోచత్వం ఒకటి కంటేతక్కువగా ఉన్నందున అతని సూత్రం చెల్లుబాటును నిరాకరించవచ్చు. అయితే 1910 - 1961 కాలంలో ప్రభుత్వ వ్యయ వ్యాకోచత్వం ఒకటి కంటే ఎక్కువగా ఉన్నందువల్ల ఈ కాలంలో బ్రిటన్‌లో అతని ప్రభుత్వ కార్యకలాపాల పెరుగుదల సూత్రం చెల్లుబాటును అంగీకరించవచ్చు. జర్మనీలో కూడా 1913 - 1958 కాలంలో ప్రభుత్వవ్యయ వ్యాకోచత్వం ఒకటి కంటే ఎక్కువగా ఉండటం వల్ల, అతని సూత్రం నిజమని గమనించవచ్చు. అదే విధంగా 1913 - 1958 లోస్వీడన్ అనుభవం కూడ ఈ సూత్రం చెల్లుబాటును బలపరుస్తుంది. జపాన్‌లో కూడ సమష్టి ప్రభుత్వ వ్యయం వ్యాకోచత్వం 1880 - 1980 కాలంలో ఒకటి కంటే ఎక్కువ. అమెరికాలోకూడా ప్రభుత్వ వ్యయ వ్యాకోచత్వాలు ఒకటి కంటే అధికంగా ఉంటాన్ని గమనించవచ్చు. చాల దేశాల విషయాలు సమష్టి ప్రభుత్వ వ్యయ రూపంలో లెక్కించిన వ్యాకోచత్వాలు ఒకటి కంటే ఎక్కువగా ఉండటం వల్ల ఈ సూత్రం చెల్లుబాటును బలపరుస్తాయి. సూత్రం చెల్లుబాటుకు సంబంధించిన అనుభావిక సాక్ష్యాలను క్రింది పట్టికలో ఇవ్వడమైంది.

పట్టిక 11 : వాగ్నర్ సూత్రం - అనుభావిక సాక్ష్యం
జాతీయాదాయం దృష్ట్యా ప్రభుత్వ వ్యయ వ్యాకోచత్వం

| అంశం | బ్రిటన్ | | | జర్మనీ | స్వీడన్ | జపాన్ | | అమెరికా | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | (1790-1830) | (1850-1890) | (1910-1961) | (1913-1958) | (1913-1958) | (1880-1960) | (1900-1960) | (1890-1929) | (1929-1950) | (1950-1970) | (1970-1980) |
| మొత్తం వ్యయం | 0.95 | 0.76 | 2.11 | 3.90 | 1.49 | 1.02 | - | 1.7 | 2.9 | 1.6 | 1.1 |
| పరిపాలన సేవలు | 0.85 | 1.08 | 1.50 | - | 1.19 | - | 0.89 | | | | |
| ఋణ సేవలు | 1.05 | 0.38 | 2.50 | 2.20 | - | - | - | | | | |
| రక్షణ | 0.80 | 0.92 | 1.78 | 2.20 | - | - | 0.90 | | | | |
| సాంఘిక సేవలు | 0.70 | 1.42 | 2.56 | 5.10 | 1.63 | - | 0.92 | | | | |
| పరిసర సేవలు | 1.40 | 1.23 | 1.89 | 3.40 | 1.49 | - | 0.91 | | | | |
| బదిలీలు | 1.50 | 0.08 | 2.94 | 6.5 | 1.42 | 1.02 | - | | | | |
| వస్తు సేవలు | 0.90 | 1.12 | 1.78 | 2.6 | 1.41 | 1.01 | - | | | | |

ఆధారం : *Richard M. Bird, "Wagner's Law of Expanding State Activity," Public Finance, Vol. XXVI,NO.1, 1971*

e > 1 వాగ్నర్ సూత్రం చెల్లుబాటును అంగీకరించటం
e > 1 వాగ్నర్ సూత్రం చెల్లుబాటును నిరాకరించటం

BRAOU

భారతదేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించినంతవరకు ఈ సూత్రం చెల్లుబడిని పరీక్షించటానికి కొన్ని అధ్యయనాలు చేపట్టడం జరిగింది. వాటిలో ముఖ్యమైంది. నారాయణ రెడ్డి అధ్యయనం. ఇతని అధ్యయనం 1872 - 1968 కాలంలో భారతదేశ ప్రభుత్వ వ్యయ వృద్ధికి సంబంధించింది. అతని పెరుగుదల ముఖ్యఫలితం ఏమిటంటే సమాజ పెరుగుదల ఉత్పత్తి కంటే ప్రభుత్వ వ్యయం పెరుగుదల ఎంతో అధికం. ఇది వాగర్ సూత్రాన్ని బలపరుస్తుంది.

చెప్పుకోదగిన ఇతర అధ్యయనం వాసుదేవమూర్తిది. ఇతను సరైన విశ్లేషణ సాధనాన్ని ఉపయోగించి 1980 - 1976 కాలానికి భారత్‌లో ఈ సూత్రం చెల్లుబడిని పరీక్షించాడు. ద్రవ్యోల్బణ ప్రభావాన్ని తొలగించడానికి నిజచలరాశులను లెక్కలోకి తీసుకొన్నాడు. ఇతను సాధారణ ఆదాయ వ్యాకోచత్వం, నిష్పత్తి ఆదాయ వ్యాకోచత్వ భావనలను ఉపయోగించాడు. ఈ వ్యాకోచత్వాలను లెక్కించడానికి అతను, సరళ ఇంకా సరళ సంవర్గమాన, రూపాలను ఉపయోగించాడు. రెండింటిలోను రెండురకాల వ్యాకోచత్వాలు ఈ సూత్రాన్ని బలపరచాయి. ఈ కింది పట్టిక వివరాలనిస్తుంది.

**పట్టిక - 6.2. 1960 -96 కాలంలో భారతదేశ ప్రభుత్వ వ్యయ - ఆదాయ వ్యాకోచత్వాలు**

| ప్రభుత్వ వ్యయం | సరళసంవర్గమానరూపం | | సరళరూపం | |
|---|---|---|---|---|
| | SIE | RIE | SIE | RIE |
| ప్రభుత్వఅంతిమ వినియోగ వ్యయం | 1.82 | 0.82 | 1.91 | 0.91 |
| సమిష్టి ప్రభుత్వ వ్యయం | 1.62 | 0.62 | 1.62 | 0.62 |

గమనికలు : (1) SIE = సాధారణ ఆదాయ వ్యాకోచత్వం

(2) RIE = నిష్పత్తి ఆదాయ వ్యాకోచత్వం

ఆధారం : N. R. Vasudeva murthy, "Wagners Law of Public Expenditure" The Indian Economic Journal, 28(3), 1981.

BRAOU

పై అనుభవిక ఫలితాల, ప్రకారం సాధారణ ఆదాయ వ్యాకోచత్వాలు ఒకటి కంటే ఎక్కువగా నిష్పత్తి ఆదాయ వ్యాకోచత్వాల ధనాత్మకంగా ఉన్నందున, భారతదేశంలో 1960 - 76 కాలంలో వాగ్నర్ సూత్రం చెల్లుబడిని ధృవీకరిస్తాయి.

1970 - 1992 కాలానికి భారతదేశంలో ఈ సూత్రం చెల్లుబడిని పరీక్షించడానికి ఉపేందర్ తన [పట్టిక -6.[illegible]] అనుభావిక పరిశోధనలో మొత్తం వ్యయాన్ని ఆర్థిక వర్గీకరణ ప్రాపదికపైన వివిధ భాగాలుగా విభజించి,

పట్టిక - 6.3 భారతదేశ ఆర్థిక వ్యవస్థలో కేంద్రప్రభుత్వ నిజవ్యయ ఆదాయ వ్యాకోచత్వాలు (1970-71 నుండి 1991-95)

| అంశాలు | సాధారణ ఆదాయ వ్యాకోచత్వం | వ్యాకోచ్వ పరిమాణం | నిష్పత్తి ఆదాయ వ్యాకోచత్వం | వ్యాకోచత్వ పరిమాణం | వాగ్నర్ సూత్రం చెల్లుబాటును | తరహానుసరించి ఆదాలస్థాయి. |
|---|---|---|---|---|---|---|
| ప్రభుత్వ వినియోగ వ్యయం | 1.25 | > 1 | 0.25 | > 0 | ధృవీకరిస్తుంది | నష్టదాయకాలు |
| మొత్తం పరివ్యయాలు | 1.31 | > 1 | 0.31 | > 0 | ధృవీకరిస్తుంది | నష్టదాయకాలు |
| మొత్తం బదిలీ చెల్లింపులు | 2.58 | > 1 | 0.58 | > 0 | ధృవీకరిస్తుంది | నష్టదాయకాలు |
| స్థూల పెట్టుబడులు, ఋణాలు | 0.92 | > 1 | -0.08 | > 0 | ధృవీకరిస్తుంది | ఆదాలు |
| ఇతర సేవలపై వ్యయం | 1.86 | > 1 | 0.86 | > 0 | ధృవీకరిస్తుంది | నష్టదాయకాలు |
| సమిష్టి వ్యయం | 1.70 | > 1 | 0.70 | > 0 | ధృవీకరిస్తుంది | నష్టదాయకాలు |

ఆధారం : M. Upender, "The Income Elassticity of Public Expenditure in India - An Empirical Investigation."
2.3(6), 1995

BRAOU

ధరల పెరుగుదల ప్రభావాన్ని తొలగించటానికి వాస్తవ చలరాశుల [Real Variables] ను లెక్కలోకి తీసుకోవడం జరిగింది. స్థూలపెట్టుబడులు, రుణాల విషయంలో తప్ప, మిగతా విషయాలలో ప్రభుత్వ వ్యయ వ్యాకోచత్వాలు [సాధారణ, వ్యయ వ్యాకోచత్వం ఒకటి కంటే ఎక్కువగాను; నిష్పత్తి వ్యాకోచత్వం ధనాత్మకంగాను] ఈ సూత్రం చెల్లుబడిని ధృఢీకరించింది.

## 6.3.4 పికాక్ - వైజ్‌మన్‌ల పరికల్పన

ప్రభుత్వ వ్యయం పెరుగుదలకు సంబంధించిన రెండో పరికల్పన పికాక్ - వైజ్‌మన్‌లు పెట్టారు. 1890 - 1955 కి ఇంగ్లాండ్ లో ప్రభుత్వ వ్యయం పెరుగుదలకు గల కారణాలను, వాగ్నార్ సూత్రం ఆదేశానికి ఏమేరకు అన్వయిస్తుందో వారు పరిశీలించారు. వాగ్నార్ వాదనలో రెండు ముఖ్య లోపాలున్నాయని పికాక్-వైజ్‌మన్‌లు తమ అధ్యయనంలో ప్రారంభంలోనే పేర్కొన్నారు. ప్రభుత్వ వ్యయం దీర్ఘకాలిక ప్రవృత్తికి సంబంధించదనే వాగ్నార్ దృక్పథాన్ని తాము పూర్తిగా విశ్వసించలేమని పికాక్ - వైజ్‌మన్‌లు పేర్కొన్నారు. ప్రభుత్వ వ్యయం దీర్ఘకాలిక ప్రవృత్తికి మాత్రమే సంబంధించినదే కాకుండా సమయధోరణి [Time Pattern] అంశాలు కూడా ఉన్నాయని వారు పేర్కొన్నారు. జాతీయోత్పత్తికి, ప్రభుత్వ వ్యయానికి మధ్య సార్వత్రిక సంబంధం ఉండాలంటే అవి సాంఘిక, ఆర్థిక లక్షణాలకు సంబంధించినవిగా ఉండాలి. రాజ్యానికి సంబంధించిన సజీవ సిద్ధాంతాన్ని తిరస్కరిస్తూ, పికాక్ - వైజ్‌మన్‌లు కొన్ని ప్రయోగాలు చేశారు. వాటిలో ముఖ్యమైనవి. రాజ్యానికి సంబంధించిన నిర్ణయాలు రాజకీయంగా తీసుకోడం జరుగుతుంది. వనరులు ఉపయోగానికి సంబంధించిన రాజకీయ నిర్ణయాలు, మార్కెట్‌వ్యవస్థకు భిన్నంగా ఉంటాయి. వాంఛిక ప్రభుత్వ వ్యయానికి సంబంధించి పౌరులకు కొన్ని ఆలోచనలు ఉంటాయి. ఈ ప్రమేయాల ఆధారంగా వారు ఒక పరికల్పనను రూపొందించి పరీక్షించారు. ఈ పరికల్పన ప్రభుత్వవ్యయ ధోరణుల కాల ధోరణిని నొక్కి చెప్పతుంది. ప్రభుత్వ వ్యయం పెరుగుదల అవిచ్ఛిన్నంగా కాకుండ, దశల వారిగా జరుగుతుందని పేర్కొన్నారు. వారి పరికల్పన సాధారణ రూపంలో కింది అంశాలుంటాయి.

1. ఉద్వాసిత ఫలితం [Displacement Effect]
2. తనిఖీ ఫలితం [Inspection Effect]
3. కేంద్రీకరణ ఫలితం [Concentration Effect]

బ్రిటిష్ ఆర్థిక వ్యవస్థకి సంబంధించిన 1890 - 1955 కాలశ్రేణి దత్తాంశాల నుపయోగించి ప్రభుత్వ వ్యయం సాపేక్ష వృద్ధి అవిచ్ఛిన్న తీరులో కాకుండా, మందకొడిగా విచ్ఛిన్న తీరులో ఉంటుందని వారు గమనించారు. వీటి తాలూకు పటాలు తరవాత పుటలో ఇవ్వడమైంది. వాటి ఆధారమైన కాలశ్రేణి దత్తాంశాన్ని అనుబంధం. I, II, III లో చూడవచ్చు. ఈ దత్తాంశం ఆధారంగా వారు ప్రభుత్వ వ్యయానికి సంబంధించి కొన్ని ముఖ్య ప్రతిపాదనలు చేశారు. మరొక విధంగా చెప్పాలంటే దేశంలోని కోశవిధానాల అమలువల్ల పరిశీలనలో ఉన్న దాదాపు ఏడు దశాబ్దాల (1890-1955) కాలవ్యవధిలో ప్రభుత్వ వ్యయం నిరాఘాటంగా పెరగలేదు. సామాజిక సంక్షోభాల సమయంలో [యుద్ధ కాలంలో] పన్నులు, వ్యయాలు సాపేక్షకంగా, నిరపేక్షకంగా ఈ సంక్షోభాలు ఉద్వాసిత ఫలితాన్ని సృష్టించాయి. సామాజిక సంక్షోభకాలంలో, వ్యయాల శిఖరాలను [గరిష్ఠ వ్యయం] ఉత్పత్తిచేసే వృద్ధి తీరులోని విచ్ఛిన్నతను ఉద్వాసిత ఫలితం అంటారు. అంతకుముందున్న పాత/తక్కువ పన్నుల, ప్రభుత్వ వ్యయస్థానాంలో కొత్త/ఎక్కువ పన్నులు, వ్యయం చోటు చేసుకొన్నాయి. విధించిన పన్నుల

భారాన్ని మోయటానికి సంసిద్ధంగా ఉన్న సమాజం, పెరిగిన ప్రభుత్వ వ్యయాన్ని సమర్థిస్తుంది. ఎందుకంటే అంతకుముందున్న (యుద్ధసమయాలకు ముందు) పన్నుల స్థాయి కంటే కొత్త పన్నులు భరించగల సామర్థ్యం తమకు కలదన్న వాస్తవాన్ని సమాజం గ్రహిస్తుంది.

అంటే సమాజంలోని వ్యక్తులు పన్నుల భారాన్ని మోయడానికి సంసిద్ధులవుతారు. సంక్షోభానికి ముందు తక్కువ పన్నుల స్థాయి ఉండాలనే ఎలాంటి ఆలోచన ఉండదు. అంటే సాంఘిక సంక్షోభాలు సంభవించకముందున్న పన్నుల స్థాయికి సంక్షోభాలు అంతం అయ్యా ఉద్వాసన జరుగుతుంది. ఎందుకంటే అధిక పన్నులను భరించే ప్రజలు సమర్థిస్తారని గమనించవచ్చు. పన్నులను అధికం చేయడం ద్వారా సమకూరే అత్యధిక ప్రభుత్వం రాబడులను శాశ్వత ప్రాతిపదికగల ప్రభుత్వరంగ కేటాయింపులకు ఉపయోగిస్తారు. సామాజిక సంక్షోభం (యుద్ధాల) ప్రభుత్వ రంగ, సాపేక్ష విస్తరణకు దారి తీస్తుంది. సామాజిక సంక్షోభం వల్ల సృష్టించబడిన అత్యధిక ప్రభుత్వ వ్యయం ఆ తరవాత కూడా అదే స్థాయిలో కొనసాగవలసిన అవసరం లేదు. అంతకుముందు అలస్యానికి గురిఅయిన / పూర్తిచేయకుండా ముందే మధ్యలో వదిలిన ముఖ్యమైన సమస్యలకు పరిష్కారాలను కనుక్కోడానికి, మార్గాన్వేషణకు ప్రజల పైన వారి ప్రభుత్వం పైన సామాజిక సంక్షోభం తరచుగా ఒత్తిడిని తెస్తాయి. దీనిని వారు 'తనిఖీ ఫలితం' గా తెలిపారు. ఉద్వాసన ఫలితం, తనిఖీ ఫలితాలతోపాటు కేంద్రీకరణ ఫలితం గురించి కూడా వారు వివరించారు. ఆర్థికాభివృద్ధితో ప్రభుత్వ రంగం ఆర్థిక కార్యకలాపాలలో కేంద్ర ప్రభుత్వ వాటా క్రమేణ పెరగడం గురించి కేంద్రీకరణ ఫలితం తెలియచేస్తుంది.

పికాక్ - వైజ్‌మన్‌లు 1890 - 1955 కాలంలో బ్రిటీషు ప్రభుత్వ వ్యయ ప్రవర్తన తాలూకు కొన్ని వాస్తవాలను సంక్షిప్తంగా తెలుసుకొందాం.

1. ప్రభుత్వ రంగం సాపేక్ష పెరుగుదల మందకొడిగా [మెట్లను పోలిన తీరులో] జరిగింది. దీనిని ఉద్వాసన ఫలితమనవచ్చు.

2. సంక్షోభాలు ముగిసిన తరవాత వ్యయం పడిపోవచ్చు కానీ యుద్ధానికి పూర్వం ఉన్న స్థాయికి చేరుకోవడానికి తక్కువ అవకాశముంది.

3. తనిఖీ ఫలితం వల్ల సంక్షోభ సమయంలో ముఖ్యమైన సమస్యలను స్పష్టంగా నిర్వచించి వాటికి సరైన నివారణోపాయాలను కనుక్కోవడం జరుగుతుంది.

4. ప్రభుత్వ రంగంలో కేంద్ర ప్రభుత్వ ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయి.

ఈ విధంగా ప్రభుత్వ వ్యయధోరణులకిచ్చిన పికాక్-వైజ్ మన్‌ల దృక్పథం, చారిత్రక వాస్తవాలపై ఆధారపడిన వాగ్నర్ పరికల్పన ఇచ్చిన వివరణ కంటే ఎంతో మెరుగైంది. వివిధ సంక్షోభ స్థాయిలలో దాని తరవాత ప్రభుత్వ వ్యయం పెరుగుదలపై శాశ్వత ప్రభావాలను [జనాభా, ధరల పెరుగుదల, ఉద్యోగితాస్థాయి] పరిగణించి, పికాక్-వైజ్‌మన్‌లు వివరించారు. వారి దృక్పథం [ముఖ్యంగా ఉద్వాసన ఫలితం, కేంద్రీకరణ ఫలితం] వివిధదేశాలకు అన్వయించినప్పుడు అన్ని అంశాలను ఒప్పుకోవడం కష్టం. ప్రభుత్వ వ్యయం పెరుగుదలకు కారమమయ్యే ముఖ్యమైన చలరాశులను వేరు చేయకూడదని తెలిపారు. కాని తమ పరికల్పన వాగ్నర్ పరికల్పన కంటే మెరుగైందని చెప్పకోలేదు. మొత్తం మీద ప్రభుత్వ వ్యయం పెరుగుదలకు సంబంధించి వివిధ అంశాలను అర్థం చేసుకోడానికి వాగ్నర్, పికాక్-వైజ్‌మన్‌ల పరికల్పనలు ఎంతగానో ఉపయోగపడతాయి.

BRAOU

పికాక్ - వైజ్‌మన్‌లు నిర్వహించిన అధ్యయనం తీరులోనే భారతదేశంలో కూడా కే. ఎన్. రెడ్డి అధ్యయనం చేపట్టాడు. అతని అనుభావిక ఫలితాల ప్రకారం ప్రపంచ యుద్ధాల ప్రభావం వల్ల ఉద్వాసిత ఫలితం గమనించడమైంది. యుద్ధానంతరం అదృశ్యమైంది. అయితే స్వాతంత్ర్యం తరవాత [ముఖ్యంగా 1951 తరువాత] ఉద్వాసిత ఫలితం ఉద్భవించి, తన ఉనికిని కొనసాగించుకొంది.

## 6.4 సారాంశం

ప్రజాసంక్షేమం దృష్ట్యా ప్రభుత్వాలు నిర్వహిస్తున్న విధుల పరిధి అధికం కావడం వల్ల ప్రభుత్వ వ్యయం విశ్వవ్యాప్తంగా పెరగడాన్ని గమనించవచ్చు. ప్రజల ఆర్థిక సాంఘిక పరిస్థితులను మెరుగుపరచడానికి లేదా వారి కోరికలను తృప్తి పరచడానికి వివిధ పద్ధతుల క్రింద ప్రభుత్వ వ్యయం అంటారు. ప్రజల నిధులను న్యాయ బద్ధంగా వ్యయంచేయడానికి ప్రభుత్వాలు ప్రయోజన నియమాన్ని, మితవ్యయ నియమాన్ని, మంజూరు నియమాన్ని, మిగులు నియమాన్ని, వ్యాకోచత్వ నియమాన్ని, ఉత్పాదకత నియమాన్ని, సమాన పంపిణీ నియమాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. ప్రభుత్వ వ్యయం పెరగడానికి సంబంధించి రెండు ముఖ్యమైన పరికల్పనలున్నాయి. ఒక పరికల్పన చారిత్రక సత్యాలపై జర్మన్ అర్థశాస్త్రవేత్త వాగ్నర్ ప్రతిపాదించాడు.

సాంద్రమైన, విస్తృతమైన విధులవల్ల ప్రభుత్వ కార్యకలాపాలు పెరిగి ప్రభుత్వ వ్యయం గణనీయంగా పెరుగుతుందని ఇతను తెలియచేశాడు. ఆర్థికాభివృద్ధికి, ప్రభుత్వ వ్యయానికి మధ్య సంబంధం ఉందని, ఆర్థికాభివృద్ధిని జాతీయాదాం పెరుగుదలకంటే ప్రభుత్వ వ్యయం పెరుగుదల అధికంగా ఉంటుందని ఇతను వివరిస్తాడు. అంటే జాతీయాదాయం దృష్ట్యా ప్రభుత్వ వినియోగ వ్యయ వ్యాకోచత్వం ఒకటి కంటే ఎక్కువగా ఉంటుంది. వాగ్నర్ సూత్రం చెల్లుబడిని అనేక దేశాలలో అధ్యయనం చేశారు. అనుభావిక పరిశీలన ఫలితాలు ఇతని సూత్రాన్ని ధృఢీకరిస్తాయి. భారతదేశ ఆర్థిక వ్యవస్థలో కూడా వివిధ అధ్యయన ఫలితాలు వాగ్నర్ సూత్రం చెల్లుబాటును సమర్థిస్తున్నాయి. అయితే అతని సూత్రంలోని లోపాలను వివరిస్తూ, పికాక్ - వైజ్‌మన్‌లు ఆ సూత్రం ఏ మేరకు బ్రిటన్ ఆర్థిక వ్యవస్థకు అన్వయిస్తుందో పరిశీలించేందుకు ఆ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన 1890 - 1955 ప్రభుత్వ వ్యయ గణాంకాలు, ఇతర ముఖ్యమైన చలరాశుల తాలూకు- గణాంకాలను సేకరించారు. వీరి ప్రకారం ప్రభుత్వ వ్యయం పెరుగుదల అవిచ్ఛిన్నంగా కాక మందకొడిగా అవిచ్ఛిన తీరును కలిగి ఉంటుందని పేర్కొన్నారు. యుద్ధంలాంటి సంక్షోభాలు ముగిశాక ప్రభుత్వ వ్యయం తగ్గవచ్చుకానీ దానికి ముందున్న స్థాయికి చేరుకోడానికి తక్కువ అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వ వ్యయం పెరుగుదల ధోరణులకిచ్చిన పికాక్ - వైజ్‌మన్ అనుభావిక వాస్తవాలు దృక్పథం చారిత్రక సత్యాలపై ఆధారపడిన వాగ్నర్ సూత్రం కంటే మెరుగైనప్పటికీ, ప్రభుత్వ వ్యయం పెరుగుదలకు వివిధ అంశాలను అర్థం చేసుకోటానికి ఈ రెండు పరికల్పనలు ఉపకరిస్తాయి.

యునైటెడ్ కింగ్‌డాంలో ప్రభుత్వ వ్యయం వృద్ధి (మిలియన్ పౌండ్స్)
స్థూలజాతీయోత్పత్తి, ప్రభుత్వవ్యయం, 1890, 1955
ప్రస్తుత ధరలలో




స్థూలజాతీయోత్పత్తి, ప్రభుత్వ వ్యయం, 1890-1955 [1900 ధరల




ఆధారం : Alan T. peacock and Jack Wiseman, the Growth of Public Expenditure In the United Kingdom, oxford University Press, London, 1961

BRAOU

పై పటాలను గమనిస్తే యుద్ధసమయంలో ప్రభుత్వ వ్యయం విపరీతంగా పెరగడానికి (రేఖ నిటారుగా ఉండటం) గమనించవచ్చు. యుద్ధాలు ముగిశాక ప్రభుత్వ వ్యయం తక్కువైనప్పటికీ యుద్ధానికి ముందున్న స్థాయికి మాత్రం చేరుకోలేదు. యుద్ధాలు ముగిశాక ప్రభుత్వ వ్యయం తగ్గలేదనే విషయాన్ని 1890-1955 కు సంబంధించిన కాలశ్రేణి దత్తాంశాలు కూడ తెలియచేస్తాయి. ప్రభుత్వ వ్యయం పెరుగుదలకు ధరల పెరుగుదల ఒక కారణంగా భావించడం వల్ల ప్రభుత్వ వ్యయాన్ని ప్రస్తుత ధరలలో కాకుండా 1900 ధరలలో తీసుకొని పికాక్- వైజ్‌మన్‌లు పరిశీలించారు. దాని తాలూకు పటాన్ని కూడ ఇవ్వడం జరిగింది. ప్రస్తుత ధరలలో, 1900 ధరలలో ప్రభుత్వ వ్యయాన్ని పరిశీలిస్తే ప్రభుత్వ వ్యయరేఖ ఆకారంలో ఎక్కువ మార్పులు కన్పించవు. అంటే ధరల మార్పులను తొలగించడానికి ప్రభుత్వ వ్యయాన్ని వాస్తవ రూపంలో [Real Terms] పరిశీలించినప్పుడు ప్రస్తుత ధరల దృష్ట్యా ప్రభుత్వ వ్యయ రేఖ పైనున్న శిఖరాలు, పీఠాలు అదే స్థాయిలో అదేవిధంగా ఉన్నాయి. మరో విధంగా చెప్పాలంటే కేవలం ధరల మార్పులు మాత్రమే తొలగింపు ఫలితాన్ని ప్రభావితంచేయవు. మొత్తానికి ప్రభుత్వ వ్యయరేఖ శిఖరాన్ని పెర్గుతున్న ప్లాటో [Plateau] తీరును తెలియచేస్తుంది. ఎందుకంటే యుద్ధ సమయాలలో పెరిగే ఉద్యాసనల వల్ల ప్రభుత్వ వ్యయం విపరీతంగా పెరుగుతుంది. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే, జాతీయోత్పత్తి దృష్ట్యా ప్రభుత్వ వ్యయ వ్యాకోచత్వం ఒకటి కంటే అధికంగా ఉంటుంది. మిగతా సమయాలలో యుద్ధాలకు ముందు, తరువాత ఈ వ్యాకోచత్వం ఒకటికంటే ఎక్కువ, తక్కువ ఉండవచ్చు.

BRAOU

## అనుబంధం - I

# ప్రస్తుత, 1900 ధరలలో ప్రభుత్వ వ్యయం (1890-1955)

| | ప్రస్తుతధరలలో | | | | 1900 ధరలలో | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| సంవత్సరం | మిలియన్ పౌండ్స్ | సూచీ సంఖ్య | తలసరి పౌండ్స్ | సూచీ సంఖ్య | మిలియన్ పౌండ్స్ | సూచీ సంఖ్య | తలసరి పౌండ్స్ | సూచీ సంఖ్య | G.N.P. శాతం. |
| 1890 | 130.6 | 47 | 3.5 | 31 | 133.3 | 47 | 3.6 | 53 | 9 |
| 1895 | 156.8 | 56 | 4.0 | 59 | 172.3 | 61 | 4.4 | 64 | 10 |
| 1900 | 280.8 | 100 | 6.8 | 100 | 280.8 | 100 | 6.8 | 100 | 14 |
| 1905 | 241.7 | 86 | 5.6 | 82 | 241.7 | 86 | 5.6 | 82 | 12 |
| 1910 | 272.0 | 97 | 6.1 | 89 | 263.6 | 94 | 5.9 | 86 | 13 |
| 1913 | 305.4 | 109 | 6.7 | 98 | 284.2 | 101 | 6.2 | 91 | 12 |
| 1915 | 341 | 20.7 | 303 | | | | | | 35 |
| 1917 | 1,515.5 | 540 | 32.5 | 476 | | | | | 39 |
| 1918 | 2,427.0 | 864 | 52.1 | 764 | | | | | 52 |
| 1920 | 1,592.1 | 567 | 36.4 | 533 | 565.3 | 201 | 12.9 | 189 | 26 |
| 1921 | 1,429.5 | 509 | 32.5 | 476 | 552.2 | 197 | 12.5 | 183 | 29 |
| 1922 | 1,177.3 | 419 | 26.6 | 390 | 544.5 | 194 | 12.3 | 180 | |
| 1923 | 1,025.2 | 365 | 23.0 | 337 | 503.0 | 179 | 113 | 166 | 24 |
| 1924 | 1,027.0 | 366 | 22.9 | 336 | 504.8 | 180 | 11.2 | 164 | 24 |
| 1925 | 1,071.9 | 382 | 23.8 | 349 | 525.4 | 187 | 11.7 | 171 | 24 |
| 1926 | 1,106.3 | 394 | 24.5 | 359 | 541.7 | 193 | 12.0 | 176 | 26 |
| 1927 | 1,105.8 | 394 | 24.4 | 358 | 557.6 | 199 | 12.3 | 180 | 24 |
| 1928 | 1,094.7 | 390 | 24.0 | 352 | 554.8 | 198 | 12.2 | 179 | 24 |
| 1929 | 1,107.2 | 394 | 24.2 | 355 | 567.3 | 202 | 12.4 | 182 | 24 |
| 1930 | 1,144.8 | 408 | 25.0 | 366 | 601.8 | 214 | 13.1 | 192 | 26 |
| 1931 | 1,173.5 | 418 | 25.5 | 374 | 650.3 | 232 | 14.1 | 207 | 29 |
| 1932 | 1,138.0 | 405 | 24.6 | 361 | 642.2 | 229 | 13.9 | 204 | 29 |
| 1933 | 1,066.0 | 380 | 22.9 | 336 | 615.9 | 219 | 13.2 | 193 | 26 |
| 1934 | 1,060.9 | 378 | 22.7 | 333 | 612.0 | 218 | 13.1 | 192 | 25 |
| 1935 | 1,117.4 | 398 | 23.8 | 349 | 643.2 | 229 | 13.7 | 201 | 24 |
| 1936 | 1,186.8 | 423 | 25.2 | 369 | 672.4 | 239 | 14.3 | 210 | 25 |
| 1937 | 1,303.5 | 464 | 27.6 | 405 | 713.7 | 254 | 15.1 | 221 | 26 |
| 1938 | 1,587.0 | 565 | 33.4 | 490 | 851.2 | 30.3 | 17.9 | 262 | 30 |
| 1939 | 1,960 | 698 | 41.0 | 601 | | | | | 35 |
| 1940 | 3,905 | 1,391 | 81.0 | 1,187 | | | | | 60 |
| 1941 | 5,338 | 1,901 | 110.7 | 1,622 | | | | | 73 |
| 1942 | 5,860 | 2,087 | 121.1 | 1,775 | | | | | 73 |
| 1943 | 6.265 | 2,231 | 128.4 | 1,882 | | | | | 74 |
| 1944 | 6,303 | 2,245 | 128.6 | 1,885 | | | | | 73 |
| 1945 | 5,779 | 2,058 | 117.5 | 1,722 | | | | | 66 |
| 1946 | 4,530 | 1,613 | 92.0 | 1,348 | 1,474 | 525 | 29.9 | 438 | 52 |
| 1947 | 4,130 | 1,471 | 83.3 | 1,221 | 1,243 | 433 | 25.1 | 368 | 44 |
| 1948 | 4,215 | 1,501 | 84.9 | 1,244 | 1,169 | 416 | 23.6 | 346 | 41 |
| 1949 | 4,423 | 1575 | 88.6 | 1,299 | 1,199 | 427 | 24.0 | 352 | 40 |
| 1950 | 4,539 | 1,616 | 90.5 | 1,326 | 1,195 | 426 | 23.8 | 349 | 39 |
| 1951 | 5,208 | 1,855 | 103.7 | 1,520 | 1,255 | 447 | 25.0 | 366 | 41 |
| 1952 | 5,777 | 2,057 | 114.5 | 1,678 | 1,311 | 467 | 26.0 | 381 | 41 |
| 1953 | 6,048 | 2,154 | 119.5 | 1,751 | 1,346 | 479 | 26.6 | 390 | 41 |
| 1954 | 5,976 | 2,128 | 117.7 | 1,725 | 1,315 | 468 | 25.9 | 380 | 38 |
| 1955 | 6,143 | 2,188 | 120.5 | 1,766 | 1,309 | 466 | 25.7 | 377 | 37 |

ఆధారం: Alan T. Peacock and Jack wiseman, The growth of public Expenditure in the United Kingdom.

BRAOU

## అనుబంధం - II

# ప్రస్తుత, 1900 స్థాంజాతీయోత్పత్తి (1890-1955)

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1890 | 1,472 | 76 | 39.3 | 83 | 1,508 | 78 | 40.2 | 85 |
| 1891 | 1,464 | 75 | 38.7 | 82 | 1,506 | 77 | 39.8 | 84 |
| 1892 | 1,442 | 74 | 37.8 | 80 | 1,470 | 76 | 38.6 | 82 |
| 1893 | 1,437 | 74 | 37.3 | 79 | 1,483 | 76 | 38.5 | 82 |
| 1894 | 1,468 | 76 | 37.8 | 80 | 1,590 | 82 | 40.9 | 87 |
| 1895 | 1,507 | 78 | 38.4 | 81 | 1,666 | 86 | 42.5 | 90 |
| 1896 | 1,548 | 80 | 39.1 | 83 | 1,712 | 88 | 43.2 | 92 |
| 1897 | 1,600 | 82 | 40.0 | 85 | 1,730 | 89 | 43.3 | 92 |
| 1898 | 1,705 | 88 | 42.2 | 89 | 1,776 | 91 | 44.0 | 93 |
| 1899 | 1,805 | 93 | 44.3 | 94 | 1.903 | 98 | 46.7 | 99 |
| 1900 | 1,944 | 100 | 47.2 | 100 | 1,944 | 100 | 47.2 | 100 |
| 1901 | 1,889 | 97 | 45.5 | 96 | 1,893 | 97 | 45.6 | 97 |
| 1902 | 1,910 | 98 | 45.5 | 96 | 1,922 | 99 | 45.8 | 97 |
| 1903 | 1,846 | 95 | 43.6 | 92 | 1,842 | 95 | 43.5 | 92 |
| 1904 | 1,872 | 96 | 43.7 | 93 | 1,871 | 96 | 43.7 | 93 |
| 1905 | 1,970 | 101 | 45.6 | 97 | 1,967 | 101 | 45.5 | 96 |
| 1906 | 2,074 | 107 | 47.8 | 101 | 2,067 | 106 | 47.7 | 101 |
| 1907 | 2,142 | 110 | 49.0 | 104 | 2,094 | 108 | 47.9 | 101 |
| 1908 | 1,969 | 101 | 44.6 | 94 | 1,924 | 99 | 43.6 | 92 |
| 1909 | 2,034 | 105 | 45.7 | 97 | 1,970 | 101 | 44.3 | 94 |
| 1910 | 2,143 | 110 | 47.7 | 101 | 2,057 | 106 | 45.8 | 97 |
| 1911 | 2,243 | 115 | 49.5 | 105 | 2,154 | 111 | 47.6 | 101 |
| 1912 | 2,300 | 122 | 52.4 | 111 | 2,198 | 113 | 48.4 | 103 |
| 1913 | 2,468 | 127 | 54.1 | 115 | 2,275 | 117 | 49.8 | 106 |
| 1914 | 2,380 | 122 | 51.7 | 110 | 2,275 | 117 | 49.8 | 106 |
| 1915 | 2,740 | 141 | 59.1 | 125 | | | | |
| 1916 | 3,260 | 168 | 70.1 | 149 | | | | |
| 1917 | 3,880 | 200 | 83.2 | 176 | | | | |
| 1918 | 4,690 | 241 | 100.8 | 214 | | | | |
| 1919 | 5,860 | 301 | 126.2 | 267 | | | | |
| 1920 | 6,070 | 312 | 138.8 | 284 | (2,168) | (112) | (49.6) | (105) |
| 1921 | 4,860 | 250 | 110.4 | 234 | (1,870) | (96) | (42.5) | (90) |
| 1922 | 4,230 | 218 | 95.4 | 202 | (1,917) | (99) | (43.3) | (92) |
| 1923 | 4,230 | 218 | 94.9 | 201 | (2,070) | (106) | (46.4) | (98) |
| 1924 | 4,332 | 223 | 96.4 | 204 | 2,127 | 109 | 47.4 | 100 |
| 1925 | 4,435 | 228 | 98.4 | 208 | 2,172 | 112 | 48.2 | 102 |
| 1926 | 4,303 | 221 | 95.1 | 201 | 2,104 | 108 | 46.5 | 99 |
| 1927 | 4,594 | 236 | 101.2 | 214 | 2,315 | 119 | 51.0 | 108 |
| 1928 | 4,523 | 238 | 101.3 | 215 | 2,366 | 122 | 51.8 | 110 |
| 1929 | 4,628 | 238 | 101.3 | 215 | 2,366 | 122 | 51.8 | 110 |
| 1930 | 4,386 | 226 | 95.6 | 203 | 2,296 | 118 | 50.1 | 106 |
| 1931 | 4,047 | 210 | 88.5 | 187 | 2,241 | 115 | 48.7 | 103 |
| 1932 | 3,973 | 204 | 85.7 | 182 | 2,229 | 115 | 48.1 | 102 |
| 1933 | 4,141 | 213 | 89.0 | 189 | 2,377 | 122 | 51.1 | 108 |
| 1934 | 4,326 | 223 | 92.7 | 196 | 2,484 | 128 | 53.2 | 113 |
| 1935 | 4,587 | 236 | 97.9 | 207 | 2,634 | 135 | 56.2 | 119 |
| 1936 | 4,804 | 247 | 102.0 | 216 | 2,718 | 140 | 57.7 | 122 |
| 1937 | 5,064 | 260 | 107.1 | 227 | 2,769 | 142 | 58.6 | 122 |
| 1938 | 5,294 | 272 | 111.5 | 236 | 2,829 | 146 | 59.6 | 126 |

BRAOU

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1939 | 5,550 | 285 | 116.2 | 246 | | | | |
| 1940 | 6,500 | 334 | 134.8 | 286 | | | | |
| 1941 | 7,360 | 379 | 152.6 | 323 | | | | |
| 1942 | 8,050 | 414 | 166.3 | 352 | | | | |
| 1943 | 8,480 | 436 | 173.8 | 368 | | | | |
| 1944 | 8,680 | 447 | 177.1 | 375 | | | | |
| 1945 | 8,750 | 450 | 177.9 | 377 | | | | |
| 1946 | 8,787 | 452 | 178.5 | 378 | 2,815 | 145 | 57.2 | 121 |
| 1947 | 9,387 | 483 | 189.4 | 401 | 2,796 | 144 | 56.4 | 119 |
| 1948 | 10.376 | 534 | 209.1 | 443 | 2,851 | 147 | 57.5 | 122 |
| 1949 | 11,057 | 569 | 221.4 | 469 | 2,961 | 152 | 59.3 | 126 |
| 1950 | 11,636 | 599 | 231.9 | 491 | 3,024 | 156 | 60.3 | 128 |
| 1951 | 12,793 | 658 | 254.7 | 540 | 3,053 | 157 | 60.8 | 129 |
| 1952 | 13,928 | 716 | 276.1 | 585 | 3,131 | 161 | 62.1 | 132 |
| 1953 | 14,856 | 764 | 293.6 | 622 | 3,269 | 168 | 64.6 | 137 |
| 1954 | 15,909 | 818 | 313.3 | 664 | 3,450 | 177 | 67.9 | 144 |
| 1955 | 16,784 | 863 | 329.3 | 698 | 3,505 | 180 | 68.8 | 146 |

BRAOU

## అనుబంధం - III
## స్థూల జాతీయోత్పత్తిలో మొత్తం ప్రభుత్వ వ్యయం శాతం
## (ప్రస్తుత, 1900 ధరలలో) (ఆధారం : 1900 - 100) 1890-1955

| | ప్రస్తుతధరలలో | | 1900 ధరలలో | |
|---|---|---|---|---|
| సంవత్సరం | శాతం | శాతం సూచీసంఖ్య | శాతం | శాతం సూచీసంఖ్య |
| 1890 | 8.9 | 62 | 8.8 | 61 |
| 1895 | 10.4 | 72 | 10.3 | 72 |
| 1900 | 14.4 | 100 | 14.4 | 100 |
| 1905 | 12.3 | 85 | 12.3 | 85 |
| 1910 | 12.7 | 88 | 12.8 | 89 |
| 1913 | 12.4 | 86 | 12.5 | 87 |
| 1915 | 35.0 | 243 | 35.0 | 243 |
| 1917 | 39.0 | 271 | 38.9 | 270 |
| 1918 | 51.7 | 359 | 51.6 | 358 |
| 1920 | 26.2 | 182 | 26.1 | 181 |
| 1921 | 29.4 | 204 | 29.5 | 205 |
| 1922 | 27.8 | 193 | 28.4 | 197 |
| 1923 | 24.2 | 168 | 24.3 | 169 |
| 1924 | 23.7 | 165 | 23.7 | 165 |
| 1925 | 24.2 | 168 | 24.2 | 168 |
| 1926 | 25.7 | 178 | 25.7 | 178 |
| 1927 | 24.1 | 167 | 24.1 | 167 |
| 1928 | 24.2 | 168 | 24.2 | 168 |
| 1929 | 23.9 | 166 | 24.0 | 167 |
| 1930 | 26.1 | 181 | 26.2 | 182 |
| 1931 | 28.8 | 200 | 29.0 | 201 |
| 1932 | 28.6 | 199 | 28.8 | 200 |
| 1933 | 25.7 | 178 | 25.9 | 180 |
| 1934 | 24.5 | 170 | 24.6 | 171 |
| 1935 | 24.4 | 169 | 24.4 | 169 |
| 1936 | 24.7 | 172 | 24.7 | 172 |
| 1937 | 25.7 | 178 | 25.8 | 179 |
| 1938 | 30.0 | 208 | 30.1 | 209 |
| 1939 | 35.3 | 245 | 34.9 | 242 |
| 1940 | 60.1 | 417 | 59.9 | 416 |
| 1941 | 72.5 | 503 | 72.4 | 503 |
| 1942 | 72.8 | 506 | 72.7 | 505 |
| 1943 | 73.9 | 513 | 73.8 | 512 |
| 1944 | 72.6 | 504 | 72.5 | 503 |
| 1945 | 66.0 | 458 | 65.8 | 457 |
| 1946 | 51.6 | 358 | 65.8 | 364 |
| 1947 | 44.0 | 306 | 44.4 | 308 |
| 1948 | 40.6 | 282 | 41.0 | 285 |
| 1949 | 40.0 | 278 | 40.5 | 281 |
| 1950 | 39.0 | 271 | 39.5 | 274 |
| 1951 | 40.7 | 283 | 41.1 | 285 |
| 1952 | 41.5 | 288 | 41.9 | 291 |
| 1953 | 40.7 | 283 | 41.2 | 286 |
| 1954 | 37.6 | 261 | 38.1 | 265 |
| 1955 | 36.6 | 254 | 37.3 | 259 |

BRAOU

ఆధారం : అనుబంధం I మాదిరి.

## 6.5 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I. కింది ప్రశ్నలకు 40 వాక్యాలకు మించకుండా జవాబులు రాయండి.**

1. వివిధ ప్రభుత్వ వ్యయ నియమాలు వివరించండి.
2. వాగ్నర్ ప్రభుత్వ వ్యయం పెరుగుదల సూత్రాన్ని విమర్శనాత్మకంగా పరిశీలించండి.
3. 'ప్రభుత్వ వ్యం' పై పికాక్ - వైజ్‌మన్‌ల దృక్పథాన్ని, అనుభావిక పరిశీలన ఫలితాలను వివరించండి.
4. వాగ్నర్ సూత్రాన్ని ప్రతిబింబించే వివిధ ప్రమేయ సంబంధాలను తెలిపి, ఏవేని రెండు ప్రమేయ సంబంధాల నుంచి ప్రభుత్వ వ్యయ వ్యాకోచత్వాన్ని ఏ విధంగా లెక్కించవచ్చునో వివరించండి.

**II. కింది ప్రశ్నలకు 20 వాక్యాలు మించకుండ జవాబులు రాయండి.**

1. ప్రయోజన, ఉత్పాదక నియమాలు
2. భారతదేశంలో వాగ్నర్ సూత్రం చెల్లుబాటు - అనుభావిక ఫలితాల దృష్ట్యా వివరించండి.
3. సాధారణ ఆధాయ, నిష్పత్తి ఆదాయ వ్యాకోచత్వాలు
4. ప్రభుత్వ వ్యయం పెరుగుదల అవిచ్ఛిన్న తీరులో కాకుండ మందకొడిగా విచ్ఛిన్న తీరులో ఎందుకు ఉంటుంది?
5. జాతీయాదాయం - ప్రభుత్వవ్యయానికి మధ్యగల సంబంధం వాగ్నార్, పికాక్ - వైజ్‌మన్‌ల పరికల్పనలు.

## 6.6 పదకోశం

| | | |
|---|---|---|
| Canon of Benefit | : | ప్రయోజన నియమం |
| Canon of Economy | : | మితవ్యయ నియమం |
| Canon of Sanction | : | అనుమతి నియమం |
| Canon of Surplus | : | మిగులు నియమం |
| Canon of Elasticity | : | వ్యాకోచత్వ నియమం |
| Canon of Productivity | : | ఉత్పాదకత నియమం |
| Flexibility | : | సరళత |

B R A O U

| | | |
|---|---|---|
| Canon of Equitability | : | సమాన పంపిణీ నియమం |
| Distribution | | |
| Casual | : | కార్యకారణ |
| Inherent Characterstic | : | స్వత సిద్ధ లక్షణం |
| Underlying Causes | : | మిళితమై ఉన్న కారణాలు |
| Validity | : | చెల్లుబడి |
| Empirically | : | అనుభావికంగా |
| Simple Income Elasticity | : | సాధారణ ఆదాయ వ్యాకోచత్వం |
| Ratio Income Elasticity | : | నిష్పత్తి ఆదాయ వ్యాకోచత్వం |
| Time Pattern | : | సమయ ధోరణి |
| Displacement effect | : | ఉద్వాసిత ఫలితం |
| Inspection Effect | : | తనిఖీ ఫలితం |
| Concentration Effect | : | కేంద్రీకరణ ఫలితం |

## 6.7 సంప్రదింపు రచనలు


1. R. A. Musgrave and P.B. Musgrave : "Public Finance in Theory and Practice", Megraw - Hill, Singapore, 1984
2. A. T. Peacock and J. Wiseman : "The Growth of Public Expenditure in the United Kingdom". Princeton University Press, Princeton, 1961.
3. R. A. Musgrave and A.T. Peacock : "Classics in the Public Finance", the Millan, London, 1958
4. K. N. Reddy : "The Growth of Public Expenditure in India", Sterling, New Delhi, 1972
5. H. L. Bhatia : "Public Finance", Vikas, New Delhi 1994
6. B. P. Tyagi : "Public Finance", Jai Prakash, Meerut, 1994
7. M.C. Vaish and H.S. Agarwal : "Public Finance", wilen-Eastern, New Delhi, 1992


BRAOU

8. V. P. Gandhi : "Wagners Law of Public Expenditure" Public Finance , 26 (1), 1971.

9. N. R. Vasudeva Murthy : "Wagner Law of Public Expenditure" the Indian Economic Journal, 28 (3) 1981.

10. M. Upender : "The Income Elasticity of Public Expenditure In India - An Empirical Investigation" Prajnan, 23 (6) July - September, 1995

రచయిత. డా. ఎం. ఉపేందర్.

SIMs & PR by Dr. B.S. Rao

BRAOU

# భాగం-7 : ప్రభుత్వవ్యయాల వర్గీకరణ, ప్రభుత్వవ్యయ ప్రభావం

విషయక్రమం


7.0 లక్ష్యాలు

7.1 పరిచయం

7.2 ప్రభుత్వ వ్యయాల వర్గీకరణ ప్రాతిపదికలు - ఉత్పాదక, అనుత్పాదక వ్యయాలు

7.3 ఆర్థిక కలాపాలపై ప్రభుత్వ వ్యయం ప్రభావాలు

7.3.1 ఉత్పత్తిపై ప్రభావం

7.3.1.1 పని పొదుపు చేయడానికి, పెట్టుబడి పెట్టేందుకు సామర్థ్యం

7.3.1.2 పని, పొదుపు చేయుడానికి, పెట్టుబడి పెట్టేందుకు ఉత్సుకత

7.3.1.3 ఆర్థిక వనరుల తరలింపు

7.3.2 పంపిణీపై ప్రభావం

7.3.3 ఆర్థిక స్థిరత్వం పై ప్రభావం

7.3.4 ఆర్థికాభివృద్ధిపై ప్రభావం

7.3.4.1 ఉద్యోగిత స్థాయి పెరుగుదల

7.3.4 2 ఉత్పత్తి పెట్టుబడులను ప్రోత్సహించుట

7.3.4.3 భారీపరిశ్రమల స్థాపన

7.3.4.4 ప్రైవేటు రంగానికి ప్రేరణ

7.3.4.5 అవస్థాపన సౌకర్యాలు

7.4 సారాంశం

7.5 నమూనా పరీక్షా ప్రశ్నలు

7.6 పదకోశం

7.5 సంప్రదింపు గ్రంథాలు


BRAOU

## 7.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివితే మీరు;

- ప్రభుత్వ వ్యయాల వర్గీకరణ ప్రాతిపదికలను తెలుసుకొంటారు.
- ప్రభుత్వం చేపట్టే వివిధ ఆర్థికాభివృద్ధి కార్యక్రమాల ప్రభుత్వవ్యయ ప్రభావం ఉత్పత్తి, పంపిణీ, సంపూర్ణ ఉద్యోగిత, ఆర్థికస్థిరత్వం ఎలా ఉంటుందనేది తెలుసుకొంటారు.

## 7.1 పరిచయం

ప్రభుత్వ వ్యయం ద్వారా సాంఘిక లక్ష్యాలను సాధించవచ్చు. రాబడుల సేకరణ ద్వారా మాత్రమే కాకుండా విధానం ద్వారా సామ్యవాదం వంటి సమాజాన్ని వ్యవస్థీకరించవచ్చు. అభివృద్ధి చెందుతున్న ఆర్థికవ్యవస్థలలో ప్రభుత్వవ్యయం పెద్ద మొత్తాలలో తలపెట్టవలసి ఉంటుంది. ప్రభుత్వ వ్యయం వృథా కానంతవరకు ప్రతి ప్రభుత్వ వ్యయంవాంఛనీయమే. అయితే ఇలాంటి వ్యయాలు దేశ ఆర్థిక, సాంఘిక సంక్షేమాన్ని, గరిష్ఠం చేయటంలో, ఉత్పత్తి, పంపిణీలపై అనుకూల ప్రభావం ఉండాలి. అప్పుడు మాత్రమే అనుకున్న లక్ష్యాలను సాధించగలం. ప్రభుత్వ వ్యయం ఉత్పత్తిని, పంపిణీని, ఆర్థిక స్థిరత్వాన్ని, అభివృద్ధిని ఏ విధంగా ప్రభావితం చేస్తుందో ముందు ఈ భాగమందు తెలుసుకొందాం. ఉత్పాదక, అనుత్పాదక వ్యయభావనలను అర్థం చేసుకోడానికి వివిధ ప్రాతిపదికల ఆధారంగా ప్రభుత్వ వ్యయ వర్గీకరణను కూడా ఇందులో వివరించడం జరిగింది.

## 7.2 ప్రభుత్వ వ్యయాల వర్గీకరణ - ప్రాతిపదికలు ; ఉత్పాదక, అనుత్పాదక వ్యయాలు

ప్రభుత్వ వ్యయాన్ని వివిధ రకాలుగా వర్గీకరించవచ్చు. ఈ వర్గీకరణ ఉత్పాదక, అనుత్పాదక వ్యయాల ఉనికిని అర్థం చేసుకోటానికి అవకాశం కల్పిస్తుంది.

BRAOU

లాభాలనుసరించి కోన్, సైన్‌లు ప్రభుత్వ వ్యయాన్ని నాలుగు రకాలుగా వర్గీకరించారు.

1. ప్రభుత్వ వ్యయం వల్ల సమాజం మొత్తానికి లాభం చేకూర్చుతుంది. ఉదాహరణకు, రక్షణ సాధారణ పరిపాలన విద్య, ఆరోగ్యం లాంటి హద్దులపై చేసే మొత్త వ్యయంవల్ల మొత్తం సమాజానికి ప్రయోజనం సమకూరుతుంది.

2. ప్రభుత్వ వ్యయం వల్ల సమాజంలో కొంతమందికి మాత్రమే లాభం చేకూరుతుంది. ఉదాహరణకు పేదవారికి అందించే సహాయం, పునరావాస వసతులు [Relief & Rehabilitation]

3. ప్రభుత్వ వ్యయం వల్ల సమాజంలోని కొంత మంది మాత్రమే కాక మొత్తం ప్రజల ప్రయోజనాలు పొందుతారు. ఉదాహరణకు న్యాయపరిపాలన వల్ల కొన్ని సందర్భాలలో కొంత మంది లాభం పొందితే, మరికొన్ని సందర్భాలలో అందరూ ప్రయోజనం పొందుతారు.

4. ప్రభుత్వ వ్యయం వల్ల కొన్ని నిర్దిష్ట వర్గాల వారే ప్రయోజనం పొందుతారు. ఉదాహరణకు, కొన్ని రకాల పరిశ్రమలను ప్రోత్సహించేందుకు వారికిచ్చే సబ్సిడీ గ్రాంట్లు.

### రాష్ట్రాలకు లభించే రాబడులు ననుసరించి వర్గీకరణ

రాష్ట్రాలందించే సేవల వల్ల పొందే రాబడుల ననుసరించి, నికోలస్ ప్రభుత్వ వ్యయాన్ని కింది విధంగా వర్గీకరించాడు.

1. ప్రత్యక్షంగా ఎలాంటి రాబడులు లేకుండా ప్రభుత్వం వ్యయం చేస్తుంది. ఉదాహరణకు, పేదల కందించే సహాయం. కొన్ని సందర్భాలలో ప్రత్యక్ష నష్టాలు కూడా ప్రభుత్వ వ్యయం వల్ల సంభవిస్తాయి. ఉదాహరణకు, యుద్ధాలపై వ్యయం.

2. ప్రభుత్వ వ్యయం వల్ల ప్రత్యక్షంగా రాబడులు లేనప్పటికీ, పరోక్షంగా రాబడులు చేకూరవచ్చు. ఉదాహరణకు, విద్యావంతులు పన్నులను సక్రమంగా చెల్లిస్తారు. కాబట్టి ప్రభుత్వ రాబడి పెరుగుతుంది.

3. ప్రభుత్వ వ్యయం వల్ల పాక్షిక రాబడులు సంక్రమిస్తాయి. ఉదాహరణకు, ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థులు చెల్లించే నామమాత్రపు ఫీజులవల్ల ప్రభుత్వానికి కొంత ఆదాయం సమకూరుతుంది. అయితే పై రెండు వర్గీకరణలో అతి వ్యాపనం [over lapping] ఉంది. పైగా ప్రయోజనాల కోసం ప్రభుత్వ వ్యయం వెచ్చించబడుతుందని గ్రహించాలి.

### ప్రభుత్వ విధుల ననుసరించి ప్రభుత్వ వ్యయం వర్గీకరణ

ప్రభుత్వ విధుల ననుసరించి ఆడమ్‌స్మిత్ ప్రభుత్వ వ్యయాన్ని కింది విధంగా వర్గీకరించాడు.

1. సంరక్షక విధుల ననుసరించి ప్రభుత్వం రక్షణ, పోలీస్, కోర్టులపై చేసే వ్యయం.
2. వాణిజ్య పరమైన విధుల ననుసరించి పారిశ్రామిక ప్రదర్శనపై చేసే వ్యయం
3. అభివృద్ధి విధుల ననుసరించి సాంఘిక సంక్షేమాన్ని, జాతీయాదాయాన్ని పెంచేందుకు ఉపకరించే ప్రభుత్వ వ్యయం. ఉదాహరణకు రైల్వేలు, రోడ్లు, సాంఘిక గణాంకాల సేకరణపై వ్యయం.

మిల్ ప్రభుత్వ వ్యయాన్ని రెండు రకాలుగా వర్గీకరిస్తాడు.

1. ఐచ్ఛిక వ్యయం [Optional Expenditure]
2. విద్యుక్తవ్యయం [ Obligatory Expenditure]

వివిధ అంశాలను దృష్టిలో పెట్టుకొని ఏ వ్యయాన్ని ప్రభుత్వం చేయడానికి లేదా మానుకోడానికి /తగ్గించు కోవడానికి పూర్తి స్వేచ్ఛ ఉంటుందో దానిని ఐచ్ఛిక వ్యయం అంటారు. రాజ్యాంగ బద్ధంగాని, ముందు కుదుర్చుకొన్న ఒప్పందాల వల్లగాని అనివార్యంగా చేసే వ్యయాన్ని విద్యుక్త వ్యయం అంటారు. ఒకప్పుడు ఐచ్ఛికంగా ఉన్న వ్యయం, వేరే సమయంలో అవసరమైన విద్యుక్తవ్యయంగా మారవచ్చు. ఉదాహరణకు, పేదలకు అందించే సహాయం, పునరావాసం, విద్య, ప్రజారోగ్యం అవసరంగా వ్యయం చేయడం పనికిరాదన్న విషయం అందరికీతెలుసు. అనవసర వ్యయంవల్ల సాంఘిక గరిష్ఠ ప్రయోజనం సాధించడం కష్టమవుతుంది. కాబట్టి మిల్ సాధించడం కష్టమవుతుంది. కాబట్టి మిల్ వర్గీకరణ అంత సంతృప్తి కరమైనదికాదు. (Superficial) ప్రభుత్వ వ్యయాన్ని ఆవశ్యకమైంది: Necessary), ఉపయోగకరమైంది (Usefulness) అనావశ్యకమైనది: (Super tlous) గా వర్గీకరించాడు వాయిదావేయడానికి వీలులేని వ్యయాన్ని ఆవశ్యక వ్యయమంటారు. వాయిదా వేయడానికి వీలు

లేనిది, వాంఛనీయమైంది. (Desirable) ఉపయోగకరమైన వ్యయాన్ని అనావశ్యకమైన వ్యయాన్ని వెచ్చించవచ్చు, వెచ్చించకపోవచ్చు.

ప్రభుత్వం నిర్వహించే, ప్రాథమిక, ద్వితీయ విధుల ననుసరించి పెైరస్ ప్రభుత్వ వ్యయాన్ని రెండు రకాలుగా వర్గీకరించాడు.

1. రక్షణ, శాంతిభద్రతలు, ఋణాల చెల్లింపులు తప్పక చేయవలసిన వ్యయాలను ప్రాథమిక వ్యయమంటారు.

2. నిరుద్యోగ, భీమా, పేదల కందించే సహాయం, ప్రజారోగ్యం, విద్య లాంటిపై అయ్యే వ్యయాలను ద్వితీయ వ్యయమంటారు. డాల్టన్ ప్రభుత్వ వ్యయాన్ని రెండు రకాలుగా వర్గీకరించాడు.

1. గ్రాంట్లు, 2. కొనుగోలు ధరలు. "ప్రభుత్వం తమ ఉద్యోగులకు చెల్లించే జీతాలు, వేతనాలను కొనుగోలు ధరలు"గా "వృద్ధాప్య సాంఘిక భీమా [Old age Social Insurance] చెల్లింపులను గ్రాంట్లు"గా అతను నిర్వచించాడు.

ఫిగ్యూ ప్రభుత్వ వ్యయాన్ని రెండు రకాలుగా వర్గీకరించాడు. 1. వైమానిక, నౌక, సేవా, సివిల్ సేవలు, విద్య సేవల లాంటి వాటిపై వ్యయాన్ని సమగ్రవ్యయం (Exhaustive Expenditure) అంటాడు. 2. ఋణాలపై వడ్డీ చెల్లింపులు, పింఛనులు, అనారోగ్య సమయాలను అందించే సహాయం, నిరుద్యోగ భృతిపై అయ్యే వ్యయాన్ని బదలాయింపు వ్యయమంటారు. సమగ్ర వ్యయాన్ని వాస్తవిక వ్యయమని, బదిలీగాని వ్యయమని కూడా తెలియచేశాడు.

ఇంతవరకు తెలుసుకొన్న వర్గీకరణల నేపథంలో ప్రభుత్వ వ్యయాలను స్థూలంగా రెండు భాగాలలో విభజించవచ్చు. (i) ఉత్పాదకత వ్యయం (ii) అనుత్పాదక వ్యయం. ఈ విధంగా రాబడి ననుసరించి చేయబడినది. అయితే ఈ విభజన అంతగా సరైనది కాదు. సాంప్రదాయకమైనది. రాష్ట్రం అనుత్పాదక వ్యయం చేస్తుందనడం తప్పు. వాస్తవానికి కొన్ని రకాల ప్రభుత్వ వ్యయాలు తక్షణమే రాబడి కల్పిస్తే, మరికొన్ని వ్యయాలు దీర్ఘకాలంలో రాబడి కల్పిస్తాయి. ఉదాహరణకు, పార్కులు, విద్య, ఆరోగ్య సౌకర్యాల నిమిత్తం వెచ్చించే వ్యయం దీర్ఘకాలంలో ప్రజల ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచుతుంది. సాధారణ జీవితాన్ని గడపాలని ప్రజలకు తెలియచేయుటానికి (హిత బోధచేయుటకు) వ్యయం సత్ఫలితాలనిచ్చి నప్పటికీ ప్రభుత్వ రాబడిని పెంచడానికి బదులు తగ్గిస్తుంది. అలాంటి వ్యయాల రాబడి అనుత్పాదక మైనదని చెప్పవచ్చు.

అయితే కొన్ని రకాల వ్యయాలు అనుత్పాదక వ్యయాలుగా కనబడినప్పటికీ, వాటి ద్వారా సంక్రమించే ఫలితాలు దేశఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తాయి. ఉదాహరణకు దేశరక్షణ నిమిత్తం వెచ్చించే వ్యయం అనుత్పాదకమైందిగా భావించినప్పటికీ దేశఆర్థిక కార్యకలాపాల దేశ రక్షణ చర్చలు కీలకమైనవి. అయితే ఇలాంటి కార్యక్రమాలకు అవసరమున్నంతవరకే వ్యయాన్ని చేయాలి, అమితంగా చేయకూడదు. అంటే కావలసిన దానికంటే మరో తక్కువ ఎక్కువ కాకుండా వ్యయాన్ని నియంత్రించాలి. లేకుంటే ఆర్థిక కార్యకలాపాల వృద్ధి కుంటుపడుతుంది. ప్రభుత్వ వ్యయం వీలైనంత వరకు ఉత్పాదకత కలదిగా ఉండడం అభిలషణీయం.

ప్రభుత్వ వ్యయ వర్గీకరణలను పరిశీలిస్తే ప్రతి వర్గీకరణలో ఉత్పాదక, అనుత్పాదక వ్యయాల ఉనికి కనబడుతుంది. పైగా ఏ తరహా ప్రభుత్వ వ్యయం శ్రేయస్కరమో కచ్చితంగా చెప్పేందుకు

వీలుండదు. ఎందుకంటే ప్రభుత్వ కార్యకలాపాలు కాలానుగతంగా సుదీర్ఘంగా పెరుగుతున్నాయి. కాబట్టి ప్రభుత్వ వ్యయ వర్గీకరణకు ప్రాముఖ్యమివ్వాలి. ఆర్థికాభివృద్ధికి దోహదపడేలా ప్రభుత్వ వ్యయ విధానాన్ని రూపొందించుకోవడం అనివార్యంగా ప్రభుత్వాలు గుర్తించాలి.

## 7.3 ఆర్థిక కలాపాలపై ప్రభుత్వ వ్యయ ప్రభావాలు

ఆర్థిక కార్యకలాపాలపై ప్రభుత్వ వ్యయ ప్రభావాన్ని ఉత్పత్తి, పంపిణీ, ఆర్థిక స్థిరత్వం, ఆర్థికాభివృద్ధి దృష్ట్యా పరిశీలించవచ్చు.

### 7.3.1 ఉత్పత్తిపై ప్రభావం

ప్రభుత్వ వ్యయం వల్ల ఉత్పత్తి ఎలా ప్రభావితమవుతుందో తెలుసుకొనేందుకు కింది అంశాలను గమనించాల్సి ఉంటుందని డాల్టన్ పేర్కొన్నాడు.

(i) పని, పొదుపు, పెట్టుబడి చేయడానికి సామర్థ్యము

(ii) పని, పొదుపు చేయడానికి, పెట్టుబడి యొక్క ఉత్సాకత

(iii) ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి, ఒక ఉపయోగం నుంచి మరొక ఉపయోగం నుంచి మరొక ఉపయోగానికి ఆర్థిక వనరులు తరలింపు.

#### 7.3.1.1 పని, పొదుపు చేయడానికి, పెట్టుబడి పెట్టేందుకు సామర్థ్యం

ప్రజలు పని, పొదుపు చేయడానికి, పెట్టుబడి పెట్టేందుకుండే సామర్థ్యాన్ని ప్రభుత్వ వ్యయం ఎన్నో విధాలుగా పెంచుతుంది. వైద్య, విద్యా, సౌకర్యాలు, చౌక గృహవసతులు, వార్తా, రవాణా సాధనాలు మొదలైన వాటిపై అయ్యే వ్యయం పనిచేయడానికి ప్రజల సామర్థ్యాన్ని పెంచుతుంది. ఇంకా ఉచిత విద్యా, వైద్య సౌకర్యాలు, నిరుద్యోగ భృతి లాంటిపై అయ్యే వ్యయం తక్కువ ఆదాయ వర్గాల వారి కొనుగోలు శక్తిని అధికం చేస్తుంది. ఇది ప్రజల సామర్థ్యాన్ని ప్రోత్సహించి, తద్వారా పొదుపు, పని చేసే శక్తిని అధికం చేస్తుంది. ప్రజల వేతనాలను పెంచేందుకు, వారికవసరమయ్యే నిత్యావసర వస్తువులను చౌకగా అందించేందుకు అయ్యే వ్యయం కూడా వారి కొనుగోలు శక్తిని, జీవన ప్రమాణాన్ని పెంచుతుంది. కాబట్టి పనిచేసే సామర్థ్యాన్ని పొదుపు చేసే శక్తిని పెంచుతుంది. అలాగే శాంతి భద్రతలు నెలకొల్పడాని కయ్యే ప్రభుత్వ వ్యయం ప్రజలలో విశ్వాసాన్ని పెంచుతుంది. అది ఉత్పాదక కార్యకలాపాలలో పెట్టుబడి పెట్టేందుకు ప్రోత్సహిస్తుంది. ఉత్పత్తి పెరిగే కొద్దీ ప్రజల ఆదాయాలు కూడా పెరుగుతాయి. ప్రజల వద్ద ఉండే ఆదాయం ఎక్కువ మొత్తంలో ఉంటే పని పొదుపు చేయడానికి, పెట్టుబడి పెట్టేందుకు కావలసిన సామర్థ్యాన్ని పెంచుతుంది.

ప్రజల ఆరోగ్యానికి, సామర్థ్యానికి హానికరమైన వస్తూత్పత్తులపై ఎక్కువ మొత్తంలో వృధావ్యయాలు చేసే పని, పొదుపు చేయడానికి, పెట్టుబడి పెట్టేందుకు కావలసిన సామర్థ్యాన్ని బలహీన పర్చడమే కాకుండా వాటిపై ప్రతికూల ప్రభావం ఉంటుంది. రోడ్లు, బ్యాంకులు వార్తా, రవాణా సౌకర్యాలను, వైద్య, ఇంజనీరింగ్ శిక్షణా సంస్థలను నెలకొల్పుకు బదులు ఫిల్మ్ స్టూడియోలరు, సినిమాహాళ్ళు, హోటళ్ళు, బార్‌లను నిర్మించేందుకు పూనుకోవడం వల్ల అయ్యే భారీ వ్యయం ప్రజలకుండే పని.

పొదుపు చేయాలనే, పెట్టుబడి సామర్థ్యం తగ్గుతుంది. కాబట్టి సమాజానికంతకు ప్రయోజనం చేకూరే ఉత్పాదకత కార్యక్రమాలపై ప్రభుత్వ వ్యయాన్ని వెచ్చించాలి.

### 7.3.1.2 పని పొదుపు చేయడానికి, పెట్టుబడి పెట్టేందుకు ఉత్సుకత

ప్రభుత్వ విధానం, ప్రభుత్వ వ్యయ లక్షణం, తీరుపై పనిచేయడానికి, పెట్టుబడి పెట్టేందుకంటే ఉత్సుకత చాలావరకు ఆధారపడుతుంది. అంటే ప్రభుత్వ వ్యయ విధానం పని చేయాలనే ఉత్సుకత, పొదుపు చేయాలనే ఆకాంక్ష, పెట్టుబడి పెట్టాలనే ప్రేరణ ప్రభావితం చేస్తుంది. ఉదాహరణకు వృద్ధాప్య ఫింఛను, యోగక్షేమ లాభాలు, భీమాలు, వ్యక్తులకు రక్షణ, భద్రత లాంటివి పనిచేయాలనే, పొదుపు చేయాలనే ప్రజల సామర్థ్యం ఉత్సుకతను తగ్గిస్తుంది. తన భవిష్యత్తు భద్రంగా ఉంటుందను కొన్నప్పుడు, వ్యక్తులు కష్టపడి పనిచేసేందుకు ఇష్టపడతారు. వేరే విధంగా చెప్పాలంటే ప్రభుత్వం తనను అన్ని విధాల ఆదుకొంటుంది అని తెలుసుకొన్నప్పుడు వ్యక్తులు కష్టపడి పనిచేయడానికి సమానంగా ఉండరు. ప్రజలు పనిచేయాలనే ఆసక్తిని తగ్గించే విధంగా ప్రభుత్వ వ్యయం ఉండకూడదు. అంటే ప్రభుత్వ వ్యయాన్ని క్రమబద్ధంచేసి నప్పటికీ అది పనిచేయాలనే ప్రజల ఆసక్తిని తగ్గించకూడదు. ప్రస్తుత పొదుపు, పెట్టుబడుల వల్ల ఎక్కు ప్రయోజనం చేకూరదని ప్రజలు భావించినప్పుడు వారు పని పొదుపు చేయరు. అంటే తను భవిష్యత్తు భద్రంగా ఉండదని గమనించినప్పుడు వారు పని పొదుపు చేయుటకు ఉత్సుకతను కనపరచారు. అప్పుడు పొదుపు చేయాలని, పెట్టుబడి పెట్టాలనే ఆసక్తి తగ్గుతుంది. పొదుపుస్థాయి, పని పెరుగుదలతో లాభాలు కూడా పెరిగితే పనిచేయాలనే ఆసక్తి, పొదుపు చేయాలనే ఆకాంక్ష అధికమవుతుంది. పొదుపు స్థాయి పని పెరుగుదలతో లాభాలు పెరగనప్పుడు, పని, పొదుపు చేయాలనే ఆసక్తి, ఆకాంక్ష తగ్గిపోతాయి. లాభాలు పెరుగుతాయని భావించి నప్పుడుపని, పొదుపు చేయాలనే ఆసక్తి కూడా అధికమవుతుంది. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే ప్రస్తుత పొదుపు పెట్టుబడులు పదిలంగా ఉంటాయని భవిష్యత్తులో తమ లాభాలు పెరుగుతాయని భావించినప్పుడు పొదుపు చేయాలనే ఆసక్తి కూడా పెరుగుతాయి. సాంఘీక భద్రతా చర్యలు పని పొదుపు చేయాలనే, పెట్టుబడి పెట్టాలనే ఆకాంక్షను తగ్గిస్తుందని కొందరు వాదిస్తారు. కానీ వాస్తవానికి ఇలాంటి చర్యలకు పని, పొదుపు చేయాలనే, పెట్టిబడి పెట్టాలనే అసక్తిపై ప్రతికూల ప్రభావం ఉండదు. ఉదాహరణకు ఇంగ్లాండ్, అమెరికాలలో సాంఘిక భద్రతా చర్యలు పొదుపు ప్రవృత్తి నిరుత్సాహపరిచే బదులు ప్రజల పొదుపు ప్రవృత్తిని ప్రోత్సహిస్తుంది. ఇలాంటి చర్యలు సమాజ పరంగా ఆలోచిస్తే వాంఛనీయమని చెప్పవచ్చు. ప్రజల పొదుపు, పెట్టుబడులను నిరుత్సాహపర్చనంతమేరకు సాంఘీక, భద్రత చర్యలు సమకూర్చడం సరైనదే. ప్రజల పొదుపు, పెట్టుబడులకు తగిన ప్రతిఫలాలు అందేవిధంగా ప్రభుత్వ వ్యయం ద్వారా అవకాశాలు కల్పించాలి. అయితే అదే సమయంలో ఈ ప్రభుత్వ వ్యయం వల్ల అసమానతల స్థాయి అధికం కాకూడదు.

BRAOU

### 7.3.1.3 ఆర్థిక వనరుల తరలింపు (Diversion of Economic Resources)

ఎన్నో మార్గాల ద్వారా ప్రజోపయోగాలకు వనరులను ప్రభుత్వ వ్యయం తీరుస్తుంది. ఉదాహరణకు పౌర పాలన, పోలిస్, రక్షణలపై అయ్యే ప్రభుత్వ వ్యయం ప్రైవేటు రంగం నుంచి ప్రభుత్వ రంగానికి వనరులను తరలిస్తుంది. ఇలాంటి వ్యయాన్ని ఆర్థిక వ్యర్థం అంటారు. ఆర్థిక సంక్షేమ కార్యక్రమాలకు ప్రత్యక్షంగా దోహదపడే ఆర్థిక వనరులను రక్షణావసరాలకు మళ్ళించడం ద్వారా సాంఘిక క్షేమం దెబ్బ తింటుంది.

ఆర్థిక వనరులను ప్రైవేటు ఉపయోగం నుంచి ప్రభుత్వ ఉపయోగానికి మళ్ళించడం వల్ల ప్రజల ఆర్థిక సంక్షేమం తగ్గుతుందని, వారి వస్తు వినియోగం తగ్గుతుందని భావించడం సరైనదికాదు. ఉదాహరణకు, దేశ అంతర్గత, బహిర్గత రక్షణావసరాల దృష్ట్యా వెచ్చించేప్రభుత్వ వ్యయం [రక్షణ వ్యయం] అను ఉత్పాదకమైందిగా భావించవచ్చు. దేశ ఆర్థిక కార్యక్రమాల వృద్ధికి [Promote] ఆంతరంగిక శాంతి భద్రతలు, బహిర్గత రక్షణ చర్యలు ఎంతో కీలకమైనవి. కాబట్టి అందుబాటులో ఉన్న పరిమిత వనరులను అభిలషణీ రీతిలో గరిష్ఠ వనరులను అభిలషణీయ రీతిలో ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవాలి. అంటే అనుకూలవాతవరణాన్ని సమకూర్చుకోవాలి. న్యాయం, అంతరంగిక శాంతి భద్రతల స్థాపన, రక్షణ లాంటి వాటిపై ప్రభుత్వం వ్యం చేసినప్పుడు అనుకూల వాతావరణం వీలవుతుంది. మిగతా విషయాలు మారనప్పుడు పోలీస్, శాంతి భద్రతల, రక్షణలపై అయ్యే అధికవ్యయ ఉత్పత్తిపైన ప్రతికూల ప్రభావం చూపుతుంది. కాబట్టి ఆంతరంగిక శాంతి భద్రతల స్థాపనకు, దేశరక్షణకు అవసరాలకు చాలా ఎక్కువ, తక్కువ కాకుండా సరైన స్థాయిలో ప్రభుత్వ వ్యయాన్ని చేపట్టింది. లేకుంటే దేశఆర్థిక కార్యక్రమాల వృద్ధి కష్టమవుతుంది. నీటి పారుదల పథకాలు, రహదారులు, రైల్వేల లాంటి అవస్థాపన పరమైన నిర్మాణాలకయ్యే వ్యయం ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తుంది. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ప్రైవేట్ రంగం నుంచి ప్రభుత్వ రంగానికి వనరుల తరలింపు అవస్థాపన పరమైన నిర్మాణ కార్యక్రమాలకు అని వార్యం. ఈ తరహా ప్రభుత్వ వ్యయం వివిధ వస్తుసేవల కుండే మార్కెట్లను అధికం చేయడం ద్వారా ప్రైవేట్ పెట్టుబడి దార్లకు ప్రోత్సాహకాల నందిస్తుంది.

## 7.3.2 పంపిణీపై ప్రభావం [Effect of Public Expenditure on Distribution]

గరిష్ఠ సాంఘిక ప్రయోజన లక్ష్యం సాధించాలంటే ప్రస్తుతమున్న ఆదాయ అసమానతలను తొలగించాలి. లేదా కనిష్టంగా ఉండేలా తగ్గించాలి. కాబట్టి ఆర్థిక అసమానతలను తొలగించడం అనివార్యం. ఈ లక్ష్య సాధనకు, ప్రభుత్వ వ్యయాన్ని ఆదర్శవంతమైన సాధనంగా పరిగణిస్తారు. అంటే ప్రభుత్వ వ్యయం ఉత్పత్తిపై ఎక్కువ ప్రభావాన్ని కలిగి ఉండడమేకాకుండా సమాన సంపద పంపిణీను సాధించటానికి శక్తివంతమైన సాధనంగా ప్రభుత్వ వ్యయం తోడ్పడుతుంది. సంపద పంపిణీ-సమానత తెచ్చేందుకు, ప్రభుత్వం పన్నులను మాత్రమే సాధనంగా ఉపయోగించుకోరు - సమాన పంపిణీ లక్ష్య సాధనకు ప్రభుత్వ వ్యయాన్ని కూడా సాధనంగా ఉపయోగించుకొంటుంది. వాస్తవానికి ఆదాయ అసమానతలను తొలగించటానికి పన్నుల ప్రభుత్వ వ్యయం పాత్ర పూరకమైనవి. [Complementary] అను పూరకమైనవి [Supplementary] వ్యయ విధానాన్ని రూపొందించేటప్పుడు సమాజంలో ఏ వర్గం ఎక్కువ లాభం పొందాలో నిర్ణయిస్తుంది. ఒకవేళ ధనిక వర్గ సంక్షేమానికి ఎక్కువ ప్రభుత్వ వ్యయాన్ని వెచ్చిస్తే ఆదాయ అసమానతల స్థాయిమరీ అధికమవుతుంది. దీనికి విరుద్ధంగా పేదవర్గం సంక్షేమానికి ఎక్కువ ప్రభుత్వ వ్యయాన్ని వెచ్చిస్తే దేశంలో ఆదాయ అసమానతల స్థాయిని తగ్గించవచ్చు. సమాన సంపద, ఆదాయ పంపిణీల ద్వారా సమానత సాధించవచ్చు.

### 7.3.2.1 తిరోగామి, పురోగామి, అనుపాతపు వ్యయ ప్రభావాలు

డాల్టన్ ప్రకారం పన్నుల లాగానే ప్రభుత్వ వ్యయాన్ని కూడ తిరోగామి, పురోగామి, అనుపాతపు వ్యయాలుగా విభజించవచ్చు.

తక్కువ ఆదాయం వచ్చేవారికి తక్కువ అనుపాతంలో సహాయం అందచేసే (ఆదాయాన్ని పెంచే) గ్రాంట్లను తిరోగామి గ్రాంట్లని, తక్కువ ఆదాయం వచ్చే వారికి ఎక్కువ అనుపాతంలో సహాయం అందచేసే గ్రాంట్లను పురోగామి గ్రాంట్లుగా, పేర్కొనవచ్చు.

ఆదాయ స్థాయి లేవిధంగా ఉన్నప్పటికీ సమాన అనుపాతంలో సహాయం అందచేసే గ్రాంట్లను అనుపాతపు గ్రాంట్లని అంటారు. వేరే విధంగా చెప్పాలంటే గ్రహీత [Recipient] ఆదాయం పెరిగే కొద్దీ / తగ్గేకొద్దీ లాభం [గ్రాంట్ల రూపంలో] వేగంగా తగ్గుతుంది, పెరుగుతుంది. సమాజంలోని అధిక ఆదాయ వర్గాల వారికి ఎక్కువ లాభం చేకూరే విధంగా, పేదవర్గాల వారికి తక్కువ లాభం చేకూరే విధంగా ప్రభుత్వ వ్యయం ఉన్నట్లు అయితే ఇది తిరోగామి వ్యయ విధానానని సూచిస్తుంది. ప్రభుత్వ వ్యయం పేద ప్రజలకు ఎక్కువ లాభదాయకంగా ధనిక ప్రజలకు తక్కువ లాభదాయం ఉంటే దీనిని పురోగామి వ్యయం అంటాం. సమాజంలోని వివిధ ఆదాయ వర్గాల ఆదాయాలకు అనుపాతంగా లాభాలు చేకూరే విధంగా, ప్రభుత్వ వ్యయాన్ని వెచ్చిస్తే దాన్ని అనుపాత వ్యయం అంటారు. ఆదాయాల కనుపాతంలో లాభాలు కూడచేకూరుతాయి. తిరోగమి వ్యయంలో ఆదాయం పెరిగే కొద్దీ లాభాలు ఎక్కువ వేగంతో పెరుగుతాయి. పురోగామి వ్యయంలో ఆదాయం పెరిగే కొద్దీ లాభాలు ఎక్కువ వేగంతో పోతాయి. కాబట్టి ప్రభుత్వ వ్యయం ముఖ్య లక్ష్యం. ఆదాయ అసమానతలను తగ్గించడం, దేశా సాంఘిక, ఆర్థిక సంక్షేమాన్ని అధికం చేయడం పురోగామి వ్యయ విధానం ఆదాయ అసమానతలను తగ్గిస్తుంది. వ్యయ విధానం పేద - ధనిక వర్గాల మధ్యగల అంతరాన్ని [ఆదాయ అసమానతల] ప్రబలంగా తొలగిస్తుంది. అప్పుడు ప్రభుత్వ వ్యయం వల్ల తక్కువ ఆదాయ వర్గాలవారికి ఎక్కువ ప్రయోజనం తక్కువ ఆదాయ వర్గాల వారికి తక్కువ ప్రయోజనం సమకూరుతుంది. అందువల్ల ఆదాయ అసమానతలను తగ్గించాలనుకొనే ఏ ప్రభుత్వమైన పురోగామి వ్యయవిధానాన్ని అనుసరించాలి.

BRAOU

### 7.3.3 ఆర్థిక స్థిరత్వంపై ప్రభావం [Effect of public Expenditure on Economic Stability]

పొదుపు పెట్టుబడిని అధిగమిస్తే సమిష్టి డిమాండ్ పడిపోయి వస్తువుల ధరలు తగ్గుతాయి. ఇది ఆర్థిక మాంద్యాన్ని సూచిస్తుంది. ధరలు తగ్గుముఖం పట్టడం వల్ల వర్తకులకు నష్టాలు వస్తాయి. ఫలితంగా ఉత్పత్తిని కొనసాగించడం ద్వారా లాభాలు గడించవచ్చనే విశ్వాసం సన్నగిల్లుతుంది. ఈ పరిస్థితి ఉద్యోగితను, ఉత్పత్తిని తగ్గించడానికి దారి తీస్తుంది. అధిక సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు తగ్గుతాయి. అంటే కార్మికుల నిరుద్యోగులుగా మారుతాయి. ఈ నిరుద్యోగ కార్మికుల వినియోగ వ్యయం తగ్గుతుంది. ఇది తిరిగి సమిష్టి డిమాండ్ పడిపోడానికి దారి తీస్తుంది. ఫలితంగా, ఉత్పత్తి ఉద్యోగిత స్థాయుల కుదింపు [Curtailment] జరుగుతుంది. ఫలితంగా వినియోగ వ్యయం తగ్గి సమిష్టి డిమాండ్ తగ్గటానికి దారితీస్తుంది. ఈ పరిస్థితిలో ప్రభుత్వ కార్మికులను ప్రభుత్వ పనులలో నియమించుకోవాలి. అంటే వారికి ఉపాధి కల్పించాలి. ఫలితంగా ప్రభుత్వం నుంచి ప్రతిఫలాల రూపంలో కార్మికులు వేతనాలు పొందుతారు. వివిధ వస్తువులకు డిమాండ్ ఏర్పడుతుంది. పెరుగుతుంది. వస్తువులు పెరిగిన డిమాండ్ ననుసరించి ఉత్పత్తి స్థాయిని అధికం చేయాల్సి ఉంటుంది. అందుకుగాను అధిక సంఖ్యలో కార్మికులను ఉపయోగించి ఉత్పత్తి నధికం చేయడం జరుగుతుంది. అంటే ఉద్యోగితా స్థాయి, ఉత్పత్తి పెరుగుతాయి. ఉపాధి పెరగడం వల్ల ఆదాయాలు

పెరిగి వస్తువులకు సమష్టి డిమాండ్ సమకూరుతుంది. ఈ విధంగా వస్తువులకు సమష్టి డిమాండ్ పెరిగి, ఉత్పత్తి, ఉద్యోగిత స్థాయిలు పెరుగుతాయి. ఇట్లా ఆర్థిక మాంద్య స్థితిలో ప్రభుత్వ వ్యయం ముఖ్యలక్ష్యం. సమిష్టి డిమాండ్ స్థాయిని పెంచడం. అంటే తగ్గిన వినియోగ వ్యయం వల్ల పడిపోయిన సమిష్టి డిమాండ్ ప్రభుత్వ పనులపై పెంచిన పెట్టుబడి వ్యయం ప్రభుత్వ వ్యయం ద్వారా తిరిగి సరిచేయడమవుతుంది. ఉద్యోగిత, సమిష్టి డిమాండ్‌లు ఆర్థిక స్థిరత్వాన్ని కొనసాగించటానికి [Maintain] వీలు కల్పిస్తాయి.

ద్రవ్యోల్బణ పరిస్థితులను నియంత్రించటానికి ప్రభుత్వ వ్యయం ఉపయోగపడుతుంది. కొందరి ప్రకారం పెట్టుబడి పొదుపు నధిగమించినప్పుడు, ద్రవ్యోల్బణ పరిస్థితులేర్పడతాయి. ఈ పరిస్థితులలో ప్రభుత్వం మిగులు బడ్జెట్ [Surplus Budget]ను ప్రతిపాదించవలె. అంటే ప్రభుత్వం తన రాబడి కంటే తక్కువ వ్యయం చేయుటం మిగులు బడ్జెట్ ద్వారా సంక్రమించే నిధులను ఆర్థిక వ్యవస్థలో ఏ రంగాలు అయితే మూలధనం కొరతను ఎదుర్కొంటున్నాయో ఆ రంగాలలో ఉపయోగించు కోవచ్చు. తద్వారా ఆర్థిక వ్యవస్థ ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచవచ్చు. దేశంలో వస్తుసేవల నధికం చేయడం ద్వారా పెరుగుతున్న ధరలను అదుపుచేయవచ్చు. కాబట్టి ఆర్థిక వ్యవస్థ ఉత్పాదకత సామర్థ్యాన్ని పెంటే పథకాలపై ప్రభుత్వ వ్యయాన్ని వెచ్చించాలి. ఉదాహరణకు వ్యవసాయ రంగంలో మేలు రకపు వంగడాలు, చిన్న నీటి పారుదల పథకం పై వ్యయాన్ని, పారిశ్రామిక రంగంలో క్రొత్త పరిశ్రమల స్థాపనకవసరమైన సౌకర్యాల పై వ్యయాన్ని చెప్పకోవచ్చు. అయితే అభిలషణీయమైన స్థాయిలో ఉత్పాకత సామర్థ్యాన్ని ఎప్పుడో చేరుకున్న ఆర్థిక వ్యవస్థలలో ప్రభుత్వ వ్యయం ద్రవ్యోల్బణ పరిస్థితిని మరింత తీవ్రం చేస్తుంది. ఎందుకంటే, అభిలషణీయమైన స్థాయికి చేరుకున్న ఉత్పత్తిలో ఎలాంటి పెరుగుదల లేకుండ ప్రజల కొనుగోలు శక్తిని పెంచుతుంది. ఈ పరిస్థితిలో పన్నులను స్థిరంగా ఉంచి మిగులు బడ్జెట్‌ను ఏర్పడే విధంగా ప్రభుత్వం చేసే వ్యయం తన రాబడి కంటే తక్కువగా ఉండాలి. ఈ విధంగా ద్రవ్యోల్బణ, ప్రతి ద్రవ్యోల్బణ పరిస్థితులను ఎదుర్కోటానికి పన్నులతో పాటు ప్రభుత్వ వ్యయాన్ని కూడా ఒక ముఖ్యకోశ సాధనంగా ఉపయోగించడం జరుగుతుంది.

## 7.3.4 ఆర్థికాభివృద్ధిపై ప్రభావం

ఆర్థికాభివృద్ధి అనే పదమునకు పరస్పర గుణాత్మక మార్పులతో కలగిన ఆర్థికావృద్ధి, ఆర్థిక సంక్షేమం, ఆర్థిక ప్రగతి [Economic Progress] దీర్ఘకాలిక మార్పుగా తెలపవచ్చు. అయితే షుంపీటర్, శ్రీమతి ఉర్స్లాహిక్స్‌లు సాధారణంగా వాడే ఆర్థికాభివృద్ధి, ఆర్థిక వృద్ధి మధ్యగల వ్యత్యాసాన్ని తెలియజేసారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సమస్యలకు సంబంధించినది ఆర్థికాభివృద్ధి, అభివృద్ధి చెందిన దేశాల సమస్యలకు సంభవించినది. ఆర్థికాభివృద్ధి, అభివృద్ధి చెందుతున్న దేశాల సమస్యలు ఉపయోగించని వనరుల అభివృద్ధికి సంబంధించినవి. అభివృద్ధి చెందిన దేశాల సమస్య వృద్ధికి సంబంధించింది. అయితే అభివృద్ధి చెందుతున్న దేశాల సమస్య త్వరితగతిన ఆర్థికాభివృద్ధిని సాధించటం [ఆదాయ, ఉత్పత్తిలో శీఘ్రగతిని పెరుగుదలను సాధించటం]. అభివృద్ధి చెందిన దేశాల ముఖ్య సమస్య ఆర్థిక స్థిరత్వాన్ని, వృద్ధిని పోషించుకోవడం. అయితే ఆర్థికాభివృద్ధి, వృద్ధికి ప్రభుత్వ వ్యయం ఏ విధంగా సహకరిస్తుందో సంక్షిప్తంగా తెలుసుకొందాం. ఉద్యోగితా స్థాయిని పెంచడానికి ఉత్పత్తిని, పెట్టుబడిని ప్రోత్సహించటానికి, భారీ పరిశ్రమలను చేపట్టడానికి ప్రైవేట్ రంగానికి ప్రేరణ ఇవ్వడానికి అవస్థాపన

సౌకర్యాల [Infrastructure Facilities] స్థాపనకు ప్రభుత్వ వ్యయం ఏ విధంగా ఉపకరిస్తుందో క్రింద తెలియ చేయడం జరిగింది. ఇక్కడ మనం తెలుసుకొందాం.

### 7.3.4.1 ఉద్యోగితా స్థాయి పెరుగుదల

ప్రపంచంలో అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలలో ఎదుర్కొంటున్న అతిముఖ్య సమస్య -నిరుద్యోగం ప్రభుత్వ వ్యయ కార్యక్రమాలు నేరుగా ఎంతో మందికి ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది. తద్వారా వారి ఆదాయాలు పెరిగి వస్తు సేవలకుండే డిమాండ్ అధికమౌతుంది. వారి ఆదాయాలు పెరిగి వస్తుసేవల కుండే డిమాండ్ అధిక మవుతుంది. వస్తుసేల కుండే డిమాండ్ పెరగడం వల్ల ఉత్పత్తి నధికం చేయాల్సి ఉంటుంది. అది తిరిగి ఎక్కువ ఉపాధి అవకాశాలను వీలు కల్పిస్తుంది. వ్యవసాయ పారిశ్రామిక రంగాలలో ఉత్పత్తి అభిలషణీయ స్థాయికి చేరుకొన్నప్పుడు ప్రభుత్వ వ్యయం ద్వారా ఉపాధి అవకాశాలు, ఆదాయాలు పెరిగి, ఉత్పత్తి అధికమై వస్తుసేవలకు ఎక్కువ డిమాండ్ ఏర్పడి తిరిగి అధికోత్పత్తికి ప్రభుత్వ వ్యయ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది. అయితే ఉత్పత్తి స్థాయి అభిలషణీయ స్థాయికి చేరుకొన్నప్పుడు అధికోత్పత్తికి, ఉపాధి అవకాశాలకు తక్కువ అవకాశాలు ఉండవచ్చు. కాబట్టి వస్తువుల కూడా డిమాండ్ పెరుగుదలతో ఉత్పత్తినధికం చేయు రీతిలో ప్రభుత్వ వ్యయ కార్యక్రమాలను రూపొందించుకోవలసి ఉంటుందిది. వేరే విధంగా చెప్పాలంటే స్థిరత్వంతో కూడిన వృద్ధి సూత్రాన్ని అనుసరించాలి. వస్తువులనుండే డిమాండ్, సప్లయిల మధ్య సమతౌల్యాన్ని సాధించేందుకు ప్రభుత్వం ఉత్పాదక కార్యకలాపాలు వ్యయ కార్యక్రమాలను రూపొందించాలి.

### 7.3.4.2 ఉత్పత్తి పెట్టుబడులను ప్రోత్సహించడం

ప్రభుత్వ వ్యయాన్ని, విద్యా, ప్రజారోగ్య రహణా, వార్తా, విద్యుచ్ఛక్తిలపై ఖర్చుచేస్తే ఉత్పత్తి నధికం చేయడం జరిగి పెట్టుబడులు పెట్టడానికి ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహాన్నిస్తుంది. అంటే ప్రభుత్వ వ్యయం ఉత్పత్తి తాలూకూ అంతర్గత ఆదాలు సమకూర్చడానికి సహాయ పడాలి. బహిర్గత ఆదాలు సమకూర్చుకొనేందుకు ముందుకు రావాలి. ఇవి ఉత్పత్తి డిమాండ్ రెండింటిని పెంచుతాయి. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే ఇది ఉత్పత్తి, వినియోగాన్ని పెంచుతుంది. సరైన ఆదాయాన్ని జీవన ప్రమాణాన్ని దేశానికి సమకూరుస్తుంది.

BRAOU

### 7.3.4.3 భారీ పరిశ్రమల స్థాపన

ప్రతిఫలాలు రావడానికి ఎక్కువ కాలం తీసుకోవడం వల్లగాని, పెద్ద మొత్తంలో మూలధనం కావలసి వచ్చుట వల్లగానీ, లాభాల మార్జిన్ తక్కువగా ఉండటంవల్ల గానీ, ప్రైవేట్ రంగం ఆకర్షింపబడకపోవటం వల్ల అలాంటి సాహసోపేత కార్యక్రమాలను ప్రభుత్వ వ్యయం ద్వారా చేపట్టాలి. ఇనుము, ఉక్కు, అణుశక్తి, బహుళార్థక జల విద్యుచ్ఛక్తి, పథకాలు, భారీ విద్యుత్తు పరికరాలాంటి కీలక పరిశ్రమలు త్వరిత గతిన ఆర్థికాభివృద్ధి సాధించేందుకు తోడ్పడతాయి. అయితే మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ వ్యయం ముఖ్య ఉద్దేశ్యం. ప్రైవేట్ రంగంలో పోటీ పడటం మాత్రమే కాదు. ప్రైవేట్ రంగానికి ప్రభుత్వ రంగంకాదు. ప్రైవేట్ రంగానికి ప్రభుత్వ రంగం పూరకంగా, అనుపూరకంగా వ్యవహరిస్తుందని గమనించాలి.

### 7.3.4.4 ప్రైవేట్ రంగానికి ప్రేరణ

మన దేశం లాంటి ప్రజాస్వామ్య దేశాలలో అభివృద్ధి వ్యయం ముఖ్య లక్ష్యం ప్రైవేటు సంస్థలకు ప్రేరణనివ్వడమే. ప్రైవేటు రంగాన్ని తుడిచి వేయడం మాత్రం కాదు. పరిశోధన, మార్కెటు సౌకర్యాలు, ఇతర సమాచారాన్ని, పన్ను రాయితీలను మినహాయింపులను ఋణాలు, సబ్సిడీలను అందించడం ద్వారా ప్రభుత్వం ప్రైవేట్ రంగానికి ప్రేరణ నిస్తుంది. ప్రైవేట్ రంగంలో స్థాపించబడే పరిశ్రమలకు కావలసిన ఆర్థిక సహాయాన్ని తక్కువ వడ్డీరేటుకు స్వల్ప దీర్ఘకాలిక ఋణాల రూపంలో సమకూర్చేందుకు విత్త సంబంధ పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు లాంటి సంస్థల ద్వారా ప్రభుత్వం సహాయం చేయవచ్చు.

### 7.3.4.5 అవస్థాపన సౌకర్యాలు

ఆర్థికాభివృద్ధికి పూర్వ ఆపేక్షితం [Pre - requisite] గా భావించబడే సాంఘిక, ఆర్థిక అవస్థాపన సౌకర్యాలను ప్రభుత్వం సృష్టించడం ద్వారా పరోక్ష ప్రేరణను సమకూర్చవచ్చు. విద్య, ప్రజారోగ్యం లాంటివి సాంఘిక అవస్థాపన సౌకర్యాల క్రిందికి వస్తాయి. ఇవి కూడా రవాణా, వార్తా, నీరు, విద్యుచ్ఛక్తి లాంటి సౌకర్యాలు ఆర్థిక అవస్థాపన కిందికి వస్తాయి.

అయితే ప్రభుత్వ వ్యయ విధానాలు పరిపాలనా వ్యయాలు తక్కువగా ఉన్నప్పుడే విజయవంతమగునని గమనించాలి. లక్ష్యసాధనలో సమకూరే స్వల్ప ప్రయోజనం వాటి వ్యయాలకు సంతులంగా ఉండాలి.

## 7.5 సారాంశం

BRAOU

ప్రజా సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వ ఆర్థిక కార్యకలాపాలు రోజు రోజుకు తీవ్రంగా పెరగడంవల్ల ప్రభుత్వ వ్యయం కూడా గణనీయంగా పెరగడాన్ని విశ్వవ్యాప్తంగా గమనించవచ్చు. అయితే త్వరితంగా పెరుగుతున్న ప్రభుత్వ వ్యయం వల్ల ఆర్థిక కార్యకలాపాల స్థాయి గణనీయంగా ప్రభావితమవుతాయి. పని, పొదుపు చేయడానికి, పెట్టుబడి పెట్టేందుకుండే సామర్థ్యం, ఉత్సుకత, వనరుల మళ్ళింపు కోసం వెచ్చించే ప్రభుత్వ వ్యయం ఆర్థికవ్యవస్థ ఉత్పత్తిని ఎక్కువగా ప్రభావితం చేస్తుంది. అంటే ప్రజ సామర్థ్యాన్ని, ఉత్సుకత ఆర్థికాభివృద్ధికి అనుకూలంగా దోహదపడేలా ప్రభుత్వ వ్యయ విధానాన్ని రూపొందించుకోవాలి. గరిష్ఠ ప్రయోజనాన్ని చేకూర్చే కార్యక్రమాలకు వనరులను తరలించే విధంగా ప్రభుత్వ వ్యయ విధానం ఉండాలి. సమాజంలో ఉన్న ఆదాయ అసమానతలను తగ్గించేందుకు ప్రభుత్వ వ్యయ విధానాన్ని కోశ సాధనంగా ఉపయోగించవచ్చు. ప్రభుత్వాలు పురోగామి వ్యయ విధానాన్ని అనుసరించాలి. ఆర్థిక స్థిరత్వం సాధించేందుకు ద్రవ్యోల్బణ, ప్రతి ద్రవ్యోల్బణ స్థితులలో పన్నులతో సహా ప్రభుత్వ వ్యయాన్ని కూడా ముఖ్యకోశ సాధనంగా ఉపయోగించవచ్చు. ఉద్యోగితాస్థాయిని పెంచడానికి ఉత్పత్తిని, పెట్టుబడిని ప్రోత్సహించడానికి భారీ పరిశ్రమలను చేపట్టడానికి అవస్థాపన సౌకర్యాల స్థాపనకు ప్రభుత్వ వ్యయం ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రభుత్వ వ్యయాన్ని ఉత్పాదక, అనుత్పాదక వ్యయాలుగా వర్గీకరించవచ్చు. దేశరక్షణ నిమిత్తం వెచ్చించే వ్యయం అనుత్పాదక వ్యయంగా భావించి నప్పటికీ ఆర్థిక కార్యకలాపాల వృద్ధికి, దేశరక్షణ కోసం వెచ్చించే వ్యయం

కీలకమైంది. అయితే ఆర్థికాభివృద్ధికి దోహదపడేలా ప్రభుత్వ వ్యయ విధానాన్ని రూపొందించుకోవడం ద్వారా ప్రభుత్వ వ్యయానికి ఆర్థిక వ్యవస్థపై అనుకూల ప్రభావం ఉండేది చేయవచ్చు.

## 7.6 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I. కింది ప్రశ్నలకు 40 పంక్తులలో జవాబులు రాయుండి.**

1. ఉత్పత్తిపై ప్రభుత్వ వ్యయ ప్రభావాన్ని వివరించండి.
2. ఆదాయ అసమానతలను తగ్గించడంలో ప్రభుత్వ వ్యయ పాత్రను వివరించండి.
3. ఆర్థిక స్థిరత్వం పై ప్రభుత్వ వ్యయానికి ఎలాంటి ప్రభావం ఉంటుంది.

**II. కింది వాటికి లఘుటీకలు రాయుండి.**

1. వ్యయాల వర్గీకరణ
2. ఉత్పాదక, అనుత్పాదక ప్రభుత్వ వ్యయ భావనలు
3. తిరోగామి, పురోగామి, అనుపాతపు వ్యయాలు
4. ఆర్థికాభివృద్ధిపై ప్రభుత్వ వ్యయ ప్రభావం.

## 7.7 పదకోశం

| | |
|---|---|
| Ability | : సామర్థ్యం |
| Willingness | : ఉత్సుకత |
| Diversion | : మళ్లింపు, తరలింపు |
| Promotion | : వృద్ధి |
| Complementary | : పూరకమైనవి |
| Supplementary | : అనుపూరకమైనవి. |
| Progressive | : పురోగామి |
| Regressive | : తిరోగామి |
| Proportion | : అనుపాత |
| Economic Stability | : ఆర్థిక స్థిరత్వం |
| Curtailment | : కుదింపు |
| Maintain | : సంబాళించు, కొనసాగించు |
| Surplus Budget | : మిగులు బడ్జెటు |
| Infrastructure Facilities | : అవస్థాపన సౌకర్యాలు |

BRAOU

| | | |
|---|---|---|
| Pre-requisite | : | పూర్వ అపేక్షితం |
| Productive and Unproductive Public Expenditure | : | ఉత్పాదక, అనుత్పాదక ప్రభుత్వ వ్యయం |
| Overlapping | : | అతివ్యాపనం |
| Optional | : | ఐచ్ఛికం |
| Obligatory | : | విధ్యుక్త |
| Superficial | : | నామమాత్రం |
| Necessary | : | ఆవశ్యకమైన |
| Useful | : | ఉపయోగకరమైన |
| Superflous | : | అనావశ్యకమైన |
| Desirable | : | వాంఛనీయమైన |
| Exhaustive Expenditure | : | సమగ్ర వ్యయం |

## 7.8 సంప్రదింపు గ్రంథాలు


1. R. A. Musgraue and P.B. Musgraue : **"Public Finance in Theory and Practice," Mc Graw - Hill, Singapore, 1984**
2. A.T. Peacock and J. Wisman : **"The Growth of Public Expenditure in the United Kingdom", Princeton University Press, Princeton, 1961**
3. Hugh Dalton : **"Principles of Public Finance", Routledge and Keg Paul, 1951**
4. R. N. Bhargava : **"The Theory and working of Union Finance India", Chaitanya Publishing House, 1867**
5. H. L. Bhatia : **"Public Finance", Vikas, New Delhi, 1994**
6. B. P. Tyagi : **"Public Finance", Jai Prakash, Meerut, 1994**
7. M.C. Vaish and H.S. Agarwal : **"Public Finance", Wiley Eastern, New Delhi, 1992**



రచయిత. డా. ఎం. ఉపేందర్
SIMs & PR by Dr. B.S. Rao


—

# ఖండం - IV : ప్రభుత్వ ఋణం

ఈ ఖండంలో ప్రభుత్వ ఋణ స్వభావాన్ని, వర్గీకరణ, ప్రభుత్వ ఋణభారం, కోశ విధానము, ప్రభుత్వం అనుసరించి వివిధ ఋణ విమోచన పద్ధతులను, ప్రభుత్వ ఋణం వల్ల వివిధ రంగాలపై ఏవిధమైన ప్రభావం చూపునో మొదటి రెండు భాగాలలో తెలుసుకొని, చివరి భాగంలో కేంద్రప్రభుత్వ ఋణ స్వభావం. వివిధ రాష్ట్ర ప్రభుత్వాల ఋణ గ్రస్తత ఏ మేరకున్నదో విపులంగా తెలుసుకొందాం.

**ఈ ఖండంలో మొత్తం మూడు భాగాలు పొందుపర్చాం.**

భాగం - 8 : ప్రభుత్వ ఋణం - వర్గీకరణ, ప్రభావం,

భాగం - 9 : ప్రభుత్వ ఋణభారం - ఋణవిముక్తి- ఋణ విమోచన పద్ధతులు

భాగం - 10 : భారతదేశ ప్రభుత్వ ఋణ ధోరణులు - ఋణ భారం

BRAOU

BRAOU

# భాగం-8 : ప్రభుత్వ ఋణం-వర్గీకరణ ప్రభావం

విషయక్రమం


8.0 లక్ష్యాలు

8.1 పరిచయం

8.2 ప్రభుత్వ ఋణాల వర్గీకరణ

- 8.2.1 స్వచ్ఛంద, నిర్బంధ ఋణాలు
- 8.2.2 ఉత్పాదక, అనుత్పాదక ఋణాలు
- 8.2.3 నిధీకృత, నిధీకృతంకాని ఋణాలు
- 8.2.4 స్వదేశీ, విదేశీ ఋణాలు
- 8.2.5 కాలపరిమితిగల, కాలపరిమితి లేని ఋణాలు

8.3 ప్రభుత్వ ఋణం పెరుగుదలకు కారణాలు

- 8.3.1 యుద్ధాలు
- 8.3.2 ఆర్థికాభివృద్ధికి వనరుల సేకరణ
- 8.3.3 లోటు బడ్జెట్ భర్తీ
- 8.3.4 ఆర్థిక మాంద్యాలు
- 8.3.5 విద్యావైద్య సౌకర్యాలు
- 8.3.6 వనరుల సక్రమ పంపిణీ
- 8.3.7 అభివృద్ధి ప్రణాళికలకు ద్రవ్యవనరుల సమీకరణ

8.4 ప్రభుత్వ ఋణ ప్రభావాలు

- 8.4.1 సేకరణ మార్గాలనుబట్టి ప్రభావం
- 8.4.2 ఋణ సేకరణ ఉద్దేశ్యాన్ని బట్టి ప్రభావం
- 8.4.3 ఋణ పరిమాణం, వడ్డీ, షరతులనుబట్టి ప్రభావం
- 8.4.4 వివిధ ఆర్థికాంశాలపై ఋణ ప్రభావం
  - 8.4.4.1 వినియోగంపై ప్రభావం
  - 8.4.4.2 ఉత్పత్తిపై ప్రభావం
  - 8.4.4.3 పంపిణీపై ప్రభావం


BRAOU

8.4.4.4 ప్రైవేట్ రంగంపై ప్రభావం

8.4.4.5 ఉత్పత్తి వ్యయాలపై ప్రభావం

8.4.4.6 పెట్టుబడులపై ప్రభావం

8.4.4.7 ఆర్థిక వ్యవస్థపై విదేశీ ఋణాల ప్రభావం

8.5 సారాంశం

8.6 నమూనా పరీక్షా ప్రశ్నలు

8.7 పదకోశం

8.8 సంప్రదింపు గ్రంథాలు

## 8.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివితే మీరు;

- ప్రభుత్వ ఋణ భావన, దాని వర్గీకరణను తెలుసుకొంటారు.
- ప్రభుత్వ ఋణం పెరుగుదలకున్న వివిధ కారణాలు అర్థంచేసుకొంటారు.
- ప్రభుత్వం సేకరించే వివిధ ఋణాలపై ప్రభావాన్ని గ్రహిస్తారు.

BRAOU

## 8.1 పరిచయం

ఆధునిక ప్రభుత్వాలు సంక్షేమ రాజ్యాలుగా రూపుదిద్దుకొని ఆర్థికాభివృద్ధి ద్వారా ప్రజాజీవనాన్ని మెరుగు పరుస్తున్నాయి. ప్రణాళికల ద్వారా ఇతోధికంగా ప్రభుత్వ వ్యయాన్ని పెంచుతూ, వివిధ వర్గాలవారి ఆదాయాలను ప్రభావితం చేస్తున్నాయి. పన్నుల ద్వారా కొంత నిధిని సమీకరించి ప్రభుత్వాలు వ్యయం చేస్తున్నాయి. కానీ అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఎక్కువ పన్నులను భరించే శక్తిగల ప్రజలు అతి తక్కువ. కేవలం పన్నుల ద్వారా మాత్రమే వనరుల సమీకరణ సాధ్యంకాదు. అదనపు పన్నుల భారం భరించే శక్తి, తక్కువ ఆదాయ వర్గాల వారికి అంతగా ఉండదు. అందువల్ల ప్రభుత్వాలు పన్నుల ద్వారా సమీకరించే వనరులకు అదనంగా వివిధ మార్గాలు, పద్ధతుల ద్వారా ఋణాలను సేకరిస్తాయి.

అభివృద్ధిచెందుతున్న వ్యవస్థలతోపాటు అభివృద్ధి చెందిన దేశాలు కూడా ప్రభుత్వాలు ఋణాలు సేకరించి వ్యయం చేయడం సామాన్య విషయం. ప్రభుత్వ ఆదాయాలు రెండు రకాలు. పన్నులు, ఫీజులు, మొదలగునవి. మొదటి రకమైనవి కాగా, అప్పులు లేదా ఋణాలు రెండో రకం పన్నుల ద్వారా రాబట్టిన ఆదాయం ప్రజలకు తిరిగి నేరుగా చెల్లించవలసిన అవసరం లేదు, కానీ ఋణాలు సేకరించినప్పుడు హామీ ఇచ్చిన ప్రకారం తిరిగి చెల్లించవలసి ఉంటుంది. పన్నుల రాబడికి ఋణం ద్వారా సేకరించిన వనరులకు ఇది ముఖ్యమైన భేదం. ఈ రెండు రకాల వనరులను ఆదాయంగా పరిగణించినప్పటికీ చాలా తేడా వుంది. ప్రభుత్వం విదేశాల నుంచి సంస్థలనుంచి, చిన్న యూనిట్లనుంచి, వ్యక్తుల నుంచి ఋణాలను సేకరిస్తుంది.

కొన్ని సందర్భాలలో ప్రభుత్వ ఋణం కూడా ప్రైవేట్ రుణం మాదిరిగానే ఉంటుంది. రుణంపై ప్రభుత్వం వడ్డీ చెల్లిస్తుంది. వినియోగ కర్చు, పెట్టుబడుల కర్చులకు అనుగుణంగా ఋణాలను సేకరిస్తుంది. ప్రభుత్వం తన సొంత సంస్థలనుంచి, ఇతర దేశాలనుంచి, ఋణాలను పొందుతుంది. ఇది ప్రైవేట్ సంస్థలకు, వ్యక్తులకు కష్టసాధ్యం. అనేక కారణాలవల్ల ప్రభుత్వానికి ఋణ సేకరణ అవసరం. పన్నులు, లాభాలు, ఫీసులు మొదలయివాని ద్వారా సమకూర్చిన ఆదాయం ప్రభుత్వం కర్చులకు సరిపడక పోవడం వల్ల ఋణ సేకరణ ద్వారా లోటు భర్తీ చేయడమవుతుంది. ఆకస్మిక కారణాల వల్ల ప్రభుత్వ వనరులు తగ్గిపోవటం వల్ల ఋణ సేకరణ అవసరమవుతుంది. ప్రభుత్వ కార్యకలాపాల విస్తరణ వల్ల వనరుల సమీకరణ పన్నుల ద్వారా సాధ్యంకాని పక్షంలో కూడా ఋణ సేకరణ జరుగుతుంది. మాంద్య స్థితిలో ధరలు విపరీతంగా తగ్గిపోవడం వల్ల, ఋణ సేకరణ చేసి ప్రభుత్వ వ్యయాన్ని పెంచి ఆర్థికవ్యవస్థను చక్కదిద్దటానికి ప్రభుత్వం పూనుకొంటుంది. ద్రవ్యోల్బణ సమయంలో ప్రభుత్వం ఋణాలను తీసుకొని, కర్చులను తగ్గించి ధరల స్థిరీకరణకు (Price Stabilisation) ప్రయత్నిస్తుంది. ప్రణాళికల ద్వారా వివిధ రకాల పథకాలకు కావలసిన నిధులను ఋణాల రూపంలో సేకరించవలసి ఉంటుంది.

అభివృద్ధికి కావలసిన అవస్థాపరక పెట్టుబడికై (Infrastructual investment) ఋణాన్ని సేకరిస్తుంది. వనరుల పంపిణీ పెద్ద సంస్థలకు మాత్రమే చేరకుండా చూడడానికి, ఋణ సేకరణ చేసి చిన్న సంస్థలకు కేటాయిస్తుంది.

## 8.2 ప్రభుత్వ ఋణాల వర్గీకరణ

వివిధ ప్రాతిపదికలను అనుసరించి ప్రభుత్వ ఋణాలను కింది విధంగా వర్గీకరించవచ్చు.

### 8.2.1 స్వచ్ఛంద, నిర్బంధ ఋణాలు (Voluntary & compulsory Loans)

BRAOU

ఋణ సేకరణ స్వభావాన్ని బట్టి స్వచ్ఛంద, నిర్బంధ రుణాలుగా విభజించవచ్చు. బుద్ధి పూర్వకంగా, స్వేచ్ఛగా ప్రజలు అప్పులు ప్రభుత్వానికి ఇస్తే వాటిని స్వచ్ఛంద ఋణాలంటారు. ప్రస్తుతం ప్రభుత్వం తీసుకునే దాదాపు అన్ని అప్పులు ఈ కోవకు చెందుతాయి. బలవంతంగా అప్పులను ప్రజలనుండి సేకరిస్తే వాటిని నిర్బంధ ఋణాలంటారు. ప్రభుత్వ నిర్దేశాల ప్రకారం వ్యక్తులు, సంస్థలు ఋణాల నివ్వవలసి ఉంటుంది. స్వేచ్ఛాపూర్వకంగా తగినంతగా ఋణాలు లభించనప్పుడు, ప్రభుత్వం ఈ పద్ధతిని అనుసరిస్తుంది. ద్రవ్యోల్బణాన్ని తగ్గించటానికి, యుద్ధ అవసరాలకు ఇవి ఆవశ్యకం, భారత్‌లో కూడా ఇల్లాంటి ఋణాలను నిర్బంధ డిపాజిటు పథకాన్ని (1973) ప్రవేశపెట్టి సేకరించడం జరిగింది.

### 8.2.2 ఉత్పాదక, అనుత్పాదక రుణాలు (Productive, Unproductive Loans)

ప్రభుత్వ రుణాల ఉపయోగాన్ని బట్టి లేదా ఉద్దేశాల ప్రకారం ఉత్పాదక, అనుత్పాదక ఋణాలుగా వర్గీకరించవచ్చు. మూల ధన సంచయనానికి, ఆదాయాన్ని పెంచటానికి, అభివృద్ధి కలాపాలకు సేకరించిన అప్పులను ఉత్పాదక రుణాలంటారు. సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకు, యుద్ధ నిర్వహణకు, సాధారణ పరిపాలనకు కర్చు చేసిన అప్పులు అనుత్పాదక ఋణాల తరగతికి చెందుతాయి. పాఠశాలలు, వైద్యం, విద్యార్థులకు వసతి గృహాలు, వారి జీవన భృతి స్కాలర్‌షిప్‌లు మొదలయిన

కర్చులకు తీసుకొన్న ఋణాలను అనుత్పాదకమైనవిగా తెలుపవచ్చు. అయితే వీటిని అనుత్పాదకంగా భావించకూడదని ఒక వాదన ఉంది. ఎందుకంటే, దీర్ఘకాలంలో ఈ వ్యయాలు ఉత్పాదకతను పెంచడానికి తోడ్పడుతాయి. రైలు, రోడ్ల నిర్మాణాలు, విద్యుచ్ఛక్తి నీటి పారుదల పథకాల కర్చులను ఉత్పాదక వ్యయాలంటారు. అసలు, వడ్డీలను తీర్చటానికి ఈ ఉత్పాదక ఋణ వ్యయాలు తోడ్పడుతాయి, కాబట్టి ఉత్పాదక ఋణాలంటారు. ఈ ఋణాలు ప్రభుత్వం, ప్రజలపై భారంగా ఉండవు. అనుత్పాదక ఋణాలు భావితరాలపై భారాన్ని ఆపాదిస్తాయి.

### 8.2.3 నిధీకృత, నిధీకృతం కాని ఋణాలు (Founded & unfounded Debt.)

ఋణాల కాల పరిమితులను బట్టి శాశ్వత, తిరిగి చెల్లించే ఋణాలుగా (దీర్ఘకాలిక, స్వల్పకాలిక) విభజించవచ్చు. నిధీకృత ఋణం దీర్ఘకాలికమైనదికాగా, నిధీకృతంకాని ఋణాలు స్వల్పకాలికం. మొద టిరకం అప్పులను తిరిగి చెల్లించటానికి ఒక నిధిని ఏర్పాటు చేస్తారు. ఋణ విమోచన సమయానికి ఈ నిధి నుంచి కావలసిన చెల్లింపులు చేయవచ్చు. నిధీకృత ఋణాల వ్యవధి ఒక సంవత్సరానికి మించి ఉంటాయి. వాటిని ఇచ్చిన దాతలకు ప్రతి సంవత్సరం నిర్దేశించిన రేటు ప్రకారం వడ్డీ చెల్లించడం జరుగుతుంది. ఋణ విముక్తికాలాన్ని పెంచటానికి వీలు ఉంటుంది.

నిధీకృతం కాని ఋణాలకు సంవత్సరం కంటే తక్కువ కాలపరిమితి ఉంటుంది. అంటే వాటిని స్వల్పకాలిక ఋణాలనవచ్చు. వీటిని ప్రభుత్వం స్వల్పకాలిక అవసరాలకు, అత్యవసర కలాపాలకు సమీకరించుకొంటుంది. భారత్‌లో కోశ బిల్లులు (Treasury Bills), తపాలా కార్యాలయాల పొదుపు డిపాజిట్లు, మొదలగునవి నిధీకృతంకాని ఋణాలు. వీటిని తిరిగి చెల్లించటానికి ప్రత్యేక నిధులు ప్రభుత్వం తన సాధారణ ఆదాయం నుంచి వడ్డీ, అసలు చెల్లిస్తుంది.

### 8.2.4 స్వదేశీ (దేశీయ), విదేశీ ఋణాలు (Internal & External Debt.)

BRAOU

స్వదేశీ ఋణాలను అంతర్గత ఋణాలంటారు. బయట నుంచి (విదేశాలు) తీసుకొన్న అప్పులను బహిర్గత లేదా విదేశీ ఋణాలంటారు. ప్రతి ప్రభుత్వ ఈ రెండు రకాల ఋణాలను సేకరిస్తుంది. విదేశ, దేశీయ ఋణాలను వ్యక్తులు, సంస్థలు, బ్యాంకులు, కుటుంబాలనుండి సేకరించడమవుతుంది. విదేశ ఋణాన్ని విదేశ మారక ద్రవ్యాన్ని సంపాదించి చెల్లించవలసి ఉంటుంది. వృద్ధి చెందుతున్న దేశాలు ఆర్థికాభివృద్ధి కోసం బహిర్గత ఋణాలపై, సహాయంపై ఆధారపడతాయి. పొదుపు తక్కువగా ఉన్న బడుగు దేశాలు పెట్టుబడి నిధులలో కొంత భాగాన్ని విదేశ ఋణాల ద్వారా పూర్తి చేస్తాయి. ఈ ఋణాలు అసలు, వడ్డీ చెల్లింపుల సమయంలో ఎగుమతులను పెంచి విదేశమారక ద్రవ్యాన్ని సంపాదించవలసి ఉంటుంది. ఆంతర్గత అంటే దేశీయ ఋణాలు, బాహ్య ఋణాలకంటే ఉత్తమం ఈ దేశీయ ఋణాలను చెల్లించేటప్పుడు వనరులు స్వదేశ ప్రజల మధ్య విభజించబడతాయి, విదేశాలకు వనరులు బదిలీ చేయడం జరగదు.

వనరులను సద్వినియోగం చేసినప్పుడు విదేశ ఋణాలను కూడా సేకరించి అభివృద్ధిని సాధిం చవచ్చు. అయితే సాధారణంగా ఇటీవలి కాలంలో బాహ్య ఋణాలను పెద్ద స్థాయిలో తీసుకొన్న వర్తమానాదేశాలు తీవ్ర సమస్యలకు గురైనాయి. జాతీయాదాయంలో ఎక్కువ భాగం లేదా ఎగుమతులన్నీ వడ్డీ చెల్లించటానికి మాత్రమే సరిపోతున్నట్లు అనేక అధ్యయనాలు తెలిపాయి. బాహ్య ఋణాలు ఋణగ్రహీత దేశాలను రాజకీయంగా కృంగదీస్తాయి. దేశస్వాతంత్ర్యానికి, సార్వభౌమత్వానికి (Sovereignty) ముప్పువాటిల్లవచ్చు.

### 8.2.5 కాలపరిమితికల, కాలపరిమితిలేని ఋణాలు (Redeemable & Irredumable Debt.)

(1) ఒక నిర్దిష్ట సమయంలో తిరిగి చెల్లించే ఋణాలను కాలపరిమితి అప్పులంటారు. వీటి అసలు, వడ్డీ ఒకే సమయాన చెల్లించాలి. వీటిని చెల్లించటానికి పునః ఋణ సేకరణ లేదా పన్నులు విధించవలసి ఉంటుంది. (2) కాలపరిమితి లేని (Irredeemable) ఋణాలను నిర్దిష్టసమయాన చెల్లించవలసిన అవసరం ఉండదు. వడ్డీ మాత్రమే వార్షికంగా చెల్లించబడి, అసలు చెల్లింపు వాయిదావేస్తారు.

## 8.3 ప్రభుత్వ రుణం పెరుగుదలకు కారణాలు

సంప్రదాయ అర్థశాస్త్రవేత్తలు సమతౌల్య బడ్జెట్‌ను (Balanced Budget) సమర్థించారు. కానీ ఇటీవల కాలంలో ప్రభుత్వ కార్యకలాపాలు సుదీర్ఘంగా పెరగడంవల్ల పన్నులు, లాభాలు, ఫీజులు మొదలగునవి సాధారణ రాబడుల ప్రభుత్వ వ్యయానికి సరిపోనందువల్ల ఋణ సేకరణ అనివార్యంగా మారింది. క్రమంగా ప్రభుత్వ ఋణ ప్రాధాన్యత పెరిగింది. కాబట్టి ఋణ పెరుగుదలకు కారణాలను తెలుసుకొందాం.

### 8.3.1 యుద్ధాలు

రెండో ప్రపంచ యుద్ధానంతరం యుద్ధకాల వ్యయాన్ని భరించడానికి ఋణం ద్వారా ద్రవ్య వనరులు సమీకరించడాన్ని చాలా దేశాలు ఒక సాధనంగా ఉపయోగించాయి. యుద్ధ కాలంలో ప్రభుత్వ ఋణ పద్ధతి ప్రజల వినియోగాన్ని అదుపులో ఉంచి, పొదుపును ఎక్కువ చేస్తుంది. ఇంతేకాక యుద్ధకాల ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి దోహదమిస్తుంది. అందువల్ల యుద్ధకాలంలో ప్రభుత్వ ఋణ ప్రాధాన్యం ఎక్కువైంది.

### 8.3.2 ఆర్థికాభివృద్ధికి వనరుల సేకరణ

యుద్ధ వివరణ తరవాత కూడా ముఖ్యంగా ఆర్థికంగా వెనకబడిన దేశాలలో ఆర్థికాభివృద్ధికి కావలసిన వనరులను సేకరించడానికి ఋణ విధానాన్ని ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. స్వదేశీ, విదేశీ ఋణం ద్వారా ఆర్థికాభివృద్ధికి కావలసిన వనరులను సేకరించడం సాధారణ పద్ధతి. ఆర్థికాభివృద్ధికి కావలసిన మూలధనం, అవస్థాపనా పెట్టుబడులు, ఋణం ద్వారా సమకూరుస్తారు. పన్నులు అదనంగా విధించడానికి కొన్ని పరిధులు ఉన్నాయి. కాబట్టి ఋణాల ద్వారా వనరులను సమీకరించడం పరిపాటి. ఆర్థికాభివృద్ధికి కావలసిన ధరల స్థిరీకరణ, ఆదాయం సక్రమంగా పంపిణీ వినియోగాన్ని క్రమబద్ధం చేయటం మొదలయిన వాటిని ఋణ విధానం ద్వారా కూడా సాధించవచ్చు. ప్రత్యేకంగా విదేశీ సాంకేతిక పరిజ్ఞానం, పెట్టుబడి వస్తువులు మొదలయినవి విదేశీ రుణాల ద్వారా రాబట్టవచ్చు.

### 8.3.3 లోటుబడ్జెట్ భర్తీ

ప్రభుత్వం పన్నులు, ఫీజులు, ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా సంక్రమించే లాభాల రూపేణ వచ్చే ఆదాయం కంటే, వ్యయాలు ఎక్కువ అయినపుడు లోటును ఋణాల ద్వారా సేకరించి భర్తీ చేస్తారు. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలు లోటు బడ్జెట్ ద్వారా ఆర్థికాభివృద్ధిని సాధించాల్సి ఉంటుంది. పొదుపు, పెట్టుబడుల సమానత్వానికి లోటు బడ్జెట్ చక్కటి మార్గం.

BRAOU

### 8.3.4 ఆర్థిక మాంద్యము

సాధారణంగా ధరలు క్రమంగా తగ్గితే, దాని ప్రభావం వల్ల ఉత్పత్తి ఆదాయాలు, ఉద్యోగిత కూడా పడిపోతాయి. ఈ పరిస్థితి నెలకొన్నప్పుడు ప్రభుత్వం తన వ్యయాన్ని పెంచాలి. పన్నుల భారం అధికం చేయకుండా ఋణాల ద్వారా ప్రజల వద్దనుంచి ద్రవ్యాన్ని సేకరించి తిరిగి కేటాయించాలి. తద్వారా వస్తు సేవలకు తిరిగి గిరాకీ పెరిగి ధరలు ఒక మోస్తరుగా పెరిగి ఉత్పత్తి ఆదాయాల వృద్ధికి దోహదం చేస్తాయి. అందువల్ల ఆర్థిక మాంద్యం సమస్యను ఎదుర్కొనుటకు ప్రభుత్వ ఋణం ఎంతో అవసరం.

### 8.3.5 విద్యా, వైద్య సౌకర్యాలు

విద్యా, వైద్య సౌకర్యాలకు ఇటీవలి కాలంలో ప్రభుత్వాలు విరివిగా విశ్వ విద్యాలయాలు, కళాశాలలు, పరిశోధన సంస్థలు, వైద్య సదుపాయాలు కల్పిస్తున్నాయి. ప్రభుత్వ సాధారణ ఆదాయం సరిపోక విదేశీ, స్వదేశీ ఋణాలను సేకరించ వలసి వస్తున్నది. అంతేగాక గృహ నిర్మాణం మొదలయిన సంక్షేమ పథకాలకు కూడా ఋణాలు సేకరిస్తున్నారు.

### 8.3.6 వనరుల సక్రమ పంపిణీ

ఆర్థిక వ్యవస్థలో వనరుల పంపిణీ సక్రమంగా లేనట్లయితే ప్రభుత్వం ఋణాల ద్వారా అభిలషణీయ పంపిణీకు ప్రయత్నిస్తుంది. గుత్త సంస్థలు, పెద్ద వ్యాపారస్తులు వనరులను పెద్ద మొత్తంలో సమీకరిస్తారు. చిన్న సంస్థలు, చిన్న వ్యాపారస్తులు వనరుల సమీకరణ చేయలేవు. అలాంటి పరిస్థితులలో ప్రభుత్వం ఋణ సేకరణ చేసి స్టేట్ ఫైనాన్సు కార్పోరేషన్లు, సహకార బ్యాంకులు, పారిశ్రామిక బ్యాంకుల ద్వారా పంపిణీ చేపట్టడమవుతుంది. వనరులు అన్నితరగతుల వారికి అభిలషణీయంగా లభించేటట్లు చేస్తుంది.

### 8.3.7 అభివృద్ధి ప్రణాళికలకు ద్రవ్య వనరుల సమీకరణ

వెనకబడిన ఆర్థికవ్యవస్థల అభివృద్ధికి ప్రణాళికలు అవసరం. అందుకు కావలసిన వనరులను వివిధ రకాల ఋణాల ద్వారా సమకూరుస్తారు. పేదరిక నిర్మూలన, పేదరిక విషవలయాలచ్ఛేదన, సక్రమమైన విధంగా వనరుల పంపిణీ, అందరికీ సమానమైన అవకాశాలు కల్పించటం సామ్యవాద వ్యవస్థను స్థాపించటానికి ప్రణాళికలు అవసరమయ్యాయి. ఈ ప్రణాళికలకు పన్నుల ద్వారా వచ్చే వనరులు సరిపోవు. కాబట్టి అదనంగా ప్రభుత్వాలు ఋణ సేకరణ చేయడం సర్వసాధారణం.

## 8.4 ప్రభుత్వ ఋణ ప్రభావాలు

ఋణ సమీకరణ ఏ మార్గాల ద్వారా ఏ ఉద్దేశాలకు ఎలాంటి షరతులతో ఎంత పరిమాణాన్ని ఏ వడ్డీరేట్లతో, ఎలాంటి ఆర్థిక పరిస్థితిలో సమీకరిస్తారో వాటిని బట్టి ఋణ ప్రభావాలు వేరువేరుగా ఉంటాయి.

### 8.4.1 సేకరణ మార్గాలను బట్టి ప్రభావం

ప్రభుత్వాలు దేశీయ, విదేశీయ వనరులను ఋణం ద్వారా పొందుతాయి. దేశంలోని వ్యక్తులు, సంస్థలు, బ్యాంకులు మొదలయిన వారి నుంచి ఋణాన్ని తీసుకొన్నప్పుడు ప్రైవేట్ రంగం నుంచి

వనరులు ప్రభుత్వ రంగానికి బదిలీ అయినట్లు మాత్రమే చెప్పవచ్చు. వ్యక్తుల వినియోగం సంస్థల వ్యయాలు తగ్గి ప్రభుత్వ వ్యయం పెరుగుతుంది. నిలవగా ఉన్న ప్రైవేట్ పొదుపులను సేకరించి ఆర్థికవ్యవస్థలో ఉత్పత్తి, ఆదాయం, ఉద్యోగితలను పెంచడానికి సహకరిస్తాయి. ప్రభుత్వం ఈ ఋణాన్ని ద్రవ్యోల్బణాన్ని తగ్గించడానికి కూడా సాధనంగా వాడవచ్చు.

### 8.4.2 ఋణ సేకరణ ఉద్దేశాన్ని బట్టి ప్రభావం

ఋణ సేకరణ ఉద్దేశాన్ని బట్టి కూడా ఋణ ప్రభావం ఉంటుంది. ఋణం ద్వారా సమీకరించిన నిధులు అనుత్పాదక కార్యకలాపాలకు ఉపయోగించినట్లయితే అది ఆర్థిక వ్యవస్థపై అనవసర భారంగా మారుతుంది. వడ్డీ భారం ఎక్కువయితే ప్రభుత్వం అదనంగా ఋణాలను తీసుకొని పన్నులు విధించాల్సి వస్తుంది. ఋణం ద్వారా సేకరించిన నిధులను లాభదాయకంగా ఉత్పత్తి పెంచే విధంగా వినియోగించినట్లయితే సామాజిక ఆదాయం పెరిగి ఋణ ప్రభావం ధనాత్మకంగా ఉపయోగకారిగా ఉంటుంది.

### 8.4.3 ఋణ పరిమాణం వడ్డీ, షరతులను బట్టి ప్రభావం

ప్రభుత్వం తీసుకొన్న ఋణం మొత్తాన్ని బట్టి ఋణ సేవలుంటుంది. ఋణ పరిమాణం పెరిగినాకొద్దీ మున్ముందు ప్రభుత్వం చెల్లించ వలసిన వడ్డీలు అసలు విపరీతంగా పెరిగే ప్రమాదముంది. తీసుకొన్న ఋణాలు ప్రైవేట్ రంగంకన్నా ఎక్కువ లాభాలు వచ్చేలాగ ఉపయోగించినట్లయితే ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి దోహదపడుతుంది. ఋణ పరిమాణం, షరతులు, వడ్డీరేట్లు మొదలగునవి గాక ఋణ చెల్లింపు కాలం, సేకరణ విధానం, సాధారణ ఆర్థికపరిస్థితుల పైన కూడా ఋణప్రభావం ఆధారపడి ఉంటుంది. పన్నుల ద్వారా ప్రభుత్వ వ్యయాన్ని పెంచినట్లైతే అది వినియోగాన్ని తగ్గిస్తుంది. ఋణాన్ని పెంచి, వ్యయాన్ని పెంచితే వినియోగం, ఆదాయం ఉత్పత్తి, ఉపాధి కూడా పెరిగే అవకాశాలు ఉన్నాయి.

ప్రభుత్వ ఋణం వల్ల ఆదాయ, వ్యయాల పెరుగుదల పరిమాణాలను గమనించవచ్చు. ఋణాన్ని సేకరించినప్పుడు ప్రజలు తమ బడ్జెట్‌ను సర్దుబాటు చేసుకొంటారు. పన్నులు విధించిన మేరకు తను వినియోగ కర్చు సమానంగా తగ్గక పోయిననూ, వారి కొంత వ్యయం తగ్గి, పొదుపు పెరిగి ప్రభుత్వ ఋణాలకు నిధులను సమకూరుస్తారు. ఋణం వల్ల పొందిన వనరులను ప్రభుత్వం వివిధ అంశాలపై వ్యయం చేయడంవల్ల, వివిధ వర్గాలవారి ఆదాయాలపై వేరువేరు ప్రభావాలను చూపుతాయి. పన్నుల ద్వారా వచ్చిన ఆదాయం సాధారణ వ్యయాలు చేసి ఋణ వనరులు వివిధ ప్రాజెక్టులపై ఖర్చుచేయడం పరిపాటి. ఉత్పాదక కార్యకలాపాలపై ఖర్చు చేయటం వల్ల ఋణాన్ని తిరిగి చెల్లించే అవకాశం సులభమౌతుంది.

### 8.4.4 వివిధ ఆర్థికాంశాలపై ఋణ ప్రభావం

ఋణ ప్రభావం వినియోగం, ఉత్పత్తి, పంపిణీ, ప్రైవేట్ రంగాలపై ఏ విధంగా ఉంటుందో పరిశీలిద్దాం.

#### 8.4.4.1 వినియోగం పై ప్రభావం

ప్రజలు ప్రభుత్వ బాండ్లు, సెక్యూరిటీలు కొనుగోలు చేయడానికి వారిగత పొదుపులు, ప్రస్తుత ఆదాయంలో ఇంకా ఎక్కువ పొదుపు ఉపయోగిస్తారు. ఈ మేరకు ప్రస్తుత వినియోగ వ్యయం కొంత తగ్గే అవకాశముంది. చిన్న తరహా పొదుపులు తపాలా కార్యాలయంలోని తక్కువ ఆదాయంగల ప్రజల నుంచి సంక్రమిస్తాయి. పూర్వపు పొదుపును ఉపయోగించినప్పుడు ప్రస్తుత వ్యయాలపై ప్రభావం చూపదు. బ్యాంకులలో డిపాజిట్లు ఉపసంహరించి ప్రభుత్వ ఋణం సమకూర్చినప్పుడు, బ్యాంకులు కూడా ప్రభావానికి గురి అవుతాయి. అందువల్ల ప్రైవేట్ వ్యాపారం పెట్టుబడులు ప్రభావితమవుతాయి.

#### 8.4.4.2 . ఉత్పత్తి ప్రభావం

ప్రజలు ప్రభుత్వ ఋణ సమీకరణ కోసం వాటాలు, డిబెంచర్లు కొన్నట్లైతే ప్రైవేట్ పరిశ్రమలు కొంత నష్టపోతాయి. ఒకవేళ ప్రభుత్వ ఋణం కూడా పరిశ్రమలు నెలకొల్పడానికి ఖర్చు చేస్తే నష్టం తగ్గవచ్చు. ప్రజలు తమ పూర్వపు పొదుపులు, దాచిన వనరుల ద్వారా ప్రభుత్వ ఋణం పత్రాలు కొనుగోలు చేస్తే ప్రైవేటు పెట్టుబడులు సన్నగిల్లవు. బ్యాంకుల పరపతి సృష్టికరణ విధానం సరళీకృతం చేసి ప్రైవేట్ పెట్టుబడులు నష్టపడకుండా సరిపెట్టవచ్చు. ప్రభుత్వమే నేరుగా బ్యాంకుల నుంచి ఋణాల్ని సేకరిస్తే ప్రైవేట్ రంగంపై ఏలాంటి ప్రభావం ఉండదు. కాబట్టి ఉత్పత్తి కూడా ప్రభావానికి లోనుకాదు. ప్రభుత్వం ప్రస్తుతం తీసుకొన్న ఋణాలు కొంత కాలానికి పన్నులు వసూలు చేసి తిరిగి చెల్లిస్తే ప్రజల వినియోగంపై ప్రభావం చూపుతుంది. ఋణ సేకరణ ద్వారా ప్రభుత్వ పెట్టుబడులు పెరిగి, ఉత్పత్తి కూడా అధికమైనప్పుడు, అదనపు పన్నులు విధిస్తే చెడు ప్రభావం పడదు. ఎందుకంటే ప్రజల ఆదాయాలు పెరిగి పన్నులు చెల్లించే స్తోమత కూడా అధికమవుతుంది.

#### 8.4.4.3 పంపిణీపై ప్రభావం

ప్రభుత్వ ఋణాలకు వనరుల నిచ్చేవారు సాధారణంగా ధనిక వర్గాలవారు. ఋణాన్ని తిరిగి చెల్లించే సమయంలో అన్ని వర్గాల ప్రజలు పన్నులు కట్టాలి. అంటే ఋణ భారం పేద ప్రజలపై పడి, తక్కువ ఆదాయ వర్గాల వారికి ప్రతికూలంగా ధనిక వర్గాలవారికి అనుకూలంగా ఏర్పడి అసమానతలు పెరిగే అవకాశముంది. ఒకవేళ ఋణ సేకరణ పత్రాలు కొనుగోలు చేసేవారు పన్నులు చెల్లించేవారు ఒకే వర్గం వారైతే, ప్రభావం ఏమీ ఉండదు. కాని ఇట్లా సాధారణంగా జరగదు. ఒకవేళ ఋణ నిధులు బీద వర్గాల వారి సంక్షేమం, అభివృద్ధికోసం, వినియోగిస్తే ఆదాయ పంపిణీ అసమానతలు తగ్గవచ్చు. ఈ ఋణ ప్రభావం చేత ధరలు పెరిగినట్లైతే నికర ప్రభావం శూన్యమవుతుంది.

#### 8.4.4.4 ప్రైవేట్ రంగంపై ప్రభావం

ప్రభుత్వ ఋణం ప్రజల పొదుపుల ద్వారా సేకరిస్తే వారి వినియోగం తగ్గదు, ప్రైవేట్ రంగం ఉత్పత్తి ప్రభావం పడదు. అంతేగాక ప్రజల వినియోగం పెరిగి ప్రైవేట్ రంగం ఉత్పత్తులకు గిరాకీ ఏర్పడి తిరిగి పెట్టుబడులు అధికమవుతాయి. పన్నులు వసూలు చేసి ప్రభుత్వం, ఖర్చుచేస్తే వినియోగం తగ్గి ప్రైవేట్ రంగ ఉత్పత్తి వినియోగం తగ్గి తద్వారా పెట్టుబడులు తగ్గే ప్రమాదం ఉంది. ఋణ నిధులను ఉపయోగించి భారీ పరిశ్రమలు బహూళార్థస సాధక పథకాలు, రోడ్ల నిర్మాణం మొదలయిన వాటిపై వ్యయం చేసినప్పుడు ప్రైవేట్ రంగ వస్తుసేవలకు గిరాకీ పెరుగుతుంది. పెట్టుబడులు ఇతోధి



BRAOU

కంగా అధికమవుతాయి. ఫలితంగా ప్రభుత్వ ఋణాల ప్రభావం ప్రైవేట్ రంగంపై అనుకూలంగానే ఉంటుందని చెప్పవచ్చు.

### 8.4.4.5 ఉత్పత్తి వ్యయాలపై ప్రభావం

ప్రభుత్వం ఋణ నిధులను ఉత్పత్తి సంబంధిత అవస్థాపనా పెట్టుబడులను పెంచడానికి కర్చు చేసినప్పుడు ప్రైవేట్ రంగానికి కావలసిన ఉత్పత్తి కారకాల ధరలు తగ్గుతాయి. విద్యుత్తు, రవాణ, పరిశోధన మొదలయిన వానిపై ప్రభుత్వేతర రంగాలు ఇతోధికంగా ప్రయోజనం పొందుతాయి. శ్రామికుల కొరత ఉన్నట్లయితే వేతనాలు పెరిగే అవకాశం మాత్రం ఉంది. అందువల్ల ప్రైవేట్ రంగంపై ప్రతికూలంగా ప్రభావం చూపుతుంది. వేతన పెరుగుదలకంటే సాధారణ డిమాండ్ అధికంగా ఉంటే ప్రతికూల ప్రభావం కూడా ఉండకపోవచ్చు. నిరుద్యోగులు అధికంగా ఉన్నట్లైతే వేతనాలు పెరగకుండానే ఉద్యోగిత పెరిగే అవకాశాలు ఉంటాయి. ప్రభుత్వం ఋణం ఉత్పాదకత పెంచే అంశాలపై వెచ్చించినట్లైతే ఉత్పత్తి వ్యయాలు తగ్గి ఉత్పత్తి, వినియోగం, ఉపాధి ఆదాయాలు పెరుగుతాయి.

### 8.4.4.6 పెట్టుబడులపై ప్రభావం

ఋణాన్ని బ్యాంకుల ద్వారా, కేంద్ర బ్యాంకు ద్వారా గ్రహించినట్లైతే ప్రభుత్వ వ్యయం ద్వారా తిరిగి ప్రజలు కొనుగోలు శక్తి పెరిగి వ్యయాలు, పొదుపు అధికమై పెట్టుబడులు ఇంకా పెరిగే అవకాశం ఉంటుంది. కానీ బ్యాంకుల నిల్వ నిధులు, వ్యక్తుల పొదుపులు ఋణ సేకరణకు ఉపయోగపడితే, ప్రైవేట్ రంగానికి లేదా ఇతర వ్యాపారస్తులకు అందుబాటులో ఉన్న నిధులు, తగ్గి, పెట్టుబడులు తగ్గుతాయి. కేంద్రబ్యాంకు, వాణిజ్య బ్యాంకులు వద్ద ఉన్న మిగులు నిధులు ఉపయోగించి ప్రభుత్వ ఋణ సేకరణ జరిగినట్లైతే దాని ప్రభావం పెట్టుబడి రంగంపై ప్రతికూలానికి బదులు/అనుకూలంగా ఏర్పడే అవకాశం ఉంది.

BRAOU

### 8.4.4.7 ఆర్థిక వ్యవస్థపై విదేశీ ఋణాల ప్రభావం

విదేశీ ఋణాలు అభివృద్ధి చెందుతున్న వ్యవస్థల సాంకేతిక పరిజ్ఞానాన్ని పెట్టుబడులను పెంచడానికి, పెట్టుబడి వస్తువుల దిగుమతి చేయడానికి ఉపయోగపడతాయి. విదేశీ ఋణం వల్ల తాత్కాలికంగా ఆదాయాన్ని, వ్యయాన్ని, పెట్టుబడులను పెంచుకోవచ్చు. దీర్ఘకాలంగా నిలుపుకొనే ప్రయత్నాలు చేపట్టాలి. విదేశీ వస్తువుల దిగుమతివల్ల ఉత్పత్తి, ఉత్పాదకత అధికమవుతాయి. విదేశీ ఋణం సద్వినియోగం చేసి ఉత్పత్తిని పెంచి ఆర్థికాభివృద్ధిని సాధించవచ్చు. విదేశీ ఋణం పెట్టుబడి స్తోమతను పెంచుతుంది. కాని ఈ ఋణాలు నిరుపయోగంగా అనుత్పాదకంగా వినియోగించినట్లైతే ఋణ సేవలు, ఋణ విముక్తి జాతికి భారంగా మారతాయి. ఋణం ఎక్కువగా ఉన్నప్పటికీ జాతీయాదాయం హెచ్చుస్థాయిలో ఉన్నట్లయితే, ఋణభారాన్ని గురించి అంతగా ఆందోళన చెందవలసిన అవసరం లేదు. ఋణ భారాన్ని తెలుసుకోవడానికి ఋణం జాతీయాదాయం నిష్పత్తిని లెక్కించడం చాలా ముఖ్యం.

ఋణ భారం = ఋణం మొత్తం / జాతీయాదాయం మొత్తం.

జాతీయాదాయం స్థిరంగా గానీ, తక్కువరేటులో పెరుగుతూ ఋణం రేటు ఎక్కువ పెరిగితే ఋణ భారం పెరిగినట్లు భావించాలి.

## 8.5 సారాంశం

ఆధునిక ప్రభుత్వాలు 'పోలీసురాజ్యం' (Police State) భావన నుంచి క్రమేణా సంక్షేమ రాజ్యాలుగా మారాయి. యుద్ధాలు, అత్యవసర పరిస్థితులే కాకుండా సాంఘిక, ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలకు ఆధునిక ప్రభుత్వాలు పెద్ద స్థాయిలో ఋణాలను సేకరిస్తున్నాయి. సాధారణ రాబడి మార్గాలు పెరుగుతున్న వ్యయాలకు సరిపోనందువల్ల ప్రభుత్వాలకు ఋణాలు అవసరం. ఋణ విధానం ద్వారా, ఋణ నిధుల సక్రమ వినియోగం ద్వారా ఆదాయాల; ఉత్పత్తి, ఉద్యోగితా స్థాయిలను గణనీయంగా ప్రభావితం చేస్తాయి. కాబట్టి ప్రభుత్వ ఋణ కలాపాలకు చాలా ప్రాముఖ్యం కలదు. ఋణాలను ప్రభుత్వం వివిధ మార్గాల్లో పద్ధతుల ద్వారా సేకరిస్తుందని చర్చించడం జరిగింది. ప్రభుత్వ ఋణాల పెరుగుదలకు ఉన్న కారణాలు చర్చించడం జరిగింది. ఋణాల ప్రభావం వివిధ అంశాలపై వివిధ వర్గాలపై ఏవిధంగా ఉంటుందో కూడా ఈ భాగమందు పరిశీలించాం.

## 8.6 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I. కింది ప్రశ్నకు 40 పంక్తులలో జవాబు రాయుండి.**

1. ప్రభుత్వ ఋణాలను నీవు ఏ ప్రాతిపదికల ఆధారంగా వర్గీకరిస్తావు? ప్రభుత్వ ఋణం కాలానుగతంగా ఎందుకు పెరిగింది?

**I. కింది వాటికి లఘుటీకలు రాయుండి.**

1. ప్రభుత్వ ఋణ భారం ఆవశ్యకత
2. ఋణాల వర్గీకరణ

BRAOU

## 8.7 పదకోశం

| | | |
|---|---|---|
| Concept | : | భావన |
| Public Debt | : | ప్రభుత్వ ఋణం, అప్పు |
| Funded Debt. | : | నిధీకృత ఋణాలు |
| Unfuded Debt | : | నిధీకృతం కాని ఋణాలు |
| Redeemable Debt | : | కాలపరిమితి కల ఋణం |
| Productive & Unproductive | : | ఉత్పాదక & అనుత్పాదక |
| Internal | : | దేశీయ /స్వదేశీ /ఆంతరంగిక |
| External Debt. | : | బాహ్య / బహిర్గత / విదేశీ ఋణం |
| Balanced Budget | : | సంతులిత / సమతౌల్యత / బడ్జెట్ |

| | |
|---|---|
| Infrastructural Investment | : అవస్థాపక పెట్టుబడి |
| Depression | : మాంద్యం |
| Deficit Budget | : లోటు బడ్జెట్ |
| Distribution / Allocation | : పంపిణీ / కేటాయింపు |
| Resource Mobilisation | : వనరుల సమీకరణ / సేకరణ |
| Voluntary | : స్వచ్ఛంద పూర్వక |
| Compulsory | : నిర్బంధ |
| Hostels | : వసతి గృహాలు |
| Transfer | : బదిలీ చేయుట |
| Projects | : పథకాలు |

## 8.7 సంప్రదింపు గ్రంథాలు


1. R. W. Honghton (ed) : **Public Finance Penguin, Harmondsworth, 1970**

2. K. K. Andley & KPM Sundaram : **Public Finance, Ratan Prakasham mandir, Agra, 1987**


BRAOU


రచయిత. డా. కె. వెంకటనారాయణ.

SIMs & PR by Dr. B.S. Rao

# భాగం-9 : ప్రభుత్వ ఋణభారం, ఋణవిముక్తి, ఋణ విమోచన పద్ధతులు

విషయక్రమం


9.0 లక్ష్యాలు

9.1 పరిచయం

9.2 ప్రభుత్వ ఋణ భారం

9.2.1 ప్రత్యక్ష, పరోక్ష, ద్రవ్య, వాస్తవిక భారాల భావనలు

9.2.2 అంతర్గత, బహిర్గత ఋణ భారాలు

9.2.2.1 పేదలనుంచి ధనికులకు నిధుల బదిలీ

9.2.2.2 యువకుల నుంచి వృద్ధులకు ఆదాయం బదిలీ

9.2.2.3 వడ్డీ చెల్లింపు - వాస్తవిక భారం

9.2.2.4 మూలధనం తొలగింపు

9.2.3 బహిర్గత ఋణ భారం

9.2.3.1 ఆర్థిక శ్రేయస్సు తగ్గుతుంది.

9.2.3.2 వనరుల తరలింపు

9.2.3.3 రాజకీయ వత్తిడి

9.2.3.4 అంతర్జాతీయ గౌరవం సన్నగిల్లుతుంది.

9.2.4 భవిష్యత్ తరాలపై భారం

9.2.5 ప్రభుత్వ ఋణం - తపాల మధ్య సమానత్వం

9.3 ప్రభుత్వ ఋణం - కోశ విధానాల ద్వారా ఋణ విముక్తి (1930-1940)

9.3.1 మూలధన కల్పన తగ్గింపు ద్వారా ఋణ భారం బదిలీ

9.3.2 తరాల ఆచ్ఛాదన ఋణ భారం బదిలీ

9.3.3 బాహ్య ఋణంతో ఋణ భారం బదిలీ

9.3.4 రాష్ట్ర, స్థానిక సంస్థల రుణాల సేకరణ - భారం

9.3.5 అభివృద్ధి విత్తం - ఋణ భారం బదిలీ

9.4 ప్రభుత్వ ఋణ విమోచన పద్ధతులు - విధానాలు

9.4.1 ఋణ విమోచన మార్గాలు

9.4.2 రిఫండింగ్ లేదా పునః నిధికూర్పు

9.4.3 మార్పు చేయడం

9.4.4 వాస్తవిక చెల్లింపు

9.4.4.1 ఋణ విమోచన నిధి

9.4.4.2 మిగులు రాబడులు

9.4.4.3 వాయిదా చెల్లింపులు/వార్షిక చెల్లింపులు

9.4.4.4 మూలధనపు పన్ను

9.4.4.5 బహిర్గత ఋణాల చెల్లింపు

9.5 ఋణవలయం (రుణఊబి) భావన - భారత ప్రభుత్వ ఋణం

9.5.1 బహిర్గత ఋణాలు - ఋణ వలయం లేదా ఊబి

9.5.2 బహిర్గత ఋణాల పరిమాణం

9.6 సారాంశం

9.7 నమూనా పరీక్షా ప్రశ్నలు

9.8 పదకోశం

9.9 సంప్రదింపు గ్రంథాలు

BRAOU

## 9.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివితే మీరు;

- వివిధ ప్రభుత్వ ఋణభార భావనలు, అంతర్గత, బహిర్గత ఋణ భారాలను భవిష్యత్ తరాలపై దాని భారం ఎలా పడుతుందో అర్థంచేసుకొంటారు
- ప్రభుత్వ ఋణానికి, కోశ విధానాలకు గల సంబంధమును తెలుసుకొంటారు.
- ఋణ భారపు ప్రభావాన్ని, దాని వివిధ విమోచన పద్ధతులు తెలుసుకొంటారు.

## 9.1 పరిచయం

గత భాగములో ప్రభుత్వ ఋణ సేకరణ, ప్రయోజన, ఋణ కాలపరిమితి ఉద్దేశ్యాల ఆధారంగా, ప్రభుత్వ ఋణాల, వర్గీకరణను గూర్చి మనం వివరంగా తెలుసుకొన్నాం. ఈ భాగమందు ఆర్థిక వ్యవస్థపై అంతర్గత, బహిర్గత ఋణ ప్రభావాలను, ఈ ఋణ భారం ప్రజలపై మోపుదుందా? దాన్ని తిరిగి చెల్లించే విమోచన పద్ధతులు వంటి అంశాలను ఇక్కడ మనం విపులంగా తెలుసుకొందాం.

## 9.2 ప్రభుత్వ ఋణ భారం

ప్రారంభంలో అర్థశాస్త్రవేత్తలు ప్రైవేట్ వ్యక్తుల వలెనే అప్పుల, ప్రభుత్వ అప్పులు కూడ చేస్తూ ఉంటాయని భావించారు. ప్రైవేట్ అప్పులు ఋణ గ్రహీతపై ఏ విధంగా భారం మోపుతాయో, ప్రభుత్వం తీసుకొన్న అప్పులు కూడా అట్లాగే ఉంటాయి. ప్రభుత్వ ఋణాలు చివరకు ప్రజలపై భారాన్ని మోపుతాయని భావించారు. పన్నులను చెల్లించే ప్రజలే అప్పు మొత్తం వడ్డీతో కలిపి భారం వహిస్తారు. వీరి ఈ భావానికి రెండు కారణాలున్నాయి. 1. ప్రభుత్వం ఆర్థికకార్యకలాపాలలో భాగం పంచుకోవటానికి ఈ విధంగా ఋణాలను తీసుకొంటుంది. 2. యుద్ధ అవసరాలకు, వినియోగ వ్యయానికి, ప్రభుత్వం ఋణాలను తీసుకొంటుంది. అయినప్పటికీ ఈ నాటి ప్రభుత్వాలు అనేక ప్రయోజనాలకు ఋణాలు సేకరిస్తున్నాయి. ఆర్థికాభివృద్ధి, ఉత్పాదక అవసరాలకు ఋణాలను తీసుకొంటున్నాయి.

ఉత్పాదక అవసరాలకు తీసుకొన్న ఋణాల వల్ల, ఆర్థిక వ్యవస్థపై ఎటువంటి భారం ఉండదు. ఈ విధమైన ఋణాల ద్వారా నిర్మించిన ఆస్తులు ప్రభుత్వానికి ఆదాయాన్నిస్తాయి. ఋణాలుగా తీసుకొన్న నిధుల సహాయంతో ఆర్థికాభివృద్ధి కార్యకలాపాలను చేపట్టడం వల్ల జాతీయ, ప్రభుత్వ ఆదాయాలు పెరుగుతాయి. ఈ ఆధాయాలనుంచి వడ్డీ, అసలు, మొత్తం తిరిగి చెల్లించవచ్చు. ఆ విధంగా గాక ఋణాలను అనుత్పాదక, ఆర్థికాభివృద్ధికి తోడ్పడని కలాపాలకు వినియోగించినట్లయితే వడ్డీ, అసలు మొత్తం తిరిగి చెల్లించడానికి అవసరమైన ద్రవ్యాన్ని పన్నుల ద్వారా సమీకరించవలసి వస్తుంది. ఇది ప్రజలపై భారాన్ని మోపుతుంది. కాబట్టి అనుత్పాదక ఋణాల విషయంలో భారమనే ప్రశ్న ఉదయిస్తుంది.

BRAOU

### 9.2.1 ప్రత్యక్ష, పరోక్ష, ద్రవ్య, వాస్తవిక భారాల భావనలు

ప్రభుత్వ ఋణభారం అనేక రూపాలలో ఉంటుంది. వడ్డీ, అసలు మొత్తాన్ని చెల్లించటానికి పన్నులు విధిస్తారు. దానినే "ప్రత్యక్ష ద్రవ్య భారం" అంటారు. ఈ విధమైన చెల్లింపుల కోసం ప్రజలు పన్నుల రూపంలో కొంత త్యాగం చేయవలసి ఉంటుంది. దీనినే "వాస్తవిక భారం" అంటారు. ఈ ప్రయోజనం కోసం విధించిన పన్నులు పొదుపు, పెట్టుబడులు, ఉత్పత్తులపై వ్యతిరేక ప్రభావాన్ని చూపుతాయి. ఈ ప్రభావాన్ని "పరోక్ష భారం" అంటారు.

ప్రస్తుత కాలంలో ప్రభుత్వ ఋణానికి సంబంధించి రెండు విషయాలు చర్చనీయాంశాలుగా ఉన్నాయి. మొదటిది, అంతర్గత, బహిర్గత ఋణాలు రెండూ ఆర్థిక వ్యవస్థపై భారాన్ని మోపుతాయి. లేదా బహిర్గత ఋణం మాత్రమే భారాన్ని మోపుతుందా? బహిర్గత ఋణాలపై చెల్లించే వడ్డీలు ఆర్థిక వ్యవస్థ వెలుపలకు చేరతాయి. కాబట్టి ఈ విధమైన ఋణం ఆర్థిక వ్యవస్థపై భారంగా ఉంటుంది. అంతర్గత ఋణాలపై చెల్లించే వడ్డీలు ఒక వర్గం నుంచి మరొక వర్గానికి మాత్రమే మారతాయి. కాబట్టి ఆర్థికవ్యవస్థపై భారముండదు. రెండవ చర్చనీయాంశమేమంటే ప్రభుత్వఋణ భారం ఒక తరం నుంచి వేరొక తరం వారికి సంక్రమిస్తుందా? ఇక్కడ కూడా ఋణభారం సంక్రమించదు అని ఎక్కువ మంది అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఈ రెండు రకాల ఋణ భారాలలో మొదటిగా అంతర్గత ఋణ భారమంటే ఏమిటో తెలుసుకొందాం.

### 9.2.2 అంతర్గత ఋణ భారం

దీని విషయంలో ఆర్థికవ్యవస్థపై ఎటువంటి ద్రవ్యభారం ఉండదు. కారణం, ప్రజలు తమకు తామే ఋణపడి ఉంటారు కాబట్టి ఋణాన్ని వడ్డీతో సహా చెల్లించినప్పుడు వనరులు, కొనుగోలుశక్తి ఒక వర్గం ప్రజలనుంచి మరొక వర్గానికి బదలీ అవుతాయి. అంతర్గత ఋణభారం జాతీయ ఆదాయాన్ని తగ్గించదు. కానీ ప్రభుత్వ వ్యయాన్ని పెంచడం ద్వారా జాతీయ ఆదాయాన్ని పెంచుతుంది. ప్రభుత్వం ఋణాన్ని సేకరించినప్పుడు ప్రజలనుంచి ద్రవ్యనిధులు ప్రభుత్వానికి తరలించడం జరుగుతుంది. ఈ మొత్తాలను ప్రజలకోసమే ప్రభుత్వం కర్చుచేస్తుంది. తిరిగి ప్రభుత్వం వడ్డీ, అసలు మొత్తాన్ని తీర్చటానికి పన్నులు విధించినప్పుడు ద్రవ్య నిధులు ఒక వర్గం నుంచి మరొక వర్గానికి మారతాయి. ఆ విధంగా అంతర్గత ప్రభుత్వఋణం ప్రత్యక్ష ద్రవ్య ప్రభావాన్ని ఆర్థిక వ్యవస్థపై కలిగించదు.

కానీ దీర్ఘ కాలంలో అనుత్పాదక కార్యకలాపాల కోసం ప్రభుత్వం చేసే అంతర్గత ఋణాలు ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తాయి. దీనిని వివరంగా తెలుసుకొందాం.

#### 9.2.2.1 పేదల నుంచి ధనికులకు నిధుల బదిలీ

ఆర్థికవ్యవస్థలో బదిలీచెల్లింపులున్నప్పటికీ పన్నుచెల్లింపుదారుల నుంచి ద్రవ్యబాండ్ యజమానులకు బదిలీ అవుతుంది. పన్నుచెల్లింపుదారులు, బాండుయజమానులు ఒకరే అయి ఉండవలసిన అవసరం లేదు. పరోక్ష పన్నులు చెల్లించే జనబాహుళ్యం పేదవారు, బాండ్ల యజమానులు ధనికులు ఈ విధంగా పేదవారి నుంచి ధనికులకు ఆదాయం బదిలీ జరిగి ఆర్థికఅసమానతలు పెరుగుతాయి. ఈ విధమైన బదిలీల ఆర్థికప్రభావం పెరిగే కొద్దీ, ఆదాయం - సంపదల పంపిణీలోని అసమానతలు పెరుగుతాయి. కాబట్టి కోశవిధానం సాంఘిక న్యాయం లక్ష్యాన్ని దెబ్బ తీస్తుంది.

#### 9.2.2.2 యువకుల నుంచి వృద్ధులకు ఆదాయం బదిలీ

సాధారణంగా ప్రభుత్వ బాండ్లు వృద్ధుల వద్ద ఉంటాయి. యువతరం వారు పన్నులు చెల్లిస్తారు. ఆ విధంగా యువకుల నుంచి ఆదాయం వృద్ధులకు బదలీ అవుతుంది. యువకుల పొదుపు చేసే శక్తి, పెట్టుబడి చేయగల స్తోమత, పని చేయాలనే కోరిక దెబ్బతింటాయి. దీనినే వాస్తవిక భారం అనికూడా అంటారు.

#### 9.2.2.3 వడ్డీ చెల్లింపు - వాస్తవిక భారం

అంతర్గత ఋణ పరిమాణం, సాంద్రత పెద్ద భారం కాదు. కానీ వడ్డీచెల్లింపు వాస్తవిక భారం. ఆర్థిక పరంగా పరిశీలించినప్పుడు ప్రభుత్వ ఋణాలపై వడ్డీని పన్నుల ద్వారా లభించిన ఆదాయం నుంచి చెల్లించటం, ఆర్థికవ్యవస్థకు భారంగా ఉంటుంది. ప్రతి ద్రవ్యోల్బణ కాలంలో ప్రజల ఆదాయాలు పడిపోతున్నప్పుడు, ఈ పరిస్థితి ఆర్థికవ్యవస్థకు ఎంతో భారంగా ఉండి, ప్రజలు అనేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతారు.

#### 9.2.2.4 మూలధనం తొలగింపు (Capital Displacement)

పాల్ సామ్యుల్ సన్ ప్రకారం పారిశ్రామిక సంస్థల నుంచి తీసుకొన్న భారీ ప్రభుత్వ ఋణాలు ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయి. ఇది జాతీయసంపద నుంచి మూలధన తొలగింపునకు

BRAOU

ధారితీస్తుంది. ఆర్థికవ్యవస్థను సమగ్రంగా పరిశీలిస్తే ప్రభుత్వఅంతర్గత ఋణాలపై చెల్లించే వడ్డీలు జాతీయఆదాయం నుంచి తీసి వేడబడవు, అంతర్గత బదిలీలు మాత్రమే జరుగుతాయి. ఈ ఉద్దేశంతో పరిశీలించినప్పుడు అంతర్గత ప్రభుత్వ ఋణ పరిమాణం పెరుగుదలను విమర్శించ వలసిన పనిలేదు. ఆర్థిక వ్యవస్థ దివాలా తీయదు. అంతర్గత ఋణాలను కొత్తగా పన్నులు విధించడం ద్వారా, కొత్తగా మార్కెట్లలో ఋణాలు సేకరించి లోటు బడ్జెట్ ద్రవ్యం ద్వారా తిరిగి చెల్లించడం సాధ్యమవుతుంది. కాబట్టి అంతర్గత ఋణాల వల్ల దేశాలు దివాలా తీయవు. అయినప్పటికీ అంతర్గత ఋణాల పరిమాణం పెరుగుతున్నప్పుడు ఆర్థిక వ్యవస్థపై వాస్తవిక భారం పెరుగుతుంది.

## 9.2.3. బహిర్గత ఋణ భారం

బహిర్గత ఋణాన్ని విదేశ ప్రభుత్వాలు, విదేశీ ప్రజలు అంతర్జాతీయ సంస్థల నుంచి తీసుకొంటారు. ఋణాన్ని ఇచ్చిన ఆర్థిక వ్యవస్థ శక్తి వర్తమానకాలంలో తగ్గుతుంది. ఆర్థిక వ్యవస్థ మొత్తానికి నిర్ణీత పరిమాణంలో వస్తు సేవలు లేకుండా చేస్తుంది. బయటి వారికి ఈ విధమైన చెల్లింపులు లేక పోయినట్లయితే ఆ వస్తుసేవలు దేశ ప్రజలకు అందుబాటులో ఉండేవి. కాబట్టి 'డాల్టన్' తెలియచేసిన విధంగా విదేశీ ఋణాన్ని విచక్షణా రహితంగా సృష్టించ కూడదు. విదేశీ మారక ద్రవ్యపు వనరులు అత్యవసర విదేశీ వస్తువులను కొనుగోలు చేయటానికి సరిపడేంతగా లేనప్పుడు, ఆర్థికాభివృద్ధి, ప్రయోజనాలకు, యుద్ధ సమయాలలో వనరులు అత్యవసరమైనప్పుడు, విదేశీ ఋణాల నుంచి తప్పించుకోలేం.

### 9.2.3.1 ఆర్థిక శ్రేయస్సు తగ్గుతుంది

బహిర్గత ఋణాలను విదేశీ మారక ద్రవ్య రూపంలోనే తిరిగి చెల్లించాలి. విదేశీ మారక ద్రవ్య నిధులు సరిపడునంతగా లేకుంటే ఆర్థిక వ్యవస్థ సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. ఋణాలను తిరిగి చెల్లించడానికి వినియోగాన్ని తగ్గించుకొని, అదనపు పన్నులను విధించడం ద్వారా వనరులను సమీకరించ వలసి వస్తుంది. ఇది దేశఆర్థిక శ్రేయస్సు తగ్గటానికి కారణమవుతుంది. అయినప్పటికీ బహిర్గత ఋణాలను ఉత్పాదక అవసరాలకు వినియోగించినప్పుడు వాటినుంచి ఆదాయం లభిస్తుంది. ప్రభుత్వం ఈ విధంగా లభించిన ఆదాయాల నుంచి ఋణాన్ని సులభంగా తిరిగి చెల్లించవచ్చు.

### 9.2.3.2 వనరుల తరలింపు

బహిర్గత ఋణాలపై వడ్డీలను విదేశీయులకు, విదేశ ప్రభుత్వాలకు, అంతర్జాతీయ సంస్థలకు చెల్లించాలి. వడ్డీల రూపంలో ఒక దేశంలోని వనరులు ఇతర దేశాలకు తరలిపోతాయి. ఇందువల్ల దేశీయ ప్రజలకు లభించే వస్తుసేవల పరిమాణం తగ్గుతుంది. ఈ విధమైన చెల్లింపులు చేయని పక్షంలో ఆ మేరకు ప్రజల జీవన ప్రమాణస్థాయి పెరుగుతుంది.

### 9.2.3.3 రాజకీయ ఒత్తిడి

బహిర్గత ఋణాల వల్ల వడ్డీ చెల్లింపు సమస్యతోపాటు రాజకీయఒత్తిడిని కూడా భరించవలసి ఉంటుంది. ఋణదాత దేశాలు ఋణగ్రస్త దేశాలపై ఒత్తిడి తీసుకొని రావటం ద్వారా జాతీయ, అంతర్జాతీయ విధానాలను తమ కనుకూలంగా మరల్చుకొంటాయి. ఉదాహరణకు, అంతర్జాతీయ ద్రవ్య

సంస్థ నుంచి ఋణాలను పొందటానికి భారతప్రభుత్వం తన పారిశ్రామిక, రాజకీయ విధానాలలో అనేక మార్పులు తీసుకొని రావలసి వచ్చింది. భవిష్యత్తులో ఒక దేశస్వాతంత్రానికి, శ్రేయస్సుకు ఇది భంగకరంగా మారవచ్చు.

### 9.2.3.4 అంతర్జాతీయ గౌరవం సన్నగిల్లుతుంది

భారీ మొత్తాలలో బహిర్గత ఋణాలున్న దేశం, ఆత్మగౌరవాన్ని, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కోల్పోవలసి ఉంటుంది. ఇతర దేశాలు ఆదేశ సార్వభౌమత్వాన్ని గౌరవించవు.

అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలు ఎక్కువ పరిమాణంలో యంత్రాలు, పనిముట్లు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకోటానికి, మూలధన కల్పన త్వరితంగా జరగటానికి విదేశీ ఋణాలను సేకరిస్తున్నాయి. వంటనూనెలకు ఆహార పదార్థాలు మొదలగునవి వినియోగ వస్తువుల కోసం తీసుకొనే బహిర్గత ఋణాలు ఆర్థికవ్యవస్థకు భారంగా మారతాయి. బహిర్గత ఋణాలను మూలధన ఆస్తుల నిర్మాణానికి ఉదా. పరిశ్రమల స్థాపన, పథకాల నిర్మాణం, వనరుల అభివృద్ధి కోసం ఉపయోగిస్తే జాతీయ ఆదాయం పెరుగుతుంది. పెరిగిన ఆదాయం నుంచి బహిర్గత ఋణాలపై వడ్డీ, అసలు మొత్తం చెల్లిస్తే ఆర్థిక వ్యవస్థ పై భారం ఉండదు.

అంతర్గత ఋణాలకన్న బహిర్గత ఋణాలు ఆర్థిక వ్యవస్థపై అధిక భారాన్ని కలగచేస్తాయి అన్న అభిప్రాయాన్ని జె. ఎమ్. బుచనన్ వెలిబుచ్చాడు. ఆయన అభిప్రాయంలో సాపేక్ష వడ్డీరేట్లు ఏది ఎక్కువ భారమైనదో నిర్ణయిస్తాయి. సాధారణంగా అంగీకరించిన ప్రభావమేమంటే బహిర్గత ఋణాలు జాతీయ వనరులను బయటకు తరలిస్తాయి. కానీ అంతర్గత ఋణాల విషయంలో ఆర్థిక వ్యవస్థలోనే వనరుల బదిలీ జరుగుతుంది. ఆర్థిక వ్యవస్థలోనే వనరుల బదిలీ జరుగుతుంది. కాబట్టి బహిర్గత ఋణాలు ఆర్థిక వ్యవస్థపై అధిక భారాన్ని చూపుతాయి.

BRAOU

## 9.2.4 భవిష్యత్ తరాలపై భారం

ప్రభుత్వ ఋణ భారం ప్రస్తుత తరం నుంచి భవిష్యత్తు తరాల వారికి మారుతుంది అనే సాధారణ నమ్మకం ఉంది. ప్రభుత్వ ప్రస్తుతం అప్పు చేస్తుంది. ఆ మేరకు ప్రస్తుతం పన్ను విధించడం జరగదు. అయినప్పటికీ వీరు ప్రభుత్వ వ్యయం నుంచి ప్రయోజనం పొందుతారు. వడ్డీ, అసలు తిరిగి చెల్లించటానికి భవిష్యత్తు తరాల వారి నుంచి ఆమేరకు పన్నులు వసూలు చేస్తారు. ఆ విధంగా ప్రభుత్వ ఋణం ప్రస్తుత వ్యయ భారాన్ని ప్రస్తుత తరం నుంచి భవిష్యత్తు తరాలవారికి బదిలీ చేస్తుంది. ఈ విధమైన భావం పూర్తిగా ఆమోదించ తగిందికాదు. యుద్ధానికి, ఆర్థికాభివృద్ధికి మరి ఏ ఇతర ప్రయోజనానికి అవసరమైన వనరుల నయినా పన్నులద్వారా కానీ, ఋణాల ద్వారా కానీ ప్రస్తుత తరం వారి త్యాగంతోనే తక్షణమే సమకూర్చాలి. ప్రస్తుత ఉపయోగం నుంచి ప్రభుత్వం నిర్ణయించిన ఉపయోగాలకు వనరులను తరలించటానికి పన్నులకు ప్రత్యామ్నాయ మార్గమే ఋణాల సేకరణ. ఈ విధమైన తరలింపు భవిష్యత్తు తరాలపై కూడా ప్రభావాన్ని చూపుతుంది. అదే విధంగా పన్నుల ప్రభావం కూడా భవిష్యత్తు తరాలపై ఉంటుంది. ప్రభుత్వ ఋణ భారం మొత్తంగా ప్రస్తుత తరం నుంచి భవిష్యత్తు తరాల వారికి బదిలీ చేయలేం. కానీ జె. ఎమ్, బుచనన్ ప్రకారం ప్రభుత్వ ఋణభారం భవిష్యత్తు తరాలవారికి బదిలీ చేయడమవుతుంది. బోవెన్, డేవిస్, డి. హెచ్. కూప్‌లు కూడా ఇదే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. వీరి ప్రకారం ప్రస్తుత తరం వారు తమ వినియోగాన్ని

తగ్గించుకొని ఆ మొత్తాన్ని ప్రభుత్వ బాండ్లలో పెట్టుబడి పెడతారు. ఈ తరంవారు తమ బాండ్లను తరవాత తరం వారికి విక్రయించడం ద్వారా తమ ఆదాయాన్ని పెంచుకొని వినియోగించుకొంటారు. ప్రభుత్వం ఈ ఋణాన్ని తిరిగి చెల్లించినప్పుడు, రెండో తరం వారు పన్నుల రూపంలో ఆ భారం వహించ వలసి ఉంటుంది. ఈ విధంగా మొదటి తరంవారు రెండో తరానికి, రెండో తరం వారు ఆ తరవాత తరానికి ఋణభారాన్ని బదిలీ చేస్తుంటారు. పరిమితమైన దృక్పథంలో మాత్రమే వీరి ఆలోచన సరియైంది. ప్రభుత్వం అనుత్పాదక అవసరాలకు ఋణాలను తీసుకొన్నప్పుడు మాత్రమే ఋణభారం బదిలీ అవుతుంది. ఉత్పాదక అవసరాలకు ఋణాలను సేకరించినప్పుడు పైవిధంగా జరగదు. ప్రభుత్వ ఋణం ప్రస్తుత పొదుపు, పెట్టుబడులను నిరుత్సాహ పరచటం ద్వారా భవిష్యత్తు తరాల వారిపై భారాన్ని మోపుతుంది.

### 9.2.5 ప్రభుత్వ ఋణం - తరాల మధ్య సమానత్వం

మనం ప్రభుత్వ ఋణం భవిష్యత్తు తరాలపై మోపే భారాన్ని గురించి పైన చర్చించాం. ఇంకా వివరంగా ఇప్పుడు ఈ అంశాన్ని గురించి పరిశీలిద్దాం. ప్రాథమిక ప్రశ్న ఏమంటే, ప్రభుత్వ ఋణ భారం భవిష్యత్తు తరాలపై ఉంటుందా? ఉంటే ఏవిధంగా, ఏ మేరకు ఉంటుంది?

## 9.3 ప్రభుత్వ ఋణం - కోశవిధానాల ద్వారా ఋణ విముక్తి 1930 - 1940

దశాబ్దాలలో లోటు బడ్జెట్ విధానాన్ని ఆచరిస్తూ ప్రభుత్వ ఋణాలను పెంచుతున్నప్పుడు భవిష్యత్తు తరాలపై భారం ఏ మేరకు పెంచుతున్నప్పుడు భవిష్యత్తు తరాలపై భారం ఏ మేరకు ఉంటుందన్న విషయం చర్చనీయాంశంగా ఉండేది. లోటు బడ్జెట్ విధానాన్ని వ్యతిరేకించే అర్థశాస్త్రవేత్తల ఉద్దేశంలో, చివరకు మొత్తం ప్రభుత్వ వ్యయాలను పన్ను చెల్లింపుదారులే భరించవలసి ఉంటుంది. ప్రభుత్వ ఋణాలు పన్నుల చెల్లింపును తాత్కాలికంగా మాత్రమే వాయిదా వేస్తాయి. ఆ విధంగా ప్రభుత్వ వ్యయ భారాన్ని వాయిదావేసి ప్రభుత్వ ఋణ రూపంలో భవిష్యత్తు తరాల వారి మెడలకు "ఉచ్చు" బిగించడం జరుగుతుంది. ఈ భావన తప్ప దేశ చెల్లింపుల వ్యవస్థలో భాగంగానే ప్రభుత్వ ఋణం ఉంటుంది. నిర్ణీతకాలవ్యవధిలో ప్రభుత్వం ఋణాన్ని తిరిగి చెల్లిస్తుంది, కాబట్టి వడ్డీ చెల్లింపు మాత్రమే ఆర్థిక వ్యవస్థకు భారంగా ఉండి అదనపు పన్ను విధించవలసి వస్తుంది.

ఈ భావాన్ని వ్యతిరేకించే వారి ఉద్దేశంలో వడ్డీ చెల్లింపులు భవిష్యత్తు తరాలపై ఎటువంటి భారం మోపదు. కారణమేమంటే భవిష్యత్తు తరాల వారు పన్ను చెల్లింపు దారులు మాత్రమేగాకుండా వడ్డీ పొందేవారు కూడా లాభనష్టాలు సమానంగా ఉంటే, ఎటువంటి భారం ఉండదు. ఒకరి నుంచి మరొకరికి బదిలీ మాత్రమే జరుగుతుంది, మనకు మనమే ఋణపడి ఉంటాం. కాబట్టి అంతర్గత ఋణం ఎటువంటి భారాన్ని కలిగించదు. పైన పేర్కొన్న వాదన తార్కికంగా ఉన్నప్పటికీ, ఇది పన్నుల విధానంలోని సంఘృష్ట ప్రభావాలను ఉపేక్షిస్తుంది. ప్రభుత్వఋణ - స్థూల జాతీయోత్పత్తి నిష్పత్తి పెరిగే కొద్దీ, పన్నుల రాబడి స్థూల జాతీయోత్పత్తి నిష్పత్తి (Tax GDP Ratio) పెరుగుతుంది. ఇది ప్రోత్సాహకరంగా లేని పన్నుల విధానానికి దారి తీస్తుంది. యుద్ధ అవసరాలకు సేకరించిన ఋణాలు తిరిగి చెల్లించేటప్పుడు ఈ పరిస్థితిని ఎదుర్కోవలసి వస్తుంది. స్థూల జాతీయోత్పత్తిలోని పెరుగుదల రేటుకన్న ప్రభుత్వ ఋణ పెరుగుదల రేటు తక్కువగా ఉన్నంత వరకు ఎటువంటి భారం ఉండదు.

### 9.3.1 మూలధన కల్పన తగ్గింపు ద్వారా ఋణభారం బదిలీ

భవిష్యత్తు తరాల వారికి సంక్రమించే మూలధన సముదాయం ఆర్థికాభివృద్ధిపై చూపే ప్రభావాలు కూడా ముఖ్యాంశాలు, సంప్రదాయ అర్థశాస్త్రవేత్తల ప్రకారం పూర్తి ఉద్యోగితా స్థాయిలో పొదుపు పరిమాణం పెట్టుబడులకు సమానంగా ఉంటుంది. ఇటువంటి స్థితిలో పన్నులు ప్రైవేట్ వినియోగాన్ని తగ్గిస్తాయి. ఋణాలు పెట్టుబడులను తగ్గిస్తాయి. ప్రభుత్వ వ్యయం కోసం పన్నులకు బదులుగా ఋణాలను ప్రత్యామ్నాయం చేస్తే ఆర్థికాభివృద్ధిరేటు తగ్గుతుంది. భవిష్యత్తు తరాలవారి మూలధన సంచయనం శక్తి తగ్గి అల్ప ఆదాయాలకు దారి తీస్తుంది. ప్రైవేట్ ఉపయోగాల నుంచి వనరులను ప్రభుత్వ వ్యయానికి మళ్ళించి నప్పటికీ, ఋణభారం బదిలీ జరుగుతుంది. మొదటి తరం వారు తమ వినియోగాన్ని తగ్గించుకొని, తాము చేసే మూలధన పరిమాణాన్ని తగ్గించుకొని ప్రభుత్వానికి వనరులను బదిలీ చేసినా, భవిష్యత్తు తరాల వారిపై భారం మోపబడుతుంది. కాబట్టి ప్రభుత్వ తరాల వారికి భారంగా మారుతుంది.

### 9.3.2 తరాల ఆచ్ఛాదన ఋణ భారం బదిలీ

మూలధన కల్పన తగ్గటం ద్వారానే ఋణభారం తరాల మధ్య బదిలీ అవుతుంది. ఉదాహరణకు 1వ తరం జీవిత కాలం 1 నుంచి 50 సంవత్సరాలు అనుకొందాం. 2వ తరం జీవిత కాలం 25 నుంచి 75 సంవత్సరాలు. ఆర్థిక వ్యవస్థలో ఏవిధమైన పెట్టుబడి లేదనుకొందాం. ఇప్పుడు 1వ తరం 25 సంవత్సరాలలో, 50 సంవత్సరాలు ఉపయోగపడే పథకానికి రూ. 2000 కోట్లు పన్నుల రూపంలో భరించవలసి వచ్చింది. తమ వినియోగాన్ని ఆ మేరకు తగ్గించుకొని 1వ తరం ఈ పెట్టుబడి చేయవచ్చు. కానీ 50 సంవత్సరంలో 2 వ తరం వారి నుంచి రూ 1000 కోట్లు పన్నుల రూపంలో వసూలు చేసి 1వ తరం వారికి చెల్లించే అవకాశముంది. ఈ విధంగా ప్రైవేట్ వినియోగం 2వ తరం నుంచి 1వ తరం వారికి మారుతుంది. 1వ తరం ప్రారంభంలో 2వ తరం వారి భారాన్ని వహించిందని భావించనప్పటికీ, తరవాత కాలంలో బదిలీ చేసింది. ఈ యంత్రాంగం పనిచేయటానికి ప్రభుత్వం 1వ తరం వారికి బాండ్లు జారీచేసి, వాటిని తిరిగి చెల్లించడానికి 2వ తరం వారిపై పన్నులు విధిస్తుంది.

B.RAJU

### 9.3.3 బాహ్య ఋణంతో ఋణభారం బదిలీ

ఇంతవరకు మనం అంతర్గత ఋణాల భారాన్ని పరిశీలించాం. ప్రస్తుతం బయట నుంచి సేకరించిన ఋణాలు ద్వారా ఋణ భారం బదిలీ చేయడం అనేక విధాలుగా ఉంటుంది. భేదమేమంటే 1వ తరం వారికి ప్రస్తుతం తమ వ్యయాన్ని తగ్గించుకోవలసిన అవసరం లేదనుకొందాం. ప్రైవేటు రంగంలో వినియోగం మూలధన కల్పన యథాతథంగానే ఉంటాయి. కారణమేమంటే ప్రభుత్వవ్యయానికి అవసరమైన అదనపు వనరులను విదేశాల నుంచి సంపాదించడం జరిగింది. ఈ విధంగా తీసుకొన్న ఋణంపై 2వ తరం వడ్డీ చెల్లించవలసి ఉంటుంది. కానీ అంతర్గతంగా మూలధన సంపద పరిమాణం మాత్రం తగ్గుతుంది. అంతర్గత ఋణ దాతలకు బదులు విదేశీ ఋణదాతలకు వడ్డీచెల్లించటానికి పన్నుల భారం వహించవలసి ఉంటుంది. ఈ విధమైన విదేశ ఋణభారం 2వ తరంవారికి మూలధన సంపద నుంచి లభించే ఆదాయాన్ని ప్రతిస్థాపన చేస్తుంది.

పన్నులను (1) దేశీయ ఋణాలను (2) విదేశీ ఋణాల (3) వనరులను పోలిస్తే మొదటిది వినియోగాన్ని తగ్గిస్తుంది. ప్రైవేట్ మూలధన సంచయనాన్ని తగ్గిస్తుంది. ప్రస్తుత తరం వారిపై

భారాన్ని మోపుతుంది. రెండో, మూడో, అంశాలు భవిష్యత్తు తరాలపై భారాన్ని పెంచుతాయి. 2, 3 అంశాలు ఒకే విధమైన ప్రభావాన్ని చూపిస్తాయి. కనుక వాటికి చెల్లించవలసిన వడ్డీరేట్లను పరిశీలనలోకి తీసుకొని ఋణాన్ని సేకరించాలి.

### 9.3.4 రాష్ట్ర, స్థానిక సంస్థల ఋణాల సేకరణ - భారం

రాష్ట్ర, స్థానిక సంస్థలు పెట్టుబడి వ్యయం కోసం చేసే ఋణాల విషయంలో తరాల మధ్య సమానత్వం సమస్య తీవ్రమైనదిగా ఉంటుంది. ఒక పట్టణంలో ఉదా. విజయవాడలో, ఒక విద్యా సంస్థను నిర్మిద్దామనుకొందాం. ఈ విద్యా సంస్థ సేవలు దాదాపు 30 సంవత్సరాల వరకు విస్తరించి ఉంటాయని భావిద్దాం. విద్యా సంస్థపై చేసే భారీ వ్యయాన్ని ఒక్క సారిగా విజయవాడ కార్పోరేషను మొత్తం పెట్టుబడి వ్యయాన్ని పెంచుతుంది. ఒక్కసారిగా పట్టణ ప్రజలపై పన్ను విధించి వనరులను సమీకరించడం సాధ్యపడదు. పన్ను చెల్లింపు దారులు ఏదో ఒక రూపంలో స్థిరమైన పన్నులను కోరుకొంటారు. కానీ అంచెలో పన్నులను పెంచటాన్ని అంగీకరించరు. అంతేకాక మొత్తం భారాన్ని పన్ను చెల్లించేవారిపై విధించడం కూడా న్యాయ సమ్మతం కాదు. విద్యాసంస్థ నుంచి లభించే ప్రయోజనం 30 సంవత్సరాల వరకు విస్తరించి ఉండటంవల్ల వ్యయ భారాన్ని తరవాతి తరాలవారికి కూడా విస్తరింపచేయాలి. దీనికోసం ప్రారంభ వ్యయాన్ని బహిరంగ మార్కెట్లలో సేకరించాలి. ప్రస్తుతం, తరవాత లభించే ప్రయోజనాల ఆధారంగా ప్రతి సంవత్సరం తరవాత కాలంలో పన్ను విధించి ఆ ఋణాలను తిరిగి చెల్లించాలి. మూలధన ఆస్తుల జీవిత కాలం ఆధారంగా ఒక పట్టణంలో మూలధన ఆస్తుల నిర్మాణం కోసం ఋణాలు సేకరించి, తిరిగి చెల్లించే విధానమే, "ఋణభారం తరాల మధ్య సమానత్వానికి" ఒక ఉదాహరణగా చెప్పవచ్చు.

### 9.3.5 అభివృద్ధి విత్తం - ఋణభారం బదిలీ

BRAOU

ప్రభుత్వ పెట్టుబడి వ్యయాన్ని కేటాయించడం ద్వారా ఋణభారం బదిలీ చేసే యంత్రాంగాన్ని ఆర్థికాభివృద్ధి పథకాలకు వర్తింపచేయలేం. కారణమేమంటే అటువంటి పథకాల ప్రధాన ధ్యేయం ప్రభుత్వ లేదా ప్రైవేట్ రంగాలలో మూలధన కల్పనను పెంచటమే. ఋణాల ద్వారా ప్రభుత్వం మూలధన కల్పన జరిపినపుడు ఈ లక్ష్యం నెరవేరదు. ప్రజా సంక్షేమం లేదా సేవల కోసం చేపట్టే పథకాలకు అవసరమయిన ద్రవ్య వనరులను; ప్రయోజనాల ఆధారంగా ప్రతి ఒక్క తరంవారు తమ ప్రయోజనా వాటాకు సమానంగా సమకూర్చాలి. ఈ సూత్రానికి లోబడి భవిష్యత్తు తరాలకు కూడా ప్రయోజనాలను విస్తరింప చేసినందువల్ల ప్రభుత్వపెట్టుబడి వ్యయాలకు తీసుకొన్న ఋణభారాన్ని తరాల మధ్య బదలీ చేయటాన్ని, తరాలమధ్య సమానత్వం అంటారు.

## 9.4 ప్రభుత్వ ఋణ విమోచన పద్ధతులు - విధానాలు

ఋణ విమోచనం అంటే ఒక నష్టాన్ని తిరిగి చెల్లించటం. అన్ని రకాల ప్రభుత్వ ఋణాలను పారిశ్రామిక రంగంలో చేసిన స్వయం ఆధారిత శాశ్వత పెట్టుబడులను మినహాయించి, సకాలంలో తిరిగి చెల్లించాలి. ప్రభుత్వ ఋణంపై నియంత్రణ కోసం సకాలంలో పూర్తి చెల్లింపునకు ఋణాలను సేకరించేటప్పుడే చెల్లింపు విధానం నిర్ణయించటం జరుగుతుంది.

ఋణ విమోచనం ప్రభుతవం దివాలా తీయకుండా రక్షిస్తుంది, అనవసర వ్యయాన్ని తగ్గిస్తుంది. ప్రభుత్వాన్ని నిర్వహించే నాయకులలో ఋణ విమోచనం, ధైర్యాన్ని, ఆత్మస్థైయిరాన్ని కలిగిస్తుంది. భవిష్యత్తులో ఋణాలు సేకరించటం ప్రభుత్వానికి తేలికగా ఉంటుంది. ఋణ విమోచనం, ఋణ నిర్వహణ కయ్యే వ్యయాన్ని తగ్గిస్తుంది. ప్రభుత్వ ఋణాలను తిరిగి చెల్లించేటప్పుడు వనరులు ప్రైవేట్ రంగానకి పెట్టుబడులుగా తరలిపోతాయి. కాబట్టి ప్రైవేట్ పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది.

### 9.4.1 ఋణ విమోచన మార్గాలు

ఋణాన్ని ఎగవేయటం (Repudriation) ప్రభుత్వం ఋణాన్ని చెల్లించటానికి నిరాకరించవచ్చు. 1861-65 కాలంలో అమెరికాలోని రాష్ట్రాలు ఇంగ్లీషు ప్రజలకు చెల్లించవలసిన ఋణాలను చెల్లించటానికి వ్యతిరేకించారు. 1917లో సోవియట్ ప్రభుత్వం జార్ ప్రభువులు చేసిన ఋణాన్ని తిరిగి చెల్లించటానికి సిద్ధ పడలేదు. అంతర్గత ఋణాన్ని ఎగవేయటం వల్ల బ్యాంకులకు, ప్రజలకు, ప్రభుత్వంపై నమ్మకం దెబ్బ తింటుంది. భవిష్యత్తులో కొత్తగా ఋణాలను సేకరించటం చాలా కష్టతరమవుతుంది. ఇది విచక్షణాత్మకమైంది, ఇంకా అసమతూకమైంది. కారణమేమంటే, ప్రభుత్వ సెక్యూరిటీలు, బాండ్లు కొనుగోలు చేసిన వారి పైననే ప్రభావం చూపిస్తుంది. బహిర్గత ఋణాలను ఎగవేయటం వల్ల అనేక సమస్యలను, కష్టాలను ఒకదేశం ఎదుర్కొనవలసి వస్తుంది. విదేశాలు ఆర్థిక నిర్బంధం, సైనిక చర్యలు చేపట్టి ఋణాలను వసూలు చేసుకోవటానికి ప్రయత్నిస్తాయి. ఇంతేగాక ఋణాలు ఎగవేయటం వల్ల ఆదేశం నీతి, నిజాయితీలను కోల్పోతుంది.

### 9.4.2 రిఫండింగ్ (Refunding) లేదా పునః నిధికూర్పు

ప్రస్తుత ఋణ చెల్లింపుల కోసం ప్రభుత్వం బాండ్ల అమ్మకం చేస్తే, ఆ ఋణాన్ని నిధిగా మార్చటం జరిగిందని అంటారు. కాలపరిమితి పూర్తి అయిన బాండ్ల స్థానంలో, నూతన బాండ్లు ప్రతిస్థాపన చేసే ప్రక్రియను రిఫండింగ్ అంటారు. ప్రస్తుత వడ్డీరేట్లు తక్కువగా ఉన్నప్పుడు, బకాయి ఉన్న మొత్తం ఋణాలను, పక్వతను (Maturity) తిరిగి ఏర్పాటు చేసుకోదలచి నపుడు, కొన్ని సమయాలలో సక్వత సమయానికి ముందుగా చెల్లింపు విడుదల చేయవచ్చు. పక్వత చెందిన ఋణాలను చెల్లించడానికి రిఫండింగ్ విధానాన్ని ప్రభుత్వం ఆచరిస్తుంది. సాధారణంగా ప్రస్తుత ప్రభుత్వ వ్యయం కోసం చేసిన స్వల్పకాలిక ఋణాలను తీర్చటానికి ప్రజలకు దీర్ఘకాలిక బాండ్లను అమ్మకం చేసి కొత్తగా నిధులను సంపాదించుకోవడం, పెంపొందించుకోవడం జరుగుతుంది.

ఈ విధానంలోని ప్రధాన సమస్య ఏమనగా, ప్రభుత్వం, ఋణ విమోచన కర్తవ్యాన్ని వాయిదా వేయటానికి ప్రేరిపిత (Tempt) మవుతుంది. కాబట్టి భవిష్యత్తులో మొత్తం ఋణ భారం నిరంతరం పెరుగుతూ ఉంటుంది.

### 9.4.3 మార్పు చేయడం (Conversion)

పాత ఋణాలను కొత్త ఋణాలుగా మార్పిడి చేయటాన్ని ప్రభుత్వ ఋణమార్పు అంటారు. ఈ విధానంలో వాస్తవంగా ఋణాన్ని చెల్లించడం జరగదు. కానీ ఋణ స్వరూపాన్ని మార్చడం జరుగుతుంది. సాధారణంగా ఇది ఎక్కువ వడ్డీరేటు ఋణాలనుంచి తక్కువ వడ్డీరేటు ఋణాలకు

BRAOU

ప్రభుత్వఋణాన్ని మార్చే ప్రక్రియ. ప్రభుత్వం వడ్డీరేటు ఎక్కువగా ఉన్నప్పుడు ఋణాన్ని తీసుకొని ఉండవచ్చు. వడ్డీరేటు తక్కువగా ఉన్నప్పుడు తీసుకొని ఉండవచ్చు. వడ్డీరేటు తక్కువగా ఉన్నప్పుడు పాత ఋణాలను కొత్త ఋణాల రూపంలోకి మార్చుకోవచ్చు. ఇందువల్ల ఋణ భారం ప్రభుత్వానికి తగ్గుతుంది. అంతే కాకుండా ప్రభుత్వ ఋణాలపై వడ్డీ రేట్లు తక్కువగా ఉంటే ఆదాయ పంపిణీలో అసమానత్వం తక్కువగా ఉంటుంది.

'డాల్టన్' అభిప్రాయంలో ఋణ మార్పు ఋణ భారాన్ని వాస్తవంగా తగ్గించదు. కారణం, వడ్డీరేట్లు తగ్గటం వల్ల ప్రభుత్వ బాండ్లుకన్నా వారి పన్ను చెల్లించే సామర్థ్యం కూడా తగ్గుతుంది. కాబట్టి ప్రభుత్వ ఆదాయం కూడా తగ్గుతుంది, ఫలితంగా ప్రభుత్వఋణ చెల్లింపు సామర్థ్యం కూడా తగ్గుతుంది. అయినప్పటికీ తిరిగి నిధులను పోగుచేసే (refunding) ఋణాలను, మార్పుచేయడాన్ని రెండింటినీ పర్యాయ పదాలుగా ఉపయోగిస్తున్నారు.

## 9.4.4 వాస్తవిక చెల్లింపు

పైన పేర్కొన్న మూడు పద్ధతులు నిజంగా ఋణాల తిరిగి చెల్లింపులు కావు. ప్రభుత్వ ఋణాన్ని తిరిగి చెల్లించటానికి కింది చర్యలు తీసుకోవచ్చు. ఋణాన్ని నెమ్మదిగా చెల్లించాలా? త్వరితంగా చెల్లించాలా అన్న ప్రశ్న ఏర్పడుతుంది. ఇది అప్పు తీసుకొంటున్న ఆర్థిక వ్యవస్థ సంపద, ఆదాయాలపై ఆధారపడి ఉంటుంది. ముఖ్యంగా బహిర్గత ఋణాల విషయంలో ఈ అంశానికి ప్రాముఖ్యముంది. సంపద ఎక్కువగా ఉండి, ప్రభుత్వ ఋణం తక్కువగా ఉంటే త్వరితంగా చెల్లించవచ్చు.

### 9.4.4.1 ఋణ విమోచన నిధి (amortisational fund)

క్రమ పద్ధతిలో ఋణాన్ని నిర్ణయించిన కాలంలో చెల్లించటానికి ఈ పద్ధతిని సూచించడమైంది. ప్రతి సంవత్సరం నిర్ణీత ఆదాయాన్ని మిగిలివున్న ఋణాల చెల్లింపుకోసం డిపాజిట్ చేయటం జరుగుతుంది. ఈ నిధిని సెక్యూరిటీలు, పక్వమైన (Mature) బాండ్ల కొనుగోలు చేయటానికి, పక్వమైన ఋణాలు చెల్లించటానికి ఉపయోగిస్తారు. వెనకట, ఋణాల పరిపూర్ణ కాలం వరకు ఋణ విమోచన నిధులను ప్రోగుచేసేవారు. కానీ ప్రస్తుతం నిధులు లభ్యంకాగానే త్వరితంగా ఋణాన్ని చెల్లిస్తున్నారు.

డాల్టన్ ఉద్దేశంలో ఋణవిమోచన నిధిని ప్రస్తుత ఆదాయాల నుంచి ఏర్పాటు చేయాలి, ఋణాల నుంచి చేయకూడదు. కొత్తగా ఋణాలను తీసుకొని ఏర్పాటు చేసిన ఋణ విమోచన నిధి వాస్తవానికి విమోచన నిధి కాదు. వాస్తవానికి ఆచరణలో ఒక సంవత్సరం నుంచి మరొక సంవత్సరానికి ఋణ విమోచన నిధిని ప్రోగుచేయడం జరగదు. ప్రతి సంవత్సరం ఋణంలోని కొంతభాగాన్ని చెల్లించడానికి నిధులను కేటాయించటం జరుగుతుంది. సక్రమంగా నిర్వహించే ఋణ విమోచన నిధులు ఋణ విముక్తికి సాధారణ మార్గం, కానీ ఋణ విమోచన ప్రక్రియ నిదానమైంది. ఇందువల్ల ప్రభుత్వాలు ఈ నిధులను అత్యవసర ఇతర ప్రయోజనాలకు తరలించే ప్రమాదముంది.

### 9.4.4.2 మిగులు రాబడులు

పక్వం కాలం నాటికి ఋణాన్ని చెల్లించడానికి నిధులను ఏర్పాటు చేయటానికి బదులుగా, మిగులు బడ్జెట్ విధానాన్ని ప్రతి సంవత్సరం పాటించవచ్చు. కానీ ఈ కాలంలో ప్రభుత్వవ్యయం ఇతోధికంగా పెరగటం వల్ల మిగులు బడ్జెట్ ప్రవేశ పెట్టడం అనేది అరుదైన విషయం. అంతేకాగ ప్రతి ద్రవ్యోల్బణ

కాలంలో మిగులు బడ్జెట్ ప్రవేశపెట్టడం అవాంఛనీయం, కాబట్టి ప్రతిద్రవ్యోల్బణ కాలంలో మిగులు బడ్జెట్ ప్రవేశ పెట్టలేం. అటువంటి పరిస్థితిలో ప్రభుత్వం ఋణాలను చెల్లించలేదు.

**9.4.4.3 వాయిదా చెల్లింపులు / వార్షిక చెల్లింపులు**

ప్రభుత్వం టర్మినల్ ఆన్యుటీస్ ను జారీ చేయవచ్చు. వరస క్రమాన్ని అనుసరించి ప్రతి సంవత్సరం కొన్ని పక్వమవుతాయి. కాబట్టి ప్రతి సంవత్సరం ఋణాలను చెల్లించ వలసి ఉంటుంది. ఫలితంగా ప్రతి సంవత్సరం చెల్లించవలసిన వడ్డీ కూడా తగ్గుతుంది. ఆ విధంగా ఋణాలను వాయిదా పద్ధతిలో చెల్లించవచ్చు. ఈ విధానంలో ప్రతి సంవత్సరం ఋణభారం తగ్గుతుంది, పక్వ కాలానికి ఋణం తీరుతుంది.

**9.4.4.4 మూలధనపు పన్ను (Capital Levy)**

ఆస్తులు, సంపదకై అధికరేటుతో పన్ను విధించటాన్ని లెవీ అంటారు. నిర్ణీత స్థాయికి మించి విలువగల మూలధన ఆస్తులపై ఒకేసారి పన్ను విధిస్తారు. యుద్ధం తరవాత, అనుత్పాదక యుద్ధ వ్యయం కోసం చేసిన స్వల్పకాలిక ఋణాలను తీర్చటానికి లెవీ విధిస్తారు. యుద్ధ సమయాలలో కొందరు అనూహ్యమైన లాభాలను పొందుతారు. కాబట్టి వారిపై ఈ విధమైన పన్నువిధించి ప్రభుత్వం ఋణ భారాన్ని తగ్గించుకోవచ్చు. యుద్ధ సమయాలలో పేదవారు, ధనవంతులుకన్నా ఎక్కువ ఇబ్బందులకు గురి అవుతారు. కాబట్టి సమానత్వ సూత్రం దృష్ట్యా ధనవంతులపై ఈ విధమైన పన్ను విధించవచ్చు. ధనవంతులనుంచి మిగులుగా వున్న కొనుగోలుశక్తిని హరించి వేస్తుంది, కాబట్టి ద్రవ్యోల్బణాన్ని తగ్గిస్తుంది. యుద్ధం తరవాత ద్రవ్యోల్బణ పరిస్థితులు ఏర్పడినచో ప్రభుత్వ సెక్యూరిటీలు, బాండ్లున్న వారు లాభం పొందుతారు. కాబట్టి ప్రభుత్వ ఋణాన్ని తిరిగి చెల్లించడానికి వీరిపై పన్ను విధించ వచ్చు. యుద్ధ సమయంలో ఏర్పడిన ఆదాయ సంపదల పంపిణీలోని అసమానతలను తగ్గించటానికి సహాయపడుతుంది. మూలధనపు పన్నుల ద్వారా ప్రభుత్వ ఋణాలను చెల్లించినప్పుడు అధిక పన్నుల భారం నుంచి సామాన్య ప్రజలు కొంత వరకు రక్షింపబడుతారు. యుద్ధ సమయాలలో తీసుకొన్న ఋణాలను వెంటనే చెల్లించలేకపోతే, తరవాత కాలంలో అధిక పన్నులు విధించవలసి వస్తుంది. ఇది ప్రజల పొదుపు, పెట్టుబడులు, పని చేయాలనే కోరికలపై ప్రభావాన్ని చూపుతుంది. సాధారణ సమయాలలో కూడా ప్రభుత్వ ఋణాలు చెల్లింపునకు మూలధన పన్ను విధించవచ్చునని డాల్టన్ తన అభిప్రాయాన్ని తెలిపాడు.

అయినప్పటికీ మూలధనపు పన్ను విధింపులో కొన్ని సమస్యలున్నాయి. యుద్ధ సమయాలలో కూడ బెట్టుకొన్న సంపద విలువను కచ్చితంగా అంచనా కట్టలేం. అందువల్ల అలాంటి సంపదపై మూలధన పన్ను విధించటం కష్టం. పారిశ్రామిక, వాణిజ్య రంగాలపై వ్యతిరేక ప్రభావముంటుంది. మూలధన పన్ను, పొదుపు చేయాలన్న కోర్కెను దెబ్బతీస్తుంది. కోశ విధాన నిర్ణయంలో ప్రభుత్వం ప్రజల సహకారాన్ని కోల్పోయే ప్రమాదముంది. అయినప్పటికీ ప్రభుత్వ ఋణాలను త్వరితంగా తిరిగి చెల్లించటానికి ఇది అనుసరించదగిన సమానత్వ పద్ధతి. శ్రీమతి హిక్స్ ప్రకారం మూలధన పన్ను ఒక పెద్ద శస్త్రచికిత్స వంటిది, రోగాన్ని నయం చేయవచ్చు లేదా రోగి చనిపోవచ్చు. ఈ పద్ధతి సాధారణ పన్నుల కన్న భిన్నమైన ప్రభావాన్ని ఆర్థికవ్యవస్థపై చూపుతుంది.

### 9.4.4.5 బహిర్గత రుణాల చెల్లింపు

విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించటం మాత్రమే బహిర్గత ఋణాలను తిరిగి చెల్లించడం సాధ్యమవుతుంది. ఎగుమతి మిగులును సృష్టించడం సాధ్యమవుతుంది. ఎగుమతి మిగులును సృష్టించడం ద్వారా ఇది సాధ్యం. ఎగుమతి ప్రాధాన్యత ఉన్న వస్తూత్పత్తి పరిశ్రమలలో బహిర్గత ఋణాలను పెట్టుబడిగా చేసినట్లయితే, ఋణాలను తేలికగా చెల్లించవచ్చు. కానీ బహిర్గతఋణాలను అనుత్పాదక అవసరాలకు వినియోగిస్తే దేశంలో వినియోగాన్ని తగ్గించుకొనడం ద్వారా ఎగుమతి మిగులు సాధ్యపడుతుంది. ప్రజలు ఋణభారాన్ని అధికంగా వహించవలసి ఉంటుంది.

## 9.5 ఋణ వలయం (ఋణ ఊబి) భావన - భారత ప్రభుత్వ ఋణం

ఆర్థికాభివృద్ధికి తోడ్పడని (Non-development) వ్యయం క్రమంగా పెరగటంవల్ల, భారతదేశంలో పన్నులు, పన్నులుకాని ఇతర ఆదాయాలు ప్రభుత్వవ్యయాన్ని పూరించలేక పోతున్నాయి. అందువల్ల ఆదాయపు ఖాతాలో ఏర్పడిన లోటును భర్తీ చేసుకోవటానికి ప్రభుత్వఋణాలను ఆశ్రయించవలసి వస్తుంది. బహిరంగ మార్కెట్ చర్యల ద్వారా చిన్న పొదుపు మొత్తాలు, యోగక్షేమనిధి (Provident Fund), విదేశాలనుంచి బహిర్గతఋణాల ద్వారా మూలధన ఆస్తుల నిర్మాణ వ్యయం కోసం వనరులను సంపాదించుకోవాలి. త్వరిత గతిన పారిశ్రామికాభివృద్ధిని సాధించటానికి అవసరమైన యంత్ర పరికరాలు, మూలధన వస్తు - సామగ్రి, సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకోడానికి బహిర్గతఋణాలు అవసరం. స్వాతంత్ర్యానికి పూర్వం 1856 సంవత్సరంలో సిపాయిల తిరుగుబాటు సమయంలో ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రభుత్వ ఋణం రూ. 595 లక్షలు. సిపాయిల తిరుగుబాటు కాలం నుంచి బ్రిటిషు వారికి అధికారం మార్పిడి జరిగే నాటికి ఈ మొత్తం రూ. 1000 లక్షలకు పెరిగింది. బ్రిటిషు వారి పరిపాలనా కాలంలో ఈ ఋణభారం ఇంకా పెరిగింది. ఉత్పాదక, అనుత్పాదక కలాపాలకు ప్రభుత్వ ఋణాన్ని బ్రిటిష్ వారి కాలంలో ఉపయోగించటం జరిగింది. బ్రిటిష్ ప్రభుత్వం సాగించిన యుద్ధాల కయిన వ్యయం (ఉదా. బర్మా, ఆఫ్ఘనిస్తాన్, చైనా దేశాలతో యుద్ధాలకయిన కర్చు,) భారతదేశంలో రైల్వేలు, నీటి పారుదల పథకాలకు అయిన వ్యయం కూడా ప్రభుత్వ ఋణంతో కలసి ఉంది. 1939 సంవత్సరం నాటి భారత ప్రభుత్వ మొత్తం ఋణపరిమాణం రూ. 1, 206 కోట్లు.

స్వాతంత్ర్యానంతరం ఆర్థికాభివృద్ధికి, పారిశ్రామికీకరణకు, పెరుగుతున్న ప్రభుత్వ బాధ్యతలు నిర్వహించటానికి అంతర్గత, బహిర్గతఋణాలను ప్రభుత్వం సేకరించింది. అంతర్గతంగా, బహిరంగ మార్కెట్ నుంచి, చిన్నపొదుపు మొత్తాలను యోగక్షేమనిధి ద్రవ్య సహాయ సంస్థల నుంచి కాలపరిమితి ఋణాలు, రిజర్వు బ్యాంకు నుంచి ఋణాలను సేకరించింది. బహిర్గతంగా, అంతర్జాతీయ సంస్థలు ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు, అంతర్ జాతీయ ద్రవ్యనిధి, అమెరికా, రష్యా, జపాను, జర్మనీ వంటి ఇతర దేశాలనుంచి ఋణాలను సమీకరించుకొన్నది.

దిగువ పట్టిక ఎంపిక చేసిన సంవత్సరాలలో భారత ప్రభుత్వ ఋణ పరిమాణాన్ని, కూర్పును తెలుపుతుంది.

పట్టిక 9.1 ప్రకారం ప్రభుత్వ ఋణం క్రమంగా పెరిగినట్లు తెలుస్తుంది. వివిధ చిన్న పొదుపు మొత్తాలు

పట్టిక 9.1. భారత ప్రభుత్వ ఋణ సేకరణ ఆధారాలు, ఋణ పరిమాణం

(రూ. కోట్లు)

| వివరాలు | 1983<br>1 | 1990<br>2 | 1992<br>3 |
|---|---|---|---|
| I. అంతర్గత ఋణాలు a నుంచి f | 46939 | 133193 | 170140 |
| a) మార్కెటు ఋణాలు | 22232 | 62520 | 78020 |
| b) ఇతర ఋణాలు | 429 | 1399 | 4207 |
| c ప్రత్యేక బేరర్ బాండ్లు | 94 | 964 | 276 |
| d) కోశ బిల్లులు | 17431 | 25184 | 12149 |
| e) ప్రత్యేక ఫ్లోటింగ్ ఋణాలు | 1673 | 6244 | 8405 |
| f) రిజర్వు బ్యాంకు ప్రత్యేక సెక్యూరిటీలు | 4210 | 36882 | 67047 |
| II. ) బహిర్గత ఋణాలు | 13682 | 28343 | 35501 |
| ఉప మొత్తం I + II | 60621 | 161536 | 205605 |
| III) ఇతర బాధ్యతలు | 24252 | 106657 | 147575 |
| సమగ్ర మొత్తం (I + II + III) | 84823 | 268193 | 353180 |

ఆధారం : India, 1992, Govt of India

యోగక్షేమనిధి, పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు జారీచేసిన సెక్యూరిటీలు, భారతయూనిట్ ట్రస్టు, జాతీయం చేసిన బ్యాంకుల నిధుల వాడకం, ప్రత్యేక పొదుపు పథకాల డిపాజిట్లను కూడా తిరిగి చెల్లించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ఈ మొత్తాలను కలుపుకొంటే ప్రభుత్వ ఋణ భారం 1983 సంవత్సరం నాటికి రూ. 84, 873 కోట్లు కాగా 1993 సంవత్సరానికి రూ. 3,53,180 కోట్లుకు పెరిగింది.

BRAOU

## 9.5.1 బహిర్గత ఋణాలు - ఋణవలయం లేదా ఊబి

ఒక దేశం ఋణాలపై వడ్డీని ఋణ పక్వమైన వాయిదా మొత్తాలను చెల్లించడానికి మళ్ళీ ఋణాలు సేకరించటాన్ని ఋణవలయంగా నిర్వహించవచ్చు. అంటే పాత ఋణాలపై వడ్డీ, ఋణ వాయిదాలను తీర్చటానికి కొత్త ఋణాలను తీసుకోవటం. ప్రస్తుతం భారతదేశం ఈ ఋణ వలయంతో చిక్కుకొన్నట్లు కన్పిస్తుంది. చిక్కుకొన్నట్లుగా కన్పిస్తుంది. విదేశీ ఋణాలలో దాదాపు 60 శాతం ప్రస్తుతమున్న బహిర్గత ఋణాలపై వడ్డీ చెల్లింపులకే సరిపడుతుంది. సంక్షిప్తంగా భారతదేశం అప్పులపై వడ్డీ చెల్లించడానికి బహిర్గత ఋణాలను తీసుకొంటున్నది.

## 9.5.2 బహిర్గత ఋణాల పరిమాణం

1992 - 93 ఆర్థిక పరిశీలన ప్రకారం స్వల్పకాలిక విదేశీ ఋణాలను, విదేశాలలో నివసించే భారతీయులు చేసిన డిపాజిట్లను కూడా కలుపుకొని వాస్తవిక దృష్టితో బహిర్గత ఋణాల పరిమాణాన్ని తెలియ చేసింది. పట్టిక 9.2 లో బహిర్గత ఋణాల పరిమాణాన్ని తెలుపుతుంది.

### పట్టిక 9.2. భారత బహిర్గత ఋణ భారం

| | బహిర్గత ఋణ పరిణాణం (రూ. కోట్లు బిలియన్లు) | | ఋణ చెల్లింపులు (రూ. క్కోటు బిలియన్లు) | | జీడీపీలో రుణభారం శాతంలో | ప్రస్తుత రాబడిలో ఋణ చెల్లింపులు శాతంలో |
|---|---|---|---|---|---|---|
| | 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 1980-81 | 19470 | 23.5 | 1116 | 1.41 | 13.7 | 9.3 |
| 1985-86 | 45961 | 37.4 | 3189 | 2.61 | 17.4 | 16.7 |
| 1990-91 | 163311 | 84.0 | N.A | 8.13 | 30.7 | 31.9 |
| 1992-93 | 280997 | 90.1 | N.A | 8.17 | 39.8 | 30.8 |

ఆధారం : భారత ప్రభుత్వ ఆర్థిక సర్వే 1993 - 94.

గమనిక : NA = Not Available

ఇకనామిక్ సర్వే ప్రకారం ఋణాల చెల్లింపులు అసలు + వడ్డీ 1990-91 సంవత్సరంలో $ 8.13 బిలియన్లు. 1992 - 93 సంవత్సరంలో ఈ మొత్తం $ 8.17 బిలియన్లు. ప్రస్తుత రాబడులలో (ఎగుమతులు + కన్పించనవి (Exports + invisibles) ఋణాల చెల్లింపు వాటా 1990 - 91 సంవత్సరంలో 32 శాతం, 1992 - 93 సంవత్సరాలు 30.8 శాతం 7వ ప్రణాళిక ప్రకారం స్థూల జాతీయోత్పత్తిలో ఋణాల చెల్లింపుల వాటా 20 శాతం మించి ఉండటం క్షేమం కాదు. స్థూల జాతీయోత్పత్తి ఋణాల చెల్లింపు (అసలు + వడ్డీ) ల అనుపాతం ఆధారంగా బహిర్గత ఋణాల భారం ప్రమాదస్థాయిని ఇప్పటికే దాటింది. విదేశీ రంగంలో భారతదేశ నిర్వహణను పరిశీలిస్తే ఋణాల చెల్లింపుల ఉత్పత్తి, ప్రస్తుత రాబడులలోటు / స్థూల జాతీయ ఉత్పత్తి విధానం, బహిర్గత ఋణాల భారం విమర్శకులు చెప్పినట్లుగా ఋణవలయం (Debt Trap) లో పడి ప్రమాద స్థితిని సమీపించింది.

B.R.A.O.U

1992-93 సంవత్సరపు ప్రపంచ బ్యాంకు వార్షిక నివేదికలో ప్రపంచ ఋణాల పట్టికలలో భారతదేశ ఋణ భార సమస్యను ప్రస్తావించడమైంది. ప్రపంచ బ్యాంకు ప్రకారం భారతదేశ ఋణ భారం మధ్యస్థంగా (moderate) కలదు. ఋణభారం తీవ్ర సమస్యగా మారే అవకాశాన్ని గురించి హెచ్చరించింది.

భారతదేశ ఋణభారం మధ్యస్థ స్థితినుంచి తీవ్రంగా మారటానికున్న కారణాలను పరిశీలిద్దాం. అంతర్జాతీయ మార్కెట్లలో భారతదేశ పరపతి దెబ్బతినలేదు, బహిర్గద ఋణాలను ఎగవేద్దామన్న ఆలోచన లేదు. అనేక అంశాలు ఈ స్థితికి దోహద పడ్డాయి. దాదాపు 90 శాతం ప్రభుత్వ ఋణాలు దీర్ఘకాలికమైనవి. భారతదేశం స్వల్పకాలిక ఋణాలను, దీర్ఘకాలిక ఋణాలుగా మార్చుకొనే ప్రక్రియను కొనసాగించింది. ఇందువల్ల వార్షిక వాయిదాల పరిమాణం అల్పంగా ఉంది. మరొక విషయమేమంటే 33 శాతం మేరకు బహిర్గత ఋణాలకు రాయితీ స్వభావం ఉంది. ఇప్పటికీ చాలా ఋణాలపై రాయితీలున్నాయి. ఇది భారతదేశానికి అనుకూలమైనది.

పైన తెలిపిన ప్రయోజనాలు ఇష్టం వచ్చిన రీతిలో అంతర్జాతీయ మార్కెట్లలో ఋణాలను తీసుకోవటానికి ప్రోత్సహించాయి. వాణిజ్య పరంగా తీసుకొన్న ఋణాలు ప్రవాసం భారతీయుల (NRI) డిపాజిట్లపై అధిక వడ్డీరేట్లను చెల్లించవలసి వచ్చింది. ఆధునికీకరణ పేరుతో, ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని సంపాదించటానికి సరళీ కరణ, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో విలీనీకరణ భావాలతో దిగుమతులను ఇంకా సరళీకృతం చేసిన ఆర్థికవ్యవస్థ ముందు, వెనకల తేడాలో ఋణవలయంలో చిక్కుకొనే ప్రమాదముంది. రాబోయే ప్రమాదాన్ని నివారించడానికి కొన్ని చర్యలు అవసరమవుతాయి. (a) దిగుమతులను అత్యవసర, అత్యవసరం కాని వాటిగా విభజించాలి. (b) దిగుమతుల ప్రత్యామ్నాయాల అభివృద్ధికి ప్రోత్సాహమివ్వాలి. (C) ఎగుమతులను పెంపొందించడానికి తీవ్ర కృషి చేయాలి.

అర్జునసెన్ గుప్తా అభిప్రాయంలో అంతర్జాతీయ ఋణాలను ఇంకా ఆమోదిస్తే ఋణ వలయంలో ఆర్థికవ్యవస్థ పడే ప్రమాదం ఉంది. ఉత్పాదక, అనుత్పాదక వ్యయాల మధ్య భేదం పాటించకుండా ఋణాలను సేకరిస్తే ఈ ప్రమాదం తప్పదు.

## 9.6 సారాంశం

ప్రభుత్వం తన సాధారణ అవసరాలకు, యుద్ధ సమయాలలో, శ్రేయస్సు - అభివృద్ధి కలాపాలకు పెద్ద మొత్తంలో నిధులు కావాలి. ప్రభుత్వఋణం ఒక ముఖ్య సాధనము. అయితే ప్రభుత్వ ఋణం వల్ల వివిధ రకాల ఫలితాలు ఏర్పడతాయి. ఋణభారాన్ని ఏ విధంగా లెక్కిస్తారు, ఎవరిపై అధిక, అల్ప భారం ఉంటుందో చర్చించాం. ఋణ విమోచనకున్న వివిధ పద్ధతులు కూడా వివరించాం. ఋణవలయ భావననూ, భారతరుణ పరిమాణం మితిమీరిగలదు అను విషయాలు కూడా చర్చించాం.

## 9.7 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I. కింది ప్రశ్నలకు ఒక్కొక్క దానికి 40 పంక్తులలో జవాబులు రాయండి.**

1. ఋణాలను వర్గీకరించి, వివిధ ఋణ భారాల భావనలను తెలిపి, ప్రస్తుత రాబోయే తరాలపై ఋణ భార ప్రభావాన్ని చర్చించండి.

2. ప్రభుత్వం తన ఋణాలను ఏవిధంగా తిరిగి చెల్లిస్తుంది? చెల్లించే పద్ధతులలో నీ ప్రకారం ఏది ఉత్తమ పద్ధతి?

## 9.8 పదకోశం

| | |
|---|---|
| Maturity | : పక్వత / పరిపూర్ణత |
| Debt Redemption | : ఋణ విమోచనం |
| Burden | : భారం |
| Present Generation | : ప్రస్తుత తరం |
| Generation Overlap | : తరాల అచ్ఛాదన |
| Mechanism | : యంత్రాంగం |

BRAOU

| | | |
|---|---|---|
| Repudiation | : | ఎగవేత |
| Converstion | : | మార్పు చేయుట |
| Terminal Annuities | : | వార్షిక చెల్లింపులు |
| Capital Levy | : | మూలధన పన్ను |
| Debt Trap | : | ఋణ వలయం (ఊబి) |
| Non-Development | : | వృద్ధికి సంబంధించని |
| Moderate | : | మధ్యస్థంగా |
| Marketable | : | క్రమ విక్రయం చేయవీలుగల అప్పులు |
| Productive Burden | : | ప్రత్యక్ష ద్రవ్య భారం |
| Real Burden | : | వాస్తవిక భారం / త్యాగం |
| Inter Generations | : | అంతర్ తరాలు / తరాల మధ్య |
| Transfer | : | బదిలీ |
| Treasury Bills | : | కోశ బిల్లులు |
| Substitution | : | ప్రతిస్థాపన |
| Amortisational fund | : | ఋణ విమోచన నిధి |

BRAOU

## 9. 9 సంప్రదింపు రచనలు

1. R A Musgrave & P B Musgrave : **Public Finance : Theory and Practice**

2. B. P Tyagi : **Public Finance**

రచయిత. ఆచార్య. ఎస్. సుధాకర్‌రావు
SIMs & PR by Dr. B.S. Rao

# భాగం-10 : భారతదేశ ప్రభుత్వ ఋణ ధోరణులు ఋణభారం

విషయక్రమం


10.0 లక్ష్యాలు

10.1 పరిచయం

10.2 కేంద్ర ప్రభుత్వ ఋణం

10.3 1951 కు పూర్వం ఉన్న భారత ప్రభుత్వ ఋణం

10.4 1951 కు తరవాత కేంద్ర ప్రభుత్వ ఋణం

10.4.1 కేంద్ర ప్రభుత్వ ఋణ స్వరూపం

10.4.1.1 బాహ్య ఋణం

10.4.1.2 అంతర్గత ఋణం

10.4.2.3 ఇతర ఋణాలు

10.4.2.3.1 చిన్నపొదుపు మొత్తాలు

10.4.2.3.2 యోగక్షేమ నిధులు

10.4.2.3.3 ఇతర అకౌంట్లు

10.4.2.3.4 నిల్వలు, డిపాజిట్లు

10.4.2 కేంద్ర ప్రభుత్వ ఋణ వృద్ధి

10.4.2.1 బహిర్గత ఋణం

10.4.2.2 అంతర్గత ఋణం

10.4.2.3 ఇతర ఋణాలు

10.4.3 కేంద్ర ప్రభుత్వ ఋణ వృద్ధికి కారణాలు

10.4.3.1 బహిర్గత ఋణాలు

10.4.3.2 అంతర్గత ఋణాలు

10.4.3.3 ఇతర ఋణాలు

10.4.4 నిష్పాక్షిక విమర్శ


BRAOU

10.5 కేంద్ర ప్రభుత్వ ఋణ స్వీయత్వ సరళి

10.5.1 బహిర్గత ఋణం

10.5.2 అంతర్గత ఋణం

10.5.3 ఇతర ఋణాలు

10.6 కేంద్ర ప్రభుత్వ ఋణ భారం.

10.6.1 బహిర్గత ఋణం

10.6.2 అంతర్గత ఋణం

10.6.2.1 వనరులను ఉత్పాదకంగా వినియోగించడం

10.6.2.2 ఆదాయ, సంపద అసమానతలపై ప్రభావం

10.6.2.3 ద్రవ్యోల్బణ సంబంధిత ప్రభావం

10.6.2.4 బడ్జెట్ సంబంధమైన వ్యూహాత్మక నిర్వహణ

10.7 రాష్ట్ర ప్రభుత్వాల ఋణాలు

10.7.1 పాత ఋణ వర్గీకరణ

ఋణం దీర్ఘకాలిక ఋణం

స్వల్పకాలిక ఋణం

10.7.2 కొత్త వర్గీకరణ

10.7.2.1 అంతర్గత ఋణం

10.7.2.2 కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకొనే ఋణం అడ్వాన్సులు.

10.7.2.3 యోగ క్షేమ నిధులు

10.8 రాష్ట్ర ప్రభుత్వాల ఋణాల వృద్ధి, కూర్పు, స్వీయత్వసరళి, భారం

10.8.1 రాష్ట్రాల ఋణవృద్ధి

10.8.2 కూర్పు, స్వీయత్వసరళి

10.8.3 ఋణ భారం

10.9 కేంద్రానికి ఋణపడి ఉండడం

10.10 సారాంశం

10.11 నమూనా పరీక్షా ప్రశ్నలు

10.12 పదకోశం

BRAOU

10.13 సంప్రదింపు గ్రంథాలు

## 10.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివితే మీరు;

- స్వాతంత్ర్యానికి పూర్వం, తరువాత వున్న కేంద్ర ప్రభుత్వ ఋణ స్వభావాన్ని దాని వృద్ధిని గల కారణాలను తెలుసుకొంటారు.
- భారత ప్రభుత్వం చేసే ఋణాల ప్రభావం, భారం ఏమేరకుంటుందో తెలుసుకొంటారు.
- రాష్ట్ర ప్రభుత్వాల ఋణగ్రస్తత ఏమేరకుంటుందో పరిశీలిస్తారు.

## 10.1 పరిచయం

గత భాగములో ప్రభుత్వ ఋణ భారం, ఋణ విమోచన పద్ధతులు, ఋణవలయ భావనను గూర్చి మనం తెలుసుకొన్నాం. ఈ భాగంలో భారతదేశమందు స్వాతంత్ర్యానికి పూర్వం, తర్వాత ప్రభుత్వఋణ లక్షణం. దాని స్వభావాన్ని మనం పరిశీలిద్దాం. కేంద్రప్రభుత్వం నిర్వహించే వివిధ కార్యక్రమాల అమలుకై ప్రభుత్వ ఋణ వృద్ధికి గల వివిధ కారణాలను, ఋణాభారాన్ని, కేంద్రప్రభుత్వ ఋణగ్రస్తతను గూర్చి విపులంగా మనం చర్చించవలెను. కావున కేంద్ర ప్రభుత్వాల ఋణాల స్థూల భాగాలను పరిశీలించి వాటికి సంబంధించిన అంశాలను క్లుప్తంగా చర్చించాం.

## 10.2 కేంద్ర ప్రభుత్వ ఋణం

కేంద్ర ప్రభుత్వ ఋణాలను అంతర్గత, బాహ్య ఋణాలుగా రెండు భాగాలలో విభజించవచ్చు. భారతదేశానికి వెలుపల నుంచి పొందే ఋణాలను బాహ్య ఋణాలు అంటారు. ఈ ఋణాలు విదేశీ మారక ద్రవ్యం లేదా భారతదేశ కరెన్సీ రూపాలలో పొందవచ్చు. ఈ ఋణాలు వడ్డీరేటుతో కలిపి ఇతర నియమ నిబంధనలకు లోబడి ఉంటాయి. వాస్తవానికి, ఈ ఋణాలలోని కొంత భాగాన్ని భారత పౌరులు కూడా పొంది ఉండవచ్చు. కానీ ఈ సంభావ్యతను పరిగణలోకి తీసుకోవలసిన అవసరం లేదు. అదే విధంగా అంతర్గత ఋణాలు దేశీయంగా భారతదేశంలో నివశిస్తున్న ప్రజలనుండి, సంస్థల నుంచి, సేకరించడమవుతుంది. వీటిని రూపాయలలో చెల్లించవచ్చు. ఇక్కడ కూడా, ఈ ఋణాలలోని కొంత భాగాన్ని విదేశీయులు పొందే అవకాశముంది. కానీ, ప్రధానంగా దీని వాస్తవిక ప్రభావం చాలా తక్కువగా ఉంటుంది. కాబట్టి, ఈ సంభావ్యతను పరిగణలోకి తీసుకోవలసిన అవసరం లేదు.

భారత రాజ్యాంగంలోని 292 వ అధికరణ కింద, అప్పుడప్పుడు పార్లమెంటు నిర్దేశించిన పరిమితులలో భారతదేశ సంఘటిత నిధి (Consolidated Fund of India) పూచీపై, భారత ప్రభుత్వం ఋణాన్ని తీసుకోవచ్చు. వాస్తవానికి, ఇంతవరకు, అలాంటి చట్టబద్ధమైన పరిమితిని విధించడం జరగలేదు. ప్రధానంగా, ప్రభుత్వం తనకు తానుగా విత్త సంబంధమైన క్రమశిక్షణను పాటించదని; కాబట్టి పరిమితులను విధించాలని అంటున్నారు. అంచనా సంఘం (Estimates Committee), ప్రజా సంబంధమైన అకౌంట్ల సంఘం (Public accounts Committee) నివేదికలలో ప్రత్యేకంగా ఈ పరిమితికి సంబంధించిన అంశాన్ని లేవనెత్తడం జరిగింది. ప్రజా సంబంధమైన అకౌంట్ల సంఘం కొన్ని

BRAOU

నివేదికలలో కేంద్రప్రభుత్వం తీసుకొనే ఋణాలపై పరిమితిని విధించాలని గుణయుక్తమైన సలహా ఇవ్వడం జరిగింది. చక్రవర్తి సంఘం, భారతదేశ నియంత్రణ తనిఖీ అధికారి (Comptroller & Auditor General of India) తన 1989 వ నివేదికలో కూడా ఈ సలహా ఇచ్చాడు. ఏప్రిల్ 1992 లో భారత రిజర్వు బ్యాంకు గవర్నర్ కూడా, ప్రభుత్వం భారత రిజర్వు బ్యాంకు నుంచి తీసుకొనే ఋణాలపై పరిమితి విధించాలని సిఫారసు చేశాడు. కానీ, కేంద్ర ప్రభుత్వ విత్త మంత్రిత్వ శాఖ ఈ పరిమితికి వ్యతిరేకతను కనబరిచినట్లు అర్థమవుతుంది. అంతేకాగ, ఈ అంశం అవతలివైపు వారిని (ప్రభుత్వాన్ని) కూడా గుర్తుంచుకోవాలి. మార్కెట్ పరిస్థితులు, బడ్జెట్ సంబంధిత ఫలితాలకు సంబంధించి ప్రభుత్వాధికారులు అనిశ్చిత స్థితిని ఎదుర్కొంటారు. కాబట్టి, చట్టబద్ధమైన పరిమితి ప్రభుత్వాధికారుల వ్యూహాత్మకతపై అనవసరంగా అదుపును ఉంచుతుంది. విదేశీ ఋణం అంతర్జాతీయ రాజకీయ వాతావరణంపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి, ఈ ఋణాల స్థితి ఎల్లప్పుడూ అస్థిరంగా ఉంటుంది. ఈ పరిస్థితులలో, బహుశః చర్చల ద్వారా పార్లమెంటు నేరుగా నియంత్రించడం చాలా అత్యుత్తమంగా ఉంటుంది. ఈ ప్రకారంగా, ప్రభుత్వ ఋణాలపై చట్టబద్ధమైన పరిమితిని విధించడం అంతగా ప్రయోజనకారి కాదని కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది.

## 10.3 1951 కు పూర్వం ఉన్న భారత ప్రభుత్వ ఋణం

ప్రారంభంలో, భారత ప్రభుత్వ ఋణం ఎక్కువగా రక్షణ వ్యయ ఫలితంగా ఏర్పడింది. 1857 లో తిరుగుబాటు సందర్భంగా ప్రభుత్వం 60 మిలియన్ల పౌండ్ల ఋణాన్ని సేకరించింది. ఇది, 1860 నాటికి 100 మిలియన్ల పౌండ్లు దాటి పోయింది. చాలాకాలం తరవాత ఆదాయాన్ని చేకూర్చే రైల్వే ఆస్తులు, నీటి పారుదల సౌకర్యాల లాంటి అభివృద్ధి పనులకోసం ఋణాన్ని తీసుకోవడం జరిగింది.

కోశ బిల్లుల సాధనాన్ని 1917 లో, మొదటి ప్రపంచయుద్ధ సమయంలో స్వల్పకాలిక విత్త అవసరాలను తీర్చుకోవడం కోసం ప్రవేశ పెట్టారు. రెండో ప్రపంచ యుద్ధానికి పూర్వం, ప్రభుత్వం విదేశాల నుంచి ఋణాన్ని తీసుకోవడానికి ఎక్కువగా ఇష్టపడేది. ఫలితంగా, 1914 లోని మొదటి ప్రపంచ యుద్ధ ఆరంభంలో ప్రభుత్వ విదేశీ ఋణం రు. 265 కోట్లు ఉండేది. అదే సమయంలో, ప్రభుత్వ అంతర్గత ఋణం రు. 200 కోట్లు ఉండింది. మార్చి 1939 నాటికి విదేశీ ఋణం రు. 490 కోట్లకు పెరిగింది. ప్రభుత్వం తన విదేశీ ఋణాన్ని రు. 710 కోట్లకు పెరిగింది. ప్రభుత్వం తన విదేశీ ఋణాన్ని, రెండో ప్రపంచ యుద్ధం సందర్భంగా ఏర్పడిన ఎగుమతుల మిగులు నుంచి చెల్లించింది. కాబట్టి 1939 మార్చి చివరకు రు. 490 కోట్లు ఉన్న ఋణం, 1946 మార్చి నాటికి రు. 37.69 కోట్లకు తగ్గింది. ఇంకొకవైపు, యుద్ధ సమయంలో వినియోగం, పెట్టుబడులపై ఆంక్షలు విధించడం వల్ల, విలువ పెట్టుబడుల నిధులు ప్రభుత్వం ఋణ రూపంలోకి బలవంతంగా బదిలీ చేయబడ్డాయి. ప్రభుత్వానికి ఋణాలు ఇవ్వడం కోసం, సంస్థాపరమైన పెట్టుబడి దారులపై ఒత్తిడులను చేయడం జరిగింది. ఫలితంగా, ప్రభుత్వ అంతర్గత ఋణం 1939 లో రు. 710 కోట్లనుంచి 1946 లో రు. 1936 కోట్లకు పెరిగింది.

## 10.4 1951 తరవాత కేంద్రప్రభుత్వ ఋణం

స్వాతంత్ర్యం తర్వాత, కేంద్ర ప్రభుత్వ రుణం అనేక కారణాల మూలంగా చాలా వేగంగా పెరిగింది. ఈ కారణాలు ; (a) ఆర్థికాభివృద్ధి కోసం, (b) మితిమీరిన ద్రవ్యత్వాన్ని తగ్గించి,

BRAOU

ద్రవ్యోల్బణ శక్తులను అణిచి వేయడం ; (c) రక్షణ వ్యయం. ప్రభుత్వ ఋణం పెరుగుదలకు, పెరుగుతున్న, నివారించదగిన అభివృద్ధేతర ప్రభుతవ వ్యయం చాలా కలవరం కలిగించే కారణం అని చెప్పవచ్చు. ఈ జబ్బును నిరోధించే అవసరం ఉందని ప్రభుత్వం అంగీకరించినా, ఆ విధంగా చేయలేక పోయింది. కాల క్రమేణ, ఋణ నిర్వహణ వ్యయం పెరిగినా కొద్దీ, ప్రభుత్వ బడ్జెట్ నుంచి ఎక్కువ మొత్తాన్ని వెచ్చించవలసి ఉంటుంది. ఫలితంగా, ఋణం ఇంకా ఎక్కువగా తీసుకొనే అవసరం ఏర్పడుతుంది.

ఏదైనప్పటికీ, సాధారణ ప్రజలు ప్రభుత్వానికి ఋణం ఇవ్వడానికి శ్రద్ధ చూపడం లేదు. చిన్న పొదుపు మొత్తాల వివిధ సాధనాల ద్వారా ప్రభుత్వం కుటుంబాల పొదుపులను ఋణం రూపంలో తీసుకొంటుంది. అదే విధంగా, చట్టబద్ధ ద్రవ్యత్వ నిష్పత్తి (S.L.R) సాధానాన్ని ఉపయోగించి ప్రభుత్వ సెక్యూరిటీలను కొనే విధంగా జీవిత భీమా సంస్థలను, బ్యాంకులను, ఇతర సంస్థలను బలవంతం చేయడం జరుగుతున్నది. ఫలితంగా, మార్కెట్ ఋణాలను ప్రధానంగా భారత రిజర్వుబ్యాంకు ఇముడ్చుకొంటున్నది. ఈ ఋణాలను, వాణిజ్య బ్యాంకులు, జీవిత భీమా సంస్థలు, ఇలాంటి ఇతర సంస్థలు కూడా ఇముడ్చుకొంటున్నాయి. కేంద్ర ప్రభుత్వ ఋణ స్వరూపాన్ని, ఎలా పెరుగుతూ వచ్చింది. దీనికి వివిధ కారణాలను పరిశీలిద్దాం.

## 10.4.1 కేంద్ర ప్రభుత్వ ఋణ స్వరూపం (Composition of Central Government Loans)

అధికారిక పరిభాషలో, కేంద్ర ప్రభుత్వ ఋణాన్ని రెండు రకాలుగరా విభజించడం జరిగింది. పబ్లిక్ ఋణం, ఇతర ఋణాలు. మొదటి రకంలో బాహిర్గతఋణం, అంతర్గత ఋణం రెండు ఉంటాయి.

### 10.4.1.1 బాహ్య ఋణం (External Debt.)

భారత దేశం అవతలి నుంచి పొందే ఋణాలను బహిర్గత ఋణాలంటారని ఇది వరకు తెలుసుకొన్నాం. మార్చి, 1951 లో కేంద్ర ప్రభుత్వ మొత్తం ఋణంలో, కేవలం 1.1 శాతం ఉన్న బాహిర్గతఋణం, మార్చి, 1994 నాటికి 10.6 శాతంకు పెరిగింది. కేంద్ర ప్రభుత్వ బాహిర్గత ఋణం, ప్రధానంగా, అధికారిక అభివృద్ధి సహాయం (Official Development Assistance) రూపంలో అందింది. అంతర్జాతీయ సంస్థలు, ప్రభుత్వాలు, ఇతర సహాయ సంస్థలు ఈ పద్దులో ఇమిడి ఉంటాయి, రాయితీలపై ఇవ్వడం జరిగింది. దీనిలోని కొంత భాగాన్ని మాత్రమే రూపాయలలో తీర్చవచ్చు. చాలా భాగం విదేశీ మారక ద్రవ్య రూపంలో తిరిగి చెల్లించాలి. అదే విధంగా, కేంద్ర ప్రభుత్వ ఋణంలోని స్వల్పభాగర మాత్రమే స్వల్పకాలిక ఋణం రూపంలో ఉంటుంది. ఇంకొక అంశం ఏమిటంటే, మధ్యకాలిక ఋణం ప్రధానంగా ఐ.ఎం.ఎఫ్. నుంచి పొందడం జరిగింది.

### 10.4.1.2 అంతర్గత ఋణం (Internal Debt)

ఈ రకం ఋణాన్ని దేశీయంగా పొందడం జరుగుతుందని ఇదివరకే తెలుసుకొన్నాం. మార్చి, 1951 లో కేంద్ర ప్రభుత్వ ఋణం మొత్తంలో, ఈ ఋణం 70.6 శాతం ఉండింది. కానీ, కాలక్రమేణా, ఇతర ఋణాల పరిమాణం వేగంగా పెరగడం వల్ల, ఈ ఋణం మార్చి, 1994 నాటికి, 46.9 శాతం కు తగ్గింది. అంతర్గత ఋణంలోని, మార్కెట్ ఋణాల పరిమాణం 1951 లో 50 శాతం నుంచి, మార్చి 1944 నాటికి 19.6 శాతం కు తగ్గింది. అదే సమయంలో, కోశ

BRAOU

బిల్లుల పరిమాణం, 1951 లో 12.5 శాతం నుంచి 1994 నాటికి 6.8 శాతం తగ్గింది. కోశ బిల్లులకు సంబంధించి రెండు ముఖ్యమైన వాస్తవాలను గుర్తుంచుకొందాం. మొదట, 91-రోజుల కోశ బిల్లులకు అదనంగా, 1988-89 లో 182 రోజుల కోశ బిల్లులను ప్రవేశపెట్టడం జరిగింది. ఇంకా, 1992 - 93 లో 364 రోజుల కోశ బిల్లులను ప్రవేశపెట్టడం జరిగింది. 364 రోజుల కోశ బిల్లుల పరిమాణం వేగంగా పెరుగుతూ ఉంది. రెండోది, 91 రోజుల కోశ బిల్లులలో అధిక మొత్తాన్ని కాలపరిమితిగల సెక్యూరిటీలలోనికి మార్చడం జరిగింది. ఇంకా, ఈ సెక్యూరిటీలను భారత రిజర్వు బ్యాంకుకు జారీ చేయడం జరిగింది. ప్రస్తుతం, భారత రిజర్వు బ్యాంకుకు జారీ చేసిన ఈ ప్రత్యేక సెక్యూరిటీల పరిమాణం రు. 71, 000 కోట్లు. దీని వాటా కేంద్ర ప్రభుత్వ ఋణ మొత్తంలో 16.3 శాతం. అదే విధంగా, అంతర్జాతీయ విత్త సంస్థలకు జారీ చేసిన సెక్యూరిటీల విలువ, కేంద్ర ప్రభుత్వ ఋణం మొత్తంలో 4 శాతం ఉంటుంది. కాలం గడిచిన కొద్దీ, కేంద్ర ప్రభుత్వ పబ్లిక్ రుణం (బాహ్య, అంతర్గత ఋణాలను కలిపి), దాని మొత్తం ఋణంలో, మార్చి 1951 లో 71.7 శాతం నుంచి, మార్చి 1993 నాటికి 57.6 శాతం కి తగ్గింది.

### 10.4.1.3 ఇతర రుణాలు

కేంద్ర ప్రభుత్వ మిగతా ఋణాలను "ఇతర ఋణాలు" అంటారు. ఈ ఋణాల అనుపాతం 1994 లో కేంద్ర ప్రభుత్వ ఋణ మొత్తంలో 42.4 శాతం నాటికి వాటి అనుపాతం 28.3 శాతం తగ్గింది. దీని ప్రధాన అంశాలు కింది విధంగా ఉన్నాయి.

#### 10.4.1.3.1 చిన్నపొదుపు మొత్తాలు:

ఈ శీర్షిక కింద ఋణాలను పెంచడానికి, వివిధ పథకాలను ప్రవేశపెట్టడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఋణం మొత్తంలో, ఈ ఋణాలు మార్చి, 1951 లో 11.8 శాతం నుంచి, మార్చి 1994 నాటికి 14.6 శాతం కు పెరిగాయి.

#### 10.4.1.3.2 యోగక్షేమ నిధులు:

ఈ నిధులలో రాష్ట్ర యోగక్షేమ నిధులు, ప్రజా సంబంధ యోగక్షేమ నిధులు రెండూ ఉంటాయి. ప్రభుత్వ విధానంలో, కేంద్రం ఋణంలోనికి ఈ నిధుల ప్రవాహంలో ఒక భాగం. కేంద్రం మొత్తం ఋణంలో వీటి భాగం నామమాత్రంగా పెరిగింది. ప్రస్తుతం, కేంద్రం ఋణాల మొత్తంలో వీటి వాటా 4.6 శాతం కాగా, 1951లో 3.3 శాతం.

#### 10.4.1.3.3 ఇతర అకౌంట్లు

వీటిలో ప్రభుత్వేతర యోగక్షేమ నిధుల ప్రత్యేక డిపాజిట్లు ఉంటాయి. ఈ డిపాజిట్లు శ్రామిక సంక్షేమానికి సంబంధించిన చట్టం నుంచి ఉత్పన్న మవుతాయి. ఇవి, కేంద్రం ఋణం మొత్తంలో మార్చి 1951 లో 0.6 శాతం కాగా, మార్చి 1994 నాటికి 17.1 శాతం కు పెరిగింది.

#### 10.4.1.3.4 నిల్వలు, డిపాజిట్లు (Reserves & Funds)

వీటిలో రైల్వేలు, తంతి, తపాలా శాఖల నిల్వలు ఉంటాయి. అదే విధంగా వివిధ రకాల ఇతర డిపాజిట్లు కూడా ఉంటాయి. కేంద్ర ప్రభుత్వ ఋణం మొత్తంలో, వీటి వాటా మార్చి 1951 లో 12.7 శాతం నుంచి 1994 నాటికి 6.1 శాతం కు పడిపోయింది.

BRAOU

## 10.4.2 కేంద్ర ప్రభుత్వ ఋణం వృద్ధి

భారతదేశంలో పంచవర్ష ప్రణాళికలను ప్రవేశపెట్టినప్పటినుంచి కేంద్ర ప్రభుత్వ ఋణం శీఘ్రంగా పెరిగింది.

### 10.4.2.1 బాహిర్గత ఋణం

పట్టిక - 10.1 నుంచి కేంద్ర ప్రభుత్వ బహిర్గతఋణం మార్చి 1951 చివర రు. 32.03 కోట్లు ఉండేదని తెలుస్తుంది. కానీ, అప్పటినుంచి మొదట మెల్లగా తరవాత శీఘ్రంగా పెరిగింది. 1960-61 నాటికి ఈ ఋణం రు. 761.00 కోట్ల వద్ద నిలిచింది. మూడో పంచవర్ష ప్రణాళికా కాలంలో ఈ ఋణం వేగంగా పెరిగి రు. 2591 కోట్లకు చేరుకొంది. మార్చి, 1994 నాటికి ఈ ఋణం రు. 43,453 కోట్లకు పెరిగింది. 1950-51, 1993-94 మధ్య కాలంలో సంవత్సరానికి 18 శాతం చక్రవృద్ధి చొప్పున పెరిగింది.

### 10.4.2.2 అంతర్గత ఋణం

అంతర్గత ఋణం అసాధారణంగా వృద్ధి చెందింది. మార్చి 1951 లో రు. 2022 కోట్లు కాగా, మార్చి 1993 చివరి నాటికి రు. 1,93,035 కోట్లకు పెరిగిందని అంచనా వేయడం జరిగింది. ఇంకా, ఈ ఋణం, మార్చి 1994 నాటికి, రు. 2,04,690 కోట్లకు పెరుగుతుందని అంచనా వేయడం జరిగింది. 1951, 1994 మధ్య కాలంలో దాదాపు 100 రెట్లు పెరిగింది.

### 10.4.2.4 ఇతర ఋణాలు

ఇతర ఋణాలు అతి శీఘ్రంగా వృద్ధి చెందాయి. ఇవి, మార్చి 1951 లో కేవలం రు. 811 కోట్లు, మార్చి, 1994 నాటికి రు. 1,85,317 కోట్లకు వృద్ధి చెందాయి. ఇవి, దాదాపు 1951-94 మధ్య కాలంలో సంవత్సరానికి 13.5 శాతం చొప్పున వృద్ధి చెందాయి. ఈ శీర్షికలోని "ఇతర అకౌంట్లు" కింది ఋణాలు అత్యంత వేగంగా వృద్ధి చెందాయి. "ఇతర అకౌంట్ల" కింద ఋణాలు మార్చి, 1951 లో కేవలం రు. 16 కోట్లు, మార్చి, 1994 నాటికి రు. 74, 818 కోట్లకు పెరిగాయి. ఇది అసాధారణమైన పెరుగుదల అని చెప్పవచ్చు. అదే సమయంలో, చిన్న పొదుపు మొత్తాలు రు. 337 కోట్ల నుంచి రు. 63,855 కోట్లకు పెరిగాయి. ఇవి, సంవత్సరానికి 1951-94 కాలంలో 13.6 శాతం చొప్పున పెరిగాయి. యోగక్షేమ నిధుల ఋణం కూడా దాదాపు ఇదే నిష్పత్తిలో వృద్ధి చెందింది.

కేంద్ర ప్రభుత్వం సమష్టి ఋణం మార్చి 1951 లో రు. 2, 865 కోట్లు మాత్రమే ఉండేది. మార్చి 1993 నాటికి రు. 3,96,482 కోట్లకు అతి శీఘ్రంగా పెరిగింది. ఈ ఋణం, మార్చి, 1994 నాటికి రు. 4,35,460 కోట్లకు పెరుగుతుందని బడ్జెట్ అంచనా వేయడం జరిగింది. 1951-94 కాలంలో ఈ ఋణం సంవత్సరానికి 12.9 శాతం చక్రవృద్ధి చొప్పున వృద్ధి చెందింది ఇంకొక విషయం గుర్తుంచుకొందాం. దేశం యొక్క "స్థూల జాతీయోత్పత్తి" (Gross Domestic Product) లో కేంద్ర ప్రభుత్వ ఋణం నిష్పత్తి మార్చి 1951లో 30 శాతం కన్న తక్కువగా కాగా, మార్చి 1994 నాటికి 55 శాతం కు పెరిగింది.

### 10.4.3 కేంద్ర ప్రభుత్వ ఋణం వృద్ధి కారణాలు

మన దేశస్వాతంత్ర్యం తరవాత అనేక కారణాల మూలంగా ప్రభుత్వ వ్యయం పెరిగింది. మొదట, ప్రభుత్వం, సామాజిక సేవలు, ఆర్థికాభివృద్ధితో సహా అన్ని వైపులా తన కార్యకలాపాలను విస్తరించింది. రెండోది, మన రక్షణ అవసరాలు కూడా పెరుగుతూ వచ్చాయి. మూడోది, ప్రభుత్వం తన అనుత్పాదక, వినియోగ వ్యయం పెంచుతూ వచ్చింది. అందువల్ల, ఈ వ్యయ అవసరాలను తీర్చుకోవడం కోసం, ప్రభుత్వం అధిక పన్నులు, ఋణంతో సహా, అన్ని మార్గాలను పాటించవలసి వచ్చింది. పరోక్ష పన్నులు, భారత రిజర్వు బ్యాంకు నుంచి ఋణం ద్రవ్యోల్బణానికి తోడ్పడుతాయని భావించి, ప్రభుత్వం ఋణ సేకరణకు ప్రాధాన్యమిచ్చింది. ఈ విధంగా, కేంద్రం ఋణం వృద్ధికి అనేక కారణాలున్నాయి. ఈ కారణాలకు పరస్పర సంబంధాలుంటాయని మనం గుర్తుంచుకోవాలి. కింద, కొన్ని ప్రధాన కారణాలను పరిశీలిద్దాం.

#### 10.4.3.1 బహిర్గత ఋణం

కేంద్ర ప్రభుత్వ బహిర్గత ఋణం శీఘ్ర వృద్ధికి, ఏదో ఒక విధంగా మన విదేశీ చెల్లింపుల సమస్యతో సంబంధం ఉందని తెలపవచ్చు. మొదట, రాష్ట్రాలు విదేశాలనుంచి ఋణాలు పొందడానికి మన రాజ్యాంగం అనుమతి నివ్వదు. కాబట్టి, రాష్ట్రాల తరఫున కేంద్ర ప్రభుత్వం విదేశీ ఋణాన్ని తీసుకొంటుంది. రెండోది, కేంద్ర ప్రభుత్వ అకౌంటు కింద, రక్షణ సామగ్రి, ఆహార ధాన్యాలు; పారిశ్రామిక ముడిసరుకులు మొదలయిన దిగుమతులు అధికంగా జరిగాయి. కొన్ని సందర్భాలలో, ప్రభుత్వం దిగుమతి చేసుకొన్న ఈ వస్తువులను వినియోగదారులకు, ఉత్పత్తిదారులకు అమ్మి మనదేశ కరెన్సీ రూపంలో వనరులను సేకరించడం జరిగింది. ఈ ప్రక్రియ వల్ల కేంద్ర ప్రభుత్వం విదేశీయులకు విదేశీ మారక ద్రవ్యం రూపంలో బాకీ పడింది. మనదేశ కరెన్సీ రూపంలో సేకరించిన వనరులు, దిగుమతులను చెల్లించడానికి అవసరమైన విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదించడం రెండూ ఒకటి కావు. మూడోది, ఇటీవలి కాలం వరకు, ప్రభుత్వ విధానం ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులను నిరుత్సాహపరిచే విధంగా ఉండేది. కాబట్టి, విదేశాల నుంచి వనరులను ఋణం రూపంలో సేకరించడం జరిగింది. ఈ విదేశీ ఋణాలను, ఎలా ఉపయోగించాలనే దానితో నిమిత్తం లేకుండా, వడ్డీతో సహా తీర్చవలసి ఉంటుంది. మరొక కారణం ఏమిటంటే, ఈ ఋణాలు మన ఎగుమతుల ద్వారా విదేశీ మారక ద్రవ్యం పెరగడానికి దోహదం చేస్తున్నాయా లేదా అనే దానితో నిమిత్తం లేకుండా, వాటిని తీర్చవలసి ఉంటుంది. నాలుగోది ఈ విధంగా తీసుకొన్న ఋణాలను తగినంత విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదించడానికి వినియోగించడం జరగలేదు. విదేశీ ఋణ పరిమాణం పెరగడం వల్ల, ఋణ నిర్వహణ వ్యయం ఋణాన్ని మనం రాయితీలతో పొందినా కూడా, పరిమాణం వేగంగా పెరిగింది.

#### 10.4.3.2 అంతర్గత ఋణం

ఇది పెరగడానికి ప్రధాన కారణం, కేంద్ర ప్రభుత్వం కోశ సంబంధమైన లోటు పునరావృతమవుతూ పెరగడం అని చెప్పవచ్చు. అంటే, కేంద్ర ప్రభుత్వం ఇతరులను ఇచ్చిన ఋణం వసూళ్ళతో సహా కలిపి దాని ఆదాయం, వ్యయం కన్న తక్కువగా ఉండడం ప్రభుత్వ వ్యయం పెరగడానికి అనేక కారణాలను తెలపవచ్చు. ఈ కారణాలన్నీ, అధికారుల విత్త సంబంధ క్రమశిక్షణా రాహిత్యం నుంచి ఉత్పన్నమవుతాయి. ఇంకా వివరంగా చెప్పాలంటే, పరిమితి లేని సబ్సిడీలు, ప్రభుత్వ రంగ సంస్థలలో నష్టాలు, వృధా ఇంకా నివారించదగిన ప్రభుత్వ వ్యయం పెరగడం; పరిపాలనా యంత్రాంగం

పరిమాణం శీఘ్రంగా పెరగడం దీని పెరుగుదలకు కారణాలు. ఇంతేగాక, లోటుతో కూడిన వ్యయం తనంతట తానుగా పోషించుకొనే ప్రక్రియ. ఇది, ద్రవ్యోల్బణానికి దోహదం చేస్తుంది. ప్రభుత్వ ఋణాన్ని తీసుకొనే అవసరాన్ని పెంచుతుంది. ఈ విధంగా, ప్రభుత్వ ఋణ పరిమాణం అధికం కావడానికి దోహదం చేస్తుంది. కాలక్రమేణా, ప్రభుత్వ వ్యయంలో, ఋణ నిర్వహణ వ్యయం ఒక పెద్ద భాగంగా మారింది. ఇది, ఋణాన్ని ఎక్కువగా తీసుకోవడానికి ప్రభుత్వాన్ని ఒత్తిడి చేస్తుంది. ఉదాహరణకు, 1995-96 కేంద్ర బడ్జెట్‌లో తెలిపిన వడ్డీ చెల్లింపుల మొత్తం రు. 50,000 కోట్లు. ప్రభుత్వ వ్యయం (రు. 1, 31, 324 కోట్లు) లో ఇది దాదాపు మూడో భాగం ఏదైనప్పటికీ, తీసుకొన్న ఋణం మొత్తంలో అధిక భాగాన్ని ప్రభుత్వానికి ఆదాయాన్ని చేకూర్చే ఆస్తులను సృష్టించేందుకు వినియోగించడం జరగలేదు. ఫలితంగా, ప్రస్తుత ఋణ నిర్వహణకుగాను, ప్రభుత్వం తిరిగి ఎక్కువ ఋణాన్ని తీసుకోవలసిన అవసరం ఏర్పడింది.

### 10.4.3.3 ఇతర ఋణాలు

ఇతర ఋణాల అసాధారణ పెరుగుదల కూడా ప్రాక్షికంగా పైన తెలిపిన కారణాలు వర్తిస్తాయి. వ్యయ అవసరాలు పెరిగినాకొద్దీ, అదనపు వనరులను సమీకరించడానికి, ప్రభుత్వం అనేక మార్గాలను అన్వేషించడం జరిగింది. కాబట్టి, సహజంగా ప్రభుత్వం ఇతర నిధుల ఆధారాలను ఉపయోగించుకోవలసి ఉంటుంది. తదనుగుణంగా, చిన్న పొదుపు మొత్తాలు, యోగక్షేమ నిధులు, డిపాజిట్లు మొదలయిన వాటి రూపంలో ప్రభుత్వం ఋణాలను పొందడం జరిగింది. ఈ సందర్భంగా, ఆర్థిక వ్యవస్థలో పొదుపు స్థాయిని పెంచడానికి ప్రభుత్వం పన్నుల మినహాయింపు లాంటి ప్రోత్సాహకాలను ఇవ్వడం జరిగింది.

## 10.4.4 నిష్పాక్షిక విమర్శ

BRAOU

ప్రభుత్వం, పెరుగుతున్న అవసరాలను తీర్చుకోవటానికి అదనపు వనరులను సమీకరించవలసిన అవసరం ఏర్పడింది. కేవలం పన్నుల ద్వారా కావలసిన వనరులను సమకూర్చుకోవడం అభిలషణీయం కాదనీ ప్రభుత్వం భావించడం జరిగింది. ఇంకా, ప్రభుత్వ రంగ సంస్థల నుంచి వచ్చే ఆదాయం చాలా నామమాత్రంగా ఉంది. ప్రత్యక్ష పన్నులు, వాస్తవానికి, చాలా మెల్లగా పెరుగుతున్నాయి. కాబట్టి, ఈ పన్నుల ద్వారా వచ్చే రాబడిని, స్థూల జాతీయోత్పత్తితోపాటు పెంచవలసి ఉంది. ఏదైనప్పటికీ, పన్నుల చట్టాల సంక్లిష్టత, పరిపాలనా సమస్యల మూలంగా ప్రత్యక్ష పన్నుల ద్వారా వచ్చే రాబడి కొన్ని చిక్కులను ఎదుర్కొంటున్నది. పన్నుల ఎగవేత, లెక్కింపబడని పన్నుల సమస్యలు పరోక్ష పన్నుల వ్యవస్థలో కూడా ఉన్నాయి. పరోక్ష పన్నుల పెరుగుదల ద్రవ్యోల్బణాన్ని పెంచుతుంది. పన్నుల ద్వారా ఉత్పన్నమయ్యే ప్రక్రియలలోని సమస్యలను దృష్టిలో ఉంచుకొని, ఋణం ద్వారా వనరులను సేకరించడం సులభమని ప్రభుత్వం భావించడం జరిగింది. ఋణాన్ని తీసుకోవడం మూలంగా ద్రవ్యోల్బణం పెరిగిందని ప్రభుత్వ అధికారులు వాదిస్తారు. వీరి ప్రకారం, ఋణాలు కేవలం సిద్ధంగా ఉన్న కొనుగోలు శక్తిని ఋణదాతలనుంచి ప్రభుత్వానికి బదిలీ చేస్తాయి. కాబట్టి, మార్కెట్‌లో సమిష్టి డిమాండ్ పెరగదు. ఏదైనప్పటికీ, ఈ వాదన పాక్షికంగా మాత్రమే నిజమైంది. ప్రభుత్వ ఋణం కూడా ద్రవ్యోల్బణానికి తోడ్పడవచ్చు. భారత దేశంలో పెరుగుతున్న ఋణం సందర్భంగా గుర్తుంచుకోవలసిందేమిటంటే, ప్రభుత్వం ఋణాన్ని పొందడానికి తన అధీనంలో ఉన్న సాధనాల న్నింటినీ ఉపయోగించటానికి ఉన్ముఖతను చూపింది. ప్రభుత్వం, భావి ఋణదాతల అవసరాలకు

అనుగుణంగా, ఋణాల కాలపరిమితిని, ఇతర కారకాలను మార్పుచేయడం జరిగింది. అదే విధంగా, భావి ఋణదాతలను బలవంతపు మార్కెట్ (Captive Market) లో చిక్కించడానికి ప్రభుత్వం వివిధ చట్టబద్ధమైన సాధనాలను ఉపయోగించటం జరిగింది. కుటుంబ పొదుపు మొత్తాలు ప్రభుత్వం చేతుల్లోకి చేరే విధంగా విత్త సంబంధమైన రాయితీలను పొడిగించడం జరిగింది.

## 10.5 కేంద్ర ప్రభుత్వ ఋణ స్వీయత్వ సరళి (Ownership Pattern of Central Government Debt)

ప్రభుత్వ ఋణ ప్రయోజనం లేదా భారాన్ని నిర్ణయించడానికి, ప్రభుత్వ ఋణ స్వీయత్వ సరళి ఒక ముఖ్యమైన కారకం. ఈ సరళి నేరుగా ద్రవ్య విధానం, సరియైన ఋణ నిర్వహణను అనుసరించడంలో ప్రభుత్వాధికారులు సామర్థ్యంతో ముడిపడి ఉంది.

### 10.5.1 బహిర్గత ఋణం

ప్రభుత్వ ఋణం ఈ భాగాన్ని స్పష్టంగా విదేశీయులనుంచి పొందడం జరుగుతుంది. కాబట్టి, దీనిపై చర్చ అవసరం లేదు. ఈ ఋణం పొందే సమయంలో వనరులు దేశంలోనికి చేరతాయి. అదే సమయంలో, బహిర్గత ఋణాలను తీర్చేటప్పుడు వనరులు దేశం నుంచి బయటకు వెళ్ళిపోతాయి.

### 10.5.2 అంతర్గత ఋణం

అంతర్గత ఋణాలలోని శాశ్వత కాలపరిమితి కలిగిన ఋణాలు స్పష్టంగా మార్కెట్ నుంచి ఉత్పత్తి అవుతాయి. వాస్తవానికి, పాక్షికంగా మాత్రమే ఈ విధంగా ఉత్పత్తి చేయడం జరుగుతుంది. అధికారిక ప్రభుత్వ ఋణానికి భారత రిజర్వు బ్యాంకు ప్రాతినిధ్యం వహిస్తుంది. అదే విధంగా, ప్రభుత్వ ఋణాలకు హామీ దారుగా (Underwriter) గా పనిచేస్తుంది. దీనికి అనుగుణంగా, మార్కెట్ ఋణాలలోని ఎక్కువ భాగాన్ని చివరకు భారత రిజర్వుబ్యాంకు కావడం జరుగుతుంది. మార్చి 1990లో భారత రిజర్వు బ్యాంకు కొన్న అంతర్గత ఋణం భాగం 22.6 శాతం. ఈ ఋణాలను ఇంత పెద్ద మొత్తంలో భారత రిజర్వు బ్యాంకు, తన వద్ద ఉంచుకోవడం వల్ల, బహిరంగ మార్కెటులో అమ్మకం, కొనుగోలుల ప్రక్రియలను నిర్వహించడానికి వీలు కలిగింది. అదే సమయంలో, భారత రిజర్వు బ్యాంకు వద్ద నిలిపి ఉంచుకొన్న ఋణాలు, ప్రజల చేతుల్లో సార్థకమైన ద్రవ్యం సరఫరా అధికం కావడానికి దోహదం చేస్తాయి. కేంద్ర ప్రభుత్వ శాశ్వత ఋణాలు, ఇతర ప్రధాన ఋణదాతలు వాణిజ్య బ్యాంకులు (మార్చి, 1990 చివరన 55.4 శాతం), జీవిత భీమా సంస్థ (మార్చి 1990 చివరన 12.9 శాతం). ఈ ఋణాలలోని మిగతా భాగాన్ని యోగక్షేమ నిధుల నుంచి పొందడం జరిగింది. సాధారణ ప్రజానీకం, కార్పోరేటు రంగం ఈ ఋణాలకు సంబంధించిన సెక్యూరిటీలను నామమాత్రంగా కొనడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వఅంతర్గత ఋణాల ఇతర ప్రధాన భాగాలు దాదాపు భారత రిజర్వు బ్యాంకుచే నిలిపి ఉంచుకోవడం జరిగింది. ఈ విధంగా, కోశ బిల్లులను రమారమి పూర్తిగా భారత రిజర్వు బ్యాంకు నిలిపి ఉంచుకోవడం జరిగింది. వీటిలో చిన్న మొత్తం మాత్రమే భారత స్టేటు బ్యాంకు, రాష్ట్రాలు, ఇతర బ్యాంకులు నిలిపి ఉంచుకొన్నాయి. అదే విధంగా, కోశ బిల్లులను శాశ్వత ఋణాలుగా మార్చే ప్రక్రియనుంచి ఏర్పడిన ప్రత్యేక సెక్యూరిటీలు కూడా భారత రిజర్వు బ్యాంకు వద్ద ఉన్నాయి. అదనంగా, భారత రిజర్వు బ్యాంకు కోసం ప్రత్యేకంగా జారీ చేసిన "ఇతర ప్రత్యేక సెక్యూరిటీలు" కూడా ఉంచుకోవడం వల్ల భారత రిజర్వు బ్యాంకు కర్తవ్య భారం పెరిగింది. సాధారణంగా, ఈ సెక్యూరిటీలు ప్రస్తుత ఋణాల అదనపు వాయిదాల రూపంలో

BRAOU

ఉంటాయి. అంతేకాకుండా, అంతర్జాతీయ విత్త సంస్థలకు జారీ చేసిన సెక్యూరిటీలను భారత రిజర్వు బ్యాంకు తన వద్ద ఉంచుకొంటుంది. ఫలితంగా, కేంద్ర ప్రభుత్వ ఋణం అధిక భాగాన్ని భారత రిజర్వుబ్యాంకు వద్ద ఉంచడం జరుగుతుంది. (మార్చి, 1990 చివరన 71 శాతం పైన).

### 10.5.3 ఇతర ఋణాలు

ఈ ఋణాల స్వీయత్వ సరళి వాటి వాటి లక్షణాలనుంచి సంపూర్ణంగా, స్పష్టంగా తెలుస్తుంది. చిన్న పొదుపు మొత్తాలు, యోగక్షేమ నిధులు మొదలయినవి, కుటుంబాల, కార్పోరేట్ రంగం సిసలైన పొదుపునకు ప్రాతినిధ్యం వహిస్తాయి. రిజర్వు నిధులు వివిధ ప్రజా సంబంధ సంస్థల నుంచి ఇచ్చిన అరువులని చెప్పాలి. డిపాజిట్లను ప్రభుత్వాధికారుల వివిధ వ్యాపార కార్యకలాపాల పరంపరలో, వ్యాపార రంగం, సాధారణ ప్రజానీకం నుంచి పొందడం జరుగుతుంది.

## 10.6 కేంద్ర ప్రభుత్వ ఋణ భారం

కేంద్ర ప్రభుత్వ ఋణ భారాన్ని రెండు విధాలుగా వివరించవచ్చు. మొదటిది బహిర్గత, రెండవది అంతర్గత. వాటిని విడివిడిగా పరిశీలిద్దాం.

### 10.6.1 బహిర్గత ఋణం

బహిర్గత ఋణం లాభ నష్టాల గురించి సంక్షిప్తంగా మనం ఇంతకు ముందే పొందడం జరిగింది. బహిర్గత ఋణం మొదట వనరులను దేశంలోకి తరలిస్తుంది. దీని ద్వారా ఏర్పడే వనరుల ప్రవాహం లక్షణం, కూర్పు, ఉపయోగిత దాని లాభ నష్టాలను నిర్ణయిస్తాయి. ఉదాహరణకు, ఔషధాలు, ఆహార ధాన్యాలు, మూలధన వస్తువులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకోనడానికి విదేశీ ఋణాలను ఉపయోగించవచ్చు. లేదా ఈ ఋణాలను, నివారించదగిన వినియోగ వస్తువులను దిగుమతి చేసుకొని వృధా చేయవచ్చు. ఈ విధంగా, విదేశీ ఋణభారం మూడు కారకాలపై ఆధారపడి ఉంటుంది. (a) ఈ ఋణాల నిర్వహణకు సంబంధిత నియమ నిబంధనలు; (b) ఎగుమతులను పెంచే సామర్థ్యాన్ని సృష్టించడం, (c) దేశ ఉత్పాదక శక్తిని పెంచడం దాదాపు కేంద్ర ప్రభుత్వం తీసుకొన్న విదేశీ ఋణం అంతయు రాయితీలతో ఉంది. ఈ ఋణం వడ్డీ లేకుండా లేదా దీర్ఘకాలిక పునః చెల్లింపులతో కూడి తక్కువ వడ్డీ రేటుకు తీసుకోవడం జరిగింది. అందువల్ల, దీని ఆధారంగా, కేంద్రం విదేశీ ఋణ భారం పూర్తిగా అల్పంగా ఉంటుంది. కాబట్టి, విదేశీ ఋణ భారం, ఈ ఋణం పరిమాణం, దీనిని అవివేకంగా వినియోగించడం లాంటి కారకాలపై ఆధారపడి ఉంటుంది. ఏలాంటి దిగుమతులు అవసరం లేని ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం విదేశీ ఋణం తీసుకోవడం జరిగింది. అదే సమయంలో, మన విదేశీ ఋణం పెరిగినా, దాని కనుగుణంగా మన దేశ ఎగుమతుల సామర్థ్యాన్ని పెంచుకోలేక పోయాం. నిజానికి, దిగుమతులు పెరగటానికి ప్రోత్సాహం ఇవ్వడం జరిగింది. ఫలితంగా, ఋణ నిర్వహణ నిష్పత్తి (Debt - Service Ratio) (ఎగుమతుల నుంచి ఆర్జించిన ఆదాయం, ఋణ నిర్వహణ పరిమాణం మధ్యగల నిష్పత్తి) అపాయకరమైన స్థాయిని చేరుకొంది. మన విదేశీ వ్యాపార చెల్లింపుల స్థితి నిరంతరం సంక్లిష్టంగా తయారైంది. మనమిప్పుడు, విదేశీ ఋణ ఉచ్చు (Foreign Debt Trap) కు సమీపంలో ఉన్నాం. ఇటీవలి సంవత్సరాలలో ప్రభుత్వ ఋణ నిర్వహణ భారం అధికమైంది. ఎందుకంటే, ఋణం పునః చెల్లింపులు ఒకేసారి సామూహికంగా రావడం, వాణిజ్య పరమైన, ప్రవాసం కాని భారతీయుల (NRI) డిపాజిట్లతో సహా ఇతర స్వల్పకాలిక ఋణాలను పెద్ద మొత్తంలో తీసుకోవడం వల్ల ఈ సమస్య ఎదురైంది.

BRAOU

### 10.6.2 అంతర్గత ఋణం

అంతర్గత ఋణ లాభ నష్టాల విషయంలో నాలుగు ప్రమాణాలు ఆధారంగా మనం ఒక నిర్ణయానికి రావచ్చు. అవి : (i) వనరులను ఉత్పాదకంగా లేదా మరొక విధంగా వినియోగించడం; (ii) ఆదాయ, సంపద వ్యత్యాసాలపై ప్రభావం ; (iii) ద్రవ్యోల్బణంపై ప్రభావం ; (iv) ప్రభుత్వ బడ్జెట్ సంబంధమైన వ్యూహంపై ప్రభావం.

#### 10.6.2.1 వనరులను ఉత్పాదకంగా వినియోగించడం

ప్రభుత్వ ఋణాన్ని, ప్రభుత్వ వినియోగ అవసరాల కోసం లేదా రాబడి ఇవ్వని పథకాల కోసం ఉపయోగిస్తే భారం తీవ్రంగా ఉంటుంది. ఏది ఏమైనా, సాధారణంగా, ప్రభుత్వ ఋణాలను నిర్దిష్ట పథకాల కోసం తీసుకోవడం జరగదు. అందువల్ల, ఇతరులకు ఇచ్చిన అడ్వాన్సులు, ఋణాలు, మూలధన వ్యయం కలపగా వచ్చిన మొత్తంతో, ప్రభుత్వ మిగతా ఋణాన్ని పోల్చడం ఒక ప్రత్యామ్నాయ మార్గం. ప్రభుత్వ బడ్జెట్ రెవెన్యూ అకౌంటు లోటులోని పెరుగుదల, ప్రభుత్వ ఋణాన్ని అనుత్పాదక వినియోగం కోసం ఉపయోగించినట్లుగా సూచిస్తుంది. అంటే ప్రభుత్వ వినియోగ వ్యయాన్ని ఋణాల ద్వారా భర్తీ చేయడం జరుగుతుంది. ఈ దుస్థితి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో విస్తారంగా ఉంది. అదే విధంగా, పట్టిక - 10.2 లో చూపినట్లుగా, 1950- 51 లో ప్రభుత్వ మూలధన వ్యయం, ప్రభుత్వం ఇతరులకు ఇచ్చిన ఋణాలను కలపగా వచ్చిన మొత్తం (CLA), కేంద్రం ఋణాల కన్న 40.4 శాతం తక్కువగా ఉంది. మూడో పంచవర్ష ప్రణాళికలో మాత్రమే ఈ లోటును దాదాపు భర్తీ చేయడం జరిగింది. అప్పటి నుంచి 1981-82 వరకు సి.ఎల్.ఏ. కేంద్ర ఋణం మొత్తానికి సమీపంలో ఉంది. ఏదైనప్పటికీ 1980 నుంచి నేటి వరకు ఈ లోటు పెరుగుతూ వచ్చింది. 1993-94 లో ఈ లోటు వాటి మొత్తం ఋణంలో 27.7 శాతం కేంద్రం తన రాబడికి అనుగుణంగా, తన వినియోగాన్ని అదుపులో పెట్టలేక పోయిందని దీని ద్వారా వ్యక్తమవుతుంది. సి.ఎల్.ఏ ఇంకొక లక్షణమేమంటే, దీని ద్వారా, ప్రభుత్వానికి తగినంత రాబడి లేదు. ప్రభుత్వ రంగ సంస్థల వ్యయాలు సాధారణ లాభాలను చేకూర్చడం లేదు. కాబట్టి, బడ్జెట్ లోటు పెరిగింది.

BRAOU

#### 10.6.2.2 ఆదాయ, సంపద అసమానతలపై ప్రభావం

కేంద్ర ప్రభుత్వ అంతర్గత ఋణం తనంతటు తానుగా, ఆదాయ, సంపద అసమానతల వృద్ధికి దోహదపడదు. ఋణ స్వీయత్వతకు, దీనిని జోడించి ఒక నిశ్చయానికి రావచ్చు. కేంద్ర ప్రభుత్వం స్వల్పకాలిక ఋణం అధికంగా భారత రిజర్వు బ్యాంకుకు అమ్మిన కోశ బిల్లుల రూపంలో ఉంది. కేంద్ర ప్రభుత్వ దీర్ఘకాలిక ఋణాన్ని వివిధ సంస్థలు అందించడం జరిగింది. ప్రైవేట్ కంపెనీలు, కుటుంబాలు, ఈ ఋణాలను ప్రభుత్వానికి చాలా అరుదుగా ఇచ్చాయి. అదే సమయంలో కుటుంబాలు, ప్రభుత్వానికి వివిధ రకాల పొదుపు మొత్తాల రూపంలో ఇవ్వడం జరుగుతుంది. ఈ పొదుపు మొత్తాలు అధికంగా మధ్య, తక్కువ ఆదాయం గల వర్గాల నుంచి ఉత్పన్నమవుతాయి. అందువల్ల, పైన తెలిపిన కేంద్ర ప్రభుత్వ వివిధ రకాల ఋణాల నిర్వహణ పంపిణీ సంబంధిత అసమానతలను పెంచదు. ఏదైనప్పటికీ, పరోక్షంగా చేసి అసమానతలను పెంచవచ్చు.

#### 10.6.2.3 ద్రవ్యోల్బణ సంబంధిత ప్రభావం

కోశ బిల్లుల ద్వారా తీసుకొనే ఋణాలకు కేంద్ర ప్రభుత్వం ఎక్కువగా భారత రిజర్వు బ్యాంకుపై ఆధారపడుతుంది. అంతేకాకుండా, మార్కెట్ ఋణాలలోని కొంత భాగాన్ని భారత రిజర్వు బ్యాంకు

నుంచి పొందడం జరుగుతుంది. ఫలితంగా, భారత రిజర్వు బ్యాంకు నుంచి పొందే ఋణం ద్రవ్య సప్లయ్‌ని పెంచి ద్రవ్యోల్బణ ఒత్తిడులకు దారితీయవచ్చు. ఇది ఏ ప్రక్రియ ద్వారా ఏర్పడుతుందో, దానిని అర్థం చేసుకోవడానికి ప్రభుత్వ అధికారులు ప్రజలకు జారీచేసే కరెన్సీ నోట్లు యంత్రాంగాన్ని పరిశీలించాలి.

మనదేశంలో అన్ని నాణాలు, ఒక రూపాయినోట్లు కేంద్ర ప్రభుత్వం ముద్రిస్తుంది. కానీ, కరెన్సీ నోట్లను భారత రిజర్వు బ్యాంకు మాత్రమే జారీ చేస్తుంది. అందువల్ల కేంద్ర ప్రభుత్వం తన కరెన్సీను భారత రిజర్వు బ్యాంకుకు అమ్మి, తద్వారా డిపాజిట్ల అకౌంట్లు దానికి సమానమైన మొత్తంతో భర్తీ చేడమవుతుంది. కేంద్ర ప్రభుత్వం, దీర్ఘకాలిక సెక్యూరిటీలను లేదా కోశ బిల్లులను భారత రిజర్వు బ్యాంకుకు అమ్మి ఋణం తీసుకోవడం ద్వారా వచ్చే ఫలితం అదే విధంగా ఉంటుంది. ప్రభుత్వం, భారత రిజర్వు బ్యాంకు వద్ద ఉన్న తన నిలువలను తీసుకొంటే, ఆ నిల్వలను రిజర్వుబ్యాంకు కరెన్సీ నోట్ల రూపంలో ఇస్తుంది. భారత రిజర్వు బ్యాంకు తన కరెన్సీ నోట్లను, కేంద్ర ప్రభుత్వ కరెన్సీ నోట్ల రూపంలో చెల్లిస్తానని వాగ్దానం చేస్తుంది. అదే సమయంలో, భారత ప్రభుత్వ ఋణాలు తన స్వంత కరెన్సీ నోట్ల రూపంలో పేర్కొనడమైంది. ఈ విధంగా, ప్రభుత్వ ఋణంలో అధిక భాగం, మార్కెట్‌లో కరెన్సీని ప్రవేశపెట్టడానికి కారణమవుతుంది. ఫలితంగా, ద్రవ్య సప్లయ్ పెరిగి ద్రవ్యోల్బణ ఒత్తిడులు పెరగడానికి అవకాశముంది.

### 10.6.2.4 బడ్జెట్ సంబంధమైన వ్యూహాత్మక నిర్వహణ

కేంద్ర ప్రభుత్వ ఋణంలో పెరుగుదల, దాని వ్యూహాత్మక నిర్వహణ సామర్థ్యాన్ని గణనీయంగా తగ్గించింది. కాలం గడిచిన కొద్దీ వడ్డీరేట్లు పెరిగాయి. అంతర్గత ఋణ ఉచ్చుకు సహాయపడే విధంగా వడ్డీ చెల్లింపులు పెరిగాయి. 1992 - 93లో వడ్డీ చెల్లింపులు రు. 32,500 కోట్లకు, 1993-94 లో రు. 38,000 కోట్లకు చేరాయి. అనగా, కేంద్ర రెవెన్యూ అకౌంటు వ్యయంలో, ఈ చెల్లింపులు 1992-93 & 1993-94 లలో క్రమానుసారంగా 34.2 శాతం, 37.3 శాతం ఉన్నాయి. ఫలితంగా, కేంద్రం ఎక్కువ ఋణాలను తీసుకొనే అవసరం ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వ సమిష్టి ఋణాలు 1992-93, 1993-94 లో క్రమానుసారంగా రు. 41,820 కోట్లు, రు. 39,978 కోట్లకు పెరిగాయి.

## 10.7 రాష్ట్ర ప్రభుత్వాల ఋణాలు

కేంద్ర ప్రభుత్వం మాదిరిగానే, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వివిధ రకాల ఋణాలను తీసుకొంటాయి. భారత రాజ్యాంగం 293 వ అధికరణం కింద, రాష్ట్ర ప్రభుత్వాలు వాటి వాటి సంఘటిత నిధుల పూచీ పై ఋణాన్ని తీసుకోవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొనే ఋణంపై ఆ రాష్ట్ర శాసన సభ అప్పుడప్పుడు పరిమితిని విధించవచ్చు. లేదా ప్రభుత్వం తరపున రాష్ట్ర శాసన సభ హామీ ఇవ్వవచ్చు. వాస్తవానికి, ఇలాంటి పరిమితులను ఇంతవరకు విధించలేదు. రాష్ట్ర ప్రభుత్వాలు భారతదేశంలో మాత్రమే ఋణాలను తీసుకొంటాయి. భారత రాజ్యాంగం 293 వ అధికరణం కింద, ప్రభుత్వం తన సంఘటిత నిధి నుంచి రాష్ట్ర ప్రభుత్వాలకు ఋణం ఇవ్వవచ్చు. లేదా, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొన్న ఋణాలకు హామీ ఇవ్వవచ్చు. ఏది ఏమైనా, ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ఋణపడి ఉంటే, కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన ఋణాన్ని తిరిగి చెల్లించకపోతే, కేంద్ర ప్రభుత్వం విధించిన పరిమితులకు లోబడి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా ఋణాన్ని తీసుకోవలసి

ఉంటుంది. మార్కెట్ ఋణాలకు సంబంధించినంతవరకు; రాష్ట్ర ప్రభుత్వ ఋణ ప్రక్రియలకు భారత రిజర్వు బ్యాంకు ప్రతినిధిగా బ్యాంకుగా వ్యవహరిస్తుంది.

## 10.7.1 పాతఋణ వర్గీకరణ

1969 వరకు రాష్ట్ర ప్రభుత్వ ఋణాన్ని I. పబ్లిక్ (దీర్ఘకాలిక) ఋణం (Public Debt) ; II. స్వల్పకాలిక ఋణంగా వర్గీకరించడం జరిగింది.

### 10.7.1.1 పబ్లిక్ (దీర్ఘకాలిక) ఋణం

ఈ ఋణం నాలుగు అంశాలతో కూడి ఉంది. (a) శాశ్వత ఋణం (b) నిరంతర ఋణం (Floating Debt). ఈ ఋణం కోశ బిల్లులు, స్వల్పకాలిక అడ్వాన్సులు (Ways & Means Advances) రిజర్వు బ్యాంకు- నుంచి తీసుకొనే ఓవర్ డ్రాఫ్టులో కూడి ఉంటుంది. (c) కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకొనే ఋణాలు. పబ్లిక్ ఋణంలో ఈ అంశం చాలా ముఖ్యమైంది. ప్రస్తుతం, ఈ ఋణాన్ని చెల్లించడంలో రాష్ట్ర, ప్రభుత్వాలు చాలా కష్టాలను ఎదుర్కొంటున్నాయి. (d) బ్యాంకులు, ఇతర సంస్థల నుంచి తీసుకొనే ఋణాలు. జాతీయ సహకార అభివృద్ధి సంస్థ, జీవిత భీమా సంస్థల లాంటివి ఈ ఇతర సంస్థలు.

### 10.7.1.2 స్వల్పకాలిక ఋణం (Unfunded Debt)

దీనిలో ప్రధానంగా రాష్ట్ర యోగక్షేమ నిధులు ఇమిడి ఉంటాయి.

## 10.7.2 కొత్త వర్గీకరణ

BRAOU

అకౌంట్లు, బడ్జెట్ నిర్మాణంలో సంస్కరణల సంఘం రెంటో నివేదికలోని సూచనలకు అనుగుణంగా, పైన తెలిపిన వర్గీకరణలో మార్పు చేయడం జరిగింది. కొత్త వర్గీకరణలో మూడు ప్రధాన అంశాలు ఉన్నాయి.

### 10.7.2.1 అంతర్గత ఋణం

ఇది మూడు భాగాల కూర్పు.

**(a) మార్కెట్ ఋణాలు, బాండులు:** దీనిలో మార్కెట్ ఋణాల అంశం (I (i) (శాశ్వత ఋణం) పాత వర్గీకరణకు అనుగుణంగా ఉంటుంది. అదే సమయంలో బాండుల అంశం II. (ii) (నిరంతర ఋణాలు) పాత వర్గీకరణకు అనుగుణంగా ఉంటుంది.

**(b) తాత్కాలిక అడ్వాన్సులు (Ways & Means Advances):** వీటిలో భారత రిజర్వు బ్యాంకు నుంచి తీసుకొనే ఓవర్ డ్రాఫ్టులు ఇమిడి ఉంటాయి. ప్రారంభంలో, భారత రిజర్వు బ్యాంకు నుంచి తీసుకొనే తాత్కాలిక అడ్వాన్సులు మాత్రమే వీటిలో ఇమిడి ఉండేవి. కానీ, 1973 నుంచి భారత స్టేట్ బ్యాంకు, ఇతర బ్యాంకుల నుంచి పొందే రొక్కం రూపంలోని పరపతిని కూడా ఈ అడ్వాన్సులలో చేర్చడమైంది.

**(c) బ్యాంకులు, ఇతర సంస్థల నుంచి పొందే ఋణాలు:** దీనిలో పాత వర్గీకరణ I(v) (ఇతర ఋణం) మిగతా భాగానికి అనుగుణంగా ఉంది.

#### 10.7.2.2 కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకొనే ఋణం, అడ్వాన్సులు

ఇది పాత వర్గీకరణలోని I.(iii) కి అనుగుణంగా ఉంది.

#### 10.7.2.3 యోగక్షేమ నిధులు

కొత్త వర్గీకరణలోని ఈ రకం, పాత వర్గీకరణలోని "స్వల్పకాలిక ఋణాలకు" (Un-Funded Debt) అనుగుణంగా ఉంది.

## 10.8 రాష్ట్ర ప్రభుత్వాల ఋణాల వృద్ధి, కూర్పు, స్వీయత్వ సరళి, భారం

### 10.8.1 రాష్ట్రాల ఋణ వృద్ధి

రాష్ట్రాల సమష్టి ఋణాలు మార్చి 1952 లో రు. 449 కోట్ల నుంచి, 1992 మార్చి రు. 1, 24, 706 కోట్లకు పెరిగాయి. ఈ పెరుగుదల సంవత్సరానికి 15.1 శాతం చక్రవృద్ధి చొప్పున జరిగింది. కేంద్రం నుండి వచ్చే ఋణాలు 1952 మార్చిలో రు. 241 కోట్ల నుంచి 1992 నాటికి రు. 83,571 కోట్లకు చేరాయి. ఈ ఋణాలు సంవత్సరానికి 15.8 శాతం చక్రవృద్ధి చొప్పున పెరిగాయి. వివిధ ఆర్థిక సంఘాల సిఫారసుల ప్రకారం రాష్ట్రాల ఋణాలలో పదపదే ఉపశమనం కల్గించినప్పటికీ, ఈ ఋణాలు అధిక వేగంగా పెరిగాయి. అదే సమయంలో, మార్కెట్ ఋణాలు రు. 132 కోట్ల నుంచి రు. 18,460 కోట్లకు పెరిగాయి. ఈ ఋణాలు సంవత్సరానికి 13.2 శాతం చొప్పున పెరిగాయి.

### 10.8.2 కూర్పు, స్వీయత్వ సరళి

పంచవర్ష ప్రణాళికలు ప్రారంభమైనప్పటి నుంచి రాష్ట్రాల ఋణాల వివిధ అంశాలు ఏ తీరులో పెరిగాయో పట్టికలు 9.3 మరియు 9.4 తెలుపుతాయి. రాష్ట్రాల ఋణాల స్వీయత్వ సరళి, కేంద్రం ఋణ స్వీయత్వ సరళికి పూర్తిగా భిన్నంగా ఉంది. 70 శాతం కన్నా ఎక్కువ ఋణం కేంద్రం నుంచి అందుతుంది. యోగక్షేమ నిధులు మొదలగునవి 14.7 శాతం మేరకు కలవు. అంతర్గత ఋణం, మొత్తం ఋణంలో 18.5 శాతం అంతర్గత ఋణంలో దాదాపు 18 శాతం మార్కెట్ నుంచి పొందడం జరిగింది. ఏది ఏమైనా, రాష్ట్ర ప్రభుత్వాలు తమ తమ సెక్యూరిటీలను అమ్మడానికి వివిధ ప్రయత్నాలు చేస్తున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వాలు, అనేక కారణాల మూలంగా, తమ ఋణాలకోసం మార్కెట్‌పై ఎక్కువగా ఆధారపడవనే వాస్తవాన్ని మనం గుర్తుంచు కోవాలి. మొదటిది, కేంద్రం మాదిరిగా రాష్ట్రాలకు బలవంతపు (Captive) మార్కెట్‌లు ఉండవు. రెండోది కేంద్రం కుటుంబాల పొదుపు మొత్తాలను చిన్న పొదుపు మొత్తాల రూపంలో వసూలుచేసి అందులో కొంత భాగాన్ని రాష్ట్రాలకు అందజేస్తుంది. మూడోది, కేంద్రం నుంచి రాష్ట్రాలకు ఇచ్చే ప్రణాళికా సహాయం రాష్ట్రాల ఋణాన్ని పెంచుతుంది. ఎందుకంటే, ప్రత్యేకేతర రాష్ట్రాలు తమ ప్రణాళికా సహాయంలో 70 శాతం ఋణం రూపంలో పొందుతాయి.

### 10.8.3 ఋణ భారం

రాష్ట్రాల ఋణంలో అత్యధిక భాగం కేంద్రం, కుటుంబాలనుంచి చేకూరుతుంది. ఈ ఋణాలు వాటంతట అవే ఆదాయ అసమానతలకు లేదా ద్రవ్యోల్బణ శక్తులకు తోడ్పడవు. ఈ ఋణాలలోని

BRAOU

అత్యధిక భాగం వినియోగ అవసరాలకు, రెవెన్యూ వ్యయం, ఋణ విముక్తి మొదలయిన వాటికి ఉపయోగించడం వల్ల ఋణ భారం పెరిగింది. రాష్ట్ర విద్యుచ్ఛక్తి సంస్థలలో, నీటి పారుదల పథకాలపై, రోడ్డు రవాణాపై పెట్టిన పెట్టుబడులకు అనుగుణంగా ఆదాయం ఉత్పన్నం కాకపోవడం వల్ల కూడా ఋణ భారం పెరిగింది.

## 10.9 కేంద్రానికి ఋణపడి ఉండడం

కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాలకు వివిధ పథకాలు, ప్రాజెక్టులు అమలు చేయడానికి ప్రణాళికా, ప్రణాళికేతర శీర్షికల కింద ఋణాలను అందజేస్తుంది. కేంద్రం వసూలు చేసిన చిన్న పొదుపు మొత్తాలలోని కొంత భాగాన్ని రాష్ట్రాలు ఋణం రూపంలో పొందుతాయి. రాష్ట్రాలకు ఇచ్చే ఋణాల విషయంలో ఒక నియమావళిని రూపొందించ వలసిన అవసరం ఉందని అనేక ఆర్థిక సంఘాలు గుర్తించాయి. కాలానుగతంగా ఆర్థిక సంఘాలు తదనుగుణంగా పునః చెల్లింపుసామర్థ్యాన్ని పెంచుకోలేని రాష్ట్రాల గురించి, వాటి ఋణం పెరగడంపై ఆందోళన వెలిబుచ్చాయి.

మూడో ఆర్థిక సంఘం ఈ అంశాన్ని సమూలంగా పునఃపరిశీలించవలసి ఉంటుందని సిఫారసు చేసింది. నాలుగో ఆర్థిక సంఘం, ఒక్కొక్క అంశం ఆధారంగా, ప్రతి రాష్ట్ర ఋణంపై నిబంధనలు విధించాలని కేంద్రాన్ని కోరింది. అయిదో ఆర్థిక సంఘం, రాష్ట్రాలు వాటి అనుత్పాదిత ఋణాలను తగ్గించుకోవాలని కోరింది. ఆరో ఆర్థిక సంఘం, రాష్ట్రాల ఋణ భారం సమస్య ఋణ పరిమాణానికి సంబంధించినదని నమ్మింది. రాష్ట్రాలకు ఋణ విముక్తి కల్పించే భావనను ఈ సంఘం అనుకూలతను తెలపలేదు. బదులుగా, పునః చెల్లింపు నిబంధనల రూపంలో, కొంత భారాన్ని తగ్గించే విధంగా రాష్ట్రాల ఋణాలను వర్గీకరించాలని సిఫారసు చేసింది. ఏడో ఆర్థిక సంఘం కూడా, రాష్ట్రాల ఋణ విముక్తికి వ్యతిరేకతను తెలిపింది. కానీ, ఋణం తీర్చడంలో పునః చెల్లింపుల కొంత భారాన్ని తగ్గించాలని సిఫారసు చేయడం జరిగింది.

BRAOU

ప్రస్తుత ఋణ చెల్లింపుల నిబంధనలకు సంబంధిచి మాత్రమే కాకుండా, ప్రణాళికేతర మూలధన లోటును కూడా తీసుకోవలసిన చర్యలను సూచించమని ఎనిమిదో ఆర్థిక సంఘాన్ని కోరడం జరిగింది. అందువల్ల, ఈ సంఘం, ఓవర్‌డ్రాఫ్టులు, చిన్న పొదుపు మొత్తాలలో సహా కేంద్రం ఇచ్చిన మిగతా ఋణాలను పరిగణించింది. రాష్ట్రాల ఋణ పరిమాణం 1979-84 మధ్య కాలంలో రెండు రెట్లు (రు. 13,463 కోట్లనుండి రు. 37,406 కోట్లకు) పెరిగింది. అదే సమయంలో, పునః చెల్లింపు సామర్థ్యం తదనుగుణంగా పెరగలేదు. 1984-89 కాలంలో రాష్ట్రాల ప్రణాళికేతర లోటు రు. 6808 కోట్లు ఉంటుందని అంచనా వేయడం జరిగింది. అదే సమయంలో, కేంద్రానికి చెల్లించిన ఋణాలు, వడ్డీతో సహా, రు. 8688 కోట్లు ఉండింది. రాష్ట్రాల ఓవర్‌డ్రాఫ్టులు, కేంద్ర రాష్ట్రాల విత్త సంబంధాలలో అత్యంత ప్రమాదకర సమస్య అని ఈ సంఘం అభిప్రాయపడింది. ఏది ఏమైనా, ఓవర్‌డ్రాఫ్టుల పునః చెల్లింపుల నిబంధనలలో ఏలాంటి మార్పులకు ఈ సంఘం అనుకూలతను చూపలేదు. ఎందుకంటే, అలా చేస్తే రాష్ట్రాలలో విత్త క్రమశిక్షణా రాహిత్యం పెరుగుతుంది. అదేవిధంగా, చిన్న పొదుపు మొత్తాలకు సంబంధించిన ఋణాలను శాశ్వత ఋణాలుగా మార్చకూడదని ఈ సంఘం నిశ్చయించింది. రాష్ట్రాల నిబంధనలలో ఏలాంటి సడలింపునకు ఈ సంఘం అనుకూలతను చూపలేదు. చిన్న పొదుపు మొత్తాల ద్వారా ఇచ్చే ఋణాలు రాష్ట్రాల అవసరాలను బట్టి కాకుండా ఆయా రాష్ట్రాలలో వసూలైన మొత్తాల ఆధారంగా ఇవ్వడం జరిగింది. ఏదైనప్పటికీ, ఈ సంఘం, మిగిలిఉన్న ఋణాలపై రాష్ట్రాలకు క్రమంగా కొంత భారాన్ని తగ్గించింది. ఈ సంఘం, రాష్ట్ర

దేశీయ ఉత్పత్తి (State Domestic Product) లో, 1984 వరకు మిగిలి ఉన్న కేంద్రం ఇచ్చిన ఋణాల నిష్పత్తిని మదింపుచేసి, ఈ నిష్పత్తి విలువల ఆధారంగా రాష్ట్రాలను నాలుగు వర్గాలగా విభజించడం జరిగింది. 1వ వర్గంలో 20 శాతం వరకు ఆరురాష్ట్రాలు ; 2వ వర్గంలో 20 శాతం - 30 శాతం మధ్య ఐదు రాష్ట్రాలు, 3 వ వర్గంలో 33 శాతంనకు మించిన నాలుగు రాష్ట్రాలు ; 4 వ వర్గంలో ప్రత్యేక సమస్యలతో కూడిఉన్న ఏడు పర్వత - రాష్ట్రాలు చేర్చబడినాయి. మొత్తం ప్రణాళికేతర మూలధన లోటు ఆధారంగా ఈ వర్గీకరణను మార్చడం జరిగింది. ఋణాల పునః చెల్లింపు గరిష్ట కాలాన్ని 30 సంవత్సరాలకు పరిమితం చేసి, 1వ వర్గానికి చెందిన రాష్ట్రాల ప్రణాళికేతర మూలధన లోటులో 35 శాతంకు మించకుండా ఋణంలో ఉపశమనం కలిగించాలి. 2, 3, 4 వర్గాలలో ఈ పరిమితులను అనుక్రమంగా 55 శాతం, 75 శాతం, 85 శాతం గా నిశ్చయించడం జరిగింది. ఏడో ఆర్థిక సంఘం సిఫారసుల ఆధారంగా, ఈ సంఘం 15 సంవత్సరాలు, 30 సంవత్సరాలు లోనికి సంఘటితం చేసిన 1979 కు ముందు ఉన్న రాష్ట్రాల ఋణాలను కూడా చేపట్టింది. 1984 కు ముందు ఉన్న రాష్ట్రాల ఋణాలను, 25 సంవత్సరాల నుంచి 30 సంవత్సరాల వాయిదాలలో సంఘటిత పరచడం జరిగింది. 1979-84 కాలంలో, 1984 వరకు రాష్ట్రాలు పొందిన ఋణాలకు సంబంధించి, ప్రతి రాష్ట్రానికి ఈ ఋణాలను ఒకే రూపంలోకి సంఘటిత పరచాలని ఈ సంఘం సిఫారసు చేసింది. ఈ సంఘం, వడ్డీరేట్ల రూపంలో రాష్ట్రాలకు కొంత ఉపశమనం కలిగించింది. ఇంకా, 1984-89 కాలంలో పునః చెల్లింపుకు సిద్ధమవుతున్న రు. 405 కోట్ల ఋణాలను మాఫీ చేసి 12 రాష్ట్రాలకు ఋణ విముక్తిని కలిగించింది.

తొమ్మిదో ఆర్థిక సంఘాన్ని, 1989 వరకు ఉన్న రాష్ట్రాల ఋణ సంపూర్ణస్థితి విశ్లేషించమని కోరడం జరిగింది. ఇంకా, ప్రణాళికేతర మూలధన లోటుతో వ్యవహరించడానికి సరియైన చర్యలను తెలుపుమని కూడా కోరడం జరిగింది. స్వల్పకాలిక అడ్వాన్సులు (రు. 9,778 కోట్లు), స్వల్పకాలిక ఋణాలు మినహాయించి, రాష్ట్రాల మొత్తం ఋణం రు. 79, 643 కోట్లు ఉన్నట్లుగా కనుక్కోడం జరిగింది. అందులో, కేంద్రానికి ఋణపడి ఉన్న మొత్తం రు. 56,052 కోట్లు. ఇంకా, 1990-95 మధ్య కాలంలో పునః చెల్లింపుల ఋణాల మొత్తం రు. 15,529 కోట్లు. రాష్ట్రాల ఉద్ధరణ నిధుల (Amortisation Fund) ను కొనసాగించలేదు. రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలాల లాంటి సంస్థలకు మూడింటిలో రెండోవంతు ఋణాలను రాష్ట్రాలు ఇవ్వడం జరిగింది. దీనికి అనుగుణంగా, రాష్ట్రాలు తమ పునః చెల్లింపు అవసరాలను తీర్చుకోవడం కోసం, ఈ సంస్థల పునః చెల్లింపులు తగినంతగా లేవు. 1989-90 లో రాష్ట్రాలు వాటి కొత్త ఋణాలలో దాదాపు 32 శాతం కేంద్రానికి పునః చెల్లింపుకోసం వినియోగించడమైంది. తొమ్మిదో ఆర్థిక సంఘం, సూత్ర ప్రాయంగా ఋణాల పునః చెల్లింపు నిమిత కాల వివరణ పట్టీలను మార్చడానికి, ఋణాలను మాఫీ చేయడానికి అంగీకరించలేదు. ఏదైనప్పటికీ, ఈ సంఘం రాష్ట్రాలకు కొంతరుణ భారాన్ని తగ్గించింది. పట్టిక 10.5 లో ఆరవ, ఏడో, ఎనిమిదో, తొమ్మిదో ఆర్థిక సంఘాలు రాష్ట్రాలకు కలిగించిన ఋణ విముక్తి వివరాలను తెలియజేస్తుంది.

పైన చర్చించిన ఋణ భారాన్ని తగ్గించే చర్యలు రాష్ట్రాల ఋణ సమస్యకు అంతిమ పరిష్కారం అందించలేవు. ఈ సమస్య మౌలిక కారణాలను కనుక్కొని పరిష్కరించవలసి ఉంటుంది. దీని పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ కలిసి కృషి చేయవలసి ఉంటుంది. ఈ కారకాలు: (i) కేంద్రం తన వ్యయానికి పరిమితిని విధించుకోవాలి. రాష్ట్రాలు కూడా పెరుగుతున్న వ్యయ అవసరాలను తమ వద్ద ఉన్న పరిమితమైన వనరులతో తీర్చుకోవాలని ఒత్తిడి చేయాలి; (ii) కేంద్రం

నుంచి రాష్ట్రాలకు అందే వనరులు, ఋణాలకు బదులుగా, ప్రధానంగా పన్నుల పంపకం, గ్రాంట్ల రూపంలో ఉండాలి. వాస్తవానికి రాష్ట్రాలకు అందే వనరులలో ఋణాలు ఆధిపత్యం వహించాయి. (iii) ఈ ఋణాలలో అధిక భాగం అనుత్పాదక వ్యయం లేదా పాత ఋణాల పునః చెల్లింపు రూపాలలో ఉంటుంది. (iv) రాష్ట్రాల వాణిజ్య సంబంధిత పెట్టుబడుల వల్ల నష్టాలను ఎదుర్కొంటున్నాయి. అంతే కాకుండా, రాష్ట్రాలు తమ తమ పన్నుల సామర్థ్యాన్ని వినియోగించుకోవటం లేదు.

## 10.10 సారాంశం

కేంద్ర ప్రభుత్వ ఋణాన్ని రెండు భాగాలుగా విభజించవచ్చు. అంతర్గత, బహిర్గత ఋణాలు. బహిర్గత ఋణాలను కేంద్ర ప్రభుత్వం మాత్రమే తీసుకోవచ్చు. అంతర్గత ఋణాలు తిరిగి మార్కెట్ ఋణాలు, నిరంతర (ఫ్లోటింగ్) ఋణాలు, ప్రత్యేక నిరంతర ఋణాలు, ఇతర ఋణాలుతో కూడి ఉన్నాయి. బహిర్గత ఋణం, అంతర్గత ఋణం కలిపి పబ్లిక్ ఋణం అంటారు. చిన్న పొదుపు మొత్తాలు, ఇతర స్వల్పకాలిక ఋణాలు, రిజర్వు నిధులు, డిపాజిట్ల రూపంలో కూడా ఋణాల సేకరణ జరుగుతుంది. డిపాజిట్ల రూపంలో కూడా ఋణాల సేకరణ జరుగుతుంది. 1951 కు పూర్వం భారతదేశ ఋణం ఎక్కువగా బహిర్గత రూపంలో ఉండేది. 1951 తరవాత కేంద్ర ప్రభుత్వ ఋణం చాలా వేగంగా పెరిగింది. కేంద్ర ప్రభుత్వ ఋణాలను సాధారణ ప్రజలు, కార్పోరేట్ రంగం కొనడానికి సిద్ధపడలేదు. కాబట్టి, కేంద్ర ప్రభుత్వం" బలవంతపు మార్కెట్‌ను సృష్టించింది. ప్రారంభంలో, కేంద్ర ప్రభుత్వ ఋణంలో అంతర్గత ఋణం భాగం అత్యధికంగా ఉండింది. కాలక్రమేణా, ఇతర ఋణాల భాగం పెరగడం వల్ల అంతర్గత ఋణ భాగం తగ్గింది. 1951-54 కాలంలో కేంద్రం ఋణం మొత్తం సంవత్సరానికి 12.9 శాతం చక్రవృద్ధి చొప్పున పెరిగింది. స్థూల దేశీయోత్పత్తిలో కేంద్ర ప్రభుత్వ ఋణం వృద్ధి చెందింది.

కేంద్ర ప్రభుత్వ ఋణాన్ని ఎక్కువగా భారత రిజర్వు బ్యాంకు, ఇతర బ్యాంకులు, జీవిత భీమా సంస్థలు అందించటం జరిగింది. కుటుంబాల పొదుపు మొత్తాలను పరోక్షంగా వివిధ రూపాలలో ప్రభుత్వం ఋణంగా తీసుకొంది. కేంద్ర ప్రభుత్వ ఋణంలో అధిక భాగం భారత రిజర్వు బ్యాంకు అందించడం వల్ల ద్రవ్యోల్బణ శక్తులు బలపడ్డాయని అభిప్రాయముంది. కేంద్ర ప్రభుత్వ ఋణ భారం, తీసుకొన్న ఋణాన్ని ఏ విధంగా ఉపయోగించబడిందనే దానిపై ఆధారపడి ఉంటుంది. ఋణాలకు ఉత్పాదక పనులకు ఉపయోగిస్తేనే ఋణ భారం పెరగదు. కానీ మనదేశంలో ఋణాన్ని అనుత్పాదక పనులకు ఉపయోగించడం వల్ల ఋణ భారం పెరిగింది. ఈ విధంగా ద్రవ్యోల్బణ శక్తులు బలపడ్డాయి.

రాష్ట్ర ప్రభుత్వాలు వాటి ఋణాలకోసం ఎక్కువగా కేంద్రంపై ఆధారపడి ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తాము పెట్టిన పెట్టుబడులకు తగిన ఆదాయం పొందలేక పోతున్నాయి. అందువల్ల, రాష్ట్రాలు కేంద్రానికి ఋణపడ్డ మొత్తం వేగంగా పెరిగింది. వివిధ ఆర్థిక సంఘాలు రాష్ట్రాల ఋణం మొత్తాన్ని తగ్గించడానికి ప్రయత్నించాయి. ఏది ఏమైనా, మనదేశ ఋణ భారాన్ని తగ్గించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కృషిచేయాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధేతర వ్యయాన్ని తగ్గించాలి.

BRAOU

## పట్టిక -10.1 : కేంద్రప్రభుత్వం ఋణం 1950-51 నుండి 1993-94 వరకు

(రూ. కోట్లలో)

| | 1950-51 | 1960-61 | 1986-87 | 1987-88 | 1988-89 | 1989-90 | 1990-91 | 1991-92 | 1992-93 | 1993-94 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| పబ్లిక్ ఋణం A+B దీనిలో | 2054.33 | 4738.96 | 106,612 | 121,869 | 140,244 | 161,536 | 185,529 | 209,698 | 234,252 | 251,143 |
| అంతర్గత ఋణం | 2022.30 | 3978.00 | 86,313 | 98,648 | 114,499 | 133,193 | 154,004 | 172,750 | 193,035 | 204,690 |
| ) మార్కెటు ఋణం | 1438.40 | 2555.72 | 40,832 | 46,696 | 55,115 | 62,520 | 70,520 | 78,020 | 81,693 | 85,393 |
| i) తిరిగి చెల్లింపుగడువులో ఏర్పడిన ఋణాలు | 6.49 | 22.73 | 48 | 46 | 46 | 46 | 46 | 52 | 52 | 52 |
| i) ప్రత్యేక బాండులు* | - | 19.08 | 1,359 | 1,297 | 1,445 | 1,544 | 1,739 | 1,387 | 1,143 | 1,504 |
| ) కోశ బిల్లులు ** | 364.77 | 1106.29 | 19,876 | 8,028 | 14,839 | 25,959 | 8,031 | 12,827 | 23,460 | 29,793 |
| ) పరిహార, ఇతర బాండులు | - | - | - | - | - | - | - | - | - | - |
| i) అంతర్జాతీయ విత్త సంస్థలకు జారీచేసిన సెక్యూరిటీలు | 212.60 | 274.18 | 4,330 | 5,400 | 6,066 | 6,244 | 6,566 | 8,415 | 14,640 | 15,902 |
| ii)ప్రత్యేక సెక్యూరిటీలలోనికి మార్చిన కోశ బిల్లు | - | - | 18,500 | 36,000 | 36,000 | 36,000 | 66,000 | 71,000 | 71,000 | 71,000 |
| iii)భారత రిజర్వుబ్యాంకుకు జారీచేసిన ఇతర ప్రత్యేక సెక్యూరిటీలు | - | - | 1,367 | 1,177 | 987 | 881 | 1,101 | 1,046 | 1,046 | 1,046 |
| )బాహిర్గత ఋణం | 32.03 | 760.96 | 20,299 | 23,223 | 25,746 | 28,343 | 31,525 | 36,948 | 41,218 | 46,453 |
| ) చిన్న పొదుపు పథకం | 336.87 | 969.99 | 24,725 | 28,358 | 33,833 | 41,791 | 50,100 | 55,755 | 59,955 | 63,855 |

BRAOU

| | 1950-51 | 1960-61 | 1986-87 | 1987-88 | 1988-89 | 1989-90 | 1990-91 | 1991-92 | 1992-93 | 1993-94 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| III) యోగక్షేమ నిధుల మొ.వి. | 95.05 | 289.14 | 5,505 | 6,643 | 7,950 | 9,676 | 11,670 | 13,927 | 16,717 | 19,867 |
| a) రాష్ట్ర యోగక్షేమ | 95.05 | 294.14 | 4,742 | 5,602 | 6,549 | 7,658 | 8,872 | 8,872 | 11,657 | 13,257 |
| b) ప్రజాసంబంధిత యోగక్షేమ | | - | 763 | 1,041 | 1,401 | 2,018 | 2,799 | 3,770 | 5,060 | 6,610 |
| IV) ఇతర అకౌంట్లు*** | 16.10 | 263.23 | 14,698 | 19,526 | 26,752 | 35,597 | 45,336 | 51,818 | 60,474 | 74,818 |
| V) రిజర్వునిధులు, డిపాజిట్లు | 363.05 | 283.92 | 15,007 | 19,165 | 20,992 | 15,592 | 22,922 | 23,464 | 25,083 | 26,777 |
| VI) మొత్తం ఋణం | 8665.40 | 6544.24 | 166,546 | 195,561 | 229,772 | 268,193 | 314,579 | 354,662 | 396,482 | 436,460 |
| దేశ విభజనకు ముందుఉన్న రుణంలో పాకిస్తాన్ మనకు ఋణపడిఉన్నభాగం | 300 | 300 | 300 | 300 | 300 | 300 | 300 | 300 | 300 | 300 |
| (VII) నికర ఋణాలు | 2565.40 | 6244.24 | 166,246 | 195,261 | 229,472 | 287,893 | 314,279 | 354,362 | 396,182 | 436,160 |

* పరిహార, ఇతర బాండులు, బంగారం బాండులు - 1993 ఇమిడి ఉంటాయి.

** 1988-89 నుండి 182 - రోజుల ట్రెజరీ బిల్లులు, 1950-51 లో కోశ డిపాజిట్ల రసీదులు, 364-రోజులు కోశ బిల్లులు ఇమిడి ఉంటాయి.

*** కేంద్రప్రభుత్వం బడ్జెట్ పై వివరణాత్మక మెమోరండము.

BRAOU

### పట్టిక - 10.2 : భారతప్రభుత్వంచే ఉత్పాదితం చేయబడిన ద్రవ్యం యొక్క వినియోగం - 1950-51 నుండి 1993-94 వరకు

(రూ.లు కోట్లలో)

| | 1950-51 | 1960-61 | 1986-87 | 1987-88 | 1988-89 | 1989-90 | 1990-91 | 1991-92 | 1992-93 | 1993-94 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| A. మూలధన వ్యయం | 1488.01 | 3590.21 | 72,700 | 83,573 | 94,913 | 108,648 | 122,016 | 135,947 | 152,249 | 168,545 |
| 1. సాధారణ సేవలు | 496.74 | 956.10 | 14,076 | 17,426 | 21,515 | 26,051 | 31:023 | 31,684 | 37,332 | 43,513 |
| 2. సామాజిక సేవలు | 26.25 | 956.10 | 14.076 | 17,426 | 21,515 | 26,051 | 31,023 | 31,684 | 37,332 | 43,513 |
| 3. ఆర్థిక సేవలు | 965.02 | 557.28 | 55,501 | 63,525 | 70,371 | 79,188 | 87,244 | 100,194 | 110,221 | 119,495 |
| B. కేంద్రప్రభుత్వంచే ఇవ్వబడిన రుణాలు వీటిలో | 220.68 | 2,534.48 | 71,076 | 79,237 | 89,390 | 100,976 | 114,725 | 126,403 | 138,088 | 147,121 |
| వీటిలో రాష్ట్ర ప్రభుత్వాలకు | 195.58 | 1909.63 | 42,634 | 49,407 | 56,115 | 64,049 | 26,741 | 262,350 | 289,337 | 315,666 |
| C. కేంద్రప్రభుత్వంచే ఇవ్వబడిన రుణాలు, మూలధన వ్యయం మొత్తం A+B | 1,708.69 | 6,124.69 | 143,776 | 162,810 | 184,303 | 209,623 | 236,741 | 262,350 | 289,337 | 315,666 |
| D. మొత్తం ఋణాలు | 2865.40 | 6,544.24 | 164,546 | 192,561 | 229,772 | 268,892 | 314,558 | 354,662 | 396482 | 436,460 |
| E. (c) పై (D) యొక్క అధిక్యత | 1156.71 | 419.55 | 22,770 | 32,751 | 45,469 | 58,569 | 77,817 | 92,312 | 107,145 | 120,793 |
| F. (D) లో (E) యొక్క శాతం | 40.37 | 6.41 | 13.67 | 16.75 | 19,79 | 21,84 | 24,75 | 26.03 | 27.02 | 27,68 |

మూలం : కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పై వివరణాత్మక మెమోరాండం.

BRAOU

## పట్టిక - 10.3 : రాష్ట్రాల ఋణ పరిస్థితి - 1952 నుండి 1969 వరకు

(రూ.లు కోట్లలో)

| | 1952 | 1956 | 1961 | 1966 | 1967 | 1968 | 1969 |
|---|---|---|---|---|---|---|---|
| | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| A. పబ్లిక్ ఋణం | 390.20 | 1210.08 | 2605.98 | 5281.14 | 863.92 | 6466.67 | 6989.95 |
| | (86.09) | (93.3) | (95.1) | (95.8) | (95.8) | (95.6) | (95.1) |
| i. శాశ్వత ఋణం | 134.02 | 157.17 | 500.02 | 827.14 | 910.85 | 958.93 | 1046.62 |
| దీనిలో | (29.9) | (19.8) | (18.2) | (15.0) | (14.9) | (14.6) | (14.2) |
| మార్కెట్ ఋణాలు | 131.43 | 222.44 | 409.93 | 719.84 | 821.29 | 890.77 | 958.54 |
| | (28.2) | (17.0) | (14.9) | (13.1) | (13.4) | (13.2) | (13.0) |
| ii. ఫ్లోటింగ్ | 15.70 | 10.28 | 41.74 | 189.26 | 75.34 | 102.52 | 241.49 |
| | (3.4) | (0.8) | (1.5) | (3.4) | (1.2) | (1.5) | (2.5) |
| iii. కేంద్రప్రభుత్వం నుండి | 240.48 | 942.63 | 2013.99 | 4103.87 | 4703.89 | 5190.19 | 5499.89 |
| తీసుకొన్న ఋణాలు | (53.6) | (72.7) | (73.5) | (74.4) | (76.8) | (74.7) | (74.8) |
| iv. ఇతర ఋణాలు | - | - | 50.24 | 161.87 | 174.44 | 184.03 | 210.05 |
| | - | - | (1.8) | (2.09) | (2.08) | (2.8) | (2.7) |
| B. స్వల్పకాలిక ఋణం | 58.46 | 86.48 | 133.45 | 230.64 | 260.30 | 300.43 | 359.88 |
| దీనిలో | (6.7) | (4.9) | (4.2) | (4.2) | (4.4) | (4.9) | (4.9) |
| i. రాష్ట్ర యోగక్షేమ విధులు | 40.73 | 65.42 | 112.82 | 200.35 | 226.56 | 262.53 | 317.00 |
| | (9.8) | (4.0) | (4.1) | (3.6) | (3.7) | (3.9) | 4.3) |
| మొత్తం ఋణం A+B | 448.66 | 1296.56 | 2739.43 | 5511.78 | 6124.12 | 6767.10 | 7348.83 |

సూచన: కుండలీకరణాలలో ఉన్న అంకెలు ఋణం మొత్తంలో ఆయా అంకెల నిష్పత్తులను సూచిస్తాయి.

మూలం : భారత రిజర్వు బ్యాంకు, 1969-70 యొక్క కరెన్సీ మరియు విత్తం పై నివేదిక ప్రకటన - 72.

BRAOU

## పట్టిక - 10.4 : రాష్ట్రాల స్థితి - (1961 నుండి 1992 వరకు)

(రూ.లు కోట్లలో)

| | 1961 | 1966 | 1971 | 1976 | 1981 | 1986 | 1987 | 1988 | 1989 | 1990 | 1991 | 1992 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| I. అంతర్గత ఋణం | 592 | 1178 | 1847 | 2893 | 4443 | 8312 | 9288 | 11073 | 13436 | 16417 | 19633 | 22815 |
| | (21.6) | (21.3) | (21.1) | (21.2) | (18.5) | (16.3) | (16.0) | (16.5) | (17.2) | (18.0) | (18.2) | (18.3) |
| a. మార్కెట్ ఋణాలు బాండులు | 592 | 827 | 1223 | 2507 | 30.42 | 6151 | 7296 | 8793 | 10717 | 12920 | 15438 | 18460 |
| | (18.3) | (15.0) | (14.1) | (15.4) | (12.7) | (12.6) | (12.6) | (13.1) | (13.7) | (14.1) | (14.3) | (14.8) |
| i. మార్కెట్ ఋణాలు | 410 | 720 | 1143 | 2033 | 2983 | 6110 | 7257 | 8779 | 10712 | 12919 | 15437 | 18460 |
| | (15.0) | (13.1) | (13.1) | (14.8) | (12.5) | (120) | 12.5) | 13.1) | (13.7) | (14.1) | (14.3) | (14.8) |
| 2. పరిహార ఇతర బాండులు | 90 | 107 | 90 | 74 | 59 | 40 | 39 | 14 | 5 | 1 | 1 | - |
| | (3.3) | (1.9) | (1.0) | (0.5) | (0.2) | (0.1) | (0.1) | (-) | (-) | (-) | (-) | (-) |
| b. భారతరిజర్వు బ్యాంకునుండి స్వల్పకాలిక అడ్వాన్సులు | 42 | 187 | 375 | 287 | 482 | 523 | 413 | 328 | 599 | 863 | 779 | 673 |
| | (1.5) | (3.4) | (4.3) | (2.1) | (2.0) | (1.0) | (0.7) | (0.5) | (0.8) | (0.9) | (0.7) | (0.5) |
| c. బ్యాంకు సంస్థలనుండి ఋణాలు | 50 | 162 | 230 | 499 | 919 | 1638 | 1574 | 1952 | 2120 | 2634 | 3416 | 3682 |
| | (1.8) | (2.9) | (2.7) | (3.6) | (3.8) | (3.2) | (2.7) | (2.9) | (2.7) | (2.9) | (3.2) | (3.0) |
| ii. కేంద్రప్రభుత్వం నుండి ఋణాలు అడ్వాన్సులు | 2014 | 4110 | 6365 | 9682 | 17071 | 36984 | 41970 | 47602 | 54292 | 62210 | 72564 | 83571 |
| | (73.5) | (74.5) | (72.8) | (70.4) | (71.2) | (72.0) | (72.1) | (70.9) | (69.4) | (68.1) | (67.3) | (67.0) |
| iii. యోగక్షేమ నిధులు మొ. దీనిలో | 133 | 231 | 537 | 1142 | 2463 | 5817 | 6859 | 8487 | 10456 | 12663 | 15663 | 18322 |
| | (4.1) | (6.1) | (8.8) | (103) | (10.6) | (11.4) | (11.8) | (12.6) | (13.4) | (14.0) | (14.5) | (14.7) |
| రాష్ట్రయోగక్షేమ నిధులు | 112 | 200 | 471 | 1022 | 2185 | 5367 | 6183 | 7478 | 7073 | 10970 | 13348 | 15455 |
| | (4.1) | (3.6) | (5.4) | (7.5) | (9.1) | (10.5) | (10.7) | (11.1) | (11.6) | (12.0) | (12.4) | (12.4) |
| iv. మొత్తం ఋణం | 2739 | 5519 | 8749 | 13717 | 23977 | 51113 | 57912 | 67162 | 78184 | 91390 | 107860 | 124708 |

సూచన : కుండలీకరణాలలో నున్న అంకెలు, మొత్తం ఋణాలలో వాటి వాటి నిష్పత్తిని తెలుపుతాయి. వర్గీకరణలో మార్పులవల్ల, 1973 తర్వాత తెలుపబడిన అంకెలు, ఇంత ముందు సంవత్సరాల అంకెలతో ఖచ్చితంగా పోల్చజాలం. 2వ శీర్షిక క్రింద చేర్చబడిన అంకెలలో, 1983 నుండి కేంద్రం రాష్ట్రాలకు ఇచ్చిన మధ్యకాలిక ఋణాలు చేర్చబడినాయి. భారత రిజర్వు బ్యాంకు యొక్క బులిటిన్, కరెన్సీ, విత్తంపై నివేదిక 7వ ఆర్థిక సంవత్సరం యొక్క నివేదిక

BRAOU

## పట్టిక - 10.5 : రాష్ట్రాలకు కలిగించిన ఋణ విముక్తి

రూ.లు కోట్లలో

| రాష్ట్రము | ఆరవ ఆర్థిక సంఘం | ఏడవ ఆర్థిక సంఘం | ఎనిమిదవ ఆర్థిక సంఘం | తొమ్మిదవ ఆర్థిక సంఘం |
|---|---|---|---|---|
| ఆంధ్రప్రదేశ్ | 191.20 | 135.63 | 203.64 | 43.74 |
| అరుణాచలప్రదేశ్ | - | - | - | 117.31 |
| అస్సాం | 162.49 | 112.20 | 205.50 | 49.69 |
| బీహార్ | 133.35 | 182.62 | 330.98 | 27.64 |
| గోవా | - | - | - | 28.84 |
| గుజరాత్ | 36.35 | 108.02 | 17.80 | 82.67 |
| హర్యానా | 33.14 | 38.29 | 31.79 | 7.96 |
| హిమాచల్ ప్రదేశ్ | 34.57 | 30.37 | 16.52 | 4.57 |
| జమ్మూ, కాశ్మీర్ | 133.43 | 133.79 | 212.72 | 43.25 |
| కర్ణాటక | 127.04 | 39.53 | 48.45 | 26.27 |
| కేరళ | 109.77 | 115.09 | 53.80 | 16.43 |
| మధ్యప్రదేశ్ | 87.16 | 147.34 | 143.65 | 130.72 |
| మహారాష్ట్ర | 66.58 | 160.78 | 27.83 | 40.41 |
| మణిపూర్ | 15.23 | 11.83 | 11.18 | 1.61 |
| మేఘాలయ | 7.64 | 5.94 | 6.39 | 1.30 |
| మిజోరాం | - | - | - | 51.72 |
| నాగాలాండు | 5.84 | 18.59 | 7.81 | 2.18 |
| ఒరిస్సా | 157.32 | 96.48 | 195.62 | 28.69 |
| పంజాబ్ | 15.18 | 60.57 | 38.71 | 6.45 |
| రాజస్థాన్ | 258.14 | 137.98 | 239.41 | 143.98 |
| సిక్కిం | - | 0.66 | 3.07 | 0.95 |
| తమిళనాడు | 87.05 | 49.93 | 28.19 | 34.31 |
| త్రిపుర | 14.35 | 10.55 | 2.57 | 1.77 |
| ఉత్తరప్రదేశ్ | 150.77 | 367.63 | 337.92 | 71.91 |
| పశ్చిమ బెంగాల్ | 143.12 | 191.93 | 120.84 | 11.25 |
| మొత్తం | 1969.62 | 2155.80 | 2285.38 | 975.62 |

మూలం : ఆర్థిక సంఘాల నివేదికలు

BRAOU

## 10.11 నమూనా పరీక్షా ప్రశ్నలు

I. ఈ క్రింది వానికి జవాబులు వ్రాయండి.

1. కేంద్రప్రభుత్వ ఋణం యొక్క వృద్ధి, కూర్పు, స్వీయత్వ సరళిని వివరింపుము.

2. రాష్ట్ర ప్రభుత్వాల ఋణం యొక్క వృద్ధి, స్వీయత్వ సరళి, భారాన్ని వివరింపుము.

3. రాష్ట్ర ప్రభుత్వాల ఋణాలను తగ్గించటానికి వివిధ ఆర్థిక సంఘాలు చేసిన సూచనలను తెలుపుము.

## 10.12 పదకోశం

| | | |
|---|---|---|
| Ways & Means Advances | : | స్వల్పకాలిక అడ్వాన్సులు |
| Public Debt | : | ప్రభుత్వ ఋణం |
| Floating Loans | : | నిరంతర (ఫ్లోటింగ్) ఋణాలు |
| Internal Debt | : | అంతర్గత ఋణం |
| External Debt | : | బహిర్గత ఋణం |
| Provident Funds | : | యోగక్షేమ నిధులు |
| International Monetory Fund | : | అంతర్జాతీయ ద్రవ్యనిధులు |
| Compensation Bonds | : | పరిహార బాండులు |
| Special Bearer Bonds | : | ప్రత్యేక వాహక బాండుల |
| Capital Investment Bonds | : | మూలధన పెట్టుబడి బాండులు |
| National rural development Bonds | : | జాతీయ గ్రామీణ అభివృద్ధి బాండులు |
| Funded Debt | : | దీర్ఘకాలిక ఋణం |
| Unfunded Debt | : | స్వల్పకాలిక ఋణం |
| Debt - Service ratio | : | ఋణ నిర్వహణ నిష్పత్తి |
| Direct taxes | : | ప్రత్యక్ష పన్నులు |
| Indirect Taxes | : | పరోక్ష పన్నులు |
| Finance Commission | : | ఆర్థిక సంఘం |

BRAOU

| | | |
|---|---|---|
| Ownership Pattern | : | స్వీయత్వ సరళి |
| Maturity Pattern | : | పక్వత సరళి |
| Balance of Payments | : | విదేశీ చెల్లింపుల శేషం |

## 10.13 సంప్రదింపు గ్రంథాలు

1. H.L. Bhatia, : **Public Finance, Vikas Publishing House, Delhi - 1994.**

2. R.B.I. : **Reserve Bank of India Bulletin, Bombay**

3. D.N. Gadhok, : **Parliamentary Control - Govt. Expenditure, Sterting, Delhi, 1976**

రచయిత. డా. ఎస్. సుధాకర్
SIMs & PR by Dr B.S. Rao

—

BRAOU

# ఖండం - V: పెట్టుబడి ప్రాతిపదికలు

ఈ ఖండంలో మొదటి భాగంలో వివిధ ఆర్థిక వ్యవస్థలలో అమలులోనున్న ధరలవిధానం. ప్రజోపయోగ సంస్థల భావన, ప్రాముఖ్యత; లక్ష్యాలను వాటి ధరల విధానాన్ని గూర్చి విపులంగా చర్చించాం. రెండవ, మూడవ భాగంలో ప్రభుత్వ రంగ సంస్థల ధరల విధానం, వివిధ సిద్ధాంతాలు, వ్యయ ప్రయోజన సిద్ధాంతాల అధ్యయన గురించి తెలుసుకొందాం. చివరి భాగంలో పెట్టుబడి సూత్రాల వర్గీకరణ వివిధ సాంప్రదాయక ప్రాతిపదికలు విపులంగా తెలుసుకొందాం.

**ఈ ఖండంలో మొత్తం నాలుగు భాగాలు పొందుపర్చాం.**

భాగం - 11 : ప్రజోపయోగ సంస్థల ధరల విధానం

భాగం - 12 : ప్రభుత్వరంగ సంస్థల ధరల విధానం - భారత దేశంలో ధరల యంత్రాంగం

భాగం - 13 : పథకాల మూల్యాంకనం - వ్యయ, ప్రయోజన విశ్లేషణ, సమస్యలు

భాగం - 14 : పెట్టుబడి పథకాల మూల్యాంకన పద్ధతులు

BRAOU

# భాగం-11 : ప్రజోపయోగ సంస్థల ధరల విధానం

విషయక్రమం


11.0 లక్ష్యాలు

11.1 పరిచయం

11.2. వివిధ ఆర్థిక వ్యవస్థలలో ధరల విధానం

11.3 ప్రజోపయోగ, ప్రభుత్వరంగ సంస్థల భావనలు, ప్రాముఖ్యం

11.4 ప్రజోపయోగ సంస్థలు

11.4.1 నిర్వచనం, ప్రాముఖ్యం

11.4.2 ప్రజోపయోగ సంస్థల లక్షణాలు

11.4.2.1 సహజ లేదా శాసనపరమైన ఏకస్వామ్యాలు

11.4.2.2 సేవా ఉత్పత్తులు

11.4.2.3 ఉత్పత్తి అస్థిరత్వం లేదా నిలువ చేయడానికి వీలుండదు

11.4.2.4 నిరవధిక డిమాండ్

11.4.2.5 సజాతీయ లేదా ఏకరూప గుణాత్మక ఉత్పత్తి

11.5 ప్రజోపయోగ సంస్థల ధరల విధానం

11.6 ప్రజోపయోగ సంస్థల నిర్వహణ, లోపాలు - ఏకస్వామ్య అధికార దుర్వినియోగం

11.6.1 ప్రజోపయోగ సంస్థలకు క్రమబద్ధం చేయడానికి, నియంత్రించడానికి మార్గాలు

16.7 సారాంశం

16.8 నమూనా పరీక్షా ప్రశ్నలు

16.9 పదకోశం

16.10 సంప్రదింపు గ్రంథాలు


## 11.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివితే మీరు;

- ప్రజోపయోగ, ప్రభుత్వరంగ సంస్థల భావన, ప్రాముఖ్యతను తెలుసుకొంటారు.



BRAOU

- వివిధ ఆర్థిక వ్యవస్థలలో ధరల విధానం ఎలావున్నదో అర్థంచేసుకొంటారు.
- ప్రజోపయోగ సంస్థలలో ధరల విధానంను తెలుసుకొంటారు.

## 11.1 పరిచయం

ప్రభుత్వ విత్త శాస్త్రంలో పెట్టుబడి ప్రాతిపదికలు అన్న సమగ్ర అంశాన్ని చర్చించడానికి తొలి పలుకుగా ఈ భాగం, ఇంకా రాబోయే భాగమందు ఉపయోగపడ ప్రతి దేశంలో అనాదిగా వివిధ చారిత్రక, సాంఘిక, ఆర్థిక సైనిక, పరమైన కారణాలవల్ల అనేక రకాల ప్రజోపయోగ సేవా సంస్థలు, ప్రభుత్వ రంగసంస్థలు స్థాపితమయ్యాయి. కొంత సమర్థతతో పనిచేస్తున్న వీటి యజమానులు కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాలు కొన్ని సందర్భాలలో ఈ మూడు రకాల ప్రభుత్వాల ఉమ్మడి యాజమాన్యం కూడా ఉండవచ్చు. యాజమాన్య స్వభావం ఏ విధంగా ఉన్నప్పటికీ, వాటి ఉద్దేశం ఒకటే. సామూహిక కోరికలను, సమాజ శ్రేయస్సును వృద్ధి చేయుటం వాటి ప్రధాన ధ్యేయం. అయితే, ఈ ఉద్దేశ సాధన వాటి ఉత్పత్తి తరహాపై, వ్యయాలపై, స్థాపితశక్తి (Installed Capacity), అవి విధించే ధరలు, మొదలయినవాటిపై ఆధారపడి ఉంటుంది. ఈ భాగంలో ప్రభుత్వ ఆధీనంలోని సేవా, ఉత్పత్తి సంస్థల ప్రాముఖ్యాన్ని వివరించి, ప్రజోపయోగ సంస్థల ధరల విధానాన్ని పరిశీలిద్దాం. వాటి ధరలు విధానాన్ని తెలుసుకొనటానికి ముందు, వివిధ ఆర్థిక వ్యవస్థలలో స్థూలంగా ధరల నిర్ణయం ఏ విధంగా జరుగుతుందో తెలుసుకొందాం.

## 11.2 వివిధ ఆర్థిక వ్యవస్థలలో ధరల విధానం

ప్రస్తుత ప్రపంచంలో సుమారు 180 దేశాలున్నాయి. వీటిలో స్థూలంగా, మూడు రకాల ఆర్థిక వ్యవస్థలున్నాయి. వీటినే పెట్టుబడిదారీ, సామ్యవాద, మిశ్రమ ఆర్థిక విధానాలంటారు. ఈ మూడింటిలో ధరల నిర్ణయం ఒకే విధంగా (Uniform) జరగదు.

BRAOU

సామ్యవాద ఆర్థికవ్యవస్థను ఒక విధంగా ప్రభుత్వ సంస్థల సమూహంగా భావించవచ్చు. కేంద్ర ప్రణాళికా యంత్రాంగం ధర నిర్ణయాన్ని చేపడుతుంది. మార్కెట్ శక్తులకు ప్రాముఖ్యమివ్వకుండా, ఛాయా ధరల (Shadow Prices) భావనతో సాంఘిక ప్రయోజనాల దృష్ట్యా వివిధ వస్తుసేవల ధరలను నిర్ణయిస్తారు. పెట్టుబడిదారీ వ్యవస్థలో మార్కెట్ యంత్రాంగం అంటే సప్లయ్, డిమాండ్ శక్తులు-ధరలను నిర్ణయిస్తాయి. సాధారణంగా ప్రభుత్వ జోక్యం ఉండదు. ప్రభుత్వరంగ వాణిజ్య యూనిట్లు కూడా పోటీ పరిస్థితులలో పనిచేయవలసి ఉంటుంది. ప్రభుత్వం ఇట్టి సంస్థలకు ఏకస్వామ్యాన్ని లేదా రక్షణ కల్పించదు.

మిశ్రమ ఆర్థిక వ్యవస్థలలో ధర నిర్ణయ విషయంలో పెట్టుబడిదారీ, సామ్యవాద వ్యవస్థల లో ఎదురుకాని సమస్యలు ఉద్భవిస్తాయి.

మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో ధరలను కేంద్ర ప్రణాళికా అధికారులు కానీ లేదా డిమాండ్ సప్లై శక్తులు కానీ ధరలను నియంత్రించలేవు. ఈ పరిస్థితిలో ధరలను నియంత్రించడానికి ఒకే ఒక నిర్దిష్ట సూత్రంకానీ సిద్ధాంతంకానీ లేదు.

ప్రభుత్వరంగ సంస్థల ధరల విధానానికి, ప్రభుత్వ పెట్టుబడి విధానంతో సంబంధం ఉంటుంది. అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఉద్దేశపూర్వకంగా (deliberately) ప్రజాధనాన్ని భారీ కీలక పరిశ్రమలలో

(Heavy & key industries) అవస్థాపనారంగం (Infrastructural Sector) లో, అత్యవసర వస్తూత్పత్తి రంగంలో పెట్టుబడి చేయడం జరుగుతుంది. మిశ్రమ ఆర్థిక వ్యవస్థలలో ప్రభుత్వ రంగ సంస్థల ధరల విధానం సంస్థల స్థాపిత శక్తిని (installed capacity) సంతృప్తికరంగా ఉపయోగించుకొనే విధంగా ఉంటూ, ఉత్పత్తి వ్యయాలను రాబట్టుకోవడమే కాకుండా, మిగుళ్ళను ఏర్పరచే విధంగా ఉండాలని భావించడం జరుగుతుంది. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఇది అత్యంత అవసరం. ఈ సంస్థలు స్వయం సంవృద్ధి చెందేవిగానూ, ఆర్థికపరంగా సుస్థిరంగా ఉంటూ (Stable & Viable) మిగుళ్ళ ద్వారా ఆర్థిక సౌభాగ్యాన్ని చేరుకోవడంలో తమవంతు వాటాను అందజేసేవిగా ఉండాలని కాంక్షించడమవుతుంది. సంక్షిప్తంగా మూలధన కల్పనను చేపట్టి సత్వర సాంఘిక ఆర్థికాభివృద్ధికి సహకరించేవిధంగా ప్రభుత్వ రంగసంస్థల విధానం ఉండాలి.

## 11.3 ప్రజోపయోగ, ప్రభుత్వ రంగ సంస్థ భావనలు, ప్రాముఖ్యం

కొన్ని దేశాలలో ప్రజోపయోగ, ప్రభుత్వరంగ సంస్థలు రెండూ కూడా ప్రభుత్వ యాజమాన్యంలో పనిచేస్తున్నాయి. కానీ సైద్ధాంతికంగా, వ్యావహారికంగా ఈ రెండు రకాల సంస్థల ఉద్దేశాలు వేరు, ఉత్పత్తి చేసే వస్తువుల సముదాయం వేరు. ఇంకా యాజమాన్యం వేరు వేరుగా ఉండవచ్చు. సాధారణంగా ప్రభుత్వరంగ సంస్థలు వాణిజ్య పరమైన భౌతిక వస్తువులను, విత్తపరమైన ఇంకా ఇతర రకాల సేవలను ఉత్పత్తి చేయటానికి వ్యవస్థీకరించడం జరుగుతుంది. ఏ వస్తువునైనా ప్రైవేట్ రంగం వలెనే ప్రభుత్వరంగం కూడా ఉత్పత్తి చేయవచ్చు. కానీ ప్రజోపయోగ సంస్థలు కొన్ని నిర్దిష్ట సామాజిక శ్రేయస్సుకు సంబంధించిన సేవలను మాత్రమే చేపడతాయి. ఈ రెండు రకాల సంస్థల భేదాల వివరాలను వాయిదావేసి, మొదట ప్రజోపయోగ సంస్థల గురించి తెలుసుకుందాం.

## 11.4 ప్రజోపయోగ సంస్థలు

BRAOU

ప్రజోపయోగ సంస్థలంటేమిటి? దాని ప్రాముఖ్యతను తెలుసుకుంటూ, ఈ సంస్థలకు వుండే ప్రత్యక్ష లోపాలను మనం పరిశీలిద్దాం.

### 11.4.1 నిర్వచనం, ప్రాముఖ్యం

ప్రతి దేశంలో సనాతనంగా ప్రజోపయోగ సంస్థలు నెలకొల్పబడి, సామాజిక శ్రేయస్సుకు కృషి చేస్తున్నాయి. వీటిని ఒక పరిశ్రమల సమూహంగా తెలపవచ్చు. ప్రధానంగా ఇవి సేవలను సప్లయ్ చేసే సంఘపరమైన సంస్థలు. ఇవి వివిధ రకాలైన రవాణా, సమాచార సేవలను, నీరు, విద్యుచ్ఛక్తి, వంటగ్యాసు వంటి మొదలగు అత్యవసర వస్తువులను సప్లయ్ చేస్తాయి. పారిశుద్ధ్యం, మురికినీరు చెత్తాచెదారముల తీసివేత వంటి సేవలు కూడా వీటిలో ఒక భాగం. ప్రజాశ్రేయస్సు ఈ పరిశ్రమల లేదా సంస్థల ముఖ్యలక్షణం, ఉద్దేశం కూడా అని సప్లయ్ చేసే వస్తుసేవలు సమాజ ఆర్థికాభివృద్ధికి అత్యవసరం కావటం వల్ల వాటిని ప్రజల అవశ్యకాలుగా తెలపడం జరిగింది. సాధారణంగా ఈ సేవా సంస్థలకు సహజ లేదా శాసనపరమైన ఏకస్వామ్యం ఉండి ప్రజాశ్రేయస్సును, సామాజికకోరికలను తృప్తి పరచడానికి కృషిచేస్తాయి. కాబట్టి అవి పనిచేసే తీరు, వాటి ధరలను పరిశీలించడానికి ప్రత్యేక విధానాన్ని అనుసరించాలి.

### 11.4.2 ప్రజోపయోగ సంస్థల ప్రత్యేక లక్షణాలు (Peculiarities)

ఈ సంస్థలకు కొన్ని ప్రత్యేక లక్షణాలు ఉండటంవల్ల వాటిని ఇతర సంస్థల నుంచి సులభంగా వేరుచేయవచ్చు. అవి ఉత్పత్తిచేసే వస్తుసేవల స్వభావాలను బట్టి, ఆయా ఉత్పత్తులలో ఇమిడి ఉన్న ప్రత్యేక స్థితులను బట్టి, ప్రజోపయోగ సంస్థలను సులభంగా ఇతర సంస్థల నుంచి విడదీయవచ్చు. విశ్లేషణ, అవగాహన సౌకర్యానికి వాటి ప్రత్యేక లక్షణాలను 5 భాగాలలో వర్గీకరించాం.

#### 11.4.2.1 సహజ లేదా శాసనపరమైన ఏకస్వామ్యాలు

దాదాపు ప్రజోపయోగ కంపెనీలన్నిటికీ సహజ సిద్ధంగా ఏకస్వామ్యాన్ని (Natural Monopoly) లేదా శాసనపరమైన చట్టబద్ధమైన ఏకస్వామ్యం ఉంటుంది. ఏకస్వామ్యం ఉండడం వీటికి అవసరం. చౌకగా జన బాహుళ్యానికి పెద్ద మొత్తంలో సేవలను ఉత్పత్తి చేయవలసి ఉండటంవల్ల స్థిర పెట్టుబడి అధికంగా ఉంటుంది. కాబట్టి ఏకస్వామ్య అధికారం వాటికి అవసరం.

#### 11.4.2.2 సేవా ఉత్పత్తులు

విశాలంగా పరిశీలిస్తే ఈ సంస్థలన్నీ సేవలను (భౌతికం కానివి) సంఘానికి సామూహికంగా సమకూరుస్తాయి. రవాణా పారిశుద్ధ్యం, తంతి తపాలా, దూరదర్శిని అందించేవి సేవలని ప్రత్యేకంగా తెలపనవసరం లేదు. తాగేనీరు, వంటగ్యాసు, విద్యుచ్ఛక్తి పదార్థాలుగా కూడా అంతిమంలో సేవలే. వీటిని భౌతికంగా పదార్థాలుగా భావించినప్పటికీ వాటి స్థిరత్వం నిలకడగా నిరాఘాటంగా వ్యక్తుల గృహాలకు సరఫరా చెయ్యడం సేవలకు సంబంధించినదిగా గుర్తించాలి.

#### 11.4.2.3 ఉత్పత్తి అస్థిరత్వం లేదా నిలువచేయడానికి వీలుండదు

B.R.A.O.U

దాదాపు అన్ని రకాల ప్రజోపయోగ సేవలను, ఖనిజ పదార్థాలు, ఆహార ధాన్యాలు, పారిశ్రామిక వస్తువుల మాదిరి నిలువచేయడానికి వీలుండదు. గ్యాసు, త్రాగేనీరును నిలువ చేయడానికి వీలున్నప్పటికీ, వ్యయాలు భరించలేనంతగా ఉంటాయి. అంటే అధిక వ్యయప్రయాసాలు ఇమిడి ఉండటంవల్ల వాటిని గణనీయంగా నిలువచేయడం సాధ్యపడదు. వాటి సప్లయ్ స్థిరంగా ఉండదు. ఒక రోజునుంచి మరొక రోజుకు, ఒకేరోజు వివిధ సమయాలలో వేరువేరుగా వాటి సప్లయ్‌లను సర్దుబాటు చేయవలసి ఉంటుంది. పండుగలు, సెలవులు, కార్యాలయాలు - పరిశ్రమల ప్రారంభ అంతిమ పని కాలాలను బట్టి ప్రత్యేక కాలాపాలను ప్రజలు చేపట్టినప్పుడు. (ఉదా. జాతరాలు, ప్రదర్శనాలు, వేడుకలు) ఈ సంస్థల ఉత్పత్తి సప్లయ్‌లలో విశేష మార్పులుంటాయి. రవాణా, విద్యుచ్ఛక్తి వాడకంలో పీక్ - స్లాక్ (అత్యధిక, అత్యల్ప డిమాండ్)లు అందరికీ తెలుసు. ఇట్లాంటి వాటిని, ఆకస్మికంగా ఏర్పడే డిమాండ్‌లను తట్టుకొనడానికి ప్రజోపయోగ సంస్థలకు తప్పనిసరిగా ఒక విధంగా అనవసరమైన అధిక ఉత్పత్తి స్థాపిత శక్తి (installaled capacity)ని, నిలవలు ఉండాలి.

#### 11.4.2.4 నిరవధిక డిమాండ్

మిగతా వస్తువుల మాదిరి కాకుండా దినంలో, దాదాపు 24 గంటలు వీటిని ప్రజలు డిమాండ్ చేస్తారు. (ఉదా. నీరు, విద్యుచ్ఛక్తి, దూరవాణి, మొ.) రాత్రి, పగలు ఈ సంస్థలు వివిధ ఉత్పత్తి సాంద్రతలలో పనిచేస్తాయి. వాటిని కచ్చితమైన ఏ ఒక్క రోజు లేదా గంటల విరామ సమయాలు ఉండవు. ఒకరకంగా వీటి సేవలు రక్షక భటులు, రక్షణ దళాల సేవలను పోలి ఉంటాయి.

### 11.4.2.5 సజాతీయ లేదా ఏకరూపగుణాత్మక ఉత్పత్తి

ఈ సంస్థలు అన్ని వర్గాల వారికి, అన్ని సమయాలలో, వివిధ ప్రయోజనాలకు, ఒకేవిధంగా తమ ఉత్పత్తిని సప్లయ్ చేస్తాయి. వీటి వస్తువుల వైవిధ్యం ఉండదు. విద్యుత్ఛక్తి సప్లయ్ ఒక నిర్దేశ వోల్టేజితో, నీటిని ఒక రకమైన స్వచ్ఛతతో అందరికీ సప్లయ్ చేయడం జరుగుతుంది.

### 11.4.2.6 బదిలీ చేయడానికి / తిరిగి అమ్మటానికి వీలుండదు

వాటి ఉత్పత్తులు సేవలు కావడం వల్ల, వాటికి ఏకస్వామ్యం ఉండటం వల్ల, వ్యక్తులు వాటి సేవలను ఇతరుల నుంచి పొందవీలుండదు. విద్యుత్ఛక్తి కావలసిన వారు నేరుగా విద్యుచ్ఛక్తి బోర్డునుంచి మాత్రమే కొనవలసి ఉంటుంది. వాటి సేవల ధర అధికంగా ఉన్నా, గుణాత్మకంగా లేకున్నా ఇతరుల నుంచి కొనడానికి అవకాశం లేదు.

## 11.5 ప్రజోపయోగ సంస్థల ధరల విధానం

సాధారణంగా ఈ సంస్థలు విచక్షణాత్మక ధర విధానాన్ని పాటించవలసి ఉంటుంది. ప్రజాశ్రేయస్సు, పెద్దస్థాయి ఉత్పత్తి, నిరవధిక సప్లయ్, సంయుక్త ఉత్పత్తులు, నిలవచేయడానికి వీలులేని ఉత్పత్తులు, భారీ ఎత్తున స్థిరపెట్టుబడి చేయవలసిన అవసరం ఉండటంవల్ల, వీటి ధరల విధానంలో విచక్షణ లక్షణం ఒక ప్రధానాంశం. గ్యాసు, విద్యుత్ఛక్తి, తంతి, నీటి సౌకర్యాల సప్లయ్‌లను వివిధ వర్గాలకు, ఉపయోగాలకు వేరు వేరు రేట్ల ప్రకారం అమ్మడం అవసరం, న్యాయసమ్మతం. కాబట్టి ఒక ప్రజోపయోగ సంస్థను విచక్షణాత్మక ఏకస్వామ్యంగా వర్ణించవచ్చు. ఇతర సంస్థల వలెనే మొత్తం ఉత్పత్తి వ్యయం, మొత్తం రాబడికి సమానంగా ఉండాలి అన్న సాధారణ నియమం ప్రకారం వీటి ధరల నిర్ణయం కూడా జరుగుతుంది. తరుగుదల, మూలధన సామగ్రి ప్రతిస్థాపన వ్యయం, సాధారణ లాభం రేటును పరిగణించి, మొత్తం వ్యయాలను మొదట లెక్కిస్తారు. తరవాత ఆ వ్యయాన్ని రాబట్టుకొనడానికి, 66 మార్కెట్ (వినియోగదారులు) ఎంత భరించగలదు (What the market can bear) అన్న సూత్రం ఆధారంగా వివిధ వినియోగదారులకు, వివిధ ప్రయోజనాలకు, వివిధ మొత్తాలకు వేరు వేరు ధరలు నిర్ణయించడమవుతుంది. డిమాండ్ వ్యాకోచత్వాలను, తరగతులవారి కొనుగోలు స్తోమతను బట్టి అధిక, అల్పధరలు విచక్షణాత్మకంగా నిర్ణయించడమవుతుంది. వేరువేరు ధరల నిర్ణయంలో సామాజిక శ్రేయస్సును వృద్ధి చేయడం, సాంఘిక సంక్షేమాన్ని సాధించడం, దోపిడీలేకుండా ధరలను నిర్ణయించడం ప్రజోపయోగ సంస్థల ధరలవిధానంలో ముఖ్యాంశాలు. కాబట్టి వాటి ఏకస్వామ్యఅధికారాన్ని తమ సేవల అమ్మకాన్ని సమర్థించవచ్చు, అవసరం కూడా. ఇంతకుముందు తెలిపిన విధంగా వ్యయాలకు సమానంగా రాబడిని ఇంకా "మార్కెట్ ఎంత భరించగలగుతుంది" అన్న నియమాన్ని ఆధారం చేసుకొని, వివిధ ప్రజోపయోగ సంస్థలు స్థూలంగా కింది మూడు ఉపనియమాలను ఒక మోతాదులో మిశ్రితం చేసి పాటిస్తాయి అన్న నియమాన్ని ఆధారం చేసుకొని, వివిధ ప్రజోపయోగ సంస్థలు స్థూలంగా కింది మూడు ఉపనియమాలను ఒక మోతాదులో మిశ్రితంచేసి పాటిస్తాయి.

(1) సేవల వ్యయ సూత్రం (Cost of Service Principle)

(2) సేవల విలువ (ప్రయోజనం) సూత్రం

(3) వ్యాకోచత్వ సూత్రం

పైన తెలిపిన నియమాలే కాకుండా, ఉపాంత ఉత్పత్తి వ్యయం సూత్రాన్ని కూడా కొన్ని సందర్భాలలో పాటిస్తారు. ఏ సూత్రాన్ని లేదా వివిధ సూత్రాల మిశ్రితాన్ని పాటించినా చివరికి వాటి ధర నిర్ణయం సమాజ సార్వత్రిక సంక్షేమ వృద్ధిని ప్రధాన ధ్యేయంగా పాటించడం జరుగుతుంది. లాభాపేక్ష, మార్కెట్ శక్తుల ననుసరించి వాటి ధరలను నిర్ణయించరు. రాబోయే పుటలలో ప్రభుత్వ రంగ సంస్థల (Public Sector Enterprises) ధరల విధానాన్ని చర్చించడం జరిగింది. ప్రజోపయోగ సంస్థలు పాటించే కొన్ని నియమాలను ప్రభుత్వరంగసంస్థలు కూడా పాటిస్తాయి. కాబట్టి ప్రజోపయోగ సంస్థల ధరల విధానానికి సంబంధించిన వివరాలను ప్రస్తుతం వాయిదా వేద్దాం.

## 11.6 ప్రజోపయోగ సంస్థల నిర్వహణ లోపాలు — ఏకస్వామ్య అధికార దుర్వినియోగం (Abuse of Monopoly Power)

ఈ సంస్థలకు సహజ, సాంఘిక లేదా చట్టబద్ధ ఏకస్వామ్య అధికారం ఉండటం వల్ల, అవి తరచుగా తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నాయి. సాధారణ ఏకస్వామ్య సంస్థలపై ఉన్న విమర్శలు వీటికి కూడా వర్తింపచేయవచ్చు. తమ సేవలకు అధికరేట్లను నిర్ణయించడం, గుణాత్మకమైన సేవల నందించకపోవడం, నిరాఘాటంగా సప్లయ్ కొనసాగించకపోవడం, ప్రభుత్వపరంగా మితిమీరిన ప్రత్యక్ష, పరోక్ష సబ్సిడీలను పొందడం, న్యాయసమ్మతంగాని విధంగా పోటీపడడం, బలహీన విత్త కూర్పును (Weak Financial Structure) కలిగి ఉండడం, మొదలయిన లోపాలతో పనిచేస్తున్నాయి. పోటీ లేనందువల్ల వినియోగదారులు అధిక ధరలకు గురి అవుతున్నారు. ఇంతేకాకుండా కొన్ని సందర్భాలలో వాటి విచక్షణాత్మక ధరలు సాంఘిక శ్రేయస్సుకు విరుద్ధంగా బలహీనులను, పేదవారిని అధికంగా పీడిస్తున్నాయి. ఏకస్వామ్య అధికారాన్ని లాభాపేక్ష ధ్యేయానికి దుర్వినియోగం చేయడం జరుగుతోంది. కాబట్టి వాటిని ప్రభుత్వ పరంగా క్రమబద్ధంచేసి, నియంత్రించ వలసిన అవసరముంది.

ప్రభుత్వ పరమైన నియంత్రణలు కూడా వాటి పనిచేస్తున్న తీరును సరిదిద్దినప్పుడు, జాతీయం చేయవలసి ఉంటుంది. భారత దేశంతో సహా చాలా దేశాలలో ప్రజోపయోగ సంస్థలను జాతీయం చేసి ప్రభుత్వ ఏకస్వామ్య సంస్థలుగా వ్యవస్థీకరించారు. అయితే జాతీయకరణ మార్గం వాటి దోషాలన్నింటినీ తుడిచి వేయజాలదని ఇక్కడ గుర్తించుకోవాలి.

### 11.6.1 ప్రజోపయోగ సంస్థలను క్రమబద్ధం చేయడానికి నియంత్రించడానికి మార్గాలు

పైన తెలిపిన కారణాలవల్ల ప్రజోపయోగ సంస్థలను, ముఖ్యంగా ప్రైవేటు యాజమాన్యంలో ఏకస్వామ్యం ఉన్న సంస్థలను, ప్రజల ప్రతినిధులయి ప్రభుత్వం ద్వారా నియంత్రించాలి. వాటిని క్రమబద్ధం చేయడానికి, (Regulation) నియంత్రించడానికి (Control) మూడు పద్ధతులు లేదా మార్గాలు సూచించడమయింది. (a) ధరలను క్రమబద్ధం చేయడం (b) వ్యయాలను, విత్తకూర్పును తనిఖీచేసి నియంత్రించడం. (c) సేవలను క్రమబద్ధం చేయడం. ఈమూడు మార్గాలు ప్రజోపయోగ సంస్థలను చక్కదిద్దలేనప్పుడు, వాటిని జాతీయంచేసి ప్రభుత్వం ప్రత్యక్షంగా నియంత్రించవలసి ఉంటుంది.

ప్రజోపయోగ సంస్థలు ధరలను హెచ్చుస్థాయిలో నిర్ణయించి, వినియోగదారులను దోపిడీ (Exploitation) చెయ్యకుండా నిరోధించడానికి, అనేక దేశాలలో ప్రభుత్వాలు వాటి ధరలను, రేట్లను న్యాయసమ్మతంగా నిర్ణయించటానికి కమీషన్లు లేదా ట్రిబునల్స్‌ను (Tribunal)ను ఏర్పరచినాయి. ఉదాహరణకు భారతదేశంలో రైల్వేరేట్ల ట్రిబునల్, రైలు చార్జీలను నిర్ణయిస్తుంది. రేట్లను, చార్జీ

లను లేదా ధరలను నిర్ణయించడంలో వ్యయాలకు, ఇతర పద్దులకు సంబంధించిన అనేక సమస్యలు ఎదురవుతాయి. సాధారణంగా ఉత్పత్తి వ్యయాలస్థాయిని బట్టి, వాటి ధరల నిర్ణయం జరుగుతుంది. దీనిని ఆసరాగా తీసుకొని, ఏకస్వామ్యంగల ప్రజోపయోగసంస్థలు ఉద్దేశపూర్వకంగా ఉత్పత్తి వ్యయాలకు హెచ్చు స్థాయిలో ప్రకటిస్తాయి. తరుగుదలను అధికంగా తెలిపి, క్రమంచేసిన ఉత్పాదకాల ధరలను అధికంగా ప్రకటించి లేదా అనవసరమైన ఖర్చులను లెక్కల పుస్తకాలలో రాసి, వ్యయాలను అతిశయించి తమ సేవల ఉత్పత్తి ధరలను పెంచవలెనని వాదిస్తాయి. కాబట్టి వాటి ధరలను సముచితంగా నిర్ణయించటానికి, ఆయా సంస్థలు వివరించిన ఉత్పత్తి వ్యయాలను తనిఖీ (Production Expenditure Audit) చేయవలసి ఉంటుంది: ప్రభుత్వం నియమించిన కమిషన్‌లకు, వ్యయాల సంబంధిత సూత్రాలను నిర్ణయించటానికీ, వ్యయాలకు పరిశీలించటానికి అధికారం ఉండాలి.

అమెరికా సంయుక్త రాష్ట్రాలలో అంతర్‌రాష్ట్రాల వాణిజ్య కమీషన్‌కు పైన తెలిపిన అధికారాలు ఇవ్వడం జరిగింది. ప్రజపయోగ సంస్థలు తమ ఏకస్వామ్యాన్ని దుర్వినియోగం చేసి, వినియోగదారుల శ్రేయస్సుకు భంగకరంగా లాభాలను గరిష్ఠం చేయటానికి ప్రయత్నిస్తాయి. లాభాలు తక్కువ ఉన్నప్పుడు లేదా నష్టాలు కలుగుతాయని భావించినప్పుడు ఈ సంస్థలు కావలసినంత మేరకు సేవలను సప్లయ్ చేయకపోవచ్చు. లేదా హీనరకమైన, కల్తీగల, శుభ్రత లోపించిన సేవలను సప్లయ్‌చేసి, ధరను తగ్గించకపోవచ్చు. ఈ సమస్యను పరిష్కరించటానికి, ప్రభుత్వం నియమించిన కమీషన్లకు లేదా ఇతర పర్యవేక్షక సంఘాలకు పరిమాణాత్మకంగా, గుణాత్మకంగా సేవల సప్లయ్‌లను నిర్ణయించడానికి అధికారాలు ఇవ్వాలి, పైన తెలిపిన మూడు చర్యలు వినియోగదారుల శ్రేయస్సును కాపాడినప్పుడు, ప్రజోపయోగ సంస్థలను జాతీయం చేసి ప్రభుత్వం ప్రత్యక్షంగా తన పర్యవేక్షణలో సేవలను అందించటానికి పూనుకోవాలి. అయితే ఇంతకుముందు తెలిపిన ప్రకారం జాతీయకరణ విధానం అన్నిలోపాలను, సమస్యలను పరిష్కరించలేదు. ప్రభుత్వరంగ సంస్థలను కూడా వివిధ మార్గాల ద్వారా క్రమబద్ధం చేసినప్పుడే ప్రజోపయోగ సంస్థలు సామాజిక శ్రేయస్సుకు సమర్థవంతంగా తోడ్పడతాయి.

BRAOU

## 11.7 సారాంశం

పెట్టుబడిదారీ, మిశ్రమ ఆర్థిక వ్యవస్థలలో ప్రజోపయోగ, ప్రభుత్వరంగసంస్థలను ప్రత్యేక ఉద్దేశాలను సాధించడానికి నెలకొల్పారు. ఒక్కొక్క దేశం వాటి యాజమాన్యాల కూర్పు వేరుగా ఉన్నప్పటికీ, వాటి ఉద్దేశాలు దాదాపు ఒకే విధంగా ఉన్నాయి. అవి పనిచేసేతీరు, వాటి నుంచి ప్రజలకు కలిగే లాభాలు, వాటి పురోగతి, అనేక కారకాలపై ఆధారపడి ఉంటాయి. వీటిలో ఒక కారకం వాటి ధర విధానం, ప్రజోపయోగ, ప్రభుత్వ రంగ సంస్థల ధరల విధానానికి నాందిగా, మొదట వివిధ ఆర్థికవ్యవస్థలలో ధరల నిర్ణయాన్ని చర్చించాం. సామ్యవాద ఆర్థికవ్యవస్థలలో వాటి ధరలను కేంద్రప్రణాళికా వ్యవస్థ సంఘ శ్రేయస్సు ఆధారంగా నిర్ణయిస్తుంది. పెట్టుబడిదారీ ఆర్థికవ్యవస్థలలో ధరల నిర్ణయం మార్కెట్ యంత్రాంగం ద్వారా జరుగుతుంది. ప్రభుత్వ రక్షణ లేదా సబ్సిడీలు ఉండవు, లేదా అవి కనిష్ఠంగా ఉంటాయి. మిశ్రమ ఆర్థికవ్యవస్థలో రక్షణ కల్పించి సబ్సిడీలు కూడా ఇస్తారు.

ప్రజోపయోగ సంస్థలను అనేక సామాజిక సేవలను అందించటానికి ఏర్పాటు చేస్తారు. వివిధ రకాలైన రవాణా సేవలు, విద్యుచ్ఛక్తి, త్రాగేనీరు, వంటగ్యాసు, పారిశుద్ధ్యం వంటి సేవలను ఇవి చేపడతాయి. వంటగ్యాసు, త్రాగేనీరు భౌతిక వస్తువులుగా కనపడినప్పటికీ, వాటిని వ్యక్తుల గృహాలకు పంపిణీ చేసినప్పుడు, అంతిమంలో అవి కూడా సేవలే. అంటే ఈ సంస్థల ఉత్పత్తి, సేవలు మాత్రమే,

వీటి ఉత్పత్తుల, ఇతర ప్రభుత్వ రంగ లేదా ప్రైవేట్ రంగ ఉత్పత్తుల మధ్య ముఖ్యమైన భేదాలున్నాయి. ప్రజోపయోగ సంస్థలు ఉత్పత్తి చేసే సేవలకు ప్రత్యేక లక్షణాలుండటంవల్ల సాధారణంగా వాటికి సహజ, సాంఘిక, లేదా శాసకీయ ఏకస్వామ్య అధికారం ఉంటుంది. ఈ కారణాలవల్ల వాటి ధరల విధానం, ఇతరుల ధరల విధానానికి భిన్నంగా ఉంటుంది. మొత్తం వ్యయానికి సమానంగా మొత్తం రాబడిని సాధిస్తూ, విచక్షణాత్మక ధరలను పాటిస్తూ, సామాజిక శ్రేయస్సును పెంపొందించటానికి ప్రయత్నిస్తాయి. "మార్కెట్ ఎంత భరించగలదు" అన్న సూత్రాన్ని సాధారణంగా పాటించడమవుతుంది. అయితే ఈ సంస్థలు తమ ఏకస్వామ్యాన్ని దుర్వినియోగం చేయకుండా అరికట్టడానికి వాటి ధరలను క్రమబద్ధం చేసి, నియంత్రించాలి. మూడు పద్ధతుల ద్వారా వీటి ధరలను అదుపులో పెట్టవచ్చు. ప్రత్యేక కమీషన్‌లను, ట్రిబునల్స్‌ను నియమించి వాటి ధరలు మితిమీరకుండా చూడవచ్చు. ఈ మార్గాలు కూడా విఫలమైతే జాతీయం చేసి ప్రత్యక్షంగా వాటిని నియంత్రించవచ్చు.

## 11.8 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I. కింది ప్రశ్నకు 40 పంక్తులలో జవాబులు రాయండి.**

1. ప్రజోపయోగ సంస్థల ప్రత్యేక లక్షణాలను తెలిపి, వాటి ధరల విధానాన్ని, ఇంకా వాటి ధరలు మితిమీరకుండా అదుపుచేయటానికి మార్గాలను విమర్శనాత్మకంగా పరిశీలించండి?

**II. కింది వానిపై లఘుటీకలు రాయండి.**

1. ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రజోపయోగ సంస్థల మధ్య భేదాలు
2. వివిధ ఆర్థిక వ్యవస్థలలో ధరల విధానం

BRAOU

## 11.9 పదకోశం

| | |
|---|---|
| **Public Utilities** | : ప్రజోపయోగ సంస్థలు |
| **Public sector Enterprises** | : ప్రభుత్వరంగ సంస్థలు |
| **Socialist Economy** | : సామ్యవాద ఆర్థిక వ్యవస్థ |
| **Mixed Economy** | : మిశ్రమ ఆర్థిక వ్యవస్థ |
| **Capitalist Economy** | : పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ |
| **Uniform** | : ఒకేవిధంగా |
| **Deliberately** | : ఉద్దేశపూర్వకంగా |
| **Heavy & Key Industries** | : భారీ కీలక పరిశ్రమలు |
| **Infrastructure Sector** | : అవస్థాపన రంగం |
| **Surplus** | : మిగులు |

| | | |
|---|---|---|
| Stability | : | సుస్థిరత |
| Viability | : | మనుగడ |
| Financial | : | విత్తపరమైన |
| Ownership | : | యాజమాన్యం |
| Social Welfare | : | సామాజిక, శ్రేయస్సు |
| Natural Monopoly | : | సహజ ఏకస్వామ్యం |
| Sewerage Board | : | మురికినీరు, చెత్త చెదారము సంస్థ |
| Installed Capacity | : | స్థాపిత శక్తి |
| Abuse | : | దుర్వినియోగం |
| Regulation | : | క్రమబద్ధం |
| Control | : | నియంత్రణ |
| Exploitation | : | దోపిడీ |

## 11.10 సంప్రదింపు గ్రంథాలు


1. K.K. Andle of & K.P.M. Sundaram : **"Public Economics and Public Finance", Ratan Prakashan Mandir, Agra, 1987, Ch. 27**

B.P. Tyagi : **"Public Finance", Jai Prakash Nath & Co. Meerut, 1994**



**రచయిత. డా. ఎం. వెంకటేశ్వర్లు**
**SIMs & PR by Dr. B.S. Rao**


BRAOU

# భాగం-12 : ప్రభుత్వరంగ సంస్థల ధరలవిధానం, భారత దేశంలో ధరల యంత్రాంగం

విషయక్రమం

12.0 లక్ష్యాలు

12.1 పరిచయం

12.2 ప్రభుత్వరంగసంస్థల భావన, ప్రాముఖ్యం

12.3 భారత పంచవర్ష ప్రణాళికలలో సూచించిన ధరలవిధానం

12.4 ప్రభుత్వరంగ సంస్థల ధరనిర్ణయసిద్ధాంతాలు

12.4.1 ఉపాంత వ్యయ ధరనిర్ణయసిద్ధాంతం

12.4.2 సగటు ఉత్పత్తి - వ్యయనిర్ణయసిద్ధాంతం

12.4.3 లాభనష్టాలు లేని ధరనిర్ణయసిద్ధాంతం

12.4.4 లాభాలు గడించే ధరనిర్ణయసిద్ధాంతం

12.4.5 ఉత్పత్తి వ్యయం కన్న తక్కువ ధరనిర్ణయసిద్ధాంతం

12.4.6 విచక్షణాత్మక ధరనిర్ణయసిద్ధాంతం

12.4.7 సాధారణ డిమాండ్ సప్లయ్ ధరసిద్ధాంతం

12.4.8 ద్విపక్ష టారిఫ్ ధరనిర్ణయసిద్ధాంతం

12.4.9 దిగుమతి సమానత్వ ధరసిద్ధాంతం

12.5 భారతదేశంలో కొన్ని ప్రభుత్వరంగ సంస్థలు అనుసరిస్తున్న ధరల విధానాలు

12.6 భారతదేశంలో ధరనిర్ణయ యంత్రాంగం

12.6.1 పారిశ్రామిక వ్యయ, ధరల బ్యూరో

12.6.2 తాత్కాలిక ధరనిర్ణయ కమిటి

12.6.3 ఉమ్మడి ప్లాంటు కమిటి

12.6.4 సి.ఏ.సీ.పి. మద్దతు ధరలు

12.6.5 ప్రభుత్వరంగ సంస్థల బ్యూరో

12.7 సారాంశం

12.8 నమూనా పరీక్షా ప్రశ్నలు

12.9 సంప్రదింపు గ్రంథాలు

12.10 పదకోశం

## 12.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివి మీరు;

- ప్రభుత్వరంగ సంస్థల ప్రాముఖ్యతను వివిధ పంచవర్ష ప్రణాళికలలో సూచించిన ధరల విధానంను అర్థం చేసుకొంటారు.
- ప్రభుత్వరంగ సంస్థల వివిధ ధరల నిర్ణయ సిద్ధాంతాలను, భారతదేశంలో ప్రభుత్వరంగ సంస్థలు అనుసరిస్తూ ధరల విధానం, ధరల నిర్ణయయంత్రాంగం పరిశీలిస్తారు.

## 12.1 పరిచయం

ఇదివరకు తెలిపిన ప్రకారం, ఈ భాగం కూడా పెట్టుబడి ప్రాతిపదికలు అన్న స్థూల చర్చనీయాంశంలో ఒక భాగం. భారత్‌తో సహా అనేక దేశాలలో వివిధ యాజమాన్యాల కూర్పుతో అనేక ప్రభుత్వరంగసంస్థలు పనిచేస్తున్నాయి. వేరువేరు ఉద్దేశాల సాధనకు, వివిధరకాలైన ప్రభుత్వరంగ సంస్థలు స్థాపించబడ్డాయి. ఈ సంస్థలు ప్రైవేట్‌రంగ సంస్థలమాదిరి విభిన్న రకాలైన భౌతిక వస్తువులను లేదా సేవలను ఉత్పత్తి చేస్తాయి. సాధారణంగా కీలక, భారీ, రక్షణ సంబంధిత, అవస్థాపన సౌకర్యాలకు చెందిన వస్తుసేవలను ఉత్పత్తి చేయటానికి వీటిని స్థాపిస్తారు. అయితే భారతదేశంతో సహా కొన్ని మిశ్రమ ఆర్థికవ్యవస్థలలో రొట్టె, గడియారం, స్కూటర్లు, కార్లు వంటి మొదలగు వినియోగవస్తువుల ఉత్పత్తిని కూడా వాటి పరిధిలో చేర్చడం జరిగింది. అవి ఏ వస్తువులను ఉత్పత్తి చేసినప్పటికీ, ఉద్దేశం మాత్రం సంఘశ్రేయస్సు. ఈ ప్రధాన ఉద్దేశాన్ని సమర్థవంతంగా సాధించటానికి, వాటి వస్తూత్పత్తి ధరలు విధానం సముచితంగా ఉండాలి. ఈ భాగంలో ప్రభుత్వరంగ సంస్థలు ధరల నిర్ణయానికి పాటించే ప్రత్యేక నియమాలను, సిద్ధాంతాలను, యంత్రాంగాన్ని పరిశీలించడం జరిగింది.

## 12.2 ప్రభుత్వరంగ సంస్థల భావన, ప్రాముఖ్యం

ప్రభుత్వ పరంగా పరిశ్రమల స్థాపనకు, అవస్థాపన సౌకర్యాలను అందించటానికి వెనక, ఆర్థిక, రాజకీయ, సాంఘిక, చారిత్రక కారణాలు ఉంటాయి. ఒక వ్యవస్థ పై లేదా సంస్థపై ప్రజల తరపున ప్రభుత్వ యాజమాన్యం కింద నిర్వహిస్తూ, నియంత్రించినట్లయితే అట్లాంటి వ్యవస్థను ప్రభుత్వ రంగం లేదా ప్రభుత్వరంగసంస్థలని అంటారు. సామ్యవాద దేశాలు ప్రభుత్వం తన ఆజమాయిషీలో ఉత్పత్తి సాధనాలను ఉంచుకొని స్వేచ్ఛా వ్యాపారాన్ని నిరోధిస్తూ ప్రజల ఆర్థికజీవనంలో జోక్యం కలిగించుకొంటాయి. ఈ రాజకీయ సిద్ధాంత కారణం వల్లనే ప్రభుత్వం తన యాజమాన్యంలో సంస్థలను నెలకొల్పుతుంది. మిశ్రమ ఆర్థికవ్యవస్థలో ప్రభుత్వరంగం (Public Sector) ప్రైవేట్‌రంగానికి ఆదర్శప్రాయంగా ఉంటుంది. ప్రజాశ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం. ప్రజాశ్రేయస్సును కాంక్షించే ప్రభుత్వం కొన్ని అవసరాలను తీర్చవలసి ఉంటుంది. ఈ రకమైన సంస్థలను ప్రైవేట్‌రంగం సమర్థవంతంగా, సంతృప్తికరంగా నిర్వహించలేదు. అందువల్ల ప్రజోపయోగ సంస్థలను ప్రభుత్వ రంగంలోనే నిర్వహించవలసి ఉంటుంది.

BRAOU

కొన్ని పథకాలు దీర్ఘకాలంలో ఫలనానికి వస్తాయి. ఇట్లాంటి పరిశ్రమలను ప్రైవేట్ యజమాన్యాలు చేపట్టడానికి సుముఖంగా ఉండక పోవచ్చు. భారీ పెట్టుబడులు ప్రైవేట్ యజమాన్యాల వద్ద లభ్యం కాకపోవచ్చు. ఈ పరిస్థితులలో కొన్ని పరిశ్రమలను ప్రభుత్వరంగంలో స్థాపించవలసిన అవసరం ఉంటుంది.

సాంఘిక ఉత్పత్తిని ప్రజలందరి మధ్యసమానంగా పంపిణీచేస్తే సాంఘిక న్యాయాన్ని సాధించవచ్చు. అందువల్ల కొన్ని ఉత్పత్తి సాధనాల పంపిణీని ప్రభుత్వం తన ఆజమాయిషీలో ఉంచుకొంటుంది. పారిశ్రామిక ఉత్పత్తులపైన పరిశోధనలు జరిపినప్పటికీ, వాటి ఫలితాలను తమస్వంత లాభం కోసం ప్రైవేట్ రంగం ఉపయోగించుకోవచ్చు. దీనివల్ల పరిశోధనా వ్యాసాంగానికి పరిమిత ప్రయోజనం ఏర్పడుతుంది. ఈ లాభాన్ని ప్రజలందరికీ అందుబాటులోకి తేవాలంటే ప్రభుత్వరంగంలో సంస్థలను స్థాపించాలి.

కొన్ని వస్తుసేవల ఉత్పత్తిని ప్రైవేటు రంగం ఆధీనంలో ఉంటే ఉత్పత్తిని తగ్గించి, ధరలను పెంచి వినియోగదారులను దోచుకోవచ్చు. ఇట్లాంటి వాటిని జాతీయం చేసి ప్రభుత్వరంగం కిందికి మార్చి సాంఘిక న్యాయాన్ని సాధించవచ్చు. ప్రజాశ్రేయస్సు దృష్ట్యా వాటిపై ప్రభుత్వం తన గుత్తాధిపత్యాన్ని చెలాయిస్తుంది.

నల్లమందు, పొగాకు, సారాయి మొదలైన మత్తుపదార్థాల (narcotics)వల్ల ప్రభుత్వానికి అధికంగా ఆదాయం లభిస్తుంది. అందువల్ల వాటి ఉత్పత్తి, పంపిణీలపై ప్రభుత్వం తన యాజమాన్య గుత్తాధికారాన్ని వహిస్తుంది.

దేశరక్షణకు ఉపయోగించే ఆయుధాల ఉత్పత్తి ప్రభుత్వం తన ఆధీనంలో ఉంచుకోవాలి. ఇతర పరిశ్రమలు అభివృద్ధి చెందాలంటే ఇనుము ఉక్కు, విద్యుత్‌చ్ఛక్తి, భారీ రసాయనాలు వంటికొని భారీ, కీలక పరిశ్రమలు, ఇతర అవస్థాపనా సౌకర్యాలు మొదలైనవి ముందుగా జరగాలి. అట్లాంటి పరిశ్రమలను ప్రభుత్వరంగంలో స్థాపించవలసి ఉంటుంది.

BRAOU

నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి ప్రైవేట్ రంగంతోపాటు ప్రభుత్వరంగంలో కూడా పరిశ్రమలను, సంస్థలను స్థాపించవలసి ఉంటుంది. వెనకబడిన ప్రాంతాలలో పరిశ్రమలను స్థాపించడానికి ప్రైవేట్ వ్యక్తులు ముందుకురారు. ప్రాంతీయ సమానాభివృద్ధి ధ్యేయాన్ని సాధించాలంటే వెనకబడిన ప్రాంతాలను ప్రభుత్వం గుర్తించి, ఆయాప్రాంతాలలో ప్రభుత్వరంగ సంస్థలను స్థాపించవలసి ఉంటుంది.

ఆర్థికంగా పతనమైపోతున్న కొన్ని పరిశ్రమలను (Sick Industries) ప్రభుత్వం ఆదుకొని, స్వయంగా నిర్వహించవలసి ఉంటుంది. లేకుంటే ఉత్పత్తి తగ్గడమే కాకుండా నిరుద్యోగ సమస్య తీవ్రమై, అసంతృప్తికి కారణం కావచ్చు. వస్తుసేవల సప్లయ్ తగ్గిపోయి ద్రవ్యోల్బణానికి దారి తీయవచ్చు.

ప్రైవేట్ రంగంలోని లాభాలను వాటాదారులకు "డివిడెండ్" రూపంలో పంచడం జరుగుతుంది. అవి తిరిగి పెట్టుబడిగా మారి దేశ పురోభివృద్ధికి దోహదపడుతాయన్న నమ్మకం చాలాతక్కువ, ఆర్థిక కేంద్రీకరణకు దారి తీయవచ్చు. కానీ పబ్లిక్ రంగ సంస్థలలోని మిగుళ్ళు, ఆ సంస్థ విస్తరణ కార్యకాలాపాలకుగానీ, లేదా ఇతర పరిశ్రమల స్థాపనకుగానీ దోహదపడుతాయి. సత్వర అభివృద్ధి సాధనాధ్యేయాన్ని సాధించడంలో ప్రభుత్వ రంగం తోడ్పడుతుంది.

ప్రైవేట్ రంగం లాభార్జన ధ్యేయంతో వ్యవహరించడం వల్ల కల్తీలేని, గుణాత్మకమైన సప్లయ్‌లు లోపించవచ్చు. కానీ ప్రభుత్వరంగసంస్థల ద్వారా గుణాత్మకమైన కల్తీలేని వస్తు సప్లయ్ చేయడానికి వీలవుతుంది.

సాంఘిక ప్రయోజనాల దృష్ట్యా ఏవస్తువును, ఎక్కడ, ఎంత పరిమాణంలో, ఏప్రక్రియద్వారా, ఏ సమయంలో ఉత్పత్తిచేసి, ఏవిధంగా పంపిణీ చేయాలో నిర్ణయించడానికి ప్రభుత్వరంగం అనుకూలమైంది. ఇట్లా పలువిధాలుగా ప్రాధాన్యతగల పబ్లిక్ రంగంలో ధరల విధానాన్ని పరిశీలిద్దాం.

## 12.3 భారత పంచవర్ష ప్రణాళికలలో సూచించిన ప్రభుత్వ రంగసంస్థల ధరల విధానం

భారత పంచవర్ష ప్రణాళికలు ప్రభుత్వరంగసంస్థల ధరల విధానాన్ని స్థూలంగా ప్రస్తావించాయి. రెండో పంచవర్ష ప్రణాళిక అనుగుణమైన ధరల విధానాన్ని ప్రభుత్వరంగ సంస్థలు ఏర్పరచుకోవాలని తెలిపింది. అయితే ప్రభుత్వరంగ సంస్థలు ధరలను ఏవిధంగా నిర్ణయించాలన్న విషయాన్ని తెలియజేయలేదు. మూడో పంచవర్షప్రణాళికలో ప్రభుత్వరంగ సంస్థలు, హేతుబద్ధంగా (rational), ఉత్తమ (Sound) ధరల విధానాన్ని ఏర్పరచుకోవాలని, తద్వారా సమర్థవంతంగా ఉత్పత్తిచేసి మిగుళ్ళను ఏర్పరచుకోవాలని, ఈ మిగుళ్ళతో భవిష్యత్ అభివృద్ధిని సాధించాలని తెలియజేసింది. సమర్థవంతంగా ప్రభుత్వరంగ సంస్థలు పనిచేస్తూ అనువైన ధరల విధానాన్ని అనుసరిస్తే అధిక మిగుళ్ళను సాధించవచ్చునని మూడో పంచవర్షప్రణాళిక తెలియజేసింది. అయిదో పంచవర్ష ప్రణాళిక రైల్వేలు, తంతి తపాలాలతోపాటు అన్ని ప్రభుత్వరంగ సంస్థలు తగ్గు ధరల విధానాన్ని అనుసరించినట్లయితే పెట్టుబడి నుంచి సంతృప్తికరమైన ప్రతిఫలాన్ని పొందవచ్చునని తెల్పింది.

ఆరో పంచవర్ష ప్రణాళిక పత్రంలో ప్రభుత్వ రంగ సంస్థల ధర నిర్ణయ విధానం ప్రభుత్వ పెట్టుబడి విధానంలో అంతర్ సంబంధాన్ని కల్గి ఉంటుందని ఉద్దేశ పూర్వకంగా ప్రభుత్వ పెట్టుబడిని భారీకీలక రంగాలు, అత్యవసర వినియోగ వస్తూత్పత్తి రంగాల మధ్య పంపిణీ చేయవల్సి ఉంటుందని తెలిపింది. ప్రభుత్వరంగసంస్థల సాంఘిక ఆశయాలకు, వాటి వాటి వాణిజ్య పరమైన మనుగడ (Commercial Existence) ను పొందడంలో అంతర్గత వైవిధ్యం ఉందని, అందువల్ల హేతుబద్ధమైన ధరల విధానం అవసరమని తెలియజేసింది.

అడ్మినిస్ట్రేటివ్ రిఫామ్స్ కమీషన్ వారి నివేదిక కింది సూచనలను తెలియజేసి సరియైన/సహేతుక ధరల విధానాన్ని ఏర్పరచుకోవాలని తెలిపింది. (1) పారిశ్రామిక వ్యానుఫాక్చరింగ్ రంగాలలో ప్రభుత్వ రంగసంస్థలు మిగుళ్ళ సాధన లక్ష్యం ఉండాలని, తద్వారా ఆసంస్థ మూలధనవృద్ధికి దోహదపడడమకాకుండా, కోశాగారానికి (treasury) నిధుల సమీకరణలో దోహదపడేదిగా ఉండాలి.

(2) ప్రభుత్వ రంగ సంస్థలలో పెట్టుబడిపై పొందే ప్రతిఫలం కన్న ఉత్పత్తికి ప్రాధాన్యం ఇవ్వాలి.

(3) సాధారణ పరిస్థితులలో ప్రభుత్వరంగసంస్థలు నష్టాలను పొందకూడదు.

1965 సంవత్సరంలో బ్యూరో ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ (Bureau of Public Enterprises (BPE)) ని స్థాపించిన తరవాత, ధర నిర్ణయం దృష్ట్యా ప్రభుత్వరంగ సంస్థలను రెండు భాగాలలో వర్గీకరించారు. (1) దేశీయ మార్కెట్ (Domestic Markets) లో పోటీని ఎదురుకొంటున్న ప్రభుత్వరంగసంస్థలు

సాధారణ మార్కెట్ డిమాండ్, సప్లయ్ పరిస్థితులను అనుసరించి ధరను నిర్ణయిస్తాయి. (2) ఏకస్వామ్యపు పోటీ మార్కెట్‌ను లేదా సమీప ఏకస్వామ్యపు పోటీ మార్కెట్‌ను ఎదురుకొంటున్న ప్రభుత్వరంగ సంస్థలు, ధర నిర్ణయ విషయంలో కింది అంశాలను దృష్టిలో ఉంచుకోవాలి.

(1) పోటీస్థితిలో దిగుమతి చేసుకొన్న వస్తువు వ్యయాలను బట్టి గరిష్ఠ ధరను నిర్ణయించాలి. దేశీయంగా ఆయా వస్తువులు సబ్సిడీలను పొందుతున్నట్లయితే ఆమేరకు వాటి ధరను ఊర్ధ్వంగా పెంచాలి.

(2) దిగుమతి చేసికొన్న వస్తువుల విషయంలో సంప్రదింపుల ద్వారా న్యాయమైన నిర్ణయం జరగాలి. ఈ విధంగా నిర్ణయించిన ధరలు రెండునుంచి అయిదు సంవత్సరాల వరకు అమలులో ఉండాలి.

1976లో ప్రభుత్వరంగ సంస్థల జాతీయ సదస్సు (National Convention) ధర నిర్ణయ విధానాలకు సంబంధించిన కింది సూచనలు చేసింది.

భొగ్గు, ఖనిజ నూనెలు (Mineral Oils) ఉక్కు, భారీ యంత్రసామగ్రి మొదలయిన వాటి విషయంలో దీర్ఘకాలిక ఉపాంత వ్యయంతో సహా పెట్టుబడి పైన 80 శాతం నుంచి 10 శాతం ప్రతిఫలంతో ధరలను నిర్ణయించాలి.

2. అన్ని రకాల అంతిమ వస్తువుల విషయంలో పోటీ ధరలవద్ద (Competitive prices) అమ్మకం చేయవచ్చు.

3. ప్రాథమిక పరిశ్రమలలో ఉత్పత్తి చేసిన వస్తువుల విషయంలో ఎక్స్-ఫ్యాక్టరీ (ex-factory) ధరతోపాటు రవాణా చార్జీలు, నిలువ చేయడానికయ్యే ఖర్చులు (Storage Costs) ఇతర పన్నులు, విత్త చార్జీలు మొదలయిన వాటిని కలుపుకొని ధరలను నిర్ణయించాలి.

4. ప్రజోపయోగ సంస్థల వస్తుసేవలు (ఉ. రవాణా చార్జీలు) విషయంలో దీర్ఘకాలిక ఉపాంత వ్యయ సూత్రాన్ని బట్టి ధర నిర్ణయం జరగాలి. అంతర్ సబ్సిడీలను సాధ్యమైనంత కనిష్ఠ స్థాయిలో ఉంచాలి.

B.R.A.O.U

5. వ్యవసాయ వస్తువుల విషయంలో ధరల స్థిరీకరణ కోసం, వ్యవసాయఉత్పాదకాలకు రాయితీల ప్రకారం ధరలను తీసుకోవాలి.

ఆరో పంచవర్ష ప్రణాళిక ప్రకారం వ్యవసాయ వస్తువుల ధరలలోని ఒడుదుడుకులను, అంటే హెచ్చుతగ్గులను (Up and Down) నివారిచడానికి అత్యవసర వస్తువులను న్యాయంగా పంపిణీ చేయడానికి ముఖ్యంగా వ్యయసాయ ఉత్పత్తులు, అత్యవసర పారిశ్రామిక ఉత్పత్తులు ఉత్పత్తి దారులకు, కనీసం న్యాయమైన ప్రతిఫలం పొందేవిధంగా ధరనిర్ణయ విధానం ఉండాలి.

## 12.4 ప్రభుత్వరంగ సంస్థల ధరనిర్ణయ సిద్ధాంతాలు

ప్రభుత్వరంగసంస్థల ధరలు విభిన్న పరిస్థితుల వల్ల అధిక ప్రభావాన్ని కనపరుస్తాయి. ఇవి ఒక్కొక్క సంస్థను ఒక్కొక్క విధంగా ప్రభావితం చేయవచ్చు. సామ్యవాద వ్యవస్థలలో అనేక ఆర్థిక, ఆర్థికేతర కారకాలు ధరల విధానాన్ని ప్రభావితం చేయవచ్చు. కొన్ని సంస్థలు లాభార్జన ధ్యేయంలో పనిచేస్తుండగా మరికొన్ని లాభార్జన ప్రధాన ధ్యేయంగా స్వీకరించక పనిచేస్తాయి. కొన్ని సంస్థలు నష్టాలు

ఏర్పడుతున్నప్పటికీ, దేశ ప్రయోజనాల దృష్ట్యా పనిచేయవచ్చు. సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితుల దృష్ట్యా, నష్టాలు సంభవిస్తున్నప్పటికీ పనిచేస్తాయి. ప్రతి ప్రభుత్వరంగ సంస్థ కొన్ని అంతర్గత, బహిర్గత పరిస్థితులకు లోనే పనిచేస్తుంది. ప్రభుత్వరంగం సంస్థల ధర నిర్ణయ్ అనేక కారణాలవల్ల ప్రభావితం చెందుతుంది. ఇదివరకు తెలిపిన విధంగా సాధ్యమైనంత కనిష్ఠ వ్యయంతో అతి సమర్ధవంతంగా సంస్థ పనిచేసే విధంగా ధరను నిర్ణయించుకోవాలి. తగినన్ని వనరులను పెంచుకొని తిరిగి పెట్టుబడి చేయడానికి వీలుండే విధంగా ప్రభుత్వరంగ సంస్థ తమ ఉత్పత్తుల ధరలను నిర్ణయించుకోవాలి. దీనివల్ల లాభహారం (profit margin) కానీ, అమ్మకాలు కానీ తగ్గకూడదు. లాభాన్ని కాని, నష్టాన్నికాని ఆర్జించకూడదనే సిద్ధాంతానికి. ఆధునిక కాలంలో అంత ప్రాముఖ్యంలేదు. లాభాహారం ప్రభుత్వరంగ సంస్థలలో ఎంత ఉండాలన్నదే ముఖ్య సమస్య. ఏకస్వామ్యంలో మాదిరిగా ప్రభుత్వసంస్థ గరిష్ఠ లాభాన్ని ఆర్జించాలా? లేదాసాంఘిక, సామాజిక పరిస్థితుల దృష్ట్యా లాభాలను తగ్గించుకోవాలా అనే విషయాలను దృష్టిలో ఉంచుకోవాలి.

ప్రభుత్వ రంగ సంస్థల ధరల విధానాన్ని రూపొందించుకుంటున్నప్పుడు కింది విషయాలను దృష్టిలో ఉంచుకోవాలి.

1. ప్రభుత్వరంగ సంస్థలను కేవలం ఆర్థిక పరిస్థితుల దృష్ట్యానే కాకుండా సాంఘిక/ సామాజిక పరిస్థితులకను గుణంగా ఏర్పరచుకోవాలి. అంటే ఈ సంస్థల విషయాంలో ఆర్థిక అంశాలకున్న సమాన ప్రాధాన్యత సాంఘిక / సామాజిక అంశాలకు కూడా ఉంటుందన్న విషయాన్ని గ్రహించాలి.

2. సాంఘిక/సామాజిక విషయాలకు ప్రాధాన్యం ఉన్నప్పటికీ ఆర్థికాంశాలను విస్మరించరాదు.

3. ప్రభుత్వరంగ సంస్థలు ఆర్జించే లాభాలు, ఆసంస్థ విస్తరణ కార్యకలాపాలకే కాకుండా ప్రభుత్వానికి ద్రవ్యవనరులను పెంపొందించేవిగా, జాతీయ వనరుల సమీకరణకు సహకరించేవిగా ఉండాలి.

4. ఒకే విధమైన ధరల విధానాన్ని అనుసరించడం అన్ని సంస్థల విషయంలో సాధ్యపడక పోవచ్చు, లేదా ఒకే ధరను సంస్థ అమలు పరచకపోవచ్చు. అంటే ధర విచక్షణను కూడా ఆచరించడానికి అవకాశాలుండాలి.

5. వాస్తవ ప్రపంచంలో పోటీ మార్కెట్ లేదు. అపరిపూర్ణపోటీ పరిమిత స్వామ్యాలు (Oligopoly) ఉన్నాయి. ఈ విషయాలకు అనుగుణంగా ధర నిర్ణయ విధానాన్ని ప్రభుత్వరంగ సంస్థలు ఏర్పరచుకోవాలి.

### ధర నిర్ణయ సిద్ధాంతాలు

ప్రభుత్వరంగ సంస్థలలో ధరనిర్ణయ విధానానికి సంబంధించిన అనేక సిద్ధాంతాలు ప్రతిపాదించడం జరిగింది. వానిలో ముఖ్యమైన వాటిని తెలుసుకొందాం.

1. ఉపాంత (ఉత్పత్తి) వ్యయ ధర నిర్ణయ సిద్ధాంతం. (Marginal Cost Theory of Pricing)
2. సగటు ఉత్పత్తి వ్యయ ధర నిర్ణయ సిద్ధాంతం (Average Cost Theory of pricing)
3. లాభనష్టాలు లేని ధర నిర్ణయ సిద్ధాంతం (No Profit, No Loss, Theory of Pricing)

4. లాభాలు గడించే ధర నిర్ణయ సిద్ధాంతం (Profit Making Theory of pricing)

5. వ్యయాలకన్నా తక్కువరాబడి ధర నిర్ణయ సిద్ధాంతం (Below Cost Theory of Pricing)

6. విచక్షణాత్మక ధర నిర్ణయ సిద్ధాంతం (Discriminatory Theory of pricing)

7. సాధారణ డిమాండు, సప్లయ్ ధర నిర్ణయ సిద్ధాంతం (General Theory of supply & Demand Pricing)

8. ద్విపక్ష టారిఫ్ ధర నిర్ణయ సిద్ధాంతం (Two-part Tariff Theory of Pricing)

9. దిగుమతి సమానత్వ ధర నిర్ణయ సిద్ధాంతం (Import parity Theory of pricing)

### 12.4.1 ఉపాంత (ఉత్పత్తి) వ్యయ ధర నిర్ణయ సిద్ధాంతం

ఈ సిద్ధాంతాన్ని మొట్టమొదట హెర్గాల్డ్ హోట్లింగ్ ప్రతిపాదించారు. ఎ.డీ. లెర్నర్, జే. ఈ. మీడర్, జే.ఎం. ఫ్లెమింగ్‌లు దీనిని సమర్థించారు. దీని ప్రకారం ధరలను ఉపాంత (ఉత్పత్తి) వ్యయం ఆధారంగా నిర్ణయించాలి. నిరంతరం ఉపాంత వ్యయానికి సమానంగా ధరను నిర్ణయించాలని ఈ సిద్ధాంతం తెలుపుతుంది. ఈ సమానత్వం ఆధారంగానే ఉత్పత్తి విధానాన్ని (output policy) నిర్ణయించుకోవాలని వీరి అభిప్రాయం ధరకన్న ఉపాంత ఉత్పత్తి వ్యయం తక్కువగా ఉన్నట్లయితే, ధర ఉపాంత ఉత్పత్తి వ్యయం సమానమయ్యే స్థాయికి ఉత్పత్తిని పెంచాలి. ధరకన్న ఉపాంత ఉత్పత్తి వ్యయం అధికంగా ఉన్నట్లయితే ఉత్పత్తిని తగ్గించి ధర ఉత్పత్తి వ్యయం సమానమయ్యేటట్లు చూడాలి.

ఈ విధానం వల్ల ఉత్పత్తి సాధనాలను గరిష్ఠంగా ఉపయోగించుకొని, గరిష్ఠ ఉత్పత్తిని సాధించవచ్చునని వారు భావించారు. వినియోగదారు ఉపాంత (అదనపు) ఉత్పత్తికి ఉపాంత ధరను (అదనంగా) చెల్లించడానికి ఇష్టపడినట్లయితే, వినియోగదారులకు (అదనపు) ఉపాంత ఉత్పత్తి లభ్యం కావడం వల్ల వారి సంక్షేమం పెరగడానికి అవకాశం ఉంటుంది. ఈ సిద్ధాంతంలో అనేక లోపాలు ఉన్నాయి.

1. ఒక సంస్థ పలురకాలైన వస్తుసేవలను ఉత్పత్తి చేస్తే ఉపాంత (ఉత్పత్తి) వ్యయాలను విడివిడిగా లెక్కించడానికి వీలుండదు. వీలున్నా కష్టసాధ్యం కాబట్టి ఈ విధానాన్ని ఆచరించలేరు.

2. కొన్ని పరిస్థితులలో ఉపాంత వ్యయం దాదాపు శూన్యం (negligible) గా ఉండవచ్చు లేదా శూన్యం కావచ్చు. ఒక రహదారిపై లేదా ఒక వంతెన పై అదనంగా ఒక ప్రయాణీకుడు ప్రయాణించడంవల్ల ఉపాంత వ్యయం శూన్యం కావచ్చు. ఇట్లాంటి పరిస్థితులలో ఉపాంత వ్యయం (M.C.) శూన్యం కావడంవల్ల ఒక వస్తువు లేదా సేవకోసం అతడు ఏమాత్రం చెల్లించవలసిన అవసరం ఉండదని భావన. కానీ ఇది సరియైందికాదు.

3. ధర ఒకవేళ ఉపాంత వ్యయానికి సమానం అయినట్లయితే, డిమాండ్ సప్లయ్‌లలో వచ్చే ఒడుదొడుకులవల్ల ధరలు తరచుగా మారడానికి అవకాశముంది.

4. ఉత్పత్తి కారకాలను విభజించిన విధంగా ఉత్పత్తి వ్యయాలను కచ్చితంగా అన్ని పరిస్థితులలో విభజించలేం.

5. ఉపాంత సూత్రం పరిపూర్ణపోటీ ప్రమేయంపై ఆధారపడి ఉంది. కానీ వాస్తవ ప్రపంచంలో పరిపూర్ణపోటీలేదు.

6. కొంత మంది విమర్శకుల ప్రకారం ఉపాంత భావన స్పష్టంగా లేదని, ఇది పరోక్షంగా పునః ప్రతిస్థాపనా వ్యయం (Replacement Cost) భౌతిక తరుగుదల (Physical Wear & Tear), ఇంకా సాంకేతికంగా నిర్వీర్య (Obsolescence) ప్రాతిపదికలపై ఆధారపడి ఉన్నందున, వీటిని ఇదమిద్దంగా గణించడం సాధ్యంకాదని భావిస్తారు. అందువల్ల ఈ సూత్రాన్ని అన్వయించడం లోపభూయిష్టం అవుతుందని విమర్శకులు భావిస్తారు.

8. కొన్ని సామాజిక లేదా ఆర్థికేతర కారణాల దృష్ట్యా, ప్రభుత్వరంగ సంస్థలు ఉపాంత సూత్రాన్ని అనుసరించి ధరలను నిర్ణయించడం ఆర్థిక విధాన ఆశయాలకే విరుద్ధరకావచ్చు. కొన్ని పరిస్థితులలో వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమలను ప్రోత్సహించాలి. ఉపాంతసూత్రాన్ని అనుసరించి ధరలను నిర్ణయిస్తే అభిలషణీయ పంపిణీని సాధించలేం. ఆర్థిక శక్తి కేంద్రీకరణకు, వినియోగ వ్యత్యాసాలకు దారితీస్తే ప్రభుత్వరంగ సంస్థల ప్రధాన ఆశయానికి (సాంఘిక సంక్షేమం) ముప్పు ఏర్పడవచ్చు.

9. ఈ సూత్రాన్ని కచ్చితంగా అమలు చేసినట్లయితే, క్షీణ వ్యయాలు అనుభవిస్తున్న సంస్థలు (Decreasing Costs Firms) ఉత్పత్తి పెరిగినాకొద్దీ, ధరను తగ్గించాలి. కానీ పెరుగుతున్న వ్యయాలను (Increasing Costs) అనుభవిస్తున్న సంస్థలు, ఉత్పత్తి పెరుగుతున్నా కొద్దీ ధరను పెంచాలి. కానీ ధరను పెంచినట్లయితే ప్రభుత్వరంగ సంస్థలు ప్రజావిమర్శకు గురికావలసి వస్తాయి.

10. ఈ సూత్రాన్ని అనుసరించినట్లయితే అనేక నిర్వహణా సంబంధ సమస్యలను ఎదుర్కోవలసి రావచ్చు. సంస్థ విస్తరణ కోస బయటి నుంచి విత్తాన్ని సమకూర్చుకోవలసి రావడం వల్ల పెట్టుబడి విధానంలో సమస్యలు ఎదురవుతాయి.

BRAOU

## 12.4.2 సగటు ఉత్పత్తి- వ్యయధర నిర్ణయ సిద్ధాంతం

ఈ సిద్ధాంతం ప్రకారం ప్రభుత్వరంగ సంస్థలలోని వస్తుసేవల ధరలు, సగటు వ్యయానికి సమానంగా ఉండే విధంగా నిర్ణయించాలి. ఎస్. ఎస్. ఖేరా ప్రకారం మన వంటి అభివృద్ధి చెందుతున్న దేశానికి ఇది అనువైన విధానం. ఈ విధానం ద్వారా సంస్థ మొత్తం వ్యయాన్ని రాబట్టడానికి వీలుండడం వల్ల సంస్థ మనుగడకు (Viability) రక్షణ ఉంటుంది. లాభాన్ని ఆశించకుండా చౌకగా ప్రభుత్వ రంగ సంస్థలు అభిలషణీయ సప్లయ్‌ని అందజేస్తాయన్న దాన్ని ఈ విధానం ధృవపరుస్తుంది. ఈ విధానంలో సగటు వ్యయానికి సమానంగా ప్రభుత్వరంగ సంస్థలలో ధరలుండటంవల్ల వినియోగదారుల దోపిడీకు అవకాశం ఉండదు. అయినప్పటికీ ఈ సిద్ధాంతానికి కొన్ని పరిమితులు ఉన్నాయి.

**పరిమితులు**

1. గణాంక (Statistical) విషయంగా కనిపించనంత సులభంగా సగటువ్యయాన్ని గణించలేం.

2. ఈ విధానంలో ప్రభుత్వరంగ సంస్థలు ధరలను తగ్గించటానికి సంస్థల నిర్వాహకులకు ప్రోత్సాహకరంగా లేదు.

3. ఈ సూత్రం వల్ల ధరలో సులభంగా మార్పు చేయలేం.

4. సగటు వ్యయాలను లెక్కించడంలో సామాజిక, సాంఘిక వ్యయాలను కూడా పరిగణలోకి తీసుకోవాలి. కానీ సామాజిక వ్యయాలను లెక్కించడం చాలా కష్టం. ముఖ్యంగా ప్రభుత్వరంగ సంస్థల సగటు వ్యయాలను లెక్కించడంలో సామాజిక/సాంఘిక వ్యయాలను తప్పని సరిగా పరిగణలోనికి తీసుకోవాలి. కానీ వాస్తవంలో ఏ ప్రభుత్వ రంగ సంస్థకూడా ఈ సాంఘిక/సామాజిక వ్యయాన్ని పరిగణించడం లేదు.

5. సగటు వ్యయాలను గణించడంలో వివిధ కాలాలలోని తరుగుదలను వైయక్తిక వస్తువుల వ్యయాలపై కేటాయించి, సగటు వ్యయాన్ని గణించాలి. కానీ తరుగుదల ( Depreciation)ను గణించడమే ఒక పెద్ద సమస్య.

## 12.4.3 లాభనష్టాలు లేని ధర నిర్ణయ సిద్ధాంతం

ప్రభుత్వరంగ సంస్థలు పూర్తి ఉత్పత్తి వ్యయాలను మూలధన వ్యయాలతో సహా రాబట్టుకునే విధంగా ధర విధానాన్ని ఏర్పరచుకోవాలని, లాభాలను ఆశించని విధంగా ఉండాలని ఈ సిద్ధాంతం తెలియజేస్తుంది. కొన్ని ప్రభుత్వరంగ సంస్థలు చట్ట పరంగా మెమొరాండం అండ్ ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ (Memorandum & Articles of Association) ద్వారా లాభనష్టాలు లేని ధరల విధానాన్ని ఏర్పరుచుకొంటాయి. మనదేశంలో, భారతీయ అంటీబయటిక్స్, భారతీయ క్రిమి సంహారక మందుల కంపెనీ మొదలైన సంస్థలు, ఈ విధమైన ధరల విధానాన్ని అనుసరిస్తున్నాయి. డబ్లు. ఎ. లెవిస్ ప్రకారం ఈ విధానాన్ని అమలు చేయడానికి కింది నియమాలు (Rules) అవసరం.

1. అన్ని మూలధన చార్జీల చెల్లింపుల తరవాత లాభం లేదా నష్టాన్ని ప్రభుత్వరంగ సంస్థలు పొందకూడదు.
2. వివిధ సేవలకు నిర్ణయించే ధరలు వాటివాటి సాపేక్ష వ్యయాల క్రమంలో ఉండాలి.

BRAOU

## 12.4.4 లాభాలు గడించే ధర నిర్ణయ సిద్ధాంతం

ప్రైవేట్ సంస్థలు గరిష్ట లాభాల ముఖ్య ఉద్దేశంతో పనిచేస్తాయి. కానీ ప్రభుత్వరంగ సంస్థల విషయంలో అట్లాంటి స్పష్టమైన విధానం ఏదీలేదు. ఈ సిద్ధాంతం ప్రకారం ప్రభుత్వరంగం సంస్థలు కూడా ప్రవేట్ సంస్థల మాదిరిగా లాభార్జన ఉద్దేశంతో పనిచేయాలి. వి.కె. ఆర్.వి. రావు ప్రకారం కూడా ప్రభుత్వ రంగ సంస్థలు లాభాన్ని ఆర్జించి జాతీయ ఆదాయ పెరుగుదల, ఆర్థిక పురోగతికి తోడ్పడే విధంగా ధర విధానాన్ని ఏర్పరచుకోవాలి. మీనన్ కమిటీ (1959) సిఫారసులలో కూడా ప్రభుత్వరంగ సంస్థలు వ్యయాలను చెల్లిస్తుండడమే కాకుండా, న్యాయసమ్మత లాభాలను (legitimate Profits) కూడా రాబట్టుకొనే విధంగా పనిచేయాలి. పన్ను విచారణ కమీషన్ (1953 - 54) వారి పరిశీలనలో కూడా ప్రభుత్వరంగ సంస్థలు లాభాలను గడించడంలో అభ్యంతర్ ఉండకూడదు. వాస్తవంగా ప్రభుత్వ రంగ సంస్థలు లాభాలను ఆర్జించాలి. తగిన పరిమాణంలో నిలవనిధి (reserve fund) ని ఏర్పరచుకొని, భవిష్యత్ లో అనుకోని సంఘటనలను, కష్టాలను, నష్టాలను సమర్థవంతంగా ఎదురుకొనడానికి ప్రభుత్వరంగ సంస్థలు సరియైన విధంగా పని చేయడానికి లాభాలు ఆర్జించాలి. అంతేకాకుండా ఈ సంస్థలు ఆధునీకీకరణను అమలుచేసి, సమర్థతను పెంచుకోడానికి ఈ నిధిని పటిష్టం చేయడానికి కూడా లాభాలు అవసరం.

### 12.4.5 ఉత్పత్తి వ్యయం కన్న తక్కువ ధరనిర్ణయ సిద్ధాంతం

ఈ సిద్ధాంతం ప్రకారం ప్రాథమిక, కీలక వస్తువులను ఉత్పత్తి చేసే ప్రభుత్వరంగ సంస్థలు తమ ఉత్పత్తుల ధరలను తక్కువ స్థాయిలో ఉంచాలనే, దీనివల్ల పరోక్షంగా సంఘానికి లబ్ధిని చేకూర్చినట్లవుతుంది. ఉక్కు, రైల్వేల వంటి కీలక రంగాలలో ధరలు ఎక్కువగా ఉంటే వాటి ప్రభావం ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి వ్యయాలపై ద్రవ్యోల్బణంపై ఉంటుంది. అయితే కొంతమంది ప్రకారణ పరిమిత కాలానికి మాత్రమే ఈ సిద్ధాంతాన్ని అమలు చేయాలి. కింది విమర్శలకు ఈ సిద్ధాంతం గురి అయింది.

1. కొంత మంది విమర్శకుల ప్రకారం ప్రభుత్వరంగ సంస్థలు వరసగా ఈ విధానాన్ని అమలుచేయడం వల్ల నష్టాలను తట్టుకోవడానికి ప్రభుత్వానికి పన్నులు అధికంగా విధించాలి. లేదా లోటు ద్రవ్య విధానం ద్వారా ద్రవ్యాన్ని సృష్టించాలి. దీనివల్ల ద్రవ్యోల్బణం తీవ్రంకావచ్చు.
2. ఈ విధానం అమలువల్ల, ప్రైవేట్ సంస్థలు ఎక్కువ లాభాలను పొందుతాయి. ప్రభుత్వ రాయితీలవల్ల అధిక లబ్ధిని ప్రైవేట్ సంస్థలు పొందినప్పటికీ, సప్లయ్ డిమాండ్‌లను బట్టి ప్రైవేట్ సంస్థలు ధరలను నిర్ణయించి, అధిక లాభాలను ఆర్జించవచ్చు.
3. దీనిని అనుసరిస్తే పరిశ్రమలు అవసరం కంటే ఎక్కువ స్థాయికి విస్తరించవచ్చు.

### 12.4.6 విచక్షణాత్మక ధరనిర్ణయ విధానం

అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఈ విధానం చాలా అనువైంది. దీనివల్ల, పెట్టుబడులను ప్రోత్సహించి, వినియోగాన్ని నిరుత్సాహపర్చడానికి వీలవుతుంది. రవాణా, విద్యుత్‌శక్తి, బొగ్గు మొదలైన వస్తువుల విషయంలో ఈ విధానం యోగ్యమైంది. దీనిని సమర్థవంతంగా అమలు కావాలంటే కింది పరిస్థితులు అనుకూలించాలి.

1. సప్లయ్ వైపు ఏకస్వామ్యం ఉండాలి.
2. వస్తువు మార్కెట్‌లను విభజించడానికి వీలుగాఉండి తక్కువ ధర మార్కెట్‌లో కొన్న వస్తువును, ఎక్కువధరగల మార్కెట్‌లో తిరిగి అమ్మకాలు చేయడానికి ఇతరులను వీలుండకూడదు.
3. వస్తువుకు గల ధర డిమాండు వ్యాకోచత్వం వివిధ మార్కెట్లలో విభిన్నంగా ఉండాలి. ఈ విధానాన్ని అనుసరించడంవల్ల ప్రభుత్వరంగ సంస్థలు అధిక లాభాలను పొందడంవల్ల, ఆ లాభాలు ఆర్థికాభివృద్ధికి దోహదపడుతాయి. ఈ విధానం సాంఘిక న్యాయాన్ని ప్రోత్సహిస్తుంది.

### 12.4.7 సాధారణ డిమాండ్ సప్లయ్ ధర నిర్ణయ సిద్ధాంతం

ప్రైవేట్ సంస్థల వలెనే ప్రభుత్వరంగ సంస్థలలో కూడా సాధారణ డిమాండు సప్లైలు ధరను నిర్ణయిస్తాయి. ప్రభుత్వ ధర నిర్ణయంలో జోక్యం చేసికోకూడదు.

### 12.4.8 ద్విపక్ష టారిఫ్ ధర నిర్ణయ సిద్ధాంతం

దీనిలో రెండు భాగాలలో ధర విభజించి, మొత్తాన్ని కలిపి వసూలు చేస్తారు. దీనిలో వినియోగంతోపాటు పెరగని లేక స్థిరవ్యయాల కింద ఒక భాగమని స్థిర మొత్తంగా వసూలు చేస్తారు.

దీనితోపాటు వినియోగంతో పెరిగే ఉపాంత వ్యయం దృష్ట్యా ఒక భాగాన్ని చర మొత్తంగా వసూలు చేస్తారు. దీనికి ఒకమంచి ఉదాహరణ టెలిఫోన్ సేవలు; వాటి విషయంలో ఒక స్థిర భాట్టకాన్ని కొన్ని కనిష్ఠ సంఖ్యల కాల్స్ (Calls) కోసం వసూలు చేస్తారు. ఆపైన వినియోగాన్ని బట్టి ప్రతి కాల్‌కు ఒకరేటు చొప్పున వసూలు చేస్తారు. ఈ విధానంలోని ముఖ్యమైన సుగుణాలు (Merits) ఏమంటే కాలక్రమేణా డిమ్యాండ్‌లో వచ్చే ఒడుదుడుకుల వల్ల ప్రభావం చెందకుండా స్థిర ప్రతిఫలం (Stable return) సమకూర్చుకునే విధంగా ఉంటుంది.

### 12.4.9 దిగుమతి సమానత్వ ధర నిర్ణయ సిద్ధాంతం

విదేశాల నుండి దిగుమతి చేసుకొన్న వస్తువులకు పోటీగా దేశీయంగా తయారుచేసే వస్తువుల ధర నిర్ణయంలో ఈ సిద్ధాంతాన్ని ఉపయోగిస్తారు. విదేశాల నుంచి దిగుమతి చేసుకొన్న వస్తువు వ్యయం ఆధారంగా ప్రభుత్వరంగ సంస్థలు ఉత్పత్తి చేసిన వస్తువు ధరను నిర్ణయిస్తారు.

పై సిద్ధాంతాలను బట్టి, ఒక కచ్చితమైన విధానాన్ని అనుసరించి ధరను నిర్ణయించాలనే నిబంధన ఏమీ ప్రభుత్వరంగ సంస్థలలో లేదు. వస్తు స్వభావాన్ని బట్టి, ఆర్థిక వ్యవస్థను బట్టి ధరను నిర్ణయించు కోవలసి ఉంటుంది. వివిధ కాలమాన పరిస్థితులను బట్టి, వివిధ ప్రాంతాలలో వివిధ పద్ధతుల ననుసరించి ధర నిర్ణయం జరుగుతుంది.

## 12.5 భారతదేశంలో కొన్ని ప్రభుత్వరంగ సంస్థలు అనుసరిస్తున్న ధర విధానాలు

ఆచరణలో మనదేశంలోని ప్రభుత్వరంగ సంస్థలు ధర నిర్ణయంలో ప్రభుత్వం నిర్ణయించిన వివిధ విధానాలను అనుసరించి తమతమ ఉత్పత్తి సేవల ధరలను నిర్ణయిస్తున్నాయి.

ప్రభుత్వరంగ సంస్థల బ్యూరో ధర నిర్ణయానికి ప్రభుత్వరంగ సంస్థలను ఎనిమిది భాగాలలో విభజించింది.

1. ప్రభుత్వ ఆధీనంలో ఉండి ప్రభుత్వ ఆధీనంలో గల ప్రభుత్వరంగ సంస్థలు
2. రాష్ట్ర ప్రభుత్వాలకు లేదా ఇతర ప్రభుత్వరంగ సంస్థలకు తమ వస్తుసేవలను అమ్మే ప్రభుత్వ రంగ సంస్థలు.
3. కేంద్ర ప్రభుత్వానికి తమ ఉత్పత్తులను అమ్మే ప్రభుత్వరంగ సంస్థలు
4. అంతర్జాతీయ మార్కెట్ కోసం వస్తూత్పత్తి చేస్తున్న ప్రభుత్వరంగ సంస్థలు
5. స్వేచ్ఛామార్కెట్ (Free Market) లో వస్తూత్పత్తి చేస్తున్న ప్రభుత్వరంగ సంస్థలు
6. ఇనుము, ఉక్కును ఉత్పత్తి చేస్తున్న ప్రభుత్వరంగ సంస్థలు
7. ఆర్బిట్రేషన్ (Arbitration) ద్వారా ధర నిర్ణయం చేసే సంస్థలు.
8. ప్రభుత్వ అవార్డుల ద్వారా ధరను నిర్ణయించే సంస్థలు

మనదేశంలో స్థూలంగా కింది వర్గీకరణ ద్వారా వివిధ ఉద్దేశాల కోసం ధర నిర్ణయం చేయవచ్చు.

BRAOU

1. పోటీమార్కెట్‌లో పనిచేస్తున్న ప్రభుత్వరంగ సంస్థలు

(i) పోటీధర (ii) అంతర్జాతీయ ధర

2. ఏకస్వామ్యపు పోటీలో లేదా సమీప ఏకస్వామ్యపు పోటీలో పనిచేస్తున్న ప్రభుత్వరంగ సంస్థలు.

(i) దిగుమతి సమానత్వధర

(ii) సబ్సిడైజ్‌డ్ ధర

(iii) లాభనష్టాలు లేని ధర

(iv) ఉపాంతధర

(v) కాస్ట్‌ప్లస్ ధర (Cost Plus) ధర

(vi) ప్రభుత్వ అవార్డుపై ఆధారపడ్డ ధర

(vii) విచక్షణాత్మక ధర

పై విభజన పూర్తిగా అంతిమమైంది కాదు. ప్రతి తరగతిలో సంస్థ ఎదుర్కొంటున్న పరిస్థితుల దృష్ట్యా అంతర్గతంగా కొన్ని మార్పులుచేసి ప్రభుత్వరంగ సంస్థలు ధరలను నిర్ణయించుకోవచ్చు.

## 12.5.1 పోటీ మార్కెట్ లో పనిచేస్తున్న ప్రభుత్వరంగ సంస్థలు

దీనిలోని ప్రభుత్వ రంగ సంస్థలను రెండు భాగాలుగా విభజించి పరిశీలించవలసి ఉంటుంది.

**(i) పోటీధర :** పోటీలో ప్రైవేట్ రంగ సంస్థలను ప్రభుత్వరంగ సంస్థలు ఎదురుకొంటున్నట్లయితే, మార్కెట్ పరిస్థితులు ధరను నిర్ణయిస్తాయి. స్కూటర్స్ ఇండియా, ఆధునిక బేకరీలు, జాతీయ జౌళి కార్పోరేషన్) మొదలైన ప్రభుత్వరంగ సంస్థలు ప్రైవేట్ రంగం నుంచి తీవ్రమైన పోటీని ఎదురుకొంటున్నాయి. ఈ సంస్థలలో మార్కెట్ పరిస్థితులు ధరలను క్రమబద్ధం చేస్తాయి. మాడ్రన్ బేకరీస్ ఇండియా కంపెనీవారు తమ పోటీ సంస్థలలోని ధరలను గ్రహించి తమ ఉత్పత్తి ధరలను నిర్ణయించు కొంటున్నాయి.

**(ii) అంతర్జాతీయ ధర:** కొన్ని సంస్థలు అంతర్జాతీయ ధరలనుబట్టి తమ ఉత్పత్తుల ధరలను నిర్ణయిస్తున్నాయి. ఏర్ ఇండియా, భారత షిప్పింగ్ కార్పోరేషన్ భారత అంతర్జాతీయ విమానాశ్రయాల సంస్థ, మొదలయినవి. అంతర్జాతీయ సంఘం వారి ధరలను అనుసరిస్తున్నాయి. జనుము, పత్తి వంటి వస్తువుల ఎగుమతి ధరలను అంతర్జాతీయ ధరలను బట్టి నిర్ణయిస్తున్నారు. భారత బంగారు గనుల కంపెనీ ఉత్పత్తి చేసిన బంగారాన్ని భారత ప్రభుత్వం ఐ.ఎం. ఎఫ్ నిర్ధారిత ధరను బట్టి కొనుగోలు చేస్తుంది.

2. ఏకస్వామ్యపు పోటీలో లేదా సమీప ఏకస్వామ్యపు పోటీలో పనిచేస్తున్న ప్రభుత్వరంగ సంస్థలు

మనదేశంలో చాలా ప్రభుత్వరంగసంస్థలు ఈ పరిస్థితులలోనే పనిచేస్తున్నాయి.

**(i) దిగుమతి సమానత్వ ధర:** హిందుస్థాన్ పెట్రోలియం కంపెనీ, హిందుస్తాన్ షిప్ యార్డ్ కంపెనీ మొదలైన ప్రభుత్వరంగ సంస్థలు, ఉత్పత్తి వ్యయాలతో సంబంధం లేకుండా దిగుమతి సమానత్వధర ఆధారంగా తమ ఉత్పత్తుల ధరలను నిర్ణయిస్తున్నాయి. భారత ఫిల్మ్ ఉత్పత్తి కంపెనీ వారు దిగుమతి చేసుకొన్న అంతిమ ఫిల్మ్ ధరలను బట్టి మత ఉత్పత్తుల ధరలను నిర్ణయిస్తుంది.

(ii) సబ్సిడీధర: ప్రభుత్వ రంగసంస్థలలో కొన్ని సబ్సిడీగల ధరలను నిర్ణయిస్తున్నాయి. ప్రభుత్వం, భారత ఆహార కార్పోరేషన్‌కు అది ఇచ్చే ధర (issue price) వివిధ ఆహార ధాన్యాల ఆర్థిక వ్యయధర (Economic Cost Price) మధ్యగల తేడాను ఇంకా రవాణా వ్యయాన్ని కలుపుకొని ఆ మేరకు సబ్సిడీను ఇస్తుంది.

(iii) లాభనష్టాలు లేని ధర: కొన్ని ప్రభుత్వరంగ సంస్థలు ప్రజోపయోగ సర్వీసులను లేదా వస్తువులను ఉత్పత్తి చేస్తున్నప్పుడు అభివృద్ధి చెందిన దేశాలలో ఈ పద్ధతి సమర్థనీయం. మనదేశంలో విద్యుత్ చ్ఛక్తి రేట్లు వివిధ రాష్ట్రాలలో వివిధ రకాలుగా ఉన్నాయి. అయినప్పటికీ సాధారణంగా విద్యుత్ చ్ఛక్తి ఉత్పాదనా వ్యయం, ప్రసారం (Transmission) పంపిణీ (Distribution), నిర్వహణ, తరుగుదల మొదలైన వ్యయాలను రాబట్టుకునే విధంగానే వివిధ రాష్ట్రాల విద్యుచ్ఛక్తి బోర్డులు విద్యుచ్ఛక్తి రేట్లను నిర్ణయిస్తున్నాయి. భారత తపాలా, టెలిగ్రాఫ్ శాఖవారు లాభార్జన దృష్ట్యా కాకుండా, సేవాదృక్పథంతోనే లాభనష్టాలు లేని ధరల విధానాన్ని కొంతవరకు అనుసరిస్తున్నది.

(iv) ఉపాంతవ్యయ ధర: వినియోగదారులు సాధారణంగా ఉపాంత వ్యయధరను చెల్లించడానికి సుముఖంగా ఉంటారు. ప్రభుత్వ రంగంలోని కొన్ని ఆంటీబయోటిక్స్, రసాయనిక ఎరువుల సంస్థలు తమ ఉత్పత్తుల ధరలను ఈ విధానం ఆధారంగా నిర్ణయిస్తున్నాయి.

(v) వ్యయప్లస్ ధర: ఈ ధర విధానాన్ని భారత ఏరోనాటిక్స్, భారత కేబిల్స్ కంపెనీ, భారత డైనమిక్స్ కంపెనీ, భారత భారీ విద్యుచ్ఛక్తి కంపెనీ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు అనుసరిస్తున్నాయి. ఉపయోగించిన ఉత్పాదకాల వ్యయాలకు కొంత లాభాహారాన్ని (Profit Margin) స్థిర వ్యయాలను కలిపి తమ ఉత్పత్తుల ధరలను నిర్ణయిస్తున్నాయి. భారత ఎలక్ట్రానిక్స్‌లో లాభాహారం 10 శాతం గా నిర్ణయించారు.

BRAOU

(vi) ప్రభుత్వ అవార్డుల / ఆదేశాల ఆధారంగా నిర్ణయించిన ధరలు: ఉక్కు, ఎరువులు, సిమెంటు, నూనెలు, పెట్రోలియం, మందులు మొదలైన వస్తువుల విషయంలో ప్రభుత్వం వివిధ విషయాలను జాగ్రత్తగా పరిశీలించి ప్రభుత్వ అవార్డుల ఆధారంగా ధర నిర్ణయం జరుగుతున్నది. భారత ఆయిల్ కార్పోరేషన్ వారు, ఓ.ఎన్.జి.సి. కు చెల్లించే ధర ప్రభుత్వ ఆదేశాల ఆధారంగా ఉంటుంది.

(vii) విచక్షణాత్మకధర: ప్రైవేట్ సంస్థల విషయంలో లాభార్జన ధ్యేయానికి విచక్షణాత్మక ధరలను పాటిస్తారు. కానీ ప్రభుత్వరంగసంస్థల విషయంలో విచక్షణాత్మక ధరల నిర్ణయం ధ్యేయం లాభార్జన కాకుండా, సాంఘిక న్యాయాన్ని కలగజేయడం, వనరుల పంపిణీని క్రమబద్ధం చేయడమే. మనదేశంలో దామోదర్ వాలీ కార్పోరేషన్ విభిన్న ధరలను పాటిస్తుంది. వ్యవసాయ నీటిపారుదలకు ఒక ధర, పారిశ్రామిక నీటి వినియోగానికి మరొక ధర, అట్లాగే విద్యుత్ చ్ఛక్తి, నీరు వినియోగానికి ఇంకొక ధరను నిర్ణయిస్తుంది. విభిన్న పారిశ్రామిక ఉత్పత్తుల కోసం విభిన్న ధరలను కూడా నిర్ణయించింది. మన దేశంలో వ్యవసాయ ఉద్దేశం కోసం విద్యుత్ వాడకంపై వసూలుచేసే ధర గృహ వినియోగం, వ్యాపార వినియోగం కోసం చేసే విద్యుత్ రేట్లు కంటే తక్కువ ధరను రాష్ట్ర విద్యుత్ బోర్డులు నిర్ణయిస్తున్నాయి. ఇట్లా విభిన్న స్వభావాలు గల వస్తు సేవలను మనదేశంలోని ప్రభుత్వరంగ సంస్థలు ఉత్పత్తి చేస్తునందువల్ల, ఒకే నిర్దిష్టమైన ధర విధానాన్ని ప్రభుత్వరంగ సంస్థలు అనుసరించడం లేదు.

## 12.6 భారతదేశంలో ధర నిర్ణయ యంత్రాంగం

గతంలో చట్టపరంగా ప్రభుత్వరంగ సంస్థలలో ధరలను నిర్ణయించే యంత్రాంగం ఉండేదికాదు. కాని ప్రస్తుతం కింది యంత్రాంగం ప్రభుత్వరంగ సంస్థల ధరల నిర్ణయానికి ఏర్పరచడం జరిగింది.

### 12.6.1 పారిశ్రామిక వ్యయ, ధరల బ్యూరో (BICP)

1970 జనవరిలో ఈ సంస్థను ఏ. ఆర్. సి. సిఫారసుల మేరకు ప్రభుత్వం ఏర్పరచింది. ఈ సంస్థ వివిధ వ్యయ పరిస్థితులను, పోకడలను (levels/trends) పరిశీలించి వస్తు సేవల ధరలను సిఫారసు చేస్తుంది. ఈ సంస్థను ప్రభుత్వరంగ బ్యూరో (Bureau of Public Enterprises) దర్శకునితో సమన్వయం (Coordination) చేయడం జరుగుతుంది. అయితే బ్యూరో నిర్ణయించిన ధరలను తప్పనిసరిగా ప్రభుత్వం అంగీకరించి అమలు చేయాలనే నిబంధనలేదు. దీనిని ప్రభుత్వరంగ సంస్థలు ఒక ఆదేశంగా భావించనవసరంలేదు.

### 12.6.2 తాత్కాలిక ధర నిర్ణయ కమిటీ (Adhoc Pricing Coordinate Committee)

కొన్ని పరిస్థితులలో ప్రభుత్వరంగ సంస్థల ధర నిర్ణయం కోసం తాత్కాలిక ధర నిర్ణయ కమిటీని నియమించడం జరగవచ్చు. ప్రభుత్వ శాఖలు ప్రభుత్వరంగ సంస్థల మధ్యనేకానీ లేదా ఒక ప్రభుత్వ రంగ సంస్థ మరొక ప్రభుత్వరంగ సంస్థ మధ్యనే కానీ పరస్పర అంగీకారం ద్వారా ధర నిర్ణయం జరగనప్పుడు ఈ విషయాన్ని ఆర్థిక మంత్రిత్వశాఖకు, ప్రభుత్వరంగ సంస్థల బ్యూరోకు పరిశీలన నిమిత్తం నివేదించడం జరుగుతుంది. వీరు ఒక తాత్కాలిక ధర నిర్ణయ కమిటీని ఏర్పరుస్తారు. ఈ బ్యూరో వ్యయాలకు సంబంధించిన సమాచారాన్ని సిబ్బంది సహాయాన్ని ఈ కమిటీకి అందిస్తారు. సాధారణంగా బ్యూరో సార్వత్రిక దర్శకుడు దీని అధ్యక్షునిగా వ్యవహరిస్తాడు. 1975-76 లో భారత్ ఎయిర్‌లైన్స్‌కు, భారత ఏరోనాటిక్సుకు పది విమానాలను అమ్మినప్పుడు ఈ తాత్కాలిక కమిటీని ఏర్పరచి ధరను నిర్ణయించారు. ఇదే విధంగా నూనెధర కమిటీని కూడా ఏర్పరచారు.

BRAOU

### 12.6.3 ఉమ్మడి ప్లాంటు కమిటీ (Joint plant Committee J.P.C)

1956లో ఇనుము- ఉక్కు నియంత్రణ ఆదేశం ప్రకారం రైళ్ళు, ఇనుము - ఉక్కు ఉత్పత్తిదారుల ప్రతినిధులతో జె.పి.సి ను ఏర్పరచింది. జె.పి.సీ నిర్ణయించిన ఇనుము - ఉక్కు ధరల వివిధ సంస్థలు ఉత్పత్తి చేస్తున్న ఒకే విధమైన ఇనుము - ఉక్కుకు మాత్రమే వర్తిస్తాయి.

### 12.6.4 సి.ఏ.సి.పి. మద్దతు ధరలు

1965 నుంచి ప్రధాన వ్యవసాయ ఉత్పత్తుల ధరలను, భారత ప్రభుత్వ వ్యవసాయ వ్యయ, ధరల కమీషన్ సిఫారసుల ఆధారంగా నిర్ణయిస్తుంది. ప్రస్తుతం దజను వ్యవసాయ ఉత్పత్తు లకు మద్దతు ధరలను (Support Prices), కొనుగోలు ధరను (Procurement Prices) సి.ఏ.సి.పి సిఫారసుల ఆధారంగా నిర్ణయించడం జరుగుతోంది. ఉత్పత్తి వ్యయాలు, సాధారణ లాభంరేటు, సమానత్వం (Parity) మొదలయిన అంశాలను పరిగణించి ఈ ధరలు నిర్ణయించడమవుతుంది. ఇవి భారత ఆహార సంస్థ అమ్మకం ధరలను, (Issue Prices) ప్రభావితం చేస్తాయి.

### 12.6.5 ప్రభుత్వరంగ సంస్థల బ్యూరో

ఇది వివిధ ప్రభుత్వరంగ సంస్థల ధరల విషయంలో ఏర్పడిన సమస్యలను సాధారణ రీతిలో (Informal) చర్చించి పరిష్కరించటానికి ప్రయత్నిస్తుంది.

మనదేశంలో ప్రభుత్వరంగ సంస్థలు నిర్ణయించే ధరల గురించి ఫిర్యాదులు చేయటానికి చట్టపరమైన యంత్రాంగం లేదు. చట్టపరమైన యంత్రాంగం ఉన్నప్పుడు, ప్రభుత్వరంగ సంస్థల ధర విధాన సంబంధిత ఫిర్యాదులను చేయటానికి, న్యాయం జరగటానికి అవకాశం ఉంటుంది. రోడ్డు రవాణా సంస్థలు గుణాత్మక సేవలను అందించకుండా కొన్ని సందర్భాలలో అధిక చార్జీలను విధించడం మనం గమనిస్తున్నాం. తరచుగా కొన్ని రాష్ట్రరోడ్డు రవాణా సంస్థలు తమ సేవల ధరలను పెంచుతూ వినియోగదారులకు అన్యాయాన్ని కలగజేస్తున్నాయి. కాగా మరికొన్ని రాష్ట్రాలలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలు చౌకగా రవాణా సేవలను అందిస్తున్నాయి. మంత్రులు, కార్పోరేషన్‌లు తమకు తోచిన విధంగా తమకు చట్టపరంగా సంక్రమించిన ఏకస్వామ్యాధికారాన్ని దుర్వినియోగ పరచకుండా వారి ఇష్టానిష్టాలను బట్టి కుంటి సాకులతో ధరలను పెంచి వినియోగదారులను దోచుకోకుండా పరిరక్షించడానికి ఇట్లాంటి సంస్థల అవసరం చాలా ఉంది. ప్రజాస్వామ్యంలో ప్రజాశ్రేయస్సే ముఖ్యధ్యేయం. కాబట్టి సంస్థలు, మంత్రులు, కార్పోరేషన్‌లు తమకు తోచిన విధంగా ధరలను పెంచకుండా నియంత్రించి ప్రభుత్వరంగ సంస్థల ధరలను అమలు చేయడానికి, లేదా ఫిర్యాదులను న్యాయపరంగా పరిశీలించి న్యాయాన్ని కలగజేయడానికి ఇట్లాంటి స్వయం ప్రతిపత్తి గల న్యాయనిర్ణయ సంస్థను ప్రభుత్వం ఏర్పరుచడం న్యాయసమ్మతం.

## 12.7 సారాంశం

ఈ భాగంలో ప్రభుత్వరంగ సంస్థల భావన, ప్రాముఖ్యం, ప్రణాళికలలో సూచించిన ధరల విధానాన్ని చర్చించాం. వివిధ ధరల నిర్ణయ సిద్ధాంతాలను పరిశీలించడం జరిగింది. ఇంతేకాకుండా భారతదేశంలో కొన్ని ప్రభుత్వరంగ సంస్థలు అనుసరిస్తున్న ధర విధానాలను సోదాహరణగా వివరించడం జరిగింది. చివరలో, భారత దేశంలో ప్రభుత్వరంగ సంస్థల ధరల నిర్ణయానికి ఉన్న యంత్రాంగాన్ని సమీక్షించడం జరిగింది.

## 12.8 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I. కింది వానికి ఒక్కొక్క దానికి 40 పంక్తులలో సమాధానాలు వ్రాయండి.**

1. ప్రభుత్వరంగ సంస్థల ధర నిర్ణయ విధానాన్ని వివరించండి.
2. ప్రభుత్వరంగ సంస్థలలో ధర నిర్ణయానికై భారతదేశంలో లభ్యమయ్యే యంత్రాంగం ఏది?
3. సోదాహరణంగా వివిధ ప్రభుత్వరంగ, ఉత్పత్తుల ధరల నిర్ణయ విధానాన్ని పరిశీలించండి.

**II. కింది వానికి లఘుటీకలు వ్రాయండి.**

1. ప్రభుత్వరంగ సంస్థల ప్రాముఖ్యం, ప్రత్యేక ధరల ఆవశ్యకత.

2. ప్రభుత్వరంగ సంస్థల లక్షణాలు

3. ప్రభుత్వరంగ సంస్థల ఉత్పత్తుల ధరలను నిర్ణయించటానికి గల యంత్రాంగం.

## 12.9 పదకోశం

| | |
|---|---|
| Public Utilities | : ప్రజోపయోగ (సేవా) సంస్థలు |
| Public Sector Enterprises | : ప్రభుత్వరంగ సంస్థలు |
| Cost | : (ఉత్పత్తి) వ్యయం |
| Pricing | : ధర నిర్ణయం |
| Marginal Cost | : ఉపాంత వ్యయం |
| Heavy Investment | : భారీ పెట్టుబడులు |
| Dual pricing policy | : ద్వంద ధరల విధానం |
| Discriminating | : విచక్షణాత్మక |
| Narcotics | : మత్తుపదార్థాలు |
| Monopoly | : ఏకస్వామ్యం |
| Uniform | : ఒకేవిధంగా |
| Viability | : మనుగడ |
| Director - General | : సార్వత్రిక దర్శకుడు |
| Television | : దూరదర్శిని |
| Transmission | : ప్రసారం |
| Distribution | : పంపిణీ |
| Below Cost Price | : వ్యయాలకన్న తక్కువధర |
| Awards | : ఆదేశాలు |
| Legitimate Profits | : న్యాయసమ్మత లాభాలు |
| Profit Margin | : లాభాల హారం |
| Two-part Tariff | : ద్విపక్ష టారిఫ్ |
| Import Parity | : దిగుమతి సమానత్వం |
| Convention | : సదస్సు |
| Reserve | : నిలువ |
| Cross Subsidies | : అంతర్ రాయితీలు (సబ్సిడీలు) |
| Fluctuations | : ఒడుదుడుకులు, అస్థిరత్వం |

BRAOU

| | | |
|---|---|---|
| Stable Return | : | స్థిర ప్రతిఫలం |
| Depreciation | : | తరుగుదల |
| Social output | : | సాంఘిక ఉత్పత్తి |
| Community Welfare | : | సాంకేతికంగా ప్రయోజనం క్షీణించడం |
| Mixed | : | మిశ్రమ |
| Peculiarities | : | ప్రత్యేక లక్షణాలు |
| Control | : | నియంత్రణ |
| Regulation | : | క్రమబద్ధంచేయుట |
| Commerce | : | వాణిజ్యము |
| Commercial | : | వాణిజ్యపరమైన |
| Community Welfare | : | సామాజిక శ్రేయస్సు |
| Installed Capacity | : | స్థాపిత శక్తి |

## 12.10 సంప్రదింపు గ్రంథాలు


1. R.K. Sinha : **Public Enterprises & Pricing Policy**
2. Govt. of India : **5-Year Plans, Planning Commission, Delhi,**
3. J. Prakash, : **Administration of Public Enterprises in India, Himalaya, Bombay.**
4. Govt. of India : **Administered Price Policy - A Discussion Paper, Ministry of Finance, Delhi,**



రచయిత. డా. ఎం. వెంకటేశ్వర్లు
SIMs & PR by Dr. B.S. Rao


—

BRAOU

# భాగం-13 : పథకాల మూల్యాంకన - వ్యయ, ప్రయోజన విశ్లేషణ - సమస్యలు

విషయక్రమం


13.0 లక్ష్యాలు

13.1 పరిచయం - వ్యయ- ప్రయోజన విశ్లేషణ పుట్టుపూర్వోత్తరాలు

13.2 వ్యయ-ప్రయోజన సిద్ధాంతం - నిర్వచనం ప్రాముఖ్యత

13.2.1 వ్యయ-ప్రయోజన విశ్లేషణ - ప్రైవేటు నిర్ణయాలకు భిన్నం

13.3 వ్యయ-ప్రయోజన విశ్లేషణలలో శ్రేయస్సు ప్రాథమికాలు

13.4 వ్యయ - ప్రయోజన విశ్లేషణలలోని అంశాలు

13.4.1 ఉద్దేశం వివరణ

13.4.2 ప్రత్యామ్నాయాల వివరణ

13.4.3 పథకాన్ని నిర్దిష్టంలో పేర్కొనడం

13.4.4 వ్యయ-ప్రయోజన జాబితా

13.4.5 ప్రయోజనాల ఆధారంగా పథకం మూల్యాంకన

13.4.5.1 నామమాత్ర, వాస్తవిక, లేదా నిజప్రయోజనాలు

13.4.6 ప్రత్యక్ష, పరోక్ష ప్రయోజనాలు

13.4.7 స్పష్టమైన, అస్పష్టమైన ప్రయోజనాలు

13.4.8 ప్రత్యక్ష, పరోక్ష వ్యయాలు

13.4.9 వాస్తవిక నామమాత్ర వ్యయాలు

13.4.9.1 ప్రత్యక్ష వ్యయాలు

13.4.9.2 పరోక్ష వ్యయాలు

13.5 వ్యయ-ప్రయోజనాల మూల్యాంకనం

13.5.1 భవిష్యత్ ముదరా

13.5.2 అంగీకార, తిరస్కార నిర్ణయాలు

13.6 వ్యయ-ప్రయోజన విశ్లేషణ పరిమితులు

13.7 సారాంశం

13.8 నమూనా పరీక్షా ప్రశ్నలు


BRAOU

13.9 పదకోశం

13.10 సంప్రదింపు గ్రంథాలు

## 13.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివితే మీరు;

- సమాజాభివృద్ధికి చేపట్టే వివిధ పెట్టుబడి పథకాలను ఎంపిక చేయడానికి వ్యయ-ప్రయోజన విశ్లేషణ ఎలా ఉపయోగపడుతుందో తెలుసుకొంటారు.
- పరిమిత వనరులను కొద్ది పథకాలలో పంపిణీ చేయడానికి వ్యయ-ప్రయోజన విశ్లేషణ చేపట్టే ఆవశ్యకత, దానిలో వివిధ అంశాలు, పరిమితులను అర్థంచేసుకొంటారు.

## 13.1 పరిచయం - వ్యయ-ప్రయోజన విశ్లేషణ పుట్టు పూర్వోత్తరాలు

19వ శతాబ్దంలో సంక్షేమ అర్థశాస్త్రంలేదా శ్రేయస్సు అర్థశాస్త్రం (Welfare Economics) వివరణ యందు సామాజిక వ్యయ - ప్రయోజన (వ్య-ప్ర.) సిద్ధాంతాన్ని గుర్తింపవచ్చు. సమాజానికి ప్రభుత్వ కార్యకలాపాల ఉపయోగాన్ని వినియోగదారుల మిగుల భావన ప్రాతిపదికగా ఒకపథకం నికరలాభాన్ని గుణించడానికి అవకాశం ఉంటుందని, ప్రథమంగా 1844 సంవత్సరంలో డ్యూపిట్ తన వ్యాసంలో తెలిపాడు. పెట్టుబడి పథకం నికర లాభాలను గుణించటానికి సాధ్యమయ్యే విషయాల పరిశీలనలో ఈ విశ్లేషణకు మూలాధారమైన ఆర్థిక భావనలను చర్చించాడు. 1930 సం.లో అమెరికా సంయుక్తరాష్ట్రాలలో వరద నివారణ చట్టాన్ని అనుసరించి వ్యయాలను, ప్రయోజనాలతో పోల్చడం మొట్టమొదట ప్రభుత్వ పెట్టుబడులకు సామాజిక ప్రయోజనాలను అన్వయింపచేశారు. వ్యయ-లాభ విశ్లేషణ 1950 సం. నుంచి గ్రీన్‌బుక్ (Green Book) ద్వారా ఒక నిర్దిష్ట పద్ధతిలో ప్రాధాన్యతను సంతరించుకుంది. డ్యూపిట్, మార్షల్ మొదలైన శాస్త్రవేత్తలు రూపొందించిన వినియోగదారుని మిగులు సూత్రాధారంగా ప్రయోజనాలను లెక్కించి సమాజ నికర లాభాల పేరిట, సమాజ శ్రేయస్సు గరిష్ఠీకరణ కోసం పేర్కొన్న సూత్రాలను అన్వయింపజేసి ఒక వరుస క్రమంలో వ్రాయవచ్చునని లిక్‌స్టెయిన్, మెసికియన్, క్రూటెల్లా మొదలైన అర్థశాస్త్రవేత్తలు 1958లో తమ పరిశోధనలందు వివరించారు.

ప్రప్రథమంగా 1930 సంవత్సరంలో ఈ సిద్ధాంతాన్ని అమెరికా సంయుక్త రాష్ట్రాలలో నీటి వనరుల అభివృద్ధికి వర్తింపజేశారు. బ్రిటన్‌లో రవాణా పెట్టుబడి ఒక రాజకీయ సమస్యగా ఉండటంవల్ల ఈ విశ్లేషణను నీటి వనరుల పథకాలలో స్వల్పంగా ఉపయోగించడమైంది. వాహనాలకు ఉపయోగమైన రోడ్డురవాణా సౌకర్యాలకు దీనిని వర్తింపచేశారు. బ్రిటన్‌లో ఈ విశ్లేషణ ప్రాథమికంగా రోడ్ల పరిశోధన అధ్యయనం కారణంగా మోటారువే కంపెనీకు వర్తింపచేశారు. దీని ఉపయోగం క్రమంగా ఉన్నతస్థాయి విద్య (Higher Education) వ్యయాలు, పరిశోధన, అభివృద్ధి, న్యూక్లియర్ పవర్ ప్లాంట్‌కు విస్తరింప చేశారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఈ విశ్లేషణ జల విద్యుచ్ఛక్తి పథకాలు, నీటిపారుదల, సాధారణ నీటి సప్లయ్ పథకాలు రవాణా పెట్టుబడులలో అధికంగా ఉపయోగిస్తున్నారు.

## 13.2 వ్యయ-ప్రయోజన సిద్ధాంతం

వ్యయ-ప్రయోజన విశ్లేషణ పెట్టుబడి ప్రాజెక్టుల మూల్యాంకనకు (Evaluation) ఉపకరించే సాధనమనీ, ప్రభుత్వరంగంలో వనరుల కేటాయింపులో ఏర్పడే సమస్యల పరిష్కారానికి ఈ విశ్లేషణను ప్రతిపాదించారని తెలుసుకొన్నాం. అనేక ఇతర ప్రత్యామ్నాయ పథకాలలో ప్రత్యేక పథకం సరిఅయినదో, కాదో, లేదా ప్రత్యేకపథకాన్ని ఎప్పుడు చేపట్టాలో వివరించడానికి - అంటే ప్రభుత్వ పెట్టుబడి వ్యయ నిర్ణయాల ఆర్థిక విశ్లేషణలో వ్యయ-ప్రయోజన సాధనం ఉపయోగించడమయింది. వాస్తవానికి సమాజం అనే పదం అనుబంధంగా చేర్చుకున్నా ఈ విశ్లేషణ ఒక సామాజిక వ్యయ ప్రయోజన విశ్లేషణమే. ఒక పథకం సామాజిక లాభాలను, నష్టాలను సాధారణంగా వాడే యూనిట్లలలో విలువకట్టి పథకం విలువ తెలియచేయటమే. ఈ విశ్లేషణ సామాజిక నికర లాభదాయకత ఆధారంగా పథకం విలువ లెక్కించడమవుతుంది. జనాభా వృద్ధిరేటు, శ్రామికుల ఉద్యోగిత, నిర్వాహకుల శిక్షణ పెట్టుబడి - రేటుపై సామాజిక లాభదాయకత ప్రభావం ఉంటుంది. నూతన పథకాలు ఆ ప్రత్యేక ప్రాంత ప్రజల సామాజిక ఆర్థిక పరిస్థితులను ఏ విధంగా ప్రభావితం చేస్తాయో లెక్కించటానికి వ్యయ-ప్రయోజన విశ్లేషణ దోహదకారి. ప్రెస్ట్, టర్వేల నిర్వచనం ప్రకారం ఈ విశ్లేషణ ఆశించదగిన పథకాల విలు లెక్కింపునకు ఆచరింపదగిన మార్గం. దీర్ఘకాలిక దృష్ట్యా సమీపభవిష్యత్ భవిష్యత్‌లో ఏర్పడు పరిణామాలు విశాల దృక్పథం దృష్ట్యా విభిన్న పథకాలు వేర్వేరు వ్యక్తులు, పరిశ్రమలు, ప్రాంతాలు మొదలైన వాటిపై ఉండేది. ఇతర ప్రభావాలను కూడా ఇది వివరిస్తుంది. ఈ విశ్లేషణ కొంతవరకు కచ్చితంగా వ్యయ - ప్రయోజనాలను పరిగణించి, పథకాల విలువ లెక్కింపును సూచిస్తుంది. ఇది స్థాధారణ ద్రవ్య యూనిట్ ఆధారంగా ఒక పథకం తాలూకూ సామాజిక ప్రయోజనాలను, నష్టాలను లెక్కిస్తుంది. ప్రజల శ్రద్ధాసక్తుల ననుసరించి పెట్టుబడి సమస్యలను ప్రభుత్వం పరిశీలిస్తుంది. కానీ వాణిజ్యపరంగా పథకం లాభదాయకత ఉంటుందో రాష్ట్ర నియంత్రణ (State Control) కల అనేక పెట్టుబడులలో ఏది శ్రేయస్కరమో ఈ విశ్లేషణ గుర్తిస్తుంది. దీనిని ఆధారం చేసుకొని జాతీయం చేసిన పరిశ్రమలు వాణిజ్య పరంగా ప్రవర్తించి కొత్త పెట్టుబడుల మీద 10 శాతం నికర ఆదాయాన్ని పొందాలని ఉజ్జాయింపుగా తెలిపారు. సమాజానికి ఒక పథకం యొక్క వ్యయం, దాని వలన సమకూరు ప్రయోజనం గణించటానికి, పోల్చుటకు అంచనావేయు పద్ధతి ఈ విశ్లేషణలో ఇమిడి ఉంటుంది. అంచనాలకు ఉపయోగించే ధరలు సామాజిక వ్యయాలను, ప్రయోజనాలను ప్రతిబింబిస్తాయి. ఒకవేళ మార్కెట్ ధరలు మారితే ప్రత్యేకంగా లెక్కించిన ధరలు లేదా గణాంక ధరలు లేదా ఛాయా ధరలు (Accounting Standard Prices or Shadow Price) పథకం వ్యయ-ప్రయోజనను లెక్కించటానికి ఉపయోగిస్తారు. పథకం జీవితకాలంలో వ్యయ-ప్రయోజన ప్రవాహాల అనుగుణంగా వ్యాపించకుండా జాగ్రత్త వహించాలి. పెక్కు రకాల వ్యయాలు దాదాపు త్వరితంగా ఏర్పడతాయి. కానీ ప్రయోజనాలు భవిష్యత్‌లోనే అధికంగా సంభవిస్తాయి. పథకం ప్రస్తుత విలువను సమర్థవంతంగా అంచనా వేయడానికి వ్యయాల, ప్రయోజనాల ప్రస్తుత విలువలు తగ్గిస్తారు. (Discounting) ఇట్లాంటి డిస్కౌంటు అభ్యాసానికి (Exercise) ప్రత్యేక డిస్కౌంట్‌రేటు లేదా సాంఘిక డిస్కౌంట్‌రేటు లేదా అప్పుడప్పుడు వర్తమాన వడ్డీరేటును ఉపయోగిస్తారు. పథకం వల్ల సమాజానికి సంక్రమించే డిస్కౌంటు చేయబడిన ప్రయోజనాలు వ్యయాలను (డిస్కౌంటు చేసిన) అధిగమించి నప్పుడే ఆ పథకం సమాజానికి లాభదాయకం. మరొక విధంగా తెలపాలంటే ఒక సమాజానికి ఒక పథకం ప్రస్తుత నికర విలువ శూన్యం కన్న అధికమైతే, అది లాభదాయకమని ఈ విశ్లేషణ తెలుపుతుంది.

### 13.2.1 వ్యయ-ప్రయోజన విశ్లేషణ, ప్రైవేటు నిర్ణయాలకు భిన్నం

ప్రైవేట్ సంస్థల పెట్టుబడి పథకాల వ్యయ-ప్రయోజన విశ్లేషణలో అనుసరించే పద్ధతిని, సామాజిక వ్యయ- ప్రయోజన విశ్లేషణ కూడా కొంతవరకు పాటిస్తుంది. రెండింటిలో వ్య-ప్ర. అంశాలను గుర్తించడం, లెక్కించడం జరుగుతుంది. రెండు కూడా పథకాల లాభదాయకతను తెలుసుకొనటానికి భవిష్యత్ విలువలను డిస్కౌంటు ద్వారా ప్రస్తుత విలువలలో బదిలో చేస్తాయి. ఈ రెండింటి మధ్య రెండు ముఖ్యమైన భేదాలున్నాయి.

(1) ప్రయోజనాలలోని అంశాలలో ప్రైవేట్ సంస్థలు లాభాలను తెలిపే వాటిని మాత్రమే పరిగణిస్తాయి. మార్కెట్ పరంగా అమ్మకం జరిగిన వస్తూత్పత్తి రాబడిని మాత్రమే లాభాల అంశంగా భావిస్తాయి. వ్యయాలకు సంబంధించి, భౌతిక వ్యయాలను మాత్రమే లెక్కిస్తాయి: దీనికి వ్యతిరేకంగా సామాజిక వ్య-ప్ర. విశ్లేషణలో ప్రైవేటు, సామాజిక, భౌతిక, అభౌతిక వ్యయ-ప్రయోజన అన్నింటినీ పరిగణిస్తారు. పర్యావరణ, వాతావరణం, ఇతర వ్యయ- ప్రయోజనాలను ఆనకట్టనిర్మాణం వంటి పథకాల ఎంపికలలో గణిస్తారు. ఆనకట్ట నిర్మాణంవల్ల ప్రత్యక్షంగా ఏర్పడిన ఉత్పత్తి పెరుగుదల, త్రాగే నీరు సరఫరా, వరదల నివారణ వంటి అంశాలు లెక్కించడం జరుగుతుంది.

(2) రెండోభేదం గురించి తెలుసుకొందాం. పథకం విలువ మూల్యాంకనకు వాడే ధరలలో తేడా ఉంటుంది. ప్రైవేట్ వ్యక్తులు మార్కెట్ ధరల ఆధారంగా నిర్ణయాలు తీసుకొంటారు. కానీ సమాజశ్రేయస్సుకు ఇది ఉపయోగపడవు. ఛాయాధరలను ఉపయోగించాలి. మార్కెట్ వడ్డీ రేటును ప్రైవేట్వారు డిస్కౌంటురేటుగా అనుకరిస్తారు. కానీ సామాజిక వ్యయ-ప్రయోజన విశ్లేషణలో సామాజిక లేదా ప్రత్యేక డిస్కౌంటు రేటును ఉపయోగించవలె. రెండు పరిస్థితులలో మార్కెట్ ఉపయోగించరు. (a) నిర్ణీత ఉత్పదకాలు, ఉత్పత్తి మార్కెట్ పరంగా విక్రయింపబడనప్పుడు, వాటికి మార్కెట్ ధరలు ఉండవు. (b) మార్కెట్ ధరలు వాస్తవ ఉపాంత సామాజిక వ్యయ, ప్రయోజనాలను ప్రతిబింబించనప్పుడు, వాటిని ఉపయోగించరు. కారణమేమంటే ప్రభుత్వ జోక్యం లేదా ఇతర కారణాల వలన మార్కెట్ ధరలు మారతాయి. కాబట్టి వాటికి బదులుగా ఛాయా ధరలను ఉపయోగించాలి. అట్లాగే మార్కెట్ వడ్డీరేటు, వేతనరేటు స్థానాలలో ఛాయా (సామాజిక) డిస్కౌంటురేటు, ఛాయా వేతనం రేట్లను ప్రతిస్థాపితం చేయాలి.

BRAOU

ఇట్లా సామాజిక వ్యయ-ప్రయోజన విశ్లేషణ ఒక పద్ధతి లేదా ఒక పథకాన్ని, పెట్టుబడిని తులనం చేసే సాధనం. ఇది ప్రైవేట్ వ్యయ-ప్రయోజన విశ్లేణకు రెండు విషయాలలో భిన్నంగా ఉంటుంది. సామాజిక వ్యయ-ప్రయోజన విశ్లేషణలో వ్యయ, ప్రయోజనాలు అధిక పరిమాణంలో లెక్కించబడతాయి. లెక్కించబడే ధరలు సామాజిక వ్యయ, ప్రయోజనాలను ఉజ్జాయింపుగా సూచిస్తాయి.

## 13.3 వ్యయ-ప్రయోజన విశ్లేషణలో శ్రేయస్సు ప్రాథమికాలు

డ్యుపిట్ అర్థికవేత్త 1844 లో తొలిసారిగా శ్రేయస్సు మౌలిక భావనలను తన వ్యాసంలో వ్యయ-ప్రయోజన విశ్లేషణ వివరణలో తెలిపాడు. పటం 3.1 ద్వారా దీనిని తెలపవచ్చు.




BRAOU

పటం. 13.1.

ఒక పెట్టుబడి పథకాన్ని చేపట్టడం వల్ల, ఉపాంత వ్యయరేక $MC_1$ నుంచి $MC_2$కు మారింది. సంపూర్ణ పోటీగల పరిశ్రమ నూతన ధర DOJ ధర వద్ద వినియోగదారులు OKCB పరిమాణం చెల్లించడానికి సిద్ధంగా వుంటారు. నిజంగా వారు చెల్లించిన మొత్తం OKCJ పరిమాణం. వినియోగదారుని మిగులు JCB. ఒకవేళ ధర OH కు తగ్గుతే, వినియోగదారులు OEDB పరిమాణాన్ని చెల్లించటానికి సుముఖంగా ఉన్నా వాస్తవంగా OEDH పరిమాణం చెల్లించారు. వినియోగదారుని మిగులు HDB వినియోగదారుని మిగులు HDCJ మార్పునకు కారణం ధర తగ్గడం. ఉత్పత్తి దారుల పరంగా, ఉత్పత్తిదారుల ఆదాయం OKCJ వ్యయాలు, OKCL ఉత్పత్తిదారుని మిగులు LCJ పరిమాణము ధరలో తగ్గుదల కారణంగా ఏర్పడిన మిగులు ODH, ODH>LCJ. ఈ మిగులు పరిమాణం అధికంగా ఉంటుంది.

## 13.4 వ్యయ-ప్రయోజన విశ్లేషణలోని అంశాలు

వ్యయ-ప్రయోజన విశ్లేషణ అనుకరణను వివిధ దశలుగా, ఉద్దేశాల వివరణ, ప్రత్యామ్నాయాల వివరణ (Statement of alternatives) వ్యయాలు, ప్రయోజనాలు జాబితా, వ్యయాల ప్రయోజనాల లెక్కింపు

భవిష్యత్ విలువను ప్రస్తుత విలువకు డిస్కౌంట్ చేయటం పథకానని అంగీకరించాలా లేదా తిరస్కరించటంలో నిశ్చయించడంగా వివరించవచ్చు.

### 13.4.1 ఉద్దేశాల వివరణ

ఒకే సమయంలో అనేక ఉద్దేశాలను సాధించడానికి ప్రభుత్వం పెట్టుబడి వ్యయాలను నిర్వహించడం వల్ల, లక్ష్యాలు లేదా ఆశయాల రూపకల్పన ఒక క్లిష్ట సమస్య. దీనికి కారణం వివిధ తరగతులకు సంబంధించిన అనేక ఉద్దేశాలను నిర్ణీత సమయంలో సాధించడం అసాధ్యం. ఒక ఉద్దేశాన్ని సాధించడానికి రెండోదాన్ని నిర్లక్ష్యం చేయడం లేదా మరో ధ్యేయాన్ని అసంపూర్ణంగా వదలివేయటం జరుగుతుంది. ఒకే సమయంలో సాధింపవలసిన అనేక ఉద్దేశాలను గుర్తించటం దుర్లభం. ఉదాహరణకు, ప్రస్తుత వినియోగం గరిష్ఠీకరణ భవిష్యత్ వినియోగస్థాయిని తగ్గిస్తుంది. కారణం గరిష్ఠ వినియోగం, ప్రస్తుత పొదుపు, పెట్టుబడుల పరిమాణాన్ని తగ్గిస్తుంది. మరొక విధంగా భవిష్యత్ గరిష్ఠ వినియోగానికై ప్రస్తుత వినియోగస్థాయిని తగ్గిస్తుంది. విభిన్న ఉద్దేశాల మధ్య ఘర్షణ (Conflict) ఏర్పడుతుంది. అయితే ప్రభుత్వ పెట్టుబడి సిద్ధాంతాలలో కేవలం ఒకే ఉద్దేశానికి ప్రాధాన్య మిచ్చినప్పటికీ ఆ ప్రత్యేక ఉద్దేశం కోసం మిగతా వాటిని విస్మరించకూడదు. ఈ విధంగా జాతీయ అభివృద్ధి ప్రణాళికా అంతర్భాగంలో వ్యయ-ప్రయోజన విశ్లేషణ ద్వారా పథకాల ఎంపిక చేపట్టినప్పుడు పరస్పర విరుద్ధమైన అభిప్రాయాలు, వేర్వేరు ఉద్దేశాల సాపేక్ష ప్రాముఖ్యతలను పునరాలోచించాలి. వాస్తవానికి, ఒకవేళ ఏ పథకం అర్థవంతంగా - లక్ష్యసాధనకు ప్రోత్సాహంగా ఉంటుందో ఆ ప్రత్యేక పథకాన్ని ప్రణాళికా ప్రాధాన్య క్రమంలో ఆర్థికవ్యవస్థ అభివృద్ధి అవసరాల ఆధారంగా మూల్యాంకన చేయడమవుతుంది.

ప్రత్యేక పథకం వివిధ ధ్యేయాలను తప్పని సరిగా నిర్వచించబడాలి. సమాజం ప్రముఖ ఉద్దేశం సాధ్యమయ్యే అత్యున్నత సంక్షేమ స్థాయి పొందడానికి ఏలాంటి కార్యకలాపాలు నిర్వహించాలో నిర్వచించాలి. పథకం లక్ష్యం ప్రత్యేకించి వివరించాలి. ఉదాహరణకు, నీటిపారుదల పథకం సత్వరలక్ష్యం 2000 ఎకరాల సాగుభూమికి నీటిని తగిన విధంగా సప్లయ్ చేయడంగా భావిద్దాం. ఈ ఉద్దేశం పరిధి దేశములో ఆహార సరఫరాను పెంచే ఇతర పథకాలు, నదీ ఆనకట్టలు, వరద నివారణ, నౌకాయానం, (Recreational) మొదలైన అనేక ఇతర లక్ష్యాలు ఉండవచ్చు. ఇతర పథకాలు క్లిష్టమైన లక్ష్యాలను నిర్వచించడానికి వీలు లేకుండా ఉండవచ్చు. వీటి పరిశీలనకు నిర్ణయాలను రూపొందించటానికి వ్యయ-ప్రయోజన విశ్లేషణ తోడ్పడుతుంది.

BRAOU

### 13.4.2 ప్రత్యామ్నాయాల వివరణ

ప్రభుత్వ పెట్టుబడి వ్యయం నిర్ణయాలకు సాధ్యమయిన నిబంధన (feasible condition)లలో ప్రధానమైంది. సరిఐన ప్రత్యామ్నాయాల మధ్య ఎంపిక, కారణమేమంటే సాంకేతిక, న్యాయ, వ్యవస్థాపన నిరోధకాలు ప్రత్యామ్నాయాల నిర్ణయాన్ని ప్రభావితం చేస్తాయి. లక్ష్యాన్ని సాధించటానికి అనేక మార్గాలుంటాయి. నీటి పారుదల సౌకర్యాలకు వివిధ స్థలాలు, పథకాలు వేర్వేరు విభాగాలకు వేర్వేరు సమయాల (చిన్న లేదా పెద్ద నదీ ఆనకట్టలు) నిర్మాణ పద్ధతులలో భిన్నత్వం ఉంటాయి. వ్యయ - ప్రయోజన విశ్లేషణలో ప్రధానమైన ప్రత్యామ్నాయాల సాపేక్ష ప్రయోజనాల వ్యయాల తులనం చేయడం జరుగుతుంది. అదే మాదిరిగా అన్ని సాధ్యమయ్యే ప్రత్యామ్నాయాలు కూడా పరిగణలకు రావు. కారణం, చాలా వరకు తక్కువ ప్రాధాన్యతను ప్రదర్శించే అంశాలు గుర్తింపు పొందలేవు.

### 13.4.3 పథకాన్ని నిర్దిష్టంగా పేర్కొనడం (Specification of the Project)

ప్రత్యామ్నాయాలను వివరించిన తరవాత మూల్యాంకన చేయవలసిన పథకాన్ని తెలుపాలి. ఈ అంశానికి అనేక కారణాల వల్ల ప్రాముఖ్యం ఉంది. (1) ఒకే ప్రమాణంగల ఉత్పత్తిని సాధించటానికి, వివిధ రూపాలలో సాధ్యమయ్యే అనేక పథకాలు ఉండవచ్చు. ఉదాహరణకు, నీటిపారుదల ఆనకట్టలలో ఒక దానికన్న మరొకటి వాటి సంబంధిత లక్ష్యాలు, నిలువ చేసే నీటి పరిమాణం, ఉత్పత్తిచేసే విద్యుత్ చ్ఛక్తి స్థాయి, మొదలయిన విషయాలలో భేదాలుంటాయి. (2) పరస్పరసంబంధిత ఆధారిత పథకాల ఏర్పాటును ఉమ్మడిగా నిర్వహించవలసి ఉంటుంది. ఉదాహరణకు, ఒక వస్తువును ఉత్పత్తి చేసే పరిశ్రమకు ముడిసరుకుల లభ్యత, అనుకూల వాతావరణాలు ఉన్నప్పటికీ, విద్యుత్ సరఫరా రవాణా సౌకర్యాలు, నీటి సరఫరా, సరైన పారిశ్రామిక స్థలం లభించినప్పుడు, ఆ పరిశ్రమ ఫలవంతం కాలేవు.

ఇట్లాంటి సందర్భాలలో, ఒకే పథకానికి బదులు, సంబంధిత పథకాల సమూహాన్ని అంటే విద్యుత్ ఉత్పత్తి, రవాణా, నీటి సప్లయ్ ఉత్పత్తులను ఒకే సమగ్ర పథకం, లక్ష్యంగా భావించి ఎంపిక చేయాలి. ఈ పథకాల నిర్మాణ కాలవ్యవధి వేరువేరుగా ఉండవచ్చు. ఒక్కొక్క పథకాన్ని ఏర్పాటు చేయడానికి కొంత కనీసకాలం అవసరం, ఈ గడువుకాలం అనేక అంశాలపై ఆధారం అవసరం. ఈ గడువు కాలం అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. నిర్ణీత పథకాన్ని పూర్తిచేయడానికి భారీ వ్యయాలు అవసరం. ఎందుకంటే నాణ్యతకల ఉత్పాదకాలను కల్పించడానికి ఎందుకంటే నాణ్యతకల ఉత్పాదకాలను కల్పించడానికి భారీ ఎత్తున వ్యయం అవసరం.

### 13.4.4 వ్యయ-ప్రయోజన జాబితా

వ్యయ, ప్రయోజనాలను జాబితాగా వ్రాయటంలో కచ్చితమైన (hard & fast) నియమాలు లేవు. ఈ జాబితాను దాదాపు ఉజ్జాయింపుగా తయారుచేస్తారు. విశ్లేషకుడు (analyst) ప్రాధాన్యతకలిగిన, సంబంధించిన ప్రతి అంశాన్ని జాబితాలో నమోదించకుండా ఉండలేడు.

BRAOU

### 13.4.5 ప్రయోజనాల ఆధారంగా పథకం మూల్యాంకన

పథకం వల్ల ఏర్పడే ప్రయోజనం ఆధారంగా, మూల్యాంకన చేస్తారు. పథకం వలన జాతీయోత్పత్తి ప్రవాహంలో కలిగిన పెరుగుదలను ప్రయోజనమంటారు. ప్రజల ఆదాయాలను వృద్ధిచేసే పథకం లాభదాయకం. ఆదాయంలోని పెరుగుదలను ఉత్పత్తి వినియోగాల వృద్ధి ఆధారంగా లెక్కిస్తారు. ప్రయోజనాలు వాస్తవిక, నామమాత్ర, ప్రత్యక్ష, లేదా పరోక్షంగా ఉండవచ్చు.

#### 13.4.5.1 నామమాత్ర, వాస్తవిక లేదా నిజ ప్రయోజనాలు

వ్యయ-ప్రయోజన విశ్లేషణలో ఒక పథకం వల్ల కలిగే నామమాత్ర ప్రయోజనాల కంటే, వాస్తవిక ప్రయోజనాలకే ప్రాముఖ్యం ఉంటుంది. నదిలోయ పథకం వ్యవసాయదారులకు నీటి సౌకర్యాన్ని పెంచుతుంది. కానీ అదే సమయంలో ప్రభుత్వం రైతులపై అధికంగా అభివృద్ధి లెవీ (Betterment Levy) విధిస్తే, కలిగే ప్రయోజనం నామమాత్రమే. పథకం వల్ల ఏర్పడే లాభం కోశాగారానికి పరోక్షంగా కూడా చెందవచ్చు. ఏదేని ఒక పథకం నీటిపారుదల సౌకర్య విస్తరణతోపాటు, సాగుబాటు భూమి ఉత్పాదకతను పెంచితే, ఇతర బహిర్గత ఆదాలు చేకూరుతాయి. వీటన్నింటినీ వాస్తవిక లాభాలుగా లెక్కించడం జరుగుతుంది.

### 13.4.6 ప్రత్యక్ష, పరోక్ష ప్రయోజనాలు

ఒక పథకం నుంచి ప్రత్యక్షంగాను, త్వరితంగాను ఆదాయ ప్రవాహంలో ప్రతిఫలించచే వాటిని ప్రత్యక్ష ప్రయోజనాలంటారు. ఉద్దేశించిన పథకం లెక్కింపుతో, దానివల్ల సంభవించే ప్రత్యక్ష, పరోక్ష ప్రయోజనాలను లెక్కించాలి. బహుళార్థ సాధక నదీలోయ పథకం వల్ల త్వరితంగా అనేక ప్రత్యక్ష ప్రయోజనాలు సంక్రమిస్తాయి. ఉదాహరణకు వరదల నివారణ, నీటిపారుదల నౌకాయానం, మత్స్య అభివృద్ధి, విద్యుచ్ఛక్తి మొదలైనవి. ఇట్లాంటి పథకాలవల్ల పరోక్ష ప్రయోజనాలు కూడా సంక్రమిస్తాయి. పరోక్ష, అనుషంగిక ప్రయోజనాలు, ప్రధానంగా ప్రత్యక్ష ప్రయోజనాల విలువలో వృద్ధిని తెలుపుతాయి. ఉదా. భాక్రానంగల్ పథకంవల్ల వేలకొద్దీ ప్రజలకు ఉపాధి లభించింది. నంగల్ పట్టణానికి కొత్త రైలు మార్గం నిర్మించ బడింది. నూతన రహదార్లు, బ్యాంకులు, తదితర సౌకర్యాలు ఏర్పడతాయి. నంగల్ పథకం వల్ల, నంగల్ అనే కొత్తపట్టణం ఏర్పడింది. ఎన్నో పరిశ్రమలకు అగ్రగామిగా ఎరువుల కర్మాగారం నిర్మించడమైంది. ఈ ఆనకట్ట కాలప్రవాహంలో యాత్రాస్థలంగా మారడంవల్ల అక్కడి ప్రజల ఆదాయాల వృద్ధికి సహాయపడుతున్నది. ఆచార్య బ్రుటన్ ప్రకారం, ఒక పథకం ఘదింపులో ఆపథకం పెట్టుబడితోపాటు, జనాభా వృద్ధిని, ప్రజల నిర్వహణ సామర్థ్యాన్ని, నైపుణ్యాల వృద్ధిని కూడా లెక్కించాలి. ఇవన్నీ ఒక విధంగా ప్రత్యక్ష ప్రభావాలు. మరొక ఉదాహరణను పేర్కొందాం. నూతన మోటారు మార్గం నిర్మాణం ప్రత్యక్ష, పరోక్ష ప్రభావాలను కలిగి ఉంటుంది. ప్రైవేటు వాణిజ్య ఉపయోగదారులకు ప్రయాణ సమయంలో ఆదా కలుగుతుంది. అంతకు ముందు ఉపయోగించిన మార్గంపై సమ్మర్దం (Congestion) తగ్గుతుంది. ఒకవేళ కొత్త మార్గం పట్టణం ప్రక్క నుంచి నిర్మిస్తే, రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గుతుంది. శబ్దం, సంకట హేతువు (Nuisance) లు కూడా నూతన మార్గంవల్ల తగ్గుతాయి.

### 13.4.7 స్పష్టమైన (గణించవీలుగల), అస్పష్టమైన ప్రయోజనాలు

ప్రతి పథకం వల్ల సాధారణంగా స్పష్టమైన, అస్పష్టమైన రెండు రకాల ప్రయోజనాలు ఏర్పడ తాయి. స్పష్టమైన ప్రయోజనాలను ద్రవ్య రూపంలో లెక్కించడానికి వీలవుతుంది. అస్పష్టమైన వాటిని ద్రవ్యరూపంలో లెక్కించలేం. ఉదాహరణకు, భాక్రానంగల్ పథకం ప్రయోజనాలలో స్పష్టమైన వాటిని మాత్రమే లెక్కించడానికి వీలయినవి. వ్యక్తిపరంగా విలువ లెక్కింపులో అస్పష్టమైన ప్రయోజనాలు ప్రవేశిస్తాయి. వీటికి ఒక మార్కెట్ కాని ధరకాని ఉండదు. ఈ రకమైన లాభాలు ధనాత్మకం లేదా ఋణాత్మకంగా ఉండవచ్చు. అస్పష్టమైన వాటిలో ఆనకట్టవల్ల ఏర్పడే అందమైన దృశ్యాలు మనోరంజన విలువలను పేర్కొవచ్చు.

### 13.4.8 ప్రత్యక్ష, పరోక్ష వ్యయాలు

వివిధ రకాలుగా ఉంటాయి. అమలు పరచటంలో, నిర్వహణలో ఏర్పడే వ్యయాల సమూహాన్ని ప్రత్యక్ష, పరోక్ష వ్యయాలంటారు. ప్రయోజనాల మాదిరిగానే, వ్యయాలు కూడా పెట్టుబడి వ్యయాలు, ప్రాథమిక లేదా ప్రత్యక్షంగా ఉత్పాదకాల ఉపయోగం, ద్వితీయ లేదా పరోక్ష సామాజిక వ్యయాలు (బహిర్గత నష్టదాయకాలు) పథకం వ్యయాలలోని భాగాలు

### 13.4.9 వాస్తవిక నామమాత్ర వ్యయాలు

వ్యయాలు వాస్తవికంగానూ, నామమాత్రంగానూ ఉంటాయి. ఒకవేళ ఒక పంచాయితీ సమితీ (బ్లాకు) అప్రాంత ప్రజలవద్ద నుంచే కాలువ తవ్వకానికి ఋణం తీసుకొంటే, అది నామమాత్ర

వ్యయానికి సంబంధించింది. ఇక్కడ వాస్తవిక త్యాగం ఏర్పడడం లేదు. కేవలం ప్రజల వద్దనుంచి పంచాయితీ సమితి ప్రజల ద్రవ్యం మాత్రమే బదిలీ అయింది. కానీ ఒకవేళ ప్రజలను వారే స్వయంగా కాలువను నిర్మించుకోవాలని ఆదేశించినట్లయితే అది వారికి వాస్తవిక లేదా నిజవ్యయంగా మార్పుచెందుతుంది. ప్రత్యక్ష, పరోక్ష వ్యయాలంటేమిటో ఇక్కడ తెలుసుకొందాం.

### 13.4.9.1 ప్రత్యక్ష వ్యయాలు

ప్రత్యక్ష ఉత్పాదకాలైన శ్రమ, మూలధనం, విదేశీ మారకద్రవ్యం మొదలైన వాటిని అయ్యే వ్యయాలు ప్రత్యక్ష వ్యయాలు. శ్రామిక వ్యయాల మదింపులో సమస్యలు ఏర్పడతాయి. దీనికి ఒకకారణం వారు కొందరు, నైపుణ్యం లేనివారు ఉండటమే.

### 13.4.9.2 పరోక్ష వ్యయాలు

ఒక పథక నిర్మాణం, నిర్వహణ ఫలితంగా సమాజంలో ఉత్పన్న మయ్యే అసౌకర్యాలు, అసంతృప్తి మొదలైనవి ప్రత్యక్షంగానూ, పరిమాణాత్మకంగానూ విలువ లెక్కించడానికి వీలుకాని వ్యయాలన్నీ పరోక్ష వ్యయాలు, బహిర్గత నష్టదాయకాలను (Exterrial diseconomies) పరోక్ష వ్యయాలలో చేర్చవచ్చు. సామాజిక వ్యయాలలో భాగంగా పేర్కొనడమైంది. ప్రాజెక్టు మదింపులో పరిగణిస్తారు. పథకం వల్ల అసౌకర్యం పొందిన ప్రజలు కొంత మొత్తాన్ని అధికంగా వ్యయం చేయవలసి ఉంటుంది. ఇటువంటి విషయాలలో ప్రజలు చేసిన ఖర్చుకు దాదాపుగా వ్యయాన్ని లెక్కిస్తారు. నష్టపరిహారం చెల్లింపునకు ముందు వారు ఏ విధంగా ఉన్నారో అదేస్థితిని ఏర్పరచడానికి చెల్లించిన మొత్తం పరోక్ష వ్యయం. ప్రత్యక్ష, పరోక్ష వ్యయాలందున్న అంశాలను ఉదాహరణ ఆధారంగా తెల్పుకోవచ్చు నూతన విమానాశ్రయం నిర్మాణ పథకం చేపట్టారని భావిద్దాం. వ్యయాలుగా పరిగణించేవి భూమిని పొందటానికి అయిన ఖర్చు, నిర్మాణం, నిర్వహణకు, విమానాల శబ్దం వల్ల ప్రజా సంక్షేమంలో తగ్గుదల, ఆ ప్రాంతంలో ఇది వరకు అందమైన దృశ్యాలు సమసిపోవడం మొదలైనవి. పట్టణం మధ్య, రోడ్డు నిర్మాణ ప్రాజెక్టు వ్యయ జాబితాలోని అంశాలు, రాళ్ళు, శ్రామికులు మొదలైన స్పష్టంగా కనిపించే అంశాలపై వ్యయం, అంతర్గత వ్యయాల అంశాలలో కాలుష్యం, రోడ్డు ప్రయాణీకుల కారణంగా ఇంటి యజమానులకు కలిగే ఇబ్బందులు మొదలైనవాటి పేర్కొవచ్చు. అందువల్ల వ్యయాలను ఋణాత్మక ప్రయోజనాలు కలిగించేవిగా, ప్రయోజనాలను ఋణాత్మక వ్యయాలుగా భావించవచ్చు.

BRAOU

ఈ విధంగా వ్యయ-ప్రయోజన విశ్లేషణ నికర సామాజిక వ్యయ ప్రయోజనాలను ఒకవేళ ప్రైవేట్ కంపెనీ ఒక మోటారు మార్గాన్ని సొంతంగా ఉండి, ఆ మార్గాన్ని ఉపయోగించుకున్న వారికి సుంకం విధించిన, వారి గరిష్ఠ లాభార్జన ధ్యేయం, నిర్మాణం, నిర్వహణ వ్యయాలుగాను సుంకం ద్వారా లభించేవి ఆదాయంగాను ఉంటుంది.

వ్యయం, పర్యావరణ క్షీణతలు సంస్థ, వ్యయ ఫలం (Cost function)లో ప్రవేశించదు. ప్రభుత్వ పథకాల లక్ష్యం నికర సామాజిక ప్రయోజనం కాగా ప్రైవేట్ పథకాల లక్ష్యం నికరప్రైవేట్ లాభాలు ఆర్జించడం. వ్యయ-ప్రయోజన విశ్లేషణలో తరవాతి ముఖ్యమైన ప్రశ్న (1) ఎటువంటి వ్యక్తుల సముదాయ సంఘంగా లేదా సమాజంగా పరిగణించాలి? ఈ విశ్లేషణ చాలా వరకు ఒక దేశానికి సంబంధించిన వ్యక్తులనే సమాజంగా పరిగణిస్తుంది. అయినప్పటికీ, కొన్ని ప్రస్తుత అధ్యయనాలు వ్యయప్రయోజనాలను ఇతర దేశాలకు కూడా విస్తృతం చేస్తున్నాయి. (2) సమాజంలోని వ్యక్తులు ప్రస్తుత తరం లేదా భవిష్యత్ తరాలకు సంబంధించిన వారిని పరిగణించాలా? ఈ విశ్లేషణలు

చాలా వరకు ప్రస్తుత తరాలను తీసుకొంటాయి. భవిష్యత్ తరాల వారి అభిరుచి (ప్రాధాన్యత) మనకు తెలియదు. ఈ విధంగా వ్యయ - ప్రయోజన విశ్లేషణం సమాజం కోరికలను, సామాజిక దృక్పథపరంగా సమానం చేస్తుంది.

## 13.5 వ్యయ - ప్రయోజనాల మూల్యాంకన

వ్యయ-ప్రయోజన జాబితాను సిద్ధం చేసిన తరువాత, వాటి విలువను లెక్కించాలి. విలువలను గణించే పద్ధతిని ప్రస్తుతం తెలుసుకొందాం. మొదటిది, మార్కెట్ ధరలు లేని అంశాలను భౌతిక పరిమాణంలో వివరించాలి. ఉదాహరణకు, ఉద్యానవనాన్ని ఏర్పరచినప్పుడు పొందే సంతోష పరిమాణాన్ని ఏర్పరచినప్పుడు పొందే సంతోషం పరిమాణము. రెండోది ఇట్లాంటి అభౌతిక లేదా మార్కెటు ద్వారా విక్రయంకాని అంశాలను లెక్కించడానికి వీలులేనందువల్ల, వాటిని ఒకే సాధారణ తరగతిగా పరిగణించాలి. ఉదాహరణకు ఒక కర్మాగారపు పొగగొట్టంవల్ల కలిగే అనారోగ్యత, అది ఉత్పత్తి చేసే వస్తువుల పరిమాణం తగ్గింపు ఒక సాధారణ యూనిట్‌లో తెలిసినప్పుడు వాటిని పోల్చడం వీలవుతుంది.

### ఛాయా ధరలు (Shadow Prices)

ధరల విషయంలో విలువ మదింపు పద్ధతిని కింది విధంగా వివరించవచ్చు. మార్కెట్ లో క్రయ, విక్రయం చేయబడే వాటిని మార్కెట్ ధరలలో లెక్కిస్తారు. అయితే ఈ మార్కెట్ ధరలు ఆవాస్తువుల వాస్తవిక సాపేక్ష కొరతలను ధరలు ఆవాస్తువుల వాస్తవిక సాపేక్ష కొరతలను లేదా సామాజిక వ్యయాలను, ప్రయోజనాలను ప్రతిబింబించినప్పుడే వాటిని పరిగణించాలి. ఇట్లాంటి ధరలు సంపూర్ణ మార్కెట్ అమలులో ఇట్లాంటి ధరలు సంపూర్ణ మార్కెట్ అమలులో ఉన్న వృద్ధి చెందిన దేశాలలో గమనించవచ్చు. అల్పాభివృద్ధి చెందిన దేశాలలో మార్కెట్ ధరలు సామాజిక వ్యయ - ప్రయోజనాలను సూచించవు. కాబట్టి ప్రభుత్వం శాసకీయంగా కనిష్ఠ వేతనాల నిర్ణయం, విభజించబడిన మార్కెట్ మొదలైన వాటి సహాయంతో నిజమైన ధరలను లెక్కిస్తారు. ఏ అంశాల వ్యయ ప్రయోజనాలు మార్కెట్ ధరలను కలిగి ఉంటుందో వాటికి ఈ పద్ధతిని అన్వయిస్తారు. కర్మాగారం వదిలే కలుషితం పొగ వంతెన విషయంలో ప్రయాణ సమయం ఆదాలు ఉదాహరణలుగా చెప్పవచ్చు. ప్రత్యేక ఉద్దేశం కొరకు నిజమైన సాపేక్ష కొరతలను తెలిపే వాటిని ఛాయా ధరలు, లేదా గణాంక ధరలని వ్యవహరిస్తారు. ఇవి ఒకరకంగా ఊహా ధరలు, వాస్తవంగా చూడలేం. ఐనప్పటికీ మార్కెట్ ధరల స్థానంలో పథకాల మూల్యాంకనలో సామాజిక వ్యయ - ప్రయోజన ను లెక్కించటానికి ఇవి అవసరం. ఆర్థిక వ్యవస్థలో ఏకస్వామ్య స్థితి వల్ల మార్కెట్ ధరలు కృత్రిమంగా ప్రభావితం కావడంవల్ల సాంఘిక వ్యయ - ప్రయోజన సక్రమంగా గణించడానికి వీలుపడదు. ఆర్థిక వ్యవస్థలో జరిగే మార్పుల వల్ల, ధరల యంత్రాంగం వీటన్నింటినీ సరైన విధంగా లెక్కించటంలో విఫలమవుతుంది. కాబట్టి మార్కెట్ ధరలు ఉపయుక్తం కావు. కొన్ని పథకాలలో స్థూల, అవిభాజ్యత స్వభావంకల పెట్టుబడులు మార్కెట్ ధరలను మార్పు చేస్తుంది. ఏదేని ఒకపథకం లేదా పథకాల సమూహం వల్ల కలిగే బహిర్గత ప్రభావాల వల్ల అన్ని రకాల వ్యయ- ప్రయోజనమును పరిగణించటానికి మార్కెట్ ధరలు తోడ్పడలేవు. కానీ ఈ బహిర్గత ప్రభావాలను కూడా పరిగణించాలి. ఛాయా ధరలు ఇట్లాంటి సందర్భాలలో ఉపయుక్తము. వీటి ద్వారా ప్రభుత్వ పథకాల వస్తువుల మదింపు వీలవుతుంది. పెట్టుబడి నిర్ణయ ప్రాతిపదికలలో మార్కెట్ ధరల ఆధారంగా లాభాన్ని లెక్కించక, సామర్థ్య సిద్ధాంతాన్ని అనువర్తించినప్పుడు, ఛాయా ధరలు అవసరం. వస్తువులకు ఇచ్చే ఛాయా ధరల మాదిరిగానే శ్రమ, మూలధనం, విదేశ మారక ద్రవ్యానికి కూడా ఛాయారేట్లు (ఛాయావేతనం, ఛాయావడ్డీ మొదలయినవి) ఉంటాయి. ఈ ఛాయా రేట్లను రెండు విధాలుగా లెక్కిస్తారు.

(a) అవకాశ వ్యయం (Opportunity Cost) ప్రయత్నం - దోష్ ప్రక్రియ (Trial & error process) పద్ధతి. (b) గణిత పద్ధతి లేదా ఏకఘాతకార్యక్రమం (Linear Programming).

వ్యయ - ప్రయోజనాలను అంచనావేసి లెక్కించడంలో భవిశ్యత్ ఇమిడి ఉండటంవల్ల, ముద్రణా (Discount) చేయవలసి ఉంటుంది. దీనికి సంబంధించిన వివరాలను తెలుసుకొందాం.

### 13.5.1 భవిష్యత్ ముదరా (Discounting Future)

పథకాల వ్యయాలు, ప్రయోజనాలు నిరవధికంగా కొనసాగుతాయి. కాబట్టి అన్ని వ్యయాలు, ప్రయోజనాలు వర్తమాన కాలంలోనే (అంటే ఒకే సమయాన) సంక్రమించాయని భావించటానికి, భవిశ్యత్ వ్యయ - ప్రయోజన ను ముదరా చేయాలి. కారణమేమంటే "రేపటి రూపాయికంటే ఈ రోజు ఉన్న రూపాయికి ఎక్కువ విలువ ఉంటుందన్న" సత్యం అందరికీ తెలుసు. అంటే రేపు సంక్రమించే రూపాయి, ఈ రోజున్న రూపాయికన్న తక్కువ విలువ ఉంటుంది. కాబట్టి భవిశ్యత్ విలువలను డిస్కౌంట్ చేసి వ్యయ - ప్రయోజన తులనం చేయాలి. కాలవ్యవధి అధికంగా ఉన్నాకొద్దీ; ముద్రణ ఎక్కువ ఉంటుంది. ఒకే రూపాయి రెండుకాలాలలో ఉండే విలువల మధ్యగల తేడా ఒకే విధంగా వడ్డీ. కొందరు డిస్కౌంట్ చేయడానికి మార్కెట్ వడ్డీ రేటును పరిగణిస్తారు. కానీ ఇది సరైన పద్ధతి కాదు. కొన్ని ప్రత్యేక సాంఘిక శ్రేయస్సు సంబంధమన పథకాలను ప్రోత్సహించటానికి కృత్రిమంగా వడ్డీరేటును తగ్గిస్తారు. ఉదా. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి పథకాలకు, చిన్నకుటీర పరిశ్రమలకు, వాతావరణం కలుషిత నివారణ పథకాలు. ఇట్లాంటి పథకాలను సామాజిక ముద్రణ రేటు సమంజసం. ఈ ముద్రణరేటు సాధారణంగా ప్రస్తుత సమయం కంటే భవిష్యత్‌లో వినియోగాన్ని పొందడానికి ఎంత త్యాగం చేయగలమో కొలిచే సాధనం. సమాజ వినియోగం గురించి, ఈ రోజు వినియోగ త్యాగం కొలిచే ప్రమాణం ముద్రణరేటు. ప్రణాళికాధికారులు పథకం సామాజిక మూల ధన వ్యయాన్ని ఈ డిస్కౌంటు రేటు ననుసరించి లెక్కిస్తారు. సామాజిక ముద్రణరేటు నిర్ణయ సమస్య ప్రధానందా "విలువ మదింపు" (Value Judgement)కు సంబంధించింది.

B RAJU

వివిధ ఆర్థికవేత్తలు వాస్తవిక సామాజిక డిస్కౌంట్ రేటును నిర్ణయించటానికి కృషి చేశారు. పిగు, డాబ్ "సమాజపరంగా కాల ప్రాముఖ్యత" అనే భావన ఆధారంగా శూన్య సామాజిక డిస్కౌంటు రేటును సూచించారు. ఒకవేళ దీనిని అంగీకరిస్తే, వ్యక్తిగత ప్రాధాన్యతలను సంఘపరంగా లెక్కించవచ్చు అన్న ప్రయేయ ఆధారంగా సమాజ నిర్మాణం ఆధారపడి ఉంటుంది. ఐన్‌స్టీన్, సెన్‌లు ఆదాయం క్షీణ ఉపాంత ప్రయోజనం, అశాశ్వతం (Mortality) భావన పరంగా లెక్కించారు. ప్రజలకు ధనాత్మక కాలప్రాధాన్యత వివేకం ఉంటుందని, సామాజిక ముద్రణ రేటు కూడా ధనాత్మకంగా ఉంటుందని వీరు పేర్కొన్నారు. సెన్ ప్రకారం, నిర్ణీత కాలవ్యవధిలో సమాజం లక్ష్యం గరిష్ఠ ప్రయోజనాన్ని సాధించాలి అన్న ప్రమేయం ఏర్పరుచుకొన్నప్పుడు సెన్ సామాజిక ముద్రణరేటును ఉపాంత ప్రయోజన క్షీణత ఆధారంగా పొందవచ్చు. ఐన్‌స్టీన్ ప్రకారం ప్రభుత్వ పెట్టుబడికి ప్రైవేటు రంగం నుంచి పన్ను విధానం ద్వారా నిధుల తరలింపు అవకాశవ్యయానికి, సామాజిక ముద్రణరేటుకు సంబంధించిందిగా ఉపయోగించవచ్చు.

అయితే సామాజిక ముదణరేటును ఉపయోగించడంవల్ల, సమానమైన నిధులను ఉపయోగించినా ప్రైవేటు రంగంలో కంటే ప్రభుత్వ రంగంలో ప్రతిఫలాలు అల్పంగా ఉన్నాయి. దీనికి కారణం అమలు చేస్తున్న సాంఘిక ముదరారేట్లు అల్పంగా ఉండటమేనని విమర్శించారు. కానీ ప్రభుత్వం ప్రకారం,

భవిష్యత్ ఆదాయపునః పంపిణీకు కాలం ఎంపికకు అనుసరించే ధనాత్మక రేటువల్లపైన తెలిపిన పరిస్థితి ఏర్పడుతుంది.

అభిలషణీయ పెట్టుబడి లక్ష్యసాధనకు ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో మూలధన ఉపాంత ఉత్పాదకత సామాజిక ముదరారేటుకు సమానంగా మార్చడానికి, నిర్ణయించిన సామాజిక రేటు అనుకూలిస్తుంది. ఈ రేటు మూలధనం కొరతను సూచిస్తుంది. అన్ని వస్తుసేవల అంచనా వ్యయాల ప్రస్తుత లేదా డిస్కౌంటు విలువ, అంచనా ప్రయోజనాల విలువలో ముడి పెట్టి పథకం లాభదాయకతను తెలుసుకోటానికి ప్రయత్నిస్తారు. సాధారణంగా ఒక పథకం లాభదాయకతను సూచించటానికి వ్యయ-ప్రయోజన నిష్పత్తిని గణిస్తారు. దీని ప్రకారం ఏదేని పథకం నిష్పత్తి ఒకట కన్నా ఎక్కువ ఉంటే (C/B>1), అది లాభదాయకం, అంటే ఆ పథకాన్ని చేపట్టవచ్చు.

### 13.5.2 అంగీకార, తిరస్కార నిర్ణయాలు (Acceptance, Rejection Decisions)

వ్యయ - ప్రయోజన విశ్లేషణలో తుది అంశం ఒక పథకాన్ని అంగీకరించాలా, తిరస్కరించాలా అన్న సమస్య లెక్కించిన విలువలుగల వివిధ పథకాలను రెండు పద్ధతుల ద్వారా ఎంపిక చేయవచ్చు. (1) ప్రభుత్వం వద్ద లభ్యమయ్యే బడ్జెటు వనరులను, నిర్ణీత బడ్జెట్ పరిమితులు పరిగణించి ఎంపిక చేయాలి. ఈ పద్ధతి ఎంపిక చేసిన పథకాల లాభదాయకతను అవరోహణ క్రమంలో జాబితాగా వివరిస్తుంది. అధిక లాభదాయకత పథకం, దానికన్న తక్కువ లాభదాయకత పథకాలను బడ్జెట్ పరిమితి వరకు చేపట్టబడుతాయి. రెండో పద్ధతిలో ప్రధానంగా తొలగింపు ప్రక్రియ ఆధారంగా ఎంపిక కొనసాగుతుంది. దీనిలో డిస్కౌంటు రేటును వరుసక్రమంలో పెంచడమవుతుంది. మొదటి అంచెలో ముదరారేటును పెంచడంవల్ల, అల్ప ప్రయోజనాల పథకాలను తొలగించబడుతాయి. ఒకవేళ ఇతర పథకాల వ్యయం భరించలేనంత అధికంగా ఉంటే, ముదరారేటును పదేపదే పెంచడం జరుగుతుంది. ఇట్లా పథకాల సంఖ్య తగ్గించబడుతుంది. ఈ ప్రక్రియ అధిక లాభదాయకత పథకం గుర్తింపు వరకు కొనసాగుతుంది.

BRAOU

## 13.6 వ్యయ-ప్రయోజన విశ్లేషణ పరిమితులు

ఈ విశ్లేషణ సాధనానికి అభివృద్ధి ప్రణాళికలో ఇతోధికంగా అనవసరమైనప్పటికీ, దీనిలో పెక్కు లోపాలు, ఇబ్బందులున్నాయి. దీని పరిమితాలను, ఇబ్బందులను తెలుసుకొందాం.

1. దీని క్రమపద్ధతి (Methodology) కొన్ని అసాధారణ సమస్యలను స్వయంగా సృష్టించుకొంటుంది. ఒక సమస్య ఏమనగా, మార్కెట్ ద్వారా లెక్కించడానికి వీలుకాని వ్యయ, ప్రయోజనాలున్నాయి. పథకాల జాబితాను సిద్ధం చేయడంలో ఎన్నో ఇబ్బందులుంటాయి. కర్మాగారాల స్థాపన వలన కలిగే ఎన్నో కాలుష్యాల విలువ లెక్కింపు, రహదారి వలన కలిగే ఆదాలను, ఉద్యాన వనంవల్ల సమకూరే ఆహ్లాదమూ వంటి వ్యయ - ప్రయోజనను కచ్చితంగా లెక్కించడానికి వీలుపడదు.

(2) మరొక లోపం ఏమంటే మార్కెట్ పరంగాని వ్యయ - ప్రయోజన విలువ లెక్కింపు ఇబ్బందేకాకుండా, కొన్ని మార్కెట్ పరమైన వస్తుసేవల విలువ లెక్కింపు కూడా సులభంగా జరగదు.

(3) సమయం ఆదా గణింపు కింది విధంగా జరుగుతుంది. కొందరు తమ గణనలో, వ్యక్తులు సమయం ఆదాకు ఎంతో చెల్లించటానికి సిద్ధంగా ఉంటారు అన్న ప్రాతిపదికను పరిగణిస్తారు. మరికొందరు, సమయం ఆదా విలువను శ్రామికునకు గంటకు చెల్లించే వేతనం ప్రకారం అంచనా వేస్తారు. ఇతరులు, పొదుపు లేదా ఆదా చేసిన ప్రతిగంటకు ఊహాత్మకమైన విలువను ఆపాదిస్తారు. ఇట్లాంటి భేదాలను మార్కెటింగ్ చేయడానికి వీలులేని ఇతర అంశాల విషయంలో కూడా గుర్తిస్తారు. ఏమయినప్పటికీ, ఈ సమస్య పరిష్కారానికి అందరికీ ఆమోదయోగ్యమైన సూత్రాన్ని ఇంతవరకు ప్రతిపాదించడం జరగలేదు. మార్కెటు ధరలను తీసుకొనడంలో పరిమితాలున్నాయి. మార్కెట్ వైఫల్యం (Market Failure) వల్ల, మార్కెట్ ధరలు సామాజిక వ్యయ - ప్రయోజన న్యాయం చేకూర్చలేవు. ప్రభుత్వ జోక్యం వలన, ఏకస్వామ్య స్థితుల వల్ల వ్యత్యాసాలు వృద్ధి చెందుతున్న దేశాలలో అధికంగా ఉంటాయి. ఛాయా ధరలు లోటును పాక్షికంగా మాత్రమే తీరుస్తాయి.

(4) కానీ ఛాయా ధరలను ఉపయోగించినప్పుడు, దాని గణనలో ఇమిడి ఉన్న ఊహాత్మక అంశాల వల్ల, ఆశించినంత ఫలితం లభించదు, వ్యత్యాసాలు గోచరిస్తాయి. చాల విషయాలలో ప్రభుత్వ నిర్ధారిత ధరలనే ఛాయాధరలుగా భావించడం జరుగుతోంది. దీనివల్ల తీవ్రమైన పరిమాణాలు ఏర్పడుతాయి.

(5) విశ్లేషణ తుది దశ అయిన ముదరారేట్ల అంచనాలో సమస్యలున్నాయి. వీటిని నిర్ణయించే అధికారుల ఆత్మాశ్రయ ప్రభావంవల్ల, ముదరారేట్లులోప భూయిష్టంగా మారతాయి.

(6) పూరకాల (Complementaries) విషయంలో వ్యయ - ప్రయోజన విశ్లేషణ ఉపయోగం చాలా అల్పము. అంటే ఎంపిక చేసిన పథకాలు స్వతంత్రకాలు కాకుండా, పూరకాలుగా ఉన్నప్పుడు, ఈ విశ్లేషణ సహాయపడదు. అనేక పెట్టుబడి పథకాలకు పరస్పర సాంకేతిక సంబంధాలు ఉండటం వల్ల, వాటిని సంధించి సామూహికంగా నిర్ణయాలు తీసుకోవాలి. విడివిడిగా పరిగణించకూడదు.

(7) ప్రత్యామ్నాయ మార్గాలు కల నీటిపారుదల పథకాల వంటి పెట్టుబడులు చేపట్టినప్పుడు, ప్రత్యామ్నాయాలను తులనం చేయడంవల్ల ఎల్లప్పుడు సరియైన ఫలితాలు లభించవు.

(8) కొన్ని రకాల పథకాలను ఈ విశ్లేషణ ఏమాత్రం ఉపయుక్తం కాదు. ఉదాహరణకు మలేరియా నిర్మూలన పథకాన్ని, ఉక్కు కర్మాగార పథకంతో పోల్చడం అర్థవంతం కాదు. ఉన్నత, ప్రాథమిక విద్యలను లేదా విద్యాపథకాలను, సైన్య పథకాలలో పోల్చి నిర్ణయాలు తీసుకొన ప్రయత్నించడం అవివేకం. అట్లాగే ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల మధ్య వనరుల కేటాయింపుకు, ఈ సాధనాన్ని వాడకూడదు.

(9) ఈ సాధనం అనిశ్చితాలను (Uncertainties) పరిష్కరించలేదు. వాస్తవ ప్రపంచం అనేక అనిశ్చితాల కూటమి. ఇంతేకాకుండా వ్య-ప్ర. విశ్లేషణ అంచనాలకు స్వయంగా అనిశ్చితాలు ఉంటాయి. ఒక పథకానికి 2, 3 దశాబ్దాల జీవిత కాలం ఉన్నప్పుడు, భవిష్యత్ అంచనాలు విరివిగా అనిశ్చితాలకు గురి అవుతాయి. ఈ విశ్లేషణ దీర్ఘకాలిక చలాంకాల (సప్లయ్, డిమాండ్, ఆదాయం, ఉద్యోగిత, మొదలగునవి) సూచికలపై ఆధారపడి ఉండడంవల్ల, వాటి మార్పులను అంచనా వేయటం సులభంకాదు. ఇవన్నీ ఈ విశ్లేషణ ప్రయోజనాన్ని పరిమితం చేస్తాయి.

BRAOU

(10) పంపిణీ సమస్య పరిష్కారానికి ఇది సహాకరించదు, అంటే పంపిణీ సమస్యను ఈ విశ్లేషణ పట్టించుకోదు, పథకాల పంపిణీ స్వభావాన్ని లేదా ధోరణులను ఈ విశ్లేషణ పరిశీలించలేదు. కొందరు ఆర్థిక వేత్తలు పంపిణీ అంశం పథకాల ఎంపికకు బాహ్యాంకమని భావించారు. వీరి ప్రకారం ఆదాయ పునః పంపిణీను ప్రభుత్వం సూటిగా పరిష్కరించడం ఉత్తమం, పథకాల ద్వారా సాధించ ప్రయత్నించడం సరియైన పద్ధతి కాదు.

ఒకవేళ పంపిణీను పథకాల మూల్యాంకనలో భాగంగా పరిగణించినప్పుడు, వివిధ ఆదాయవర్గాలకు, ప్రాంతాలకు, ఉపయోగాలకు లభ్యమయ్యే వ్యయ - ప్రయోజనను లెక్కించడానికి భారితాలు ఇవ్వవలసి ఉంటుంది. కానీ భారితాల నివ్వడం ఒక గడ్డుసమస్య. సాధారణంగా భారితాలను రాజకీయ పరంగా నిర్ణయిస్తారు. ఇట్లా నిర్ణయించడం ఎంతవరకు ఉపయుక్తమన్న ప్రశ్న ఎదురవుతుంది. భారితాల పద్ధతికి బదులు ఏకఘాత కార్యక్రమాన్ని చేపట్టి పంపిణీ అంశాన్ని కొందరు విశ్లేషిస్తారు. అయితే ఈ పద్ధతి కూడా కొంతవరకు అపరిష్కృతంమైనదని తెలుపవచ్చు.

## 13. 7 సారాంశం

వివిధ ఆర్థిక వ్యవస్థలలో, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో పథకాల ఎంపికకు వ్యయ - ప్రయోజన విశ్లేషణ విరివిగా ఉపయోగించడం జరుగుతోంది. పరిమిత వనరుల సద్వినియోగానికి, పెక్కు పోటీ పడుతున్న పథకాల ఎంపికకు, లేదా ఏదేని ఒక పథకం ఎంపిక ఈ సాధనం సహాకరిస్తుంది. దీనిని సాధారణంగా సంఘ లేదా ఆర్థిక వ్యవస్థ పరంగా పథకాల ఎంపికకు ఉపయోగిస్తారు. అయితే ప్రైవేట్ వ్యక్తిగత సంస్థలు కూడా దీనిని కొంతవరకు ఉపయోగించవచ్చు. వ్యయ - ప్రయోజన విశ్లేషణ వివిధ అంచెలలో కొనసాగుతుంది. ప్రత్యక్ష, పరోక్ష లేదా స్పష్టమైన, అస్పష్టమైన వ్యయ - ప్రయోజనను ఇంకా వ్యక్తిగత సాంఘిక వ్యయ - ప్రయోజనను అన్నింటినీ లెక్కలోకి తీసుకోవాలి. వ్యయ - ప్రయోజన నిరవధికంగా విలువలలోనికి మార్చుకోవాలి. దీనిని సాధించటానికి ముదరా రేటును నిర్ణియించి, అమలు చేయాలి. మార్కెట్ యంత్రాంగం సరియైన విధంగా పనిచేయనప్పుడు, వాస్తవ సాపేక్ష కొరతలను వ్యక్తపరచడానికి ఛాయాధరలను మార్కెట్ ధరలకు బదులుగా ఉపయోగించి మూల్యాంకన చేయాలి. అనేక రకాల అంచనాలను చేయడంలో ముదరారేటును నిర్ణయించడంలో భారితాల నివ్వడంలో, తులనం చెయ్యడంలో అనేక రకాల సమస్యలు, ఇబ్బందులు ఎదురవుతాయి. కాబట్టి వ్యయ - ప్రయోజన విశ్లేషణ ఆశించిన సత్ఫలితాలను ఇవ్వలేదు. అయినప్పటికీ, పరిమితాలను, అనిశ్చితాలను దృష్టిలో ఉంచుకొని ఈ విశ్లేషణను సంఘ శ్రేయస్సును గరిష్ఠం చేయడానికి పెట్టుబడి కేటాయింపుకు పథకాల తులనం, ఎంపిక ఉపయోగించవచ్చు.

## 13.8 నమూనా పరీక్షా ప్రశ్నలు

I. 40 పంక్తులలో జవాబులు రాయండి.

వ్యయ, ప్రయోజన విశ్లేషణ అంటే ఏమిటి? అది ఏవిధంగా పథకాల ఎంపికకు సహాకరిస్తుంది? దాని పరిమితాలేమి?

II. క్రింది వాటిపై లఘుటీకలు రాయండి.

(a) వివిధరకాల వ్యయ, ప్రయోజనాలు

(b) ఛాయా ధరలు

(c) డిస్కౌంటు భావన, దాని ప్రాముఖ్యం, పరిమితులు

## 13.9 పదకోశం

| | |
|---|---|
| Cost-Benefit | : వ్యయ, ప్రయోజనాలు (లాభాలు) |
| Discount Rate | : ముదరారేటు |
| Shadow/Accounting prices | : ఛాయా, గణాంక ధరలు |
| Project | : పథకం |
| Selection of Projects | : పథకాల ఎంపిక |
| Uncertainties | : అనిశ్చితాలు |
| Tangible/Intangible | : స్పష్ట(నిర్దిష్ట)మైన అస్పష్టమైన |
| Distribution | : పంపిణీ |
| Appraisal/Evaluation | : మూల్యాంకన, మదింపు లెక్కింపు |
| Statement | : వివరణ |
| Conflict | : ఘర్షణ |
| Alternatives | : ప్రత్యామ్నాయాలు |
| Substitution | : ప్రతిస్థాపన |
| Complementaries | : పూరకాలు |
| Limitations | : పరిమితులు |
| Rule of Thumb | : ఉజ్జాయింపుగా |
| Trial & Error Method | : యత్న-దోషపద్ధతులు |
| Linear Programming | : ఏకఘాత కార్యక్రమం |
| Specifying | : నిర్దిష్టంగా తెలుపుట |
| Hard & Fast | : లాభదాయకత |
| Listing | : జాబితా వేయుట |
| External Economies/ Diseconomies | : బహిర్గత ఆదాలు, నష్టదాయకాలు |
| Cost Function | : వ్యయ ఫలం , ప్రమేయం |

| | | |
|---|---|---|
| Methodology | : | క్రమపద్ధతి |
| Opportunity Cost | : | అవకాశ వ్యయం |
| Mortal | : | అశాశ్వతం |
| Acceptance / Rejection | : | అంగీకారం, తిరస్కారం |
| Constraint | : | పరిమితి |

## 13.10 సంప్రదింపు గ్రంథాలు


1. AR. Prest & R. Turvey : **"Cost-Benefit Analysis" – Economic Theory Vol. III.**

2. S.K. Singh : **Public Finance in Development & Developing Economies"**

3. D.W. Pearce : **Benefit-Cost-Analysis London, 1971.**



రచయిత. డా. ఆచార్య. ఎస్. విజయ

SIMs & PR by Dr. B.S. Rao


BRAOU

# భాగం-14 : పెట్టుబడి పథకాల మూల్యాంకన పద్ధతులు

విషయక్రమం


14.0 లక్ష్యాలు

14.1 పరిచయం

14.2 పెట్టుబడి సూత్రాల వర్గీకరణ

14.2.1 సాంప్రదాయ ప్రాతిపదికలు

14.2.1.1 కాలవ్యవధి తగ్గింపు ప్రాతిపదిక

14.2.1.2 తిరిగి చెల్లించే కాలం ప్రాతిపదికలు

14.2.1.3 సగటు ప్రతిఫలం రేటు

14.2.1.4 నికర ప్రతిఫలం రేటు

14.2.2 నగదు ప్రవాహాల డిస్కౌంట్ ప్రాతిపదికలు

14.2.2.1 నికర ప్రస్తుత విలువ

14.2.2.2 ఆంతరంగిక ప్రతిఫలం రేటు

14.2.2.3 లాభదాయకత సూచీ లేదా వ్యయ-ప్రయోజన నిష్పత్తి

14.3 సారాంశం

14.4 నమూనా పరీక్షా ప్రశ్నలు

14.5 పదకోశం

14.6 సంప్రదింపు గ్రంథాలు


BRAOU

## 14.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివితే మీరు;

- వ్యక్తులు, సంస్థలు, ప్రభుత్వాలు చేపట్టే పెట్టుబడి పథకాల ఆర్థిక యోగ్యతను తెలుసుకొంటారు.
- పెట్టుబడి సూత్రాల వర్గీకరణను, పెట్టుబడి లాభదాయకతన సంఖ్యాత్మకంగా గణించటానికి ప్రాతిపదికలను, లేదా సూత్రాలను అర్థం చేసుకొంటారు.

## 14.1 పరిచయం

దీనికి ముందు మీరు చదువుకొన్న గత భాగంలో పథకాల ఎంపికకు సంబంధించిన, జన ఆదరణ పొందిన వ్యయ-ప్రయోజన సూత్రమే కాకుండా, కాల క్రమంలో ఆర్థికవేత్తలు, విత్త విశ్లేషకులు ఇతర సూత్రాలను ప్రతిపాదించారు. ఉత్తమ పెట్టుబడి సూత్రాలకు కింద సూచించిన కనీస లక్షణాలు ఉండాలి.

1. అంగీకార, అనంగీకార పథకాల గుర్తింపునకు ఒక సాధనంగా ఉపకరించాలి.
2. వాంఛితమైన పథకాల (Projects) ప్రాధాన్య క్రమాన్ని (Priority) సూచించటానికి శ్రేణి (Raking) సాధనంగా తోడ్పడాలి.
3. ప్రత్యామ్నాయ (Alternative / Competing) పథకాల మధ్య ఎంపిక సమస్యను పరిష్కరించే సాధనంగా ఉండాలి.
4. ప్రతి అంచనావేయవీలుగల పథకానికి వర్తించే సూత్రంగా ఉపకరించాలి.
5. అధిక, అల్ప ప్రయోజనాల కంటే త్వరితంగా లభించే ప్రయోజనాలను, ఆతరవాత సంక్రమించే ప్రయోజనాల కంటే మేలైనవి అనే వాస్తవాన్ని గుర్తించేదిగా ఉండాలి.

పైన తెలిపిన లక్షణాలను గుర్తించుకొని, వ్యయ - ప్రయోజన సాధారణ ప్రాతిపదిక కాకుండా, ఆచరణలో కల అనేక ప్రాతిపదికలను తెలుకుకొందాం.

BRAOU

## 14.2 పథకాల ఆర్థిక యోగ్యత సూత్రాల వర్గీకరణ

వాస్తవ ప్రపంచంలో అనుసరిస్తున్న వివిధ పెట్టుబడి ప్రాతిపదికలను, స్థూలంగా రెండు భాగాలుగా విభజించవచ్చు. మొదటిది సాంప్రదాయ, ప్రాతిపదికలు, రెండవది నగదు ప్రవాహాల డిస్కౌంట్ ప్రాతిపదికలు

### 14.2.1 సాంప్రదాయ లేదా ముతుక ప్రాతిపదికలు

ఈ ప్రాతిపదికలు 4 రూపాంతరాల కూడలి.

(a) కాలవ్యవధి తగ్గింపు ప్రాతిపదిక

(b) తిరిగి చెల్లించే కాలం ప్రాతిపదిక

(c) సగటు ప్రతిఫలం రేటు

(d)- నికర సగటు ప్రతిఫలంరేటు

పైన తెలిపిన సూత్రాలను సాధారణంగా వ్యాపార రంగంలో, ముఖ్యంగా నష్టభయం (risk) గల పెట్టుబడులకు వాడుతారు.

### 14.2.1.1 కాలవ్యవధి తగ్గింపు సూత్రం (Cut-off period)

వ్యాపారంలో ఒక పథకంపై పెట్టుబడి చేపట్టవచ్చునా, లేదా తెలుసుకొనటానికి ఇది ఒక మెరుగుపరచని సూత్రము. పెట్టుబడి ద్రవ్యాన్ని సంపూర్ణంగా పొందటానికి ఒక కాలవ్యవధి (Cut-off period) ఎంపిక చేయడం జరుగుతుంది. ఈ సమయం 10 సంవత్సరాలు కూడా ఉండవచ్చు. సాధారణంగా స్వల్పకాలాన్ని, అంటే 5 సంవత్సరాలు అంతకు తక్కువ సమయాన్ని ఎన్నుకొంటారు. నవకల్పనలు (innovations) లేదా పేటంట్ల వల్ల రక్షణ పొందని స్థితిలో, నవకల్పనల వ్యయాన్ని పోటీ పెరుగముందు రాబట్టడానికి 2, 3 సంవత్సరాల సమయాన్ని ఎంచుకొనడానికి ఈ సూత్రం ఉపయుక్తం. మూడు సంవత్సరాల తరవాత రాబడులు అనిశ్చితంగా ఉంటాయని, 3 సంవత్సరాల కాల వ్యవధి తగ్గింపు ఎన్నుకొనడం జరిగిందని భావిద్దాం. క్రింది పట్టిక 14.1 లో ఈ విషయాన్ని అంటే పథకాల ఎంపికను వివరిస్తుంది.

**పట్టిక 14.1**

| పథకాలు | కాలము (సం) | | | | |
|---|---|---|---|---|---|
| | 1 | 2 | 3 | 4 | 5 |
| $A_1$ | 100 | 115 | 0 | 0 | 0 |
| $A_2$ | 100 | 20 | 30 | 50 | 170 |
| $A_3$ | 100 | 100 | 110 | -50 | 0 |
| $A_4$ | 100 | 80 | 100 | -50 | -10 |

పట్టిక ప్రకారం 3సంవత్సరాల వ్యవధి తగ్గింపు ననుసరించి $A_1$ పెట్టుబడి ఆరంభం మొత్తం ఐచ్ఛికం (Option) మొత్తం తిరిగి పొందవచ్చు. $A_2$ కేవలం గృహానికి సరిపోతుంది. $A_3$ వల్ల 3 సంవత్సరాలలో 160 ని పొందగలరు. కానీ $A_4$ వల్ల 130 మాత్రమే పొందవచ్చు. (ఒకవేళ 4వ సంవత్సరాల ములో 10 మొత్తం నిశ్చింతగా ఏర్పడితే 120 మాత్రమే పొందడం జరుగుతుంది.

BRAOU

ఈ ప్రాతిపదిక లోపాలను సులభంగా గుర్తించవచ్చు. ఒకవేళ ప్రత్యేకించి ప్రథమంగా ప్రారంభ సంవత్సరంలో లభించే ప్రతిఫలాలు అంచనా వేయకుంటే ముఖ్యంగా ప్రథమంగా కొన్ని సంవత్సరాల తరవాతనే ప్రతిఫలాల అంచనా వేస్తే సరి అయిన పథకాలను నిరాకరించడమవుతుంది. ఉదాహరణకు 100, 0, 20, 40 ,60, 80, 120 ప్రవాహాల కూడలిని నిరాకరించడమవుతుంది. అట్లాగే 100, 20, 20, 20, 20, 20, 20 ల ప్రవాహాన్ని కూడా తిరస్కరించడం జరుగుతుంది.

### 14.2.1.2 తిరిగి చెల్లింపు కాలం, ప్రాతిపదిక (Pay of period criterion)

హేతుబద్ధంకాని కాలవ్యవధి తగ్గింపు సూత్రం కంటే, ప్రారంభ పెట్టుబడి వ్యయం తేరుకొనడానికి అనవసరమయిన కాలం ప్రకారం శ్రేణుల నివ్వటం ఉత్తమం. ఈ సూత్రం ప్రఖ్యాతి కాంచి, ఉదారంగా ఉపయోగించబడుతున్నది. ఒక పథకం, నగదు పెట్టుబడి వ్యయాన్ని తిరిగి పొందటానికి అనవసరమయ్యే కాలం అధారంగా ఈ సూత్రాన్ని నిర్వచించవచ్చు. ఒకవేళ పథకం స్థిర వాస్తవిక నగదు అంతః ప్రవాహాన్ని ఉత్పన్నం చేసే తేరుకొను (pay back) కాలవ్యవధిని, నగదు పెట్టుబడి వ్యయాన్ని వార్షిక నగదు అంతః ప్రవాహంచే (Cost Infollows) భాగించి తెలుసుకోవచ్చు.

$$\text{తిరిగిచెల్లింపుకాలం} = \frac{\text{నగదు పెట్టుబడి వ్యయం}}{\text{వార్షిక నగదు అంతః ప్రవాహం}}$$

ఒక పథకానికి రూ. 50,000 పెట్టుబడి అవసరమవుతుందనుకోండి. దానివల్ల 7 సంవత్సరాల వరకు వార్షిక నగదు అంతః ప్రవాహాల మొత్తం రూ. 12,500 అయితే తిరిగి చెల్లింపు (తేరుకొను) వ్యవధి లెక్కింపు కింది విధంగా ఉంటుంది.

పథకం తిరిగి చెల్లింపు వ్యవధి = 50,000/12,500 = 4 సంవత్సరాలు.

అసమాన నగదు అంతః ప్రవాహాల విషయంలో, ఈ వ్యవధిని ప్రారంభ పెట్టుబడి వ్యయం సమానమయ్యే వరకు, నగదు అంతః ప్రవాహాలను జమచేయటం వల్ల లెక్కించవచ్చు పట్టిక 14.1 లో తెలిసిన విధంగా, $A_1$ పథకం ప్రథమ శ్రేణిని పొందుతుంది. కారణమేమంటే తిరిగి చెల్లింపు వ్యవధి 1 సంవత్సరానికి తక్కువ ఉంది $A_2$ పథకం 3 సంవత్సరాలలో $A_3$, $A_4$ పథకాలు 2 సంవత్సరాలలో పెట్టుబడి మొత్తాలను వాపసు చేస్తాయి. ఈ మొత్తం నుంచి ఆ తరవాత పెట్టుబడులు తగ్గించగా కూడా 2 సంవత్సరాలు అవసరం. తిరిగి చెల్లింపు ప్రతిఫల రేటును ఒకే ప్రతిఫలాన్ని తెలిపే మరొక సాధనంగా గుర్తించారు. దీనికి 100ను, తిరిగి చెల్లించేకాలం సంఖ్యచే భాగించి పొందవచ్చు. ఒకవేళ $A_1$ పెట్టుబడి ఎంపిక కేవలం ఒక సంవత్సరంలో పెట్టుబడి వ్యయాన్ని తిరిగి పొందటానికి అనవసరమైతే, అది 100 శాతంకు సమానం. (నిజంగా 100 ప్రారంభ పెట్టుబడి వ్యయానికి, ఒక సంవత్సరం కంటే తక్కువ కాలానికి 100 శాతంకు కంటే అధికంగా ప్రతిఫలం తిరిగి చెల్లింపుకాలం ఉంటుంది.) $A_2$ పథకం తిరిగి చెల్లింపు వ్యవధికి ప్రతిఫలరేటు 100 కు సమానం. 100 ను 3 చే భాగిస్తే $33\frac{1}{3}$ శాతం కు సమానం. ఇతర రెండు పెట్టుబడి ఎంపికలలో ఇది దాదాపు 50 శాతం.

పోటీదారులు ఒకరినొకరు అనుకరించినప్పుడు లేదా త్వరితంగా (Obsolesence) ఊహించినప్పుడు, లేదా రాజకీయ అనిశ్చిత స్థితిలో ఇంకా భద్రతా దృష్ట్యా శ్రేణి (ranking) సాధనం ఉపయోగపడుతుంది. $A_1$ పథకం 100 పెట్టుబడికి 115 ను ఒక సంవత్సరం తిరిగి ఇచ్చే స్థితిలో, $A_2$ కంటే, $A_1$ మేలైనది. అది 4 వ సంవత్సరాల వరకు ఎట్లాంటి లాభాన్ని ఇవ్వదు. అనిశ్చితత్వం పూర్తిగా లేనప్పుడు, పైన వివరించిన వ్యవహారిక సూత్రాలు (rules of thumb) సరియైనవని సమర్థించడానికి వీలుపడదు. ఒకవేళ వడ్డీరేటు చాలా తక్కువ ఉంటే, $A_2$ అధిక లాభదాయకం.

BRAOU

తిరిగి చెల్లింపు కాలవ్యవధి, సూత్రాన్ని అంగీకార, నిరాకరణల నిర్ణయాలకే కాకుండా, పథకాలకు శ్రేణుల నివ్వటానికి తోడ్పడుతుంది. ఏదైనా ఒక పథకం తిరిగి చెల్లింపు వ్యవధిని, గరిష్ఠ వ్యవధి తిరిగి చెల్లింపు కంటే ముందుగానే యాజమాన్యం లెక్కిస్తే ఆ పథకాన్ని అంగీకరించడమవుతుంది. శ్రేణుల ఆధారంగా ఏఏ పథకానికి తక్కువ తిరిగి చెల్లింపు వ్యవధిని ఉంటుందో దానికి అత్యున్నతశ్రేణిని, అధిక చెల్లింపు వ్యవధి పథకానికి తక్కువ శ్రేణిని ఈ సూత్రం ఆపాదిస్తుంది. సంస్థకు రెండు తిరిగి చెల్లింపు వ్యవధులు కల పూరకాలుకాని (mutually exclusive) పథకాల మధ్య ఎంపిక చేయడానికి ఈ పద్ధతి సహకరిస్తుంది.

సులభంగా అర్థంచేసుకొని, లెక్కించడానికి వీలుఉండటంవల్ల, ఈ సూత్రానికి ప్రాముఖ్యం లభించింది. నష్టభయం ఉన్న పథకాలను, త్వరితంగా లాభాలు సంక్రమించినప్పుడు, దీనిని కేవలం అనుబంధ పద్ధతిగా వాడతారు, దీని మరొక మెరుగైన విషయాన్ని తెలుసుకొందాం. ఆధునిక పద్ధతులకంటే, అనేక విశ్లేషకుల అధిక సమయాన్ని వెచ్చించి కంప్యూటర్ల సహాయంతో మూల్యాంకన చేసే పద్ధతులకన్న, ఈ పద్ధతికి తక్కువ వ్యయం అవసరం. అయితే దీనికి కొన్ని తీవ్రమైన పరిమితులున్నాయి.

**పరిమితులు**

1. తిరిగి చెల్లింపు కాలం తరవాత సమకూరే నగదు అంతః ప్రవాహాలను ఇది పూర్తిగా విస్మరిస్తుంది.

2. ఇది పెట్టుబడి పథకాల లాభదాయకతను లెక్కించటానికి ఉచిత పద్ధతికాదు. కారణమేమంటే ఇది పథకం యొక్క పూర్తినగదు అంతః ప్రవాహాలను పరిగణించదు.

3. నగదు అంతః ప్రవాహాల తీరును అంటే వాటి సమయాన్ని పరిమాణాన్ని గుర్తించటంలో దీనికి బలహీనత ఉంది. మరో విధంగా తెలుపాలంటే వేర్వేరు కాలాలలో ప్రతి ఫలాలు ఏర్పడినప్పటికీ, ఇది సమాన పెట్టుబడులపైన కూడ ప్రతిఫలాలకు, సమాన భారితాలను (Weights) ఇస్తుంది. రెండు పథకాలు ఏక సమయంలో సమానంగా నగదు పెట్టుబడి ఒకే మొత్తం నగదు అంతః ప్రవాహాలను కలిగి ఉన్న వాటిని, తిరిగి చెల్లింపుకాల పద్ధతిని అనుసరించి పోలిస్తే, రెండు పథకాలు సమానంగా కోరదగినవే. అయితే ఒక పథకానికి ప్రాధాన్యత కేవలం, అధికంగా నగదు అంతః ప్రవాహాలు త్వరరితంగా దాని జీవితకాలంలో ఏర్పడటం, మరో పథకం విషయంలో ఆలస్యంగా దాని జీవిత కాలంలో ఉత్పన్నం కావడంతో పోల్చడం అని గుర్తుంచుకోవాలి.

4. పాలనా సంబంధమైన ఇబ్బందులు, ముఖ్యంగా గరిష్ట అంగీకరించి తిరిగిచెల్లింపు వ్యవధి విషయంలో ఎదుర్కొనవలసి ఉంటాయి.

5. ఈ పద్ధతి సంస్థల లక్ష్యమైన వాటాల మార్కెట్ విలువను గరిష్ఠం చేయటంతో సంబంధంలేదు. ఒకవేళ వాటాల విలువ, పెట్టుబడి పథకాల తిరిగి చెల్లింపు కాలానికి ఫలభావం (function) ఉండే లక్ష్యం ఏర్పరుచుకొంటే ఈ సూత్రం వర్తిస్తుంది.

అనేక లోపాలున్నప్పటికీ, ఈప్రాతిపదిక కొన్ని పరిస్థితులలో ఉపయోగిస్తే ప్రయోజనము ఉంటుంది. దీర్ఘకాలిక దృష్ట్యా, అంటే 3 సంవత్సరాల కంటే అధిక సమయయం ఉంటే దీనిని వాడవచ్చు. రాజకీయంగా స్థిరత్వంకల దేశాలలో, పెట్టుబడి నుంచి సత్వర ఫలితాలను పొందాలన్న ప్రాథమిక లక్ష్యం ఉన్నప్పుడు, ఇంకా తరవాత ఏర్పడే లాభాలు ఎక్కువగా ఆశించినప్పుడు, ద్రవ్యత్వ ఇబ్బందులలో ఉన్న సంస్థలను ఈ సూత్రాన్ని అనుసరించవచ్చు. మరొక విషయమేమంటే, సంస్థలకు పరిమిత ద్రవ్యత్వ ఆస్తులను ఉండి, అదనపు నిధులను సమకూర్చుకొనే సామర్థ్యం లేనప్పుడు, సంక్షోభాన్ని తొలగించటానికి పథకాలను కోరుతున్నప్పుడు, దీనిని ఎంపిక సూత్రంగా ఉపయోగించవచ్చు. ఈ పద్ధతి దీర్ఘకాలిక వృద్ధికంటే స్వల్పకాలిక సంపాదనలకు ప్రాధాన్యయమిచ్చే సంస్థల మూలధన బడ్జెటింగ్ నిర్ణయాల విషయంలో లాభదాయకం. క్లుప్తంగా, ఈ సాధనం పెట్టుబడి లాభదాయత కంటే ద్రవ్యత్వాన్ని మదింపుచేయుటానికి ఎక్కువగా తోడ్పడుతుంది.

### 14.2.2.3 సగటు ప్రతిఫలంరేటు (Average Rate of return)

నగదు ప్రవాహాల గురించి కాకుండా పెట్టుబడి ప్రతిపాదన లాభదాయకతను లెక్కించటానికి సగటు ప్రతిఫలరేటు (ARR) ను ఉపయోగిస్తారు. ఇది నగదు ప్రవాహాలను కాకుండా విత్త వివరణల ద్వారా సూచించిన అకౌంటింగ్ సమాచారాన్ని ఉపయోగిస్తుంది. ప్రతిఫలరేటు గురించి ఒకే విధమైన నిర్వచనం లేదు. అనేక ప్రత్యామ్నాయ పద్ధతుల ద్వారా ఈ రేటును లెక్కించవచ్చు. సాధారణంగా ఉపయోగించే సగం ప్రతిఫలం రేటును కింది విధంగా గణించవచ్చు.

$$\text{సగటు ప్రతిఫలం రేటు శాతం (\%)} = \frac{\text{పన్ను తరవాత సగటు వార్షిక లాభాలు}}{\text{పథకం జీవిత కాలం ఆధారంగా సగటు పెట్టుబడి}}$$

పథకం వాస్తవిక, ప్రారంభ సగటు వ్యయం ఆధారంగా ఈ రేటును లెక్కిస్తారు. మరొక విధానంలో దీనిని లెక్కించటానికి, సగటు వార్షిక లాభాలను లవంగా (Numerator) వార్షిక ప్రవాహాలకు బదులుగా ఉపయోగిస్తారు.

**అంగీకార, నిరాకరణ నియమం:** సగం ప్రతిఫలం రేటు సహాయంతో పెట్టుబడి ప్రతిపాదనల అంగీకార నిరాకరణను ఆర్థిక నిర్ణయాలు నిశ్చయించడమవుతుంది. యాజమాన్యం నిర్ణయించిన కనీసరేటుకంటే, పథకం సగటు ప్రతిఫలం రేటు అధికమైతే దానిని అంగీకరిస్తారు. కనీసరేటు కంటే తక్కువ ఉంటే నిరాకరిస్తారు. ఈ సూత్రం ప్రకారం ఏ పథకానికి అత్యున్నత సగం ప్రతిఫలం రేటు ఉంటుందో దానికి మొదటి శ్రేణిని, తక్కువరేట్లు ఉన్న వాటికి అల్పశ్రేణులు ఇవ్వడం జరుగుతుంది.

**ప్రయోజనాలు**

(1) అవగాహనకు, ఆచరణకు ఇది చాలా సులభం (2) ఇది గణాంక దత్తాంశాలను ఉపయోగించడంవల్ల, దానిని త్వరితంగా లెక్కించవచ్చు (3) అకౌంటింగ్ రేటు లెక్కింపులో ఇది పూర్తి ఆదాయ ప్రవాహాలను పరిగణిస్తుంది.

**పరిమితులు**

(1) పథకాల మదింపునకు నగదు ప్రవాహాలను కాకుండా, అకౌంటింగ్ లాభాలను ఉపయోగించడం యొక్క ఒక లోపం (2) ఈ సూత్రం సమయం యొక్క ద్రవ్య విలువను (Money Value of time) విస్మరిస్తుంది. వివిధ సమయాలలో ఏర్పడే లాభాలను సమాన ప్రాముఖ్యం ఇస్తుంది. (3) ఇది పథకాల జీవిత కాలాన్ని (నిడివిని) గుర్తించదు. ఉదాహరణకు 20 సంవత్సరాలకు 20 శాతం అకౌంటింగ్ రేటు కంటే 10 సంవత్సరాల 25 శాతం అకౌంటింగ్ రేటును వర్తింపచేయటం సమంజసం. (4) పథకాలలో పునః పెట్టుబడికిగల వాస్తవాన్ని ఇది పరిగణించలేదు. సంస్థల వాటాల మార్కెట్ విలువ గరిష్ఠీకరణ లక్ష్యానికి ఇది వర్తించదు. కారణమేమంటే, అకౌంటింగ్ రేట్లపై వాటాల విలువ ఆధారపడి ఉండదు.

BRAOU

### 14.2.2.4 నికర సగటు ప్రతి ఫలం రేటు (Net average rate of return)

పైన వివరించిన ఏ.ఆర్.ఆర్. ను స్థూల సగటు ప్రతిఫలాలు, నికర ధనాత్మక లాభాలను చేర్చటంవల్ల తెలుసుకోవచ్చు. మొత్తం లాభాల నుంచి పెట్టుబడిని, సంవత్సరాల సంఖ్యతో భాగించక ముందే తీసివేయటంవల్ల నికర సగటు ప్రతిఫలాలను కూడా ఎ.ఆర్. ఆర్ మాదిరిగా లెక్కించవచ్చు. ఉదాహరణకు పట్టిక 14.1 లో $A_1$ పథకంలో మొదట పెట్టుబడి 100ను 115 నుంచి తీసివేయాలి. మిగిలిన 15, పెట్టుబడి వ్యయం 100కు 150 శాతం $A_2$ లో 100 పెట్టుబడి వ్యయాన్ని ధనాత్మక లాభాల మొత్తం నుంచి తగ్గించాలి. 270 ను 4 చే భాగించక ముందే తగ్గించవలసి ఉంటుంది. కాబట్టి నికర సగటు ప్రతిఫలరేటు $44\frac{1}{2}$ శాతం గా ఏర్పడుతుంది. $A_1$, $A_2$ లను పోలిస్తే పరిశీలించిన నికర సగటు పద్ధతి, ఇదివరకు తెలుసుకొన్న స్థూల సగటు పద్ధతి కంటే మెరుగైనదిగానూ, సరియైనదిగానూ కనిపిస్తుంది. $A_1$, $A_2$ ల వలె, $A_3$, $A_4$ ప్రత్యామ్నాయాలను కూడా లెక్కించవచ్చు. మొదటి పద్ధతి $A_3$ కు 20 శాతం, $A_4$కు 90 శాతం ఇస్తుంది. నిశ్చిత స్థితిలో కనీసం నికర ప్రతిఫలం రేటు అత్యున్నతంగా ఉంటుంది. ముఖ్యంగా రెండు కారణాల వల్ల

ఇది ముతుక పెట్టుబడి నియమాల కంటే మెరుగైనది. (1) ఎన్నిక చేసుకొన్న సంవత్సరాల పై ఆధారపడి ఉంటుంది. నికర ధనాత్మక లాభాలను తెలిపే సంవత్సరాల వరస క్రమం (sequence) ఆధారంగా, పెట్టుబడి ప్రవాహాల నిడివిని (Length) ఎంపిక చేయుటం హేతుబద్ధం కాదు. ఉదాహరణకు, పట్టిక 14.1 లో ఒకవేళ $A_1$ పథకం ఒక సంవత్సరాలలో స్వల్ప నికర ధనాత్మక లాభాన్ని పొందితే అంటే 0.1 ప్రతిఫలం ఏ. ఆర్.ఆర్. మొత్తాన్ని భాగించగా ఏర్పడుతుంది. 115+0=1 లాభం, ప్రాథమిక పెట్టుబడి వ్యయం 100 ను ఒకటికి బదులుగా 2చే భాగించగా 75 శాతం ఏర్పడుతుంది. ఈ పద్ధతి ప్రకారం నికరవార్షిక సగటు ప్రతిఫలాలు 100 పెట్టుబడికి అంగీకరింప బడుతుంది. ఇట్లాంటి చిన్నపాటి మార్పులు వల్ల $A_1$ పెట్టుబడి పథకానికి నికరలాభం ఐచ్ఛికత సమకూరి, ఈ పద్ధతి లెక్కింపునకున్న ప్రాధాన్యతను తగ్గిస్తుంది. ఇట్లాంటి వైపరీత్యాలవల్ల అనేక ఇబ్బందులకు ఆస్కారం ఏర్పడుతుంది. (2) కాలక్రమేణా నికరలాభాలు ఏర్పడే పథకాలు లేదా వాటి తీరును (pattern) ఈ పద్ధతి పట్టించుకొనకపోవడం, చిన్న లోపంగా కనిపిస్తుంది. ఇది నికర లాభాల మొత్తాన్ని తెలుపుతుంది. ఒకవేళ అనేక వరుస క్రమ సం.ల తరవాత రూ 400 నికర లాభం ఏర్పడితే, నికర లాభాలు మొదటి సంవత్సరంలో చేర్చబడమవుతుందా అన్ని సంవత్సరాలకు సమానంగా విభజితమవుతుందా లేదా సమాప్తి కాలంలో చేర్చడం జరుగుతుందా అన్న విషయాలు, నికర సగటు ప్రతిఫలరేటుకు స్వల్పమార్పులను ఏర్పరచదు. పెట్టుబడి ప్రవాహం 100, 5, 20, 25, 250 అధిక విలువను పొందుతుంది. ఇంకా 100, 250, 25, 20, 5 కంటే అత్యున్నత విలువ ఉంటుంది. దీనిని పరిశీలిస్తే ఈరకం లెక్కింపునకు ఐచ్ఛికత పెట్టుబడి ప్రవాహం 100,1,1,1, 297 ఇంకొక ప్రవాహం 100, 297 1, 1, 1 నకు మనం ఉదాసీనంగా (indefferent) ఉంటాం. కానీ ఏ వ్యక్తికి రెండో పెట్టుబడి, మొదటి దాని కంటే ప్రాధాన్యత కలిగి ఉండదో, అటువంటి ప్రజలు లాభాలేర్పడే సమయం గుర్తింపును గమనించాలి. అంటే వారు రూ. 20,000 ను 10 సంవత్సరాల పొందుతారా, లేదా రూ 20,000 ఈ రోజే పొందుతారా అనే విషయాల పట్ల సంపూర్ణంగా ఉదాసీనంగా ఉండరు. ఒకసారి మనం కాలవ్యవధిని పరిగణించిన ముతుక పెట్టుబడి సూత్రాలకు దూరంగానూ; అనేకమంది ఆర్థికవేత్తలు గుర్తించిన పెట్టుబడి సూత్రాల వైపు పయనిస్తున్నాం. ఇట్లాంటి కుతర్క (Sophisticated) అంటే అత్యాధునిక పెట్టుబడి సూత్రాలలో డిస్కౌంట్ చేసిన నగదు ప్రవాహాల పద్ధతుల లక్ష్యం ఆధారంగాను సైద్ధాంతికంగా సరియైనవి. డిస్కౌంట్ నగదు ప్రవాహాల మూలధన బడ్జెటింగ్ పద్ధతి ప్రత్యేక లక్షణం ఏమాత్రం అవి పథకం వ్యయ, ప్రయోజనాల మధింపు సమయం ద్రవ్య విలువను కూడా పరిగణిస్తుంది. ఈ పద్ధతులలో ప్రత్యేకంగా గుర్తింపదగిన రెండో లక్షణం పథకం పూర్తి జీవితకాలంలో ఏర్పడే మొత్తం అన్ని ప్రయోజనాలను, వ్యయాలను లెక్కిస్తుంది.

BRAOU

ఇంతవరకు సంప్రదాయ లేదా మెరుగుపరచని పెట్టుబడి సూత్రాలను తెలుసుకొన్నాము. జనబా హుళ్యము పొందిన ఆధునిక పెట్టుబడి ప్రాతిపదికలలో ముఖ్యమైన వాటిని ప్రస్తుతం పరిశీలిద్దాం.

## 14.2.2 నగదు ప్రవాహాల డిస్కౌంట్ ప్రాతిపదికలు

ఇంతవరకు సంప్రదాయ లేదా మెరుగుపరచని పెట్టుబడి సూత్రాలను తెలుసుకొన్నాం. జనాభా ఆదరణ పొందిన ఆధునిక పెట్టుబడి ప్రాతిపదికలలో ముఖ్యమైన వాటిని ప్రస్తుతం పరిశీలిద్దాం.

వీటిలో మూడు రూపాంతరాలున్నాయి.

(a) నికర ప్రస్తుత విలువ

(b) అంతరంగిక ప్రతిఫలంరేటు

(c) లాభదాయకత సూచీ లేదా వ్యయ - ప్రయోజన నిష్పత్తి

వివిధ సంస్థలు వేరువేరు సూత్రాలను పాటిస్తాయి. పథకాన్ని, ఉద్దేశాన్ని బట్టి అనువైన సూత్రాన్ని పాటిస్తారు. కొన్ని పెద్ద సంస్థలు తమ పథకాల ఎంపికకు ఒకటికంటే ఎక్కువ ప్రాతి పదికలను పరిగణిస్తాయి. నిధులు, సమయం తక్కువ ఉన్న సంస్థలు, ఏదేని ఒక ప్రాతిపదికతతో సంతృప్తి పడతాయి. ఈ సూత్రాలు లక్ష్యాత్మక నిర్ణయాలను తీసుకొనటానికి యాజమాన్యానికి తోడ్పడినప్పటికీ, వాస్తవంగా నిర్ణయాలను సాధారణ జ్ఞానంలో తీసుకొంటారు.

### 14.2.2.1 నికర ప్రస్తుత విలువ ప్రాతిపాదిక / పద్ధతి (Net Present Value NPV)

ఈ పద్ధతి డిస్కౌంట్ చేసిన నగదు ప్రవాహాల లేదా కాలసవరణ పద్ధతులలో (Time adjusting) ఒకటి. ఇది వివిధ కాలాలలో, వివిధ విలువలలో నగదు ప్రవాహాలను గుర్తిస్తుంది. వాటిని నగదు ప్రవాహాల సాధారణ హారం అంటే ప్రస్తుత విలువ రూపంలో వివరించి, పోల్చుతుంది. అంటే ఇది సమయం ద్రవ్య విలువను పరిగణిస్తుంది. ఈ పద్ధతిలో అన్ని రకాల నగదు ప్రవాహాలను ప్రస్తుత విలువ రూపంలో తెలపడమవుతుంది. ప్రస్తుత విలువ లెక్కింపు రెండు అంచెలలో (Stages) జరుగుతుంది. మొదటి అంచెలో సముచిత డిస్కౌంట్ రేటు నిర్ణయం జరుగుతుంది. సాధారణంగా మూలధన సంబంధమైన డిస్కౌంట్ రేటు (దీనిని K గా గుర్తిస్తాం.) ను ఉపయోగిస్తారు. ఎంపిక చేసిన డిస్కౌంట్ రేటు సహాయంతో రాబోయే నగదు ప్రవాహాలను ప్రస్తుత విలువలోనికి మార్పుచేయడం జరుగుతుంది. ఇట్లా నగదు అంతఃప్రవాహాలకు (Cash infolows), బహిర్గత ప్రవాహాల విషయంలో ప్రారంభ పెట్టుబడి (C అనుకొండి) ప్రస్తుత విలువ ఆరంభంలో వెచ్చించిన వ్యయం కేవలం మధ్య కాలంలోని (mid period) నగదు పెట్టుబడి విషయంలో, నగదు ప్రవాహాలను డిస్కౌంట్ చేయడం జరుగుతుంది.

BRAOU

అన్ని నగదు ప్రవాహాలు ఆరంభ సమయంలో ఏర్పడినవి అనే ప్రమేయం చేయడమవుతుంది. నికర ప్రస్తుత విలువను కింది సూత్రం ద్వారా తెలుసుకోవచ్చు.

$$\text{నికర ప్రస్తుత విలువ} = \left[\frac{A_1}{(1+K)} + \frac{A_2}{(1+K)^2} + \frac{A_3}{(1+K)^3} + \ldots + \frac{A_n}{(1+K)^n}\right] - C$$

లేదా

$$\sum_{t=1}^{n} = \frac{A_t}{(1+r)^t} - C$$

ఇక్కడ $A_1$, $A_2$ . . . $A_n$లు నగదు అంతః ప్రవాహాలను K డిస్కౌంట్ రేటును, t సమయాన్ని అంటే మూలధన ఆస్తుల జీవితకాలాన్ని, c ప్రస్తుత కాలంలో మూలధన వ్యయాలను

సూచిస్తాయి. K డిస్కౌంట్ రేటు బాహ్యాంకమని భావిస్తారు. ఇట్లా నగదు అంతః ప్రవాహాల ప్రస్తుత విలువనుంచి నగదు బహిర్గత వాహాలను తగ్గించగా ఎన్.పీ.వీ తెలుస్తుంది.

**అంగీకార నియమం:** ఎన్.పీ.వీ. పద్ధతి పథకం అంగీకార, నిరాకరణ నియమాలను తెలుపుతుంది. పథకం నికర (మూలధన వ్యయం తీసివేయగా) ప్రస్తుత నగదు విలువ శూన్యం లేదా శూన్యానికన్న అధికంగా NPV ≥ O ఉంటే అంగీకరించ బడుతుంది. ఒకవేళ ఎన్.పీ.వీ. శూన్యానికన్న తక్కువ NPV<O ఉంటే తిరస్కరిస్తారు. ఇట్లాగే ప్రత్యామ్నాయ పథకాల నిర్ణయం జరుగుతుంది. పథకాల నికర ప్రస్తుత విలువలను శ్రేణులను (Ranks) ఇవ్వడం జరుగుతుంది. అత్యున్నత ధనాత్మక ప్రస్తుత నికరవిలువ గల పథకాన్ని మొదట ఎంపిక చేస్తారు. నిధులుంటే, క్రమానుసారంగా తక్కువ శ్రేణి పథకాలు చేపట్టడమవుతుంది.

ప్రయోజనాలు

(1) ఎన్.పీ.వీ. పద్ధతి సమయం యొక్క ద్రవ్య విలువను గుర్తించడంవల్ల ప్రయోజనకారిగా ఉంటుంది.

(2) ఈ పద్ధతి పథకం మొత్తం జీవిత కాలంలో ఏర్పడే నగదు ప్రవాహాల విలువలను పరిగణిస్తుంది.

(3) మారుచున్న డిస్కౌంట్ రేటు నిర్మాణం, నికర ప్రస్తుత విలువ లెక్కింపు హారాన్ని (Denominator)గా మార్చటంవల్ల సాధ్యమవుతుంది. ఎన్.పీ.వీ గణనకు డిస్కౌంట్ రేటు సాధారణంగా మారుతుందని ఈ పద్ధతి అంగీకరిస్తుంది. ఎందుకంటే కాలవ్యవధి (Time poligon) దీర్ఘంగా ఉంటే, ద్రవ్యం విలువ తక్కువగానూ, డిస్కౌంట్ రేటు అధికంగానూ ఉంటాయి.

(4) ఈ పద్ధతి పరస్పరం విడిగాగల (mutually executive) పథకాల ఎంపికకు తోడ్పడుతుంది.

(5) ఇది సంపద ఎంపికలో (asset selection) విత్త నిర్వహణ (Financial management) లక్ష్యసాధనకు, అంటే వాటాదారుల సంపదను గరిష్ఠీకరించడానికి సాధనంగా ఉపయోగించడం జరుగుతుంది.

**లోపాలు:** (1) ఎన్.పీ.వీ పద్ధతి అవగాహన లెక్కింపును తిరిగి చెల్లింపు పద్ధతి లేదా ఎ.ఆర్. ఆర్ పద్ధతిలో పోలిస్తే పరిమితాలు, ఇబ్బందులు సులభంగా బయటకు బడతాయి. (2) మరొక సమస్య అవసరమైన లేదా కావలసిన ప్రతిఫలంరేటును నగదు ప్రవాహాలను డిస్కౌంట్ చేసి పొందడంలో కనబడుతుంది. డిస్కౌంట్ రేటును నిర్ణయించడం కొంత విచక్షణాత్మక అంశం. డిస్కౌంట్ రేటు హెచ్చు; తగ్గుదలవల్ల, నగదు ప్రవాహాల ప్రస్తుత విలువలు సుదీర్ఘంగా మారుతాయి. ఒక డిస్కౌంట్ రేటు (అల్ప) వద్ద ఎంపిక చేసిన పథకం, మరొక (అధిక) డిస్కౌంట్ రేటును వర్తింపచేస్తే ఆ పథకం యోగ్యత తారుమారవుతుంది, తిరస్కరించబడవచ్చు. ఉదాహరణకు ఒక ప్రతిపాదన ప్రారంభ పెట్టుబడి రూ 9000, వార్షిక రాబడి రూ 2800 లలో 5 సంవత్సరాల వరకు సమకూర్చగలదనుకొందాం. పట్టిక 14.2 లో వివిధ డిస్కౌంటు రేట్ల ప్రకారం, నికర ప్రస్తుత ప్రవాహాల గణనీయ మార్పులను తెలపడం జరిగింది.

పట్టిక 14.2 డిస్కౌంటు రేట్లననుసరించిన నికర ప్రస్తుత విలువ

| డిస్కౌంట్ రేటు (శాతంలో) | నికర ప్రస్తుత విలువ (రూపాయలలో) |
|---|---|
| 4 | 5000 |
| 8 | 3465 |
| 10 | 2180 |
| 12 | 1614 |
| 16 | 1093 |
| 20 | 168 |
| 20+ | (-) 627 |

డిస్కౌంట్ రేటు అధికంగా ఉన్నా కొద్దీ, ఇవ్వబడిన పథకం నికర ప్రస్తుత విలువ సుదీర్ఘంగా మారుతుందనీ, ఒకరేటు తరవాత 20 శాతం ఋణాత్మకంగా మారవచ్చని పట్టిక 14.2 తెలుపుతుంది. ఇంతేకాకుండా మూలధన భావన అర్థం, విలువ లెక్కింపు చాలా సమస్యలతో కూడుకొని ఉంటుంది. (3) ఈ పద్ధతి నిరపేక్ష మూల్యాంకన పద్ధతి మాత్రమే అభిముఖంగా ఉన్న 2 పథకాల ఎంపికలో. ఈ పద్ధతి ద్వారా ఏ పథకానికి అత్యున్నత నికర ప్రస్తుత విలువను ఉంటుందో దానిని మాత్రమే సమర్థిస్తుంది. కానీ ఇది నష్ట భయంతో కూడుకొని ఉంటుంది. కారణమేమంటే ఈ పథకానికి ఎక్కువ ప్రారంభ పెట్టుబడిని ఉండేదికావచ్చు. ఇట్లా వేర్వేరు పెట్టుబడులు ఉన్న పథకాల విషయంలో, ఎన్.పీ.పీ. పద్ధతి విశ్వసనీయ ఫలితాన్ని సమకూర్చక పోవచ్చు. (4) చివరగా, రెండు పథకాలను వేర్వేరు సమర్థనీయ జీవిత కాలాలున్నప్పుడు, ఈ పద్ధతి సమర్థనీయ ఫలితాల నివ్వక పోవచ్చు. సాధారణంగా మార్పులేనప్పుడు మిగతా విషయాలలో తక్కువ ఆర్థిక జీవితం ఉన్న పథకాన్ని ఎన్నుకోవచ్చు. ఏపథకానికి ఎక్కువ ప్రస్తుత విలువ ఉంటుందో, అది ఎక్కువ ఆర్థిక జీవితకాలం ఉన్నటువంటిది. కాబట్టి నిధుల పెట్టుబడి దీర్ఘకాలం వరకు ఉంటుంది.

### 14.2.2.2 అంతర్గత లేదా ఆంతరంగిక ప్రతిఫలంరేటు పద్ధతి (Internal Rate Return IRR)

నగదు ప్రవాహాల డిస్కౌంట్ లో ఇది రెండో పద్ధతి. మూలధన పెట్టుబడి నిర్ణయాలతో కాలసవరణ పద్ధతి, ఐ.ఆర్.ఆర్ పద్ధతి ముఖ్యమైనవి. పెట్టుబడి ప్రతిఫలం ఉపాంత మూలధన సామర్థ్యం (MEC) ఉపాంత మూలధన ఉత్పాదకత (MPK), ప్రతిఫలరేటు, కాల సవరణ ప్రతిఫలం రేటు, మొదలయిన పేర్లతో దీనిని వ్యవహరిస్తాయి. ఐ.ఆర్.ఆర్ కూడా సమయం ద్రవ్య విలువన్ను, నగదు ప్రవాహాలను డిస్కౌంట్ చేయడం వల్ల గుర్తిస్తుంది. రెండు పద్ధతులలో డిస్కౌంట్‌కు ఆధారాలు వేరువేరుగా ఉంటాయి. ఎన్. పీ.పీ డిస్కౌంట్‌రేటు కావలసిన ప్రతిఫల రేటు, ముందే నిర్ణయింపబడిన రేటు. సాధారణంగా ఎన్.పీ.పీ. లో డిస్కౌంట్ రేటు ప్రతిపాదనకు సాధారణంగా బాహ్యంకం. దీనికి విరుద్ధంగా ఐ.ఆర్.ఆర్‌లో డిస్కౌంట్ రేటు ఆంతరంగికం. డిస్కౌంట్‌రేటు ఎం.ఈ.సి. ను (ఉపాంత మూలధన సామర్థ్యం) పోలి ఉంటుంది. ఐ. ఆర్.ఆర్. పూర్తిగా ప్రారంభ పెట్టుబడిపై, అంగీకార/నిరాకరణ ఆధారం ఆపథకం నగదు ప్రవాహాలపై ఆధారపడి ఉంటుంది.

ఐ.ఆర్.ఆర్ ను సంక్షిప్తంగా నిర్వచిద్దాం. ఈ రేటు పెట్టుబడి యొక్క నగదు అంతః ప్రవాహాల ప్రస్తుత విలువను, నగదు బహిర్గత ప్రవాహాల ప్రస్తుత విలువతో సమానం చేస్తుంది. పెట్టుబడి నికర ప్రస్తుత విలువ శూన్యం అయితే, దానిని ఐ.ఆర్. ఆర్. అనవచ్చు. ఈ కింది సూత్రం ద్వారా ఐ.ఆర్.ఆర్ ను లెక్కించవచ్చు.

$$C = \frac{A_1}{(1+r)} + \frac{A_2}{(1+r)^2} + \frac{A_3}{(1+r)^3} + \ldots + \frac{A_n}{(1+r)^n}$$

లేదా

$$C = \sum_{t=1}^{n} \frac{At}{(1+r)^t}$$

లేదా

$$\sum_{t=1}^{n} \frac{At}{(1+r)^t} - C = \text{శూన్యం}$$

ఇక్కడ C పథకం ఉత్పత్తి వ్యయం, $A_1, A_2 \ldots, A_n$ లు దానిని సంక్రమించే అంచనా రాబడులు, r తెలియని డిస్కౌంట్ రేటు, t పథకం ఆర్థిక జీవితకాలం. ఒక సమీకరణ, ఒక అజ్ఞాత చలాంకం r ఉండటం వల్ల, r విలువను లెక్కించవచ్చు.

ఐ.ఆర్.ఆర్ . ఏ.పీ.పీ పద్ధతులలో ఉపయోగించిన రెండు సమీకరణలు ఒకే విధంగా ఉన్నట్లు కనిపిస్తాయి. అయితే ఈ రెండు కొంత భేదాన్ని వ్యక్తం చేస్తాయి. ముఖ్యమైన భేదం r, k (డిస్కౌంట్ రేట్లు) ఐ. ఆర్.ఆర్.లో డిస్కౌంటు రేటు అంతరంగికం కాగా, ఎన్. పీ.వీ.లో అది బాహ్యాంశం. ఐ.ఆర్.ఆర్ లో r విలువ, నికర ప్రస్తుత విలువ శూన్యం వద్ద నిర్ణయమవుతుంది. పథకం యొక్క ఐ.ఆర్.ఆర్, ఆ పథకానికి కావలసిన కనీస ప్రతిఫలంరేటును అధికం లేదా సమానం $r>k$ గా ఉంటే దానిని అంగీకరించవచ్చు. ఇది సంస్థ యొక్క డిస్కౌంట్ రేటుగా, లేదా, కట్ ఆఫ్ రేటుగా వ్యవహరింప బడుతుంది. ఒకవేళ పథకం యొక్క డిస్కౌంటురేటు, ఐ.ఆర్.ఆర్ కన్న తక్కువ ఉంటే ($r < k$) దానిని నిరాకరిస్తారు. ఐ.ఆర్.ఆర్, కావలసిన ప్రతిఫలంరేటు సమానంగా ఉంటే, దానిని అంగీకరించాలా, తిరస్కరించాలా అన్న సమస్యపట్ల సంస్థ ఉదాసీనంగా ఉంటుంది.

BRAOU

**ప్రయోజనాలు:** (1) సైద్ధాంతికంగా ఈ పద్ధతి పథకం పెట్టుబడి సామర్థ్యాన్ని మదింపుచేయటానికి సరియైన సాధనం (2) నికర ప్రస్తుత విలువ పద్ధతివలెనే ఇదికూడా సమయం యొక్క ద్రవ్య విలువను లెక్కిస్తుంది. (3) ఇది పథకం పూర్తి జీవితకాల నగదు ప్రవాహాలను గుర్తిస్తుంది. (4) ఎన్. సీ.పీ. వలె కాకుండా, మూలధన వ్యయం లెక్కింపుకు, ఈ పద్ధతి దాని ఉపయోగానికి, ముందు నిబంధన కాదు (not pre-condition) (5) సంస్థల లాభ గరిష్ఠీకరణకు, యాజమాన్యం సంక్షేమానికి ఇది మైత్రిగా (Compateble) ఉంటుంది. (6) ఎన్.పీ.వీ పద్ధతి కంటే త్వరితంగా, ఐ. ఆర్. ఆర్. భావన సులభంగా అర్థమవుతుంది. ఉదాహరణకు, ఒక మూలధన ఆస్తి యొక్క ఎన్.సీ.వీ రూ 15369కు బదులుగా, దాని ఐ.ఆర్.ఆర్ 21 శాతం మనీ, K 10 శాతం అని తెలిస్తే కార్యనిర్వాహకులకు సులభంగా అర్థమవుతుంది.

లోపాలు, ఇబ్బందులు: ఐ.ఆర్.ఆర్ పద్ధతి కొన్ని పరిమితులకు లోనే ఉంటుంది. (1) దీని లెక్కింపులో ఇబ్బందులున్నాయి. (2) ఇది ఎన్నో రేట్లను ఉత్పత్తి చేస్తుంది, కాబట్టి అస్పష్టత ఉంటుంది. (3) పరస్పర వేరుగా ఉన్న ప్రతిపాదనల మూల్యాంకనలో, అత్యధిక ఐ.ఆర్.ఆర్ పథకాన్ని ఎంపిక చేసి మిగతా పథకాలను త్రోసిపుచ్చుతారు. అయినప్పటికీ, ఆచరణలో ఇది ఏ పథకం అధిక లాభదాయకతను, వాటాదారుల సంపదను గరిష్ఠం చేయడం అనే సంస్థ లక్ష్యానికి అనుకూలంగా ఉండదు. (4) ఐ.ఆర్.ఆర్ ప్రకారం ఒక పథకం వల్ల ఉత్పన్నమయ్యే మధ్యంతర నగదు ప్రవాహాలు, పథకం అంతర్గత రేటు వద్ద, తిరిగి (పునః పెట్టుబడికి ఉపయోగపడుతాయి. ఎన్. పీ. వీ. పద్ధతి ప్రకారం నగదు అంతః ప్రవాహాలు సంస్థల మూలధన వ్యయం వద్ద పునః పెట్టుబడి అవుతాయి. (5) ఐ.ఆర్.ఆర్ అన్ని పరిస్థితులలో సారూప్య (similar) సమాధానాలను ఇవ్వదు. కొన్ని స్థితులలో ఐ.ఆర్.ఆర్ ఋణాత్మక లేదా బహుళ రేట్లను సూచిస్తుంది.

### 14.2.2.3 లాభదాయకత సూచిక లేదా వ్యయ-ప్రయోజన నిష్పత్తి

లాభదాయకత సూచక లేదా వ్యయ ప్రయోజన నిష్పత్తి (PI or C/B Ratio), మూలధన బడ్జెటింగ్ (Capital Budgeting) లో కాలసవరణ చేసిన మరొక పద్ధతి. ఈ సూచిక, పెట్టుబడి చేసిన ప్రతి రూపాయి ప్రతిఫలం యొక్క ప్రస్తుత విలువను లెక్కిస్తుంది. ఎన్.పీ.వీ. పద్ధతిలోగల ఒక ముఖ్యలో పాన్ని, పీ.ఐ. పద్ధతి అధికమిస్తుంది. ఎన్.పీ.వీ. లోపమేమంటే, అది నిరపేక్ష సాధనమైనప్పటికీ; విభిన్న పెట్టుబడులు అవసరమైన పథకాలమదింపునకు విశ్వసనీయ మదింపుసాధనంకాదు. పీ.ఐ. పద్ధతి సాపేక్ష సాధనమని, లేదా ఒక నిష్పత్తి అని గమనించాలి. ఈ నిష్పత్తిని భవిష్యత్ నగదు అంతః ప్రవాహాల ప్రస్తుత విలువను, ప్రస్తుత నగదు పెట్టుబడులతో భాగించటం ద్వారా పొందవచ్చు.

పీ.వీ. (లాభదాయకత సూచిక = నగదు అంతః ప్రవాహాల ప్రస్తుత విలువ/నగదు బహిర్గత ప్రవాహాల విలువ)

ఈ పద్ధతి వ్యయప్రయోజన నిష్పత్తిగా కూడా వ్యవహరింప బడుతున్నది. ఎందుకంటే లవం (Numerator) లాభాన్ని, హారం (Denominator) వ్యయాన్ని సూచిస్తాయి.

ఏదేని పథకం పీ. ఐ. ఒకటి కంటే అధికంగా ఉంటే, అది అంగీకారాన్ని పొందుతుంది. పీ.ఐ. ఒకటికి సమానంగా ఉన్నప్పుడు, ఆ పథకం పై సంస్థకు ఉదాసీనత ఉంటుంది. పీ. ఐ. కు ఎన్.పే.వీ పద్ధతికి సంబంధం ఉంది. పీ.ఐ. ఒకటికంటే అధికంగా, అల్పంగా, సమానంగా PI>I ఉన్నప్పుడు ఆ సందర్భాలలో ఎన్.పీ.వీ శూన్యంగా, సమానంగా, అధికంగా లేదా అల్పంగా ఉంటుంది. కచ్చితంగా చెప్పాలంటే పీ.ఐ. > 1, ఎన్.పీ.వి ధనాత్మకంగా ; పీ. వీ < 1, ఎన్.పీ.వీ. ఋణాత్మకంగా ఉంటుంది. ఇట్లా పీ.ఐ. ఎన్.పీ.వీ పద్ధతులు రెండూ పెట్టుబడి ప్రతిపాదనలకు ఒకే విధమైన ఫలితాలను తెలుపుతాయి. పథకాల ఎంపికకు పీ.ఐ. విలువల ఆధారంగా శ్రేణుల నివ్వవచ్చు. అత్యున్నత శ్రేణిని పొందిన పథకాన్ని మొదట అమలు చేయుటం ఉత్తమోత్తమం.

## 14.3 సారాంశం

దీనికి ముందు భాగంలో వ్యయ-ప్రయోజన స్వాతంయప్రాతిపదికను, ఈ పాఠంలో మరికొన్ని పెట్టుబడి పథకాల సూత్రాలను చర్చించాం. చేపట్టే పథకం స్వభావాన్ని బట్టి, వర్తమాన పరిస్థితు

లను బట్టి, నిధుల లభ్యతను బట్టి చర్చించిన సూత్రాలలో కొన్నింటిని సంస్థలు పాటిస్తాయి. ప్రతి సూత్రంలో కొన్ని మెరుగైన ఉత్తమ లక్షణాలతోబాటు, పరిమితులు లోపాలు ఉన్నాయి. చర్చించిన కొన్ని సూత్రాలు పూరకాలు (Complimentaries) కాగా, మరికొన్ని పరస్పరం వేరుగాగల నియమాలని తెలుసుకొన్నాం. కొన్ని ప్రాతిపదికలు సూక్ష్మ స్థాయిలో వ్యవహరించే వ్యక్తిగత సంస్థలకు ఉద్దేశించినవి, కాగా మరికొన్ని సమష్టి స్థాయిలో ఆర్థిక వ్యవస్థ లేదా ప్రభుత్వ పెట్టుబడి పథకాలను సంబంధించినవి. సరియైన నిర్ణయాలకు ఒకటికన్న ఎక్కువ పద్ధతులను/సూత్రాలను పాటించి కొంత విచక్షణతో పెట్టుబడి పథకాల ఎంపిక చేయడం శ్రేయస్కరం.

## 14.4 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I. కింది ప్రశ్నకు 40 పంక్తులలో జవాబు వ్రాయండి.**

ఎన్.పి.వి., ఐ.ఆర్.ఆర్ పద్ధతులను వివరించి వాటి సారూప్యతలను, లోపాలను, ప్రయోజనాలను తెలపండి.

**II. కింది వానిపై లఘుటీకలు రాయండి.**

(a) సగటు, నికర ప్రతిఫలరేటు పద్ధతులు.

(b) తిరిగి చెల్లింపుకాలం ప్రాతిపదిక.

(c) నికర ప్రస్తుత విలువ పద్ధతి

BRAOU

## 12.5 పదకోశం

| | |
|---|---|
| Project | : పథకం |
| Marginal Efficiency of Capital | : ఉపాంత మూలధన సామర్థ్యం |
| Discount | : ముదరా,డిస్కౌంట్ |
| Alternative | : ప్రత్యామ్నాయ |
| Money Value of Time | : సమయం ద్రవ్య విలువ |
| Criteria Principles Methods | : ప్రాతిపదికలు, సూత్రాలు పద్ధతులు |
| Valuation/Apprasal | : మూల్యాంకనం |
| Measurement | : మదింపు, లెక్కించడం |
| Principle of Cut off Period | : కాలవ్యవధిని తగ్గించే సూత్రం |
| Pay off Period | : తిరిగి చెల్లింపుకాలం |
| Pay back | : తేరుకొను (తిరిగి చెల్లించు) |

| | | |
|---|---|---|
| Money inflows | : | ద్రవ్య అంతః ప్రవాహాలు |
| Present Value | : | ప్రస్తుత విలువ |
| Acceptance | : | అంగీకారం |
| Rejection | : | నిరాకరణ, త్రోసిపుచ్చడం |
| Average Rate of Return | : | సగటు ప్రతిఫలం రేటు |
| Rank | : | శ్రేణి |
| External Factor | : | బాహ్యాంశం |
| External | : | బహిర్గత, బాహ్యంగా |
| Profitability Index | : | లాభదాయకతసూచీ, సూచిక |
| Internal Rate of Return | : | అంతర్గత,ఆంతరంగిక ప్రతిఫలం రేటు |
| Option | : | ఐచ్ఛికం |
| Rational | : | హేతుబద్ధం |
| Cost outlay | : | నగదు పెట్టుబడి వ్యయం |
| Rule of Thumb | : | ఉజ్జాయింపు, వ్యావహారిక సూత్రం |
| Pattern | : | తీరు |
| Time Adjustment | : | కుతర్క మైన, అత్యాధునిక |
| Financial Statement | : | విత్తవివరణలు |
| Financial Management | : | విత్తపర నిర్వహణ |
| Management | : | యాజమాన్యం |
| Asset Selection | : | ఆస్తి, సంపద ఎంపిక |
| Financial Analysts | : | విత్త విశ్లేషకులు |

## 14.6 సంప్రదింపు గ్రంథాలు


1. R. Layard (Ed), : **Cost benefit Analysis penguin, Harmondaworth, 1972**

2. C.J. Hawking & D.E. pearce : **Capital Investment Apprial, London 1971**



రచయిత్రి. ఆచార్య ఎస్. విజయ

SIMs & PR by Dr. B.S. Rao


BRAOU

# డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

## ఎం. ఎ. అర్థశాస్త్రం (రెండవ సంవత్సరం)

### కోర్సు - 8 : ప్రభుత్వ విత్తం

### పాఠ్యప్రణాళిక

**ఖండం - I : ప్రభుత్వ విత్త పరిచయం**

భాగం - 1 : ఆర్థికవ్యవస్థ-రాజ్యం-వివిధ ఆర్థికవ్యవస్థలో ప్రభుత్వంపాత్ర, ప్రభుత్వవిత్త శాస్త్ర పరిచయం - దాని పరిధి

భాగం - 2 : ప్రభుత్వ కుటుంబ బహుముఖ సిద్ధాంతం

**ఖండం - II : ప్రభుత్వ ఆదాయం - పన్నుల విధానం**

భాగం - 3 : ప్రభుత్వ ఆదాయం

భాగం - 4 : పన్ను విధించడానికి ప్రయోజన, సామర్థ్య సిద్ధాంతాలు

భాగం - 5 : పన్నుభారం లేదా ప్రభావం-సంప్రదాయ, ఆధునిక సిద్ధాంతాలు

**ఖండం - III : ప్రభుత్వ వ్యయం**

భాగం - 6 : ప్రభుత్వవ్యయ పెరుగుదలకు కారణాలు

భాగం - 7 : ప్రభుత్వ వ్యయాల వర్గీకరణ- ప్రభుత్వవ్యయ ప్రభావం

**ఖండం - IV : ప్రభుత్వ ఋణం**

భాగం - 8 : ప్రభుత్వ ఋణం, వర్గీకరణ, ప్రభావం

భాగం - 9 : ప్రభుత్వ ఋణ భారం - ఋణ విమోచన పద్ధతులు - ఋణవిముక్తి

భాగం - 10 : భారత ప్రభుత్వ ఋణ ధోరణులు, ఋణభారం

**ఖండం - V : పెట్టుబడి ప్రాతిపదికలు**

భాగం - 11 : ప్రజోపయోగ ప్రభుత్వరంగ సంస్థల ధరల విధానం

భాగం - 12 : ప్రభుత్వరంగ సంస్థల ధరల విధానం-భారతదేశంలో యంత్రాంగం

భాగం - 13 : పథకాల మూల్యాంకన, వ్యయ ప్రయోజన విశ్లేషణ, సమస్యలు

భాగం - 14 : పెట్టుబడి పథకాల మూల్యాంకన పద్ధతులు

BRAOU

ఖండం - VI : బడ్జెట్లు వనరుల సేకరణ

భాగం - 15 : బడ్జెట్ - లోటు ద్రవ్య విధానం

భాగం - 16 : కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ పరంగాని వనరులు, నిర్ధేశిత ధరలు

భాగం - 17 : ఆర్థికాభివృద్ధి వనరులు

ఖండం - VII: భారతదేశ పన్ను, వ్యయ విధానాలు

భాగం - 18 : భారతదేశ పన్ను, వ్యయ విధానాలు

భాగం - 19 : భారత పరోక్ష పన్నుల వ్యవస్థ - లక్షణాలు

భాగం - 20 : భారత ప్రభుత్వ వ్యయం

భాగం - 21 : ప్రభుత్వరంగ సంస్థల పెట్టుబడుల దోరణులు

భాగం - 22 : కోశవిధానం - ఆర్థికాభివృద్ధి

భాగం - 23 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వ విత్తం

ఖండం - VIII వనరుల సంక్రమణ - కేంద్రరాష్ట్ర ఆర్థ సంబంధాలు

భాగం - 24 : భారత కేంద్ర - ప్రభుత్వాల ద్రవ్య సంబంధాలు

భాగం - 25 : వనరుల బదిలీ - రకాలు

BRAOU

# డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

ఎం. ఎ. అర్థశాస్త్రం (రెండవ సంవత్సరం)

మాదిరి పరీక్షా పత్రం

కోర్సు - 8 : ప్రభుత్వ విత్తం

సమయం : 3 గంటలు    మార్కులు 100

భాగం - A

4 x 15= 60

I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.

1. ప్రభుత్వ రంగ సంస్థల ధరల నిర్ణయ విధానాన్ని వివరించండి.

లేదా

ప్రభుత్వం ఏ విధంగా ఋణాలను తిరిగి చెల్లిస్తుంది ? చెల్లించు పద్ధతులలో ఏది ఉత్తమ పద్ధతో చర్చించండి.

2. భారతదేశ పన్నుల వ్యవస్థ ముఖ్యలక్షణాలను చర్చించండి.

లేదా

ఆంధ్రదేశ రాష్ట్ర ప్రభుత్వ విత్త పరిస్థితిని పరిశీలించండి.

3. భారతదేశంలోని వివిధ ప్రణాళికలలో అవలంబించిన లోటుద్రవ్య విధానాన్ని వివరించండి. దీనివలన జరిగిన లాభనష్టాలను తెలుపండి.

లేదా

వ్యయ-ప్రయోజన విశ్లేషణ అంటే ఏమిటి? అది ఏవిధంగా పథకాల ఎంపికను సహాకరిస్తుందో వివరించండి.

4. ప్రభుత్వ వ్యయం పై పికాక్, వైజ్‌మన్‌ల దృక్పథాన్ని అనుభవిక పరిశీలనలను వివరింపుము.

లేదా

గరిష్ట సామాజిక ప్రయోజన సూత్రాన్ని వర్ణించి, దాని పరిమితులను తెలుపండి.

భాగం - B

5 x 8=40

II. క్రింది ప్రశ్నలకు లఘు వ్యాఖ్యలను రాయండి.

5. దేశీయ, ఋణ విత్తం, లోటు ద్రవ్య విత్తమును గూర్చి వ్రాయండి.

లేదా

వివిధ ఆర్థిక వ్యవస్థలలో ప్రభుత్వంపాత్రను విశదీకరించుము.

BRAOU

6. పన్నుల వర్గీ ని లక్షణాలను సంక్షిప్తంగా వివరింపుము.

ేదా

డిస్కౌంట్ ని ప్రాముఖ్యత, దాని పరిమితులను వివరింపుము.

7. ప్రభుత్వ విత్తాల మధ్య భేదాలను వివరింపుము.

లేదా

ఋణా ను వివరింపుము.

8. తిరోగామి, పురోగామి అనుపాతపు వ్యయాల భావనలను చర్చింపుము.

లేదా

ఉత్పాదక, అనుత్పాదక ప్రభుత్వ వ్యయ, భావనలను వివరింపుము.

9. సగటు, నికర ప్రతిఫలరేటు పద్ధతులను గూర్చి వ్రాయండి.

లేదా

ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రజోపయోగ సంస్థల మధ్య భేదాలను వివరింపుము.

BRAOU

BRAOU

# అందరికీ అందుబాటులో ఉన్నత విద్య




BRAOU


డా. బి.ఆర్.
అంబేద్కర్
సార్వత్రిక
విశ్వవిద్యాలయం

రోడ్డు నెం: 46,
జుబ్లీ హిల్స్, హైదరాబాద్ - 500 033